ఓమ్

LIBRARY

శాస్త్రీయ విజ్ఞానము.

(ప్రథమ సంపుటము)

(రాజనగరములో శ్రీ వనపర్తి ప్రభువుల సమక్షమున జరిగిన పండితసభలోని విద్వాంసుల శాస్త్రోపన్యాసముల సారము)

సంపాదకుఁడు.

శిరోమణి ఆంధ్రవిద్వాన

కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి.

ప్రకాశకులు.

వనపర్తి సమస్థాన ప్రభుత్వము.

1948

వెల రు. 4-0-0

సర్వస్వామ్యములు.
ప్రకాశకులవి.

University of Hyderabad
LIBRARY
Acc No. 29444
18.9.87
Hyderabad - 500 134.

T
85
L455

శ్రీ వాణీ ముద్రాక్షరశాల
సుల్తాన్‌బజారు హై. ద.



శ్రీ సా[illegible]ముద్రాక్షరశాల
మద్రాసు ప్రై. లి.

విషయ సూచిక

1. పీఠిక [illegible]

శ్రీ సురవరం ప్రతాపరెడ్డి గారు

2. తొలి పలుకు

శిరోమణి కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి

3. సాహిత్య [illegible] దర్శనము 12

శిరోమణి కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి

4. ధర్మః [illegible]

బ్రహ్మశ్రీ విద్వాన్ కే. వి. శంకర శాస్త్రులు గారు.

5. స్ఫోట వాదము 47

బ్ర॥ వే॥ పండిత నరసింగయ్య శాస్త్రులు గారు.

6. కావ్య లక్షణము 76

విద్యాప్రవీణ బ్ర॥ వే॥ సూరి రామకోటేశ్వర శాస్త్రులు గారు.

7. ధ్వని 90

విద్యాప్రవీణ బ్ర॥ వే॥ సూరి రామకోటేశ్వర శాస్త్రులు గారు.

8. సాహిత్య వ్యాకరణము [illegible]

బ్ర॥ వే॥ శిరోమణి [illegible] నరసింహ శాస్త్రులు గారు.

9. సర్వ దర్శన [illegible] [illegible]

శ్రీమాన్ శిరోమణి [illegible] సుదర్శనాచార్యులు గారు

10. [illegible]

11 విశిష్టాద్వైత దర్శనము 198
శ్రీమాన్ శిరోమణి కందాడై శ్రీరంగాచార్యులు గారు.

12 పాణినీయ దర్శనము 215
శ్రీమాన్ విద్యాప్రవీణ విద్వాన్ కొ. వెం. దేశికాచార్యులు గారు.

13 తర్క శాస్త్రము 226
శ్రీమాన్ పండిత సంబాకం రంగనాథాచార్యులు గారు.

14 వేదము 234
బ్ర॥ వే॥ పల్లా రామకృష్ణావధానులు గారు.

15 న్యాయ శాస్త్ర విమర్శము 243
శ్రీమాన్ పండిత బలుమూరు వెంకటనాథాచార్యులు గారు.

16 ఆయుర్వేద పరిశోధనలు

అవతరణిక 254
శ్రీమాన్ వేదాల తిరుమల వెంకట రామానుజ స్వామి గారు.

17 ఆయుర్వేద పరిశోధనలు 358
శ్రీమాన్ వే. తి. వెం. రామానుజస్వామి గారు.

18 శ్రీరంగాపుర సభా కార్యక్రమము 475
శిరోమణి కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి.

19 రాజనగర సభా నియమావళి 488

20 శ్రీరంగాపుర కవి సన్మానము 492

21 తప్పొప్పుల పట్టి 495

పీఠిక

శ్రీ వనపర్తి సంస్థానప్రభువు లాదినుండి నేఁటివరకు విద్వత్ప్రభువులు. ఈప్రభులలో నందఱును విద్యాపోషకులే. అందుఁ గొందఱు స్వయముగఁ బండితులును రచయితలును నై యుండిరి. ముఖ్యముగా "అష్టభాషా"బిరుదాంచితు లై యించుమించు ౨౦౦ సంవత్సరములక్రింద వెలసిన శ్రీగోపాలరాయప్రభువులు సంస్కృతమున నసాధారణపండితకవులు. వారు సంస్కృతభాషలో "శృంగారమంజరీ భాణమును" "రామచంద్రోదయము" అను యమకకావ్యమును రచించిరి. వారిమేనల్లుఁ డగుబిజ్జులతిమ్మభూపాలుఁ డాకాలమున అలంపూరుసీమకుఁ బ్రభు వై యుండెను. వారు మురారియొక్క "అనర్ఘరాఘవనాటకమును" దెనుఁగులోఁ బద్యకావ్యముగా నత్యంతమనోహర మగుప్రౌఢశైలిలో రచించిరి. రాజా ప్రథమరామేశ్వరరాయలుంగా రాంగ్లభాషలో గొప్పపండితులు. పైఁగా ఉర్దూ ఫార్సీ అరవము మున్నగుభాషలయందును బ్రవీణులు. వారు ౧౨౦ సంవత్సరములక్రిందటివారు. వారు మహాశూరులును, ననేకయుద్ధములందు జయలక్ష్మినిఁ బొందినవారును, ఈదక్షిణదేశమందు సంఘసంస్కారముచేసినవారిలోఁ బ్రప్రథములును నై యుండిరి. ద్వితీయరామేశ్వరరాయలుంగారు కవులకు మాన్యాఁదు లిచ్చి పోషించిరి. వనపర్తిచరిత్రను బద్యకావ్యముగా బ్ర॥ వే॥ శతావధాని నెమలూరి వెంకటశాస్త్రిలవారిచే రచింపఁ జేసిరి.

ఈ రాజ్యములో మొట్టమొదటఁ దెనుఁగుగ్రంథములను ముద్రించినది గద్వాల వనపర్తి సంస్థానములే. ఇంచుమించు ౮౦ ఏండ్లక్రిందట వనపర్తిలో "బ్రహ్మవిద్యాముద్రాక్షరశాల" యనుపేరుతోఁ దెనుఁగుముద్రణాలయమును స్థాపించి యందు నుత్తమగ్రంథములను ముద్రించిరి. అఖిలవిశిష్టాద్వైతప్రపంచమునకు శిరోధార్య మగు భాగవత "వీరరాఘవీయవ్యాఖ్యా

ను" వనపర్తి వారు తప్ప మ రెవ్వరును ముద్రించ లేదు. నేటికిని నాగ్రంథప్రాప్తికి వారే శరణ్యులు. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారి "విస్మృతకవుల" గ్రంథములు ప్రకాశితము లగుట వనపర్తి సంస్థానములోనే.

సంస్థానప్రభువు లింతటితోఁ దృప్తి నందక తమసంస్థానములో శ్రీరంగాపురమందును, రాజనగరమందును రెండు పెద్ద జాతరల నేర్పాటు చేసిరి. ఆ రెండుతావులలోఁ బండితకవుల నాహ్వానించి పరీక్షించి వారిని దగినబహూకరణములతో సత్కరించు చున్నారు. రాజనగరముజాతర ప్రతి సంవత్సరము కార్తీక శుక్ల ౧౨ నుండి కృష్ణ ౧ వఱకు జరుగును. శ్రీరంగాపురముజాతర ప్రతిసంవత్సరము ఫాల్గున శుక్ల ౧౩ నుండి కృష్ణ ౧ వఱకు జరుగును. ఈ రెండుజాతరలలో మొదటిమూడుదినాలలోఁ బండితకవిగాయక సభలు జరుగును. రాజనగరములోఁ గేవలము వేదశాస్త్రములందుఁ బ్రవీణు లగువారిని బరీక్షించి బహూకరింతురు. శ్రీరంగాపురములోఁ గవులు, గాయకులు, తదితరులు బహూకరింపఁ బడుదురు.

రాజనగరమును శ్రీప్రథమరామేశ్వరరాయలుంగారి బాల్యమున వారితల్లిగారు క్రీ-శ-౧౯వశతాబ్దియారంభమున నిర్మించిరి. అచ్చట వారి తండ్రిగా రగుశ్రీరామకృష్ణారాయలుంగారి సమాధులు గలవు. అచటిదేవుని పేరు గూడ శ్రీరామకృష్ణస్వామి యనియే ప్రసిద్ధి. ఆగ్రామనిర్మాణ మైన తర్వాతనే యచ్చట జాతర యేర్పాటయ్యెను. ఆనాఁటినుండి నేటివఱకు నవిచ్ఛిన్నముగాఁ బండితసమాదరణములు జరుగుచు వచ్చినవి.

చాలకాలమునుండి రాజనగరములో శ్రీరంగాపురములోఁ బండిత కవిగాయకాదులసంభావనలు జరుగుచు వచ్చినను నేటివఱకు స్థిర మయిన వాఙ్మయ మేదియు సమకూరినది కాదు. పైఁగా నీవిధానములోఁ గొన్ని

నాధ్యాత్మికాభివృద్ధికొఱకు మాత్రమే సాధించిరి. ఆర్యులు గాయత్రీనిత్య జపమందున్న

"ధియో యో నః ప్రచోదయాత్"

అని ప్రార్థించిరే కాని "Give us our daily bread" (మాకు దినమూ తిండికిఁ బుష్టికి రొట్టెలనే ప్రసాదించు దేవా!) అని ప్రార్థించినవారు కారు. మొగల్, బ్రిటిష్, శకాలకాలములలో నట్టియున్న తాఁదర్శ్యాలు మాయ మయ్యెను. "లేమియే సకలమాలిన్యంబు దలఁప". పరాధీనతలో ననేకదుర్గుణము లలవడును.

ఇట్టి యంధకారములో మిణుకుమిణుకువత్తి దీపాలవలె వెలిఁగి "గద్వాల, వనపర్తి" వంటి సంస్థానములు ప్రాచీనసంప్రదాయములను దమకుఁ దోఁచినట్లుగాఁ దమ కున్నశక్తి మేరకుఁ బోషించుచు వచ్చినారు.

గతసంవత్సరము శ్రీవనపర్తి ప్రభువుగారు చేసిననూతనవిధాన మత్యంతప్రశంసాపాత్రము. ఇది ప్రారంభదశయే! అనుభవముకొలఁది, అవసరముకొలఁది నీవిధానములలో విస్తరణాదులు కాఁగల వనుటలో నందేహ ముండదు. ఈనూతనవిధానఫలితమే యీగ్రంథసముద్భవము.

గతసంవత్సరము రాజనగరప్రభుపండితసభలోఁ బరీక్షకులుగా నుండినవారు దక్షిణహిందూస్థానమందలి పండితలోకమునకు సుపరిచితులు.

వేదపరీక్షకులు:—శ్రీమాన్ టి. గోపాలాచార్యులుగారు. వీరు మహబూబునగరము జిల్లావారు. ఘనలక్షణాంతము యజుర్వేదము నధ్యయనము చేసినవారు. వీరు వేదమంత్రముల నుత్తమస్వరముతో నొకపొల్లు కూడ విడకుండఁ గంఠస్థము చేసినవారు. మైసూరువంటిరాజసభలో మె

పొందినవారు. ప్రకృతము హైద్రాబాదనగరమందలి సీతారాంబాగులోని "ఉభయవేదాంతసంస్కృతకళాశాలలో" వేదాధ్యాపకులుగా నున్నారు.

మీమాంసాపరీక్షకులు:— శ్రీమాన్ శిరోమణి టి. కె. వి. ఎన్. సుదర్శనాచార్యులుగారు. వీరు మద్రాస్ ప్రెసిడెన్సీకళాశాలలో శాస్త్రిఉచార్యులు. వీరు గొప్పపరిశోధకులు. బహుభాషావేత్తలు. గీర్వాణ భాషలో గ్రంథరచనలు చేసినవారు. అనేకశాస్త్రములందును, జైన తర్కశాస్త్రపరిశోధనయందును బ్రవీణులు.

వ్యాకరణపరీక్షకులు:— బ్ర॥ వే॥ శిరోమణి ఖండవెల్లి నర సింహశాస్త్రిలుగారు. వీరిది పట్టెము (మహబూబునగరము) నివాసము. ప్రకృతము సీతారాంబాగు సంస్కృతకళాశాలలో వ్యాకరణాధ్యాపకులు. వైయాకరణులలో వీరి కఖండమర్యాద గలదు.

"విద్య యొసఁగును వినయంబు వినయమునను బడయుఁ బాత్రత"

అన్న పద్యభాగానికి వీరు నిదర్శనము.

తర్కపరీక్షకులు:— బ్ర॥ వే॥ వనం సీతారామశాస్త్రిలుగారు. వీరు జపటప్రోలుసంస్థానాఉస్థానపండితులు. దక్షిణభారతవిఖ్యాతపండితు లగు కీ॥ శే॥ బ్ర॥ వెల్లాల సదాశివశాస్త్రిలుగారియొద్ది వీ రనినఁ జెప్ప వలసిన దంతయుఁ జెప్పినట్లే.

ఆయుర్వేదపరీక్షకులు:— శ్రీమాన్ వేదాల తిరుమల రా మానుజస్వామిగారు. వీరు ప్రకృతము హైద్రాబాదలో వైద్యరాజుగాఁ బరిగణన కెక్కినవారు. వీరి కఖండమైనయాయుర్వేదశాస్త్రజ్ఞానము గలదు ఆశాస్త్రమందు గొప్ప పరిశోధకులు. ఇట్టివీరు పరీక్షకులుగా వచ్చినా

ఓమ్

తొలిపలుకు.

——(౦)——

శ్రీ భరతఖండమునందు వైజ్ఞానికముగ నార్థికముగను ప్రసిద్ధి కెక్కి ప్రజానురంజకముగా రాజ్యపరిపాలన మొనర్చుచున్న యాంధ్రరాజ్యములలో శ్రీవనపర్తి సమస్థాన మొకటి. దీనికి సూగూరు సంస్థానమనియుఁ బ్రసిద్ధి గలదు. తొలుదొల్త నీరాజ్యము క్రీ॥ శ॥ 1510 సంవత్సర ప్రాంతములో స్థాపింపఁబడి నేఁటిదాఁకఁ గ్రమక్రమాభివృద్ధినిఁ బడయుచు వచ్చుచున్నది. ఈ రాజ వంశమునకు మూలపురుషుఁడు మేటియైన శ్రీ వీర కృష్ణభూపతి. ఈ వంశము వారు జనుపల్లివారనఁ బరఁగిరి. వీరిగోత్రము పెనుబాల గోత్రము. శ్రీ విజయనగర కృష్ణ దేవరాయలాంధ్రకర్ణాట రాజ్యము నేకచ్ఛత్రాధిపత్యముగ నేలుకాలమున నా వీర కృష్ణభూపతి స్వతంత్రముగ నొక రెడ్డిరాజ్యమును స్థాపింపఁ దలఁచి తనసోదరులతోఁ బురోహితునితో నమాత్యునితోఁ గలిసి కృష్ణానది యుత్తర తీరమునను్న పానుగంటి సీమకుఁ దరలివచ్చి పాతపల్లియను నొక గ్రామములోఁ బ్రవేశించి యట నందఱకును హితుఁడై యాప్రాంతమును గొంత యాక్రమించి యేలుచు సూగూరు పట్టణమును దనరాజధానిగఁ జేసికొని యేలఁ దొడఁగెను. తన తమ్ములకు సమీపమునఁ గొంత నేలయిచ్చి యట రంగాపురమును గ్రామమున వారిని నిలిపెను. క్రమముగ నా రాజేంద్రుఁడచ్చటి ప్రజల యభిమానమును విశ్వాసమును జూఱఁ గొనుచు స్వకీయ రాజ్యాభివృద్ధి నొనరించు

కొనుచు వచ్చెను. ఆ పిదప నాతని కొమరులిద్దరు నొకరివెనుక నొకరు రాజ్యమేలిరి. వారి కాలమున శ్రీ విజయనగర రాజులలోఁ గడపటివాఁడగు శ్రీ అళియరామ రాజేంద్రుఁడాంధ్రదేశము నేలుచుండెను. తర్వాత వారి మునిమనుమఁడగు శ్రీఅష్టభాషా బహిరీ గోపాలరాజుచే వీరివంశచరిత్రకు నూతనాధ్యాయ మారంభ మయ్యెను. ఆ రాజు పెక్కురు పగతురఁ గెలిచి రాజ్యము నభివృద్ధి పఱచియు ననేకపండితగోష్ఠుల నలుపుచు నెందఱో విద్వాంసులఁ బోషించియు లక్ష్మీసరస్వతుల కాశ్రయుఁడనఁ గీర్తిఁగాంచెను. అతఁడెనిమిది ప్రాకృతభాషలలో సంస్కృత భాషలోను బాండిత్యము గడించుటచే నతనికి "అష్టభాషా గోపాలరావు" అను బిరుద మక్కాలమునఁ బండితు లిచ్చిరి. యుద్ధవీరుఁడగుటచే "బహరీ" యను పేరును గూడ నాతఁడు సంపాదించెను. అతఁడు సంస్కృత భాషలో "రామచంద్రోదయ" మను యమకకావ్యమును దనతండ్రి యిమ్మడి వెంకటరామచంద్రుఁడు ప్రతిష్ఠించిన శ్రీకోదండరామస్వామిస్తోత్రరూపముగ రచియించెను. మఱియుఁ దనయిలువేల్పైన శ్రీ రంగనాయకస్వామివసంతోత్సవ వర్ణనము చేయుచు "శృంగారమంజరీభాణ" మను నొక రూపకము గూడ సంస్కృత భాషలో రచియించెను. ఈ రెండు కావ్యములు రచియించుటచే నతఁడసమానసంస్కృతకవియను కీర్తిఁబడసెను. 'రామచంద్రోదయ' కావ్యము పండితులకుఁ గూడ నభేద్యముగ నుండుటచే దానికి స్వయముగ గీర్వాణ భాషలో వ్యాఖ్యవ్రాసెను. పై రెండు కావ్యాదర్శములలో నా రాజేంద్రుని యశఃకాయము నేఁటికిని ప్రతిఫలించుచున్నది. ఆ కావ్యద్వయమిపుడు సంస్థానములో ముద్రితమై లభించుచున్నది. అతఁ డాంధ్రభాషలోఁ గూడ గ్రంథములు రచియించినట్లు ప్రసిద్ధి గలదు గాని యక్కావ్యములు కాలగతిలో నణఁగి పోయినవి. అనర్ఘరాఘవనాటకము నాంధ్రములో శ్రవ్యకావ్యముగ భాషాంతరీకరించిన శ్రీ బిజ్జలతిమ్మభూపాలుఁ డీరాజేం

ద్రుని మేనల్లుండేయగుదు. శ్రీ గోపాలరాయ రాజేంద్రుఁడనేక పండిత సభలు జరిపి విద్వాంసులకుఁ గొంగు బంగారమై వెలసినట్లు పెక్కు దృష్టాంతములు గలవు. అప్పటినుండి నేటివరకు నీ సంస్థానము విద్వదాశ్రయమని ప్రసిద్ధిఁ గాంచినది. ఆతని యడుగులలోనే నడుచుచు నా తర్వాతి రాజేంద్రులెల్లరు విద్వత్సభల జరుపుచు విద్వాంసులను, వారిద్వారా యార్య విద్యలను వేద శాస్త్రములను లలితకళలను బోషించుచు వచ్చుచున్నారు.

ప్రతిసంవత్సరము కార్తిక పూర్ణిమకు 'రాజనగరము' శ్రీరామ కృష్ణస్వామి వారి సన్నిధియందు వేదశాస్త్రపండిత సభలుజరుపుచు విద్వాంసులను సంభావించుట యీ రాజులకుఁ బరిపాటియై యున్నది. ఈ సభ లిప్పటికి రమారమి 100 సంవత్సరముల నుండి నిర్విఘ్నముగ జరుపఁ బడుచున్నవి. ఇప్పటి రాజేంద్రుఁడగు శ్రీ రామేశ్వరరాయ భూపతి చిన్న వయస్సులోనే విద్యాధికుఁడై యార్య విద్యలను బోషించు నుత్సాహముచే విద్వత్పరీక్షలను గ్రమపద్ధతిని జరుపఁ దలఁచుట ముదావహము. శాస్త్రీ పోషణమే యీ సభకు ముఖ్యోద్దేశము గనుక వేదశాస్త్రములలో నిపుణులగు వారిని నిష్ణాతులచేఁ జక్కఁగాఁ బరీక్షింపఁ జేసి వారినైపుణ్యమునను సరించి సన్మానములు జరుపఁబడెను. ఈ సభకుఁ బరీక్షకులుగ నాహూతులైన విద్వాంసుల యొక్కయుఁ బరీక్ష్యులుగ వచ్చిన యభ్యర్థుల యొక్కయు వ్యాస రాజములను సంచికగాఁ బ్రకటించి యాంధ్రభూమిలోని శాస్త్రీ జ్ఞానులకు మహోపకారము సేయ నుద్దేశించి యిప్పటికీయుద్దేశసిద్ధి నీ రాజేంద్రుఁడు వడసి కృతార్థుఁడయ్యెను.

శ్రీ వ్యయ సంవత్సర కార్తిక శుక్ల ౧౩। ౧౪। ౧౫ లలోఁ బండితసభలు రాజనగరసభా భవనములో జరిగెను. సంస్కరింపఁ బడిన పద్ధతుల ననుసరించి యార్గురు పండితులు పరీక్షకులుగ నాహ్వానింపఁ బడిరి.

వేదశాస్త్రములలోఁ బరీక్షలు మూడు విధములుగ జర్పుపఁ బడెను. (౧) లిఖితము, (౨) మౌఖికము, (3) వ్యాసరచన, ఈ మూడింటిలోను బ్రత్యే కముగ నూటికి (75) మార్కులు తెచ్చుకొన్నవారు మొకటి తరగతిలో నుత్తీర్ణులైనట్లున్ను, (60) మార్కులు తెచ్చుకొన్నవారు రెండవ తరగతిలో నుత్తీర్ణులైనట్లున్ను (45) మార్కులు తెచ్చుకొన్నవారు మూడవ తరగతి లోనుత్తీర్ణులైనట్లున్ను బరీక్షక సంఘముచే నిర్ణయింపఁ బడెను.

సభా ప్రారంభము.

పరీక్షకులు:—(1) సాహిత్యశాస్త్రపరీక్షకుఁడు. శిరోమణి-కప్పగంతుల-లక్ష్మణశాస్త్రి వనపర్తి.

(2) మీమాంసా పరీక్షకులు:—శిరోమణి శ్రీమాన్ టి. కె. వి. ఎన్. సుదర్శనా చార్యులుగారు ప్రెసిడెన్సీ కళాశాల మద్రాసు.

(3) వ్యాకరణ శాస్త్రపరీక్షకులు:—శిరోమణి బ్ర॥ వే॥ ఖండవెల్లి నరసింహ శాస్త్రులుగారు సీతారాంబాగు హైదరాబాద.

(4) తర్కపరీక్షకులు:—బ్ర॥ వే॥ వనం సీతారామ శాస్త్రులుగారు జటప్రోలు సంస్థానము.

(5) ఆయుర్వేద పరీక్షకులు— శతావధాని శ్రీమాన్ వేదాలరామానుజ స్వామిగారు హైదరాబాద.

(6) వేద పరీక్షకులు:—వేదవిద్వాన్ శ్రీమాన్ టి. గోపాల చార్యులుగారు సీతారాంబాగు. హైదరాబాద.

వీరుగాక న్యాయవేదాంతప్రవీణ॥ శ్రీ బులుసు అప్పన్న శాస్త్రులుగారు సభకు విచ్చేసియుండి తర్క వేదాంత పరీక్షకులుగఁ బ్రభువులచే నియమితులైరి.

సభా ప్రారంభదినమగు కార్తిక శుద్ధ ౧౩ నాఁడు ఉదయము 9 గంటలకు శ్రీ మహారాజావారు, రాజబంధువులు, స్థానికోద్యోగులు, పండితులు, పౌరులును సభ నలంకరించియుండిరి. ప్రభువులయాహ్వానముపై శ్రీ సురవరం ప్రతాపరుడ్డి బి. ఏ. బిఎల్. గారు సభకు విచ్చేసి యుండిరి. పండితాశీర్వాదముతో సభ ప్రారంభ మయ్యెను, ఆ స్థాన విద్వాంసుఁడు శిరోమణి- కప్పగంతుల- లక్ష్మణ శాస్త్రి యీ క్రింది యాశీర్వాద శ్లోకమును జదివి శ్రీ వారికి పూర్ణఫలమును సమర్పించెను.

శ్లో॥ నిష్ణాతో హ్యాంగ్లభాషా౽ధ్వని; నిరతిశయప్రాభవో లోకమార్గే;
విద్వద్ధీ స్వర్ణరేఖానికషణఫలక; శ్చార్యధర్మప్రణేతా;
ఆస్మిన్ మహారాంప్రజానాం హృదయ వికసనా ద్రంజనా ద్రాజచంద్రః;
శ్రీపూర్ణ రామేశభూపస్సజయతు సుచిరం కల్పకః పండితానాం.

పిదప శ్రీ పూర్ణ సుదర్శనాచార్యులుగారు ఈ క్రింది పద్యములతో శ్రీ వారి నాశీర్వదించి పూర్ణఫలమును సమర్పించిరి.

౧ శ్రీశేషాద్రిశిఖావలాహకమణిః, కారుణ్యవారాంనిధిః,
శ్రీవిద్యుల్లసితః, సువర్ణకలికా సాంద్రేంద్రనీలద్యుతిః,
సంసారాతపశోషితార్తిహరకః, ధర్మాంకురప్రీణనః,
శ్రీరామేశనృపాలవర్య మవతాత్ కల్యాణసంపద్గుణమ్.

౨ ఈశానా జగతాం, వృషాద్రినిలయ శ్శ్రీరస్థలీమందిరా,
సద్భాగ్యేన విజృంభమాణకరుణా, కారుణ్యపూర్ణేందిరా,
మాతా సా శ్రీనివాసస్య జయతు వినతే, కల్యాణ సంప్రప్రదా,
శ్రీ రామేశ నృపాలవర్యమవతాత్కల్యాణ సంపన్నుణం.

3 యోబాల్యే౽ప్యతిమాత్రమంగళగుణః, కల్యాణసంప్రాపదః
రాజ్యాంగే ష్వపరేషు సర్వవిషయే ష్వత్యంత కౌశల్యధీః,

శాంతో దాంత ఉదార సత్యచరితః, సత్యార్థ తత్వాదరః,
తం రామేశ నృపాలవర్య మవతాద్ధర్మస్సదా శాశ్వతః.

౮ సరస, స్సాహితీమర్మనర్మజ్ఞ, స్మితపూర్వవాక్,
సర్వశాస్త్రరతః, ప్రాచ్యధర్మనిర్ణయ తత్పరః.

౯ వనపర్తీశ్వరో జీయా ద్రాజితామల సద్గుణః,
రామేశభూపో యేనాసౌ పరిష త్పరిచాల్యతే.

తర్వాత తక్కిన విద్వాంసులును వేఱువేఱుగ నాశీర్వదించి పూర్ణఫలములు శ్రీవారికి సమర్పించిరి. కప్పగంతుల - లక్ష్మణశాస్త్రి సభా ప్రారంభము చేయుచుఁ బ్రారంభోపన్యాసమును సంస్కృత భాష లోఁ గావించెను. పూర్వమునుండియు నీ రాజు లార్యవిద్యల నే విధముగఁ బోషించినదియు, విద్వద్రాజ వరేణ్యుఁడయిన అష్టభాషా బహిరీగోపాల రాయ ప్రశస్తియు, లక్ష్మణశాస్త్రి విశేషముగ నుగ్గడించి సభ్యులకు నా రాజేంద్రుని కవితను వినిపించి యీ సంస్థానరాజులు పూర్వమునుండి వేద శాస్త్ర పోషణము నేవిధముగ సలిపినదియు సభాసదులకు నివేదించెను. అటుపిమ్మట మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో శాస్త్రోపన్యాసకులును న్యాయమీమాంసా వేదాంతసాహిత్యదర్శనములందు నిష్ణాతులును, దర్శన సార్వభౌమ బిరుదాంచితులును నగు శిరోమణి శ్రీమాన్ టి. కే. వి. ఎన్. సుదర్శనాచార్యులుగారు షడ్దర్శన సారమును సంగ్రహముగ నుపన్యసించుచు, మనమత తత్త్వములు పాశ్చాత్య మత తత్త్వముల కన్న భిన్నములనియు, నాముష్మికాపేక్షలో మన మారితేఱిన వారమనియుఁ బురుషార్థరూపములగు నైహికాముష్మిక సుఖములను దెలిసికొనుటకు సాధకములు గనుక దర్శనములని వాని కన్వర్థ నామము వచ్చినదనియు, లోకులు పుణ్యఫలమును మాత్రము గోరుచుఁ బుణ్యకార్యాచరణమునఁ బ్రవర్తులు

గానట్లు పాప ఫలమును గోరక పాపకార్యములు సేయుచుందురని మున్నగు విషయములఁ జర్చించుచు సర్వదర్శన సారమును సంగ్రహముగఁ దేఁట తెలుఁగులో నెల్లరకు సుబోధమగున ట్లుపన్యసించిరి. పిదప హైదరాబాద సీతారాంబాగు సంస్కృత కళాశాలలో వ్యాకరణశాస్త్రాధ్యాపకులును మహబూబునగర మండలములోని వట్టెంగ్రామ వాస్తవ్యులునగు శిరోమణి- బ్ర॥ వే॥ ఖండవెల్లి నరసింహశాస్త్రిలుగారు వ్యాకరణ శాస్త్ర ప్రాశస్త్యమును గూర్చి యుపన్యసించుచు, లోక వేదశబ్దములనుసంస్కరించునది వ్యాకరణశాస్త్రమే యనియు, దానివలన నుచ్చారణ సాధుత్వమేర్పడు ననియుఁ, దప్పు మాటలు వాడినచో నవి ప్రయోగించిన వానినే వజ్రములై బాధించునని "ఇంద్రశత్రు" దృష్టాంతము నిచ్చిరి. అంతటితో నాసభ ముగిసెను.

మఱల నా సాయంకాలము 4 గంటలకు శ్రీ రాజావారి యాధ్వర్యములో సభ యారంభమయ్యెను. నిజా మాంధ్ర దేశలోని జటప్రోలు సంస్థానాస్థాన విద్వాంసులును, న్యాయ వేదాంత వి[illegible]లును నగు బ్ర॥ వే॥ వనం సీతారామ శాస్త్రిలుగారు న్యాయశాస్త్రోపయోగమును గూర్చిము చ్చటించుచు నిత్యానిత్యవస్తువివేకము తర్క శాస్త్రము వలనఁ గలుగును గనుక వస్తువివేక జ్ఞానమునకు న్యాయ శాస్త్రము చాల యుపయోగకరమని విపులముగ నుపన్యసించిరి. పిదప శతావధానులును నాయుర్వేదాచార్యులును. హైదరాబాద ఆయుర్వేదకళాశాలాసంస్థాపకులునగు శ్రీమాన్ వేదాల రామానుజ స్వామిగారు, ఆయుర్వేద ప్రాశస్త్యమును గూర్చి చెప్పుచుఁ బ్రతిప్రాణియుఁ దనహితమును దెలిసి కొనుట ముఖ్యమనియు, మనము నీశ్వరులు ప్రసాదించిన వైద్యశాస్త్రము మనకు రక్షకమై నిలిచియున్నదనియు, మన దైనికములలోఁ గూడ నాశాస్త్రమునకు నుప

యోగము గలదనియుఁ దుదకు బాల్య క్రీడలలోఁ గూడ మనవారాశా స్త్రీప యోగమును బ్రదర్శించిరనియు విమర్శించుచు విపులముగ నుపన్యసించిరి. తర్వాత సప్త గోదావర తీరవాసులును, న్యాయ వేదాంత విద్యా పారీణులునగు బ్ర॥ వే॥ బులుసు అప్పన్న శాస్త్రిలుగారు వేదాంత దర్శనముపై ముచ్చటించుచు సద్దమునందుఁ బ్రతిబింబమువలె నాత్మయందుఁ బరమాత్మ గోచరించుననియు, సర్వసంగ పరిత్యాగము చేసిన సన్యాసికూడఁ గౌపీన మాత్రరక్షణార్థియై తన నియమముల నొకప్పుడు తొలఁగవలసిన వాఁడగు ననియు మున్నగు వేదాంత విషయములను జర్చించి నుడివిరి. పిదప "గోలకొండ" పత్రికా సంపాదకులును, ఆంగ్లసంస్కృతాంధ్ర భాషా ప్రవీణులునగు మ॥ రా॥ రా॥ శ్రీ సురవరం ప్రతాపరెడ్డి బి. ఎ. ఎల్. గారు ప్రాచీన భారతీయ విద్యాపీఠములపై దృష్టినిల్పి మన ప్రాచీన సంస్కృతిని సంస్కృత భాషా ప్రాశస్త్యమును గూర్చి ముచ్చటించుచు మన ప్రాచీన గణిత శాస్త్రాను సారముగఁ బంచాంగములనుగూర్చుట గాక యిక్కాలమున వానిని మార్చుకొనుట యావశ్యకమని చెప్పి, ఖండాంతరములకుఁ గూడ మన నలందా తక్షశిలావిశ్వ విద్యాలయములు చేసిన భాషాసేవ నుగ్గడించుచు నావిద్యాపీఠములలోనిద్వారపాలకులు గూడఁ బండితు లేయని చెప్పి గురుకులములలోఁ జదివి యుత్తీర్ణులగువారికి గురువులు సేయు స్నాతకోపన్యాసమును గూర్చి చెప్పుచు "యాన్యస్మాకగ్ం సుచరితాని, తానిత్వయోపాస్యాని, నో ఇతరాణి" అని మున్నగు నుప నిషద్వాక్యముల నుదహరించుచు నుపన్యసించిరి. ఆ తర్వాత తెనాలి సంస్కృత పాఠశాలా పండితులును, సాహిత్య వ్యాకరణతర్కశాస్త్ర విద్వాంసులును, పరీక్షాధ్యక్షులలో నొకరగు బ్ర॥ వే॥ శిరోమణి సూరిరామ కోటీశ్వర శాస్త్రిలుగారు సాహిత్య దర్శనముపై విపులముగ నుపన్యసించిరి. అంత

రెండవనాఁడు (కా॥ శు॥ ౧౪॥) ఉదయము 9 గంటలకు సభ యారంభ మయ్యెను. పరీక్ష్యులకు వ్యాకరణవేదాంత మీమాంసా సాహిత్యశాస్త్రములలోఁ బ్రశ్నపత్రము లివ్వఁబడెను. అపుడే వేదపరీక్ష గూడ జరిగెను. ఆ మధ్యాహ్నము 4 గంటలకు మహబూబునగరమండలములోని 'అచ్చంపేఁట' గ్రామ వాస్తవ్యులును కాశీలో శ్రీ శివకుమార పండితులకడ వ్యాకరణశాస్త్రాధ్యయనము సమగ్రముగఁజేసిన వారును నగు బ్ర॥ వే॥ నరిసింగయ్య శాస్త్రులుగారు వ్యాకరణశాస్త్రముపై మాట్లాడుచు నన్ని యర్థములను స్ఫుటపఱచునది స్ఫోటము గనుక నది ముఖ్య మనియు నిట్టి స్ఫోటమే నాదబ్రహ్మ మనియు నాధ్యాత్మికముగ వ్యాకరణశాస్త్రోపయోగమును సభ్యులకు బోధించిరి. వీరు పిదప రెండుమాసములకే కీర్తిశేషులగుటచే నాంధ్రదేశప్రసిద్ధవిద్వాంసులలో నొకరు లేనిలోప మాంధ్రమాతకుఁ దీఱరాని దయ్యెను.

తర్వాత స్థానిక విద్వాంసులగు శ్రీమాన్ నంబాకం రంగనాథాచార్యులుగారు, శ్రీమాన్ బలుమూరు వెంకటనాథాచార్యులుగారు న్యాయదర్శనముపై, బ్ర॥ వే॥ పల్లా రామకృష్ణావధానులుగారు వేదముపై, బ్ర॥ వే॥ పాలుబ్బల్లి కృష్ణాచార్యులుగారు ద్వైతదర్శనముపై బ్ర॥ వే॥ సిద్ధాంతి వెంకన్నగారు జ్యోతిషముపై శ్రీమాన్ పానసదుర్గం శ్రీనివాస దేశికాచార్యులుగారు భగవద్విషయముపై సంగ్రహముగ నుపన్యసించిరి. పిదప అమరచింత ఆత్మకూరు సంస్థాన వాసులగు శ్రీమాన్ బుక్కపట్టణం కవితార్కికసింహాచార్యులుగారు, తదాస్థానవిద్వాంసులగు శ్రీమాన్ బుక్కపట్టణం వెంకటాచార్య జాతకవిద్వన్మణిగారును నక్షత్ర జ్యోతిష శాస్త్రములపై నుపన్యసించిరి. అంతటితో నా నాఁటి సభ ముగిసెను.

మూఁడవనాఁడు (కార్తికశు॥ ౧౫) ఉదయము 9 గంటలకు సభ యారంభ మయ్యెను.

ఆనాఁటి సభకు బందరుపట్టణములో సాంగవేదపాఠశాలను స్థాపించిన బ్ర॥ వే॥ రాళ్లభండి సీతారామ శాస్త్రిలు బి. ఏ. బిఎల్ గారు ప్రేక్షకులుగ వచ్చి సభా క్రమమును జూచి చాలయానందించిరి. అపుడు పరీక్షార్థులకు వాక్పరీక్షలు జరుపఁబడెను. ఉత్తమశ్రేణిలో నెగ్గినవారెల్లరు నడిగిన ప్రశ్నములకెల్ల సమగ్రముగ నుత్తరము లిచ్చుచు సభ్యులను మెప్పించిరి. ఆ మధ్యాహ్నము పరీక్షాఫలితములను దరగతుల ననుసరించి పరీక్షకులు నిర్ణయించుకొనిరి. అప్పటి సభలో మైసూరు సంస్థాన విద్వాంసులును. మీమాంసా వేదాంత న్యాయ సాహిత్య వేద విద్యా విశారదులును ననేక స్వర్ణపతక యోగ్యతాపత్రాదులు వడసినవారును బరీక్షార్థులలో నొకరగు బ్ర॥ వే॥ విద్వాన్ కే. పి. శంకరశాస్త్రిలుగారు మీమాంసా శాస్త్రముపై సంస్కృతభాషలో నుపన్యసించిరి.

సభాకార్యక్రమము లన్నియు ముగియఁగనే తొలుతఁ బరీక్షకులుగ విచ్చేసినవిద్వాంసులకు నొకరొకరికి నూటపదార్లు బహూకరించిరి. తర్వాతఁ బ్రేక్షకపండితులుగా విచ్చేసిన బ్ర॥ శ్రీ బులుసు అప్పన్నశాస్త్రిలు గారికి బ్ర॥ శ్రీ అచ్చంపేట నరసింగయ్య శాస్త్రిలు గారికిన్ని ప్రత్యేకముగ వందరూపాయిలు బహుమానము సల్పిరి. స్థానికవిద్వాంసులకు యథానుగతముగ సంభావన లివ్వఁబడెను. ఆతర్వాతఁ బరీక్షాఫలితములు ప్రకటింపఁబడెను. ఫలితముల ననుసరించి మొదటి తరగతిలో నుత్తీర్ణులైనవారగు బ్ర॥ శ్రీ K. P శంకర శాస్త్రిలుగారు బ్ర॥ వే॥ సూరి రామకోటేశ్వర శాస్త్రిలుగారు. శ్రీమాన్ K రంగాచార్యులుగారు శ్రీమాన్ దేశికాచార్యులు గారు, వీరికి వేర్వేఱుగా వందరూపాయలు బహుమానములు సలిపిరి. వేద పరీ[illegible] నుత్తమముగ నుత్తీర్ణులయిన శ్రీమాన్ సంతానగోపాలచార్యులు గారికి [illegible] ప్రత్యేకముగ నేబదియొక్క రూపాయలు బహూకరించిరి.

పిదప రెండవతరగతిలో నెగ్గిన యభ్యర్థులకు నేఁబది రూప్యములున్ను మూడవ శ్రేణిలో నెగ్గినవారికి నిరువదియైదు రూప్యములున్ను బహుమానములు నలిపిరి. ఉత్తమ శ్రేణిలో నుత్తీర్ణులైనవారికి "విద్వన్మణి" యనుబిరుదముతో యోగ్యతా పత్రములనుగూడ నిచ్చుటకుఁ బ్రభువులు ప్రకటించిరి. పండిత సన్మానములు జరిగినతర్వాతఁ బ్రభుత్వపక్షమున నాస్థానవిద్వాంసుఁడగు శిరోమణి కప్పగంతుల లక్ష్మణశాస్త్రి సభాసదులకెల్లరకుఁ గృతజ్ఞతాంజలులు సమర్పించెను. అంతటితో నామూఁడుదినముల సభాకార్యక్రమములు పరీక్షలు పండితసన్మానములు నుదారులగు శ్రీమంతులవారి యాధిపత్యమున మిగుల జయప్రదముగ నెఱవేరినవి.

ముగింపు

సరియైన విద్వాంసులకుఁ దగినబహుమానములనిచ్చి శ్రీ వనపర్తి సంస్థానాధీశ్వరులగు శ్రీమంతు సవై రాజా రామేశ్వరరావు బహిరీబలవంతుబహద్దరుమహాభూపాలుగారు ప్రాచీనకాలమునుండి తమవంశక్రమానుగతముగనేర్పడిన యార్యవిద్యా పోషకత్వమునకు వన్నె దెచ్చిరి. పండితుల వ్యాసములుముద్రించి ప్రకటించుటవలన శ్రీమంతులవారున్ను వారిపరివారముమాత్రమే కాక యాంధ్రదేశజనసామాన్యముగూడ శాస్త్రవిజ్ఞానమును సంపాదించుకొను నదవకాశమును గల్గించిన శ్రీవారి ప్రయత్నము మిక్కిలి ప్రశంసాపాత్రమగును. ఈవిధముగానేఁటేఁట జరుగు సభాకార్యక్రమమును బ్రకటించి పండితుల కృతజ్ఞతకుఁ బాత్రులగుదురుగాక. ఇట్టివ్యాససంపుటిని జదువుటచే సకలశాస్త్రపరిపాటి విజ్ఞానమున్ను బ్రజలకు సులభముగ నలవడుననుటలో నావంతయు సందేహములేదు. ఇట్టియవకాశమును బ్రసాదించిన శ్రీమంతులవారికిఁ బరమేశ్వరుఁడాయురారోగ్యభాగ్యచిరతరానందములుప్రసాదించి యిష్టార్థకార్యసిద్ధినను గ్రహించుఁగాక.

ఇట్లు

శిరోమణి.

కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

సంపాదకుడు

ఓమ్

సాహిత్యము - దర్శనము

" ఔచిత్యబంధనిష్యంది సద్రసానందరూపిణే,
అచ్యుతాయ నమస్తస్మై పరమౌచిత్యకారిణే,
వందే కవీంద్రవక్త్రేందులాస్యమందిరనర్తకీం,
దేవీం సూక్తిపరిష్యంది సుందరాభినయోజ్జ్వలామ్ "

దర్శన నిర్వచనము

లౌకికములగు సకలసుఖములకు నలౌకికమగు నిశ్శ్రేయసమునకును బరమనిదానంబగు నీభరతఖండమునందు, తత్త్వమును, హితమును, పురుషార్థంబులను బోధించు దర్శనములనేకములు గలవు. ఎల్లరకు నపేక్షణీయమగు వస్తువును సాక్షాత్కరింపఁజేయునదియే 'దర్శన' మనఁజెల్లును. (దృశ్యతే-సాక్షాత్క్రియతే, అనేనేతి దర్శనమ్) అని వ్యుత్పత్తి. సర్వప్రాణులకు నపేక్షణీయ మగువస్తువే పురుషార్థము (పురుషైరర్థ్యతే ఇతిపురుషార్థః) అని వ్యుత్పత్తి. ప్రాణులకుదుఃఖమును బోఁగొట్టుచు సుఖమునుగలిగించునది పురుషార్థము. అదిలౌకికము అలౌకికము నని యిరుదెఱంగులు. లౌకికము కామము, అలౌకికము-మోక్షము. కామమునకు-అర్థము, మోక్షమునకు ధర్మము ప్రధానసాధనములు. కనుకసాధనములఁ జేర్చి పురుషార్థములు నాల్గని వ్యవహారముగలిగినది. వీనిలోఁ బరమపురుషార్థము మోక్షము. అయ్యది నిరుపాధికనిరవధిక శాశ్వత పరిపూర్ణానందము. కావునఁ బూర్ణానందరూపమగు తత్త్వమును దత్ప్రాప్తికినుపాయ విజ్ఞానమును గలిగించునదియే 'దర్శన' మనిసిద్ధము.

దర్శన విభాగము

ఇట్టిదర్శనము వేదము-వేదాంతములు నని రెండువిధములు. వేదయతీతి వేదః) అనువ్యుత్పత్తిచేఁ బ్రత్యక్షాదిప్రమాణములచేఁ దెలిసికొనఁ గగినతత్త్వహితపురుషార్థములకు బోధకమును,నిత్యమును, దోషరహితము గగుటచే వేదమే ముఖ్యదర్శనము. వేదార్థమును విశదీకరించునవి గనుక వేదాంగములుగూడ దర్శనములే యనఁబడును.ప్రధానముగ మీమాంసాది శాస్త్రంబులు తత్త్వహితపురుషార్థములను బోధించుటకే ప్రవర్తితములగుట చేఁదొలుతనవి దర్శనము లగుచున్నవి. చార్వాకబౌద్ధజైనాదిదర్శనములు నాస్తికదర్శనము లనియు న్యాయ వైశేషిక సాంఖ్య యోగమీమాంసా వేదాంతాది దర్శనములు ఆస్తికదర్శనము లనియు దర్శనములు రెండు విధంబులుగఁ దాత్త్వికులు నిరూపించియున్నారు.

సాహిత్యమున్ను దర్శనమే.

ఇట్లుండ సహృదయులగు శ్రోతలకు వినుటకింపగురీతిగ గుణాలంకారవృత్తిరీతి పరిపాక పరిష్కృతమైనహృద్యతర రసభావాది ప్రమేయములను వ్యంగ్యమర్యాదతో నుచితరీతినిఁబ్రతిపాదించుచు స్వరసప్రవృత్తిని గలిగించునదియై తత్త్వహితపురుషార్థములను బాగుగబోధించు సాహిత్యశాస్త్రమునకుఁగూడ దర్శనత్వము సిద్ధించుననుటలో నావంతయు సందియములేదు. కనుకనదియు దర్శనమే యనఁదగును. నిజమువిచారించినచో నదియే దర్శనమూర్ధన్య మగు నని నిరూపించుటయే యిప్పటి నాప్రయత్నము.

"శాస్తీతిశాస్త్రం" అనువ్యుత్పత్తిచే సత్కార్యప్రవర్తకము నసత్కార్య నివర్తకమును శాస్త్రమని సిద్ధించుచున్నది. అందు 'వేద'

మనుశాస్త్రము శబ్దప్రధాన మగుటఁ బ్రభుసమ్మిత మనఁబడును. పురాణము లర్థప్రధానము లగుటచేమిత్రసమ్మితము లగును. వ్యంజనావ్యాపారముచేఁ గూడినదై, రసభావపరిపాకప్రసధానమై, అప్రధానీకృత శబ్దార్థములుగలదగు సాహిత్యశాస్త్రము కాంతాసమ్మిత మనఁబడును. కటాక్షవీక్షణాదివిలాసము లచేఁ గామిని కాముకుని లోఁబఱచుకొని "నాకిదియభిమతము, దీనిని జేయుము, ఇదియనభిమతము, దీనిఁజేయవలదు" అనిచెప్పకయే తనయిష్టార్థము లన్నిటిని నిజేంగితాధీనుఁడగు నాయకుఁడు స్వయముగ సమకూర్చు నట్లొనర్చును. ఇట్లే సాహిత్యశ్రీయును వ్యంజనావ్యాపార మాత్రపరయై యుపసర్జనీకృతశబ్దార్థ యగుటచే శబ్దార్థప్రధానము లగుప్రభుసుహృత్సమ్మితములైన వేదపురాణములకన్న మిన్నయై సహృదయహృదయాహ్లాదకారి యగువ్యంజనావ్యాపారమహిమమున "రామాదులవలె వర్తిల్లవలయును, రావణాదులవలెఁగూడదు" అనియుపదేశించుచున్నది. భయముచేఁబ్రవర్తింపఁజేయు వేదముకన్నను నసునయాదులచేఁదెలుపు పురాణములకన్నను సాహిత్యవైఖరి సరసత్వము నాపాదించి యిష్టార్థమునఁ బురుషునిఁబ్రవర్తింపఁజేయును గనుక దీనికిఁ బై రెంటికన్నవైశిష్ట్యముసిద్ధముగదా! కనుక నిది దర్శన మెందులకుఁగాదు.

సాహిత్యమనఁగా నేమి?

"సహితయోర్భావః సాహిత్యం" అనువ్యుత్పత్తిచే నిత్యసహచరితములగు వాగర్థములసాహిత్యమని సిద్ధమగును. వాక్కు అనఁగా—వాచకశబ్దము, అర్థము-వాచ్యమనిప్రసిద్ధము. అయినను సాహిత్యమర్మజ్ఞులగు విద్వన్మణులసమయమున వాచకము లనేకము లున్నను వివక్షితార్థైకవాచకమే శబ్ద మనియు, సహృదయహృదయాహ్లాదకారిసుందరమేయర్థ మనియు

నిర్ణీతము. శబ్దార్థములయొక్క సహభావము మాత్రము సాహిత్యము గాదు. శబ్దార్థములకు స్వభావసిద్ధ మగుసాహిత్యమునే సహృదయుఁడు సాహిత్య మని వ్యవహరించును. సహభావముమాత్రము సాహిత్య మగుచో "గాంకుటాది" వాక్యములు "శాకటాది" వాక్యములున్ను సాహిత్య వ్యవహార్యములు కావలసివచ్చును. ఎల్లరును ముఖ్యముగా గమనింపఁదగినది యేమనగా;– "సాహిత్యము-సాహిత్యము" అనివ్యవహారము నిస్సీమమగు సమయాధ్వమునఁ బ్రసిద్ధముగ నున్నది. కాని కవికర్మకౌశలకాష్ఠాధిరూఢరమణీయం బగుదీనిపరమార్థ మిది యని యొక్క విపశ్చిదపశ్చిముండును గొంచె మైనను విచారించి నిర్ణయించలేదు. కనుక భారతీదేవి హృదయారవింద మకరందబిందుసందోహసుందరంబు లగుసత్కవివచనముల సంతరామోదమనోహరత్వముచేఁ బరిస్ఫురించు దీనిని సహృదయసత్స్ఫురణగోచరముఁ జేయుచున్నాఁడను. దీనిని శ్రీరాజానకకుంతకుఁడు తనవక్రోక్తి జీవితమున వ్యక్తీకరించియున్నాఁడు.

శ్లో॥ "సాహిత్యమనయోః శోభాశాలితాంప్రతికాఽప్యసౌ.
అన్యూనానతిరిక్తత్వమనోహారిణ్యవస్థితిః (17 శ్లో)

శబ్దార్థముల యొకానొకయనిర్వాచనీయావస్థితి సాహిత్య మనఁబడును. సహృదయహృదయాహ్లాదకారిత్వమునకుఁ గారణ మగువిచిత్రవిన్యాసభంగిమమునాహిత్యము. అదియెట్టిదనిన — అన్యూనానతిరిక్తత్వమనోహారిణీ-పరస్పరస్పర్ధిత్వరమణీయశ్లాఘ్యము. అందుఁ బరస్పరసామ్యసులభమగు శబ్దార్థములయవస్థానము సాహిత్య మని నిర్గళితార్థము. అందుచేనెందు నీ శబ్దార్థయుగము స్వసంపత్సామగ్రీసముదయముతో సహృదయహృదయాహ్లాదకారకమై పరస్పరస్పర్ధతో నలరారుచున్నదో యట్టియొకానొకవాక్యవిన్యాససంపద సాహిత్య మనఁబడును. ఎట్లు వేదాంతాది దర్శనములు తత్త్వహితపురుషార్థైకతానములై 'దర్శన' ములని వ్యవహరింపఁ బడుచున్నవో

యస్లేనిర్భరానందానుభవతత్త్వహితనిరూపణమాత్రప్రవణ మగునిసాహిత్యము దర్శనతల్లజ మనుట సత్యదూరము కానేరదు.

ఆత్మస్వరూప మగురసస్వరూపము, తదాస్వాదాధికారి నిర్ణయము, తదాస్వాదనిదానము, తత్సహకారినిరూపణమున్ను సాహిత్యదర్శనమునందలిప్రధానాంశములు. "రస్యతే ఇతిరసః" అనువ్యుత్పత్తిచే స్వయంప్రకాశమును, నిరుపాధికానందస్వరూపము నగునాత్మవస్తువే రసము. "రసోవైసః, రసంహ్యేవాలబ్ధ్వాఽఽనందీభవతి" అనితైత్తిరీయశ్రుతివాక్యమేదీనిని నిరూపించుచున్నది. భరతముని తననాట్యశాస్త్రమునందు

"విభావానుభావవ్యభిచారిసంయోగాద్రసనిష్పత్తిః"

అను సూత్రముచే రసస్వరూపమును నిరూపించియున్నాడు. ఈరససూత్రవ్యాఖ్యాతలగు భట్టలోల్లట, శ్రీశంకుక, భట్టనాయక, అభినవగుప్త" ప్రభృతులీ స్వరూపమును దత్సామగ్రిని దన్నిష్పత్త్యాదులను నిరూపించియున్నారు. అందు శ్రీమదభినవగుప్తపాదులు అద్వైతమతాను సారముగ "రతివిషయకచిదేవరసః" అని రత్యాదులను విషయీకరించుజ్ఞానానందస్వరూపుఁ డగునాత్మయేరసమని యనుగ్రహించియున్నారు, ఈప్రక్రియలు కావ్యప్రకాశరసగంగాధరములందుఁజూడనగును. కావ్యప్రకాశమునందు నాల్గు మతములు రసగంగాధరమునందుఁ బదునొకండు మతములు నిరూపింపఁ బడియున్నవి. బ్రహ్మానందసబ్రహ్మచారియగు నానందము నిష్పన్నమగుచున్నదని సాహిత్యదర్శనసమయము. యోగయుక్తుఁడగుపరమయోగికిఁ బరబ్రహ్మమాత్రసాక్షాత్కారము గలుగును.

అలౌకిక విభావానుభావాదిచర్వణముచే సహృదయయోగిపుంగవునకు విభావాదిమాత్రసచివబ్రహ్మానందానుభవము కలుగును. సుషుప్తియందలిపరమాత్మానుభవమువలెఁ గావ్యవ్యాపారసమున్మూర్ఛితమనస్కునకు

నట్టితటి పరబ్రహ్మానుభవము గలుగును. సుషుప్తియనఁగా "స్వాత్మని లయః" అనువ్యుత్పత్తిచే నాపరమాత్మునియానందానుభవమే యని వేదాంతవిదులు నిష్కర్షించియున్నారు. సాహిత్యదర్శనజన్యనిర్భరానందానుభవము సుషుప్తివలె మూఢసమ్మూర్ఛితము గాదు. బ్రహ్మానందానుభవమువలె శాశ్వతమున్ను గాదు. కాని యతివిలక్షణ మగుబ్రహ్మానందానుభవము. కావున నుపనిషత్ప్రతిపాద్య మగురసమే సాహిత్యసంరంభవిశ్రాంతిస్థాన మగురసము. ఈ విషయము ధ్వన్యాలోక రసగంగాధర కావ్యప్రకాశాదులందు విశదముగఁబ్రతిపాదితమైయున్నది.

కాని నా మతమిచ్చట వేఱు. సాహిత్యదర్శనమునకును వేదాంతదర్శనమునకును భేదమేలేదు. శృంగారమనఁగాఁ గేవలము మృగప్రాయప్రాణిజాత మనుభవించుసంభోగవిషయ కేచ్ఛావిశేషరూపమగు రతిపరిణామము మాత్రమే కాదు. పరమపురుషునియందు స్త్రీప్రాయ మగుసర్వప్రపంచమునకుఁ గలుగు భక్తియే రతియనఁబడును. 'భక్తి' యను భావమతిరిక్తమను వాదము దీనికి నుపోద్బలకమగును. రతియనఁగాఁగేవల లౌకిక సుఖానుభవ మనునిర్వచనమూలము. అనన్యార్హత్వ, అనన్యశరణ్యత్వ, అనన్యభోగ్యత్వరూపమగు నాకారత్రయమే సతీస్వరూపము. ఇది పురుషోత్తముని విషయమునఁబ్రాణులకెల్లను గలుగును. అదియే భక్తి. ప్రకాశానందచిద్రూపమనోవికాసమగు ప్రీతియే పెద్దలయందున్న భక్తి, సమానులయందున్న మైత్రి, స్త్రీపురుషవిషయకమైనఁ బ్రణయము, పిన్నలయందుఁగలిగిన వాత్సల్యము ననఁబడును. ఒక్కప్రీతియే విభిన్ననామముల నుపాధిభేదముచే వ్యవహరింపఁబడుచున్నది. కనుకనే శైవవైష్ణవభక్తాగ్రేసరులు పరమచేతనునితోఁ బ్రణయమునే యనుభవించుచున్నారని తత్తన్మతసిద్ధాంతములు. ఆళ్వార్ల ప్రబంధములును, నాయనార్ల తేవారములు మొదలగు గ్రంథములు చూచిన నిది తేటపడును.

విభావానుభావవ్యభిచారిసాత్త్వికభావాదిసర్వసామగ్రియు భక్తికి మిగుల నావశ్యకమగును. తత్పరిణామము శృంగార మనవచ్చును. అదియే రసభృంగారము. ఇట్లంగీకరించినచో "శృంగారమేకఃటియేరస" మనువాదమున్న స్వరసముగనుండును. లోకమున, శాస్త్రప్రపంచమున, గావ్యజ్ఞసమయమునను శృంగారము కేవలైహికసుఖరూపమాత్రముగ వ్యవహరింపఁబడుచున్నదనినచో నది ప్రాప్తశృంగారము గాదు. చేతన పరమ చేతనప్రణయాభినయజన్యమగు నానందమే శృంగారము. ఇట్లేవైష్ణవ ద్రావిడ వేదాంతులు, వల్లభమతసంప్రదాయస్థులు, చైతన్యసంప్రదాయస్థులు నంగీకరించియున్నారు. అదియే రాధాగోపికాకృష్ణప్రణయము. యోగిమునిజన పరమాత్మప్రణయము.

ఇంతియకాక రసమూర్ధన్యమగు శాంతరస మిందుఁబ్రతిపాదింపఁబడుటచే సాహిత్యశాస్త్రము దర్శనశిల్లజ మనిసిద్ధము. భారతమున శాంతరసమే ప్రధానమని ధ్వన్యాలోకచతుర్థోద్ద్యోతమున శ్రీమదానందవర్ధనాచార్యులవారు మహాసంరంభముతో నిరూపించియున్నారు. అచట "అష్టౌ నాట్యేరసాఃస్మృతాః" అనువాదము నిరాకృతమై శాంతరసము సర్వథా స్థాపింపఁబడినది.

ఇదియునుగాక భరతముని రససూత్రమునకు దార్శనికులచే స్వస్వమతానుగుణముగ వ్యాఖ్యానములు చేయఁబడినవి. లోల్లటాదులు, బౌద్ధమతానుసారముగ; శ్రీశంకుక మహిమభట్టాదులు తర్కమతానురోధముగ; భట్టనాయకాదులు సాంఖ్యమతానుగుణముగ; శ్రీమదభినవగుప్తాప్పయ్యదీక్షితజగన్నాథ పండితాదులు, అద్వైతమతానుసారముగ; ధ్వన్యాలోకలోచనవ్యాఖ్యానమునకు 'చంద్రికా' నామకవ్యాఖ్యానకర్తయగు దాశరథి విశిష్టాద్వైతమతానురోధముగ వ్యాఖ్యానముల సమగ్ర

హించియున్నారు. దీనినిఁబట్టి తత్త్వదర్శనరూపమేకదా సాహిత్యము. కనుక సాహిత్యముదర్శనమనుటలో సందేహామే లేదు.

ఆలంకారికమర్మనర్మజ్ఞుఁడగు శ్రీ రాజశేఖరుఁడు 'కావ్యమీమాంస' యందు సాహిత్యమునకు సర్వదర్శన సామ్రాజ్యమూర్ధాభిషేకమును జేసియున్నాఁడు. ఆతఁడీవిషయమును 'గావ్యమీమాంస' యనుగ్రంథమున విపులముగఁజర్చించినాఁడు. సాహిత్యమునకు దర్శనత్వమును స్థాపించుట కాగ్రంథ మొక్కటియేచాలును. ఇట్లే 'రసార్ణవసుధాక'రాదిగ్రంథములు గూడ నిరూపించుచున్నవి.

'శాస్త్ర' మనియు 'కావ్య' మనియు వాఙ్మయము రెండు విధములు. కావ్యము శాస్త్రపూర్వకమగుటచే ముందు శాస్త్రములనధికరింపవలయును. వేదోపవేదాత్మకమున్ను సార్వవర్ణికమునగు 'నాట్యవేదము' పంచమవేదమని నాట్యశాస్త్రమునందు భరతముని యుపపాదించియున్నాడు నాట్యశాస్త్రము సాహిత్యశాస్త్రమే. కనుక భరతముని యీ దర్శనప్రవర్తకుఁడు. వస్తుతత్త్వమున వేదాదులుగూడ సాహిత్యమే. "సకలవిద్యాస్థానైకాయతనం పంచదశం కావ్యం విద్యాస్థానం" అను రాజశేఖరుని యాయావరీయ సూత్రము, గద్యపద్యమయ మగుటచేతను గవికర్మమగుటచేతను హితోపదేశమగుటచేతను పంచదశవిద్యాస్థానము సాహిత్యమని నిరూపించుచున్నది.

కావ్యమీమాంసా ప్రథమాధ్యాయమున:—

శ్రీకంఠపరమేష్ఠివైకుంఠాదులు చతుష్షష్టిశిష్యులకీసాహిత్యదర్శనము నుపదేశించినట్లును వారువారాయాసాహిత్యాంగములఁ బ్రవర్తింపఁ జేసినట్లును సప్రపంచముగ నుపదేశించియున్నారు.

విషయము	ప్రవర్తకుఁడు.
1 కవిరహస్యము	సహస్రాక్షుఁడు.
2 ఔక్తికము	ఉక్తిగర్భుఁడు.
3 రీతినిర్ణయము.	సువర్ణనాభుఁడు.
4 ఆనుప్రాసికము.	ప్రచేతసుఁడు.
5 యమకము.	యముఁడు.
6 చిత్రము.	చిత్రాంగదుఁడు.
7 శబ్దశ్లేషము.	శేషుఁడు.
8 వాస్తవము.	పులస్త్యుఁడు.
9 ఔపమ్యము.	ఔపకాయనుఁడు.
10 అతిశయము.	పరాశరుఁడు.
11 అర్థశ్లేషము.	ఉతథ్యుఁడు.
12 ఉభయాలంకారికము.	కుబేరుఁడు.
13 వైనోదికము.	కామదేవుఁడు.
14 రూపకనిరూపణీయము.	భరతుఁడు.
15 రసాధికారికము.	నందికేశ్వరుఁడు.
16 దోషాధికరణము.	ధిషణుఁడు.
17 గుణాపాదనికము.	ఉపమన్యుఁడు.
18 ఔపనిషదికము.	కుచిమారుఁడు.

ఇత్యాదిరీతిగా సాహిత్యదర్శనతత్త్వమును గావ్యమీమాంసయందు సత్యుత్కటముగ రాజశేఖరపండితుఁడు నిరూపించియున్నాఁడు. శ్రీసరస్వతీదేవికుమారుఁడుగఁ గావ్యపురుషుఁ డొకఁ డవతరించి సాహిత్యకన్యను వివాహమాడి సర్వదేశములయందు జైత్రయాత్ర నిర్వహించి "సాహిత్య దర్శనమును" సర్వోత్తమముగఁ బ్రచారము సేసె నని యందు నిరూపింపఁ బడినది. ఇది యంతయు నతిశయోక్తి (అత్యుక్తి) కావచ్చును గాని దానిచే సాహిత్యము 'దర్శన' మని యేర్పడఁ గలదు.

'రసవివేక' మను గ్రంథమునందు సాహిత్యరహస్య మీక్రిందివిధముగ వెల్లడింపఁ బడియున్నది.

శ్లో॥ "జయతి రసాఖ్యం తత్త్వం సుహృదాం స్వానందసంవిదా వేద్యమ్.
యదుదాహరంతి కవయో బ్రహ్మాస్వాదస్య నేదిష్ఠమ్.
జయతి స భావో యో ఽసౌ సమస్తసంధారసైరుపాయైస్తైః.
శ్రోతృప్రేక్షకవర్గం నాయకవ ద్రసమయం కురుతే.
యో లౌకికో ఽప్యతిజనః కారకసిద్ధో ఽప్యకార్యభూతశ్చ
సవికల్పో ఽప్యవికల్ప స్స రసః కే నోపమీయతే కవినా.
స్వానందసంవిదూప్రసస్య పులకాంకురసాక్షిణః.
విరళాః ఖలు బోద్ధారో రసస్య బ్రహ్మణో యథా.
శబ్దబ్రహ్మవివర్తేషు విద్యాస్థానేషు విశ్రమః.
కస్యాపి కృతపుణ్యస్య సంసారాధ్వప్రధావినః"

సాహిత్యశాస్త్రపద్ధతి.

రసప్రధానము లగుశబ్దార్థములు, గుణాలంకారవృత్తిరీత్యాదు

లును సాహిత్యశాస్త్రపరిమేయసామగ్రి, కావ్యజీవితచర్చలో బహుధా విప్రతిపత్తు లున్నవి:

కావ్యజీవితము.

1 'రసము' అని శ్రీభరతముని నాట్యశాస్త్రములోనిరసాధ్యాయము నుదద్వ్యాఖ్యాన మగు "అభినవభారతిని" జూచినచోఁ దేఁటపడును. అభినవభారతిని వ్రాసినవారు ధ్వన్యాలోకలోచనకర్త యగు శ్రీమదభినవగుప్త పాదాచార్యులవారు. కనుక వీ రిర్వురమతమునఁ గావ్యజీవితము 'రస' మని సిద్ధాంతము.

2	"అలంకారము"	అని ప్రాచీనాలంకారికాగ్రేసరుఁడగుభామహుఁడు.
3	"గుణము"	అని కావ్యాదర్శకర్త యగుదండి,
4	"రీతి"	అని కావ్యాలంకారసూత్రకర్త యగువామనుఁడు.
5	"ధ్వని"	అని ధ్వన్యాలోకకర్త యగుఆనందవర్ధనాచార్యులు.
6	"వక్రోక్తి"	అని శ్రీరాజానకకుంతకుఁడు. (వక్రోక్తిజీవితకర్త)
7	"అనుమితి"	అని వ్యక్తివివేకకర్తయగుమహిమభట్టు
8	"ఔచిత్యము"	అని ఔచిత్యవిచారచర్చను వ్రాసినక్షేమేంద్రుఁడు.

ఈ విధంబునఁ గావ్యజీవితమును వేర్వేఱుగా నాయాపండితులు స్వస్వమతములను నిర్ణయించినారు. ఇన్నిమతములలోను మూర్ధన్యమైన

మతము ధ్వనికారునిది. అతఁడు ధ్వనిని కావ్యజీవితముగ నిరూపించి యున్నాఁడు. ధ్వన్యాలోకవ్యాఖ్యాత శ్రీమదభినవగుప్తపాదాచార్యులు భరతముని ననుసరించి రసమును గావ్యజీవితముగ సిద్ధాంతీకరించినను రస మెప్పటికిని ధ్వన్యమాన మయియే యుండును గనుక రసధ్వని కావ్యజీవిత మనుటలోఁ బై రెండుమతములకును నైకకంఠ్య మేర్పడును. ఉపనిషత్ప్రతిపాద్య మగుపరబ్రహ్మకు సబ్రహ్మచారి యగురసమునే కావ్యజీవితముగ నంగీకరించుట సమంజసము. రసానుభవము బ్రహ్మానందానుభవము వంటిదిగదా! రసబ్రహ్మప్రతిపాదక మగుటచే సాహిత్యోపనిషత్తునకు దర్శనత్వము స్వతస్సిద్ధము, సర్వానుభవసిద్ధము నగుచున్నది. వేయేల! ధ్వనికారు లగు శ్రీమదానందవర్ధనాచార్యులు సాహిత్యము 'ఉపనిషత్తు' అని ప్రతిపాదించియే యున్నారు. కనుక సాహిత్యమునకుఁ గూడ దర్శనత్వము సర్వథా సిద్ధించుచున్నది. అందులోను నిది "ఆస్తికదర్శన" మనఁ దగును.

ఇట్టిసాహిత్యమునకు దర్శనత్వమును స్థాపించుటయే యీనా వ్యాసముయొక్క ముఖ్యోద్దేశము. ఈచర్చలో నే నెంతవఱకుఁ గడ తేరఁ గలిగితినో సహృదయులహృదయములే ప్రమాణములు.

శ్లో॥ అనౌచిత్యా దృతే నాన్య ద్రసభంగస్య కారణమ్.
ప్రసిద్ధౌచిత్యబంధ స్తు రసస్యోపనిష త్పరా!,

ఇతిశం

శిరోమణి.

కప్పగంతుల - లక్ష్మణశాస్త్రి

ఆస్థానవిద్వాన్

వనపర్తిసంస్థానము.

బ్రహ్మశ్రీ విద్వాన్ కే. పి. శంకర శాస్త్రులుగారు.

వీరిజన్మస్థానము మళయాళదేశములో శ్రీ శంకరభగవత్పాదుల జన్మస్థాన మగు 'కాలడి' గ్రామము. వీరు మైసూరు సంస్కృతకలాశాలలో శాస్త్రాధ్యయనమును జేసినవారు. మీమాంసావేదాంతసాహిత్యవిద్వత్పరీక్షలలో నుత్తమముగ నుత్తీర్ణు లగుటమాత్రము గాక వేదభాష్యపరీక్షలోఁ గూడ నుత్తీర్ణులై యోగాభ్యాసమున గొప్పయోగ్యతాపత్రము గూడ సంపాదించినారు. వీరివయస్సు దాదాపు 35 సంవత్సరములు. మైసూరు సంస్థానమునందు ఆస్థానవిద్వాంసులుగ నున్నారు. అనేకయోగ్యతాపత్రములు స్వర్ణపతకములు మైసూరుప్రభుత్వము వీరికి బహూకరించెను. వనపర్తి ప్రభువులపరీక్షాప్రకటనముఁ జూచి విద్వాంసు లగువీరు సముత్సుకులై యీసభకుఁ బరీక్షార్థులుగ విచ్చేసి పూర్వమీమాంసాశాస్త్రములోఁ బరీక్ష నిచ్చి యుత్తమబహుమానము నందినారు, వీరికి నాంధ్రభాషాపరిచయము లేనందున సంస్కృతభాషలో మీమాంసాశాస్త్రవ్యాసమును ముఖ్యముగ ధర్మమును బురస్కరించుకొని వ్రాసినారు. వీరివిషయనిర్వాచన పద్ధతి సులలితముగను మనోహరముగను నుండుటయు కాక సంస్కృతభాషాపరిచయము విశేషముగ లేనివారికి సయితము సుగమముగ నున్నది.

ఓమ్

ధర్మః

"ధర్మో విశ్వస్య జగతః ప్రతిష్ఠా"

ఇహ ఖలు శ్రూయతే తైత్తిరీయాణా ముపనిషది శిక్షావల్ల్యాః అంతే "సత్యం వద, ధర్మం చర" ఇతి. లోకే ఽపి వదంతి "ధర్మం చర త్యేష మహాత్మా" ఇతి శ్రీమద్వాల్మీకీయే ఽప్యాదావేవ ప్రశ్నవాక్యే దృశ్యతే "కో న్వస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్. ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ" ఇత్యాది: "ధర్మాత్మా సత్యసంధశ్చ రామః" ఇత్యాది తత్రైవ లక్షణవాక్యే ఽపి దృశ్యతే. తత్ర కో ఽసౌ ధర్మః? కింలక్షణకః? కింప్రమాణకః? కింప్రభేదో వా? ఇత్యాద్యాకాంక్షా సామాన్యతః సార్వజనికీ సముత్పద్యతే. అతో యథామతి విభవ మిహ తత్స్వరూపప్రమాణాదికం విమృశామః

చరాచరాత్మకే హ్యస్మిన్ ప్రపంచే బహవః ప్రాణినః ఇతరేచ బహవః పదార్థాః జాయమానా మ్రియమాణాశ్చ దరీదృశ్యంతే. తత్రాపి కేచన ప్రత్యహ ముత్పత్తివినాశశాలినః. కేచి త్కియంతంచి త్కాల ముషిత్వా మర్తారః. కేచి త్సుఖినో, ఽన్యేచ కేచి ద్దుఃఖినః. కతిపయే యశస్వినః. కతిచన మూర్ఖాః. అపరే కేచి ద్దరిద్రాః. ఇతరే కేచన ధనాఢ్యాః. ఇత్యాదివైలక్షణ్య మపి సర్వవిదిత మేవ. పరం త్వేవం జననమరణసుఖదుఃఖపరంపరారూపో ఽయం ప్రపంచః కుతో వా, కేన వా హేతునా సమజనీతి కుశాగ్రధిషణై రపి "ఇద మిత్థమే" వేతి శృంగగ్రాహికయా

స్వీయోహాపోహప్రతిభాశక్త్యా నిర్ధారయితుం నశక్యత ఇత్యుక్తి రపి నాత్యుక్తితాం, అతిశయోక్తితాం వా ప్రతిపద్యేత. ఏవంవిధప్రపంచవైచిత్ర్యస్య ప్రత్యక్షదృష్టేషు కశ్చి దపి కారణతాం న ప్రతిపద్యతే. వ్యభిచరితత్వాత్ అన్వయవ్యతిరేకాభ్యాం. నాప్యస్మదాదిదృష్టే రవిషయః కశ్చి దితి సువచం. నిర్ధారయితు మశక్యత్వాత్. స్వభావ ఏ వాయం ప్రపంచస్య. స ఏవ చాదృష్టో హేతు రుచ్యత ఇత్యపి న. ఏకజాతీయై రేవ సాధనైః నిర్మితే ష్వపి వస్తుషు ఏకజాత్యవచ్ఛిన్నే ష్వపి తరతమభావదర్శనేన ఉత్తమాధమభావోపలంభేన సన్నివేశస్వరూపవస్తుస్వభావస్య సామ్యే ఽపి స్వభావవాద స్యా ప్యయుక్తత్వాత్,

ప్రకృతికారణవాదో ఽప్యత ఏవ న సుసంగతః. యతః పాంచభౌతికప్రకృత్యపేక్షయా ఽతిరిచ్యతే నా? ఉతాహో న? తత్ర ద్వితీయకల్పే హి కారణ స్యైకజాతీయత్వాత్ కార్య స్యాపి వైలక్షణ్యం వినా ఐకరూప్యవిశిష్టే నైవ భవితవ్యం. దృశ్యతే తు కార్యే పండితపామరసాధారణ్యేన వైలక్షణ్య మవిప్రతిపన్నేషు. నచ వినాకారణవైచిత్ర్యం కార్యే తదుత్పత్తు మర్హతి. కారణానాం పంచభూతానాం (వ్యత్యాసతః) వైచిత్ర్యోత్పత్త్యా కార్యేషు వైచిత్ర్య మిత్యుక్తౌ తత్రాపి వైచిత్ర్యసంభవే కో హేతు రితి పరిశోధ్యో జాగర్త్యేవ. అతః ప్రకృతికారణతావాదో ఽనుపపన్న. అథాఽద్యః కల్పః, ప్రకృత్యతిరిక్త మేవ తు యత్కించి త్సకలప్రపంచస్య తద్వైచిత్ర్యస్య చ కారణ మితి స్వీక్రియతే, తదా తస్య కిం నామధేయం విరచ్యతే.? కిం ప్రాక్తనం కర్మేతి? అథాదృష్ట మితి? దైవ మితి? ఉత పుణ్యపాపరూప మితి వా? కథంచి దపి సైద్ధాంతికపక్షకుక్షిప్రవేశ ఏ వాఽఽపద్యేత. తాదృశస్య చ దైవాదృష్టాదిశబ్దితస్య ప్రత్యక్షాద్యనవగతస్య ధర్మాద నన్యత్వాభ్యుపగమే వా సర్వో వ్యవహారో ఽసామంజస్య మశ్నుతే. ఏవం

చ సకలవిధ స్యాపి ప్రపంచ స్యోత్పత్తిస్థితిలయాదిహేతుత్వం ధర్మ స్యైవ శిర
స్యాపన్నం. అత ఏ వేశ్వర స్సరజ్ఞ స్సర్వశక్త స్సర్వం జగ త్సృజ తీ త్యేత
దపి ధర్మస్య హేతుతాఽనాశ్రయణే దుర్నిరూపం. తథాహి-కిం స ర్వేశ్వర
స్స్వాతంత్ర్యేణ సుఖదుఃఖాదిమయం జగ దిదం సృజతి? ఆహోస్విత్కర్మసా
పేక్షః? ఆద్యపక్షే ఈశ్వర స్యాపి విషమజగత్సృష్ట్యా పక్షపాతిత్వాపత్తిః.
ద్వితీయే తు పుణ్యాపుణ్యకర్మరూపధర్మాధర్మయో రపి జగద్వైచిత్ర్యకారణ
త్వ మాపన్న మే వేతి (కర్మణః) ధర్మ స్యైవ ప్రాధాన్యాపత్త్యా ఈశ్వరోఽ
పి "తద్ధేతో రేవ తద్ధేతుత్వే సిద్ధే మధ్యే కిం తేన" ఇతిన్యాయవిషయ
తాం ప్రతిపద్యతే. అతః ఈశ్వరో ఽపి ధర్మాధర్మసాపేక్ష ఏవ తత్తత్సృ
ష్ట్యాదికం కరోతీ త్యవశ్య మకామే నా ప్యేష్టవ్యం. అతఏవ చోక్తం భగ
వతా బాదరాయణేన :—"వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వా త్తథాహి
దర్శయతి" ఇతి. ఏవంచ ధర్మాధర్మనిమిత్తకత్వే జగద్వైలక్షణ్యాదేః సిద్ధే-
ఇదానీం కో ఽసౌ ధర్మః? ఇత్యాగి చింత్యతే-"శ్రేయస్సాధనభూతోఽ
ర్థో ధర్మః" ఇతి సామాన్యతో ధర్మస్వరూపలక్షణం. మనుష్యాణాం తత్త
ద్విభాగాంతర్గతానాం స్వస్వశ్రేయసో య దలౌకికం సాధనం సప్రయోజన
కం చ స ఏవ ధర్మ ఇతి ఫలితమ్. అతఏవ శ్రీకుమారిలభట్టా అపి శ్లోక
వార్త్తికే ధర్మస్వరూపం నిరనయన్. భగవాన్ జైమిని రపి "అథాతో
ధర్మజిజ్ఞా" సేతి ధర్మజిజ్ఞాసాం ప్రతిజ్ఞాయోత్తరసూత్రే ణేత్థం ధర్మం లక్ష
యామాస. "చోదనాలక్షణో ఽర్థో ధర్మః" ఇతి. త త్రాదిమస్య శాస్త్రా
రంభసూత్రస్య తావ దయ మర్థః; అథశబ్దః ఆనంతర్యవచన స్సన్ ధర్మజిజ్ఞా
సాయాః అర్థా ద్వేదాధ్యయనానంతర్యం గమయతి. తథాచ- అథ=వేదా
ధ్యయనానంతరం, అతశ్శబ్దో హేత్వర్థకః. అధ్యయనస్య అర్థజ్ఞానరూపప్ర
యోజనవత్త్వా ద్ధేతోః, తాదృశార్థజ్ఞానస్య చ విచార మంతరా అసంభ

వాత్ - ధర్మవిచారః కర్తవ్యః ఇతి.

అయమత్రాశయః

"స్వాధ్యాయో ఽధ్యేతవ్యః." "బ్రాహ్మణేన నిష్కారణం షడఙ్గో వేదః అధ్యేయో జ్ఞేయశ్చ" ఇత్యాదిశ్రుతిస్మృతివచనైః స్వపిత్రాదిపరంపరాప్రాప్తవేదశాఖాధ్యయనం అవశ్యం కర్తవ్యం. తస్య చ ప్రయోజనాకాంక్షాయాం, దృష్టే సంభవత్యదృష్టకల్పనాయా అన్యాయ్యత్వాదర్థజ్ఞానమేవానుష్ఠానోపయుక్తం ప్రయోజనమితి వక్తవ్యం. అర్థజ్ఞానం చ నిశ్చయాత్మకం విచారమంతరా న సంభవత్యేవ. తథాహి- వేద ఏవ తావత్తత్రతత్రార్థనిర్ణయం విచారపూర్వకం ప్రతిపాదయతి. యథా అగ్నిహోత్రాద్యవస్థానవిషయే. పిండపితృయజ్ఞాదౌ చ హవిశ్శేషస్య ప్రాశ్యత్వాప్రాశ్యత్వవిషయే. దీక్షితేన హోతవ్యం న వేత్యంశే. ఆధానోత్తరం పవమానేష్టిభ్యో ఽగ్నిహోత్రం హోతవ్యం న వేత్యాద్యేషు చ బహుత్ర విషయేషు. ఏవం తావత్ప్రథమసూత్రేణ ధర్మజిజ్ఞాసాం ప్రతిజ్ఞాయ స ధర్మః కింలక్షణకః? కింప్రమాణకో వేతి జిజ్ఞాసాయాం స్వయం సూత్రయామాస "చోదనాలక్షణో ఽర్థో ధర్మః" ఇతి. అయమత్ర సూత్రార్థః. చోదనా (వేదఘటక) విధివాక్యం లక్షణం ప్రమాణం యస్య తాదృశః, అర్థః=శ్రేయోరూపప్రయోజనవిశిష్టశ్చ జ్యోతిష్టోమసంధ్యావందనాదిరూపో ఽర్థః ధర్మః ఇత్యుచ్యతే ఇతి. ఏతేనచ సూత్రేణ చోదనాశబ్దితస్య వేదస్యైవ ధర్మే ప్రమాణత్వమపి సూచితం. తథాచ వేదేన (ప్రయోజనముద్దిశ్య) శ్రేయస్సాధనత్వేన పురుషాణాం యద్విధీయతే స ఏవ ధర్మ ఇతి ధర్మస్వరూపముక్తం. లక్షణం చోపపాదితం ధర్మే వేదస్యైవ ప్రమాణత్వమిత్యనేనైవ సూత్రేణోక్తం భవతీతి ఆరంభే

సూచితానాం త్రయాణాం ప్రశ్నానాం సిద్ధప్రాయ ముత్తరం. అర్థాచ్చ వేదేన నిషిద్ధో ఽనృతవదనకళంజభక్షణపరస్వాపహరణాదిరూప శ్చానర్థ సాధనభూతో ఽధర్మ ఇతి సూచితం భవతి. అతఏవ భగవాన్ భాష్య కార ఆహ- "అధర్మో ఽపి హింసాదిలక్షణో జిజ్ఞాస్యః పరిహారాయ" ఇతి. అత్ర ప్రసంగా త్కించిదివ వేదశబ్దార్థో విచార్యతే:—తథాహి- కో నా మ వేదః? కింలక్షణక శ్చ? యేన బోధితో ఽర్థో ధర్మ ఇతి ఘుష్యతే ఇతిచేత్ -

"ప్రత్యక్షే ణానుమిత్యా వా య స్తూపాయో న బుధ్యతే,
ఏనం విదంతి వేదేన తస్మా ద్వేదస్య వేదతా"

ఇ త్యుక్త్యా ప్రత్యక్షానుమానాదిలౌకికప్రమాణై రనవగమ్యః అలౌకికం పురుషార్థోపాయం యోబోధయతి స వేద ఇ త్యుచ్యతే. స చాపౌరుషేయశబ్దరాశిరూపః. తథా "చాలౌకిక శ్రేయస్సాధనబోధకాపౌరుషేయశబ్దసమూహో వేదః" ఇతితల్లక్షణం సిద్ధం భవతి. స చ వేదో వాక్యసమూహాత్మకత్వే ఽపి న పౌరుషేయః. బలవత్పౌరుషేయత్వసాధకమానశూన్యత్వే సతి స్మర్యమాణకర్తృకత్వాభావాత్. వ్యతిరేకేణ భారత రామాయణాదివత్.

"ఛందాంసి జజ్ఞిరే తస్మాత్, యజు స్తస్మా దజాయత," "అగ్నే రృగ్వేదః, వాయో ర్యజుర్వేదః, ఆదిత్యా త్సామవేదః," ఇత్యాదివేదవాక్యై రేవ తస్య పౌరుషేయత్వం గమ్యతే కాఠకాదిసమాఖ్యా ఽప్యస్తి. నైయాయికాదయ శ్చాపరే దార్శనికాః పౌరుషేయత్వం బ్రువతే. తథాచ కథ మపౌరుషేయతా సిద్ధ్యే దితి నాఽఽశంకనీయం. తాదృశవాక్యానా ముచ్ఛ్వాసనిశ్వాసవ దప్రయత్నే నైవ విరాడ్రూపా ద్బ్రహ్మణః

అగ్న్యాదిదేవేభ్య శ్చ తపస్వద్భ్యః వేదపురుష శ్శబ్దాఽత్మనా ప్రాదుర్బభూవే త్యభిప్రాయకత్వస్య సునిర్ధారితత్వాత్. కాఠకాదిసమాఖ్యా శ్చ "తేన ప్రోక్త" మి త్యర్థకప్రత్యయాంతశబ్దబోధ్యాః సంప్రదాయప్రవర్తకతా మేవ తేషాం బోధయంతి. నతు తత్కర్తృతాం వేదస్య గమయంతి. అత ఏవచ శ్రుతి ర్దృశ్యతే-

"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం, యో వై వేదాం శ్చ ప్రహిణోతి తస్మై" ఇతి. స్మృతి శ్చ-

"అనాదినిధనా నిత్యా వా గుత్సృష్టా స్వయంభువా"

ఇ త్యనాదితాం వేదస్య గమయతి. అన్య చ్చ-

"యుగాంతే ఽంతర్హితా న్వేదా న్సేతిహాసా న్మహర్షయః
తపసా లేభిరే పూర్వ మనుజ్ఞాతా స్స్వయంభువా"

ఇతి ఋషీణాం మంత్రద్రష్టృత్వ మేవ. న కర్తృత్వం; కాఠాదయ శ్చాధునాతనాధ్యాపకవ త్సంప్రదాయప్రవర్తకా ఏవ. తద ప్యుక్తం.

"వేద స్యాధ్యయనం సర్వం గుర్వధ్యయనపూర్వకం,
వేదాధ్యయనరూపత్వా దధునాఽధ్యయనం యథా" ఇతి.

అనేన చ "వేదః పౌరుషేయః వాక్యకదంబరూపత్వాత్ భారతాదివత్" ఇ త్యనుమానే స్మర్యమాణకర్తృకత్వరూపో ధిదుష్టో హేతు రి త్యుక్త్వా ప్రత్యనుమానం ప్రదర్శితం భవతి. యేతు కేచి న్నైయాయికాదయో వేద స్యేశ్వరోక్తత్వేన పౌరుషేయత్వ మేవ సమర్థయంతే తేషా మపి న భారతాదివ త్పౌరుషేయత్వ మభిప్రేతం. కింతు ఆద్యోపదేష్టృత్వరూపం, సంప్రదాయప్రవర్తకత్వ మేవ. అన్యోచ్చారణనిరపేక్షోచ్చారణవిషయ

త్వాత్మకం, అప్రయత్నే నైవోచ్ఛ్వాసాదివ త్ప్రాదుర్భూతత్వం. తదపి శ్రూయతే-

"అస్య మహతో భూతస్య నిశ్వసిత మేతత్,య దృగ్వేదో యజుర్వేద స్సామవేదో ఽథర్వవేదః" ఇత్యాది.

వేదాపౌరుషేయత్వవిషయే చ బహ్వేవ పరాక్రాంతం పూర్వసూరిభి రితి నేహ ప్రతన్యతే. సచ వేదః- మంత్రబ్రాహ్మణయో ర్వేదనామధేయ మితి మంత్రబ్రాహ్మణరూపేణ ద్వేధా విభక్తో ఽపి బ్రాహ్మణభాగస్యాపి పున రవాంతరభేదపరీక్షాయాం ఆహత్య విధి, నిషేధ, అర్థవాద, మంత్రరూపేణ, స్థూలరూపేణ చతుర్విధో భవతి.

తత్ర "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత;అహరహ స్సంధ్యాముపాసీత;అగ్నయే ఽనుబ్రూహి"ఇత్యేవం లిఙ్,లోట్,తవ్యప్రత్యయాన్యతమఘటితః పురుషప్రవృత్తిబోధక వేదభాగః విధిభాగ ఇ త్యుచ్యతే. "నానృతం వదేత్;న మాంస మశ్నీయాత్" ఇత్యాదినఞ్ ఘటితవాక్యకదంబకం నిషేధ ఇ త్యభిధీయతే. "ఇషే త్వా; ఉభా వా మింద్రాగ్నీ" ఇత్యాదిరూపః,కర్మాంగద్రవ్య దేవతాద్యన్యతమప్రతిపాదకో భాగో మంత్రభాగ ఇ త్యుచ్యతే. విధినిషేధవాక్యసన్నిహితః, విధేయనిషేధ్యార్థస్తుతినిందాఽన్యతరపరః భాగః అర్థవాద ఇ త్యుచ్యతే.స చార్థవాద స్త్రివిధః(1) గుణవాదః (2) అనువాదః (3) భూతార్థవాద శ్చేతి. ప్రత్యక్షాదిమానాంతరవిరుద్ధార్థకో గుణవాదః. యథా-"గ్రావాణః ప్లవంతే. శృణోతు గ్రావాణో విదుషో ను యజ్ఞగ్ం శృణోతు దేవః స ప్రజాపతి రాత్మనో వపా ముదఖిదత్"ఇత్యాదిః.మానాంతరసిద్ధార్థబోధకః "అగ్ని ర్హిమస్య భేషజం"ఇత్యాదిరూపో ఽనువాదశ్శబ్దితః. మానాంతరవిరోధ,తత్సిద్ధిభ్యాం రహితార్థబోధకః "వాయు ర్వై క్షేపిష్ఠా దేవతా" ఇత్యాదిరూపః భూతార్థవాద ఇ త్యు

చ్యతే. అపరో ఽపి ప్రభేదః "అగ్నిహోత్రం, జ్యోతిష్టోమః, అశ్వమేధః" ఇత్యాది ర్నామధేయ మితి శబ్దితో విద్యతే. తత్ర విధినిషేధవాక్యయోః సాక్షాద్ధర్మాధర్మయోః ప్రామాణ్యం, అజ్ఞాతాబాధితార్థబోధకత్వాత్. అర్థవాదస్య చ-తత్తదర్థస్తుతినిందాఽన్యతరబోధనేన కించి ద్వ్యవహితం ప్రమాణత్వం. మంత్రాణా మనుష్ఠేయార్థస్మారకత్వేన, నామధేయభాగస్య చ సంకల్పాదౌ తత్తత్కర్మనామోల్లేఖనద్వారా త దితి కృత్వోఽపి వేదరాశిః సాక్షా త్పరంపరయా వా ధర్మం ప్రతిపాదయతీతి త స్యైవ ధర్మప్రమాణమూర్ధన్యత్వం. పరంతు చోదనాసూత్రే-విధినిషేధవాక్యయో స్సాక్షా త్తదావేదకత్వం మనసి కృత్వా

"చోదనేతిక్రియాయాః ప్రవర్తకంవచనం"ఇతి భాష్యం ప్రవృత్తం. వార్తికకృద్భి శ్చ "చోదనా చోపదేశ శ్చ విధి శ్చైకార్థవాచినః"ఇత్యుపవర్ణితం. నతు విధినిషేధవ్యతిరిక్తభాగస్యప్రామాణ్యాభావాభిప్రాయేణ. స్థాపితం చ సూత్రకృతా భగవతా జైమినినా ప్రథమాధ్యాయస్య ద్వితీయపాదే అర్థవాదానాం మంత్రాణాం చ ప్రామాణ్యం, చతుర్థే చ నామధేయపాదాఖ్యే నామధేయప్రామాణ్య మితి- వేదేన శ్రేయస్సాధనత్వేన విదితోఽర్థోధర్మః సచ జ్యోతిష్టోమ-దర్శపూర్ణమాస-సంధ్యావందనాగ్నిహోత్రాదిః. తజ్జన్యం చపుణ్యాదృష్టాదిశబ్దితం అపూర్వాఖ్యం ధర్మపదవ్యపదేశ్యం. అన్యథా ధర్మస్య క్రియారూపత్వేఉచ్యమానే క్రియాయాః కించిత్కాలావస్థాయిన్యాః ప్రత్యక్షత ఏవ వినాశదర్శనేన .కాలాంతరదేశాంతరదేహాంతరాదిభోగ్యఫలజనకత్వం దురుపపాదమాపద్యేత. తతశ్చ ప్రవృత్త్యనుపపత్తిః. ఇత్యతః అపూర్వాదృష్టాదిశబ్దిత మాత్మసమవేతం చ కించి దవశ్య మభ్యుపేయం. సఏవచ ధర్మశబ్దస్య ముఖ్యో ఽర్థః. తజ్జనకత్వా చ్చ క్రియారూపో ఽపి ధర్మశబ్దే నోచ్యతే. అతఏవ చాదృష్టరూపధర్మ స్యాధర్మస్య చ కీర్తనపా

యశ్చిత్తాదినాశ్యత్వ ముచ్యమానం యుజ్యతే. క్రియారూపత్వా చ్చ-

"ధర్మ స్స్వనుష్ఠితః పుంసాం విష్వక్సేనకథాసు యః"
ఇత్యాదా అనుష్ఠేయత్వ మ ప్యుపపద్యేత. ఇతి.

న న్వీదృశే ధర్మే కిం వేద ఏక ఏవ ప్రమాణం? ఉతాన్య దపి కించిత్ప్రమాణీభవితు మర్హతి? ఇతి చే దత్రోచ్యతే:—సంత్యన్యా న్యపి ప్రమాణాని ధర్మాధర్మయోః స్మృత్యా దీని. తథాహి:—మన్వాదీనా మేవోక్తిః; "వేదో ఽఖిలో ధర్మమూలం, తద్విదాం చ స్మృతిశీలే" ఇతి గౌతమః.

వేదో ఽఖిలో ధర్మమూలం స్మృతిశీలే చ తద్విదాం
ఆచార శ్చైవ సాధూనాం ఆత్మన స్తుష్టి రేవ చ"
"పురాణన్యాయమీమాంసాధర్మశాస్త్రాంగమిశ్రితాః,
వేదాః స్థానాని విద్యానాం ధర్మస్య చ చతుర్దశ,
ఆయుర్వేదో ధనుర్వేదః గాంధర్వం చేతి త త్త్రియం'
అర్థశాస్త్రం చతుర్థం చ విద్యా హ్యష్టాదశైవ తు."

ఇతిచ చతుర్దశవిద్యాస్థానాని అన్యత్రాపిపరిగణితాని.

తత్ర స్మృత్యాదీనాం కథం ధర్మమానత్వం? కిం సాక్షా దేవ? ఆహోస్వి ద్వేదమూలకత్వేన? ఇ త్యేత ద్విమృశ్యతే. తత్రా ప్యాదా వుపోద్ఘాతరూపేణ కించి దిద ముపన్యస్యతే. ధర్మో వేదప్రమాణకః. తజ్జ్ఞానం చ ప్రమాణభూతవేదార్థవిచార మంతరా న సంభవ తీ త్యుక్తం. అపౌరుషేయాణాం చ వేదవాక్యానాం తాత్పర్యవిషయీభూతార్థనిర్ణయో న సామాన్యతః పురుషమతిగోచరీభవితు మర్హతీ త్యతో భగవా న్జైమిని రాచార్యః వేదార్థనిర్ణాయకన్యాయకదంబకరంబితాం ద్వాదశలక్షణీం "అ

థాతో ధర్మజిజ్ఞా"సే త్యారభ్య "అన్వాహార్యే చ దర్శనా"దిత్యన్తైః సాగ్రత్రిసహస్రసూత్రైః సూత్రితాం ధర్మమీమాంసాం సూత్రయామాస. తత్రత్య మాదిమం ద్వితీయం చ సూత్రద్వయం "అథాతో ధర్మజిజ్ఞాసా-చోదనాలక్షణో ఽర్థో ధర్మః" ఇతి. తత్ర తావ దాదిమే ప్రమాణాధ్యాయే ధర్మప్రమాణవిచారః. సాక్షా త్పరంపరయా వా ధర్మప్రమాణత్వేన సమ్మతానాం పూర్వోక్తానాం "అంగాని వేదా శ్చత్వారః" ఇత్యాదిచతుర్దశవిద్యాస్థానానాం వేదావాంతరభాగాత్మకమంత్రార్థవాదవిధినిషేధనామధేయానాం చ కయా కయా విధయా ప్రామాణ్యం సంపద్యతే? ఇ త్యేతాదృశో విచారః ధర్మపాద, అర్థవాదపాద, స్మృతిపాద, నామధేయపాదాత్మకప్రథమాధ్యాయేన సంగృహీతః. ద్వితీయే చ తత్తచ్ఛాఖాంతరనిరూపితానాం కర్మణా మగ్నిహోత్రాదీనాం కిం భేదః? ఉతాభేదః? ఇతి సవిస్తరం సన్యాయోపేతం కర్మభేదనిరూపణపరం ద్వితీయం లక్షణం. తృతీయే చాంగాంగిభావవిచారః. చతుర్థే ప్రయోజకత్వం నిర్ణీతం. పంచమే ప్రయోగవిధిప్రాపితానా మంగానాం పౌర్వాపర్యవిశేషరూపక్రమవిచారః ప్రవర్తితః. షష్ఠే చాధికారనిర్ణయః. సప్తమాష్టమాధ్యాయయోః ప్రకృతితో వికృతి ష్వంగానాం సామాన్యతో విశేషత శ్చాతిదేశప్రకారవర్ణనం. నవమే వికృతిషు త్రివిధోహప్రపంచనం. దశమే అతిదిష్టాంగేషు క్వచి ద్బాధవిచారః. ఏకాదశే అనేకప్రధానోద్దేశేన విహితానా మతిదేశప్రాప్తానాం చాంగానాం అనేకోద్దేశేన సకృదనుష్ఠానరూపం తంత్రం ప్రతిపాదితం. ద్వాదశే చ ప్రాసాదప్రదీపన్యాయేన అన్యార్థ మనుష్ఠితై రేవాంగై రన్యస్యోపకారసిద్ధ్యా పున రనుష్ఠానపర్యవసాయీ ప్రసంగః ప్రతిపాదితః. ఏవం ద్వాదశలక్షణీప్రతిపాద్యార్థసంగ్రహ స్సంగృహీతః.

తదుత్తర మధ్యాయచతుష్టయం సంకర్షకాండాభిధం ఆచా

ర్యజ్జైమినినా విరచిత మపి తద్భాగస్య కర్మకాండే అపేక్షానియమాభావా న్నోల్లిఖితం. ఏవంస్థితే ప్రకృత మనుసరామః - తత్ర తావత్ ధర్మప్రమాణ ప్రామాణ్యనిర్ణయపరే ప్రథమే ఽధ్యాయే ప్రథమపాదేన ప్రాధాన్యేన విధివాక్యానాం, ద్వితీయపాదేన మంత్రార్థవాదవాక్యానాంచ ప్రామాణ్యం సువిశద ముపవర్ణ్య తృతీయపాదే మంత్రార్థవాదోపజీవిప్రమాణ్యానాం స్మృత్యాచారాదీనాం ప్రామాణ్యవ్యవస్థాం చికీర్షుః భగవా నిత్థం సూత్ర యామాస జైమినిః "ధర్మస్య శబ్దమూలత్వా దశబ్ద మనపేక్షం స్యాత్ - అపివా కర్తృసామాన్యా త్ప్రమాణ మనుమానం స్యాత్" ఇతి. అత్ర చే ష్ట మధికరణరచనా కర్తవ్యా- తథాహి:—అధికరణంనామ--

"విషయో విశయ శ్చైవ పూర్వపక్ష స్తథోత్తరం,
ప్రయోజనం సంగతి శ్చ శాస్త్రే ఽధికరణం మతం' 'ఇతి.

అభియుక్తోక్తేః. విషయాదిషడవయవాత్మకం ప్రయోజనవర్జం విష యాదిపంచాంగకం వా -తత్ర ప్రకృతాధికరణే మన్వాదిస్మృతయః విచా ర్యత్వేన విషయాః. తాః ధర్మాధర్మయోః ప్రమాణం న వేతిసంశయః- సంగతి స్తు—"అ థాతో ధర్మజిజ్ఞా" సే త్యారంభసూత్రే ధర్మాదిస్వరూప జిజ్ఞాసాయా ఇవ తత్ప్రమాణజిజ్ఞాసాయా అపి ప్రథమాధ్యాయార్థత్వేన ప్రతిజ్ఞాతత్వాత్ ధర్మాదిప్రమాణప్రామాణ్యనిరూపణపరప్రథమాధ్యాయ సంగతిః. వేదాతిరిక్తధర్మప్రమాణనిరూపణపరపాదాంతర్గతత్వా త్పాదసం గతి రప్యస్త్యేవ. అనంతరసంగతి స్తు వ్యవహితపూర్వపాదాంతే తావత్ విధినిషేధవాక్యానాం ప్రామాణ్యం న్యరూపి. తదనంతరం ద్వితీయే అర్థ వాదాదీనా మి త్యుక్తం. తత్ర స్మృత్యాచారయోః విధినిషేధమూలక త్వవత్.

"మహోక్షం వా మహాజం వా శ్రోత్రియా యోపకల్పయేత్"

ఇత్యాదిస్మృతేః “తద్యత్రైవాదో మనుష్యరాజ ఆగతే ఽన్యస్మిన్ వా
అర్హతి. ఉక్షాణాం వేహతం వాక్షదంతే.” ఇత్యాద్యర్థవాదమూలకత్వ
స్య “న పచే దన్న మాత్మనే” ఇత్యాదిస్మృతీనాం “మోఘ మన్నం విందతే
అప్రచేతాః,” ఇత్యాదిమంత్రమూలకత్వస్య చ దర్శనేన స్వమూలభూత
మంత్రార్థవాదప్రామాణ్యోపజీవ్యత్వరూపా శాస్త్రసంగతి స్తు స్పష్టైవ.
ధర్మస్వరూపప్రమాణాదినిర్ణాయకశాస్త్రాంతర్గతత్వాత్. తత్రైవం పూర్వః
పక్షః-అప్రమాణం స్మృత్యాదయ ఇతి-తథాహి స్మృతీనాం కర్తృస్మరణా
త్ తత్కర్తృభి స్సాధ్యసాధనభావం కుతశ్చి దవధార్య తాః ప్రణీతా ఇ
త్యేష్టవ్యం. తదవధారణం చ న ప్రత్యక్షాదినా భవతి, తేషాం ధర్మాధర్మ
యో రప్రవృత్తేః. అతఏవహి స్మర త్యాపస్తంబాచార్యో ఽపి-“నహి
ధర్మాధర్మౌ చరతః ఆవం స్వ ఇతి, యం శిష్టాః ప్రశంసంతి స ధర్మః యం
గర్హయంతే సో ఽధర్మ” ఇతి. అపిచ తయోః ప్రత్యక్షత్వే హి న కస్యాపి
వివాదో ఽభవిష్యత్. అస్తి చాత్ర మహతీ విప్రతిపత్తి ర్దార్శనికానా మ
పీతి. శబ్దేన చే త్తదవధారణం, స శబ్దః కిం కృతకస్మృత్యంతరూపః? ఆహో
నిత్య ఏవ. నాద్యః శిష్టాకోపాధికరణే శాక్యాదిస్మృతీనాం ప్రామాణ్యస్య
నిరసిష్యమాణత్వాత్. ద్వితీయే ఽపి స కిం ప్రత్యక్షః? ఉతానుమే
యః? న ప్రథమో ఽనుపలంభాత్. న ద్వితీయః మన్వాదిస్మృతేః భ్రాంత్యా
దిమూలత్వే నాప్యుపపత్తే అనుమితశ్రుతిమూలకత్వకల్పనే ప్రమాణాభా
వాత్. అపరథా శాక్యస్మృతే రపి తద్వదేవ ప్రామాణ్యాపాతాత్. న
చేదానీం తత్స్మృతిమూలశాఖా ఉత్సన్నా ఇతి కల్పయితు ముచితం.
మాత్రామాత్ర స్యాప్యపరిత్యాగినా మధ్యేత్రాణాం అనేకస్మృతిమూల
భూతశాఖాత్యాగకల్పన స్యాన్యాయ్యత్వాత్.

“ఏకవింశాధ్వసంయుక్త మృగ్వేద మృషయో విదుః,
సహస్రాధ్వా సామవేదో యజు రేకశతాధ్వకం,

నవాధ్వా ఽథర్వణో ఽన్యే తు ప్రాహుః పంచదశాధ్వకమ్."
ఇతి షడ్గురుశిష్యేణ శాఖాపరిగణనాత్ ఏకత్ర దేశే తాసాం పాఠాభావే ఽపి దేశాంతరే సంభవాత్. నచ –"ధన్వ న్నివ ప్రపా అ" సీత్యాది మంత్రమూలకత్వస్య "ప్రపా ప్రవర్తయితవ్యా" ఇత్యాదిస్మృతిషు దర్శనాత్. మన్వాదీనాం చ వేదమూల కార్థాభిధాయిత్వేన సత్యవాదిత్వావగతేః సర్వవాక్యే ష్వేవం విశ్వాసోపపత్తి రితి వాచ్యం. మంత్రాదీనాం విధాయకత్వాభావేన స్వతఃస్మృతిమూలత్వాసంభవాత్. అన్యచ్చ మన్వాదీనా మాప్తత్వేన తద్గ్రంథప్రామాణ్య మూరీకర్తవ్యం. ఆప్తోక్తిజవ్యవహారేషు ప్రామాణ్యహేతుభూతసమ్మూలత్వస్య స్వస్మరణేన వ్యాప్తత్వాత్ వ్యాపకస్మరణాభావే వ్యాప్యసమ్మూలత్వ స్యా ప్యభావః ప్రసిద్ధ ఏవ. ఏవ మాచారే ష్వపి సమ్మూలత్వాసంభవో ద్రష్టవ్యః. అతశ్చ స్మృతీనా మాచారాదీనాం చ భ్రాంతిమూలకత్వ మే వాస్తీతి నైషాం ధర్మవిషయే ప్రామాణ్య మితి. ఏవం ప్రాప్తే సిద్ధాంతః :—

"అపివా కర్తృసామాన్యా త్ప్రమాణ మనుమానం స్యాత్"
మన్వాదిస్మృతిప్రణేతౄణాం హి అదృష్టభ్రాంత్యాదిమూలకం స్మృతిప్రణయనం భవతా వక్తవ్యం-అదృష్టకల్పనా చ దృష్టావిరోధినీ లఘుభూతా చ ప్రమాణం స్యాత్ -న విపరీతా-ఇహ చైషాం స్మృతికరణే మూలత్వేన భ్రాంతౌ కల్ప్యమానాయాం అష్టకాదివాక్యేభ్య స్తత్ప్రణేతృభ్యో ధర్మత్వావగతి రష్టకాదీనాం దృశ్యమానా విరుధ్యేత. తదా చ సర్వాభ్యుపగతతత్ప్రామాణ్యస్య బాధః. అద్యావధి మన్వాదీనా మితరేషాం చ తద్భ్రాంత్యనువృత్తిః. ఇత్యాద్యనేకా-దృష్టవిరోధినీ చ అదృష్టకల్పనా ప్రసజ్యతే. శ్రుతిమూలత్వకల్పనే తు మహ ల్లాఘవం. సకలశిష్టప్రామాణ్యాదయ శ్చ తదనుగుణా ఏవ సంపాద్యంతే ఇతి న విరోధావకాశో ఽపి-మన్వాదీనాం

చ త్రైవర్ణికత్వా చ్ఛిష్టాగ్రణీత్వా త్సాక్షాత్కృతధర్మత్వా చ్చ లోకానుగ్రహైకపరతయా చ మూలశ్రుత్యుపలంభో ఽప్యుపపద్యత ఏవ.న శాక్యాదీనాం-అతథాత్వా త్తేషాం.న చేత్థంశంకనీయం-యది తేషాం స్వస్వస్మృతివాక్యమూలభూతా శ్శ్రుతయః విజ్ఞాతా స్స్యుః తదా తా న్యేవ వేదవాక్యాని కిమర్థ ముద్ధృత్య న శిష్యముఖేన ప్రవర్తితాని.? యేన నిర్మూలత్వాశంకైవ నిర్మూలా భవేత్.ఇతి వేదవాక్యప్రవర్తనే హి విశిష్టక్రమవిచ్ఛేదాఽపత్త్యా స్స్వాధ్యాయనాశాఽపత్తేః.:శాఖాఽంతరాధ్యేతృపురుషేభ్యోఽర్థమాత్రం విజ్ఞాయాపి స్మృతిప్రణయనసంభవా చ్చ. యద ప్యవశ్యసమర్పణీయస్య మూలస్య అనుపనిర్దేశా దభావ స్తస్య నిశ్చీయత ఇతి,తదపి “వేదో ఽఖిలో ధర్మమూలం సర్వో ఽభిహితో వేదే”ఇతి సామాన్యతో వేదాఖ్యమూలసమర్పణాత్. సంప్రదాయవిచ్ఛేదాఽపత్తిభియా తు విశేషతః ప్రతివాక్యం మూలాసమర్పణా దసాధకం. తథాచ సిద్ధం మన్వాదిస్మృతీనాం ప్రత్యక్షపఠితశ్రుతిమూలకత యైవ ప్రామాణ్యం. అష్టకాప్రతిపాదకకతిపయస్మృతివచనమూలం లింగ ముప్యుపలభ్యమాన మత్రోల్లిఖ్యతే

౧ “యాం జనాః ప్రతినందంతి రాత్రిం ధేను మివాయతీం సంవత్సరస్య యా పత్నీ సా నో అస్తు సుమంగలీ. అష్టకాయై సురాధసే స్వాహా” ఇత్యష్టకాదేవతాప్రకాశకమంత్రః “ఏషా వై సంవత్సరస్య పత్నీ యా దేకాష్టకా” ఇత్యర్థవాద శ్చ ప్రత్యక్షః.

౨ “ధన్వ న్నివ ప్రపా అసి త్వ మగ్న ఇయక్షవే పూరవే ప్రత్న రాజన్” ఇతి ప్రపాకర్తవ్యతాబోధకస్మృతిమూలమ్.

3 “స్థల మోదకం పరిగృహ్ణాం త్యాశిషా యజ్ఞం యజమానః పరిగృహ్ణాతి” ఇతి తడాగనిర్మాణస్య మూలమ్.

౪ "ఏవం గురు రనుగంతవ్యః" ఇత్యాదిస్మృతేః తదాచారస్య చ చయన ప్రకరణగతః, "తస్మా చ్ఛ్రేయాగ్ంసం పాపీయాన్ పశ్చా దన్వేతి" ఇత్యర్థవాదః మూలమ్.

౫ "య దేకస్మిన్ యూపే ద్వే రశనే పరివ్యయతి తస్మా దేకో ద్వే జాయే విందతే, య న్నైకాగ్ం రశనాం ద్వయో ర్యూపయోః పరివ్యయతి తస్మా న్నైకా ద్వౌ పతీ విందతే." ఇతి శ్రుతిః. ఏకస్యాః స్త్రియాః ఏకస్మిన్ జన్మ న్యేకః పతిః. పుంస స్తు నైకా అపి భార్యాః భవితు మర్హంతీతి గమయతి.

౬ రజస్వలాదినియమబోధికాః శ్రుతయః స్మృతిమూలభూతాః "తస్మా న్మలవద్వాససా న సంవదేత" ఇత్యారభ్య "యా స్నాతి తస్యా అప్సు మారుకో, యా ఽభ్యంక్తే తస్యై దుశ్చర్మా, యా రజ్జుం సృజతి తస్యా ఉద్బంధుకః" ఇత్యాదీని బహూని వాక్యాని ప్రత్యక్షా ణ్యేవ.

౭ ఏవం తత్తన్మంత్రజపకాలే ఋష్యాదిస్మరణ మావశ్యక మిత్యత్ర "యో హ వా అవిదితఛందోదేవతా ఽఽర్షేయబ్రాహ్మణేన మంత్రేణ యజతే యాజయతి వా గర్తపత్య మేవ త ద్భవతి" ఇతి. కింబహునా శిక్షా వ్యాకరణాదిషడంగాని కల్పసూత్రాదయ స్సర్వే ఽపి ప్రత్యక్షపఠితశ్రుతిమూలా ఏవ. విశకలితాసు శ్రుతిషు తత్తచ్ఛాఖాసు విప్రకీర్ణానాం ధర్మాణాం విజ్ఞానసౌకర్యార్థం పరమకారుణికై ర్మహర్షిభి స్తత్తదర్థానాం ఏకీకరణపూర్వకం తత్తత్స్మృతయో విరచితా స్తత్తదర్థస్మరణపూర్వకం. అతఏవ తాః స్మృతయ ఇత్యుచ్యంతే. అన్యే ద్వష్టకాదిస్మృతివాక్యానాం ప్రత్యక్షశ్రుతిమూలకతాయా స్సర్వా ద్యైత్మసమ్మతత్వేన తత్సామాన్యా దితర దప్యనుమానం =స్మృతివచనం ప్రమాణ మేవ ధర్మాధర్మవిషయే ఇతి నిశ్చప్రచం. ప్రయోజనం పూర్వోత్తరపక్షవిమర్శనేన సులభావగతం" ఇతి "ప

రంతు ఇదం స్మృతీనాం వేదమూలకతయా ప్రామాణ్య మౌత్సర్గికం జ్ఞేయం. యత్ర స్మృతివచనస్య ప్రత్యక్షపఠితశ్రుతివచనేన తద్విరుద్ధార్థకేన విరోధః ప్రస్ఫుటః తత్ర స్మృతిః, యావత్తన్మూలోపలంభం అననుష్ఠాపకత్వలక్షణే నాప్రామాణ్యే నాస్కందితా న స్వార్థానుష్ఠాపనాయ వ్యాప్రియతే. యథా "ఔదుంబరీం స్పృష్ట్వోద్గాయే"దితి ప్రత్యక్షశ్రుతివచనే ఔదుంబర్యాః స్పర్శో ఽవగమ్యతే. స్మృతి స్తు "ఔదుంబరీ సర్వా వేష్టయితవ్యా" ఇతి తస్యాఽవేష్టనం వదతీ సర్వవేష్టనే స్పర్శాసంభవేన శ్రుతివిరుద్ధార్థా సతీ న స్వార్థ మనుష్ఠాపయితు మలం. యదితు తన్మూలశ్రుతివచన ముపలభ్యతే తదా శ్రుతివిహితస్య శ్రుత్యైవ నిషేధో ఽనుపపద్యమానః వికల్పే పర్యవస్యతి. యథా షోడశిగ్రహణాగ్రహణయోః తథా చోక్తార్థప్రతిపాదకం సిద్ధాంతసూత్రం "విరోధే త్వనపేక్షం స్యా దసతి హ్యనుమానం" ఇతి. ప్రత్యక్షశ్రుతివిరోధే సతి అనుమానశబ్దితా స్మృతిః అనపేక్షం స్యాత్ ప్రామాణికీతి నాపేక్షణీయా. అప్రమాణ మితి యావత్. అసతిహి విరోధే-అనుమానం=స్మృతిః ప్రమాణ మితి శేషః. ఇతి సూత్రార్థః.

అథ పూర్వోక్తరీత్యా మన్వాదిస్మృతీనా మివ శాక్యాదిస్మృతీనా మపి ప్రామాణ్యాపాతః. శాక్యాదీనా మపి క్షత్రియత్వప్రసిద్ధ్యా త్రైవర్ణికత్వా దుపపన్నో వేదసంయోగః. అతశ్చ తత్ప్రణీతస్మృతి ష్వపి అహింసాసత్యవచనాద్యంశే వేదసంవాదదర్శనేన తత్సామాన్యా దితరాంశే ఽపి తథాత్వాపాతాత్. ఇతిచే న్న. "హేతుదర్శనా చ్చ" ఇతి సూత్ర మిదానీ మేతత్సిద్ధాంతత్వేన యోజ్యం. పూర్వత్రహి-కర్తృసామాన్యరూపసంభావనాహేతుసహకృతః శిష్టత్రైవర్ణికపరిగ్రహ ఏవ ముఖ్యో హేతుః. న హ్యసౌ శాక్యాదినిబంధనే ష్వస్తి. త్రైవేదానాదరేణ బుద్ధవాక్యమాత్రస్యైవ ప్రామాణ్యాంగీకారాత్. హేతువాదప్రాధాన్యా చ్చ తేషాం స

ప్రామాణికత్వం. త దుక్తం

"హైతుకా న్బకవృత్తీం శ్చ వాఙ్మాత్రేణాపి నార్చయేత్"

ఇత్యసంభాష్యత్వ మపి తేషాం, తద్గ్రంథానాం చ

"యా వేదబాహ్యాః స్మృతయో యా శ్చ కా శ్చ కుదృష్టయః,
సర్వా స్తా నిష్ఫలాః ప్రేత్య తమోనిష్ఠా హి తాః స్మృతాః"

ఇతి స్మరణా న్నిష్ఫలత్వస్మృతే శ్చానాదరణీయత్వం. అత శ్చాప్రామా ణ్యే హేతుదర్శనాత్ మన్వాదిభిః ప్రామాణికై ర్నిషిద్ధత్వా చ్చ శాక్యాది స్మృతయః అప్రమాణం ధర్మాధర్మవిషయే శిష్టానాం. మన్వాదిస్మృతీనాం ప్రామాణ్యం."యద్వై కించ మను రవద త్త ద్భేషజం" ఇతిశ్రుత్యా ఽ ప్యనుమోదితం. ఏవం స్మృతివ చ్ఛిష్టాచారాః తత్తద్దేశీయాచారా శ్చ హోలాకోద్వృషభయజ్ఞకృలవృక్షపూజనాద్యాః యథాయథం ప్రమాణాం తరావిరోధేన ధర్మాదౌ ప్రమాణం. తథా ఆత్మతుష్టి రపి. తస్యా స్స్వా తంత్ర్యేణ ప్రామాణ్యాభావే ఽపి యత్ర

"గర్భాష్టమే ఽష్టమే వాఽబ్దే బ్రాహ్మణ స్యోపనాయనం"

ఇత్యాదివికల్పస్మరణం, తత్ర వైకల్పికానా మాదితో ఽవధా రణ స్యోక్తత్వాత్. ("రూపం కాలో ఽనునిర్వాప్యః=దేవతా తథా ఇ త్యాదినా) అన్యతరకల్పనిర్ధారణే ప్రామాణ్య మ స్త్యేవ. అతఏవ శ్రుత్యా త్మతుష్టిప్రమాణతాం శ్రుతి రపి కీర్తయతి."యత్కిం చానూచానో ఽ భ్యూహ త్యార్షం త ద్భవ" తీతి "సమ్యక్సంకల్పజః కామః" ఇతిచ. అస్య తత్ర వసిష్ఠే నా ప్యుక్తం. ఏవం స్మృత్యాచారయో ర్విరోధే స్మృతి ర్బలీ యసీ. శ్రుతిస్మృతివిహితో ధర్మః తదలాభే శిష్టాచారః ప్రమాణ మితి. సదాచారద్వైవిధ్యే తు—యస్మిన్ దేశే కాలే పురుషే వా రాగద్వేషాది

రహితస్య స్వస్య శిష్టత్వాతిశయబుద్ధిః, తాదృశ స్యాఽచారో ముఖ్యత్వేన గ్రాహ్యః. ఏత దభిప్రేత్యైవ గురో శ్శిష్యానుశాసనప్రకరణే తైత్తిరీయా స్సమామనంతి. "అథ యది తే కర్మవిచికిత్సా—అలూక్షా ధర్మకామాః స్యుః - తథా తత్ర వర్తేథాః" ఇతి. సమ్మర్శినః=యుక్తికుశలాః, అలూక్షాః=క్రోధాదివర్జితా ఇత్యర్థః-అత్రచ శ్రుతిస్మృతిసదాచారాత్మతుష్టిరూప ప్రమాణేషు పూర్వపూర్వం ప్రబలం దుర్బలం తూత్తరోత్తరం. ప్రబలపూర్వప్రమాణవిరోధే దుర్బల ముత్తరం బాధ్యమానం న స్వార్థానుష్ఠానసమర్థం స్యాత్. త ద ప్యుక్తం

> "శ్రుతిస్మృతిపురాణేషు విరుద్ధేషు పరస్పరం"
> పూర్వంపూర్వం బలీయః స్యా దితి న్యాయవిదో విదుః"

ఏవం చతుర్వింశతిమతే ఽపి

> "స్మృతే ర్వేదవిరోధే న పరిత్యాగో యథా భవేత్
> తథైవ లౌకికం వాక్యం స్మృతిబాధా త్పరిత్యజేత్"

వ్యాసో ఽపి.

> ధర్మం బోధయతే ధర్మః స న ధర్మః కదాచన
> అవిరోధీ తు యో ధర్మః స ధర్మః సద్భి రుచ్యతే
> తస్మా ద్విరోధే ధర్మస్య నిశ్చిత్య గురులాఘవం
> తమో భ్యాయస్తనం విద్వాన్ కుర్యా ద్ధర్మవినిర్ణయం॥"

ఇతిచ. సచ వినిర్ణయో మీమాంసాశాస్త్రోదితనయసంచారేణ ప్రమాణప్రబలదుర్బలభావ మవధార్య కార్య ఇతి. త దప్యుక్తం భట్టకుమారిలపాదైః శ్లోకవార్తికే.

> "ధర్మే ప్రమీయమాణే హి వేదేన కరణాత్మనా
> ఇతికర్తవ్యతాభాగం మీమాంసా పూరయిష్యతి"

ఇతి. తథా చైవం శ్రుతిస్మృతిసదాచారశిష్టాత్మతుష్ట్యాదిప్రమాణ పరిమితక్రియాసాధనభూతో ఽర్థో ధర్మ ఇతి ఫలితం.

న చాయం ధర్మః సామాన్యధర్మః విశేషధర్మః వర్ణధర్మః ఆశ్రమధర్మః కులధర్మః దేశధర్మః సాధారణః అసాధారణః ఇత్యాదిబహువిధః తత్తద్గ్రంథేషు ప్రపంచితః. అహింసాసత్యాస్తేయదయాఽఽదయః సామాన్యధర్మాః. బ్రహ్మచర్యాద్యాశ్రమా నుద్దిశ్య విధీయమానాః అగ్నిసేవాగురుశుశ్రూషాదయః అగ్నిహోత్రవైశ్వదేవాదయః యే చేమే అరణ్యే "శ్రద్ధాతప ఇత్యుపాసతే" ఇత్యుక్తాః తపఆదయ శ్చ ఆశ్రమధర్మాః. బ్రాహ్మణాదివర్ణోద్దేశేన విహితాః

"దానం దమ శ్చ యజ్ఞ శ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవం" ఇత్యాద్యాః
"శౌర్యం తేజో ధృతి ర్దాక్ష్యం యుద్ధే చాప్యపలాయనం,
కృషిగోరక్షవాణిజ్యం" ఇత్యాద్యా వర్ణధర్మాః.

ఏవం తత్తద్దేశాచారాదయ స్సర్వసమ్మతా ఏవ. ఈదృశ శ్చ ధర్మః నిత్యనైమిత్తికకామ్యభేదేన పున స్త్రివిధః అగ్నిహోత్రాది ర్నిత్యః. గ్రహణస్నానాది ర్నైమిత్తికః. పుత్రేష్ట్యాదిః కామ్యః ఇతి. నిత్యనైమిత్తికానామకరణే ప్రత్యవాయశ్రవణాత్ తే అవశ్యంకర్తవ్యాః. తచ్చ తేషామనుష్ఠానం ఫలాభిసంధిరాహిత్యేన. అహంకర్తృత్వాదిరాహిత్యేన ఈశ్వరార్పణబుద్ధ్యా క్రియమాణం పాపపరిహారపూర్వకం చిత్తశుద్ధిం సంపాద్య భగవద్భక్తి ముత్పాదయతి.

"కర్మ జ్యాయో హ్యకర్మణః; యజ్ఞో దానం తప శ్చైవ
పావనాని మనీషిణాం; యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం
కార్య మేవ తత్; మా కర్మఫలహేతు ర్భూః; స్వకర్మణా త మ

భ్యర్చ్య సిద్ధిం విందతి మానవః."

ఇత్యాద్యాః భగవదుక్తయః సంతి ధర్మకర్తవ్యతాయాం ప్రమాణం,

"స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః,
యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీం"

ఇత్యాద్యా శ్చ- ఈదృశస్య భగవదాజ్ఞారూపశ్రుతిస్మృతి ప్రమాపితస్య సకలశ్రేయస్సాధనస్య స్వస్వధర్మ స్యాననుష్ఠానే న కేవలం ప్రత్యవాయీ పురుషః లోకేఽపి తస్య జీవనం దుష్కరం.

"అన్నా ద్భవంతి భూతాని పర్జన్యా దన్నసంభవః,
యజ్ఞా ద్భవతి పర్జన్యః, యజ్ఞః కర్మసముద్భవః"
అగ్నౌ ప్రాస్తాహుతిః సమ్య గాదిత్య ముపతిష్ఠతి.
ఆదిత్యా జ్జాయతే వృష్టిః వృష్టే రన్నం తతః ప్రజాః"

ఇత్యాదివచనైః ధర్మస్య విశ్వప్రతిష్ఠాహేతుత్వ ముపబృంహితం. ధర్మగ్లాన్యా మధర్మాభివృద్ధౌ కుపితా దేవా న వర్షంతి కాలే పర్జన్యాద్యభావే చ వాయు ర్దుష్యతి. తదా చ వివిధోపద్రవాః క్రిమికీటాదిదుష్టజంతవ శ్చ నానారోగకరా ఉద్భవంతి. రోగపీడితా జనా వినశ్యంతీ త్యేవమాదికం ధర్మాననుష్ఠానే దోషజాతం చ పాతంజలచరకసుశ్రుతాది ష్వాయుర్వేదికగ్రంథేషు సుస్పష్ట ముపవర్ణితం. తథా చ యథా వర్ణాశ్రమాచారం స్వస్వధర్మానుష్ఠానేన స్వ స్యా న్యస్య విశ్వస్య చ క్షేమోదయః, అన్యథా చ (వ్యత్యయః) వ్యతిరేకః. ఇ త్యనుభవసిద్ధ మేవ ప్రాయ స్సమేషాం. ఏవ మిహ పరత్ర చా భ్యుదయహేతుర్ధర్మః నిష్కామనయా ఽను ష్ఠితో యజమానస్య మనశ్శుద్ధి పరమపురుషార్థ స్యాపి సాధకో భవతి పరంపర యేతి శ్రుతిస్మృతివాదా ఘుష్యంతి.

"ఏ మేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసాఽనాశకేనే" తి శ్రుతిః.

"కషాయే కర్మభిః పక్వే తతో జ్ఞానం ప్రవర్తతే.
కషాయపక్తిః కర్మాణి జ్ఞానం తు పరమా గతిః,
స్వకర్మణా త మభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః."
ఇత్యాద్యాః స్మృతయ శ్చ. అన్యత్ర చ:—
"ధర్మో విశ్వస్య జగతః ప్రతిష్ఠా; లోకే ధర్మిష్ఠం
ప్రజా ఉపసర్పంతి; ధర్మేణ పాప మపనుదతి; ధర్మే
సర్వం ప్రతిష్ఠితం; తస్మా ద్ధర్మం పరమం వదంతి" ఇతి శ్రుతం.

అతః యోఽయం ధర్మ స్సర్వై రాస్తిక్యపురస్సరం సమ్యక్ యథాశ క్త్యనుష్ఠేయః. తద్ద్వారా సర్వేషాం సకలపురుషార్థసిద్ధిః లోకే శ్రేయోభివృద్ధిః సర్వసౌఖ్యం చ భగవద్వాసుదేవకృపయా సంపద్యతా మి త్యాశాస్య విరమ్యత ఇతి శమ్.

బ్ర॥ వే॥ పండిత నరసింగయ్య శాస్త్రులుగారు.

వీరు నిజామాంధ్రములోని మహబూబునగరమండలమునందలి "అచ్చంపేట" గ్రామవాస్తవ్యులు. వీరు బాల్యమునందు స్వదేశమున సంస్కృతవిద్య నభ్యసించి వ్యాకరణశాస్త్రాధ్యయనముకొఱకు కాశీకి వెళ్లి యచ్చట వ్యాకరణశాస్త్రములో భరతఖండమునం దంతటను గొప్పప్రఖ్యాతి గడించినపండితు లగు శ్రీశివకుమారపండితులకుఁ బ్రియశిష్యులై వారికడఁ బరిపూర్ణముగ శాస్త్రాధ్యయనము చేసినవారు. పరమనైష్ఠికులు. శ్రీవిద్యోపాసనమునం దారి తేఱినవారు. అనుభవము గలయద్వైతులు. వీరు శ్రీరాజాగారికోరికపై నాదబ్రహ్మ మనఁ బరఁగుస్ఫోటముపై విపులముగ ననుభవదృష్టాంతములతో సభలో నుపన్యసించిరి. ఈవ్యాసమునందు వీరియుపన్యాసముయొక్క సారాంశము విపులముగ విశదీకరించినారు. వీరి వ్యాసమును 3 భాగములుగఁ జేసి యందుఁ దొలుత "స్ఫోటనిరూపణము" రెండవది దానికి "గచ్ఛద్వ్యాఖ్య" యు మూఁడవది "సౌభాగ్యహృదయ" మనులలితాభాష్యమున్ను వ్రాసినారు. ఈమూఁడింటియందున్ను 'స్ఫోట' మనఁ బడునాదబ్రహ్మనిరూపణమే ప్రధానముగఁ గలదు. వీరు వైయాకరణశిరోమణులు గనుక వైయాకరణు లెల్లరు నంగీకరించు స్ఫోటబ్రహ్మమును స్వానుభవపూర్వకముగ నుపాసించినయోగులు. 60 సంవత్సరములవయస్సు దాఁటువఱకు వీరు జీవించియుండి యనేకశిష్యులకు శాస్త్రపాఠమును జెప్పి యిటీవలనే పరమపదించినారు. శాస్త్రసారమును స్వానుభవములో నుంచుకొని యాచరణలోఁ బెట్టుకొనువిద్వాంసు లిక్కాలమున నరుదు. వీ రట్టిమహనీయులు. వీరు లేనిలోప మాంధ్రమాతకుఁ దీఱరానిది. వీరివ్యాసము నాదబ్రహ్మస్వరూపజిజ్ఞాసువులకు మిగుల నుపయోగించును.

ఓమ్

స్ఫోటవాదము.

—:స్ఫోటనిరూపణము.:—

స్ఫోట మనఁగా వాక్కు. అది నాల్గువిధములుగ నుండును. సజాతీయవిజాతీయస్వగతభేదశూన్య మగు నాస్ఫోటమునే వైయాకరణులు యోగులును "శబ్దబ్రహ్మ" మని తలంచుచుందురు. పంచభూతము లన్నింటిలో మిన్న యగు నాకాశము విభుద్రవ్యమై యుండినను నుపాధివశంబున ఘటాకాశము మఠాకాశము ప్రతిబింబాకాశ మనుచు నేవిధంబుగ వ్యవహరింపఁ బడునో యటులనే శబ్దబ్రహ్మము వ్యాపకమైనను హృదయగుహయందు "పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ," యను నామంబులచేఁ దత్తత్స్థానములయందు వ్యవహరింపఁ బడును-

"ఆధారో మణిబంధస్య మణిపూరక ఏవ చ
అనాహతో విశుద్ధాజ్ఞా చక్రాణ్యేతా న్యనుక్రమాత్"

అని స్థాననిర్వచనము చేయఁ బడినది. అట్టిశబ్దబ్రహ్మకు నీమనుష్యాదిదేహములయందుఁ బ్రథమప్రాప్యస్థానము మూలాధారం బనుచతుర్దళయుక్త మగుచక్రము. ఆచక్రమునందుఁ బవనసంస్కారీభూతమై స్పందశూన్యం బగుచు బిందురూపిణియై 'పరా' యనుశబ్దబ్రహ్మ మావిష్కృత మగును. తదనంతరము నాభిపర్యంతము అనఁగా మణిపూరకచక్రపర్యంతము వ్యాపించెడువాయువుచే నభివ్యజ్యమానం బగుచు నచ్చట మనోగోచరంబగుచు 'పశ్యంతీ' యనువాగ్బ్రహ్మం బావిష్కృతం బగును. ఈ రెండువిధము లగు వాగ్బ్రహ్మలు యోగీశ్వరులనిర్వికల్పసమాధియందు గోచరము లగును. అనంతరము దహరాకాశ (హృదయము) పర్యంతము వచ్చు వాయువుచేత నభివ్యక్త మగుచుఁ దత్తదర్థవాచకశబ్దస్ఫోటరూపిణి యగు 'మధ్యమావా

కు-" ఆవిర్భవించి, జపతపస్సమాధులయందు నివాతదీపమువలె నుండు భక్తులబుద్ధికి విషయమై శ్రీవణేంద్రియమాత్రగ్రాహ్యం బగుటచే సూక్ష్మతరం బై తేజరిల్లును. ఈహృదయాబ్జము ద్వాదశారములచే దీప్యమానం బగును. అదియే యాత్మప్రకాశమునకు ముఖ్య మగుస్థానము. అజావిశసనము (మేకనుగోయుట) చేయుసమయమున గుండ్రముగా నుండు మాంస ఖండమును ఛేదింపఁ జేసి చూచినయెడల నీలపీతవర్ణములచే భాసిల్లుకమలాకారము కనుపడును. అందు మధ్యమున పంకనిఖాతరంధ్రము వలె నొక రంధ్ర మగుపడును. అట్టిదియే బుద్ధిస్థానము. దానినే దహరాకాశ మని వేదములు చెప్పుచున్నవి.

శ్రుతి="హృత్పుండరీకం పురమధ్యసగ్ంస్థం తత్రాపి దహ్రంగహనంవిశోక
స్తస్మిన్ యదన్త స్త దుపాసితవ్యం"

అచ్చటనే చిదాభాసుఁడు అనఁగా జీవుఁడు (ఆత్మబుద్ధివృత్తి ప్రతిబింబచైతన్యము) తత్ప్రథమప్రకాశనమున విలసిల్లుచు" అహ మహ" మని యనుచున్నాఁడు. "నేను నేను" అనియనుచు హస్తముచే హృదయమునే చూపుచున్నాఁడు. చేతిని గాని పాదమును గాని ముఖమును గాని చూపుటలేదు. అట్టిస్ఫోటాత్మకశబ్దమే ఓంకారరూప మై త్రిమాత్రాతదధిక మాత్రాకాలిక మై యుపాసింపఁ బడును. దీనివిషయ మై తైత్తిరీయోపనిషత్తులో ఓంకారోపాసనార్థము నుడువఁ బడెను.

శ్రుతి—"ఓ మితి బ్రాహ్మణః ప్రవక్ష్య న్నాహ బ్ర హ్మోపాప్నవానీతి, బ్ర హ్మై వోపాప్నోతి"

శ్రుతి—"య శ్ఛందసా మృషభో విశ్వరూపః ఛందోభ్యో ధ్యమృతాత్సంబభూవ."

ఈశ్రుత్యర్థమును వ్రాయుచు శ్రీజగద్గురుశంకరభగవత్పాదుల వారు "ఛందోభ్యః వేదేభ్యః;వేదా హ్యమృతం; తస్మా దమృతాత్ అధి

సంబభూవ. లోకవేదవ్యాహృతిభ్యః సారిష్ఠం జిఘృక్షోః ప్రజాపతేః తపస్య తః ఓంకారః సారిష్ఠత్వేన ప్రత్యభాత్ ఇ త్యర్థః. నహి నిత్యస్య ఓంకార స్య అంజ సై వోత్పత్తిః అవకల్ప్యతే. సః ఓంకారః ఇంద్రః సర్వకామేశః పరమేశ్వరః" అని భాష్యము వ్రాసిరి. విస్పష్టముగా త్రైకాలికాబాధ్య మగుఓంకారమునకు వేదలోకవ్యాహృతులవలన జన్యజనకభావము బాధిత మైనవిధమునఁ బూర్వపక్షించి "సారిష్ఠత్వేన ప్రత్యభాత్" అని తాత్ప ర్యార్థమును వ్రాసిరి. "సారిష్ఠః" అనుశబ్దము "అతిశాయినే తమపి ష్ఠనా" అనువ్యాకరణసూత్రముచే అతిశయవిశిష్టార్థవృత్తి యగుసారశబ్దముపై స్వార్థముననే 'ఇష్ఠన్' ప్రత్యయము గల్గినది. లోకమందు వేదములందు వ్యాహృతులందు నతిశయసారవిశిష్టం బగువస్తువును గాంచ వలయు నను నభిలాషచేఁ దపం బొనర్చునలువ మానసంబున శుద్ధబుద్ధపరమాద్వైత మై యొప్పుప్రణవ మావిర్భవించెను. అని భాష్యతాత్పర్యార్థము. ఇఁకఁ బ్రకృ తము ననుసరింతము.

ఇంతకు మున్ను దహరాకాశమం దావిర్భవించెడుస్ఫోటాత్మక శబ్దబ్రహ్మను వచించితిని. అది అన్యపర్యంతము వచ్చుచు పరా పశ్యంతీ మధ్యమావాగ్బహ్మవ్యంజకం బగు పూర్వోక్తవాయువుచేత సహాయీభూత మగుటచే నూర్ధ్వమార్గంబున విహరించును. ఆజ్ఞాచక్రమున విజ్ఞాత మగుచు సహస్రారంబున విహరించుచో స్వానుకూలపవనపరావృత్తిచేఁ దదనుగామి యగుటచేఁ బరావృత్తిని గాంచియుఁ దారతమ్యకం బగువీణావేణ్వాదిగాన సాధనకలాపంబులయందు వలె "అకుహవిసర్జనీయానాం కంఠః" ఇత్యాద్యు పస్థానములను బట్టి తత్తద్వర్ణరూపిణి యై యభివ్యక్తం బగునది "వైఖరీ వాక్కు" అనుచు భాసిల్లును. పూర్వోక్తసర్వవిషయములు "హరిణా బద్ధ సేతునా" యని కైయటోపాధ్యాయులచేఁ గొనియాడఁ బడిన 'హరి' య

నుపండితశిరోమణిచే మహాభాష్యకారికారూపవ్యాఖ్యానమునందు విస్పష్టముగాఁ దేటపఱుపఁ బడినవి.

"పరా వాఙ్మూలచక్రస్థా పశ్యంతీ నాభిసంస్థితా,
హృదిస్థా మధ్యమా జ్ఞేయా వైఖరీ కంఠదేశగా,
వైఖర్యా హి కృతో నాదః పరశ్రవణగోచరః;
మధ్యమయా కృతో నాదః స్ఫోటవ్యంజక ఉచ్యతే"

మధ్యమావైఖరులచేత నేకకాలమున నేకప్రయత్నముచేతనే నాదము ఉత్పత్తి చేయఁ బడుచున్నది. ఆమధ్యమావైఖరీనాదములలో మధ్యమానాదమే యావదర్థవాచకము. ఇదియే 'స్ఫోట' మనుశబ్దమునకు వ్యంజకము. "స్ఫుట త్యస్మాదర్థ ఇతి స్ఫోటః" అను నవయవార్థముచే "అర్థమును బోధించునది" యని తేటపడుచున్నది. 'వైఖరీనాద' మనఁగా ధ్వన్యాత్మక మైనది. అది భేరీధక్కారాదిధ్వని వలె నిరర్థక మైనది. ఇది లఘుశబ్దేందుశేఖర మంజూషాకారుల వాదము.

సకలజనశ్రోత్రానందవిషయం బగుమధ్యమానాద మనునది యతి సూక్ష్మము. కర్ణపిధానము చేయఁగాఁ బ్రాణాయామము చేయఁగా నతి సూక్ష్మమగువాయువుచే వ్యంజిత మగుచు విలసిల్లును. అదియే శబ్దబ్రహ్మము. అదియే తద్రూప మగుస్ఫోటవ్యంజకము. తాదృశమధ్యమానాద వ్యంగ్య మగుశబ్దము- స్ఫోటాత్మకము- బ్రహ్మరూపము- నిత్యము-

హరికారిక "అనాదినిధనం బ్రహ్మ శబ్దతత్త్వం య దక్షరం,
వివర్తతే ఽర్థభావేన ప్రక్రియాజ్ఞానతో యతః"

ఆ 'స్ఫోట' మనుశబ్దబ్రహ్మము అద్వితీయము-అఖండము-అట్టి దైనను 'పద' మని 'వాక్య' మని 'అఖండవాక్య' మని, జపాకుసుమసాన్ని

ధ్యముచే స్ఫటికమణి రక్త మని పీతనీలవస్తుసహాకారముచే 'పీతము' 'నీలము' అని వ్యంజకోపరాగమువలన భాన మగునట్లు, అభివ్యంజక వైఖరీ సహాకారముచేతఁ దత్తద్రూప మై భాసిల్లుచున్నది. కృపాణదర్పణ ప్రతిబింబిత మగుముఖము ప్రతిబింబగ్రాహకదైర్ఘ్యవర్తులత్వాదిదోషవిశిష్టం బగుచు దీర్ఘముగా, గుండ్రముగా నగుపడునట్లున్న, భూతదర్పణంబును జూచినచూపరులు "నానేత్రము లెంతపెద్దవి, నాముఖ మెంతవిపులము" అని భ్రాంతు లగునట్లున్న స్ఫోటము వ్యంజకోపాధివశంబున పదవాక్యాదిరూప మై భాసిల్లును. ప్రామాణికశిరోమణి యగు హరి

"పదే న వర్ణా విద్యంతే వాక్యే ష్వవయవా నహి.
వాక్యా త్పదానా మత్యంతం ప్రవివేకో న కశ్చన"

అని చెప్పెను. మరియు వ్యంజకధ్వనిగత మగు "కత్వ,గ"త్వాదికము గూడ వ్యంగ్య మగు 'నాదబ్రహ్మ' మనుస్ఫోటమునందు భాసిల్లును. బింబగతవర్తులత్వాదికము ప్రతిబింబమునందు భాసిల్లును గదా! వ్యంజకరూపరూపితం బగుశుద్ధస్ఫటికాదికంబు వలెనే స్ఫోటరూప మగుశబ్దబ్రహ్మము ఏక మై నిత్య మై విద్వజ్జనానుభవసిద్ధ మై భాసమాన మగుచో "కకారో బుద్ధః, గకారో బుద్ధః" "నమః శివాయ ఇతి పంచాక్షరీ బుద్ధా" "రాం రామాయ నమః ఇతి షడక్షరీ బుద్ధా" "ఆనాబాలగోపాలమగులోకవ్యవహారమునకు గతి యేమి? అని పూర్వపక్షించఁ గూడదు, ఆకాశ మొకటి యైనను ఘటమఠాదిరూప మగునుపాధిభేదముచే "ఘటాకాశ" మని "మఠాకాశ" మని భేదవ్యవహారము సర్వజనీన మగునట్లు, దీనికిని వ్యవహారము గలిగినది. మఱియు. సజాతీయాదిభేదశూన్యం బై స్వతఃప్రకాశమాన మగునాత్మవస్తువునకు 'అవిద్య' 'మాయ' యనునుపాధివశంబున జీవేశ్వరభేదమును గల్పించి "జీవుఁడు, ఈశ్వరుఁడు" అనుసార్వత్రికవ్యవహారంబు

గలిగినది. ఏకజీవవాదు లగు శ్రీగౌడపాదాచార్యులవారికి సమ్మతంబుగా నచింత్యరచనాత్వాదిగుణవిశిష్టప్రకృతివిచిత్రోపాధివిశిష్టుఁ డగుటచే జీవునకు భేదము గలిగినట్లు "కకారో బుద్ధః" ఇత్యాదివ్యవహారము గలిగినది అని గమనించ వలయును.

పదవాక్యములు సఖండము లని కొందఱిమతము. ఆమతమందు నంతిమవర్ణమే వ్యంజకము. దానిచే వ్యంగ్య మగుస్ఫోటబ్రహ్మ మొకటియే- న్యాయమతమందు "చిత్రగుః" మున్నగుస్థలములందు చిత్రాదిపదంబులు వలె నిచటఁ బూర్వపూర్వవర్ణములు తాత్పర్యగ్రాహకములు. శ్రీమద్భాగవతమున నేకాదశస్కంధమందు ౧౧వ అధ్యాయమందు ౩౭వ శ్లోకము నారంభించి ౪౦వ శ్లోకమువఱకు శ్రీకృష్ణభగవానునిచేఁ బ్రకృతవిషయము ఉద్ధవునకు బోధింపఁ బడి యున్నది. ఆవిషయము విస్తృతముగాఁ దేట పఱచుచున్నాఁడను.

"శబ్దబ్రహ్మ సుదుర్బోధం ప్రాణేంద్రియమనోమయం.
అనంతపారం గంభీరం దుర్విగాహ్యం సముద్రవత్"

శబ్దబ్రహ్మము స్వరూపతః అర్థత శ్చ తెలిసికొనుటకు నశక్య మగుచున్నది. ఆశబ్దబ్రహ్మము స్థూల మనియు సూక్ష్మ మనియు రెండు విధములుగా నుండును. అందు సూక్ష్మము స్వరూపముచేతనే దుర్విజ్ఞేయము. ప్రాణేంద్రియమనోమయము "పరా, పశ్యంతీ, మధ్యమా" యనుచు, ఆధారమణిపూరకఅనాహతచక్రములయందు ప్రకాశించుచుండుశబ్దబ్రహ్మము ప్రాణమాత్రవ్యంజితంబును నింద్రియమాత్రవ్యంజితంబును నై 'మధ్యమా' యనుశబ్దబ్రహ్మమునకు వాగింద్రియము వ్యంజక మగుటచే నింద్రియమయ మని యుపదేశించిరి. దుర్విగాహ్య (బుద్ధిప్రవేశానర్హ) మగుటచే "యతో వాచో నివర్తంతే. అప్రాప్య మనసా సహ" అనుశ్రుత్యర్థమును బో

ధించుట. ఈశ్లోకార్థమునకు శ్రుతిప్రమాణము.

“చత్వారి వాక్పరిమితా పదాని తాని విదు ర్బ్రాహ్మణా యే మనీషిణః.

గుహా త్రీణి నిహితా నేంగయంతి తురీయం వాచో మనుష్యా వదంతి.

వాచః=శబ్దబ్రహ్మకు, పరిమితాని=పరిగణితములగు, పదాని=(పద్యతే జ్ఞాయతే పరం తత్వం ఏభి రితి పదాని) రూపములు, చత్వారి=నాలుగు; ఆరూపములను; మనీషిణః బ్రాహ్మణాః= “ఆచార్యవా న్వేద” యనుశ్రుత్యనుసారముగా గురూపసదనము సేసి గురుకృపాపాత్రు లగు బ్రాహ్మణశ్రేష్ఠులు, అంతర్దృష్టిగలవారలు గుర్తింతురు. గురుకృపాపాత్రులు గానివారలున్ను, అంతర్దృష్టి లేనివారలున్ను, బ్రాహ్మణత్వజాతివిశిష్టులైనను దెలియ లే రని శ్రుతితాత్పర్యము. “పరా, పశ్యంతీ, మధ్యమా” యనుచు విలసిల్లుమూడురూపములు అంతర్గుహాయందు అనఁగా దేహమధ్యమందు నిహితాని=ఉన్నవి, నేంగయంతి=స్వరూపమును బ్రకాశింపఁజేయవు. వాచః తురీయం=చతుర్థభాగమును (నైఖరీభాగమును) మనుష్యులు వదంతి=పలుకుచున్నారు. ఆనాల్గవభాగము గూడ నోటికి వచ్చినట్లు వాగుటయే కాని యథార్థమైనయర్థమును గాదు.

3వ శ్లో॥ “మ యోపబృంహితం భూమ్నా బ్రహ్మణా ఽనంతశక్తినా.
భూతేషు ఘోషరూపేణ బిసే ష్వూర్ణేవ లక్ష్యతే”

అంతర్దృష్టి గలమహనీయులచేఁ దెలియ నగుసూక్ష్మరూపమును జెప్పుచున్నారు. తామరతూఁడులో నుండుసూక్ష్మ మగుదార మేలాగు కనుపడునో యట్లే ఘోషరూపేణ నాదరూపమైు సర్వవ్యాపకానంతశక్తి యుక్తుఁడ నగునాచేత సర్వజీవులయందు నధిష్ఠింపఁ బడెను. బిసతంతుత

నీయ మగురూపము గలనాదబ్రహ్మమే అంతర్యామిరూపేణ బ్రహ్మాదిపిపీలికాంతము వ్యాపించిన దనుమాట స్పష్టముగాఁ దేటపఱచిరి. పరా, పశ్యంతీ, మధ్యమా" రూప మగువాగ్బ్రహ్మమే వైఖరీరూపముగా నానా రూపంబులఁ దాల్చు ననుమాట సదృష్టాంతముగఁ జెప్పుచున్నాఁడు.

3౯వ శ్లో॥ య థోర్ణనాభి ర్హృదయా దూర్ణ ముద్వమతే ముఖాత్.
ఆకాశా ద్ఘోషవా న్ప్రాణః మనసా స్పర్శరూపిణా"
"ఛందోమయో ఽమృతమయః సహస్రపదవీం ప్రభుః
ఓంకారా ద్వ్యంజిత స్స్పర్శః స్వరోష్మాంతస్థభూషితాం
విచిత్రభాషావితతాం ఛందోభి శ్చతురుత్తరైః,
అనంతపారాం బృహతీం సృజ త్యాక్షిపతే స్వయం" అని

ఊర్ణనాభిః=సాలెపురుగు, తనహృదయమునుండి ముఖము నుండి తంతువు నేరీతిగా విస్తరింపఁ జేయునో యట్లే నాదరూపుఁడు అమృతమయుఁడును ప్రాణోపాధికుఁడును హిరణ్యగర్భుఁ డనుపేరుతో హృదయాకాశమునందు సూక్ష్మరూపముగా విహరించుస్ఫోటబ్రహ్మము ఆకాశావధిగా ముఖద్వారమువలన నిమిత్తకారణ మగుమనస్సుచేత, "స్పర్శా న్వర్ణా న్రూపయతి సంకల్పయ తీతి స్పర్శరూపిణా" తత్తద్వర్ణసంకల్పాత్మకం బగుమనస్సుచేతను అని యర్థము, స్వరాంతస్థాదిరూపముగాఁ బ్రకాశించు "నక్షరసమామ్నాయ" మనుదానిని సృజించెను. ఆయక్షరసమామ్నాయమునే "ఈశాన స్సర్వవిద్యానాం ఈశ్వర స్సర్వభూతానాం బ్రహ్మ ఽధిపతి ర్బ్రహ్మణో ఽధిపతి ర్బ్రహ్మ శివో మే అస్తు సదాశివోం" అనుశ్రుతిప్రమాణముచే నిఖిలవిద్యావిహారస్థానుఁ డగుసదాశివుఁ డనుదేవుఁడు నాట్యావసానకాలంబున భక్తు లగుసనకాదుల నుద్ధరించుటకై పదునాల్గుసూత్రములున్న - ఆసూత్రములయంతమందు ఇత్సంజ్ఞికవర్ణంబులు చేర్చి వేదశాస్త్ర

పురాణేతిహాసస్థయావచ్ఛబ్దసౌష్ఠవమును జేయుటకై ఢక్కానాదముచే నుపదేశించెను. మహాభాష్యమందు. "స ఏష వర్ణసమామ్నాయః పుష్పితః ఫలితః చంద్రతారకవత్ప్రతిమండితో బ్రహ్మరాశిః. బ్రహ్మప్రతిపాదకవర్ణరాశిః." అని చెప్పఁ బడినది. ఆవర్ణసమామ్నాయముచే నిఖిలబృహత్యాదిఛందస్సులు వేదములు తన్మూలకపురాణేతిహాసపరంపరలు నావిర్భవించెను. వర్ణసమామ్నాయకర్త యెవ రని విచారించి శ్రీకృష్ణస్వామి భాగవతమందు "ఓంకారా ద్వ్యంజిత స్స్పర్శః స్వరోష్మాంతస్థభూషితః" అని చెప్పెను. ఆదహరాకాశమందు సూక్ష్మరూపంబుగాఁ బ్రకాశించుశబ్దబ్రహ్మమగుస్ఫోటము ఓంకార మనుచు నుడివిరి. ఆఓంకారము వ్యంజకకోటిప్రవిష్టమగుటచే "అకారః ప్రథమాక్షరో భవతి, ఉకారో ద్వితీయాక్షరః, మకార స్తృతీయః, బిందు శ్చతుర్థాక్షరో భవతి, నాదః పంచమాక్షరః, తారకత్వా త్త దేవ తారక మి"త్యాద్యుక్తరీత్యా "ఓంకారా ద్వ్యంజితః" అనుచోట నుండుప్రణవమునకు రూపనిష్పత్తి చేయఁ గూడదు. అకారాదివర్ణరూప మగుఓంకారము వైఖరీనాదాభివ్యంజితము లగునక్షరములరూపమగుటచే దహరాకాశంబున భక్తమానసహంసికవలె సూక్ష్మరూపంబునఁ ద్రైకాలికాబాధ్య మై బ్రహ్మాదిపిపీలికాంత మేకాకారముగా "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ,యో వేద నిహితం గుహాయాం పరమే వ్యోమన్" ఇత్యాదిశ్రుతివాక్యంబులచే నుద్ఘోషితం బగుచుండుస్ఫోట మనుప్రత్యగాత్మయో! సమాధ్యవస్థయందు సద్గురుకృపాపాత్రుఁ డై యభ్యాసవశమునఁ బ్రాణాయామపరుఁ డై నిత్యము జిజ్ఞాసాపరుఁ డగుసచ్ఛిష్యునిచే బోధ్యుఁడగు నని శ్రీకృష్ణులతాత్పర్యము. శ్రీధరాచార్యులవారున్ను పైశ్లోకవ్యాఖ్యానము నందు స్పష్టముగా వ్రాసిరి. అటువలెనే శ్రీభాగవతము ౧౨వ అధ్యాయమున శ్రీకృష్ణ ఉవాచ="స ఏష జీవో వివరప్రసూతః ప్రాణేన ఘోషేణ గుహాం ప్రవిష్టః

మనోమయం సూక్ష్మ ముపేత్య రూపం మాత్రాస్వరో వర్ణ

ఇతి స్థవిష్ఠః ౧
యథా ఽనిలః ఖే కిల బంధు రూష్మా బలేన దారు ణ్యధిమథ్య
మానః,
అణుః ప్రజాతో హవిషా సమిధ్యతే త థైవ మే వ్యక్తి రియం

హి వాణీ ౨
ఏవం గదిః కర్మగతి ర్విసర్గో ఘ్రాణో రసో దృ క్స్పర్శ శ్శ్రుతి శ్చ

సంకల్పవిజ్ఞాన మ థాభిమానః సూత్రం రజస్సత్త్వతమోవికారః. 3
అయం హి జీవ స్త్రివృ దబ్జయోనిః అవ్యక్త ఏకో వయసా స ఆద్యః.

విశ్లిష్టశ క్తి ర్బహు ధేవ భాతి బీజాని యోనిం ప్రతిపద్య యద్వత్ ౪
యస్మి న్నిదం ప్రోత మశేష మోతం పటో యథా తంతువితాన
సంస్థః.
య ఏష సంసారతరుః పురాణః కర్మాత్మకః పుష్పఫలే ప్రసూతే" ౫

మాయావచ్ఛిన్నచైతన్య మగునీశ్వరునిచే రచింపఁబడు ప్రపంచము సువర్ణమృదాదిదృష్టాంతముచే భగవద్వస్తువుకన్న భిన్నము గాదు. భగవద్వస్తువే యని సదృష్టాంతముగాఁ జెప్పుచున్నాఁడు. ఆభగవద్వస్తువు-ఈస్థూలశరీరమం దెచ్చట నుండును? అతఁ డెట్టివాఁడు? అని శంకించి ౧వ శ్లోకముచేఁ జెప్పుచున్నాఁడు. స ఏషః (జీవయతీతి జీవః) అపరోక్షముగా నంతర్దృష్టిచేఁ జూడఁ బడుస్వామి. వివరము లనఁగా నాధారాది చక్రములు—వానియం దభివ్యక్తి కలవాఁడై—ఘోష మనఁగాఁ బరా యను నాదము-ఆనాదముతోఁ గూడినప్రాణవాయువుచేత- గుహ యనఁగా మూలాధారమును బ్రవేశించి పశ్యంతీ, మధ్యమా, యనునాదములచే మనః

ప్రధానమగుసూక్ష్మరూపమును మణిపూరకవిశుద్ధచక్రములయందుఁ బొంది యందు నుదాత్తాద్యకారాదిరూపుఁడై వైఖరీనాదాత్మనా ప్రకాశించుచు న్నాఁడు. సూక్ష్మరూపముగా స్థూలాత్మనా చ ప్రకాశించెడిదానియందు దృష్టాంతము అరణిపాత్రియందు మథనముచే నావిర్భవించెడునణురూప మగునగ్నియని రెండవశ్లోకముయొక్క తాత్పర్యము. ఇట్లు గదన మనఁగా సంభాషణాదికము. ఆ "పరా' పశ్యంతీ, మధ్యమా" యనునాదము స్ఫోటబ్రహ్మవికృతియే, ఇటువలెనే త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములు అనుజ్ఞానేంద్రియములచే వాక్పాణిపాదపాయూపస్థ లనుకర్మేంద్రియపంచకముచే గ్రహింపఁ బడుశబ్దస్పర్శరూపరసగంధాదిరూప మగుపంచమాత్రము మనోబుద్ధిచిత్తాహంకారం బనునంతఃకరణచతుష్టయంబును సూత్రాత్మకం బగుమహత్తత్వంబును త్రిగుణాత్మక మగుప్రకృతియు మలినసత్వప్రధానం బగునవిద్యచే అనఁగా నజ్ఞానముచే నావృతం బగుజీవకదంబము గూడ నాస్ఫోట మనునాదబ్రహ్మవివర్తనమే. మఱియు బ్రహ్మవిష్ణువు లనుమూర్తిత్రియంబును నాపురాణపురుషునివివృతి యనియే స్ఫోటవాదయగుశ్రీకృష్ణునియభిప్రాయము. అందువలననే వైయాకరణభూషణసారమందు కొండభట్టపండితుండు.

శ్లో॥ "శ్రీలక్ష్మీరమణం నౌమి గౌరీరమణరూపిణం
స్ఫోటరూపం యతః సర్వం జగ దేత ద్వివర్తతే"

అనుచు గ్రంథాదియందు మంగళాచరణము చేసెను.

శ్రుతి 'యచ్చ కించి జ్జగ త్సర్వం దృశ్యతే శ్రూయతే ఽపి చ;
అంతర్బహి శ్చ త త్సర్వం వ్యాప్య నారాయణః స్థితః"

త్రిగుణాత్మక మగునావస్తువే (హస్తి చతురతయా గచ్ఛ తీతి

హంసః) అనువ్యుత్పత్తిచే సుందర మగునడక గలదై యప్రయత్నముగా "సో౽హం సో౽హం" అనుశబ్దముచేఁ బ్రత్యగాత్మ యగుతనస్వరూపమును జాగ్రదాద్యవస్థలయందు మేలుకొలుపును. పూర్వము చెప్పఁబడిన యాద్యుఁడగునాదబ్రహ్మము ఒకఁడైనను బీజము క్షేత్రమును జెంది బహురూపబీజాత్మనా ప్రకాశించునట్లు బహునామరూపములుగాఁ బ్రకాశించుచున్నది. నిడుపుదారములయందు అడ్డదారములయందు పట మను వస్తు వెట్లు భాసించునో కాలాత్మకుఁ డగుననాదిబ్రహ్మయందే యీజగత్తు అవిద్యావిశిష్టుఁ డగుజీవునిచే నధ్యస్త మగుచున్నది. అజ్ఞాననాశ మయిన యెడలఁ బరిదృశ్యమాన మగుజగత్తు బ్రహ్మయే. తానే బ్రహ్మరూపుఁ డగుసమయమందు జగత్తు బ్రహ్మ యని యనుట యొకవిషయమా! ఆలోచింపుఁడు. ఇది యంతయు గురుకృపాధీనము. పుణ్యపాపము లనుబీజద్వయముచే నావిర్భూతమై కర్మవాసన లనుననేకవేళ్లచే దృఢ మయ్యె సత్త్వరజస్తమము లనెడుశాఖలచే నొప్పి పంచభూతము లనెడిస్కంధముల వెలసి శబ్దాదివిషయము లనెడిపంచకముల నొంది మనస్సుతోఁ బదునొకండగునింద్రియంబు లనెడుచిన్నకొమ్మలచే నొప్పారి జీవపరమాత్మ లనుపక్షిద్వయములచేఁ బ్రకాశించుచు సూర్యమండలపర్యంతము వ్యాపించుచుండు నీసంసారవృక్షంబు నధిష్ఠించి గ్రిమటికుఁడును సవిద్యోపాధియు నగుజీవుఁడు సదాదుఃఖ మనుఫలమునే యపేక్షించును. గురుకృపాప్రభావమువల్ల నజ్ఞాననివృత్తుఁ డగుహంసము మహామధురతరం బగుఫలమును భుజించుచు స్వస్థుం డగును. ఇదియే శబ్దబ్రహ్మము. దీనిచేబోధింపఁ బడువైఖరీనాదవిజృంభితం బగువేదతాత్పర్యమును దెలియువాఁడు వేదమును నేర్చినవాఁడు. ఈతాత్పర్యమును దెలియనివాఁడు ఫలమును గాంచనిసహకారతరువర్ధకునిఁ బోలు నని శ్రీకృష్ణమూర్తియభిప్రాయము. ఈపరబ్రహ్మవస్తువునందుఁ

జిత్త మేవిధమున నిలుచునో యాయుపాయము శ్రీకృష్ణుఁడు తెలుపుచు న్నాఁడు. ఉద్ధవ ఉవాచ.

"యథా త్వా మరవిందాక్ష! యాదృశం వా యథాత్మకం
ధ్యాయే న్ముముక్షు రేత న్మే ధ్యానం త్వం వక్తు మర్హసి"

మోక్షేచ్ఛగలవాఁడు ని న్నెట్లు ధ్యానించును? ఆమార్గమ నాకు బోధింపు మనుచు శిష్యభూతుఁడై యుద్ధవుఁ డడుగఁగా శ్రీకృష్ణుఁ డు చెప్పుచున్నాఁడు. శ్రీభగవా నువాచ

"సమ ఆసన ఆసీనః సమకాయో యథా సుఖం.
హస్తా వుత్సంగ ఆదాయ స్వనాసాగ్రకృతేక్షణః"

ఎగుడుదిగుడుగానిప్రదేశమునందు సమానసమును వేసి తనకు సుఖ మగునటులు శరీరమును వంచక విశేషముగ నిక్కక సమానముగఁ గూర్చొని తననాసికాగ్రమునందు దృష్టి నిలిపి తొడలపై హస్తముల నుంచి కొలఁదికాల మటులనే చూచుచుండవలయును- కూర్మకుక్కుటా ద్యాసనవనియమము లే దనియే భగవంతునియభిప్రాయము. నాసాగ్రనిరీక్ష ణము స్థిరచిత్తతాప్రాప్తికొఱకు అర్ధనిమీలితనేత్రుఁడు కావలయును. దానిచే నంతర్దృష్టి నంప్రాప్త మగును. యోగశాస్త్రమందు.

శ్లో॥ "అంతర్లక్ష్యః బహిర్దృష్టిః స్థిరచిత్త స్సునంయుతః.
ప్రాణస్య శోధయే న్మార్గం పూర్ణకుంభకరేచకైః
విపర్యయే ణాపి శనైః అభ్యాసే న్నిర్జితేంద్రియః"

అని చెప్పఁ బడినది. కుడియెడమలనుండునాసావివరములు "ఇ డాపింగళ" లని వ్యవహరింపఁ బడును. ఇడామార్గముగా వాయువును బైకిఁ బీల్చుట 'పూరక' మనఁ బడును. పైకిఁ బీల్చినవాయువు నచట నిలుపుట

'కుంభకమనఁ బడును. తిరిగి బయటకు విడుచుట 'రేచక' మనఁ బడును. అథవా ఇళాద్వారా పైకి సెగఁ దీయువాయువును పింగళాద్వారా విడువ వలయును. తిరిగి పింగళచేఁ బూరిత మగువాయువు నిడామార్గమునుండివిడువ వలయును. కుంభకమందుఁ ద్రిమాత్రాకాలిక మగుప్రణవమును మెల్ల మెల్లఁగా ౧౦ ప్రణవోచ్చారణములను ప్రారంభించి నూటివఱకు నభ్యసించ వలయును. అభ్యాసము లేకయే హఠము చేయఁ గూడదు. అట్లు చేసినచో యోగము పోయి రోగ మగును. అందువలననే "శనై రభ్యసేత్" అని శ్రీకృష్ణులు బోధించిరి.

తదుక్తం యోగశాస్త్రే

> "ఇడయా పూరయే ద్వాయుం త్యజే త్పింగళయా పునః,
> పింగళాపూరితం వాయుం ఇడయా చ పరిత్యజేత్"
> హృద్యవచ్ఛిన్న మోంకారం ఘంటానాదం బిసోర్ణవత్
> ప్రాణే నోదీర్య తత్రాథ పున స్సంవేశయే త్స్వరం"

మూలాధారస్థానము మొదలుకొని మూర్ధాంతమువఱకు తామరతూఁడుదారమువలె నవిచ్ఛిన్నముగా నుండెడుదహరాకాశమునందు (హృదయగుహయందు) ఘంటానాదతుల్యముగాఁ బ్రకాశించుచుండునోంకారమును బ్రాణవాయువుచే వ్యాపింపఁ జేసి హృద్గత మగునోంకారమందు ఘంటానాదతుల్య మగునాదబ్రహ్మమును ఉదాత్త మగుదానిని స్థిరముగాఁ జేయవలయును. ఈప్రాణాయామము ద్వివిధము, (౧) అగర్భము (౨) సగర్భము; సగర్భిత మగుప్రాణాయామమే స్వామికి ఇష్ట మగుటచే మానసిక ప్రణవోచ్చారణసహిత ప్రాణాయామము ఈశ్లోకముచేఁ జెప్పఁ బడినది.

శ్లో॥ "దశకృత్వ స్త్రిషవణం మాసా దర్వా గ్జితానిలః.
ఏవం ప్రణవసంయుక్తం ప్రాణసంయమ మభ్యసేత్"

ప్రత్యర్కధ్యానసమాధానములయందు నుక్తరీత్యా పది పర్యాయములు ప్రాణాయామము చేయువాఁ డొకమాసమున వాయువును స్తంభించఁ గలఁ డని తెలిపిరి. వాయుజయముచే మనోజయము గలుగును. మనోజయముచే నిర్వికారం బగునాదబ్రహ్మసాక్షాత్కారము గల్గును. దానిచే జాగ్రదవస్థయందుఁ గూడ జీవబ్రహ్మైక్యము గలిగి యుండుటయే ముఖ్య మని "త త్త్వ మ" సీత్యాదిమహావాక్యసమన్వయముఁ జేయుదురు. అద్వైతతారావళిలో

శ్లో॥ "దన్తిని దారువికారే దారు తిరోభవతి సోఽపి తత్రైవ.
జగతి తథా పరమాత్మా పరమాత్మన్యపి జగ త్తిరోధత్తే"

అని స్పష్టముగాఁ జెప్పఁ బడినది.

—:ఓం నమో నాదబ్రహ్మణే:—

ఇతఃపూర్వము వైయాకరణులు యోగులు ఆలంకారికులు మున్నగుశాస్త్రజ్ఞులచేఁ జెప్పఁబడుధ్వనివ్యంజితం బగు "నాదబ్రహ్మము"ను "స్ఫోట" మనుచుఁ దత్ప్రాప్తిసాధనంబు ప్రాణాయామ మనుచును, వైయాకరణులు వేదాంతులవలె వివృతివాదు లనుచు, నాశబ్దబ్రహ్మవివృతియే యీజాగ్రదాద్యవస్థాపరిదృశ్యమాన మగుచుండుజగత్తు లనుచును, ఆనాద బ్రహ్మమునందుఁ జిత్తలయమే జీవన్ముక్తి యనుచును, "వాసో యథా పరిహృతం మదిరామదాంధః" అనిశ్రీకృష్ణుఁ డనుమ. అది స్ఫోటాచార్యులచే నుక్త మగు "గౌడీ, పైష్టీ, మాధ్వీ" మొదలగుమదకరద్రవ్యసేవనముచే వస్త్రపరిత్యాగ మందైనను నొడలు మఱచి యుండువానిరీతిగా నా నాదబ్రహ్మపరోక్షసాక్షాత్కారంబుచే నావస్తువునందుఁ జిత్తము లయించి యుండుటయే జీవన్ముక్తి యనఁ బడును. అట్టిమహానుభావునకు దగ్ధపటన్యాయముగాఁ బాంచభౌతికదేహముచే నొప్పారుచుఁ బ్రారబ్ధానుసారముగా దేహపరిత్యాగ మైనపిదప నుపాధినాశమువలన ఘటాకాశము పటాకాశమందుఁ జేరువిధంబునఁ బూర్వోక్త మగునాదబ్రహ్మైక్యమే విదేహముక్తి యనుచు "దన్తిని దారువికారే" యనుశ్లోకముచేఁ దెలిపి యుంటిని. అపు డానాదబ్రహ్మమును జేరుసులభోపాయమును నది యెన్నివిధములుగా భక్తబృందమునకు గోచర మగునో యావిషయములను ధర్మార్థకామమోక్షము లనుచతుర్విధపురుషార్థములందు మోక్షైకపురుషార్థదాతయా యది? లేక యితరలౌకికపురుషార్థదాతయా యనువిషయములను గుఱించి వ్రాయుచున్నాను. అనుభవశాస్త్రములచే నీవిషయములను దెలిపెదను.

పాంచభౌతికములచే సృష్ట మగునీజీవశరీరము ప్రతిక్షణమును మృత్యుగ్రస్త మై యుండును. అమృత్యువు "అద్య వా ఽబ్దశతాంతే వా

మృత్యుర్వై ప్రాణినాం ధ్రువః" యనునభియుక్తోక్తిచే నెప్పుడో యది
మ్రింగివేయును. దీనిని దొలఁగించుటకై యనేకులు పెద్ద లనేకోపాయముల
ను జెప్పి యున్నారు. అట్టియుపాయములు వేలకొలఁది యుండినను దత్పరి
శీలకులలో యోగులు శరీరాపాయమును జక్కఁగా గుర్తెఱుఁగుదురు"
అని శ్రీమత్పార్వతీపరమేశ్వరాదుల తాత్పర్యము.

యోగు లనఁగాఁ జిత్తవృత్తినిరోధకులు. ఆచిత్తవృత్తినిరోధము
పూరక, కుంభక, రేచకములచేఁ బ్రాణనిరోధము చేయువారే చేయఁ
గల రని మాత్ర మన రాదు. తన్నిరోధకములు మఱికొన్ని గలవు. అట్టిసుల
భమార్గములఁ దెల్పుచు నాదబ్రహ్మసాక్షాత్కారవిధానమును జెప్పుదు
ను. విషయములు, అనాస్తికులను, విజనస్థలసేవులను, శ్రద్ధాళులను,
భక్తియుక్తులను, శరీరపారిశుద్ధ్యము కలవారిని, సద్ధర్మాన్వేషకులనున్ను
గుఱించి వ్రాయుచున్నాను. శివగుర్వాజ్ఞ లిట్టివి కావునఁ దెల్పితిని. పరి
శుద్ధవాయువు వీచుస్థలమందు, మెత్తనిపరుపునందు జీవునకు సుఖకరముగా
నుండ వలయును, అంధకారగృహంబున జను లెల్ల నిదురించుసమయమున
రెండుతర్జనులతోఁ గర్ణములు మూసికొని యొకముహూర్తమాత్రము
స్థిరచిత్తమును గాంచ వలయును. ఆసమయమున నగ్ని బాగుగాఁ బ్రజ్వ
లించునపుడు ఏవిధముగా శబ్ద మగునో యట్లే ప్రారంభమందు శబ్దము
వచ్చును. ఏడుదినము లీవిధముగాఁ గనిపెట్టవలెను. నిత్యము రెండుగడియలే
చాలును. ఇట్లువారు కనిపెట్టుచుఁ బ్రతిదినము క్రమముగఁ గాలమును
బొడిగించుచుఁ బోవ వలయును. అదివారిశక్తిపై నాధారపడి యున్నది.
ఇట్లు కనిపెట్టి యభ్యసించుచుండు భక్తులకు ఓంకారము నాదరూపముగాఁ
జక్కఁగా మనోగోచర మగును. బాల్య,కౌమార,యౌవనావస్థలయందే
యభ్యసించ వలయు ననునియమము లేదు. వృద్ధావస్థయందుఁ గూడ భక్తి

యుక్త మగుచిత్తమునఁ గాంచుట యుత్తమము. జీవునిచిత్తము నోంకార
రూపుఁ డగుప్రత్యగాత్మ యాకర్షించి నివాతస్థలదీపమువలెఁ దనలో నైక్య
మును బొందించును, ఆయాకర్షణము సూదిగొనరాయి లోహాకర్షణము
చేయురీతిగా నని తెలియ వలయును. ఈనాదబ్రహ్మోపాసకులు మృత్యువు
ను జయింతురు. అనఁగా నపమృత్యువును గొట్టివేసి జీవపరిమాణరూపం
బగుకాలమును ౧౦౦ సంవత్సరములు మాత్రము కాక విశేషముగా జీవింతు
రని శంకరాభిప్రాయము. దీనివిషయమై ప్రమాణవచనములు తెలిపెదను.
ఈశబ్దబ్రహ్మోపాసకు లెవరో వారలబుద్ధి నిరంకుశముగా సర్వవిద్యలను
జక్కఁగాఁ బరిశీలించును. అవినాశి యగునీశబ్దబ్రహ్మ నుపాసించనివారలు
భుక్తిముక్తులను గాంచనివా రనియే నమ్మ వలెను. పాపులు, కుబుద్ధులు
దీనిని నిరాదరణ చేయుదురు. ఈయుపాసనకు నిద్ర యను నొకశత్రు వుండు
ను. దానిని నిరోధించ వలయును. సుఖమైనయాసనమునఁ గూర్చుండి
తరుణుఁడు, ముసలివాఁడు, బాలుండైనను నభ్యసించిన యెడలఁ జిరకాలజీవి
యై యుండుటయే కాక మోహన, స్తంభ, నాకర్షణ, విద్వేషణ, మార
ణాదిశక్తులు గలవాఁడు నగుచు నేకార్యము చేయువాఁడైనను దదేకాయ
త్తచిత్తుఁ డగుచు నంతమందు శబ్దబ్రహ్మలోఁ జేరి విదేహముక్తి గలవాఁ
డగుచుఁ దనవంశము నుద్ధరించువాఁడు గూడఁ గాఁ గలఁడు. ఆయుష్య
మున్నంతవఱకు నిత్యము రెండుగడియలకాలము తదేకాయత్తచిత్తుఁ
డగుచు జితాసన,జితప్రాణుఁడు కావలయును. ఈనాదబ్రహ్మ మోంకారము
కాదు. దీనికి మంత్రమున్ను లేదు. ఉచ్చారణము లేదు. కంఠ,తా,ల్వో,
ష్ఠాదిస్థానాష్టకాభిఘాతము లేదు. ఇదియే శబ్దబ్రహ్మము. ఇదియే శివుఁడు
ఇదియే మృత్యుంజయుఁడు. ఇదియే వాయుపద్ధకము. దీనినే మహాసిద్ధులు
ధ్యానింతురు. మార్కండేయాదులకు నాయుష్యాభివృద్ధి నిచ్చినమహాను
భావుఁడితఁడే. యముని భస్మము చేసి తిరిగి ప్రార్థనాదులవలన నభీష్టాభివృద్ధి

నొసఁగినవాఁడు, నిఖిలజీవాదృష్టమును జేత నమర్చియు బ్రాణిబొమ్మల నాడించుజంత్రకానివలెఁ దెరలో నుండియు నాడించుజగన్నాటకసూత్రధారుఁడు, అనుచు నీతని మహాయోగిజనులు పొగడుచుందురు. ఈశబ్దబ్రహ్మము భక్తుల కెన్నివిధములుగా గోచర మగుచున్నది? అని వ్రాయుచున్నాను. తనస్వరూప మిది తొమ్మిది విధములుగా జిజ్ఞాసువులకుఁ గనుపఱచుచున్నది. (౧) ఘోషము (౨) కాంస్యము (3) శృంగము (౪) ఘంట (౫) వీణ (౬) వేణువు (౭) దుందుభి (౮) శంఖము (౯) మేఘగర్జితము. ఈనాదబ్రహ్మోపాసకుఁ డేడుదినము లభ్యసించువాఁడు. ఆజిజ్ఞాసువునకుఁ దొలుత ఘోష మనుశబ్దము మనోగోచర మగును. ఘోష మనఁగా రాత్రికాలమున నగ్ని పెద్దఁగా మండునపుడు వినఁబడుశబ్దము. ఇది కూడ నెవరికి వినఁబడదో వా రేడుదినములకు మరణింతు రని యోగులు చెప్పుదురు. ఇట్లేడుదినము లభ్యసింపఁగా నవి గడచినపిదప 'కాంస్య' మనునాదము వినఁబడును కాంస్య మనఁగా 'కంచు; మొదటి ఘోషనాదము నిరర్థక మని తలంచఁ గూడదు అది యాత్మశుద్ధిని జేయును. సర్వవ్యాధులను హరించును వశ్యమును బ్రాణాకర్షణమును. జేయును కాంస్యనాదము జీవు[illegible]నమును స్తంభింపఁ జేయును. ఏతదుపాసకుండు విషమును నిర్విషము చేయును. భూతప్రేతాదిగ్రహములను బంధించును. మూడవది శృంగనాదము. ఇది కొమ్ముయొక్క ధ్వనివలెనే భక్తమానసప్రత్యక్ష మగునాద బ్రహ్మము. శత్రూచ్చాటనమునందుఁ దలంపున్నయెడల నాపనిని జేయును. మఱియు నట్టిశత్రువును సంహరించఁ దలంచినయెడల సంహారమును గూడఁ జేయును. శివాజ్ఞ తప్పండు. నాల్గవనాదము ఘంటానాదతుల్యము. ఇది సర్వదేవతాకర్షణము చేయు ననఁగా మానవాకర్షణ మెంత? యక్షగంధర్వకన్యకలు గూడ దీనిచే నాకర్షింపఁ బడి యిష్టము నెఱవేర్చెదురు. ఇచ్ఛాధీనిసిద్ధి కలుగును అయిదవది వీణానాదము. దీని ననుభవించుయోగికి దూరస్థవస్తువును దర్శించుట,

దూరశబ్దజ్ఞానమున్ను గలుగును. ఆఱవది వంశనాదము. ఆనాదమును సర్వదా అనుభవించు పురుషుఁడు సర్వతత్త్వములను దర్శించియుఁదత్త్వరూపుఁ డగును. ఏడవది దుందుభినాదము దాని ననుభవించువాఁడు జరామృత్యువులను జయించి వెలయును. ఎనిమిదవది శంఖనాదము. దానిననుభవించునతఁడు కామరూపధారి యగుచు వెలయును. తొమ్మిదవనాదము ప్రావృట్కాలమేఘగర్జననాదము. ఆనాదానుభవము చేయుపురుషుఁడు విపత్తును బొందనే పొందఁడు. పార్వతీదేవితోఁ శ్రీశంకరుఁడు చెప్పుచున్నాఁడు "హే దేవీ! ఏకాగ్రమానసుఁడగుచు నభ్యాసప్రారంభమందు గోచర మగుతుంకారరూప మగుబ్రహ్మ నుపాసించువానికి నసాధ్యము లోకమందు లేదు వాఁడు సర్వజ్ఞుఁడు, సర్వదర్శి, కామరూపుఁడును నగుచుఁ బ్రకృతివికారములచే బద్ధుఁడు కాక శివుఁడగును" అని. ఇదియే శబ్దబ్రహ్మరూపము. దీనినే గురుకటాక్షమును బొందినయోగిజనులు కొందఱు నైయాకరణులును నభ్యసింతురు. పరినిష్ఠితులై పరతత్త్వమును జెందుదురు. ఇది పరమరహస్యవిద్య. ఇది యనేకజన్మార్జితపుణ్యవశంబున నభ్యసింపఁ బడును. చాతుర్వర్ణికులు గురుభక్తులై దీనిని ముఖ్యాంశముగా నమ్మి యుండ వలయు నని నాయభిప్రాయము.

మృత్యువును జయించుట యనగాఁ దనయాయుష్యాభివృద్ధిని జేసికొనుట. దానికై నాదబ్రహ్మోపాసనమును దేటపఱచినాను. దీనిచే నకాలమృత్యువును, అనఁగా నీజన్మమునఁగాని పూర్వజన్మములందుగాని చేయఁబడినదుష్కర్మలచే నాయుష్యము నపహరించుటయే యకాలమృత్యువు. తన్నివారణార్థము కొందఱు పెద్దలు తేజోధ్యానమును దేటపఱచిరి. ఇట్టివారలచ్చ టచ్చటవిరళముగా దొఱకుదురు. ఆమార్గ మెట్టి దనఁగా:—

శ్రుతి: వేదాహ మేతం పురుషం మహాంతం ఆదిత్యవర్ణం తమసః

పరస్తాత్;

తమేవ విదిత్వా అమృతత్వ మేతి నాన్యః పంథా విద్యతేऽయనాయ" అని

తదర్థము శ్రీశంకరులు పార్వతీదేవికిఁ జెప్పిరి. మృత్యుంజయోపాయము విలక్షణ తేజఃప్రాప్తియు సమస్త విద్యల యందు నిరంకుశమగు బుద్ధిప్రాప్తియు అమరత్వప్రాప్తియు మొదలగు ననేకసుగుణసంపన్నతకై ప్రాణాయామాదిక్రమము లేకయే కార్యసిద్ధిప్రాపక మగుసాధన మగును. అది యె ట్లనఁగా:—

"వహ్నిగతం భ్రూమధ్యే ప్రకాశతే య స్త్వతంద్రితో యోగీ,
దీప్తి ర్హి న ధ్వాంతే పశ్యే న్నా న మసంశయం లోకే
నేత్రే కరశాఖాభిః కించి త్సంపీడ్య యత ఇతో దేవి!
తారంపశ్యే ద్ధ్యాయే న్ముహూర్త మర్థం త మేకభావో ఽపి"

వివిక్తస్థలమందు సుఖాసీనుఁడై యనామికా, మధ్య, మాంగుళిద్వయములచేత నేత్రద్వయమును గొంచెము పీడించి మూసి దృష్టిని భ్రూమధ్యమునఁ జేర్చి (యర్ధనిమీలన మనావశ్యకము) ద్విదళంబుగా నుండునాజ్ఞాచక్రమధ్యమందు దృష్టి నిలిపి యాభ్రూమధ్యంబున వెలుఁగొందు తేజస్సును ధ్యానించఁగాఁ దొలుత శ్వేతవర్ణముగాఁ దదనంతరము రక్తవర్ణముగాఁ బిదపఁ బచ్చనిదిగాఁ దర్వాతఁ గృష్ణ మగుచుఁ బిమ్మట నింద్రధనుర్వర్ణముగాఁ జివరకు.

"భ్రువో ర్మధ్యే లలాటస్థం బాలార్కసదృశద్యుతిం
తం విదిత్వా తు కామాంగి క్రీడతే కామరూపధృత్"

అనుశ్లోకతాత్పర్యానుసారముగా నా తేజస్సును నిత్యము ముహూర్తార్థము చీఁకటిలో సుఖముగాఁ బరుపుపైఁ గూర్చొని స్థిరచిత్తముచే

ధ్యానించుచో నది సాక్షాత్కరించును. అదియే శివరూపము. అదయి సూర్యచంద్రాగ్నిరూప మై ప్రకాశించు సదాశివతత్వము. దానిని సోఽహంభావముచే ధ్యానించ వలయును. ఇట్లు చిరకాలాభ్యాసవశమున జాగ్రదాద్యవస్థలయందుఁ గూడ నా తేజోరూప మే ప్రకాశించును. అనేకశాస్త్రములు చదివినవారలు గూడఁ బూర్వకర్మవాసనావశముచే నిట్టిసులభమార్గమును బహుశః విన్న వారైనను బడయఁ జాలరు. శివపురాణము 5వ సంహితయందు ఉమాసంహితయందు కాలజ్ఞాన వర్ణనమందు 28వ అధ్యాయమందుఁ జెప్పఁ బడినది.

శంకర ఉవాచ.

"శృణు దేవి ప్రవక్ష్యామి ఛాయాపురుషలక్షణం
య జ్జాత్వా పురుష స్సమ్య క్సర్వపాపైః ప్రముచ్యతే.
సూర్యం హి పృష్ఠతః కృత్వా సోమం వా వరవర్ణిని"

ఇత్యాది ప్రమాణవచనములప్రకారము స్నానమునాచరించి శుక్లాంబరధారి యై శుక్లమాల్యోపశోభితుఁ డై గంధధూపాదివాసితుఁడు నై శైవనవాక్షరమంత్రరాజము నుచ్చరించుచుఁ దనసీడను జూడ వలయును ఇట్లొకగడియకాలము చూచుచు నాకాశమును జూడఁగా శ్వేతవర్ణస్వరూపిణి యగుఛాయను బాగుగాఁ జూచును. ఇట్లనేకు లాధునికులు గురుభక్తులు కనుఁగొనిరి. కనుఁగొనుచున్నారు. దీనిదర్శనముచే నిటుల నభ్యసించువారలకు బ్రహ్మహత్యాదిపాపములు నశించఁ గలవు. ఆరోగ్యము గలుగును సందేహము లేదు. దీనికి దృష్ట మగుఫలము:-శిరోహీనముగ నాఛాయ యగుపడినచో నాఱుమాసములు దేహ ముండును. తెల్లఁగా నగుపడినచో ధర్మము నాచరించును. కృష్ణవర్ణము పాపకారి. ఎఱుపు బంధకరము. పీతవర్ణిని యైనచో విద్వేషకారిణి. రెండుముఖములుగా నగుపడినచో వివా

హాప్రాప్తి. క్షుద్భయము కూడఁ గలుగును. వికటముగా నగుపడుచో భార్యావిచ్యుతి. జంఘాహీన మగుచో ధనహాని. పాదహీన మైన విదేశగమనము. హే మహేశ్వరి! ఒకసంవత్సర మీఛాయాపురుషునిజూచుచు నామంత్రము నుచ్చరించు చున్నవారలకు నసాధ్య మైనపని యుండ దని నాయాజ్ఞ. అతండు మహాపురుషుఁ డనుచు నెవరు నమ్మెదరో వారలకు ఖేచరత్వము గూడ సిద్ధించును ఈయధ్యాయమున శ్రీశంకరులచే నిం కొకయాయురభివృద్ధికారణము చెప్పఁ బడినది. ఇది లోకోపకారార్థముగాఁ జెప్పఁ బడినది. దీనికి మంత్రతంత్రాదికములు లేవు.

స్నానము చేసి పరిశుద్ధుఁ డై సుఖాసనమునఁ గూర్చుండి తనగురుదేవతలను దలంచి హస్తములు ముకుళించి పక్షులచంచువులవలె రెండు పెదవులను జాచి యట్టి వక్త్రముచే మెలమెల్లఁగా వాయువును పానము చేయ వలయును. అట్లు పీల్చుచు నొకక్షణకాలము లోపలికి వాయువును మిగ్రింగుచు నుండఁగా నాపురుషునిచెలిమలనుండి యుదకము వెడలును. ఆ యుదకము చిరకాలాయుష్యము నిచ్చునది. దానిని వాయువుచే లోపలికిఁ దీసికొనుచు మ్రింగుచు నుండవలయును. ఆశీతలజలమే యమృత మనఁ బడును. దాని యాఘ్రాణము కూడ నతియోగ్యము. ఇటు లభ్యసించుపురుషుఁడు క్షుత్పిపాస లడఁచఁ గలశక్తి గలవాఁడును, ఏనుఁగుబలమున్ను, గుఱ్ఱమువేగమున్ను గలవాఁ డగును. నల్లనివెంట్రుకలు గలవాడగును. మృత్యువశమునుబొందఁ డని యనుజ్ఞాపించిరి. ఈవిషయమునుగుఱించిన ప్రమాణశ్లోకములుకోటిరుద్రసంహిత, ఉమాసంహితలయందు రెండధ్యాయములచే నుపపాదింపఁ బడినవి గ్రంథవిస్తరభీతిచే నవి యెల్ల వ్రాయలేదు.

శ్రీ సర్వతంత్రస్వతంత్రులును బండితాగ్రేసరులును నగు శ్రీ భాస్కరరాయలు విద్వద్వరేణ్యు లగు శ్రీ శేఖరభట్టాచార్యులచే వ్రాయఁబడిన స్ఫోటవాదస్థపదార్థములను వ్యాకరణశాస్త్రముద్వారా తంత్రాంతర గ్రంథార్థములద్వారాయున్ను విమర్శించి శ్రీలలితాభాష్యమును వ్రాసిరి. ఆభాష్యమునకు "సౌభాగ్యహృదయ" మని పేరు. ఇందు నాదబ్రహ్మవిషయము వర్ణింపఁ బడినది.

—:ఓం నమో నాదబ్రహ్మణే స్ఫోటాత్మనే.:—

—:ఓం నమః పాణినికాత్యాయనపతంజలిభ్యః.:—

"యోగేన చిత్తస్య, పదేన వాచాం మలం శరీరస్య చ వైద్యకేన,
యోఽపాకరోత్తం ప్రవరం మునీనాం పతంజలిం ప్రాంజలి రానతోఽస్మి"

చిదచిన్మిశ్రచిదంశత్రయసమష్టియుక్త మగునవ్యక్తము జగదంకురకందము. అదియే మాయాశబలితబ్రహ్మము. అదియే కారణబిందురూపముగా స్ఫోటవాదు లగు శేఖరహరికైయటాదులచే మంజూషాదిగ్రంథములయందుఁ జెప్పఁ బడుమూలాధారమున నుండుబిందువు. అదియే యధిదైవతమనుచు నవ్యక్త మనుచుఁ జెప్పఁ బడును. అది మూలాధారమున నిలిచియుండును. కాలవశాత్తు ఆబిందువువలననే ఈశ్వర, హిరణ్యగర్భ, విరాట్పురుషులు పశ్యంతీ, మధ్యమా, వైఖరు లగుచుఁ బ్రకాశించిరి, దీనినే శాంతా, రామా, జ్యేష్ఠా, రౌద్రు లనుచుఁ గారణబింద్వాదు లనెడు అంబికా, ఇచ్ఛా, జ్ఞాన, క్రియా, శక్తు లనుచును, కామరూపపూర్ణగిరిజాలంధరోడ్యాణపీఠంబు లనుచును, నంతర్యాగమును జేయుచుండుమహానుభావు లగు శాక్తేయులు ఉపాసించుచుందురు. ఇది 'నిత్యాహృదయ' మనుగ్రంథమునందు విస్పష్టముగాఁ జెప్పఁ బడెను. ఆకారణబిందువునే కుండలినీశక్తి య

నుచును జెప్పిరి. ఇది గుర్తించినవారు గర్భవాసక్లేశ మనుభవించ రని శ్రీ భగవత్పూజ్యశంకరపాదు లుపదేశించిరి. ఈమూలాధారవాస మగుకారణ బిందువే కాలవశాత్తు కార్యబిందు వనుచు ధ్వనిరూప మై విలసిల్లెను. అది యే వైయాకరణులు చెప్పుస్ఫోటపరబ్రహ్మము, దానినే వైయాకరణుల మగుమే మండలము శబ్దబ్రహ్మ మనుచు నుడువుదుము. ఈకార్యబిందువు కారణబిందుతాదాత్మ్యముతో మూలాధారంబుననే విలసిల్లును. ఈకార్య బిందువు స్వాధిష్ఠానమున నుండిసను మూలాధారమున నుండుకారణబిందు వుతోఁ గలిసి తాదాత్మ్యము నొందును. కారణబిందువు చలింపనిసమయ మందున్ను చలించుసమయమందున్ను పశ్యంతీ యనుచు నిదిపేరొ్కనఁ బడును. ఆశబ్దబ్రహ్మ మచ్చటఁ దిరుగువాయువుయొక్క యాధారముచే దహరాకాశము (హృదయము) నకు వచ్చి యచ్చట గుహాయందలినిశ్చ యాత్మకబుద్ధిచేఁ గూడి విశేషస్పందమాననాదరూపమును దాల్చి మధ్య మావాక్కను వ్యవహరింపఁ బడును, పిదప నానాదబ్రహ్మము వదన పర్యంతము వచ్చుచోఁ బూర్వోక్త మగువాయువుయొక్క బలవత్తర మగు పట్టుచే నితరశ్రోత్రేంద్రియగ్రహణయోగ్య మగుఅకారాదివర్ణసముదాయ రూప మగుచు నక్షరరూప మగువేద మగుచు శ్రీమన్మహాదేవునిచే నుప దేశింపఁ బడు "అ ఇ ఉణ్" ఇత్యాదిచతుర్దశసూత్రరూపిణి యగుచు సూత్ర, వార్తిక, మహాభాష్యనిఖిలవేదమంత్రరూప మగుచు శ్రీమత్పాణిని, కా త్యాయన, పతంజలులచే హెచ్చింపఁబడి లోక మంతట విహరించువైఖరీ నాదబ్రహ్మరూపమును దాల్చినది. దీనిని కించిత్ప్రాణాయామపరులు గాని పూర్వోక్తమహాస్త్రయుగ్మతత్త్వజ్ఞానసంపన్నశ్రోత్రాకాశు లగుచు వర్తించుచు దాని యందుఁ జిత్తలయము చేయువారు గాని అనుభవించుదురు. వారు ఉత్త ము లని భాష్యతాత్పర్యము.

"పదం పదవిభాగం చ యః పశ్యతి స పశ్యతి"

యని యభియుక్తులు చెప్పిరి. బ్రహ్మాదిపిపీలికాంత మశేషవ్యవహార మూల మగుచు నానాదబ్రహ్మము విలసిల్లును.

పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరు లనెడుశబ్దముల నన్వర్థముగా వ్రాసిరి. "తాదాత్మ్య స్యైవ శక్తిః" అనుపక్షమందు శుద్ధనిర్గుణ మగు కారణనాదబ్రహ్మమును బోధించుటకుఁ దత్పదమందు లక్షణ స్వీకరించవలయును. "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" యని శుద్ధనిర్గుణబ్రహ్మను బోధించుటకు లక్షణయే సర్వులకు శరణ్యము. "పరానందనాథసుప్రసన్నత్వాత్" పరా యని యగును. పరానందనా థులనఁగా శంకరుఁ డనుమహాయోగిగాఁ దెలియుఁడు. పశ్యంతీ, మధ్యమా, వైఖరీ, యనునాదబ్రహ్మము నకంటె" ఇతరా పరా అథవా తాసాం ముఖ్యా" విరాడ్ఢిరణ్యగర్భులకంటె నుత్కృష్ట మగుటచే పరా యనుచు వ్యవహరించిరి. "పరం దూరాన్యముఖ్యేషు పరో ఒరిపరమాత్మనోః" అని వైజయంతీనిఘంటువు. సమష్టిత్రిగుణాత్మ యైనను ననుగ్రహరూపిణి యగుటచే నాజగన్మాతయే 'పరా' యనఁబడును. "అనుగ్రహరూపిణి" యనుచుఁ ద్రిపురాసిద్ధాంతము. "మనష్షష్ఠానీంద్రియాణి" యనువచనముప్రకారము మనస్సుతోఁ గూడ జ్ఞానకర్మేంద్రియంబులు పదునొకండు. వానిసరణి ననుసరించి నిఖిలజగజ్జాలమును (పశ్యతి స్వాత్మనిజానం తీతి పశ్యంతీ] చూచును. అని "సౌభాగ్యసుధోదయ" మను గ్రంథమున వ్రాసిరి. (మధ్యే స్థితా మధ్యమా) శరీరమధ్యమున నుండునది. అథవా దహరాకాశమధ్యమున నుండునది. (విశేషేణ ఖరః విఖరః) ఖర మనఁగాఁ గఠినము (త స్యేయం వైఖరీ). (వై=నిశ్చయం, ఖం=కర్ణవివరం, రాతి=గచ్ఛ తీతి వైఖరీ). ముఖరవాయువుచేఁ బ్రేరేపింపఁ బడినది యని గూడ నర్థము. ఇట్లు యోగశాస్త్రకారులు చెప్పిరి.

స్ఫోటవాదు లగువైయాకరణులు చెప్పుస్ఫోట మనునాదబ్రహ్మము నవవిధముగా వినఁ బడుటకు శివపురాణమునందు ఉత్తరార్థమునందు ఉమాసంహితయందు36వ అధ్యాయమందు 31వ శ్లోకమునఁ బ్రారంభించి చెప్పఁ బడినది.

శ్లో॥ "శతవృద్ధః పుమాఁ లబ్ధ్వా యావదాయు స్సమభ్యసేత్,
మృత్యుంజయవపుస్తంభః యావదాయు స్సమభ్యసేత్ ౧
ఆరోగ్యం వాయువృద్ధి శ్చ మృత్యుంజయవపుస్థితిః.
ప్రత్యయో దృశ్యతే వృద్ధే కిం పున స్తరుణే జనే. ౨
న చోంకారో న మంత్రో ఽపి నైవం బీజం న చాక్షరం,
అనాహత మనుచ్చార్య శబ్దబ్రహ్మ శివం పరం, ౩
ధ్యాయంతే సతతం దేవి! సుధియో యత్నత శ్శివే!
తస్మా చ్ఛబ్దా నవ ప్రోక్తాః ప్రాణవిద్భి స్తు లక్షితాః, ౪
తా న్ప్రవక్ష్యామి యత్నేన నాదసిద్ధి మనుక్రమాత్
ఘోషం, కాంస్యం, తథా శృంగం, ఘంటాం, వీణాదివంశజాఁ ౫
దుందుంభిం శంఖశబ్దం తు నవమం మేఘగర్జితం,
నవశబ్దాఁ పరిత్యజ్య తుంకారం తు సమభ్యసేత్ ౬
ధ్యాయ న్నేవం సదా యోగీ పుణ్యైః పాపై ర్న లిప్యతే.
న శృణోతి యదా శృణ్వాఁ యోగాభ్యాసేన దేవికే, ౭
మ్రియతే ఽభ్యసమాన స్తు యోగీ తిష్ఠే ద్దివానిశం.
తస్మా దుత్పద్యతే శబ్దో మృత్యుజి త్సప్తభి ర్దినైః" ౮

ఈనవవిధనాదములు వినునపుడు గలుగుసిద్ధులు ఇదివఱకే తెల్పఁ బడెను. పైశ్లోకములభావము విస్తృత మగుటచే వ్రాయఁ బడ లేదు.

శ్లో॥ "యస్త్వేకమనసా నిత్యం తుంకారంతు సమభ్యసేత్,
కి మసాధ్యం న త స్యాపి? యథామతి వరాననే
సర్వజ్ఞ స్సర్వదర్శీ చ కామరూపీ వ్రజత్యసౌ
న వికారైః ప్రయుజ్యేత శివ ఏవ న సంశయః.
ఏత త్తే పరమేశాని! శబ్దబ్రహ్మస్వరూపకం.
సవధా సర్వ మాఖ్యాతం కిం భూయః శ్రోతుమిచ్ఛసి?"

అని శ్రీశివమహాపురాణమునందుఁ జెప్పఁబడినది.

విద్యాప్రవీణ బ్ర॥ వే॥ సూరి రామకోటేశ్వర శాస్త్రులు గారు

వీరు శ్రీవనపర్తిసంస్థానపండితసభకుఁ పరీక్షార్థులుగ వచ్చినవారు. బాల్యమునందు నెల్లూరు సంస్కృతకళాశాలలో విద్య నభ్యసించి సాహిత్యవిద్యాప్రవీణపరీక్షయందు మొదటి తరగతిలో నుత్తీర్ణులై పిదప వ్యాకరణతర్కశాస్త్రములను సమగ్రముగ నధ్యయనము చేసి పరీక్షలో నుత్తమముగ నుత్తీర్ణులైనారు. పిదప అద్వైతవేదాంతశాస్త్రము గూడ నభ్యసించినారు. వీరివయస్సు రమారమి ౩౦ సంవత్సరములు. వీ రిపుడు తెనాలి సంస్కృతకళాశాలలో సాహిత్యాచార్యులుగ నున్నారు. వనపర్తి సభలో సాహిత్యపరీక్ష నిచ్చి ప్రభుత్వమునుండి యుత్తమ బహుమానము నందినారు. వీరు వ్రాసినవిమర్శకవ్యాసములు రెండు. మొదటిది కావ్యలక్షణము. రెండవది ధ్వని. ప్రాచీనాలంకారికులు నిర్వచించిన కావ్యలక్షణముపై జగన్నాథపండితుఁడు తనరసగంగాధరములో నాలు దోషములు చూపించి క్రొత్తలక్షణమును నిర్వచించినాఁడు. అట్టిజగన్నాథలక్షణమును ఖండించి వీరు మఱలఁ బ్రాచీనుల లక్షణమునే స్థాపించినారు. రెండవవ్యాసములో శ్రీఆనందవర్ధనాచార్యులధ్వనిలక్షణముపై ౧౦ దోషములను జూపించి మహిమభట్టు తనవ్యక్తివివేక గ్రంథమునందు ధ్వనిని ఖండించినాఁడు. శ్రీరామకోటేశ్వర శాస్త్రులు గారు మహిమభట్టు చూపిన ౧౦ దోషములకున్ను సమాధానముఁ జెప్పి ధ్వనిని స్థాపించినారు. వీరిరెండువ్యాసములున్ను జిజ్ఞాసువు లగువిద్యార్థులకుఁ జాల యుపయోగకరములు.

ఓమ్.

కావ్యలక్షణము.

"అదోషౌ సగుణౌ సాలంకారౌ శబ్దార్థౌ కావ్యమ్."

ఇది ప్రాచీనాలంకారికులకావ్యలక్షణము. దీనిమీఁద 'రసగంగాధర' కారుఁ డగుజగన్నాథపండితుఁడు ప్రధానముగ నాలుదోషములఁ జూపెట్టి,

"రమణీయార్థప్రతిపాదకశబ్దః కావ్యమ్"

అని నిర్వచించినాఁడు. అతఁడు ప్రాచీనలక్షణము పైఁ జూపిన దోషములివి.

౧ "కావ్య ముచ్చైః పఠ్యతే" ఇత్యాదివ్యవహారములమూలమున శబ్దమునకు మాత్రమే కావ్యత్వము సిద్ధించును గాని యర్థము (వాచ్యము) నకుఁ గావ్యత్వము పొసఁగదు.

౨ (అ) కావ్యపదప్రవృత్తినిమిత్తము (కావ్యత్వము) శబ్దార్థములు రెంటియందుఁ గలిసి యుండునా? లేక

(ఆ) ప్రత్యేకముగ శబ్దమునందు అర్థమునందు నుండునా? అట్లగుచో మొదటిపక్షమున "శ్లోకవాక్యం న కావ్యం" అనువ్యవహారము రా వలసి యుండును. రెండవపక్షమున నొకపద్యమునందే కావ్యద్వయవ్యవహారము రా వలసి యుండును.

3 గుణములు గాని అలంకారములు గాని లేని "ఉదితం మండలం విధోః" అనుమున్నగుస్థలములఁ 'గావ్య' మనువ్యవహారము లేక పో వలసి వచ్చును.

౪ గుణములు నలంకారములు మతభేదముచే భిన్నభిన్నములుగను ననంతములుగను నుండుటచే నొకధర్మముచే వాని నన్నిటిని అనుగతిఁ జేసి కావ్యలక్షణములో నివేశము సేయుటకు వీలు లేక పోవును.

౫ "దుష్టం కావ్యం" అనుమున్నగువ్యవహారములను 'లాక్షణికము' లని యన వలసి వచ్చును.

౬ ఆత్మధర్మము లగుగుణములను నుపస్కారము లగునలంకారములను గావ్యశరీరమునఁ జేర్చి న ట్లగును.

"వేదపురాణాదులు వాఙ్మయములోఁ జేరినగ్రంథము" లనుభావము ప్రబలి యుండుటచేతను. 'గావ్య' మని యొప్పుకొనఁ దగు "నిశ్శేషచ్యుతచందనం" "న్యక్కారో హ్యాయ మేవ" "ఉదితం మండలం విధోః" ఈ మొదలగుచోట్ల ప్రాచీనులకావ్యలక్షణము పట్ట నట్లు కనిపించుటచేతను, జనరంజకముగా "రమణీయార్థప్రతిపాదకశబ్దః కావ్యం" అని క్లిష్టముగను వివరణమున నిష్కృష్టముగను జగన్నాథుఁడు నిర్వచించుటచేఁ గొందఱు విద్వాంసులు గూడ నిదియే సిద్ధాంత మని యిక్కాలమునఁ దలంచుచున్నారు. "యథోత్తరం మునీనాం ప్రామాణ్యం" అనువ్యాకరణన్యాయమును గూడ నిట వర్తింపఁ జేయుచున్నారు. కాని సహృదయులును, ప్రామాణికులు ననఁ దగు ఆనందవర్ధనాచార్యులు, అభినవగుప్తపాదాచార్యులు, కావ్యప్రకాశకారుఁడు (మమ్మటుఁడు), అలంకారసర్వస్వవిమర్శనీకారుఁ డగురాజానకజయరథుఁడు, ఆలంకారికమూలపురుషులలో నొకఁడును, గావ్యమార్గమును వేసినవాఁడును నగువామనుఁడు, భోజరాజు, సాహిత్యకౌముదీకారుఁ డగుఅర్కసూరి, విద్యానాథుఁడు మొద లగుప్రాచీనార్వాచీనబహుళాలంకారికులు కావ్యము "శబ్దార్థమయము" అని యంగీకరించి యున్నారు. కనుక వా రెల్లరిభావ మేమో మనము విచారింతము.

అలౌకికరసానుభవముకొఱకుఁ గావ్య మేర్పడినది. వస్త్వలంకారవ్యంగ్యకకావ్యమునందుఁ గావ్యజీవిత మగుచమత్కార మున్నను రసప్రధాన మగుకావ్యములోఁ దుల్యకక్షము గాదు. శబ్దార్థము లట్టివ్యంగ్యప్రతీ

లభించినది. సహృదయదృష్టితోఁ జూచినను కవి కావ్యానందము ననుభవించుటకు ననుభవింపఁ జేయుటకు వేదలోకసాధారణశబ్దములను వదలి తాను నూతనశబ్దములను సృష్టించుకొన్నట్లే లోకోత్తరానిర్వచనీయార్థసార్థమును గూడఁ దన ప్రతిభచేఁ గల్పించుకొనును. రాగాభినయాదుల నంతగా నపేక్షింపఁడు. అనఁగా నవి వచ్చి తనయుద్దిష్టఫలమును (రసాస్వాదమును) గలిగించుటలో సహకారముఁ జేసినఁ దీసికొనును గాని యంతమాత్రముచే నవి లేకపోయినఁ దనధ్యేయము సిద్ధింప దని వగవఁడు. కావ్యపఠనమాత్రమున నెందఱము రసము నాస్వాదించుట లేదు? రాగాదులవలన శబ్దార్థములయపేక్షలేకయే యానందము గలుగు చున్నను నది కావ్యానందమునకు సాటిగా నేరదు. ఇదియె రాగాదులకంటె శబ్దార్థములయం దున్నవైలక్షణ్యము. కావ్యమున రాగాదులవలన శృంగారాదిరసములు ప్రతీయమానములైనను సామాన్యరూపముగనే ప్రతీయమానము లగును. విభావానుభావవ్యభిచారిసంవలితస్థాయి విశేషము శబ్దార్థములచేతనే ప్రకాశించును. ఒకవేళ సంగీతశాస్త్రజ్ఞులు రాగాదులలోనే భావకల్పనఁ జేసి శబ్దార్థాపేక్ష లేకయే రసభావనలో సమర్థు లైనను వారికిఁ బ్రతీతికిఁ గావ్యానందమునకు విలక్షణత యందఱకు గోచరించుటచే విలక్షణకావ్యానందసంపాదకత్వము శబ్దార్థములకు సిద్ధించు చున్నది. అర్థము (వాచ్యము) స్ఫురింపనిదే రసప్రతీతి లేదు. ఆయర్థము శబ్దబోధ్యము గాక ప్రత్యక్షము మొదలగుప్రమాణాంతరములచేఁ దెలియ వచ్చినపుడు గూడ రసస్ఫూర్తి లేదు. కావున శబ్దార్థములు రసప్రతీతికి నంతరంగములు; ముఖ్యాంగములు; అవియే కావ్యశరీరము. ఇది గాక కావ్యపదవ్యుత్పత్తి చూచినను నిదియే దృఢపడుచున్నది. (కవేః కర్మ కావ్యం). కవికర్తృకవ్యాపారము దాని యర్థము. ఇంతమాత్రమే యోగశక్తిచేఁ గావ్యపదార్థముగా నంగీకరించినఁ గవి చేయుగమనాగమనాదు లన్నియుఁ గావ్యమే కావలసి వచ్చును. కాన రూఢిశక్తిని

గూడ నంగీకరించి కవిప్రతిభానిర్వర్తిత మైనశబ్ద మే కావ్య మని యంగీకరించునపుడు అర్థము కవిప్రతిభానిర్వర్తితము కాదనియా దాని విడ నాడుట! (కవికి శబ్దార్థములయందు సంరంభము తుల్య మనుట). నిజముగా విచారించినచోఁ గవియొక్క వర్ణపదాదులు లోకములోనివే. వానిని గవి మార్చుట లేదు. వ్యంగ్యప్రవణముగా సంయోజనము చేయుటచేతనే నవ్యత్వమును సంపాదించుచున్నాఁడు. ఇదియే యతనిశబ్దసృష్టి గాని, అర్థమును లోకాతిగమును గూడ సృజించుచున్నాఁడు. లౌకికఘటపటాద్య నిర్వాచనీయపదార్థసృష్టిలో బ్రహ్మవలె నలౌకికానిర్వాచనీయకావ్యార్థసృష్టిలోఁ గవి స్వతంత్రుఁడు. ఇట్లు శబ్దముకంటెఁ గూడ నర్థమే కవివ్యాపారమునకు ముఖ్యవిషయమై యుండ దానిని విడ నాడుట యుక్తము గాదు. కనుకఁ గావ్యము శబ్దార్థమయము.

రెండవదోషమునకు సమాధానము

కావ్యప్రవృత్తినిమిత్త మన నేమో మొదటఁ దెలిసికొనినఁ గాని సమాధానము బాగుగ బోధపడదు. ప్రవృత్తి యనఁగా వ్యవహారము "కావ్య"మని వ్యవహరించుటకుఁ గారణ మైనయసాధారణధర్మమును గావ్యపదప్రవృత్తినిమిత్త మందురు. అదియే "కావ్యపదశక్యతావచ్ఛేదకవిశేష్యతావచ్ఛేదక" పదములతోఁ బిలువఁబడుచుండు. ఇట్లు దీనికి మూఁడు పేర్లు. అది యిచట "నిర్దోషగుణాలంకారవిశిష్టశబ్దార్థోభయత్వ" మని యంగీకరించినచో "శ్లోకవాక్యైక్యం న కావ్యం" అనువ్యవహారాపాదనము చేయ వచ్చును. ఉభయత్వము పర్యాప్తిసంబంధముచేఁ బ్రకార మగుచుఁ బ్రత్యేకముగ నుండదు. కనుకనే "ఘటో న ఘటపటోభయం" అనుప్రతీతి కలుగుచున్నది. కాని "దోషశూన్యత్వే సతి గుణాలంకారవత్త్వం" అనునదియే ప్రాచీనకావ్యలక్షణమునఁ గావ్యపదప్రవృత్తినిమిత్తముగ నంగీకరింపఁబడినది.

లభించినది. సహృదయదృష్టితోఁ జూచినను కవి కావ్యానందము ననుభవించుటకు ననుభవింపఁ జేయుటకు వేదలోకసాధారణశబ్దములను వదలి తాను నూతనశబ్దములను సృష్టించుకొన్నట్లే లోకోత్తరానిర్వచనీయార్థసార్థమును గూడఁ దన ప్రతిభచేఁ గల్పించుకొనును. రాగాభినయాదుల నంతగా నపేక్షింపఁడు. అనఁగా నవి వచ్చి తనయుద్దిష్టఫలమును (రసాస్వాదమును) గలిగించుటలో సహాకారముఁ జేసినఁ దీసికొనును గాని యంతమాత్రముచే నవి లేకపోయినఁ దనధ్యేయము సిద్ధింప దని వగవఁడు. కావ్యపఠనమాత్రమున నెందఱము రసము నాస్వాదించుట లేదు? రాగాదులవలన శబ్దార్థములయపేక్షలేకయే యానందము గలుగుచున్నను నది కావ్యానందమునకు సాటిగా నేరదు. ఇదియె రాగాదులకంటె శబ్దార్థములయం దున్న వైలక్షణ్యము. కావ్యమున రాగాదులవలన శృంగారాదిరసములు ప్రతీయమానములైనను సామాన్యరూపముగనే ప్రతీయమానము లగును. విభావానుభావవ్యభిచారిసంవలితస్థాయి విశేషము శబ్దార్థములచేతనే ప్రకాశించును. ఒకవేళ సంగీతశాస్త్రజ్ఞులు రాగాదులలోనే భావకల్పన నేసి శబ్దార్థాపేక్ష లేకయే రసభావనలో సమర్థులైనను వారిరసప్రతీతికిఁ గావ్యానందమునకు విలక్షణత యుండుటకు గోచరించుటచే విలక్షణకావ్యానందసంపాదకత్వము శబ్దార్థములకు సిద్ధించుచున్నది. అర్థము (వాచ్యము) స్ఫురింపనిదే రసప్రతీతి లేదు. ఆయర్థము శబ్దబోధ్యము గాక ప్రత్యక్షము మొదలగుప్రమాణాంతరములచేఁ దెలియ వచ్చినపుడు గూడ రసస్ఫూర్తి లేదు. కావున శబ్దార్థములు రసప్రతీతికి నంతరంగములు; ముఖ్యాంగములు; అవియే కావ్యశరీరము. ఇది గాక కావ్యపదవ్యుత్పత్తి చూచినను నిదియే దృఢపడుచున్నది. (కవేః కర్మ కావ్యం). కవికర్తృకవ్యాపారము దాని యర్థము. ఇంతమాత్రమే యోగశక్తిచేఁ గావ్యపదార్థముగా సంగీకరించినఁ గవి చేయుగమనాగమనాదు లన్నియుఁ గావ్యమే కావలసి వచ్చును. కాన రూఢిశక్తిని

గూడ నంగీకరించి కవిప్రతిభానిర్వర్తితమైనశబ్దమే కావ్యమని యంగీకరించునపుడు అర్థము కవిప్రతిభానిర్వర్తితము కాదనియా దాని విడనాడుట? (కవికి శబ్దార్థములయందు సంరంభము తుల్యమనుట). నిజముగా విచారించినచో గవియొక్క వర్ణపదాదులు లోకములోనివే. వానిని గవి మార్చుట లేదు. వ్యంగ్యప్రవణముగా సంయోజనము చేయుటచేతనే నవ్యత్వమును సంపాదించు చున్నాఁడు. ఇదియే యతనిశబ్దసృష్టి గాని, అర్థమును లోకాతిగమును గూడ సృజించు చున్నాఁడు. లౌకికఘటపటాద్య నిర్వాచనీయపదార్థ సృష్టిలో బ్రహ్మవలె నలౌకికానిర్వాచనీయకావ్యార్థసృష్టిలోఁ గవి స్వతంత్రుఁడు. ఇట్లు శబ్దముకంటెఁ గూడ నర్థమే కవివ్యాపారమునకు ముఖ్యవిషయమై యుండ దానిని విడనాడుట యుక్తము గాదు. కనుకఁ గావ్యము శబ్దార్థమయము.

రెండవదోషమునకు సమాధానము

కావ్యప్రవృత్తినిమిత్త మన నేమో మొదటఁ దెలిసికొనినఁ గాని సమాధానము బాగుగఁ బోధపడదు. ప్రవృత్తి యనఁగా వ్యవహారము "కావ్య"మని వ్యవహరించుటకుఁ గారణమైనయసాధారణధర్మమును గావ్యపదప్రవృత్తి నిమిత్త మందురు. అదియే "కావ్యపదశక్యతావచ్ఛేదకవిశేష్యతావచ్ఛేదక" పదములతోఁ బిలువఁబడుచుండు. ఇట్లు దీనికి మూఁడు పేర్లు. అది యిచట "నిర్దోషగుణాలంకారవిశిష్టశబ్దార్థోభయత్వ" మని యంగీకరించినచో "శ్లోకవాక్యం న కావ్యం" అనువ్యవహారాపాదనము చేయ వచ్చును. ఉభయత్వము పర్యాప్తిసంబంధముచేఁ బ్రకారమగుచుఁ బ్రత్యేకముగ నుండదు. కనుకనే "ఘటో న ఘటపటోభయం" అనుప్రతీతి కలుగు చున్నది. కాని "దోషశూన్యత్వే సతి గుణాలంకారవత్త్వం" అనునదియే ప్రాచీనకావ్యలక్షణమునఁ గావ్యపదప్రవృత్తినిమిత్తముగ నంగీకరింపఁ బడినది.

ఇది శబ్దార్థోభయసాధారణము. (దోషగుణాలంకారములు శబ్దమునకు నర్థమునకుఁ బ్రత్యేకముగఁ జెప్పఁ బడినవి. గుణములు మాధుర్యాదులకు ప్రసాదములు గనధర్మములు మూఁడే యనుకొనినను నపుడు స్వాశ్రయరసాభివ్యంజకత్వసంబంధముచే గుణవత్త్వము శబ్దార్థసాధారణ మగును.) ఈయనతిప్రసక్తధర్మము పర్యాప్తిసంబంధముచేఁ బ్రకారము ఉభయత్వమువంటిది గాదు. అది ప్రత్యేకముగఁ గూడ నుండును. కావున నిపుడు "శ్లోకవాక్యం న కావ్యం" అనువ్యవహారాపాదనకుఁ దావు లేదు. అట్లైన (౨(అ) నొక పద్యమునఁ గావ్యద్వయవ్యవహారము రా వలసి యుండునే యనఁ బని లేదు. ప్రతిచోట నిట్టియాపాదనమునకు పీ లుండదు. ఎందువలన ననఁగాఁ బలుచోట్ల నర్థమే యధికచమత్కారిగా నుండును. అందుచే నేదియో యొకటియే ప్రధానభావమును వహించుటచే "ప్రధానేన వ్యపదేశా భవంతి" అనున్యాయముచే నొకపద్యమున "ఏకం కావ్యం" అనువ్యవహారమే కాని "కావ్యం కావ్యం" అర్థః కావ్యం" అనువ్యవహారద్వయ ముండదు. శబ్దార్థములు రెండును సమప్రధానము లగుచోట రెంటివలనఁ గలుగుప్రత్యేకచమత్కృతులకంటె విజాతీయ మగునొక (అధిక) చమత్కృతి సంగీకరించి తజ్జనకత్వము శబ్దార్థములు రెంటియందును గలిసి యుండు నని చెప్పుటచే నచటఁ గూడ "ఏకం కావ్యం" అనువ్యవహారమే కాని "కావ్యద్వయం" అనువ్యవహారము లేదు. ఇదియే కావ్యప్రదీపప్రభలో వైద్యనాథుఁడు "ఉభయవైచిత్ర్యే కావ్యద్వయ మితి వ్యవహారః స్యా దితి చేన్న; విజాతీయైకచమత్కృతిజనకత్వే నైకత్వ స్యైవ వ్యవహారాత్" అని యన్నాఁడు. కాని "యొకే పద్యమున శబ్దార్థోభయవైచిత్ర్యము ప్రత్యేకముగ సమముగ ననుభవింపఁ బడు చున్నది. వినిగమకము లేదు." అని సహృదయులకుఁ దోఁచినపు డచ్చటఁ గావ్యద్వయ మని వ్యవహరించుకొన్నను బాధ లేదు.

"దోషవిరహగుణాలంకారములు" మూడింటియందును గలిసి యుండే శక్యతావచ్ఛేదకత్వము పర్యాప్తిసంబంధముచే నుండు నని యంగీకరించుటచే శక్యతావచ్ఛేదకనానాత్వప్రయుక్తముగ శక్తినానాత్వము తన్మూలముగఁ గావ్యపదమునకు నానార్థకత్వము అనుదోషము వాటిల్లదు. స్వర్గ, ధేన్వాదిపదములకు నానార్థకత్వదోషము ఇటులనే వారింపఁ బడినది. (స్వర్గపదశక్యతావచ్ఛేదకతా స్వసామానాధికరణ్య, స్వావ్యవహితోత్తరవృత్తిత్వ, స్వావచ్ఛేదకశరీరావచ్ఛిన్నత్వ ఏతత్త్రితయ సంబంధేన దుఃఖవిశిష్టాన్యత్వ పర్యవసితదుఃఖాసంభేదవిశిష్టసుఖత్వే వర్తతే. ధేనుపదశక్యతావచ్ఛేదకతా వత్సకర్తృకదుగ్ధపానకర్మత్వవిశిష్టగోత్వే వర్తతే] అనినిష్కర్ష చేయఁ బడినది.

మూడవదోషమునకు సమాధానము.

"దోషశూన్యత్వే సతి గుణాలంకారవత్త్వము" కావ్యపదప్రవృత్తినిమిత్తముగ నంగీకరింపఁ బడినది. దోషగుణాలంకారములకుఁ బ్రత్యేకముగ ననుగతధర్మ మున్నను నట్లు నివేశముఁ జేయుటకుఁ దాత్పర్యముఁ గల్పించుట గౌరవగ్రస్తము. ప్రయోజనశూన్యము. మూడింటి ననుగతముఁ జేసి నివేశముఁ జేయుట చాల లాఘవము గనుక దోషవిరహగుణాలంకారములను లోకోత్తరాహ్లాదరూపచమత్కారజనకతావచ్ఛేదకధర్మములనుగ ననుగతిఁ జేసి నివేశముఁ జేయ వలయును. పరిష్కరింపఁగాఁ "చమత్కారత్వవ్యాప్యజాత్యవచ్ఛిన్నజన్యతానిరూపితజనకతీయవిషయతాసంబంధావచ్ఛిన్నావచ్ఛేదకతాకధర్మవత్త్వము" అని యేర్పడును. ఇట్టిధర్మము "ఉదితం మండలం విధోః" ఇత్యాదిస్థలములందుఁ జంద్రోదయాదివిభావము సంభవించు చున్నది గనుక నవ్యాప్తి లేదు. ఇచట దోషవిరహగుణాలంకారములు సమనియతధర్మముచేఁ గాక వ్యాపకధర్మముచే ననుగమముఁ జేయఁ బడిన

వి. అనఁగా లోకోత్తరాహ్లాదరూపచమత్కారమును గలిగించుదోషవిరహగుణాలంకారములను గలిపికొని యధికముగ నుద్దీపనవిభావాదులు గూడఁ బరిష్కారమున సంగ్రహింపఁ బడినవి.

నాల్గవదోషమునకు సమాధానము.

కావ్యశోభాసంపాదకము లని కాని రసోత్కర్షహేతురసధర్మము లని కాని గుణములను, కావ్యోత్కర్షాధాయకము లని సామాన్యముగ నలంకారములను, రసాస్వాదప్రతిబంధకము లని దోషము లని దోషముల ననుగతిఁ జేసి శక్యతావచ్ఛేదకశరీరములో నివేశము చేయ వచ్చును. గనుక నీయుననుగమదోషము గూడ లేదు. ఇంకను గొన్ని శాస్త్రగ్రంథములను గొన్ని యలంకారములను గొన్ని గుణములను గొన్ని దోషములను గొందఱు గనిపెట్టిన వానియందు నీలక్షణములు పట్టును గాన నీయననుగమధర్మముచే నవి గూడ సంగ్రహింపఁ బడెను.

అయిదవదోషమునకు సమాధానము.

ఇపుడు దోషముల నాయారూపములతో నివేశముచేయ లేదు. కనుక విజాతీయచమత్కృతిజనకతావచ్ఛేదక మగుగుణాదిరూపకించిద్ధర్మమున్నను "గావ్య" మని పిలుచుటకు వీ లుండుటచే నట్టిచోట దోషము గూడ నున్నప్పుడు "దుష్టం కావ్యం" అనువ్యవహారము లక్షణ లేకుండనే చేయ వచ్చును. దోష తదభావము లవ్యాప్యవృత్తు లని స్వీకరించఁ బని లేదు.

ఆఱవదోషమునకు సమాధానము.

"శరీరఘటకత్వానుపపత్తేశ్చ" అని జగన్నాథునివచనము. ఈ మాటకు (1) "శరీరమునందు గుణాలంకారము లున్న వవి చెప్ప రాదు."

అని యొక యర్థము (2) లోకమున "శరీరములోఁ జర్మము నెత్తురు, మాంసము, నరములు, ఎముకలు మున్నగునవి చేరినట్లు ప్రసిద్ధమే కాని శౌర్యాదిగుణములు కటకాద్యాభరణములుఁ జేరినట్లు ప్రసిద్ధము గాదు. అట్లే కావ్యశరీరమున గుణాలంకారములు చేరఁ దగదు." అని మఱియొక యర్థముఁ జెప్ప వచ్చును. మొదటియర్థమున సమాధాన మేమనఁగా:—గుణములాత్మధర్మము లయ్యును- శరీరమునం దున్న వని గౌణముగా "ఆకారో ఒస్య శూరః" అనుదానివలెఁ జెప్ప వచ్చును. "మధురా శబ్దార్థా" అని లోకవ్యవహారము. అదిగాక గుణముల కాయాగుణరూపములతో లక్షణమున నివేశము లేదు గనుక స్పష్టముగా శరీరఘటకత్వము గూడ రాలేదు. ఇఁక నలంకారవిషయములోనో! ఉపస్కారకము లగునలంకారములు శరీరవృత్తు లని చెప్పినఁ దప్పేమి? లోకమున మాత్రము కటకాదులు శరీరవృత్తులు గావా! (స్వస్వరూపములతో శరీరఘటకత్వము అలంకారములకు రా లేదు) అనునది గుణములతోఁ జాలు సమానమే! రెండవయర్థమునకు సమాధానము- కావ్యము నొక ప్రాణితోఁ బోల్చినపుడు శబ్దార్థములు మాత్రమే శరీరస్థానీయములుగ నంగీకరింతుము. లోకసాధారణశబ్దార్థవైలక్షణ్యము కావ్యశరీరమునఁ జూపుటకు గుణాలంకారముల నుపలక్షణములుగా నంగీకరింతుమే కాని శరీరమునం దంతర్భవించినవిగాఁ జెప్పము. కావ్యలక్షణమున గుణాలంకారములకుఁ బ్రవేశ మున్నమాట వాస్తవమే. ఇది లక్షణశరీరము- అనఁగా గుణాలంకారములు లక్షణమున విశేషణములుగాను గావ్యము నొక శరీరముతోఁ బోల్చునపుడు ఉపలక్షణముగాను భాసించు నని యర్థము. "లక్ష్యమునకు లక్షణముచేతనే శరీర మేర్పడవలెను." అనునియమము గూడ లేదు. అట్లే యైనచో గోవునకు సాస్నావత్త్వము లక్షణముఁ జెప్పినపుడు కకుదఖురవిషాణాదులను గాని శరీరాంతర్భాగములు గాని విడ నాడుకొన వలసి వచ్చును. ధేనువునకు "వత్సకర్తృ

కదుగ్ధపానకర్మత్వవిశిష్టగోత్వము" లక్షణ మైనపుడు ధేనుశరీరావయవము వత్సము గూడఁ గా వలసి వచ్చును. కాన లక్షణశరీరమున గుణాలంకారములు చేరి యున్నను గావ్యశరీరమున గుణాలంకారములు చేరి యుండ లేదు. ఇది గాక "కావ్యశరీరము, లక్షణశరీరము" అనుచోట శరీరపదము గౌణముగా వాడఁ బడినది. కనుక సర్వాత్మనా లౌకికశరీరమునందలిత్వగాదుల కన్నిటికిఁ దుల్య మైనది కావ్యములో నేమి చూపింతురు? కనుకఁ గావ్యశరీరమున గుణాలంకారములను జేర్చినను దోషము లేదు. కావున రసగంగాధరోక్తదోషము లెవ్వియుఁ బ్రాచీనకావ్యలక్షణమునఁ బ్రసక్తములు కా నేరవు. లక్ష్యతావచ్ఛేదకము కావ్యపదవాచ్యత్వ మగుటచే లక్షణ లక్ష్యతావచ్ఛేదకాభేదముచే లక్షణమునకు వచ్చు నవ్యావర్తకత్వము" అను దోషము గూడ లేదు.

లక్షణములోని 'అదోష' పదము గుణాలంకారములోఁ గలిపి యనుగతము చేయనపుడున్ను, దోషసామాన్యాభావపరము గాదు. మఱి యేమనఁగాఁ గావ్యత్వవ్యాఘాతుకదోషసామాన్యాభావపరము. కావ్యత్వవ్యాఘాతుకదోషములు, (1) ప్రతికూలవర్ణ, (2) ఉపహతవిసర్గ, (3) కష్ట, (4) చ్యుతసంస్కృతి, (5) క్లిష్ట, (6) అభవన్మతయోగములు. ఇందుఁ దొలి మూఁడు రసప్రతీతిప్రతిబంధకములు. తర్వాతి మూఁడు శాబ్దబోధప్రతిబంధకములు. రసప్రతీతిప్రతిబంధకదోషములు కావ్యాపకర్షకములు గాని కావ్యత్వవ్యాఘాతుకములు గావు. అని తోఁచినయెడల "శాబ్దబోధప్రతిబంధకదోషశూన్యత్వ" మే లక్షణములో నివేశముఁ జేయ వలెను. కావ్యాపకర్షదోషములను గూడ విడ నాడ వలసి యున్నను గావ్యత్వవ్యాఘాతుకదోషములను బూర్తిగ విడ నాడ వలయు నని దీనియభిప్రాయము. అందుచే "నిశ్శేషచ్యుత, స్యకాకారోహ్యాయ" మనుచోట్ల "అవిమృష్టవిధేయాంశ" రూపదోష మున్ననుగావ్యలక్షణమున వర్జనీయముగ నాదోషము సంగ్ర

హింపఁ బడక పోవుటచే నచటఁ గావ్యలక్షణమునకు నవ్యాప్తి లేదు.

కాని 'అదోషౌ' అనుచోట "దోషవిశేషాభావ" మభిప్రేత మనుటకంటె "దోషసామాన్యాభావ" మభిప్రేత మనుటయే సమంజసము. కావ్యప్రకాశకారలక్షణానుసారము "ఉద్దేశ్యప్రతీతిప్రతిబంధకత్వము"(క్లుప్తముగా) దోషసామాన్యలక్షణము. రసవంతము లగుకావ్యములయందు నవిలంబితానపకృష్టరసప్రతీతి యట్టిది యగును. చిత్రకావ్యములలో "నవిలంబితచమత్కారార్థప్రతీతియే" యుద్దేశ్యప్రతీతి. కొన్నిచోట్ల రసమే ప్రతీయమానము గాదు. కొన్నిచోట్ల ప్రతీయమాన మైనను నపకర్షఁ బొందును. కొన్నిచోట్ల రసప్రతీతికి విలంబము గలుగును. కొన్ని నీరసకావ్యములలో దోషవశముచే ముఖ్యార్థప్రతీతియే యుండదు. కొన్నిచోట్ల విలంబముగాఁ బ్రతీయమాన మగును. కొన్నిచోట్ల నర్థము చమత్కారకారి గాదు. కనుక నీలక్షణ మన్నిదోషములకును సమన్వయించును. కాని యీదోషములలోఁ గొన్ని నిత్యము లనియుఁ గొన్ని యనిత్యము లనియుఁ గలవు. అనుకరణమున నేదియు దోషము గాకపోవుటచే "అనుకరణనివర్తనీయత్వే సతి తదితరానివర్తనీయత్వం నిత్యత్వం" అని వానిలక్షణములు చెప్ప నగును. చ్యుతసంస్కృత్యాదులు నిత్యదోషములు. శ్రుతికటువర్ణాదు లనిత్యదోషములు. శ్రుతికటువర్ణములు రౌద్రరసమునం దున్నను దోషము లేదు. శృంగారమున నవి దోషము లగు చున్నవి. కారణ మేమి? శబ్దప్రయోగము స్వాధీన మై యుండఁగాఁ గర్ణోపతాపకవర్ణములఁ బ్రయోగించి శ్రోతకు నుద్వేగము గలిగించుటయే కారణ మని చెప్ప వలసి యున్నది. దీనివలన రసాపకర్షము గలుగు చున్నది. వైయాకరణుఁడు వక్తగాఁ గాని శ్రోతగాఁ గాని యున్నప్పుడును, రౌద్రరసముననను, నీరసకావ్యములలోను, అనుకరణమునను, శ్రుతికటువర్ణములయందు దూషకతాబీజము లేదు గనుక నే దోషము కాదు. దీనినే—

“వక్త్రాద్యౌచిత్యవశా ద్దోషో ఽపి గుణః క్వచి త్క్వచి న్నోభౌ॥

అని కావ్యప్రకాశకారుఁడు చెప్పి యున్నాఁడు. దీనినిఁ బట్టి-వక్తృ, ప్రతిపాద్య, వ్యంగ్య, వాచ్య, ప్రకరణాదిమహిమచే శ్రుతికట్వాదులయందు దోషత్వము పోవును అని తెలిసినది. కనుక “న్యక్కారో హ్యయ మేవ, నిశ్శేషచ్యుతచందనం” అనుచోట్ల “నవిమృష్టవిధేయాంశ” దోష మున్నను వ్యంగ్యమహిమచే దోషత్వము పోవుట సహృదయహృదయానుభవసిద్ధ మగుటచే నచట దోషసామాన్యాభావము వచ్చుటలో వక్ష్యంతరము లేదు. అంతియ కాని వ్యంగ్యానుభవముచే సహృదయదృష్టికి దోషము కనిపించక “యుత్తమకావ్య” మని వ్యవహరించు చున్నారు. అందుచేతనే “ద్విత్రాః పంచషా వా మహాకవయః” అని “ధ్వనికారులన్నారు.” అని సమాధానము చెప్పుట సరి కాదు. దీనివలన “నాలంకారికులకు నజ్ఞానము, వ్యవహారము భ్రాంతిమూలకము, కావ్యము ప్రవిరళవిషయము” అని కల్పించినవారల మగుదుము, కావున వెనుకఁ జెప్పినదే సరి యైనసమాధానము.

గుణాలంకారములవలనఁ జమత్కారము గలిగినట్లు, దోషవిరహజ్ఞానమువలనఁ జమత్కారము గలుగుట యనుభవము లేదు. దోషజ్ఞానము ప్రతిబంధకము కా వచ్చును. అంతియ యన్నచో “చమత్కారవ్యాపృజాతివిశేషావచ్ఛిన్నప్రతిబధ్యతానిరూపితప్రతిబంధకతావచ్ఛేదకరూపావచ్ఛిన్నప్రతియోగితాకాభావవత్త్వే సతి (దోషశూన్యత్వేసతి), తాదృశజాతివిశేషావచ్ఛిన్నజన్యతానిరూపితజనకతాఽవచ్ఛేదకవిషయతావచ్ఛేదకరూపవత్త్వం (గుణాలంకారవత్త్వం)” అని శబ్దార్థసాధారణముగాఁ బరిష్కృతలక్షణ మేర్పడును. కొందఱు “ప్రాచీనకావ్యలక్షణమునందు “శబ్దార్థౌ” అనునదియే యుద్దేశము. దోషవిరహగుణాలంకారములు పరిచాయకములు. ఇవి. “కవికర్తృకరసవిషయకజ్ఞానోపయుక్తసామగ్రీసంఘటనవిః

యకజ్ఞానవిషయత్వం" అనుశబ్దార్థమాత్రసాధారణధర్మమును లక్షణమున నివేశము చేసికొనవలసినదిగాఁ దెలుపును. ఈధర్మము రాగాదులయందు లేదు. ఉదితం మండలం విధోః" ఇత్యాదులయందు లేక పోలేదు." అని నుడువు చున్నారు. కావునఁ గావ్యము శబ్దార్థమయము. ప్రాచీనులకావ్యలక్షణము నిర్దుష్టము" అని తేలినది. "త దధీతే త ద్వేద" అనుసూత్రభాష్యవ్యాఖ్యానావసరమున "సతి సంభవే వేదత్వం శబ్దార్థయోః పర్యాప్తం. సతి సంభవ ఇతి స్తోభాక్షరవారణాయ" అని నాగేశుఁడు వేదము గూడ శబ్దార్థమయమే యని యంగీకరించినాఁడు. కావున దృష్టాంతము సంప్రతిపన్నము కాదు. ఒకవేళ స్వరాదిప్రాధాన్యము మహిమ మొదలైనవాని ననుసరించి వేదము శబ్దరాశియే యని యంగీకరించినను "గావ్యము శబ్దార్థమయము" అని యంగీకరించుటలో బాధకము లేదు. ఇందుమూలముగఁ గూడఁ గావ్యమునకు వేదశాస్త్రాదులకంటె వైలక్షణ్యము సిద్ధించుటచే మీఁదుమిక్కిలి గుణమే యగును.

ఇట్లు గాక కావ్యత్వము శబ్దమాత్రవిశ్రాంతముగాఁ జేసినచోఁ గావ్యాంగనిరూపకగ్రంథములయందు శబ్దమాత్రాశ్రితగుణాలంకారధ్వనులను నిరూపించుట యుచితమే యైనను నర్థగతము లగుదోషములను, గుణములను, అలంకారములను, ధ్వనులను నిరూపించుట యసంగత మగును. కాఁబట్టి కావ్యము శబ్దార్థమయ మని యంగీకరించుట యుచిత మని ప్రాచీనుల యభిప్రాయము.

“వక్త్రాద్యౌచిత్యవశా ద్దోషో ఽపి గుణః క్వచి త్క్వచి న్నోభౌ”

అని కావ్యప్రకాశకారుఁడు చెప్పి యున్నాఁడు. దీనినిఁ బట్టి-వక్తృ, ప్రతిపాద్య, వ్యంగ్య, వాచ్య, ప్రకరణాదిమహిమచే శ్రుతికట్వాదులయందు దోషత్వము పోవును అని తెలిసినది. కనుక “న్యక్కారో హ్యాయ మేవ, నిశ్శేషచ్యుతచందనం” అనుచోట్ల “నవిమృష్టవిధేయాంశ” దోష మున్నను వ్యంగ్యమహిమచే దోషత్వము పోవుట సహృదయహృదయానుభవసిద్ధ మగుటచే నచట దోషసామాన్యాభావము వచ్చుటలో నభ్యంతరము లేదు. అంతియ కాని వ్యంగ్యానుభవముచే సహృదయదృష్టికి దోషము కనిపించక “యుత్తమకావ్య” మని వ్యవహరించు చున్నారు. అందుచేతనే “ద్విత్రాః పంచషా వా మహాకవయః” అని “ధ్వనికారులన్నారు.” అని సమాధానము చెప్పుట సరి కాదు. దీనివలన “నాలంకారికులకు సజ్ఞానము, వ్యవహారము భ్రాంతిమూలకము, కావ్యము ప్రవిరళవిషయము” అని కల్పించినవారల మగుదుము, కావున వెనుకఁ జెప్పినదే సరి యైనసమాధానము.

గుణాలంకారములవలనఁ జమత్కారము గలిగినట్లు, దోషవిరహజ్ఞానమువలనఁ జమత్కారము గలుగుట యనుభవము లేదు. దోషజ్ఞానము ప్రతిబంధకము కా వచ్చును. అంతియ యన్నచో “చమత్కారవ్యాప్యజాతివిశేషావచ్ఛిన్నప్రతిబధ్యతానిరూపితప్రతిబంధకతావచ్ఛేదకరూపావచ్ఛిన్నప్రతియోగితాకాభావవత్త్వే సతి (దోషశూన్యత్వేసతి), తాదృశజాతివిశేషావచ్ఛిన్నజన్యతానిరూపితజనకతాఽవచ్ఛేదకవిషయతావచ్ఛేదకరూపవత్త్వం (గుణాలంకారవత్త్వం)” అని శబ్దార్థసాధారణముగాఁ బరిష్కృతలక్షణ మేర్పడును. కొందఱు “ప్రాచీనకావ్యలక్షణమునందు “శబ్దార్థౌ” అనునదియే యుద్దేశము. దోషవిరహగుణాలంకారములు పరిచాయకములు. ఇవి. “కవికర్తృకరసవిషయకజ్ఞానోపయుక్తసామగ్రీసంఘటనవిష

యకజ్ఞానవిషయత్వం" అనుశబ్దార్థమాత్రసాధారణధర్మము లక్షణమున నివేశము చేసికొన వలసినదిగాఁ దెలుపును. ఈధర్మము రాగాదులయందు లేదు. ఉదితం మండలం విధోః" ఇత్యాదులయందు లేక పోలేదు." అని నుడువు చున్నారు. కావునఁ గావ్యము శబ్దార్థమయము. ప్రాచీనులకావ్య లక్షణము నిర్దుష్టము" అని తేలినది. "తదధీతే తద్వేద" అనుసూత్రభాష్యవ్యాఖ్యానావసరమున "సతి సంభవే వేదత్వం శబ్దార్థయోః పర్యాప్తం. సతి సంభవ ఇతి స్తోభాక్షరవారణాయ" అని నాగేశుఁడు వేదము గూడ శబ్దార్థమయమే యని యంగీకరించినాఁడు. కావున దృష్టాంతము సంప్రతిపన్నము కాదు. ఒకవేళ స్వరాదిప్రాధాన్యము మహిమ మొదలైనవాని ననుసరించి వేదము శబ్దరాశియే యని యంగీకరించినను "గావ్యము శబ్దార్థమయము" అని యంగీకరించుటలో బాధకము లేదు. ఇందుమూలమునఁ గూడఁ గావ్యమునకు వేదశాస్త్రాదులకంటె వైలక్షణ్యము సిద్ధించుటచే మీఁదుమిక్కిలి గుణమే యగును.

ఇట్లు గాక కావ్యత్వము శబ్దమాత్రవిశ్రాంతముగాఁ జేసినచోఁ గావ్యాంగనిరూపకగ్రంథములయందు శబ్దమాత్రాశ్రితగుణాలంకారధ్వనులను నిరూపించుట యుచితమే యైనను నర్థగతము లగుదోషములను, గుణములను, అలంకారములను, ధ్వనులను నిరూపించుట యసంగత మగును. కాఁబట్టి కావ్యము శబ్దార్థమయ మని యంగీకరించుట యుచిత మని ప్రాచీనుల యభిప్రాయము.

ఓం

ధ్వని

ధ్వనిలక్షణము.

సాహిత్యశాస్త్రము కావ్యతత్త్వమును వెలువరించును. బ్రహ్మానందసబ్రహ్మచారి యగురసాస్వాదముం గూర్చును. దీనికే యలంకారశాస్త్ర మని నామాంతరము. ఈశాస్త్రమును బ్రవర్తింపఁ జేసినయాచార్యులలో నానందవర్ధనుఁడు తలమానికము. ఈయన గుణాలంకారరీతివృత్త్యాదులకుఁ గావ్యమునందుఁ గలతావుఁ జూపి ధ్వనియే కావ్యాత్మ యని సిద్ధాంతీకరించెను. ఈయన ధ్వన్యాలోకము కవితామార్గదర్శక మై సహృదయమనోరంజక మై విమర్శప్రజ్ఞాచక్షువులను వికసింపఁ జేసినది.

ఇట్టిసాహిత్యాచార్యునిధ్వనిలక్షణ మునుద్దేశించి మహిమభట్టు పెక్కుదోషములను జూపి తనవ్యక్తివివేకగ్రంథమునందు ఖండించినాఁడు. ఆదోషముల నుద్ధరించుటయే ప్రకృతవ్యాసమునకు విషయము.

ఆనందవర్ధనుని ధ్వనిలక్షణశ్లోకము.

"యత్రార్థః శబ్దో వా త మర్థ ముపసర్జనీకృతస్వార్థౌ,
వ్యఙ్క్తః కావ్యవిశేషః స ధ్వని రితి సూరిభిః కథితః"

ఎచటఁ దనను ఉపసర్జనముగాఁ జేసికొనినవాచ్యార్థము కాని, తనయభిధేయము నప్రధానముగాఁ జేసినవాచకశబ్దము గాని, అప్రతీయమానార్థము నభివ్యక్తి చేయునో యాకావ్యవిశేషము 'ధ్వని' యని పండితులచేఁ జెప్పఁ బడినది. దీనిమీఁద వ్యక్తివివేకకారుఁడు చూపినదోషము లివి-

౧ వాచ్యార్థమునకు నుపసర్జనీకృతాత్మ మనువిశేషణము యుక్తము గాదు. ఏల నఁగా వాచ్యార్థము రసాద్యర్థాంతరప్రతీతికై కావ్య

ముస గ్రహింపఁ బడుచున్నది- వహ్న్యాదిప్రతీతికై గ్రహింపఁ బడు ధూమాదికమునకు వలె వాచ్యార్థమునకు నియతముగా నుపసర్జనీకృతాత్మత్వము సిద్ధించు చుండ వ్యభిచారము లేనపుడు ఆవిశేషణము నకు సార్థక్య మెట్లు వచ్చును?

"సంభవవ్యభిచారాభ్యాం స్యా ద్విశేషణ మర్థవత్"

అని కదాన్యాయము.

౨ శబ్దమునకు నభిధావ్యాపారము తక్క గమకత్వవ్యాపారము లేక పోవుటచే శబ్దమును లక్షణములో గ్రహింప రాదు.

3 అర్థబోధేచ్ఛతో శబ్దము ప్రయోగింపఁ బడుటచే జలాహరణార్థము గ్రహింపఁ బడుఘటాదులు ఉదకము నెట్లు అప్రధానము చేయఁ జాలవో యట్లు శబ్దము గూడ వాచ్యార్థము నప్రధానముఁ జేయఁ జాలదు. కనుక "తన అభిధేయము నప్రధానముగాఁ జేసినవాచకశబ్దము" అనుచోట నసంభవదోషము.

౪ "యత్రార్థ శ్శబ్దో వా" యనుచోట 'వా' శబ్దము వికల్పార్థకము· పక్షాంతరమును సూచించు నని కదా ధ్వనికారునియభిమతము—కాని వహ్నియందు దాహకత్వప్రకాశకత్వములు వలె శబ్దమునందు నభిదా గమకత్వములు సమకాలికములు కాక పోవుటచే నభిధేయశబ్దవ్యాపార మని తేలు చున్నది. అందువలన శబ్దవ్యంజకత్వపక్షము లేనే లేదు. పక్షాంతరమే లేనపుడు దానిని సూచించు 'వా' శబ్దప్రయోగము దుష్టము.

౫ ఒకవేళ శబ్దమునకు వ్యంజకత్వము సంభవమే యని యంగీకరించినను క్రియాన్వయము శబ్దమునకో యర్థమునకో యొకదానికే ప్రత్యేకము

గాఁ గలుగు చున్నది. గనుక 'వ్యక్తి' యని యేకవచనప్రయోగము సాధువు గాని "వ్యంక్తః" అనుద్వివచనప్రయోగము సాధువు కానేరదు.

౬ లక్షణములో 'తమ్' అనుపుంలింగపదముచేఁ బ్రతీయమానార్థమును బరామర్శింపఁ జనదు. అంతకుఁ బూర్వము "ప్రతీయమానం పున రన్య దేవ వస్తు" "సరస్వతీ స్వాదు తదర్థవస్తు" అనుచోట్ల "ప్రతీయమానం వస్తు" అనునపుంసకలింగనామపదములచేఁ బ్రతీయమానార్థము నుపక్రమించినందున సర్వనామపదముచే నాయర్థమును బరామర్శించునపుడు తల్లింగక తచ్ఛబ్దమునే ప్రయోగింప వలయును.

౭ "వ్యంక్తః" అనుచోట వ్యక్తి యనఁగా వ్యంగ్యవ్యంజకభావము బోధింపఁ బడుచున్నది. "ప్రకాశకేన సహైవ ప్రకాశవిషయతాఽఽపత్తిః" అభివ్యక్తిపదార్థము. ఇది ఘటప్రదీపములకు సంభవించునే కాని క్రమప్రతీతి గలవాచ్యప్రతీయమానములకు సంభవించ నేరదు. అట్టితఱి వాచకప్రతీయమానములకు వ్యంగ్యవ్యంజకభావము సంభవించ నేర దని వేఱే చెప్ప వలయునా?

౮ "కావ్యవిశేషః" అనుచోట విశేషపదము నిరర్థకము. లోకశాస్త్రవైలక్షణ్యము విశేషపదము ప్రయోగింపక పోయినను లక్షణముచేతనే సిద్ధించుచున్నది. ప్రభేదవాచియందుమా! ధ్వని గాని కావ్యములను గొన్నింటి సంగీకరింప వలసి వచ్చును. "కావ్యరసాత్మకము రసము ధ్వని" యని సిద్ధాంతమగుటచే "ధ్వనివ్యతిరిక్తమగుకావ్యము" అని ప్రసిద్ధము. అతిశయార్థము స్వీకరించిన నదియుఁ గుదురదు. రసకృత మగునతిశయము అన్నికావ్యములకు సమానము. వస్త్వలంకా

రవ్యంగ్యకృతాతిశయము వివక్ష చేసినఁ గేవల "రసధ్వనికావ్యము" లం దవ్యాప్తి వచ్చును. రసమునకు నంగిభావమువలన నతిశయ మన్న రసమున కంగత్వ మప్రసిద్ధ మగుటం జేసి యీపక్ష మనుత్థానోపహతము. కావ్యమునకు నతిశయ మేవిధముగనైనఁ గుదిరినను లక్షణవాక్యమున నావిషయమును జెప్పఁ బనిలేదు. "యో ఽశ్వమారూఢ స్స రాజా" యనుచోట "స పురుషవిశేషః" యని యెవరైనఁ జెప్పుదురా! దానంతట లక్షణమహిమచే స్ఫురించునతిశయమును లక్షణమునఁ జెప్పుట యనవసరము.

౯ పరిశీలింపఁగా ధ్వని యనునామకరణము క్రొత్తదిగా నున్నది గాని పూర్వలాక్షణికులు చెప్పనినూతనాంశ మిం దేమియు బోధింపఁ బడ లేదు.

౧౦ "సూరిభిః కథితః" యని కథనకర్తృనిర్దేశము చేయ నక్కఱ లేదు. కర్తృసామాన్యము క్రియచేత నాక్షిప్త మగును. కావ్యతత్త్వవిదులు చెప్పుకర్తృవిశేషము వివక్షిత మగుచో లక్షణాప్రసక్తిచేతనే యట్టియర్థము లభించు చుండఁగా నిది యెందులకు?

ఈదోషములలో వ్యంగ్యవ్యంజకభావము కుదుర దనునేడవ దోషము ప్రధాన మైనది. ముందు దానికి సమాధానము చెప్పితరువాత క్రమముగామిగిలినదోషములకుసమాధానము తెలుపుదును.

ఏడవదోషమునకు సమాధానము.

"ప్రకాశకేన సహ ప్రకాశవిషయతాఽఽపత్తిః అభివ్యక్తిః" అని మేము గూడ నంగీకరింతుము. వాచ్యార్థము లగువిభావాదులకుఁ బ్రతీయమానము లగురసాదులకు గ్రమికప్రతీతి యని కదా సందేహము! అట్లైనను రసాస్వాదసమయమున భగ్నావరణచిత్తునకు విభావాదులు

విషయము లగుటచే సహప్రతీతియున్నది. తన్మూలముగా వ్యంగ్య వ్యంజకభావము సిద్ధించుచున్నది. వ్యంజకప్రతీతికాలమున వ్యంగ్యప్రతీతి కలుగవలయు నను నియమము లేదు. వ్యంగ్యప్రతీతికాలమున వ్యంజకప్రతీతి యున్నఁ జాలును. ఒకకాలమున రెండును బ్రతీతివిషయము లగుటచే వ్యంగ్యవ్యంజకభావము నిష్పన్న మగుచున్నది.

ఘటప్రదీపదృష్టాంతమున వ్యంగ్య మగుఘటము ఇంద్రియగోచర మగుటచే వ్యంగ్యము లగురసాదులు గూడ నింద్రియగోచరములు గావలయు నను నాపత్తి గూడ సరి యయినది కాదు. వ్యంగ్యము జ్ఞానవిషయము కావలయు నని మాత్రమే నియమము. దానికి భంగము గలుగ లేదు. వస్త్వలంకారధ్వనిస్థలములలోఁ గూడ వ్యంజక మగువాచ్యార్థము సహప్రతీయమాన మగును. ఇంత యేల? వ్యంజకము లగుశబ్దములు, వర్ణములు, సంఘటన సమవ్యంగ్యార్థముతో లీన మై వ్యంగ్యప్రతీతికాలమున భాసించుచుండును. కావునఁ గావ్యశబ్దార్థములకుఁ బ్రతీయమానమునకు వ్యంగ్యవ్యంజకభావము కుదురుచున్నది.

మొదటిదోషమునకు సమాధానము.

వాచ్యార్థమునకు సప్రాధాన్యము రెండువిధములుగా సంభవించును. అర్థాంతరమును బోధించుటం జేసి యుపాయతాకృత మగుసప్రాధాన్య మొకటి. ఇది వాచ్యార్థమునకు నవ్యభిచరితమే. కాని లక్షణమున నిది వివక్షితము గాదు. ప్రతీయమానానుపకార్యత్వలక్షణప్రాధాన్యము రెండవది. ఇదిలక్షణమున వివక్షితము. సమాసోక్తిప్రధానకావ్యములో "ఉపోఢరాగేణ" అనుచోటఁ బ్రతీయమాన మైననాయికావ్యవహారము, నాయకవ్యవహారమున్ను వాచ్య మగునిశాచంద్రులయం దారోపింపఁ బడి శోభాహేతువు లైనవి. వాచ్యము. స్వవిశ్రాంత మయినది. "ఇట్టివి ధ్వనికావ్య

ములు కా నేరవు" అని చెప్పుటకు నర్థమునకు "నుపసర్జనీకృతాత్మత్వ" మనువిశేషణము సార్థకము. వాచ్యార్థమునకుఁ దనయందే విశ్రాంతి లేక ప్రతీయమానమునందు విశ్రాంతి యుండి యుపస్కారక మగు చున్నపుడే ధ్వనికావ్య మగును గాని వాచ్యార్థము ప్రతీయమానమునకు నుపస్కారక మయినపుడు గుణీభూతవ్యంగ్యకావ్యమే యని దీనిసారాంశము,

రెండవదోషమునకు సమాధానము

శబ్దము సంకేతితార్థమును బోధించు చున్నది. తరువాత నన్యార్థప్రతీతి గలుగు చున్నది. కనుక గమకత్వవ్యాపార మర్థనిష్ఠ మని పూర్వపక్షి (వ్యక్తివివేకకారుని) యాశయము. కాని యీగమకత్వ మనుమాపకత్వవ్యాపారమే యయిన నది యర్థనిష్ఠ మనుటలో మాకు విప్రతిపత్తి లేదు. కాని యీగమకత్వము వ్యంజకత్వవ్యాపారరూప మనియు నది శబ్దార్థములయందు సంభవ మనియు వెనుక నిరూపించితిమి. కాన శబ్దమును లక్షణములో గ్రహింప వచ్చును.

మూడవదోషమునకు సమాధానము.

వాచకశబ్ద మర్థ (వాచ్య) ము నప్రధానముగాఁ జేయుట యసంభవ మనియు దోషస్వరూపము. కావ్యశబ్దములకు రెండర్థము లున్నవి. (౧) వాచ్యము (౨) వ్యంగ్యము. ఈరెంటిలో వాచ్యమును వ్యంగ్యము కంటె నప్రధానముగా బోధింప వలయు నని "ఉపసర్జనీకృతార్థ" యనుశబ్ద విశేషణము తెలుపునే కాని వాచకశబ్దము కంటె వాచ్యార్థ మప్రధానముగా నుండ వలయు నని బోధింపదు. కనుక అసంభవదోషము ప్రవర్త్తము కా నేరదు.

నాల్గవదోషమునకు సమాధానము.

శబ్దమునకు వ్యంజకత్వము సమర్థించుటచేతనే పక్షాంతరము సిద్ధించినది. కనుక 'వా' శబ్దప్రయోగము దుష్టము గాదు.

వహ్నియందు దాహకత్వప్రకాశకత్వములు దృష్టాంతములుగ నిచ్చి వాచ్యార్థప్రతీతిప్రారంభకాలముననే వ్యంగ్యార్థప్రతీతి గలుగ వలయు ననునాపాదనము గూడ సరియైనది కాదు. అచట దాహకత్వప్రకాశకత్వము లితరనిరపేక్షములు. వ్యంజకత్వవ్యాపార మట్లు గాక వక్తృబోద్ధవ్యాదిసహాకారముల నపేక్షించును. వాచ్యప్రతీతికిఁ బూర్వము సహాకారసమవధానము లేక పోవుటచే వాచ్యప్రతీతిప్రారంభకాలమున వ్యంగ్యవిశేషప్రతీతి గలుగుట లేదు.

ఐయిదవదోషమునకు సమాధానము.

'వా' శబ్దము ప్రయోగించినచోటఁ గిర్తృపదము లేకవచనములో నున్నపుడు క్రియ యేకవచనములో నుండుట వ్యుత్పత్తిసిద్ధము. లక్షణములోఁ గ్రియ ద్వివచనములో నున్నది. ఇది దోషముగాఁ గనుపించుట సహజమే కాని యిచట నిగూఢ మగునొక యభిప్రాయము గలదు. "ధ్వనికావ్యమున నెచట నైనను కేవలవాచకశబ్దములే వ్యంజకములు. లేదా కేవలవాచ్యార్థమే వ్యంజకము." అని యెవ రైనఁ బొరఁ బడ వచ్చును. శబ్దార్థములు గలిసియే వ్యంజకము లనుసిద్ధాంతముఁ దెలుపుటకు ద్వివచనము ప్రయోగింపఁ బడినది. అట్లైన లక్షణమున 'వా' శబ్దస్థానమున సముచ్చయార్థక 'చ' శబ్దము ప్రయోగింప వలయు నని యందు రేమో! 'వా' శబ్దమును బ్రయోగించుటకు మఱియొక యభిప్రాయ మున్నది. ధ్వని అవివక్షితవాచ్య మని వివక్షితాన్యపరవాచ్య మని రెండు విధములు. అవివక్షిత

వాచ్యధ్వనియందు శబ్దము ప్రధానముగ వ్యంజకము. అచటఁ గూడ వాచ్యార్థస్ఫూర్తి లేనిదే వ్యంగ్యప్రతీతి గలుగుట లేదు. కనుక వాచ్యము గూడ వ్యంజకమే. అయినను నది యవివక్షిత మగుటం జేసి యప్రధానము. ఇట్లే వివక్షితాన్యపరవాచ్యధ్వనియందుఁ గూడ నొకటి ప్రధానము రెండవది యప్రధానము. అచట వాచ్యము ప్రధానవ్యంజకము. శబ్దము పరివృత్తిసహ మగుటం జేసి యప్రధానము. అయినను శబ్దబోధ్యము కానిదే (ప్రత్యక్షాదిప్రమాణాంతరప్రతిపన్న మయినపుడు) ఆయర్థము రసాదిప్రతీతిని గలిగింపక పోవుటచే శబ్దము గూడ వ్యంజకమే. ఇట్లు ఆయాధ్వనిప్రభేదములలో నీశబ్దార్థములలో నొకటి ప్రధాన మైవే తొకటి యప్రధాన మగుచుఁ గలిసి రసాదిలక్షణ మగువర్థమును వ్యంగ్యముఁ జేయు చుండును. లక్షణములోని "వా" శబ్దము, శబ్దార్థములు గలిసి వ్యంజకము లైనను వ్యంజనప్రాధాన్యము ధ్వనిప్రభేదములను బట్టి శబ్దమునకో యర్థమునకో యొక్కదానికే యని సూచించును. "అర్థః శబ్దో వా వ్యంక్తః" అనువచనమునకు, "వికల్పితవ్యంజనప్రాధాన్యము గలశబ్దార్థములు అభివ్యక్తి చేయును." అని పర్యవసితార్థము. శబ్దార్థములు సముచ్చితము లై వ్యంజనక్రియలోఁ గర్తలుగ నన్వయించినవి గావున "వ్యఙ్క్తః" అనుద్వివచనము సాధువే యగుచున్నది.

ఆక్షేపదోషమునకు సమాధానము.

ప్రతీయమానార్థము పూర్వము నఘ్రంసకలింగ '...' ...

నిర్దిష్ట మయినమాట వాస్తవమే కావి యంతకుఁ బూర్వము "కావ్యస్యాత్మా ధ్వనిః" అని ఘంటాపథ్వనిశబ్దముచేఁ గూడ నా ప్రతీయమానార్థము బోధింపఁ బడినది. ధ్వనిలక్షణమునకవ్యవహితపూర్వమున "తద్వత్సచేతసాం సోఽర్థః" అనుచోట నంతకుఁ బూర్వము "సోఽర్థ స్తద్వ్యక్తి

_క్తి" యనుచోటఁ బుంలింగతచ్ఛబ్దముచేఁ బ్రతీయమానార్థమును బరామర్శించుచునే యున్నాఁడు. దానినే ధ్వనిలక్షణమున 'త మర్థ' మని యనువదించినాఁడు. కనుక నిది దోషము కాదు. అర్థవస్తుపదములు పర్యాయములు. వస్తుపదమును విశేష్యవాచకముగాఁ బ్రయోగించినపుడు 'ప్రతీయమానం' 'తదర్థవస్తు' అని నపుంసకలింగముగాఁ బ్రయోగించినాఁడు. పుంలింగ మగు 'అర్థ' పదమును బ్రయోగించినపుడు 'సో ఽర్థః' 'త మర్థ' మని విశేష్యపదము ననుసరించి పుంలింగతచ్ఛబ్దమును బ్రయోగించినాఁడు. త ప్పేమి? ఒకచోట వస్తుపదము మఱియొకచోట నర్థపదము ప్రయోగించుటకుఁ గారణము కవి యిచ్ఛయే. అతఁడు స్వతంత్రుఁడు. ఒకపుడు పునరుక్తిని కర్ణతాపమును బరిహరించుటకుఁ గూడఁ గవులు పదములను మార్చు చుందురు.

ఎనిమిదవదోషమునకు సమాధానము.

"కావ్యవిశేషః" అనుచోట విశేషపదము ప్రభేదవాచిగానే యంగీకరింతుము. అనాదివ్యవహారము ననుసరించి గుణీభూతవ్యంగ్యకావ్యము గూడఁ గావ్యమే. "రసప్రధాన మైనదే కావ్యము" అనునియమము లేదు. రసప్రధాన మగుకావ్య ముత్తమకావ్యము కా వచ్చును. దీనినే 'ధ్వని' యని వ్యవహరించి లక్షణమును జెప్పుటచే విశేషపదము సార్థకము. ధ్వనివ్యతిరిక్తకావ్య మప్రసిద్ధము కాదు. సమాసోక్తి, ఆక్షేప, అపహ్నుతి, అప్రస్తుతప్రశంసాఽఽదిప్రధానము లగుకావ్యము లన్నియు గుణీభూతవ్యంగ్యకావ్యములే. అగూఢము, అపరాంగము, మొదలగుగుణీభూతవ్యంగ్యకావ్యము లెనిమిది గలవు.

రసము సర్వదా అంగిగానే భాసించు ననునియమము గూడ లేదు. ప్రబంధరసాపేక్షయా అంగిభావమును బొందురసములు కావ్యనాటకాదులలో నెన్ని లేవు? ఉన్నవి కనుకనే రసవదాద్యలంకారకావ్యము లుప

పన్నము లగు చున్నవి. ధ్వనికావ్యము చిత్రగుణీభూతవ్యంగ్యకావ్యముల కంటె నధికచమత్కారమును గలిగించుటం జేసి యతిశయము గూడ నగుచున్నది. కేవలప్రతీయమానార్థ మున్నంతమాత్రమున ధ్వనివ్యవహారము రాదు. గుణాలంకారోపస్కృతశబ్దార్థము లున్నచోఁ జమత్కారి యగు నర్థము ప్రతీత మయినపుడు ధ్వనివ్యవహారము గలుగు నని తెలుపుటకు లక్షణశ్లోకమునఁ "గావ్యవిశేషః" అనుపదము వాడఁ బడినది.

తొమ్మిదవదోషమునకు సమాధానము.

పూర్వాలాక్షణికు లలంకారములచేతనో గుణములచేతనో కావ్యమునకు వేదశాస్త్రపురాణేతిహాసములకంటె విశిష్టత చేకూర్చినారు. అందువలనఁ గావ్యములు హృదయంగమము లైన వని భావించిరి. కనుక వారి దృష్టి వాచ్యవాచకరచనలను మించి పైకిఁ బో లేదు. వస్త్వలంకారరసాత్మక మగుప్రతీయమానార్థము వారికి గోచరము గా లేదు. కొందఱకు గోచర మైనను దానిని వాచ్యముతోఁ దుల్యముగా నెంచిరి. ఆనందవర్ధనుఁడు వచ్చి వాచ్యప్రతీయమానములకు నుదాహరణములమూలమునను యుక్తులచేతను స్ఫుట మగుభేదముఁ జూపి ప్రతీయమానార్థ మతిచమత్కారకారి యగుటచే భిన్నజాతికిఁ జెందిన దని చెప్పెను. అందులో రసాత్మక మగునర్థ మెన్నఁడును నభిధాగోచరము కా దని నిరూపించెను. ధ్వనిలక్షణమున్ను నిర్వచించెను. ఇది నామమాత్రకరణమా? కాదు! ప్రాచీనులు గుణాలంకారరీతిమూలమున నేరామాయణాదులను మహాకావ్యము లని యుగ్గడించిరో యచట రసాదిరూప మగుప్రతీయమానార్థమును జూపి మహాకావ్యతను సమర్థించిరి. ఇట్లు ఆనందవర్ధనుఁడు గుణాలంకారకలితకమనీయకావ్యకన్యకాశరీరమున రసాత్మను జూపి సహృదయులమన్ననలను గొనెను. కాన

'ధ్వని' యని నామమాత్రకరణమే కాని నూతనాంశ మేమియు బోధింపఁ బడ లే దనుట చెల్లదు.

పదవదోషమునకు సమాధానము.

దీనికి మూలముననే సమాధాన మున్నది. మహావిద్వాంసులగువైయాకరణులు శ్రూయమాణము లగుశబ్దములయందు వ్యంగ్యవ్యంజకభావమును బురస్కరించుకొని 'ధ్వని' యని నామకరణము మొదటఁ జేసిరి. ఆలంకారికులు వారివ్యంగ్యవ్యంజకభావమును బోలినవ్యంగ్యవ్యంజకభావమును బురస్కరించుకొని కావ్యమునకు ధ్వని యని పేరు పెట్టిరి. అని కృతజ్ఞతను బ్రామాణ్యమును దెలియఁ జేయుటకు శ్రీమదానందవర్ధనాచార్యులు ధ్వనిలక్షణమున "సూరిభిః" అని కర్తృనిర్దేశమునః జేసినారు. కనుక ధ్వని యనునది ప్రాచీనవ్యాకరణశాస్త్రజ్ఞులు నిర్వచించినదే కాని నూతనముగా నామకరణము చేయఁ బడినది కాదు.

కావున వ్యక్తివివేకకారుఁ డగుమహిమభట్టు పైదోషముల నతనిపాండిత్యప్రకర్షమును జూపుటకును, నితరులకు వ్యుత్పత్తిని గలిగించుటకును జూపినవే కాని ధ్వన్యాచార్యు లగుశ్రీఆనందవర్ధనాచార్యులధ్వనిలక్షణశ్లోకమున లగ్నకములు కా నేర వని తెలియ నగును.

ఇతిశం.

బ్ర॥ వే॥ శిరోమణి-ఖండవెల్లి-నరసింహ శాస్త్రులుగారు.

వీరు నిజామాంధ్రమండలిమహాబూబునగరమండలములోని 'వట్టెం' గ్రామవాస్తవ్యులు, బాల్యమున స్వదేశముననే సంస్కృతవిద్య నభ్యసించి కృష్ణామండలములోని ఆకిరిపల్లెపాఠశాలలో వ్యాకరణశాస్త్రాధ్యయనము చేసి పిఠాపురముపరీక్షలో నుత్తీర్ణులైనారు. వీరు శాస్త్రాధ్యయనము మాత్రమే కాక వేదాధ్యయనము గూడఁ జేసినారు. పిదప మద్రాసువిశ్వవిద్యాలయములో వ్యాకరణశిరోమణి సాహిత్యశిరోమణి పరీక్షలయం దుత్తీర్ణులైనారు. ఇపుడు హైదరాబాదసీతారాంబాగులోని వేదాంతవర్ధనీపాఠశాలలో వ్యాకరణశాస్త్రాచార్యులుగ నున్నారు. గొప్పవిద్వాంసులు. వీరి వయస్సిప్పటికి 40 సంవత్సరములు దాఁటినవి. వీరు శ్రీవనపర్తిసంస్థాన ప్రభుత్వముచే నాహ్వానింపఁ బడి పండితసభలో వ్యాకరణపరీక్షకులుగ నుండిరి. వీరు వ్రాసినవ్యాకరణశాస్త్రచరిత్రము జిజ్ఞాసువు లగువిద్యార్థులకు మిగుల నుపయోగకరముగ నున్నది.

ఓం

పాణినీయవ్యాకరణము.

పదములను బ్రకృతిప్రత్యయవిభాగపురస్సరముగా నిరూపించుటచే "వ్యాకరణ" మని చెప్పుచున్నారు. (వ్యాక్రియంతే శబ్దాః సంస్క్రియంతే అనేన) అనువ్యుత్పత్తిచే వ్యాకరణశబ్దము నిష్పన్నమైనది. శబ్దసంస్కారసాధన మని దానియర్థము. ఋగ్వేదపదకారుఁ డగుశాకల్యుఁడు పదములను బ్రత్యేకముగఁ బఠింపక సమస్తపదములలో నుపసర్గలను తిఙంత, తద్ధితాన్తాదులను విభజించి ప్రదర్శించుటచేఁ బాణినీయవ్యాకరణమునకన్నఁ బూర్వము వ్యాకరణప్రక్రియాప్రవృత్తి "స్పర్శ, వచన, విభక్తి, స్వరములు" మున్నగుసాంకేతికశబ్దములు ఉపనిషద్బ్రాహ్మణములయందుఁ గనఁబడుటచే నుపనిషద్బ్రాహ్మణాదులకన్న మున్నె వ్యాకరణశాస్త్ర మున్నట్టుల స్పష్ట మగుచున్నది. నిరుక్తకారుఁ డగుయాస్కుఁడు "ఇతి నైరుక్తాః శాః- ప్రాచ్యాః-ఉదీచ్యాః" అనుభేదమును, శాకటాయనశాకల్యాదులను గీర్తించుచు "కృత్తద్ధితనామాఽఖ్యాతోపసర్గలను" నిరూపించుచుఁ దనకుఁ బూర్వమున్నవైయాకరణులనున్ను వ్యాకరణసంకేతములనున్ను సూచించెను. అట్టివ్యాకరణగ్రంథములు కొన్ని శతాబ్దులకు మున్నే నామమాత్రావశిష్టము లైనవి. ఇపుడు ప్రాచీన మైనదిపాణినీయమే. అష్టాధ్యాయిలోఁ బ్రాచీను లగు "శాకటాయన, శాకల్య, గావల, గార్గ్య" ప్రభృతులను నిర్దేశించుటచే వారిగ్రంథములు మతములు నున్నను వానికన్నఁ బాణినీయమే యాదరణీయము, ప్రసిద్ధము నై యున్నది.

"అల్పాక్షర మసందిగ్ధం సారవ ద్విశ్వతోముఖం
అస్తోభ మనవద్యం చ సూత్రం సూత్రవిదో విదుః"

అనులక్షణమునకు సర్వవిధముల లక్ష్యము పాణినిసూత్రములే.

అష్టాధ్యాయిలోనియెనిమిదియధ్యాయములలోను బ్రత్యధ్యాయము నాల్గు పాదములచొప్పున వెరసి ముప్పదిరెండుపాదములు గలవు. అందులోని౩౯౭౧ సూత్రములచే వైదికలౌకికభాషాప్రపంచమును సంస్కరించినపాణినిప్రతిభ వర్ణనాऽతీతము. ఉభయసంస్కారక మగుటచే వేదాంగత్వము పాణినీయ మునకే సర్వవిధములఁ దగును. క్రమముగా ౧ సంజ్ఞాపరిభాషలు ౨ సుబంతనిష్పత్తి ౩ కృత్ప్రత్యయములు ౪-౫ తద్ధితప్రత్యయములు, ౬ సంధి ౭ ఆదేశములు ౮ పదవర్ణవికారములు, అష్టాధ్యాయికి విషయములు. గాంధారదేశములోని శాలాతురగ్రామము (ఇప్పటిలాహోరు) పాణినినివాసగ్రామము. ఈతనిగురువు వర్షోపాధ్యాయుఁడు. వర్షోపాధ్యాయసహోదరుఁడు ఉపవర్షుఁడు పూర్వోత్తరమీమాంసలకు వృత్తిగ్రంథకర్త. ఈతనితండ్రి శంకరస్వామి. తక్షశిలానగరమున విద్య నభ్యసించెను. పాణినిమాత దాక్షీదేవి. తండ్రి శలంకుఁడు. ఇతనిపేరు ఆహికుఁడనియు'పాణిని'యని గోత్రనామ మనియు విమర్శకు లనుచున్నారు. పాణిని, వరరుచి, వ్యాడులు సహాధ్యాయులు. పాణిని వాదపరాజితుఁడై నిర్వేదముతో వ్యాకరణసామ్రాజ్యలాభమునకై యీశ్వరుని గూర్చి ప్రయాగక్షేత్రములో నక్షయవటమునఁ దపము సేయుచుండెను. సనకాదిసిద్ధు లచట నుండిరి. మహాదేవుఁడు ఢక్కను బదునాల్గుసార్లు మ్రోగింపఁగాఁ దపస్విజనమునకు సమ్మతార్థమును బోధించుచుఁ బాణినికి వ్యాకరణమూలసూత్రము లగు "అ ఇ ఉణ్" ఇత్యాదిచతుర్దశసూత్రములను బోధించెను.

"నృత్తావసానే నటరాజరాజో ననాద ఢక్కాం నవ పంచవారం.
ఉద్ధర్తుకామ స్సనకాదిసిద్ధా నేత ద్విమర్శే శివసూత్రజాలమ్"

అని ప్రమాణము. ఈసూత్రములమూలమున "అణ్, ఇణ్, అచ్, హల్" ఇత్యాదిసంజ్ఞలను లాఘవార్థమై కల్పించి "వృద్ధి రా దైచ్"

అఈసూత్రము మొదలు "అ అ" అనుసూత్రమువఱకు వ్యాకరణమును పాణిని రచియించెను. మహాభాష్యకర్త "పూర్వాపరప్రథమచరమ" అను (౧-౧-౪౩) సూత్రమున సర్వవేదోపయోగి యని "సర్వవేదపారిషదం హీదం శాస్త్రమ్" అని వర్ణించెను. పారాశరోపపురాణమున నిట్లున్నది.

పాణినీయం మహాశాస్త్రం పదసాధుత్వలక్షణం.
సర్వోపకారకం శాస్త్రం కృత్స్నం త్యాజ్యం న్న కించన"
"కాణాదం పాణినీయం చ సర్వశాస్త్రోపకారకం"

అని యభియుక్తులవచనములున్ను గలవు. త్యాజ్యాంశహీనము, సర్వశాస్త్రోపకారకము, లౌకికప్రయోగసాధకవ్యాకృతులకంటె లోకవేద సాధారణ మగుటచే నీపాణినీయము శ్రేష్ఠము. వ్యాకరణములు తొమ్మి దని ప్రాయికప్రతీతి గలదు.

"ఐంద్రం, చాంద్రం, కాశకృత్స్నం, కౌమారం, శాకటాయనం,
సారస్వతం, చాపిశలం, శాకలం, పాణినీయకం" (తత్త్వనిధి)

"సోఽయం నవవ్యాకరణార్థవేత్తా" అని శ్రీరామాయణములోఁ గలదు. దీనిచే హనుమంతుఁడు నవవ్యాకరణవేత్త యని తెలియుచున్నది. పాణిని రామాయణకాలమున లేఁడు. నవవ్యాకరణము లెటులనఁగా- పూర్వపూర్వయుగీయవ్యాకరణము లున్నటుల ననుమానసాధ్యము. "ధాతా యథాపూర్వ మకల్పయత్" అనుశ్రుతి గూడ దీనికిఁ బ్రమాణము. ఐంద్రవ్యాకరణము శ్రుతిప్రతిపాద్యము.

శ్రుతి "వా గ్వై పరా చ్య వ్యాకృతా వదంతం దేవా ఇంద్ర మబ్రువన్; ఇమాం నో వాచం వ్యాకు ర్వితి; సో ఽబ్రవీ ద్వరం వృణై; మహ్యం చైవైష వాయవే చ సహ గృహ్యాతా ఇతి;తస్మా

దైంద్రవాయవ స్సహ గృహ్యతే, తా మింద్రో మధ్యతోపక్రమ్య వ్యాకరోత్; తస్మా దియం వ్యాకృతా వా గుచ్యతే.”

అనఁగా “వాక్కు సంస్కారహీన మై దేవతలను బ్రార్థింపఁగా దేవత లింద్రుని సంస్కరింపు మనిరి. ఇంద్రుఁడు వాయువుతోఁ దనకు సమానగ్రహమును గోరి సంస్కరించె” నని భావము. “చాంద్రాస్తు:—ఆత్మోదరకుక్షి ష్వితి పేతుః” అనుటచేఁ జంద్రగోమికృతచాంద్రవ్యాకరణ మున్నటుల స్పష్టము. కాశకృత్స్నము-“శతా చ్చ ఠన్యతా వశతే” (౫-౧-౨౧) అనుసూత్రమునఁ బతంజలి నిర్దేశించెను. “శత్య శ్శతకో గోసంఘః” అని వ్యాకరణాంతరరీత్యా పాణినిమతమున “శతకో గోసంఘః” అనునది సాధువు. “కలా పారాశరా స్సశ్రుతాః” అనినట్లుల మునిత్రయ (పాణి, కాత్యాయన, పతంజలి) సమ్మతప్రయోగమే సాధు వని భాష్యకైయటములు. కౌమార మాగ్నేయపురాణప్రసిద్ధము. “అనుభూతిస్వరాచార్య” కృత మగు “సారస్వతము” “శాకటాయనము” “బుక్కంత్ర వ్యాకరణము” ముద్రితములు. ఆపిశలము, శాకలము, పాణినిసూత్రనిర్దిష్టములు, పాణినీయము ప్రసిద్ధము. చాంద్రవ్యాసము=వ్యాఘ్రభూతి. పౌష్కరసాది, కాతంత్రము=భోజకృతము. ఆశుబోధ=జైనేంద్రకృతము అవి యనేకములు గలవు. వ్యవహారప్రవర్తకములలో సగ్రగణ్యము శబ్దము. ప్రత్యక్ష మొకపుడు కొన్ని స్థలములయందుఁ గొందరికిఁ గొన్ని యవయవములచేతఁ గొన్నింటినే తెలుపును. అనుమానముప్రత్యక్షావిషయములై నకొన్నింటినే తెలుపును. కాని సర్వపదార్థములను దెలుపదు. సందిగ్ధార్థనిర్ణయములో శబ్దమే పరమప్రమాణము. “ఆప్తోపదేశ శ్శబ్దః” అని గౌతమమహర్షి లక్షణము. శాస్త్రైకశరణులును గర్మబ్రహ్మవాదులు నగుమీమాంసకులకు, నుపనిషత్ప్రతిపాద్య మైన పరబ్రహ్మవిషయమై వేదాంతులకున్ను; శబ్దార్థసాధుత్వనిర్ణయమునకై వై

యాకరణములకున్ను శబ్దమావశ్యకము. అలౌకికపదార్థసత్తను నిర్ణయించుటకుఁ బ్రత్యక్షప్రమాణము నైయాయికమతములో నింద్రియము. అది యొకచోట దుర్బల మై యొకచోట సబల మై కన్పట్టుచున్నది. ఏకవిధముగా సర్వస్థలములయందు గోచరించదు. పదార్థ మేకవిధముగా సర్వస్థలములయందు సర్వులకుఁ బ్రత్యక్షవిషయము కాక పోవుటచేఁ బ్రత్యక్షవిషయమునఁ గొన్ని వివాదములు సుజనవిదితములు. ఇంద్రియదోషముచేఁ బదార్థము సరిగాఁ దెలియదు. నేత్రదోషమున శంఖము పచ్చఁగాను, జిహ్వాదోషమున మధురము చేఁదుగాను, నుండుట విదితమే కదా! మనుష్యేతరప్రాణివిషయమున నింద్రియవిషయము విచిత్రము. మనకుఁ బ్రత్యక్షము. దేదీప్యమానమగునమూల్యరత్నము మనుష్యోపాదేయము. కుక్కుటమూషకకీటకములు హేయముగా వానిని జూచును. చీనచీనాంబరములు తగినరక్షణము భోగము లేనిచోఁ బైజంతువులు చెఱచును. సర్వప్రాణుల కొకవిధముగాఁ బ్రత్యక్షము కలుగదు. అనుమానము సట్టిదే. అనుమానముచేఁ దర్కింపఁబడుపదార్థములలోఁ గొన్నింటిలో వ్యత్యాసము ప్రసిద్ధము. బాల్యములో మట్టి, కట్టెబొమ్మలు ప్రాణితుల్యములుగా రుచించునవి యై బాల్యము దాఁటినతోడనే యవి రుచింపవు. ప్రత్యక్షానుమానము లేకవిధముగా లేవు. ప్రమాణములలో ధర్మాదివిషయములో శబ్దమే పరమప్రమాణము. శబ్దమెటుల వ్యాపకమో దానిని మహాభాష్యకారు లిటుల వివరించిరి. "చత్వారో వేదా స్సాంగా స్సరహస్యాః=బహుధా భిన్నాః=ఏకశత మధ్వర్యుశాఖాః=సహస్రవర్త్మా సామవేదః = ఏకవింశతిధా బాహ్వృచ్యం - నవధా ఽథర్వణో వేదః - వాకో వాక్య మితిహాసః పురాణం వైద్యకమిత్యాది" శబ్దము ప్రమాణ మైనటుల నితర మేదియుఁ బ్రమాణము కాదు. మనుష్యుఁడు స్వానుభవ మైక్యము చేసికొని స్వశిష్యులకుఁ జెప్పఁగా వారు తమశిష్యులకుఁ జెప్పుదురు. పరంపరచే లిఖిత మగునంశము శాస్త్ర

మగును. సర్వశాస్త్రోత్పత్తికి మూలము శబ్దమే. శబ్దము లేనిచో శాస్త్రాశ్రయము శాస్త్రశరీరమే లే కుండును. శబ్దమునకు నుచ్చారకునియుచ్చారణము యథావిధిగ లేనిచో నపేక్షితార్థసిద్ధి కానేరదు. హానియుఁ గలుగును. ఈవిషయమై యభియుక్తులవచనము లిట్లు లున్నవి.

"య ద్యపి బహునా ఽధీషే తథా ఽపి పఠ పుత్ర! వ్యాకరణం,
స్వజన శ్శ్వజనో మా భూత్ సకలం శకలం సకృ చ్ఛకృత్"

ఇచ్చట సకారమునకు మాఱుగా శకారము నుచ్చరించినచో నపేక్షితార్థసిద్ధి కలుగదు. మహాభాష్యము ప్రథమాహ్నికముచివర "యాని త ర్హ్యగ్రహణాని ప్రాతిపదికాని, తేషా మపి స్వరవర్ణజ్ఞానార్థ ముపదేశః కర్తవ్యః=శశః=షషః, పలాశః=పలాషః, మంచకః=మంజకః ఇతి మా భూత్" అని పతంజలిముని చెప్పెను. శబ్దసంరక్షణము వ్యాకరణ, కోశ, దశవిధవికారములున్న మూడు విధములచే నగును. కోశములో గురుపాఠనము, శిష్యగ్రహణము, లేఖకదోషములచే శబ్దయాథార్థ్య మనవగత మగును. శబ్దముల నుచ్చరించినను సఫలము కాదు. శబ్దప్రపంచము గొప్పది. మహాభాష్య మందిట్టుల సెల విచ్చినారు. "బృహస్పతి రింద్రాయ దివ్యం వర్షసహస్రం శబ్దానాం శబ్దపారాయణం ప్రోవాచ=నాంతం జగామ=బృహస్పతి శ్చ ప్రవక్తా=ఇంద్ర శ్చాధ్యేతా=దివ్యం వర్షసహస్ర మధ్యయనకాలః=నాంతం జగామ=కిం పున రద్య త్వే! య స్సర్వథా జీవతి=స వర్షశతం జీవతి=చతుర్భి శ్చ ప్రకారై ర్వి ద్యోపయుక్తా భవతి. ఆగమకాలేన=స్వాధ్యాయకాలేన=ప్రవచనకాలేన=వ్యవహారకాలే నేతి. తత్ర చాస్యాగమకాలే నై వాయుః కృత్స్నం పర్యుపయుక్తం స్యాత్=తస్మా దనభ్యుపాయ శ్శబ్దానాం ప్రతిపత్తౌ ప్రతిపదపాఠః." ప్రతిపదపాఠము కష్టము. అని సారాంశము. దశవిధవికారము లే వనఁగా

జటా మాలా శిఖా లేఖా ధ్వజో దండో రథో ఘనః,
అష్టౌ ప్రకృతయః ప్రోక్తాః క్రమపూర్వా మహర్షిభిః,

(పదాని చరణవ్యూహః") ఈమార్గము సర్వగ్రంథములసంరక్షణోపాయ మైనను మాత్రాదిభేదము లేకుండ నుద్ధృత మైనను, వైదికప్రసిద్ధము. సర్వత్ర కఠినము. అశక్యము. వ్యాకరణముచే నల్పయత్నమున గొప్ప శబ్దములను దెలిసికొనుట సులభము. వ్యాకరణములలోఁ బాణినీయముచే సాధ్యము కానిరూపములను వైయాకరణు లపాణినీయము లని వానిని గ్రహించుట లేదు. పాణిని క్రీ॥ పూ॥ ౯౦౦ సంవత్సరములప్రాంతమువాఁ డని పలువురును క్రీ॥ పూ॥ ౮౦౦ సంవత్సరములప్రాంతమువాఁ డని మఱికొందఱును నిర్ణయించిరి. కాని యధికసంఖ్యాకులలో విమర్శకు లతనికాలము క్రీ॥ పూ॥ ౭౦౦ సం॥ ప్రాంతము డని నిర్ణయించినారు. పాణిని యడవిలో వెళ్ళుచుండఁగా నాయనమహిమ తెలియనిసింహ మొకటి యాయనను జంపిన దని ప్రసిద్ధి. పాణిని తనయష్టాధ్యాయిలో వేదమును 'ఛందస్సు' అనియుఁ దదితరమును 'భాష' యనియు వ్యవహరించినాఁడు. సంస్కృతభాష యని యెక్కడను జెప్ప లేదు గాని భాష యనఁగా సంస్కృతమే; సూ "ప్రత్యభివాదే ఽశూద్రే" (౮-౨-౮౩) అనుసూత్రములో శూద్రభిన్నులకుఁ బ్రత్యభివాదము చేయునపుడు ప్లుతము నుపయోగింప వలె నని దానియభిప్రాయము. శూద్రులకుఁ బ్లుతము లే దని సిద్ధించును. "కుశ ల్యసి తుషజక!" యని పతంజలి యుదాహరించెను. ఆదినములలో "కుశ ల్యసి!" యని ప్రత్యభివాదము చేసిన శూద్రులకు సర్థ మగు చుండె నేమో! శ్రీరామాయణములో "బ్రాహ్మణ ఇవ సంస్కృతం వదన్" అని వాల్మీకి యిల్వలుని బ్రవేశింపఁ జేసెను. బ్రాహ్మణునివలె సంస్కృతము మాట్లాడువాఁడు రాక్షస సంస్కృతము కా కుండ నని యర్థము చెప్ప వచ్చును. లేక యాకాలము

లో బ్రాహ్మణులే సంస్కృతము మాట్లాడువా రని చెప్ప వచ్చును. వక్త యిచ్ఛ ననుసరించి నిర్ణయ ముండును. ఆదినములలోఁ బాణినిపతంజలు ల వ్యవహారమును బట్టి సంస్కృతము మాట్లాడువారు కలరు. "పుత్రాదినీ త్వ మసి పాపే!" "పిల్లలను దినుదానా!" యని తిట్టినపుడు "పుత్రశబ్దము లోని 'త' కారమునకు ద్విత్వము లే" దనియు, "యథార్థముగాఁ జెప్పినపు డు ద్విత్వయుక్తముగా వాడ వలె" నని చెప్పి "పుత్త్రాదినీ సర్పిణీ" యని యుదహారించెను. పాణిని మనధాతువునకుఁ బరిహాసార్థమున నుత్తమపురుషైకవచనములోఁ బ్రయోగము విధించెను. వ్యవహారములో భాష లేసయోగల నిన్ని పాట్లు పడవలసినయక్కఱ లేదు. పతంజలికాలములో సంస్కృతభాష వ్యవహారమున నుండినటు క్రిందిభాగమువలనఁ దెలియును.

"ఏతస్మిన్నతిమహతి శబ్దస్య ప్రయోగవిషయే తే తే శబ్దా స్తత్ర తత్ర నియతవిషయా దృశ్యంతే=తద్యథా=శవతి ర్గతికర్మా కాంభోజే ష్వేవ భాషితో భవతి. వికార ఏన మార్యా భాషంతే=శవ ఇతి హమ్మతి స్సురాష్ట్రేషు=రంహతిః ప్రాచ్యమధ్యేషు=గమి మేవ త్వార్యాః ప్రయుంజతే—దాతి ర్లవనార్థే ప్రాచ్యేషు=దాత్ర ముదీచ్యేషు" శవ మనిన గతి యని కాంభోజీయులు, గమి యనిన గమన మని యార్యులు; ఆర్యులకు శవ మనఁగా మృతకళేబరము=సురాష్ట్రదేశమున 'హమ్మ' ధాతువును బ్రాచ్య మధ్యదేశమున 'రంహ' ధాతువును గమనార్థముకగా నుపయోగించెద రని దేశభేదముచేఁ బతంజలి మార్పు చెప్పెను. "యర్వాణః, తర్వాణః" అను ఋషు లున్నారు. వారి నెవరో "మీా రెవరు?" అని యడగిరి. అపుడు వారు "యద్వానః, తద్వానః" యని యనక "యర్వాణః, తర్వాణః" అని యనిరి. అపశబ్దప్రయోగముచే వారు "యర్వాణః, తర్వాణః" అని వ్యవహారింపఁ బడిరి. 'ఌ' కారమునకుఁ బ్రయోగము తక్కువ-'కౢప్' ధాతు

వులోనే యున్నది. ఒకధాతువునకే ఌకార మెందులకు గ్రహిం నని ప్రశ్నము రాఁగా "అశక్తిజానుకరణార్థః" అని సమాధానము ఋతకుఁ డనువాఁ డొకఁ డున్నాఁడు. ఒక బ్రాహ్మణస్త్రీ "ఋతక యుచ్చరింప లేక "ఌతకః" డని వ్యవహరించెను. ఆమెన కుక్క నుకరించ వలె ననిన 'ఌ' కారము లేవిచోఁ గష్టము. కనుక 'ఌ' కార మావశ్యక ము—"సరశ్శబ్ద మున్నది కాని సరసీశబ్దము లే" దనిన దక్షిణాపథమునఁ బెద్దపెద్దసరస్సులను "సరసీ" యని వాఁడుదు రని చెప్పినపతంజలివాక్కు సంస్కృతభాష వ్యవహారములో నుండిన దనుటకుఁ బ్రమాణము.

"కంభోజేషు భాషితః, ఆర్యా భాషంతే" అని 'భాష' ధాతువును పతంజలి యుపయోగించెను. సంస్కృతము వ్రాయువారలు కలరా? యనిన 'యవన' శబ్దముమీఁద 'జీప్' ప్రత్యయము చేయఁగా "యవనానీ" యని శబ్ద మగు నని పాణిని సాధించెను. కాత్యాయనుఁడు "యవనాల్లిప్యాం" అని వార్త్తికమును వ్రాసెను. "సంస్కృతలిపి యని వాడ లే" దనిన "దివా, విభా, నిశా" (౩-౨-౨౦) అనుసూత్రములో 'లిపికరః' 'లిబికరః' అని పాణిని వ్యవహరించెను. భాష యన సంస్కృతమే లిపి యన నదియే. "ఛందసి" (౧-౨-౩౬) "నిగమే" (౭-౨-౩) "మంత్రే వృషే" (౨-౪-౮౦) "టా బృచి" (౪-౧-౯) "యజు ష్యేకేషాం" (౬-౧-౧౨) "కాఠకే" (౭-౪-౩౮) "సామ-సంహితాయాం-అథర్వణిక-బ్రాహ్మణ-ఉపనిషద్క్రమపదన్యాయమీమాంసా-భిక్షుసలుసూత్రయోః" ఇత్యాది గ్రంథములు "సా ఽస్య దేవతా" (౪-౧-౨౪) అనునధికారములో "శుక్ర-ఆపోనపాత్-మహేంద్రసోమ-వాయు-ఉషాసీ-ద్యావాపృథివీ-శునాసీరమరుత్వతీ-అగ్నీషోమ" ఇత్యాదిదేవతలు, "దృష్టం సామ" (౪-౨-౭) అనునధికారములో "తిత్తిరి, వరతంతు, ఖండక, ఉఖ, కశ్యప, కౌశిక, కలాపన్తిం

తేవాసి, వైశంపాయనాంతేవాసి, శౌనకాది,కఠచరకాది" ఋషులు సాకేత దేశనదీకూపతటాకములు 'వ్యాకరణాంతరనిర్మాత లగు "ఆపిశలి, గార్గ్య, కాశ్యప, గాలవ, చాక్రవర్మణ, భారద్వాజ" ఇత్యాదులను జెప్పుటచేఁ బాణినికాలమునకే పూర్వోక్తములు స్థిరపడినవి.'యవనులు కామధేనువుచే సృజింపఁ బడినవా రని (ఇ) వాల్మీకిరామాయణమున నుండుటచే రామాయణానంతరము పాణినికాల మని నిర్ణయింప వచ్చును. రాజతరంగిణిలో మహాభాష్యము క్రీస్తుశకప్రథమశతాబ్దిలోఁ గాశ్మీరమున వ్యాపించుటయు, కథాసరిత్సాగరమునఁ "బాణిని వర్షునిశిష్యుఁ డనియు, ఉపవర్షుఁడు నందుని సమకాలికుఁ" డనియుఁజెప్పఁ బడినట్లు విమర్శకులసిద్ధాంతము. పాణిని అష్టాధ్యాయినే కాక జాంబవతీపరిణయము, కండ్వాదిగణముతో నేకాదశ గణపాఠము, యజుర్వేదప్రాతిశాఖ్య, శిక్ష, అన్యగ్రంథములు రచియించెను. "వరతను! సంప్రవదంతి కుక్కుటాః" అనుజాంబవతీపరిణయములోనిశ్లోకభాగమును, సూవ్యక్తవాచాం సముచ్చారణే" (౧-3-౪౮)అనుసూత్రమునకు బతంజలి ప్రత్యుదాహరణ మిచ్చెను. రాజశేఖరుఁడు

"స్వస్తి పాణినయే తస్మై యస్య రుద్రప్రసాదతః,
ఆదౌ వ్యాకరణం, కావ్య మను జాంబవతీజయం"

అనియు వ్రాసెను. దేశపురాణములను స్వసూత్రములలోఁ బాణిని చెప్పెను. "శలాతురవర్మతీకూచవారాత్" (౪-3-౯౪) అనుసూత్రములో శలాతుర (ఇప్పటిలాహోరు) "శాలాతురీయేణ మహాత్మనా" యని పమాసకుసుమావళి; "సాంకాశ్య, కాంపిల్య, నాందీపుర, పాటలీపుత్ర, కాకంద" ఇత్యాదులు ప్రయుక్తములు. అందు కాంపిల్యము సరిహద్దుపరగణాలోఁ గలదు-పాటలీపుత్రము నిపుడు 'పాట్నా' యందురు. సాంకాశ్యము ను 'సంకిశ' యందురు. ఇదికాళీనదిపడమటితీరమున ౨౩ మైళ్లదూరమున

యున్నది. 'ఫర్రుఖాబాద' జిల్లాలోఁ గలదు.

కాత్యాయనుఁడు వార్త్తికకారుఁడు.

ఇతఁడు పాణినికి సమకాలికుఁ డనియుఁ, గాఁ డనియు వాదము లున్నవి. కాని యితఁడు పాణినికన్నఁ దర్వాతివాఁడే యనుట స్పష్టము. వార్త్తికకారు లనేకులు వాక్యరూపవార్త్తికకర్త్తలు. క్రోష్ట్రీయులు (౧-౧-౩) భారద్వాజీయులు, స్థానివత్సూత్రమున (౨-౨-౨౭) సౌనాగులు నిర్దిష్టులై యున్నారు. ఈకాత్యాయనుఁడు వర్షోపాధ్యాయునిశిష్యుఁడు. కౌశాంబీనివాసి. వసుదత్తాసోమదత్తులు జననీజనకులు- కాత్యాయనగోత్రుఁడు. ఇతనికి “శ్రుతిధరుఁడు, వరరుచి” యనియిరుతెఱఁగులఁ బ్రసిద్ధి కలదు. ఇతఁడు పాణిని సూత్రానుక్తదురుక్తచింతకము లగువార్త్తికములను రచియించెను.

ఉక్తానుక్తదురుక్తానాం చింతా యత్ర ప్రవర్త్తతే,
తం గ్రంథం వార్త్తికం ప్రాహుః వార్త్తికజ్ఞా మనీషిణః,,

“౧ ఇష్టిపద్ధతి, ౨ కర్మప్రదీప, ౩ కారిక, ౪ గృహ్యకాండ, ౫ సమకండికా, ౬ శ్రాద్ధసూత్రపరిశిష్టపద్ధతి, ౭ పశుబంధసూత్ర, ౮ ప్రాకృతమంజరి, ౯ ప్రాయశ్చిత్త, ౧౦ భాషికసూత్ర, ౧౧ భ్రాజశ్లోక, ౧౨ మూర్యాధ్యాయు, ౧౩ రుద్రవిధాన, ౧౪ వార్త్తికపాఠ, ౧౫ శాంతిపాఠ, ౧౬ శాంతివిధాన,” అనుగ్రంథములు కాత్యాయనరచితము లని యందురు. “౧ అష్టాధ్యాయీవృత్తి- ౨ ఏకాక్షరకోశము-౩ కారకచక్రము-౪ కారిక-౫ ఫుల్లసూత్రము-౬ యోగశతరాక్షసకావ్యము-౭ రాజనీతి-౮ లింగవిశేషవిధి-౯ వరరుచివాక్యకావ్య-౧౦ వాదతరంగిణి-౧౧ వార్త్తికపాఠ-౧౨ వివేకసంగ్రహ-౧౩ శబ్దలక్షణ-౧౪ శ్రుతబోధ-౧౫ శిక్షా-౧౬ శుల్బసూత్ర-౧౭ స్నానవిధిసూత్ర-౧౮ శుక్లయజుఃప్రాతిశాఖ్య-౧౯ శ్రౌతసూత్ర-౨౦ సమానపదీలుల–,, అను

౨ం గ్రంథములు వరరుచికృతము లని యందురు-దక్షిణభారతదేశమునంగ
తి పాణినికిఁ దెలియదు. కాత్యాయనునికాలమునకు దక్షిణదేశమునకు నా
ర్యులు వచ్చినా రని చరిత్రకారులు పాణినిలో లేనికొన్ని దేశములనామ
ములను కాత్యాయనుఁడు చేర్చినదానిపై నిర్ణయించినారు. తమవాదముల
ను సమర్థించుకొనుటకై పాణినివిదితములుగాని దేశములు వార్తికకారునికిఁ
దెలిసినవి వ్రాసినాఁ డనెదరు కాని వార్తికశబ్దార్థనిర్వచనముచే నముక్తము
లను జెప్పుట, చెప్పినవానిలో దోషములను గనిపెట్టుటయే వార్తికలక్షణ
ము. కనుక దీనితో సమకాలికు లనినఁ దప్పు గాదు. వేదములోఁ గొన్ని
శబ్దములకు వార్తికకారుఁడు వార్తికములను వ్రాసెను. పాణిని "వరణాది
భ్యశ్చ,, (౪-౨-౮౨) అనుసూత్రములో వరణమొదలగునదులఁ జెప్పు
చు వానిలో తామ్రపర్ణిని, గోదను, పంపను, గూడఁ జెప్పెను. దక్షిణాపథ
శబ్దము "ధూమాదిభ్యశ్చ,, (౪—౨—౧౨౭) అనుగణపాఠములో నున్నది.
అచ్చటివి దేశవాచకశబ్దములే. వాత్స్యాయనకామసూత్రములో దక్షిణా
పథ మనఁగా వింధ్యపర్వతమునకు దక్షిణదేశ మని వ్రాసిరి. పారస్కరాది
గణములో (౬—౧—౧౫౭) పాణిని, కిష్కింధాశబ్దమును బఠించెను. "సింధు
తక్షశిలాదిభ్యోఽణఞౌ,, (౪-౩-౯౩) అనుసూత్రమున తక్షశిలాకాశ్మీరసింధు
కిష్కింధాశబ్దములు; ఇంకొకచోట ఇంద్రప్రస్థములోఁ బాటు కాంచీప్రస్థము
కన్పడుచున్నవి. లంకాశబ్దము (౪-౧-౧౫) సూత్రములో నున్నది. పాణిని
వ్రాయఁ దలఁచినది భూగోళము కాదు-ఒక దేశముపేరు వ్రాయనంతమా
త్రమున ఆదేశమునగంతి పాణినికిఁ దెలియ దనుట సాహసము.

పతంజలిమహాభాష్యకర్త.

ఒక యాచార్యుఁడు పాణినిసూత్రములకు 'మణివృత్తి' యనునొ
క వృత్తిగ్రంథమును వ్రాసెను. ఆగ్రంథము తత్త్వప్రతిపాదక మగుటచే

గోనర్దదేశీయుఁడును, మహాప్రతిభాశాలియు, శేషావతారుఁడు నగు 'పతంజలి' మహాభాష్యమును వ్రాసెను. భాష్యలక్షణము.

"సూత్రస్థం పద మాదాయ వాక్యై స్సూత్రానుకారిభిః.
స్వపదాని చ వర్ణ్యంతే భాష్యం భాష్యవిదో విదుః"

అని యీభాష్యమును మహాభాష్య మనెదరు. ఇతరశాస్త్రములలో భాష్యముపై వార్త్తిక ముండుట ప్రసిద్ధము. ఈశాస్త్రమునందు వార్త్తికములపైని భాష్యముగలదు. 'స్వాతంత్ర్యమ్ తేఽస్తి' యన స్వాతంత్ర్యముచే శబ్దసాధుత్వమును ఇచ్ఛయించి చెప్పుటచే మహాభాష్య మయ్యెను. ఈభాష్యవాక్యము లతిగంభీరములు "మహారాజ్యం వా పాలయేత్-మహాభాష్యం వా పాఠయేత్" అని లోకోక్తి యేతద్గాంభీర్యమును జాటుచున్నది. అనఁగా "మహారాజ్యము నైనఁ బాలించవలె, మహాభాష్యము నైనఁ గఱప వలె" నని దీనిభావము-ఈగ్రంథమును పాఠము చెప్పునుపాధ్యాయునకు రాజ్యమేలునంత యానందము గలుగును. ఇందులో 'చంద్రగుప్తసభ' 'పుష్యమిత్రసభ' (౧-౧-౬౮) 'పుష్యమిత్రో యజతే' (౩-౨-౧౨౩) 'అరుణద్యవనస్సాకేతం' (౩-౨-౫) "అరుణద్యవనో మాధ్యమికాన్" (౫-౨-౩) అని క్రీ॥ పూ॥ ౧౫౦వ సంవత్సరమున 'మినాండరు' అను గ్రీకుదేశీయుఁ డయోధ్యపై దండెత్తినవిషయముఁ జెప్పుటచే పుష్యమిత్రచంద్రగుప్తరాజ్యసమకాలముననో తదనంతరముననో పతంజలి మహాభాష్యమును రచియించె నని చెప్ప వచ్చును. కలి ౨౯౦౦లో పుష్యమిత్రరాజ్యము క్రీ॥ పూ॥ ౩౧౬ అని విమర్శకులు నిర్ణయించినారు. క్రీ॥ పూ॥ తొలిశతాబ్దిలో అభిమన్యుఁ డను నొక రాజు కాశ్మీరమును పాలించెను. ఆకాలమునఁ జంద్రాచార్యులు మున్నగువారలు మహాభాష్యసంప్రదాయమును వృద్ధిపఱచినా రని చరిత్రకారులు చెప్పుచున్నారు. దానిచే క్రీ॥ శ॥ ౨వశతాబ్దిలో పతంజలి యుం

యుండు నని చెప్పుదురు. కొందఱు "జీవికార్థే పణే" అనుసూత్రములో "మౌర్యైర్హిరణ్యార్థిభి రర్చాః ప్రకల్పితాః: తాసు న స్యాద్యా స్త్వేతా స్సంప్రతి పూజార్థాః తాసు స భవిష్యతి" ఇచట నాగేశభట్టు ప్రతిమాశిల్పము గల్గినమౌర్యులు అర్చలను గల్పించినా రనెను. మౌర్యులను పతంజలి కీర్తించుటచే మౌర్యులకు మూలపురుషుఁ డగుచంద్రగుప్తునికంటె తర్వాతి వాఁడు పతంజలి యని తోఁచెడిని. పతంజలి ఆదిశేషావతార మనుటలో నైతిహ్య మొకటి గలదు. ఆదిశేషుఁ డనంతశయనములో విష్ణుమూర్తి నిద్రింపఁగా నాతనిని మోయ లేక పోఁగా గరుడుఁడు భరించెను. అపుడు విష్ణువు మేల్కొని "నేను చిదంబరక్షేత్రమున మహానటనృత్యమును దర్శించి యానందాంబుధినిమగ్నతచే శ్వాసనిరోధము గలిగి యుండఁగా శరీరమునకు గౌరవము గల్గెను. పాణినిసూత్ర, కాత్యాయనవార్త్తికములకు నీకు నా[illegible]ముగా నీశ్వరుఁడు నిర్దేశించెను. శేషాంశచే నవతరించి మహాభాష్యమును రచియింపు మనఁగా నట్లే రచియించెను. సూత్రవార్త్తికములను పాణినిశిష్యుఁడు వ్యాఘ్రభూతి కాత్యాయనశిష్యుఁడు శ్వోభూతియు వ్యాఖ్యానము చేయుచుండిరి. అపుడు వర్షోపాధ్యాయశిష్యుఁడు నందినీకరంబతనయుఁడు పాణిని మేనత్తకుమారుఁ డగువ్యాడి 'సంగ్రహ' మనుగ్రంథమును లక్షణశ్లోకములతో వ్రాసెను. ఇది పాణినిసూత్రవ్యాఖ్యానము. "శోభనా ఖలు దాక్షాయణస్య సంగ్రహ స్యకృతిః" అని "ఉభయప్రాప్తౌ కర్మణి" (౨-౩-౬౬) అనుసూత్రభాష్యములోఁ పతంజలి చెప్పెను. ఈగ్రంథము నాగేశాదులకే లభింప లేదు. వ్యాడిగ్రంథములు:—(౧) చైత్రకుటీ (౨) దశగణకారికా (౩) ప్రయోగవివేకము (౪) విధిసంగ్రహము (౫) ప్రాకృతప్రకాశము.

కుణ్యాదులు వృత్తిగ్రంథములు వ్రాసిరి. ఆదిశేషుడు పాజ్ఞపుత్రునికై తపస్సు చేయుఁగోరి యర్ఘ్య మిచ్చునపుఁడు సూర్యప్రేరణచే నర్ఘ్యజలమునఁ బ్రవేశింప నర్ఘ్యమును వదలి తాపసాకృతినున్న శేషుని గోణిక

'కో ర్భవాన్," అని యడుగ 'సర్పో ఒహం, అని శేషుఁ డనఁగా 'శేషః కుత్ర గతః' అని గోణిక యనఁగా 'దురాత్మనా త్వయా ఉపహృతః" అని శేషుఁ డనెను. పాణినియో యితరులో యర్ఘ్యము విడుచునపుడు ఈసమాచారము జరిగిన దని కొంద అనిరి. 'పతంజలి' యనగా 'అంజలివలనఁ బడిన వాఁ" డని యర్థము, మఱియు(పతంతః అంజలయః యస్మిన్ సః పతంజలిః) అనువ్యుత్పత్తిచేతను నర్థాంతరము గూడ సిద్ధించును. అనంతర మీశ్వరోపాసన చేయఁగాఁ బ్రత్యక్షముగా నీశ్వరుఁడు వచ్చి యతనికి భాష్యనిర్మాణపాటవ మొసంగఁగా నతఁడు చిదంబరస కేశ్వరనృత్యమును రక్షించి సంతుష్టుఁడు కాఁగా భాష్యము వ్రాసి స్వస్థానము చేరు మనినఁ బతంజలి వ్యాఘ్రపాదుఁ డనుఋషియు న కేశప్రతి కృతి నచట వ్రాసిరి. ఇపుడు కూడ న్యాప్రతికృతిని జూచి జను లానందించెదరు. వ్యాకరణజీర్ణావస్థను జూచి సహింపక పతంజలి,

"య ద్విస్మృత మదృష్టం వా సూత్రకారేణ త త్స్ఫుటమ్.
వాక్యకారో బ్రవీ త్యేవ తే నాదృష్టం చ భాష్యకృత్"

పాణిన్యదృష్టాద్యర్థములను బోధించుమహాభాష్యమును రచించెను. సహస్రసంఖ్యాతితులకుఁ బ్రవచనము సేయునపుడు యవనికాంతర్గతుఁడై "నన్ను దర్శింపఁ గూడ" దని నియమించి 3౨ దినములు 3౨ ఆహ్నికములు సహస్రఫణామండలములోఁ జెప్పఁగా 33 వదినమున శిష్యదౌర్భాగ్యమున 'కృ దతిఙ్' (3-౧-౯౩) అనుసూత్రభాష్యప్రవచనాంతమున నొకఁడే యనేకశిష్యుల కనేకముఖముల బోధించుట యాశ్చర్య మని మొంచి పీఠ్యప్రభావముఁ జూచెద మని తెర దీయఁగా ఫణావిషజ్వాలలచే నచటివారలు దగ్ధులు కాఁగాఁ బింతిల్లు చున్న మహాభాష్యకారుల కొకశిష్యుఁడు పాఠమునుండి వెడలినవాఁడు చూచి భీతిల్లి నేను మూత్రోత్సర్జనమునకుఁ

బోవఁగా నీస్థితి సంభవించె ననశాంతిపాఠములో భాష్యము నారంభించి శాంతిపాఠము లే కుండ లేచిననీవు బ్రహ్మరాక్షసుఁడవు గ మ్మని శపించిన పతంజలిని శిష్యుఁడు ప్రార్థింపఁగా "పచధాతువుపై 'క్త' ప్రత్యయము చేర్చిన రూపమును జెప్పినవారికి భాష్యపాఠము చెప్పుము భాష్యము నీకు స్ఫురించును శాపవిముక్తుఁడ వగుదు"వని పతంజలి తిరోహితుఁడు కాఁగా శిష్యుఁడు వటవృక్షముపైఁ గూర్చొని "పచధాతోః క్తే కిం రూపం?" అని విచారింపఁగాఁ బథికులలో నొకఁడు 'పక్వ' మనఁగా నతనికి భాష్యము గఱపెద ననెను. అతఁడు చంద్రగుప్తుఁడు. వానియోగ్యతను బట్టి భాష్యముఁ జెప్పెను. ౧౭౧౩ సూత్రములే భాష్యమున వ్యాఖ్యాతములు- వటపత్రములపైన వ్రాసికొని పుస్తకమును దనకడ నుంచుకొని గ్రోవలో నిద్రించు చుండఁగా మేక మావటపత్రములను భక్షింపఁగా హాహాకార మొనర్చుచు వానిని దానినోటినుండి లాగెను. ఆసమయమున నొకకుమారిక చూచి నవనీతము నొసంగి 'నన్ను వరింపు' మని నాకు ఋషులు చెప్పిరి కనుక 'వరించెద' ననఁగా నాతఁడు."నాలుగు వర్ణములకన్యకలను గ్రమముగ వరించినపిదప నిన్ను వరించెద" నని ముగ్గురిని వరించి యీకన్యను వరించెను. చంద్రగుప్తుఁడు భాష్యమును శిష్యులకు బోధించుచు నపాటవస్థలమున (O) కుండలనాచిహ్నమును సూచించెను. ఈసంగతి శ్రీహర్షకవి నైషధీయచరితకావ్యము నందు "ఫణిభాషితభాష్యఫక్కికా విషమా కుండలనా మవాపితా" అని స-౨-శ్లో-౯౫లో వ్రాసెను. (O) ఈచిహ్నమున 'అజభక్ష' మని సూచించెను. క్రమముగ నలుగురియందు "వరరుచి, విక్రమార్క, భట్టి, భర్తృహరి" యనునలుగురఁ గుమారులఁ గాంచెను. వీరికి విద్యలఁ గఱపి చంద్రగుప్తుఁడు శ్రీశంకరభగవత్పాదులగురువు లగు(శ్రీగోవిందయోగీంద్రు) లని ప్రసిద్ధిఁ గాంచెను. ఇట్టియొక కథ వైయాకరణులవ్యాప్తిలో నున్నది. భర్తృహరి భాష్యమునకు 'సేతు' వనుపేరితో నొక వ్యాఖ్యను వ్రాసెను. దానినాధా

రముగాఁ జేసికొని కైయటుఁడు 'భాష్యప్రదీప' మనువ్యాఖ్య భాష్యమునకు వ్రాసెను. హరివ్యాఖ్యాన మిపుడు దుర్లభము. సపాదలక్షశ్లోకములతో 'వాక్యపదీయ' మనుపేర భాష్యసిద్ధాంతములను హరి నిరూపించెను ఆగ్రంథమను ష్టుప్ఛందోమయము. మూఁడు కాండములుగా వాక్య-పద, బ్రహ్మరూపముగ లుగా విభజించి స్ఫోటాత్మకవాక్యమే పారమార్థికము. వాక్యపదములు కల్పితములు గాన 'వాక్యపదీయ' మని పేరిడెను. అది సమగ్రగ్రంథము లేదు. దానికి హరి స్వయమే 'వివృతి' యనువ్యాఖ్య వ్రాసెను. "హేలారాజపుంజరాజులు" వ్యాఖ్య వ్రాసిరి.

"అహో భాష్య మహో భాష్య మహో నయ మహో వయం,
మా మదృష్ట్వా గత స్స్వర్గ మకృతార్థః పతంజలిః"

గుర్వాధిక్షేపముచే నప్పటిసంతతులు వాక్యపదీయమును [illegible]రనాడులయందు నుపయోగింప లేదు భర్తృహరి నీతిశృంగారవైరాగ్యాత్మక మగు శతకత్రయమును వ్రాసెను. ఇతఁడు క్రీ॥ శ॥ ౬౫౦ లో మృతుఁ డయ్యె నని బౌద్ధగ్రంథములవలనఁ దెల్పబడుచున్నది.

మహాభాష్యవ్యాఖ్యానములు	తత్కర్తలు.
౧ శబ్దబృహతీ.	×
౨ మహాభాష్యప్రదీపము	కైయటుఁడు.
౩ ప్రకాశము	నారాయణశేషుఁడు.
౪ సూక్తిరత్నాకరము..	(కృష్ణాత్మజుఁడు.)
౫ నృసింహుఁడు(జీవదేవాత్మజుఁడు.)	
౬ మహాభాష్యాదర్శము	లక్ష్మణుఁడు (మురారిసూనుఁడు.)
౭ మహాభాష్యసిద్ధాంతరత్నప్రకాశము	సదాశివుఁడు.

౮ మహాభాష్యప్రదీపము — భర్తృహరి
౯ మహాభాష్యదీపిక — ,,

పతంజలి యోగశాస్త్రమున సూత్రగ్రంథమును నాల్గు పాదములలో; వైద్యశాస్త్రమున వార్తికగ్రంథమునున్ను వ్రాసెను. వైద్యమున చరకగ్రంథమును. వీరే రచించినా రని కొందఱియభిప్రాయము.

"యోగేన చిత్తస్య,పదేన వాచాం, మలం శరీరస్య చ వైద్యకేన,
యో ఽపాకరో త్తం ప్రవరం మునీనాం పతంజలిం ప్రాంజలి
రానతో ఽస్మి"

యోగమును వ్రాసినపతంజలి, వ్యాకరణరచయిత యగుపతంజలి భిన్ను లని కొంద అందురు. "గోణికాపుత్రః పారదారికం, గోనర్దీయో భార్యాధికారం, కుచుమార ఔపనిషదకం," అని వాత్స్యాయనుఁడు తన కామసూత్రములలో గోనర్దీయ, గోణికాపుత్రులను వేఱుగా గ్రహించుటచే "గోనర్దీయః పతంజలిః" అనుశ్లోకపాదముచే గోనర్దీయునకు భాష్యకర్తృత్వ మున్నను గోణికాపుత్రునకు లే దని తేటపడుచున్నది. "ఏతేన యోగః ప్రత్యుక్తః" (౨-౧-౩) అనుబ్రహ్మసూత్రముచే వ్యాసమహర్షి ఖండించెను. "పారాశర్యశిలాలిభ్యాం భిక్షునటసూత్రయోః" (౪-౩-౧౧౦) అనుసూత్రముచే పాణిని పారాశర్యసూత్రములను భిక్షుసూత్రము లనెను. వ్యాససూత్రములు పాణినిప్రాగ్భవములు. పతంజలి యోగసూత్రప్రవర్తకుఁడే కాని తత్కర్త కాఁడు అని కొందఱిమతము. భాష్యములో "వరతను! సంప్రవదంతి కుక్కుటాః" అనుజానకీహరణశ్లోకపాదమును భాష్యకారు లుదహరించుటచే కుమారదాసునికంటె భాష్యకారుఁ డర్వాచీనుఁ డని తేలినది.

"జానకీహరణం కర్తుం రఘువంశే స్థితే సతి,
కవిః కుమారదాస శ్చ రావణ శ్చ యది క్షమః"

అని యుండుటచేఁ గుమారదాసుఁడు రఘువంశకర్త యగుకాళిదాసునికంటె నర్వాచీనుఁ డని తేఁటపడుచున్నది.

"ఉదగా త్కృతకాలాపం ప్రత్యస్థా త్కృతకౌథుమం,"

అని, రావణార్జునీయ కావ్యాంశములో "అనువాదే చరణానాం" (౨-౪-3) అనుసూత్రము నుదాహరించుటచే భూమకకలితర్వాతి వాఁడు పతంజలి యని యూహింపఁ బడుచున్నది.

శిష్టాగ్రణులు.

ఈవిషయమై భాష్యకారుఁడు సమస్యాపూర్తికై యుదాహరణఖండములు ప్రసిద్ధములే గ్రహించెను. అవి పూర్వోక్తగ్రన్థములు కావనిరి. యోగసూత్రభాష్యకర్త యొకఁడే. వ్యాసులు భిన్నులు-పాణినివ్యాసుఁడు వేఱు. యోగసూత్రభాష్యకర్త భిన్నుఁడు. పురాణేతిహాసకర్త వేఱు. వ్యాసుఁడు పురాణేతిహాసకర్తృత్వమును దనకుఁ జెప్పికొనినట్లు యోగసూత్రభాష్యకర్తృత్వమును జెప్పుకొన లేదు. కనుక వ్యాసభేదమే కాని పతంజలిభేదము లేదు. వాత్స్యాయనుఁ డొకరినే నామభేదముచే నిర్దేశించె నని చెప్పిరి. జయాదిత్యవామనులు 'కాశిక' యనుసూత్రవృత్తిగ్రంథమును రచించిరి. ౧, ౨, ౫, ౬, అధ్యాయములవృత్తి జయాదిత్యరచితము. ఇతరము వామనరచితము, కాశికావృత్తికి హరదత్తుఁడు క్రీ॥ శ॥ ౭వ శతాబ్దిలో 'పదమంజరి' యనువాఖ్య వ్రాసెను. మహాభాష్యవిషయము సంగృహీతము—

"అనధీతే మహాభాష్యే వ్యర్థా సా పదమంజరీ,
అధీతే ఽపి మహాభాష్యే వ్యర్థా సా పదమంజరీ"

లోకోక్తిన్యాసకారుఁడు 'జినేంద్రబుద్ధి' యనుజైనుఁడు కాశికకు 'పంజిక' యనువ్యాఖ్య వ్రాసెను. 'న్యాసకారమతేన' అని భామహుఁడు పేర్కొనుటచే నాతనికన్న న్యాసకారుఁడు ప్రాచీనుఁ డని స్పష్టము. అతఁడు క్రొత్తన్యాసములను గల్పించుటచే 'న్యాసకారుఁ' డని పేర్కొనఁ బడెను. న్యాసవ్యాఖ్యానములు:—౧ చికిత్స. ౨ తత్త్వవిమర్శని. (ఉపమన్యుకృతము) ౩ న్యాసోద్ద్యోతము (మల్లినాథరచితము.)

కైయటుఁడు.

“కైయటో జైయటాత్మజః” అని యభియుక్తోక్తి ననుసరించి కైయటుఁడు జైయటపుత్రుఁడు. మహాభాష్యమునకుఁ బ్రదీప మను వ్యాఖ్యానము నితఁడు వ్రాసెను. అది ప్రౌఢము. వైయాకరణులు దానిని భాష్యతుల్యముగాఁ జూచెదరు. ఇతఁడు క్రీ॥ శ॥ దశమశతాబ్దివాఁడు. ఆనందవర్ధనదేవీశతకి వ్యాఖ్యానమును వ్రాసినకైయటుఁడు వేఱు. ఇతఁడు కాశ్మీరదేశీయుఁడు.

శరణదేవుఁడు.

ఇతఁడు 'దుర్ఘటవృత్తి' యనుగ్రంథమును వ్రాసెను. అపాణినీయము లగురూపముల నితఁడు సాధించెను. దుర్ఘటవృత్తిలో

“వాక్యా చ్ఛరణదేవస్య ఛాత్రావగ్రహపీడయా.
శ్రీసర్వరక్షి తే నైషా సంక్షిప్య ప్రతిసంస్కృతా”

అని యుండుటచే దుర్ఘటవృత్తికి సంగ్రహము సర్వరక్షితకృతమని స్ఫుటము. క్రీ॥ శ॥ ౧౧౭౨వ సంవత్సరమున నితఁ డీగ్రంథమును వ్రాసెను. 'మాధవీయధాతువృత్తి” యనుగ్రంథమును 'సాయణుఁడు' తనయుగ

జుఁ డగు 'మాయణుఁడు'' అనునతనియభిధానముచే వ్రాసెను.

దేవుఁడు.

ఇతఁడు క్రీ॥ శ॥ ౧౪వ శతాబ్దిలో 'దైవ' మనుగ్రంథమును వ్రాయఁగాఁ దద్వ్యాఖ్యను 'పురుషకార' మనుదానిని కృష్ణలీలాశుకుఁడు వ్రాసెను. పురుషకారములో క్షీరస్వామిని గీర్తించుటచే సప్తమశతాబ్దియందలి క్షీరస్వామికంటెఁ గృష్ణలీలాశుకుఁ డర్వాచీనుఁడగును. దేవుఁడు అష్టమశతాబ్దికంటెఁ బూర్వుఁడు. వ్యాకరణచరిత్రలోఁ గాలములు మూఁడు. ౧ ప్రాచీనము ౨ మధ్యమము ౩ నవీనము. కైయటువిప్రదీపాంతమువఱకుఁ బ్రాచీనకాలము. శరణదేవ, దేవ, సాయణులకాలము మధ్యమము. ఉజ్జ్వలదత్తుఁడు, ఉణాదివృత్తికారుఁడు, ఆఖ్యాతచంద్రికాకర్త భట్టమల్లుఁడు, పరిభాషావృత్తికారుఁడు సీరదేవుఁడు, మధ్యకాలికులు. ఉజ్జ్వలదత్తుఁ డాదిలో ననేక వైయాకరణులను గీర్తించెను.

"శ్రీమదుజ్జ్వలదత్తేన క్రియతే వృత్తి రుత్తమా,
వృత్తిన్యాస మనున్యాసం రక్షితం భాగవృత్తికం
భాష్యం ధాతుప్రదీపే చ తట్టీకాం వర్ణదేశనాం
ఉపాధ్యాయస్య సర్వస్వం సుభూతిం సోమనందినం
కళింగహట్టచంద్రాద్రీన్ సమీక్ష్యైవ కృతి ర్మయా"

అప్పటివైయాకరణులు వ్యాకరణమునందుఁ గొంతభాగమును దీసికొని వ్యాఖ్యానించిరి. అప్పయ్యదీక్షితులు కొన్ని వ్యాకరణశాస్త్రగ్రంథములను రచించెను, నవీనకాలికులు అష్టాధ్యాయీక్రమమును వదలి శబ్దరూపనిష్పత్త్యనుకూలముగా సూత్రములను గూర్చి వ్యాఖ్యానముఁ జేసిరి. ప్రక్రియాకౌముదీకారుఁ డగురామచంద్రుఁడు క్రీ॥ శ॥ ౧౫వ శతాబ్దిలోని

వాఁడు పై మార్గము ననుసరించినవారిలోఁ బ్రథముఁడు, అతనిని సిద్ధాంతకౌముదీకర్త యగుభట్టోజీదీక్షితుఁ డనుసరించెను. ఇందువలనఁ బ్రాచీనగ్రంథపఠనపాఠనములు లోపించెను. సిద్ధాంతకౌముదికి ప్రౌఢమనోరమ యనువ్యాఖ్యను స్వయముగా భట్టోజీదీక్షితుఁడే వ్రాసెను. ఇప్పుడు సిద్ధాంతకౌముదీవ్యాఖ్యాపరంపరయే సర్వపరిశ్రమలకు నాధారముగ నున్నది. జగన్నాథపండితగురు వగు శ్రీజ్ఞానేంద్రభిక్షువు తత్త్వబోధిని యనువ్యాఖ్యను సిద్ధాంతకౌముదికి వ్రాసెను. దీక్షితులు శబ్దకౌస్తుభ మనుగ్రంథమును సూత్రక్రమానుసారముగఁ గూడ వ్రాసెను. మఱియు ధర్మశాస్త్రగ్రంథములను వ్రాసెను. "శ్లిష్టం గురుద్రోహిణా" యని జగన్నాథపండితుఁ డీదీక్షితుని దూఱెను. భట్టోజీదీక్షితుఁడు తనగ్రంథముయొక్క ప్రసిద్ధికొఱకు గురువుగారిగ్రంథమును ధ్వంసముచేసినాఁ డని ప్రతీతి గలదు. హరిదీక్షితుఁడు ప్రౌఢమనోరమకు 'లఘుశబ్దరత్న' మనుటీక వ్రాసెను. ఈతనిపితృవ్యుఁడు 'కొండభట్టు' "౧ భూషణము ౨ భూషణసారము ౩ పదార్థదీపిక" యని మూఁడు గ్రంథములు వ్రాసెను. భట్టోజీదీక్షితుఁడు రంగోజీదీక్షితునిపుత్రుఁడు. ఇతఁడు క్రీ॥ శ॥ ౧౭వ శతాబ్దివాఁడు

సిద్ధాంతకౌముదీవ్యాఖ్యానములు.	తత్కర్తలు.
౧ ప్రౌఢమనోరమ.	భట్టోజీదీక్షితుఁడు.
౨ తత్త్వబోధిని	జ్ఞానేంద్రభిక్షువు.
౩ బాలమనోరమ	వాసుదేవదీక్షితుఁడు.
౪ ఫక్కికాప్రకాశము	ఇంద్రదత్తోపాధ్యాయుఁడు.
౫ దాధిమథి	శివదత్తదాధిమథుఁడు.
౬ మానసరంజని	వల్లభుఁడు.
౭ రత్నాకరము	రామకృష్ణుఁడు.

౮ రత్నార్ణవము కృష్ణమిశ్రుఁడు.
౯ లఘుశబ్దేందుశేఖరము నాగేశభట్టు.

నాగేశుఁడు.

ఇతఁడు వ్యాకరణశాస్త్రములో గొప్పగ్రంథములను వ్రాసెను. 'భాష్యప్రదీపోద్ద్యోత' మను పేరుతో కైయటునిప్రదీపమునకు వ్యాఖ్య వ్రాసెను. ఇతఁడు సతీశివగురుపుత్రుఁడు. హరిదీక్షితునకు శిష్యుఁడు. క్రీ॥ శ॥ ౧౭వ శతాబ్దిలోనివాఁడు నాగేశుఁడు. గంభీరవాక్కు గలమహాపండితుఁడు. ఈతనిలఘుశబ్దేందుశేఖరమునకుఁ టీకలు ౧ చంద్రకల (భైరవకృతము) ౨ సదాశివభట్టీయము ౩ శాంకరి ౪ విషమి ౫ కాశీపండిత వ్యాఖ్యలు—"పరిభాషేందుశేఖరము" అనునది స్వతంత్రగ్రంథము. ఇది వైయాకరణపరిభాషలకు వ్యాఖ్యారూపము. ఈగ్రంథమునకు వ్యాఖ్యలు ౧ వాక్యార్థచంద్రిక—(హరిశాస్త్రికృతము), ౨ భూతి, ౩ సర్వమంగళ ౪ విజయ, ౫ అంబ ౬ అస్థిమాల ౭ హైమవతి ౮ భైరవి ౯ విశ్వనాథభట్టీయము మున్నగునవి. నాగేశుఁడు పరిభాషేందుశేఖరము మాత్రము గాక ౧ లఘుమంజూష—౨ బృహన్మంజూష ౩ లఘుశబ్దేందుశేఖరము ౪ బృహచ్ఛబ్దేందుశేఖరము ౫ పరమార్థసారవివరణము. ౬ యోగసూత్రవృత్తి ౭ సప్తశతీటీక ౮ కావ్యప్రకాశోద్ద్యోతము ౯ ప్రాయశ్చిత్తేందుశేఖరము ౧౦ రసగంగాధరమర్మప్రకాశము ౧౧ వృత్తిసంగ్రహము మున్నగునవి గూడ వ్రాసెను. మఱియు లఘుశబ్దరత్న మనుగ్రంథమును వ్రాసి గురువున కర్పించెను అని ప్రసిద్ధి గలదు. లఘుశబ్దరత్నమునకు ౧ చిత్రప్రభ ౨ భావప్రకాశము ౩ భైరవి యను వ్యాఖ్యలు. ప్రౌఢమనోరమకు 'కుచమర్దని' యనువ్యాఖ్య జగన్నాథపండితుఁడు వ్రాసెను. 'కల్పలత' యని కూడ మఱియొక వ్యాఖ్యానము గలదు. సిద్ధాంతకౌముది బాలురకు దురవగాహ మని వరదరాజు "లఘుసిద్ధాంతకౌ

ముది, మధ్యకౌముది, సారకౌముది, గీర్వాణపదమంజరి" యను గ్రంథములను వ్రాసెను. విశ్వేశ్వరకృత మగు 'వ్యాకరణసిద్ధాంతసుధానిధి, చక్రపాణిదత్తకృత మగు 'మనోరమాఖండనము' మున్నగుగ్రంథములు ప్రచారములో లేవు.

వ్యాకరణశాస్త్రములోని ఉణాదులను వ్రాసినవాఁడు శాకటాయనుఁడు. ధాతుపాఠమున కర్థనిర్దేశమును జేసినవాఁడు భీమసేనుఁడు. ఉజ్జ్వలదత్త కీర్తించిన 'ధాతుప్రదీప' మనుగ్రంథమును 'మైత్రేయరక్షితుఁ' డనునాతఁడు ధాతుపాఠము ననుసరించి వ్రాసెను. 'సినాద' మనుగణపాఠము పాణినికృతము. "పాణినికృత మిట్టిది కాదు. ఇందులోఁ జాల ప్రక్షిప్తము" లున్న వని విమర్శకు లూహించు చున్నారు. 'వర్ధమానుఁడు' 'గణరత్నమహోదధిని' వ్రాసెను. "క్రీ॥ శ॥ ౧౧౪౦ కాలమున వ్రాయఁ బడినయీగణపాఠము పాణిన్యనుసారి కాదు. వ్యాకరణాంతరానుసారి" యని కొందఱయభిప్రాయము. 'ఫిట్' సూత్రములు శాంతనవాచార్యకృతములు—ఈవిధముగాఁ బాణినీయ వ్యాకరణచరితము సంగ్రహముగా వ్రాయఁ బడినది.

బహుశాఖమైనవ్యాకరణశాస్త్రము కల్పతరువు.

"ఏకః శబ్దః సమ్యగ్ జ్ఞాతః శాస్త్రాన్వితః సుష్ఠు ప్రయుక్తః స్వర్గేలోకే కామధుక్ భవతి" యని శ్రుతి. బాగుగాఁ దెలిసికొని ప్రకృతిప్రత్యయవిభాగయుక్తముగా సుష్ఠు ప్రయుక్త మైనయొక శబ్దము కామధేను వై మనయిష్టార్థమును సిద్ధింపఁ జేయు నని శ్రుతి చెప్పు చున్నది-సుశబ్దములనే వాడవలయును గాని యపశబ్దములను వ్యవహరింపఁ గూడ దని సిద్ధాంతము. వ్యవహరించినచో హాని గలుగు నని భాష్యకారులు వివరించిరి. ఇది పురాణప్రసిద్ధము. వేదాంగములలో వ్యాకరణము ముఖము

వంటిది. ఈవ్యాకరణశాస్త్రము సకలజగదంతర్యామి యై సచ్చిదానంద స్వరూప మగుస్ఫోటబ్రహ్మప్రతిపాదక మగుటచే సన్నిదర్శనములలో నిది మూర్ధన్యము.

శుభం భూయాత్.

ఓం నమః పాణినికాత్యాయనపతంజలిభ్యః-

ఓం నమ శ్శివాయ

శ్రీమాన్ శిరోమణి టి. కే. వి. ఎన్. సుదర్శనాచార్యులు గారు.

'గుంటూరు' మండలములోని 'శక్కుళ్లపాడు' అను అగ్రహారము వీరినివాసస్థలము. వీరు బాల్యమున స్వదేశమునసే సంస్కృతపంచకావ్యములు చదివి తిరుపతికి వచ్చి యచ్చట శ్రీ వేంకటేశ్వరసంస్కృతకళాశాలలోఁ బ్రవేశించి శాస్త్రాధ్యయన మారంభించిరి. అచట తర్కశిరోమణిపరీక్షయం దుత్తీర్ణులైనపిదప "శ్రీపెరుంబూదూరు" కళాశాలలో విశిష్టాద్వైతవేదాంతశిరోమణిపరీక్షకుఁ జదివి యందు విశిష్టముగ నుత్తీర్ణులైరి. అచటఁ జదువుచునే వేదాంతమునందుఁ జక్కఁగఁ విమర్శించి యొక విమర్శకవ్యాసమును (theses) గూడ వ్రాసిరి. దానిపేరు "ఉల్లాసకల్లోలిని". అతర్వాత సాహిత్యశిరోమణిపరీక్షయందును తెలుఁగువిద్వాన్‌పరీక్షయందును నుత్తీర్ణులైరి. ఈవిధముగ వీరు మద్రాసువిశ్వవిద్యాలయములో నాల్గు పరీక్షలయందుఁ గడతేఱినారు. మేల్కోటలో విశిష్టాద్వైతపరీక్షనిచ్చి యుత్తమబహుమానము నందినారు. జైనతర్కమునందుఁ బ్రత్యేకకృషి సల్పి యందు నిపుణులై 'మార్వారు' దేశమున నొకపాఠశాలలో జైనతర్కాధ్యాపకులుగ నుండి గొప్ప కీర్తిని సంపాదించినారు. వీరు సర్వదర్శనములసారమును గ్రోలినవారగుటచే "దర్శనసార్వభౌమ" యనుబిరుదమును గడించినారు. వీరియవస్సు 33 సంవత్సరములు. ఇపుడు మద్రాసు ప్రెసిడెన్సీకళాశాలలో 'ఆనర్సు' క్లాసులకు శాస్త్రాచార్యులుగ నున్నారు. ఇట్టివిద్వాంసులు శ్రీవనపర్తిప్రభుత్వముయొక్క యాహ్వానముపై విచ్చేసి పండితసభలో సర్వదర్శనసారమును గంభీరశైలిలో నుపన్యసించిరి. ఆయుపన్యాసనసారమునే వీరు వ్యాసరూపముగ వ్రాసి పంపినారు. వీరు తర్కవేదాంతమీమాంసాశాస్త్రపరీక్షకులుగ నుండి సభను జయప్రద మొనరించినారు.

ఓం

శ్రీనివాసపరబ్రహ్మణే నమః

సర్వదర్శనమతతత్త్వామృతము

ఆనంద మిందిరానందకంద మానందనందమ్,
వందే వందారుమందారం సర్వదర్శనమందిరమ్,
శ్రీశేషాద్రిశిఖావలాహకమణిం కారుణ్యవారాంనిధిమ్,
శ్రీవిద్యుల్లసితం సువర్ణకళికాసాంద్రేంద్రనీలద్యుతిమ్,
సంసారాతపశోషితార్తిహరణం భక్తాంకురప్రీణనమ్,
వందే వేంకటనాయకం భయహరం కల్యాణసంపత్ప్రదమ్.

ఆజానపావనం బగునీభరతఖండమున నాధ్యాత్మికతత్త్వవిచారప్రవణంబు లగుదర్శనమతశాస్త్రము లనేకములు విరాజిల్లు చున్నయవి. అనంతస్థిరఫలజిజ్ఞాసావిచారప్రవణంబు లగునీయాధ్యాత్మికతత్త్వజిజ్ఞాసావిచారంబులే మనభరతదేశమునకు ననితరసాధారణంబు లగునుజ్జ్వలమణులు. ఇతరదేశములయం దిప్పటికిని నీవిచారము ప్రాయికముగ నచర్చితమును, నపరిష్కృతమును, బాలభాషితానుకృతమును నై యున్నదో; యట్టి యాధ్యాత్మికవిచారమునే ప్రధానముగఁ దమతమశమదమతపస్సిద్ధిపరిపాకమునఁ బరావరతత్త్వముల సాక్షాత్కరించుకొని పరమకారుణికు లై "ఏక స్స్వాదు న భుంజీత" యనున్యాయము ననుసరించి మందమత్యనుగ్రహార్థము తమయనుభవసారాంశముల నుపదేశించినమహర్షులును, తత్కల్పు లగునాచార్యవర్యులును బ్రవర్తింపఁ జేసిరి. పరమార్థతత్త్వ, హిత, పురుషార్థబోధకంబు లగునిట్టిదర్శనము లనేకములు విలసిల్లు చున్న వని యందఱికిని విదితచర మై యున్నది.

దర్శన మనఁగా నెయ్యది?

మునుముందు 'దర్శన' మనఁగా నేమి యని పరిశీలింతము.(దృశ్య తే=జ్ఞాయతే, అనే నేతి దర్శనం) అనువ్యుత్పత్తిచే 'దర్శన' మనఁగా—"మన మవశ్యము తెలిసికొన వలసినవిషయములు దేనిచేఁ దెలిసికొనఁ బడునో; యట్టినిబంధము దర్శన" మని యర్థము సిద్ధించు చున్నది. మన కవశ్యము జ్ఞాతవ్య మగువిషయ మెయ్యది? సకలప్రాణులకు నెయ్యది యవశ్య మపేక్షణీయమో, దేనికై యీప్రపంచమునందుఁ బ్రాణులసకలప్రవృత్తులును జరుగుచున్నవో యదియే యవశ్యజ్ఞాతవ్యము. 'అది యెయ్యది?' యన— సుఖము, దుఃఖనివృత్తియును. సమస్తప్రాణిజాతము సుఖమునే కోరుచుఁ దత్ప్రాప్త్యర్థము ప్రయత్నించు చున్నది.

"నిరస్తాఖిలదుఃఖో ఽహ మనంతానందభా క్స్వరాట్
భవేయ మితి మోక్షార్థీ శ్రవణాదౌ ప్రవర్తతే"

అని యభియుక్తాగ్రేసరులు వాకొ్రచ్చి యున్నారు. కనుకనే సుఖమునకుఁ "బురుషార్థ" మని వ్యవహారము, (పురుషైః=పురుషులచే, అర్థ్యతే=ప్రార్థింపఁ బడుచున్నది) కనుకఁ బురుషార్థము. లోకమున "ధర్మము, అర్థము, కామము, మోక్షము" నని యీనాలుగు "పురుషార్థము" లని వ్యవహరింపఁ బడుచున్నవి. ఇచ్చటఁ గొంచెము విమర్శింతము. సుఖస్వరూపము లగు "కామమోక్షములు రెండే ప్రధానముగఁ బురుషార్థములు. "ఐహికము, అవద్యము, క్షణభంగురము" నగుసుఖము 'కామము.' "ఆముష్మికమును అనవద్యమును నిత్యమును" నగుసుఖము 'మోక్షము.' అయిననో "ధర్మార్థములు" పురుషార్థములు కావా? యని యందురేని, అవి పురుషార్థము లగు 'కామమోక్షముల' కంతరంగసాధనము లగుటచేఁ

బురుషార్థము లని వ్యవహరింపఁ బడుచున్నవి. అందుఁ 'గామము' నకు సాధనము 'అర్థము' 'మోక్షము' నకు 'ధర్మము' కాఁగా ముఖ్యముగ నిదంప్రథమముగ నవశ్యజ్ఞాతవ్య మగుపురుషార్థము సుఖము దుఃఖనివృత్తియు నని సిద్ధించినది.

మఱియు నాపురుషార్థముఁ బొందుటకు సాధన మెయ్యది? ఆపురుషార్థము పొందువాఁ డెవ్వఁడు? అనియు నవశ్యము తెలిసికొన వలసి యున్నది. ఈమూఁడు పదార్థములను "తత్త్వ, హిత, పురుషార్థము" లని యందురు. ఇట్లే యా "పురుషార్థప్రాప్తి" యన నెయ్యది? దానికి విరోధు లెవ్వి? యనియు నవశ్యము తెలిసికొన వలసి యున్నది. కాఁగా మన కవశ్యజ్ఞాతవ్యము 'అర్థపంచక' మని సిద్ధించు చున్నది. ఇట్టి 'అర్థపంచక' విజ్ఞానసంపాదకము 'దర్శనము' అని నిర్ణీతము. ఈనిర్వచనము హారీతసంహితయందు తులాధారజాబాలిసంవాదమున నిరూపింపఁ బడినది.

'ప్రాప్యస్య బ్రహ్మణో రూపం' ప్రాప్తుశ్చ ప్రత్యగాత్మనః,
ప్రాప్త్యుపాయం, ఫలప్రాప్తిం, తథా ప్రాప్తివిరోధి చ,
వదంతి సకలా వేదాః సేతిహాసపురాణకాః,
మునయశ్చ మహాత్మానః వేదవేదాంతపారగాః, అని

ఇట్టిఅర్థపంచకవిజ్ఞానసంపాదక మగుదర్శనతల్లజము అనాదినిధనమును, నిత్యనిర్దుష్టము నగువేదబ్రహ్మమే. వేద మనఁగా-(వేదయతీతి వేదః) అనువ్యుత్పత్తిచేఁ బ్రత్యక్షాదిప్రమాణాగోచరము లగుతత్త్వహితపురుషార్థములను యథావస్థితముగ నిరూపించుశాస్త్రము.

'ప్రత్యక్షే ణానుమిత్యా వా య స్తూపాయో న బుద్ధ్యతే
ఏతం విదంతి వేదేన తస్మా ద్వేదస్య వేదతా.

అని యభియుక్తాగ్రేసరులు నిర్వచించి యున్నారు కనుక ముఖ్యమగుదర్శనము వేదమే. వేదమునందుఁ గొన్ని వాక్యములు "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" ఇత్యాదులు ప్రాప్యస్వరూపమును, కొన్ని వాక్యములు "తరతి శోక మాత్మవిత్" ఇత్యాదులు ప్రాపకస్వరూపమును, కొన్ని వాక్యములు "అజో నిత్యః శాశ్వతః" ఇత్యాదులు ప్రాప్తృస్వరూపమును, మఱికొన్ని "నిరంజనః పరమం సామ్య ముపైతి" ఇత్యాదులు ప్రాప్తిస్వరూపమును, కొన్ని "నావిరతో దుశ్చరితా న్నాశాంతో నాసమాహితః" ఇత్యాదులు తద్విరోధిస్వరూపమును నిరూపించి యున్నవి. అందుచే వేదము దర్శనమూర్ధన్య మనుటలో సందియము లేదు కనుకనే భగవద్బాదరాయణులు "దర్శనా త్స్మృతే శ్చ" ఇత్యాదిసూత్రములయందు వేదము 'దర్శన' మనియే వ్యవహరించి యున్నారు.

వేదాంతములయందును "సమానే వృక్షే పురుషో నిమగ్నో ఽనీశయా శోచతి ముహ్యమానః; జుష్టం యదా పశ్య త్యన్య మీశం అస్య మహిమాన మితి వీతశోకః" ఇత్యాదులయందు సంగ్రహముగను విస్తరముగను, నీయర్థపంచకము నిరూపింపఁ బడి యున్నది. చూడుఁడు—పైనుదాహరించిన వాక్యమునందు, అర్థపంచకజ్ఞాన మిమిడి యున్నది. అదియె ట్లన—"అన్య మీశం" అని ప్రాప్య మగుపరబ్రహ్మస్వరూపమును, "పురుషః" అని ప్రాప్తి యగుప్రత్యగాత్మస్వరూపమును, "పశ్యతి" అని యుపాయస్వరూపమును, "వీతశోకః" అని ఫలస్వరూపమును "వృక్షే నిమగ్నః" అని విరోధిస్వరూపమును, సంగ్రహముగ నిర్దేశించి యున్నారు.

భగవదనుభవపరీవాహరూపంబుగ భగవద్దివ్యసూరులముఖమున నావిర్భవించిన(శ్రీ)మద్ద్రావిడామ్నాయమున్ను (దివ్యప్రబంధము) ఈయర్థపంచకమును సులభముగను మవ్యక్తముగను నిరూపించి యున్నది. అందు

సహస్రగాథాప్రబంధము (తిరువాయ్‌మొఴి) నందు

"(౧) ఉయర్వ్వ (౨) తిణ్ణణ్వీడు (3) అణైవదరవణమేల్ (౪) ఒన్ఱుం దేవు" అనునీనాల్గుదశకములయందుఁ బ్రాప్యస్వరూపము;

"(౧) పయిలుం (౨) ఏరాళుం (3) కణ్ణాళ్ (౪) కరుమాణిక్కం" అను నాల్గుదశకములయందుఁ బ్రాప్తృస్వరూపము;

"(౧) నోత్తనోంబు (౨) ఆరావముదు (3) మానేయ్‌నోక్కు (౪) పిరంద వారుం" అనునాల్గుదశకములయందుఁ బ్రాప్త్యుపాయస్వరూపము;

"(౧) ఎమ్మావీడు (౨) ఒడివిల్‌కాలం (3) నెకుమారుక్క (౪) వేయ్‌మరు" అనునాల్గుదశకములయందు ఫలప్రాప్తిస్వరూపము;

"(౧) వీడుమిన్ముత్తముం (౨) శోన్నాల్‌విరోధం (3) ఒకనాయకం (౪) కొండపెండీర్" ఈనాల్గుదశకములయందు విరోధిస్వరూపమున్ను వర్ణింపఁ బడి యున్నది. కనుక నదియు దర్శనమే యగును.

వే యేల? శ్రుతిస్మృతిపురాణము లన్నియు నీయర్థపంచకవిజ్ఞానమునే నిరూపించు చున్నవి. సకలరహస్యములయందును నిఖిలమంత్రములయందును గూడ నీయర్థపంచకమే ప్రధానప్రమేయము. సకలవేదముల యాద్యంతములయందుఁ బ్రణవ ముచ్చరింపఁ బడు చున్నది. ప్రణవము (అ-ఉ-మ) అనునక్షరత్రయసంయోగమునఁ గలిగినఓంకారము. మూఁడు వేదముల (ఋ గ్యజు స్సామములు) నుండుమూ డక్షరములు సారతమములును బ్రకృతిభూతములును నుద్ధరింపఁ బడినవి. మూఁడు భాండములయందుండుదధిని మథించి నవనీతముఁ దీయురీతి మూఁడు వేదములనుండి మూ డక్షరములు నుద్ధరింపఁ బడి యందుండి బ్రహ్మస్వరూపము నిరూపింపఁ బడినది కావునఁ బ్రణవము సకలవేదసారము. ఈయర్థమును మహానారాయ

ణోపనిషత్తు తెలుపు చున్నది.

ప్రణవమునకును నర్థపంచమే ప్రతిపాద్యాంశము. (అ) అనునది లుప్తచతుర్థీవిభక్తిక మగుశబ్దము:అకారమునకు (శ్రీ)మన్నారాయణుఁడని యర్థమును మహాభాష్యకారాదులు నిర్వచించి యున్నారు. కావున అకారమునకుఁ బ్రాప్యస్వరూపము దానిపై లోపించినచతుర్థీవిభక్తికి భగవత్ప్రాప్తిరూప మగుమోక్ష మని యర్థము. కాఁగాఁ జతుర్థిచే నుపాయస్వరూపము మకారమునకు జీవుఁ డని యర్థము. అందుచే మకారముచేఁ బ్రాప్తృస్వరూపము, ఉకారమునకు "ననన్యార్హసంబంధ" మని యర్థ మగుటచే ఉకారముచే విరోధియుఁ, దన్నివృత్తియుఁ, బ్రాప్తియును నిరూపింపఁ బడినవి. నిత్యనిర్దుష్టం బగువేదశాస్త్రమునకునెట్లు దర్శనవ్యపదేశము యుక్తమో యటులనే వేదాంగములకును వేదార్థనిర్ణాయకము లగుశాస్త్రనిబంధములకును దర్శనవ్యపదేశము యుక్తమే. కాఁగా నిట్టి యర్థపంచకస్వరూపము నెయ్యది బాగుగ నిరూపించు చున్నదో యది 'దర్శన' మని సిద్ధాంతము.

మత మనఁగా నేమి?

(మన్యతే ఇతి మతమ్) అనువ్యుత్పత్తిచే మత మనఁగా—నభిమతము—అభిప్రాయము, అని యర్థము. ఎవరియభిమత మనఁగా? "దర్శన ప్రవర్తకు లగుమహామహులయభిప్రాయము." అని సిద్ధించు చున్నది. మహాత్ములు తమతమశమదమతపశ్శౌచాదులచే నిర్మలీకృతమనస్కులై పరావరతత్త్వముల సాక్షాత్కరించుకొని శ్రావకులయనుగ్రహార్థము స్వానుభవముల నుపదేశించిరి. ఆయుపదేశములే మతములు.అతిగహన మగువేద దర్శనము మందమతులకు దుర్గ్రాహ మగుటచేఁ బరిపూర్ణు లగుమహర్షిపుంగవులను, దత్కల్పులను, దదర్థమును విశదపఱచుటకై భగవంతుఁడు విని

యోగించెను. ఆమహాత్ములును సర్వేశ్వరునినియోగమును శిరసా వహించి తత్తద్దేశకాలపాత్రముల నాలోచించి శ్రోతృపురుషబుద్ధిరుచ్యాద్యనుగుణముగ స్వాభిమతముల యథాసాక్షాత్కృతముగఁ బ్రథమమునఁ దా మనుష్ఠించి చూపి

"యద్య దాచరతి శ్రేష్ఠః త త్త దే వేతరో జనః
స య త్ప్రమాణం కురుతే లోక స్త దనువర్తతే"

అనురీతిగా నితరులను గూడఁ దమబోధనానుష్ఠానములచే ననుష్ఠింపఁ జేసిరి. వీరియభిమతములును (మతములును) తత్త్వ, హిత, పురుషార్థబోధకము లగుటచే దర్శనము లనియే పేరుప్రసిద్ధులఁ గాంచినవి. అందు వైదికదర్శనము లాయాప్రతిపాద్యవిషయము ననుసరించి, 'తర్కదర్శన' మనియు, 'సాంఖ్యదర్శన' మనియు, 'మీమాంసాదర్శన' మనియు నీరీతి వ్యవహరింపఁ బడు చున్నవి. వైదికేతరదర్శనములు "బౌద్ధదర్శనము జైనదర్శనము" అని యీరీతిగఁ దత్తన్మతప్రవర్తకమహాశయులపేరఁ బ్రసిద్ధిఁ గాంచినవి.

ఇచ్చట నివి గుర్తెఱుంగఁ దగినవి.

జ్ఞానము, అనుష్ఠానము, అనురెండును మోక్షసాధనములు. అందు జ్ఞానప్రధాన మైనది 'దర్శనము'; అనుష్ఠానప్రధాన మైనది 'మతము' దర్శనమున ననుష్ఠానము, మతమున విజ్ఞానము నిమిడియున్నను "ప్రాధాన్యేన వ్యవహారా భవంతి" అనున్యాయము ననుసరించి యిట్లు వ్యవహరింపఁ బడు చున్న వని చెప్పుట సత్యదూరము కా నేరదు. ఆంగ్లభాషయందు దర్శనమును philosophy. (ఫిలాసఫీ) అనియు, మతమును religion (రిలిజన్) అనియు వ్యవహరించుటయు దీని కనుగుణమే

వే యీ కొంతవిషయము చర్చింప వలసి యున్నది.

ఆస్తికమత మనఁగా నేమి? నాస్తికమత మనఁగా నేమి?

ఈమతములు ఆస్తికము లనియు నాస్తికము లనియు రెండు విధములుగ వ్యవహరింపఁ బడు చున్నవి. ఇచ్చట "య ద స్తీతి కథయతి త న్మత మాస్తికమ్" అనువ్యుత్పత్తిచే నేమతము 'ఉన్నది' అని చెప్పు చున్నదో యది 'ఆస్తిక' మని సిద్ధించు చున్నది. లేక "అస్తి దిష్టమ్ (వేదః, సర్వేశ్వరో వా) ఇతి మతి ర్యస్య స ఆస్తికః (అస్తి నాస్తి దిష్టం మతిః పా=సూ=౪-౪-౬౬ అనుపాణినీయసూత్రముచే ఠక్ ప్రత్యయము) తన్మత మాస్తిక" మనియు వ్యుత్పత్తి చెప్ప వచ్చును. ఇట్లే ఏమతము "నాస్తి" (లేదు) అని చెప్పు చున్నదో యని 'నాస్తిక' మనియు నేర్పడు చున్నది. "ఉన్నది. లేదు" అనుట నవలంబించుకొని మతముల కిట్టివ్యవహారము గలిగి యున్నందున, "ఉన్నది, లేదు" అనువిధినిషేధంబులకు గోచరం బగువస్తువు లున్న వనిసను లే వనిసను నంత బాధ లేనందున నంతటివైరుధ్యము నభినివేశమును గలుగదు. అందుచే నట్టివివాదాస్పద మగు వస్తువు మిక్కిలి ప్రధాన మై యుండ వలయు నని తేలు చున్నది.

అట్టిప్రధాన మగువస్తు వెయ్యది?

ప్రపంచమునందుఁ 'ప్రమాణ' మనియుఁ 'ప్రమేయ' మనియు రెండు పదార్థము లున్నవి. ప్రమాజనకము ప్రమాణము; ప్రమావిషయము ప్రమేయము. 'ప్రమ' యనఁగా యథార్థజ్ఞానము. కాఁగా యథావస్థితస్వరూపబోధకము ప్రమాణము. అట్టిప్రమాణమువలనఁ దెలియఁ బడు చున్నది ప్రమేయ మని నిర్గళితార్థము.

ప్రమాణములు.

౧ ప్రత్యక్షము ౨ అనుమానము ౩ ఉపమానము ౪ శబ్దము ౫ అర్థాపత్తి ౬ అనుపలబ్ధి; ఇవి మొదలుగా ననేకములు ప్రమాణములు ప్రసిద్ధము లై యున్నవి. అందఱును తమతమప్రమేయముల నిరూపించుట కనుగుణముగాఁ బ్రమాణనిర్వచనమును విభాగములను దదంగీకారతిరస్కారములను బ్రతిపాదించు చున్నారు.

ప్రత్యక్ష మొకటి మాత్రము ప్రమాణ మని చార్వాకులు;—ప్రత్యక్షానుమానములు రెండును బ్రమాణము లని బౌద్ధులు=వైశేషికులు;—ప్రత్యక్షానుమానాగమములు మూడు ప్రమాణము లని జైనులు=విశిష్టాద్వైతులు=ద్వైతులు; ప్రత్యక్షానుమానోపమానశబ్దములు నాల్గు ప్రమాణము లని నైయాయికులు; ప్రత్యక్షానుమానోపమానాగమార్థాపత్త్యనుపలబ్ధులు ఆఱు ప్రమాణము లని మీమాంసకులు=అద్వైతులు; సంభవైతిహ్యములు అన్యప్రమాణములను గూడఁ బైవానిలోఁ జేర్చి వెరసి యెనిమిది ప్రమాణము లని పౌరాణికులును నిరూపించు చున్నారు.

ఇందుఁ బ్రత్యక్షాదిప్రమాణములు సంకుచితశక్తియుక్తములు. నిత్యనిర్దుష్ట మగుటచే వేదము సకలలౌకికాలౌకికవిషయముల యథావస్థితముగఁ బ్రతిపాదించుచుఁ దత్త్వ, హిత, పురుషార్థములవిజ్ఞానమును గరతలామలకము చేయు చున్నది. కనుక వేదము సకలప్రమాణమూర్ధన్యము.

ఇట్టి ప్రమేయములు:—ఆత్మానాత్మప్రభేదముచే నిరుతెఱంగులై యున్నవి. ఆత్మానాత్మవస్తువులలో నాత్మవస్తు వభ్యర్హితతరము. ఏల ననఁగా 'ఆప్నోతీత్యాత్మా' అనువ్యుత్పత్తిచే సకలవస్తువులను దన సుఖానుభూతికై యుపయోగించుకొనువాఁడు 'ఆత్మ' యని సిద్ధించు చు

న్నది. కనుక నాత్మార్థమే సకలవస్తువులు నున్నందువలన నాత్మయే ప్రధానతమ మైనవస్తువు. ఈయాత్మ దేహేంద్రియమనఃప్రాణబుద్ధులకంటె వేఱైనదియు, నిత్యమును, నిరవద్యమును, స్వయంప్రకాశమును నై యున్నది. ఆత్మవస్తువు 'జీవాత్మ' 'పరమాత్మ' యని రెండు విధములు. జీవాత్మకన్న ను బరమాత్మవస్తువు ప్రధానము. ఇతరపదార్థము లన్నియు నాత్మవస్తువునకై తమస్వరూపసత్తను గలిగియుండఁగ నాజీవాత్మయుఁ బరమాత్మకై తనస్వరూపప్రవృత్తిప్రభేదములఁ గలిగి యున్నాఁడు. దీనినే శ్రుతి:—

"యస్మాత్పరం నాపర మస్తి కించిత్ యస్మాన్నాణీయో
న జ్యాయో ఽస్తి కశ్చిత్; వృక్ష ఇవ స్తబ్ధో దివి తిష్ఠ
త్యేకః; తే నేదం పూర్ణం పురుషేణ సర్వమ్."

అని చెప్పు చున్నది అందుచేఁ బ్రమేయములలో ముఖ్యమైనది పరమాత్మ. ఈరీతి ప్రమాణములలో ముఖ్య మగువేదమును, ప్రమేయములలో ముఖ్యమగుపరమాత్మను నేమత మంగీకరించు చున్నదో యామత 'మాస్తిక' మనియు,నా రెంటి నెయ్యది యంగీకరింపదో యామతము నాస్తికమనియుఁ బర్యవసన్నము.

అం దాస్తికదర్శనము లనేకము లున్నవి అం దాఱు దర్శనములు మాత్రము ప్రధానము లైనవి అవి

"ద్వౌ యోగౌ ద్వే చ మీమాంసే ద్వౌ తర్కా వితి షడ్బుధాః"

అని ప్రతిపాదించినరీతిగా రెండు యోగములు (సాంఖ్యము=యోగము) రెండు మీమాంసలు (పూర్వమీమాంస=ఉత్తరమీమాంస యనఁ బడువేదాంతము) రెండు తర్కములు (న్యాయము=వైశేషికము) వెరసి యాఱు దర్శనములు.

ఇట్లే నాస్తికదర్శనములును నాఱు ప్రసిద్ధము లై యున్నవి. (౧) చార్వాకదర్శనము (౨) మాధ్యమికదర్శనము (3) యోగాచారదర్శనము (౪) సౌత్రాంతికదర్శనము (౫) వైభాషికదర్శనము (౬) జైనదర్శనము అని. ఇచ్చటఁ జార్వాకులును నాల్గు తెఱంగులవా రున్నారు. కొందఱు శరీరాత్మవాదులు; మఱికొంద ఱింద్రియాత్మవాదులు; వేఱేకొందఱు హృదయాత్మవాదులు; ఇతరులు ప్రాణాత్మవాదులు. జైనులు:—శ్వేతాంబరులు, దిగంబరు లని యిరుతెగలవా రున్నారు.

ఇచ్చట బాగుగ విమర్శించితి మేని ఆస్తికదర్శనములు మూడు, నాస్తికదర్శనములుమూడు అని మాత్రమే చెప్ప వచ్చును. అట్లే దర్శనప్రచారకులలోఁ బెద్దలు దలంచి యున్నారు. అది యె ట్లనఁగా:—న్యాయవైశేషికములు రెండున్ను జేరి యొకే దర్శనము. దానిని 'తర్క' మని వ్యవహరింతురు. రెండున్ను పరస్పరసహకారముతోఁ బ్రమాణములను బ్రిమేయములను నిరూపించినవి. అందు వైశేషికము ప్రధానముగఁ బ్రిమేయములతత్త్వమును నిరూపించినది. న్యాయము ప్రమాణతత్త్వముల నను గ్రహించినది. ఉక్తాంశవివరణము, అనుక్తాంశపూరణము, సందిగ్ధార్థవిశదీకరణము మున్నగుప్రక్రియలతో న్యాయవైశేషికములు పరస్పరసహకారమును నెఱపుకొను చున్నవి. వైశేషికదర్శనమునఁ బ్రమాణనిరూపణము, న్యాయదర్శనమునఁ బ్రమేయనిరూపణమున్ను గన్పట్టు చున్నవి. కాని యాయానిరూపణముల కచ్చటఁ బ్రాధాన్యము లేదు. కొన్ని యల్పతమాంశములలో భేద మున్నట్లు గాన నగును గాని ప్రధానాంశములలో విభేద మెయ్యదియును లేదు. భాష్యకారాదులును రెండింటికి నైకశాస్త్ర్యమును ప్రమాణోపపత్తిపురస్సరముగ సాధించియే యున్నారు. కాన న్యాయవైశేషికదర్శనములు రెండును నొకదర్శనమే యగును.

ఇట్లే సాంఖ్యయోగములు రెండును జేరి యొకే దర్శనము. యోగమును జేర్చుకొనకున్నఁ గేవలసాంఖ్యమునకు దర్శనత్వమే సిద్ధింపదు. ప్రధాన మగుపరమాత్మనిరూపణము. దర్శనజీవాతువు లగుమోక్షస్వరూప, తత్ప్రాప్తి, తత్సాధనాదులు యథాతథముగ యోగదర్శనమునందే నిరూపింపఁ బడి యున్నవి. రెండింటికి నైకకంఠ్యము మహాత్ము లగు వ్యాఖ్యాత లనేకులు నిర్వచించి యున్నారు.

ఇట్లే పూర్వోత్తరమీమాంస లొకే దర్శన మనుటలో సందియమే లేదు. భగవద్బోధాయనమహర్షిప్రభృతులు సపరికరబంధముగ నైకగ్రంథ్యపర్యవసన్న మగునైకశాస్త్ర్యమును సమర్థించి యున్నారు. ఉత్తరభాగముయొక్క సహకారమే లేకున్నచోఁ బరమాత్మ, తత్ప్రాప్తి, తత్సాధనాద్యభ్యర్హితవస్తునిరూపణము లేనందునఁ గేవలపూర్వమీమాంసకు దర్శనత్వమే సిద్ధింపదు. మఱియుఁ బూర్వమీమాంసాశాస్త్రసహకారము లేకున్నచో నుత్తరమీమాంసాప్రతిపాద్యము లగునర్థములు సుబోధములు గావు. పూర్వమీమాంసయందు నిరూపింపఁ బడున్యాయము లన్నిటిని నుపజీవించుకొనియే యుత్తరమీమాంసాశాస్త్రవిచారము ప్రవర్తితమై యున్నది. ఈపూర్వోత్తరమీమాంసలకు నైకకంఠ్యమును (కర్మకాండ ౧౨ అధ్యా; దేవతాకాండ ౪ అధ్యా; బ్రహ్మకాండ ౪ అధ్యా; చేరి) "వింశత్యధ్యాయాత్మకము మీమాంసాశాస్త్రము" అనుసంశము సిద్ధాంతీకరించు చున్నది. కావున ఆస్తికదర్శనములు మూడని సిద్ధించినది. పై నుదహరించినశ్లోకమునందుఁ గూడ "ద్వౌ యోగౌ ద్వే చ మీమాంసే ద్వౌ తర్కౌ" అని యీవిభాగౌచిత్యమే సూచింపఁ బడి యున్నది.

ఇట్లే నాస్తికదర్శనములు గూడ మూడు విధములుగ వేర్పడు

పం దగును. ఎట్లనంగా:—(౧) చార్వాకము (౨) బౌద్ధము (3) జైనము అని. ఇట్లు దర్శనములకు నైకకంఠ్య మనాదిపరంపరాప్రాప్తము. అందువలన నేను బ్రతిపాదించుసామరస్యము కేవలము స్వకపోలకల్పితము సత్యదూరమును గా నేరదు.

పరమార్థమున నీదర్శనము లన్నియు వైదిక మగునొకానొక యంశము నవలంబించి ప్రవృత్తము లై యున్నవి. సర్వజ్ఞుఁడును, బరమోదారుఁడును, బరమకారుణికుఁడు నగువేదపురుషుఁడు మాతాపితృసహస్రములకంటెఁ బరమాప్తుఁ డగుటచే వివేక్యవివేకిభావమును బో నాడి సర్వాధికారులకును (అన్నితరగతులవారికిని) రుచినిఁ గలిగించి సర్వప్రకారములను బరిచింతించి, మన కజ్ఞాతము లగుననేకవిషయముల బోధించుచు, "స్థూణానిఖన" న్యాయమునఁ (గుంజను బాతి యది కదల కుండుటను బరిశీలించి మట్టినిఁ గూటి స్థైర్యము నేర్పఱచుట) దత్త్వప్రతిష్ఠాపనకై సర్వదర్శనప్రక్రియను సూచించు చున్నాఁడు కనుక సర్వదర్శనములు శ్రుతిసిద్ధములే."సర్వాణ్యపి దర్శనాని శ్రుతిసిద్ధాని" అనున్యాయానుసారముగ నన్నియు శ్రుతిసిద్ధము లగుటచేతనే యనాదినిధనములు. అందువలననే యొక్కొక్కదర్శనమునందును దదితరదర్శనములు పేర్కొనఁ బడియున్నవి. శ్రీపాణినిభగదాదులకుఁ బూర్వము వ్యాకరణము, భగవద్గౌతమాదులకుఁ బూర్వము న్యాయశాస్త్రము, భగవద్బాదరాయణులకుఁ బూర్వము వేదాంతమున్ను లే దని యెట్లు నిరూపింప నలవి గాదో, యటులనే యొకానొకకాలమున నీదర్శనములు లే వని నిరూపించుటకును దుశ్శక మై యున్నది. ఆయామతములు కప్పుడప్పుడు ప్రకాశతిరోభావములు గలుగు చుండును. మధ్యకాలమునఁ గొన్నికారణములచే నాయామతము విచ్ఛిన్నము కాఁగా నొకానొకతరుణమున నొక్కొకమహాత్ముఁ డుద్భవించి యాయామతము మద్ధ

రించి ప్రకాశింపఁ జేయును. మతప్రవర్తకు లందఱును బ్రకాశకులును, సభి వృద్ధిసంపాదకులు మాత్రమే యగుదురు. మతప్రక్రియాంశము లనాదిసిద్ధ ములే! కనుక "బీజాంకుర" న్యాయమున దర్శనము లన్నియు ననాదిసిద్ధ ములే.

అయినను దత్త్వప్రక్రియాప్రబోధనపై ఖరినిఁ బరిశీలించినచో నొకక్రమున నీదర్శనముల నిరూపింప వచ్చు నని నే నూహించు చున్నా ను. ఈదృష్టితోఁ బరికించినదర్శనముల కొక క్రమ మేర్పఱుపఁ గలము.

(౧) చార్వాకము (౨) హైరణ్యగర్భము (3) బౌద్ధము (౪) జైనము (౫) తర్కము (౬) సాంఖ్యము (౭) యోగము (౮) పూర్వమీమాంస (౯) ఉత్తరమీమాంస; ఇవి పూర్వపూర్వమతప్రతిపాదితవిషయ సంగతార్థబోధకము లై, పరమతత్త్వబుభుత్సాపదవీవిహారులకుఁ బైపైని జిజ్ఞాసితవిషయప్రబోధకము లై విలసిల్లు చున్నయవి.

లోకమునఁ బ్రాణిజాత మనేకవిధములుగ నున్నది. కొందఱు కామపురుషార్థమునే కోరు చున్నారు. మఱికొంద ఱర్థమును, వేఱే కొంద ఱు ధర్మమును, వివేకులు మోక్షమును నపేక్షించు చున్నారు. అందఱకు ను దత్తదభీష్టములఁ జేకూర్చి, యందఱిమన్ననలఁ బడయుటకును, స్వోక్తి ప్రామాణ్యమును స్థిరీకరించు కొనుటకును, సర్వజ్ఞుఁడును, బరమకారుణికుఁ డును నగు వేదపురుషుఁడు తత్తదుచితము లగునుపాయముల నుపదేశించి యున్నాఁడు. ఇట్టిదర్శనప్రవర్తకులును శ్రోతలరుచ్యధికారముల గుర్తెఱింగి చతురముగ వారలకు స్వరసప్రవృత్తి గలుగునట్లు ప్రక్రియ నుపదే శించుచు సర్వులను సంతుష్టాంతరంగులఁగాఁ జేయు చున్నారు. ఇదియే పరమరహస్యము.

దర్శనప్రవర్తకు లందఱును మహాపురుషులు. స్వశమదమతపస్సిద్ధిపరిపాకమున సాక్షాత్కృతయథావస్థితతత్త్వస్వరూపు లనుటలో సందియమే లేదు. శ్రీమచ్ఛంకరభగవత్పాదులును, శ్రీభగవద్రామానుజాచార్యులును, శ్రీభగవన్మధ్వాచార్యులును, మతత్రయప్రవర్తకులుగా నెంత ప్రసిద్ధి నొంది మహాత్ములుగాఁ బూజింపఁ బడుచున్నారో, యట్లే బుద్ధభగవానుఁడును, జినభగవానుఁడును నందఱు మహాత్ములే. బోధించుప్రక్రియలో భేద ముండ వచ్చును గాని పరమోద్దేశ మందఱికిని నొక్కటియే యని నొక్కి వక్కాణింప వలసి యున్నది. తత్త్వ మనఁగా:—ననేకవిధములుగ నుండదు-తత్త్వ మొకటియే యుండ వలయును. సర్వజ్ఞశిరోమణులును, నాప్తతములు నగువారు తత్త్వజ్ఞానవిధురు లనియో వంచకు లనియో తీర్మానింప నెట్లు శక్య మగును? మహాత్ములవాదము లనేకవిధములుగ నుండును. వానిపరమోద్దేశమును గ్రహించుటకు మందమతులకు వలను పడదు. కొన్ని వాదములు ప్రౌఢవాదములుగను, గొన్ని యన్వారుహ్యవాదములుగను, మఱికొన్ని వైభవవాదములుగను వాదప్రక్రియలలోఁ గనుపట్టు చున్నవి. కాఁబట్టి మతప్రక్రియాసముపదేశవైఖరిలో వైజాత్య మున్నను బరమోద్దేశ మందఱికి నొక్కటియే. దర్శనము లన్నియు వేదబోధితపరమపురుషార్థప్రాసాదారోహణమునకు సోపానపరంపరలు. ఈవిషయ మభియుక్తాగ్రేసరు లనేకు లంగీకరించి యున్నారు.

దార్శనికు లందఱును దుర్జయములును, దురంతభవభయసంపాతహేతువులును, మోక్షప్రతిరోధకములును నగు రాగద్వేషములను (తదుపలక్షితము లగునరిషడ్వర్గమును) నిరసించుటకే యనేకప్రక్రియల బోధించి యున్నారు. కామక్రోధములే సకలావద్యములకును మూలకందము లై యున్నవి. శమదమతపశ్శౌచాదు లన్నియు నాకామక్రోధముల నిరసించు

టకే. కామక్రోధములు సవాసనములుగ నివృత్తము లైనచోఁ బ్రతిప్రాణి యు మోక్షసామ్రాజ్యమును జూఱఁ గొనఁ గలఁడు. కాన నన్ని మతము లయందును నీరాగద్వేషనిరసనమే సహేతుకముగ నుపదేశింపఁ బడి యున్నది. దీనినే విశదముగఁ బరిశీలింతము.

చార్వాకము.

నాస్తికదర్శనములలో నగ్రగణ్య మగుచార్వాకదర్శనమును మొదటఁ బరిశీలింతము. ఈదర్శనమును సురగురు వగుబృహస్పతి ప్రవర్తింపఁ జేసెను గనుక నీమతమునకు "బార్హస్పత్యమత" మని వ్యవహారము గలదు. 'చార్వాక' మనఁగా (చారు=సుందరం, వాక్=వాక్యం, యస్య సః చార్వాకః) అనువ్యుత్పత్తిచే సర్వజనహృదయరంజకవచనరచనాధురీణుఁడు చార్వాకుఁ డని సిద్ధ మగు చున్నది. సర్వప్రాణిసులభంబు లగు నర్థకామములనే పురుషార్థములుగ నుపదేశించుచు విషయలంపటు లగు చేతనులకును మహానందప్రోత్సాహములు గలుగునట్లు చేయుటచే నీదర్శనమునకు "చార్వాక" ప్రసిద్ధి లభించినది. ఈలోకమునబహుళవ్యాప్తి నొంది యుండుటచే దీనికి "లోకాయతమత" మనియు వ్యవహారము సిద్ధించినది. (లోకేషు, ఆయతం లోకాయతం) అని వ్యుత్పత్తి.

మతప్రక్రియ

ఈమతమునఁ బ్రత్యక్ష మొక్కటియే ప్రమాణము. అందుచేఁ బ్రత్యక్షగోచర మగుకరచరణాద్యవయవసంఘాతరూప మగుదేహమే యాత్మ యని వీరిసిద్ధాంతము. ప్రత్యేకావయవములందుఁ జైతన్యము లేకున్నను సంఘాతమునఁ జైతన్య ముద్భవించు చున్నది. క్రముకఫల, తాంబూలదళ, సుధావయవములయందుఁ బ్రత్యేకముగ రక్తిమ లేకున్నను

దత్సంఘాతమునఁ గలుగు చున్నట్లును, సురాప్రకృతిద్రవ్యములయందు లేని మదజనకతాశక్తి తత్సంఘాతరూప మగుసురయం దుద్భవించు నట్లును, ప్రత్యేకావయవములందు లేకున్నను భూతసంఘాతరూపం బగుశరీరమునఁ జైతన్య ముద్భవించి, తన్నాశమున నశించు చున్నయది. ఇచ్చట నైహికసుఖదుఃఖాదుల ననుభవించుటయే స్వర్గనరకములు. ఇంతకన్నఁ బరలోకము లేదు. జలము శీతముగను, నగ్ని యుష్ణముగను, వాయువు సమస్పర్శముగను నుండుట యెట్లు స్వాభావికమో, యట్లే లోకమున నన్నివికారములు స్వభావాయత్తములే యని వీరివాదము. కనుకనే స్వభావవాద మనియు నీవాదమునకుఁ బేరు.

మతపరమార్థము.

ఈస్వభావవాదమునకుఁ బరమార్థ మెయ్యది యనఁగా—సూక్ష్మముగాఁ బరికించినచో నీమతమునఁ బరమార్థము తేటఁపడఁ గలదు. సర్వలోకపరిస్థితులును స్వభావాయత్తము లనుటచే స్వభావశిరస్సునందు సర్వభారములును సమారోపింపఁ బడినవి. "సర్వము స్వభావాయత్తముగానఁ బురుషులలోఁ బరస్పరము రాగద్వేషము లుండ రాదు" అని రాగద్వేషనిరసనమునకు స్వభావవాదము దోహద మగు చున్నది. "మూర్ఖఛందానురోధేన" అనురీతిని మూర్ఖుని మంచిత్రోవలో నడిపించుటకు వాని యభీష్టముప్రకారము మొదటఁ బ్రవర్తించినఁ గాని సరిపడదు. కావున నర్థకామములే పురుషార్థములుగ నుపదేశింపఁ బడినవి. సర్వవిధముల నాస్తికత్వము ప్రబలి యథేచ్ఛసంచారిగా లోక ముండుటఁ జూచి, తాదృశతమోగుణావృతుల నుద్ధరించుటకై ప్రజ్ఞాధురీణుఁడును, జతురవచోగుంభనాచతురుఁడును, బరమకారుణికుఁడును నగుబృహస్పతియే యితరులకు

ప్రజ్ఞ చాల దని స్వయముగ నీవాదము నవతరింపఁ జేసెను. ఏవిధమున వేదాంతులు సర్వము పరమేశ్వరాయత్త మని యుపదేశించుచు రాగద్వేషములు గూడ వని బోధించు చున్నారో, యట్లే బృహస్పతియును సర్వము స్వభావాయత్తము గానఁ బ్రతిస్వీకముగ రాగద్వేషముల కవకాశము లే దని యుపదేశించెను. సర్వేశ్వరునిస్థానమున నీయాచార్యుఁడు స్వభావమును మూర్ధాభిషిక్త మొనర్చెను. చతురుఁ డగువైద్యుఁడు తిక్తౌషధములను మధురపదార్థములయందు మాటు వెట్టి రోగిచే సేవింపఁ జేసి యతనిరోగము నెల్లు మాన్పునో, యట్లే యతిచతురుఁ డగుటచే బృహస్పతియుఁ గేవలకామార్థతత్పరులకుఁ బరమార్థముల నుపదేశించి వాగలరాగద్వేషముల నిర్మూలింపఁ జేసెను. వేదాంతు లుపదేశించునది నివృత్తిమార్గము కాఁగా నీయాచార్యుఁ డుపదేశించునది ప్రవృత్తిమార్గ మై యున్నది. నివృత్తిమార్గముకన్నఁ బ్రవృత్తిమార్గము సులలితము గదా! ఈవాదము కొన్నిసమయములలో నందఱికిని గా వలసి యున్నది. కనుక నిది "సామయికవాద" మనఁ బడును. నాస్తిక్యాతిరేకముచే నైనను, సదసదనుష్ఠానజాడ్యముచే నైనను, ఆస్తిక్యాతిరేకముచే నైనను నట్టిభావములు మితి మీఱుటచేఁ గార్యవిముఖత్వమును నలసత్వమును బొంది యుండు పురుషునకు ధమనీవేధముచే (Injuction)నౌషధమును బ్రసరింపఁ జేయు విధమున నిట్టియుపదేశమార్గ మత్యావశ్యకము. కనుకనే అస్థానస్నేహకారుణ్యధర్మాధర్మధీవ్యాకులుఁ డగుపార్థునకు శ్రీకృష్ణపరమాత్మ మొదట నీవాదము నుపదేశించెను. శ్రీమద్రామాయణమునందును నీవాదము శ్రీరామునకు జాబాలి యుపదేశించెను. కావున నీదర్శనము పరమతత్త్వప్రాసాదారోహణమునకుఁ బ్రథమసోపాన మని తెల్లమగు చున్నది. ఈ విషయమును శైవసమయాచార్యులు సవిశదనిపుణముగఁ బ్రతిపాదించి యున్నారు. ఇది చార్వాకదర్శనసంగ్రహము.

హిరణ్యగర్భదర్శనము.

—దర్శనప్రక్రియ—

ఇది చార్వాకదర్శనమునకుఁ బ్రతిపక్షమైనదర్శనము. అనఁగాఁ జార్వాక మచేతన మొక్కటియే తత్త్వ మను చుండఁ, జేతనుఁ డొక్కఁడే తత్త్వ మని యీవాదము. 'హిరణ్యగర్భుఁ' డనుపేరు గలచేతనతత్త్వమే ప్రపంచముగాఁ బరిణమించు చున్నది. పుట్టమన్నే వర్షాకాలమున శలభముగాఁ బరిణమించు చున్నది. క్షీరదధ్యాదివస్తుజాతము గూడ నచిరకాలముననే పూతిక్రిమిమయ మగు చున్నది. అందువలన ననుద్భూతచైతన్య మగుచేతనవస్తువే యచేతన మని యీదర్శనప్రక్రియాసంగ్రహము. హిరణ్యగర్భుఁ డీమతప్రవర్తకుఁడు.

మతపరమార్థము.

బృహస్పతియుపదేశములయథార్థము గ్రహింపఁ జాలక యన్యథాజ్ఞానవిపరీతజ్ఞానపరీతచేతస్కులై, దేహముకన్న నాత్మయే లే దనియు వృష్టాష్టీద్వ్యష్టవర్షవధూసంగమములే పురుషార్థము లనియు భావించుచు, సంతతవిషయలంపటు లగుచేతనుల నుద్ధరించుటకునై "చావునకుఁ బెట్టినఁ గాని లంఘనమునకు దిగ" దనునట్లు "అచేతనమే లేదు చేతనుఁ డొక్కఁడే తత్త్వ" మని చతుర్ముఖుఁ డుపదేశించెను. ఈమతసిద్ధాంతము ప్రకారము ప్రపంచ మంతయుఁ బ్రవాహరూపము. వర్షాకాలమున నదియందుఁ బ్రవాహ మెట్లు వచ్చుచుఁ బోవు చుండునో యట్లే చేతనుఁడు పుట్టుచు గిట్టుచు నుండు నని వీరిసిద్ధాంతము. కనుక రాగద్వేషాదులకుఁ బ్రసక్తి లేదు. ఆయాకాలమున నాయారీతిఁ బరిణత్వాదులు గలుగుచు

స్నందునఁ జేతనునకు స్వాతంత్ర్యము లేదు. సర్వముఁ గాలాయత్తము. కనుక రాగమునకుఁ గాని ద్వేషమునకుఁ గాని ప్రసక్తి లేదు. అని యీమత హృదయము. ఇది హిరణ్యగర్భదర్శనసంగ్రహము.

బౌద్ధదర్శనము

చార్వాక, హిరణ్యగర్భసిద్ధాంతముల యథార్థమును దెలిసికొనలేక కేవలవిషయవ్యాపృతు లై "శతాంధాః కూపం ప్రవిశంతి" అనున్యాయమున నజ్ఞానాంధతమసావృతు లై యనంతక్లేశభాజనఘోరసంసారార్ణవనిమగ్ను లగుచేతనుల నుద్ధరించుటకునై యీసిద్ధాంతము ప్రవర్తిత మైనది. దీనిని శ్రీబుద్ధభగవానుఁడు ప్రకాశింపఁ జేసెను. అతఁడు జరామరణాది ఘోరయాతనానిమగ్నుల నుద్ధరించుటకునై నాలు గుపదేశములఁ జేసెను. అవి యెవ్వి యనఁగా:—

"(౧) సర్వం శూన్యం శూన్యం (౨) స్వలక్షణం స్వలక్షణం (౩) దుఃఖం దుఃఖం (౪) క్షణికం క్షణికం" అను నాలుగు సూత్రములు. శ్రీబుద్ధభగవానునిసూత్రములలో నొక్కొక్కదాని నవలంబించి శిష్యులు నాల్గు మతములఁ బ్రవర్తింపఁ జేసిరి. అందుఁ బ్రథమసూత్రము నవలంబించినవారు 'మాధ్యమికులు' వారు సర్వశూన్యతావాదులు. రెండవయుపదేశము నవలంబించినవారు 'యోగాచార్యులు' వారు జ్ఞానము మాత్రమున్న దని చెప్పుదురు. తృతీయసూత్రానుయాయులు 'సౌత్రాంతికులు' వారు జ్ఞానము ననుమానసిద్ధ మగుప్రపంచమును నంగీకరించినారు. నాల్గవవారు 'వైభాషికులు' వారు జ్ఞానమును, బ్రత్యక్షసిద్ధ మగుప్రపంచమును నంగీకరించి యున్నారు. కాని యన్నియు క్షణికములే యని వీరివాదము.

మాధ్యమికమతము

ప్రమాణము, ప్రమేయము, ప్రమాతయును సర్వము భ్రాంతిసిద్ధము. "శూన్యమే తత్త్వము." అనుబుద్ధిచేఁ బరనిర్వాణము (మోక్షము) కలుగు నని వీరిమతము.

యోగాచారమతము

జ్ఞాతృజ్ఞేయములు భ్రాంతిమూలములు. జ్ఞానమే సత్యము. అదియును క్షణిక మనుబుద్ధియే మోక్షము. అని యోగాచారులసిద్ధాంతము.

సౌత్రాంతికులు

జగత్తు అనుమానసిద్ధము. తద్విషయక మగుజ్ఞానమున్ను క్షణికమే. వేఱు ఆత్మ లేదు. దానియందు స్థిరత్వబుద్ధి సంసారము. క్షణికత్వబుద్ధి మోక్షము. అని వారిమతము.

వైభాషికమతము

వైభాషికునిసిద్ధాంతమున్ను సౌత్రాంతికునివంటిదే కాని "జగత్తు ప్రత్యక్షదృష్ట మగుపరమాణుసంఘాతే" మని మాత్రము విశేషము.

ఇందులో వైభాషికసౌత్రాంతికులు హీనయాను లనియు, యోగాచారమాధ్యమికులుమహాయాను లనియు వ్యవహరింపఁ బడుచున్నారు. యోగము, ఆచారము, నివి రెండున్ను సచ్ఛిష్యు లాచార్యుల యొద్ద గ్రహింప వలెను. అందు సప్రాప్తార్థప్రాప్తికొఱకుఁ బర్యనుయోగము 'యోగము'; స్వాచార్యోపదిష్ట మగునర్థము నంగీకరించుట 'ఆచారము' 'యోగము'; స్వాచార్యోపదిష్ట మగునర్థము నంగీకరించుట 'ఆచార

ము'; సర్వజ్ఞుఁ డగుసుగతముని యుపదేశించిననిఖిలార్థముల నంగీకరించినం దున నుత్తములును, బర్యనుయోగము చేయనందున నధములు నని 'మహా యానుల' లో శూన్యవాదులు 'మాధ్యమికు' లని పిలువఁ బడుచున్నారు. కనుకనే:—

"కేవలాసంవిదం సంస్థాం మన్యంతే మధ్యమాః పునః"

అని చెప్పఁ బడు చున్నది. "భిక్షుపాదప్రసరణ" న్యాయముచే క్షణభంగాదులు బోధించువ్యాజమున స్థాయిత్వ, అనుకూలవేదనీయత్వ, అనుగతసర్వసత్యత్వభ్రమమును బాఱఁ ద్రోలి సర్వశూన్యత్వమును బోధించుటయే బుద్ధభగవానునిముఖ్యోద్దేశము. అని మాధ్యమికులవాదము.

ఆచార్యోపదిష్ట మగుభావనాచతుష్టయమును బాహ్యార్థశూన్యత్వమును నంగీకరించి అంతర మగుస్వయంప్రకాశవేదనము మాత్రము అవశ్య మంగీకరింపవలయును. లేకున్న జగదవభాసము నుపపాదింప శక్యము గా దని పర్యనుయోగమును జేయుటచే రెండవవారికి 'యోగాచారు' లని పేరు గలిగినది.

"ఆకారసహితా బుద్ధిః యోగాచారస్య సమ్మతా"

అని వీరిమతమును గూర్చి చెప్పఁ బడి యున్నది.

"ఇదం కార్యం యే ఽన్యే హేతవః ప్రత్యయంతి"

ఇది మొదలుగాఁ గలసూత్రములయంతమును బ్రశ్నించినందున మూడవవారికి సౌత్రాంతికు లని వ్యవహారము గలిగినది. (సూత్రస్య అంతం పృష్టవంతః సౌత్రాంతికాః) అని వ్యుత్పత్తి.

"సౌత్రాంతికేన ప్రత్యక్షగ్రాహ్యో ఽర్థో న బహి ర్మతః"

అని వీరిమత ముపపాదింపఁ బడినది.

(ర్రా) బుద్ధభగవానుఁడు బాహ్యార్థశూన్యంతరస్వరూపాదిస్కంధము లున్నను వానియం దనాస్థ నుద్భవింపఁ జేయుటకై 'సర్వం శూన్యం' అని మొదటిశిష్యుల కుపదేశించెను. విజ్ఞానమాత్రగ్రహావిష్టు లగుద్వితీయశిష్య వర్గమునకు 'విజ్ఞానము మాత్రము సత్తు' అని యుపదేశించెను. "జ్ఞానజ్ఞేయ మును రెండును సత్య" మని యభినివేశము గలతృతీయవర్గమునకు 'విజ్ఞే యము అనుమేయము, అని యుపదేశించెను.

అటు లుపదేశించునీభాషాక్రమము విరుద్ధముగ నున్న దని వర్ణించుటచేఁ దురీయులకు 'వైభాషికు' లని ప్రసిద్ధి గలిగినది. సర్వవిజ్ఞేయ ము ననుమేయ మనుట సరి గాదు. అప్పుడు వ్యాప్తిగ్రహభూమియే లేనం దున ననుమానసామాన్యోచ్ఛేదము గలుగును. కనుక 'గ్రాహ్య' మనియు 'అవసేయ' మనియు ద్వివిధము లగుపదార్థము లంగీకరింపవలయు నని వీరి మతము. ఇది దిక్ప్రదర్శనము మాత్రము. వీరిమతప్రక్రియాదు లన్నియు నిరూపింప వలయు నన్నఁ జాల విస్తార మగును గానఁ బ్రకృత మనుస రింతము.

కాఁగా బౌద్ధమతమున సర్వదృష్టిపరిక్షయస్వరూపమును, సర్వ సంకల్పప్రణాశస్వరూపమును, సర్వాభినివేశత్యాగాత్మకమును, సకలవిక ల్పాత్మకవాసనావిరామరూపంబు నగునిర్వాణము (మోక్షము) సిద్ధించు నని సిద్ధించినది.

"శూన్యతావాసనాఽఽధానా ద్ధీయతే భావవాసనా
కించి న్నాస్తీతి చాభాసా త్సాఽపి పశ్చా త్ప్రహీయతే"

అని వీరియుపదేశము 'సర్వము శూన్యము' అని భావన సేయఁ

గాఁ జేయఁగాఁ బదార్థము లున్న వనువాసన నివృత్త మగు చున్నది. కనుక సర్వవాసనానివృత్త మగుమోక్షము సిద్ధించును. అయ్యా! 'సర్వము శూన్య' మనుభావనచేతఁ గదా భావవాసన నివృత్త మగు చున్న దని మీరు చెప్పితిరి. అప్పుడు భావవాసన నివృత్త మైనను, శూన్యతాభావన యున్నందున సర్వవాసనానివృత్తి యెట్లు గలుగును? అని అందు రేని; సమాధానము చెప్పుచున్నారు. మొదట 'సర్వము శూన్యము' అని భావన చేయఁగా భావవాసన నివృత్త మగును. 'తరువాత 'నేమియును లేదు' అని భావన చేయఁగా, శూన్యతాభావనయును నివృత్త మగు నని వీరియభిప్రాయము.

మతపరమార్థము.

వీరిమతమును బాగుగఁ బరిశీలించితి మేని స్థిరముగ నొకపదార్థ మంగీకరించినచో బంధ మేర్పడును. అందువలన రాగద్వేషము లధికము లగును. కావునఁ బదార్థము లన్నియు క్షణికములు; లేదా శూన్యములు; అని భావన గలిగినచో రాగద్వేషములు తమంతటనే నివృత్తము లగు నని యీమతరహస్యము.

"ప్రపంచనివృత్త్యేకస్వభావాయ చ శూన్యతా"

అని 'మాధ్యమికవృ' త్త్యాదిగ్రంథములయందుఁ బ్రతిపాదింపఁ బడు చున్నది. కనుక రాగద్వేషనిరసనమే యీమతముయొక్క ముఖ్యోద్దేశము.

ఇది బౌద్ధదర్శనసంగ్రహము.

జైనదర్శనము.

బుద్ధభగవానునిపరమోద్దేశములఁ దెలిసికొన లేక వారిమతము

నాపాతతః స్వీకరించి, 'ఆత్మయే లేదు' అనునిరాత్మవాదాదులు ప్రబలఁగా వానిని నిరసించుటకై జైనతీర్థంకరులచే 'జైనమతము' ప్రవర్తింపఁ బడినది. జైనమతమున (౨౪) చతుర్వింశతితీర్థంకరులు. ఉత్సర్పిణీ, అవసర్పిణీరూప ముగఁ జక్రనేమిక్రమమునఁ బరివర్తించునీకాలచక్రమున నవతరించెద రని యంగీకరింపఁ బడుచున్నది. వీరిలో మొదటివారు 'ఋషభదేవులు' చివరి వారు 'మహావీరులు' మహావీరులయుపదేశములే జైనాగమము.

జైనమతస్వరూపము.

జినుఁ డనఁగా జితేంద్రియుఁడు. వీరిమతమున (౧) జీవ (౨)అజీవ (3) పుణ్య (౪) పాప (౫) ఆశ్రవ (౬) సంవర (౭) బంధ (౮) నిర్జరా (౯) మోక్షము లని తొమ్మిది పదార్థము లంగీకరింపఁ బడు చున్నవి. అందు జ్ఞానాదులకంటె భిన్నాభిన్నుఁడును, వివృత్తి గలిగినవాఁడును, శుభాశుభము లగుకర్మముల ననుష్ఠించువాఁడును, తత్ఫలభోక్తయుఁ, జైతన్యలక్షణుఁడు ను 'జీవుఁడు.' తద్విపరీతము 'అజీవము.' సాతవేద్య (శుభ) కర్మముయొక్క పుద్గలములు (ప్రకృతులు) 'పుణ్యము.' తద్విపరీతము 'పాపము.' తత్కృత మగుబంధము 'ఆశ్రవము.' తత్ప్రతిరోధము 'సంవరము.' జీవకర్మసంబంధము 'బంధము.' పతశ్చరణజ్ఞానజపాదులచేఁ గర్మక్షపణము 'నిర్జర.' ఆత్యంతిక కాయాదిమోక్షము 'మోక్షము.' సమ్యగ్దర్శనజ్ఞానచారిత్రములు మోక్ష హేతువులు. అని జైనమతప్రక్రియాసంగ్రహము.

వీరు 'శ్వేతాంబరు' లని 'దిగంబరు' లనియిరుతెగలవా రున్నారు. పదవ్యుత్పత్తివలననే వారియిర్వురభేదము తెలియు చున్నది. ఇదియే కాక స్త్రీకిని మోక్ష మున్న దని శ్వేతాంబరులు; లే దని దిగంబరులు వచింతురు. ఇ ట్లనేకతత్త్వములలో వీరిలో వీరికి భేద మున్నది. ఆచారము

లయందును భేద మున్నది. కాని ప్రధానప్రమేయము లందఱికి నొక్కటి యే. వీరి కందఱికిని "ఆత్మ నిత్యము, సంసారము ప్రవాహరూపమున ననాది, సమ్యగ్జ్ఞానదర్శనచరిత్రములవలన అష్టకర్మక్షయము కాఁగా నాత్యంతికకర్మమోక్షము గలుగును, తద్ద్వారమున సంతతోర్ధ్వగతిప్రాప్తిరూప మగుమోక్షము సిద్ధించును" అనుప్రక్రియ అభిమత మైనదే.

"అహింసా, సూనృ, తా స్తేయ, బ్రహ్మచ, ర్యాపరిగ్రహాః"

అహింస, సూనృతకథనము, అస్తేయము (చౌర్యము చేయకుండుట), బ్రహ్మచర్యము, అపరిగ్రహము, అనునైదు మహావ్రతము లీమతమునఁ జెప్పఁ బడి యున్నవి. ఈమతమునకు 'ఆర్హత' మనియుఁ బేరు. 'అర్హన్' అనఁగా జినుఁడు.

మతపరమార్థము.

ఆర్హతులకును రాగద్వేషనిరసనమే పరమప్రయోజనము. ఆరాగద్వేషనిరసనమే మోక్షమూల మనియుఁ జెప్పఁ బడు చున్నది.

ప్రా॥ కో దుఃఖం పావిజ్జా కస్స న సుఖేహి విమ్మహో హుజ్జా.
కోఅ నలభేజ్జ ముఖం రాగద్దేసా జఇ న హుజ్జా.
ఛా॥ కో దుఃఖం ప్రాప్నుయాత్ కస్య న సుఖై ర్విస్మయో భవేత్
కశ్చ న లభేత మోక్షం రాగద్వేషా యది న భవేతామ్"

(మణిభద్రికృతషడ్దర్శనసముచ్చయము)

రాగద్వేషములు ప్రపంచమున లేనిచో నెవరు దుఃఖ మనుభవింతురు? ఎవరికి సౌఖ్యములచే విస్మయము గలుగుండును? ఎవ్వఁడు మోక్షమును బొందకుండును? రాగద్వేషములు లేకున్న నందఱును మోక్షము

ను బొందెద రని భావము. మఱియు నిష్పక్షపాత మగుమత మిదియే యని వారు నిరూపించు చున్నారు.

"అన్యోన్యపక్షప్రతిపక్షభావాత్ యథా పరే మత్సరిణః ప్రవాదాః
నయా నశేషా నవిశేష మిచ్ఛ న్న పక్షపాతీ సమయ స్తథాఽర్హతః"

అని "యందఱిమతప్రక్రియల నంగీకరించుటచే నిష్పక్షపాతమును, సర్వమతసామరస్యసాధనైకతానమును నీమత మగును" అని పై శ్లోకముయొక్క భావము.

'ప్రమాణసప్తభంగి' యని 'నయసప్తభంగి' యని వాదములఁ బ్రదర్శించు చున్నారు. అందు "(౧) స్యా దస్తి (౨) స్యా న్నాస్తి (3) స్యా దస్తి చ నాస్తి చ (౪) స్యా దవక్తవ్యం (౫) స్యా దస్తి చావక్తవ్యం (౬) స్యా న్నాస్తి చావక్తవ్యం (౭) స్యా దస్తి చ నాస్తి చావక్తవ్యం" అని సప్తభంగిస్వరూపము. ఇతరు లంగీకరించుపక్షము లన్నింటిని ననువదించి సామరస్యము నుపపాదించుటయే సప్తభంగీప్రతిపాదనకుఁ బరిధానోద్దేశము.

ఇది జైనదర్శనసంగ్రహము

సాంఖ్యసిద్ధాన్తము.

ఈమతప్రవర్తకుఁడు కపిలమహర్షి. సృష్టిక్రమమునఁ బ్రకృతివికారము లగుతత్త్వములసంఖ్య నతినిపుణవిశదముగా నిరూపించుటచే నీదర్శనమునకు 'సాంఖ్య' మనువ్యపదేశము గల్గినది. (సంఖ్యను బ్రతిపాదించుటచే 'సాంఖ్య' మైనది). లేక 'సంఖ్య' యనఁగా విజ్ఞానము. దానినిఁ బ్రసాదించుటచే 'సాంఖ్య' మను వ్యవహారము గలిగిన దనియుఁ జెప్ప వచ్చును.

సాంఖ్యులు 'చేతనుఁడు' 'అచేతనము' అని రెండు పదార్థముల నంగీకరించు చున్నారు. అందుఁ జేతనుఁడు, తామరతేకుపందలినీటిబిందువు వలె నిర్లేపుఁడు. కాని చైతన్యము గలవాఁడు. ప్రకృతియే కర్త్రియు, భోక్త్రియును. పురుషునకుఁ బ్రకృతిసంబంధవియోగములే బంధమోక్షము లు. 'చేతనో ఽహం కరోమి' అనుజ్ఞానకృతులకు సామానాధికరణ్యప్రత్య యము అధ్యాసమూలకము. ప్రకృతివికార మగునంతఃకరణము దర్పణము వలె నతిస్వచ్ఛ మగుటచే దానియందుఁ దత్సన్నిహితవర్తి యగుచేతనుని చైతన్యము ప్రతిబింబించు చున్నది. జపాకుసుమసన్నిధానమున స్ఫటికము నకు రక్తిమవలెఁ బ్రకృతికిఁ జైతన్య మవభాసించు చున్నది.

మూలప్రకృతి వికారము లేనిది. ఆప్రకృతి సత్త్వరజస్తమోమ యాత్మకము, ననాదినిధనము. అదియే సృష్టికర్త్రి. దానికి "అవిభక్తత మస్సు, విభక్తతమస్సు, అక్షరము, అవ్యక్తము" అని నాలుగు సమావస్థ లు గలుగు చున్నవి. తరువాత నవ్యక్తమునుండి మహత్తు గలుగు చున్న ది. మహత్తునుండి యహంకారము. ఈయహంకారము "సాత్త్వికము, రాజ సము, తామసము" నని త్రివిధము. అందు రాజసాహంకారసహాకృత మగు 'వైకారిక' మనుసాత్త్వికాహంకారమునుండి పంచజ్ఞానేంద్రియములు, పంచక ర్మేంద్రియములు, అంతరింద్రియ మగుమనస్సు నని మొత్త మేకాదశేం ద్రియము లుత్పన్నము లగు చున్నవి. ఇట్లే రాజసాహంకారసహాకృత మగు 'భూతాది' యనఁ బడుతామసాహంకారమునుండి పంచ 'తన్మాత్రములు' పంచ 'విషయములు' నుత్పన్నము లగుచున్నవి. రాజస మితరములకు సహకారి యగునే కాని సాక్షాద్ధేతువు గా నేరదు. 'తన్మాత్ర' మనఁగా భూతములసూక్ష్మావస్థ. వానినుండి "పృథివీ, జల, తేజో, వాయు, ఆకాశ ము" లనుభూతములు గలుగు చున్నవి. కాఁగాఁ బ్రకృతి (౨౮) చతుర్విం

శతివిధము. ఇరువదియైదవవాఁడు. పురుషుఁడు. అందుచే (౨౫) పంచవింశతితత్త్వము లున్న వని వీరినిరూపణము. "అందు మూలప్రకృతి వికారములు లేని" దని యింతకు మున్నే చెప్పఁ బడెను. ప్రకృతివికృతులు, మహదాదులు, సప్తతత్త్వములు కేవలవికారములు షోడశ (౧౬) విధములు. పురుషుఁడు ప్రకృతివికృత్యతిరిక్తుఁడు. ఈవిషయము:—

"మూలప్రకృతి రవికృతి ర్మహదాద్యాః ప్రకృతివికృతయః సప్త.
షోడశక స్తు వికారః న ప్రకృతి ర్న వికృతిః పురుషః"

అనుసాంఖ్యకారికచేఁబ్రతిపాదింపఁ బడు చున్నది.

మతపరమార్థము.

సాంఖ్యులును స్వభావవాదమునే కొంచెము పరిష్కరించి బౌద్ధులసర్వశూన్యతావాదమునకుఁ బ్రత్యనీకముగ సర్వసత్యతావాదము నంగీకరించు చున్నారు. సతతపరిణామిని యగుప్రకృతిశిరస్సుపై సకలభారములఁ ద్రోయుటచేతను, బురుషునకుఁ బుష్కరపలాశవ న్నిర్లేపత్వము నుపపాదించుటచేతను బురుషునకు యతిక్రంచిల్లాభాలాభసుఖమోదామోదముల కవకాశమే లే దని యీమతసారాంశము.

ఇది సాంఖ్యదర్శనసంగ్రహము.

—యోగదర్శనము.—

"క్లేశకర్మవిపాకాశయై రపరామృష్టః పురుష ఈశ్వరః"

అని విలక్షణుఁ డగుపురుషవిశేషు నీశ్వరునిగ యోగు లంగీకరించు చున్నారు.అవిద్యా, అస్మితా, రాగద్వేషాభినివేశములు క్లేశములు.

పుణ్యాపుణ్యాత్మకము కర్మము, జా, త్యాయు, ర్భోగములు విపాకములు. వాసన (సంస్కారము) ఆశయము. యమ, నియ, మాసన, ప్రాణాయామ, ప్రత్యాహార,ధ్యాన,ధారణా,సమాధిరూప మగునష్టాంగయోగాధిగమముచే దేవుని ధ్యానించి చేతనుఁడు బ్రహ్మసాక్షాత్కారమును బెందు నని యీమతప్రక్రియ. మోక్ష, తదుపాయాదివైఖరిలో భేద మున్నను వీరు సాంఖ్యమతప్రక్రియ నంతయు నంగీకరించు చున్నారు. అష్టాంగయోగాధిగమమునకును రాగద్వేషాదినిరసన మత్యావశ్యకము. కావున రాగద్వేషనిరసనము నీమతము బోధించు చున్నది.

వస్తుతత్త్వమున నిరీశ్వర, సేశ్వరసాంఖ్యములు రెండును నొక్కదర్శనమే. రెండు వేఱైనను ప్రత్యేకముగ రెంటికిని దర్శనత్వము సిద్ధింపదు. రెంటును జేరిననే దర్శనత్వపూర్తి యగును. కనుక రెండింటికి ఐకశాస్త్ర్యము యుక్తమే యగును. మీమాంసకులు ఏకవాక్యమునకు లక్షణ మిట్లు నిర్వచించు చున్నారు.

"విభాగే సతి సాకాంక్షం, అవిభాగేస త్యేకార్థ మేకం వాక్యం"

వేఱు పఱచినచో సాకాంక్షములును, నొక్కటిగాఁ జేరిన నేకార్థము నగురెండింటికి నేకవాక్యత సిద్ధించు నని దీనియర్థము. ఇట్లే తర్కద్వికము (న్యాయ, వైశేషికములు) మీమాంసాద్వికము (పూర్వోత్తరమీమాంసలు) ను ఐకశాస్త్రమును బొందు చున్న వని ఁ
ర్తృకాచార్యులే సెల విచ్చి యున్నారు.

ఇది యోగదర్శనసంగ్రహము.

తర్కదర్శనము

(న్యాయ, వైశేషికదర్శనములు)

స్వయోగమహిమచే సాక్షాత్కృతసర్వేశ్వరు లగుభగవత్కణాథ, క్షాక్షచరణులు ప్రతికూలవేదనీయ మగుదుఃఖమును బోఁ గొట్టుటకును, ననుకూలవేదనీయ మగుసుఖమును బొందుటకును, బరమోపాయముగ నాత్మతత్త్వసాక్షాత్కారమును గుర్తెఱిఁగినవార లై యాయాత్మతత్త్వసాక్షాత్కారమునకు సాధనములఁ బరంపరగా నిరూపించు చున్నారు. సర్వేశ్వరసాక్షాత్కారము శ్రవణ, మనన, నిదిధ్యాసనాధీనము. అందు మనన మనుమానాధీనము. అనుమానము వ్యాప్తిజ్ఞానాధీనము. వ్యాప్తిజ్ఞానము సర్వపదార్థసార్థవివేకసాపేక్షము. అనువివేచనమును జేయుచు సర్వపదార్థములతత్త్వస్వరూపప్రామాణ్యముల ననుగ్రహించు చున్నారు. ఇదియును గాక వేదప్రామాణ్యసమర్థనమునందును, నీశ్వరసాధనమునందును నిభృతనిర్భరు లై పరమార్థములు నిరూపించు చున్నారు. ఆప్తవాక్య మగు 'శబ్దము' ప్రమాణము. ఆప్తతముఁడును, నిత్యజ్ఞానేచ్ఛాకృతిపరిపూర్ణుఁడును నగుసర్వేశ్వరునిచేఁ బ్రోక్త మగుటచే 'వేదము సర్వథా ప్రమాణము' అని "తద్వచనా దామ్నాయస్య ప్రామాణ్యం" అనువైశేషికసూత్రముచేఁ దెలుపఁబడినది. సర్వేశ్వరుఁడును ననుమానమువలన సిద్ధించు చున్నాఁడు. అనుమానసవకము సర్వేశ్వరసాధనమునందు సంభవించు చున్నది. శ్రీమదుదయనాచార్యులవారు:—

"కార్యాయోజనధృత్యాదేః పదా త్ప్రత్యయతః శ్రుతేః
వాక్యా త్సంఖ్యావిశేషా చ్చ సాధ్యో విశ్వవి దవ్యయః"

అని న్యాయకుసుమాంజలియందు బౌద్ధాదిమతముల నప్రమా

ణోపపత్తికముగ నిరాకరించి సర్వేశ్వరుని సాధించుచున్నారు.

అవిచాల్య, సుదృఢ, నిర్దుష్టానుమానప్రమాణమువలన నీశ్వరుఁడు సర్వజ్ఞత్వ, సత్సంకల్పత్వాదికల్యాణగుణగణపరిపూర్ణుఁడుగా సిద్ధించుచున్నాఁడు. అట్టిపరమేశ్వరువచన మగువేదము ప్రమాణము. కాఁగా వేదోక్తార్థము లన్నియుఁ బ్రామాణికములే యగును. సర్వజ్ఞుఁ డగుపరమాత్మఁ డొకఁడే. జీవులు ప్రతిశరీరము భిన్నులు, ననంఖ్యాకులును. సర్వేశ్వరునియుపాసనమున నేకవింశతి (౨౧) దుఃఖధ్వంసరూప మగుమోక్షము సిద్ధించును. అని వీరిసిద్ధాంతము. వీరిమతమునందును రాగద్వేషనిరసనమే ప్రధానప్రమేయము.

—ఇది తర్కదర్శనసంగ్రహము—

పూర్వమీమాంసాదర్శనము

భగవదారాధనరూపంబు లగుకర్మములయొక్క స్వరూపప్రయోజనములయాథార్థ్యము ననుగ్రహించుచుఁ గర్మమునందు శ్రద్ధాధిక్యమును గలుగఁ జేయుటకై కర్మమే సకలఫలప్రద మని కర్మకు ననితరసాధారణ మగుప్రాశస్త్యమును బ్రసాదించుచున్నారు. "ఫల మత ఉపపత్తేః" అని వేదాంతు లంగీకరించినట్లు సకలఫలప్రదుఁడు విష్ణువే యనినచో "తస్యైవ తద్ధేతుత్వే మధ్యే కిం తేన?" అనున్యాయమునఁ గర్మ యభాగళస్తనము కా వలసి వచ్చును. అప్పు డందఱికిని దానియం దంత యభినివేశాదరము లుండ వని కర్మానుష్ఠానమే పురుషార్థముల కాలవాల (కర్మమే నిఖిలఫలప్రదము) మని యుపదేశించిరి. నిత్యనైమిత్తికాదికర్మానుష్ఠానము వలన నిశ్శ్రేయసప్రాప్తి గలుగు నని పూర్వమీమాంసకులయభిమతము.

జ్యోతిషాయుర్వేదములయందు గ్రహణ, విరేచనౌషధనిరూపణమువలె సదృష్టాంశప్రామాణ్యనిరూపణార్థము, దృష్టాంశానుభవసంపాదీకరణరూపములే యభిచార, కారీర్యాదికర్మనిరూపణములు. ఈపూర్వమీమాంస వస్తుతత్త్వమున నుత్తరమీమాంసతో నైకకంఠ్యమును బొంది యున్నది. ఏకవ్యాఖ్యేయ (మూలము) వ్యాఖ్యానరూపము లగుటచేఁ బూర్వోత్తరమీమాంసలు రెండును నొకశాస్త్రమే. మూలము వేదము. వ్యాఖ్యానము మీమాంసాశాస్త్రము. పూర్వభాగ మగు కర్మకాండకు వ్యాఖ్యానము పూర్వమీమాంస; ఉత్తరవిభాగ మగుజ్ఞానకాండ (బ్రహ్మకాండ)కు వ్యాఖ్యాన ముత్తరమీమాంసాశాస్త్రము. అందుచే ఐకశాస్త్ర్యము. సిద్ధమే యైనది. మఱియుఁ బూర్వమీమాంసాప్రతిపాదితము లగున్యాయముల నుపజీవించుకొనియే యుత్తరమీమాంస ప్రవృత్తమైనది. ఒకనిచే ననేకకార్యములు నిర్వహింపఁ బడుటచేతను ననేకులచే రథగోపురనిర్మాణాద్యేకకార్యము నిర్వహింపఁ బడుటచేతను, గర్తృభేద మున్నఁ గార్యభేద ముండ వలయు నని నిర్బంధము లేదు. "వామన, జయాదిత్యు" లచేఁ బాణినీయవృత్తివలె "జైమిని, బాదరాయణు" లచేఁ బరస్పరసంకేతముతో నైనను, నసంకేతముగ నైనను, నుక్తాంశవివరణానుక్తాంశపూరణ, శోధనీయాంశశోధనాదిప్రక్రియలతోఁ బూర్వోత్తరమీమాంసలు ప్రవర్తింపఁ బడినవి. జైమిని, బాదరాయణులు శిష్యాచార్యులని

"సుమంతుం, జైమినిం, బైల్వం, వైశంపాయన మేవ చ"

ఇత్యాదిపురాణవచనములచే సుస్పష్ట మగు చున్నది. శ్రీబాదరాయణులే వేదవ్యాసులు.

"ద్వీపే బదరికామిశ్రే బాదరాయణ మచ్యుతం"
"పరాశరా త్సత్యవతీ పుత్రం లేభే పరంతపమ్"

అనుపురాణవచనమే యిందుకుఁ దార్కాణము. శ్రీవేదవ్యాసుఁడు స్వప్రియశిష్యుఁ డగుజైమినిమహర్షిచేఁ బూర్వభాగ మగుకర్మకాండను వాఖ్యానింపఁ జేసి జ్ఞానమార్గము కంటకావృత మగుటచే జ్ఞానకాండమునకుఁ దానే వ్యాఖ్యానమును విరచించెను. బ్రహ్మసూత్రములలో ననేకస్థలములయందు జైమినిసంవాదము ప్రదర్శింపఁ బడి యున్నది. ఇట్లే "ఔత్పత్తికం తు" అనుజైమినిసూత్రమున భగవద్బాదరాయణులసంవాదము ప్రదర్శింపఁ బడి యున్నది. కొన్ని వాదములలో భేదము లున్నట్లు లోఁచు చుండుట అన్వారుహ్య, ప్రౌఢ, వైభవ వాదాదులరీతియే కాని వేఱు గాదు. అవాంతరప్రయోజనము లనేకము లున్నను భగవత్ప్రాప్తిరూపం బగు ప్రయోజన మొక్కటియే. అవాంతరప్రయోజనము లున్నందున నధ్యాయభేద, షట్కభేదములవలె నవాంతరభేదము సంభవింప వచ్చునే కాని ప్రధానశాస్త్రభేదము సంభవింపదు. కనుకఁ బూర్వోత్తరమీమాంస లొక్క శాస్త్రమే. వ్యాఖ్యాతలు గొందఱు వేఱు విధమున వ్యాఖ్యానములఁ జేయ నారంభించిరి గాని యది సరి గాదు.

వేదము ధర్మమును బోధించు చుండఁగా నితికర్తవ్యతాభాగమును మీమాంసాశాస్త్రము బోధించు చున్నది.

"ధర్మే ప్రమీయమాణే తు వేదేన కరణాత్మనా।
ఇతికర్తవ్యతాభాగం మీమాంసా పూరయిష్యతి"

అని దీనినే వాక్రుచ్చి యున్నారు. "సాధ్యధర్మము, సిద్ధధర్మ" మని ధర్మము ద్వివిధము. అందుఁ బూర్వమీమాంసాశాస్త్రము సాధ్యధర్మ

మగు కర్మమును, ఉత్తరమీమాంసాశాస్త్రము సిద్ధధర్మ మగుపరబ్ర హ్మమును నిరూపించు చున్నది. 'ధర్మ' మనఁగా నలౌకికశ్రేయస్సాధనము. పరబ్రహ్మమే పరమపదప్రాప్తికిఁ బరమోపాయము. కావున నైకగ్రం థ్యము సిద్ధమే యగు చున్నది. రాగద్వేషనిరసన మీమతమునను స్వత స్సిద్ధమే.

ఇది పూర్వమీమాంసాదర్శనసంగ్రహము.

ఉత్తరమీమాంసాదర్శనము. (వేదాంతము)

అద్వైతము (శాంకరమతము)

ఉత్తరమీమాంసకులలో నద్వైతులు ప్రధానముగ 'శాంకరు' లనియు, 'భాస్కరు' లనియు 'యాదవు' లనియు,మూఁడు తెఱంగులవా రున్నారు. అందు శ్రీమచ్ఛంకరభగవత్పాదులమతము ననుసరించు వారు:—నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్త, స్వప్రకాశ, నిర్విశేషచిన్మాత్రబ్రహ్మ మొక్కఁడయే సత్యము. తదితరం బగుసకలప్రపంచము మిథ్యాభూతము. జ్ఞాన, జ్ఞేయ, జ్ఞాతృరూపం బగుభేదప్రపంచము అవిద్యాకల్పితము. అవిద్య ఆచ్ఛాదకత్వ, విక్షేపకత్వశక్తియుక్త మై పరబ్రహ్మము నావరించి ప్రపం చావభాసమును గలుగఁ జేయుచున్నది. అది స, దస, దనిర్వచనీయ మై యనాదిసిద్ధ మగుభావరూపాజ్ఞానము."త త్త్వ మ" స్యాదిశ్రుతివాక్యములచే నాత్మబ్రహ్మైక్యవిజ్ఞానము గలుగఁగా నాయవిద్యయుఁ, దత్కల్పిత మగు ప్రపంచము నివృత్త మగుటయే మోక్షము. అనాదిభేదవాసనాదూషితంబు లగుటచే నితరప్రమాణములు దుర్బలములు. నిత్య,నిర్దుష్ట, మగుటచే శ్రుతియే ప్రబలప్రమాణము. ఆశ్రుతియందును భేదబోధకశ్రుతివాక్యము లకన్న నభేదబోధకశ్రుతివాక్యములేప్రబలములు.అభావము ప్రతియోగి సవ్య

పేక్ష మగుటచే భేదబోధక వాక్యములు పూర్వములు, దుర్బలములు; బాధ్య ములు; అభేదబోధవాక్యములు పరములు, ప్రబలములు, బాధకములు; కనుక నద్వైతమే పరమార్థతత్త్వ మని వీరిసిద్ధాంతము. (ద్వయో ర్భావః ద్వితా, ద్వితైవ ద్వైతం, న ద్వైతం అద్వైతం) అని వ్యుత్పత్తి. కనుక బ్రహ్మ మొక్కటియే పరమార్థ మని యర్థము. "తత్, త్వం, అసి, శ్వేతకేతో" అనుశ్రుతిలో "సోఽయం దేవదత్తః" అనులౌకికప్రత్యయమునందువలె "జహ, దజహల్ల క్షణ"చే నిర్విశేషచిన్మాత్రబ్రహ్మభేదమే ప్రతిపాద్యము. అఖండార్థబోధకత్వము సామానాధికరణ్యము. "తద్దేశ, తత్కాల విశిష్ట త్వాదు" లనువిశేషణాంశముల వదలి విశేష్యాంశములకు మాత్రము 'సోఽయం దేవదత్తః' అని యభేదము బోధింపఁ బడుచున్నట్లు 'తత్త్వ మసి' యనుచోటను సర్వజ్ఞత్వ, అల్పజ్ఞత్వాదుల విడిచి విశేష్యాంశములకు మాత్రమే యభేదము ప్రతిపాదింపఁ బడు చున్నది. "స దేవ సో మ్యేద మగ్ర ఆసీత్, ఏక మే వాద్వితీయంబ్రహ్మ" అనుశ్రుతిచే 'స దేవ' అని విజాతీయ భేదము 'ఏక మేవ' అని సజాతీయభేదము 'అద్వితీయ మేవ' అని స్వభేద మున్ను నిషేధింపఁ బడు చున్నది. కావున "సజాతీయ, విజాతీయ, స్వగత భేదరహితముపరబ్రహ్మము" అని వీరిమతప్రక్రియ.

మతపరమార్థము

పూర్వమీమాంసకులు కర్మమే సకలఫలప్రద మనియు బ్రహ్మమే లేదనియు వేదాంతములు (ఉపనిషత్తులు) అప్రమాణము లనియు వాదించఁ గాఁ బరమపురుషార్థ మగుబ్రహ్మమునున్ను, వేదాంతములకుఁ బ్రామా ణ్యమునున్ను సాధించుటయే యేతన్మతముఖ్యోద్దేశములు. మఱియు బౌద్ధులు సర్వము శూన్య మనియుఁ బ్రపంచ మంతయు భ్రాంతిసిద్ధ మనియు నిరూపించు చున్నారు. అందుపై నధిష్ఠానము లేక భ్రమముసంభవింపదు గను కఁ బ్రపంచాధిష్ఠాన మగుపరబ్రహ్మకుఁ బారమార్థ్య మవశ్య మభ్యుపగమనీ

యము. అని బ్రహ్మపారమార్థ్యమును బ్రమాణోపపత్తి పురస్సరముగ సాధించి యున్నారు. బ్రహ్మకు సత్యత్వము సిద్ధించిన సర్వము సిద్ధించు నని వారిపర మోద్దేశము.

"యే నాశ్రుతం శ్రుతం భవ త్యమతం మతమవిజ్ఞాతంవిజ్ఞాతం"

ఇత్యాదిశ్రుతులచే బ్రహ్మ మొక్కటి తెలిసికొనిన నన్నియుఁ దెలిసికొనఁ బడు నని కదా యుపదేశింపఁ బడు చున్నది. రాగద్వేషనిరస నము ప్రధానముగ నుపదేశింపఁ బడినది. వేదాంతశ్రవణమునకు నధికారము "నిత్యానిత్యవస్తువివేకము, శమదమాదిసాధనసంపద, ఇహాముత్రఫలోప భోగవైరాగ్యము, ముముక్షుత్వము" ననుసాధనచతుష్టయమే యని యంగీ కరించి యున్నారు. స్వయంప్రకాశబ్రహ్మపారమార్థ్యస్థాపనము, శ్రుత్యంత ములకు సర్వాపేక్షయా ప్రామాణ్యస్థాపనము, నివియే శ్రీశంకరభగవ త్పాదాచార్యులవారిముఖ్యోద్దిష్టములు.

ఇది శాంకరమతసంగ్రహము.

భాస్కరమతము.

సకలకల్యాణగుణోపేత మగుపరబ్రహ్మమునకు సత్య మగునొక యుపాధిసంయోగముచే నౌపాధికముగ జగత్తు గలుగు చున్నది. జ్ఞానకర్మ సముచ్చయమువలన నుపాధి నశింపఁగాఁ బరబ్రహ్మప్రాప్తిరూప మోక్షము సిద్ధించు నని వీరిసిద్ధాంతము. కర్మానుష్ఠానమున నుపాధి నశింపఁగా జ్ఞాన ముచేఁ బరబ్రహ్మప్రాప్తి గలుగును. దీనినే

"విద్యాంం చావిద్యాం చ య స్త ద్వే దోభయం సహ;
అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయా உమృత మశ్నుతే"

అనుశ్రుతి బోధించు చున్నది. 'అవిద్య' యనఁగా విద్యేతర మగుకర్మము. దానిచే మోక్షప్రతిబంధక మగునుపాధిని నశింపఁ జేసి జ్ఞానముచే బ్రహ్మను బొందు చున్నాఁడు. అని శ్రుత్యర్థము. బ్రహ్మకు జగత్తు భిన్నాభిన్నమై యున్నది. అందు బ్రహ్మకును, అచేతనమునకును గలభేదాభేదములు స్వాభావికములు. బ్రహ్మకును జేతనునకును భేద మౌపాధికము. అభేదము స్వాభావికము. "తత్త్వమ స్యాదివాక్యములచే నభేదము పరమార్థముగ బోధింపఁ బడుటచే నభేదమే తత్త్వము." అని వీరిసిద్ధాంతము.

మతపరమార్థము.

శాంకరమతమునకన్న బ్రహ్మకు సవిశేషత్వము, ఉపాధికిని జగత్తునకును సత్యత్వము, జ్ఞానకర్మసముచ్చయమునకు నుపాయత్వము నంగీకరించుటయే వీరిమతమున విశేషము. వీరికిని రాగద్వేషనిరసనము ప్రధానమే.

ఇది భాస్కరమతసంగ్రహము.

యాదవప్రకాశదర్శనము.

హేయప్రత్యనీకకల్యాణగుణగణోపేతమగు పరబ్రహ్మమే చిదచిద్రూపజగద్రూపముగఁ బరిణమించు చున్నది. జ్ఞానకర్మసముచ్చయమువలననే మోక్షప్రాప్తి. 'మోక్ష'మనఁగాఁ బరబ్రహ్మస్వరూపమున నవస్థానమే. పరబ్రహ్మకు నచేతనమునకు భేదాభేదము లెట్లు స్వాభావికములో, యట్లే పరబ్రహ్మకుఁ జేతనునకును భేదాభేదములు స్వాభావికములే అని భాస్కరమతమునకంటె వీరిమతమున విశేషము. వీరిమతమునను జీవబ్రహ్మల కద్వైతమే. రాగద్వేషనిరసనమిచ్చుటఁ గూడఁ బ్రధానలక్ష్యమే.

ఇది యాదవమతసంగ్రహము.

ద్వైతదర్శనము.

బ్రహ్మమును జీవుఁడును నేక మనుట సరి గాదు. అస్వతంత్రుఁడు జీవుఁడు,పరమాత్ముఁడు స్వతంత్రుఁడు "బ్రహ్మవి ద్బ్రహ్మైవ భవతి" ఇత్యాదిశ్రుతులయందుఁ జెప్పఁ బడుబ్రహ్మైక్యము బ్రహ్మసారూప్యమే. "సంపదాధిక్యమునఁ బురోహితుఁడు రా జాయెను" అనఁగా నచ్చట రాజసామ్యము వివక్షితము గాని యైక్యము గాదు గదా! కనుక ద్వైతమే పరమార్థము. ప్రపంచము సత్యమే కాని మిథ్య కాదు.విష్ణువు సర్వోత్తముఁడు, వాయువు జీవోత్తముఁడు. ఆవాయువే హనూమ,ద్భీమ, మధ్వాదిరూపములతో నవతరించెను. భక్తియే మోక్షసాధనము. కర్మజ్ఞానములు భక్తివర్ధకములు. భగవత్సాయుజ్యప్రాప్తియే మోక్షము. అని వీరిసిద్ధాంతము.

మతపరమార్థము.

శ్రీశంకరభగవత్పాదాచార్యులవారు బ్రహ్మ మొక్కటియే సత్యము;జీవబ్రహ్మలకు నైక్యమేపరమార్థ మని తెలుపఁగా నీయాచార్యుఁడు జీవబ్రహ్మలకు ద్వైతమే పరమార్థము గాని యద్వైతము కా దని తెలిపెను. అల్పజ్ఞుఁ డగుజీవునకు సర్వజ్ఞుఁ డగుపరమాత్మునకు నభేదము సంభవింపదు 'త త్త్వ మ' స్యాదివాక్యములు భేదమునే బోధించుచున్నవి గాని యభేదమును గాదు.అది యె ట్లనిన:—'తత్' అనునది అవ్యయము. అందుచే 'తత్' అనఁగా 'తేన' (దానిచే), 'తస్మై' (దానికొఱకు), 'తస్మాత్' (దానివలన), 'తస్య' (దానికి) 'తస్మిన్' (దానియందు) అని తృతీయాద్యంతార్థము లిచ్చట వివక్షితములు. కాఁగా "త్వం=నీవు,ఆపరబ్రహ్మచే,కొఱకు, వలన, ఆపరబ్రహ్మకు, ఆపరబ్రహ్మయందు నున్నా"వని యర్థము ఫలించుచున్నది. మఱియు 'శ్వేతకేతో ౽ త త్త్వ మసి,అని అకారప్రశ్లేషము చేసి

నచో, "త్వం=నీవు, అతత్ =ఆబ్రహ్మభిన్నుఁడవుగా, అసి=ఉన్నావు" అని యర్థము స్పష్టముగనే సిద్ధించు చున్నది. కనుక భేదమే పరమార్థము. లక్షణ లేకయే నిర్వాహము సంభవించునప్పుడు లక్షణాఽఙ్గీకరణము యుక్తము గాదు. లక్షణ నంగీకరించినను సర్వపదములకు గతి యున్నప్పుడు దాని నంగీకరించుట తగదు. మఱియు 'జహ', 'దజహల్లక్షణ' యనునదియే శశశృంగాయమాణము. 'సోఽయం దేవదత్తః' అనుచోట తద్దేశ, తత్కాలవిశిష్టము భూతము, ఏతత్కాల, ఏతద్దేశవృత్తిత్వము వర్తమానము నైనందున విరోధమే లేదు. అందుచే లక్షణయే యనావశ్యకము. కనుక జీవబ్రహ్మాద్వైతము సరి గాదు. కాఁగా భేదమే పరమార్థ మని వీరిసిద్ధాంతము. వీరిమతమునను రాగద్వేషనిరస మావశ్యకమే.

ఇది ద్వైతదర్శనసంగ్రహము.

విశిష్టాద్వైతము.

చి, దచిద్విశిష్టుఁ డగు శ్రీమన్నారాయణుఁ డొక్కఁడే తత్త్వ మని విశిష్టాద్వైతసిద్ధాంతము. ఈసిద్ధాంతము భగవద్బోధాయన, టంకాచార్య, ద్రమిడముని, గుహదేవ, భారుచి, భర్తృమిత్ర, భర్తృప్రపంచ, నాథముని, యామునగురు, రామానుజయతిరాజాదు లగునాచార్యులచేఁ బ్రవర్తింపఁ జేయఁ బడినది. ఈదర్శనమునఁ "చిత్తు, అచిత్తు, ఈశ్వరుఁడు" అని మూఁడు తత్త్వములు.

అందుఁ జిత్తు జీవాత్మ. అతఁడు దేహేంద్రియ, మనః, ప్రాణ, జ్ఞానములకన్న నతిరిక్తుఁడును, జ్ఞానాశ్రయుఁడును, అజడుఁడును (స్వయంప్రకాశుఁడు—అనన్యాధీనస్వవ్యవహారానుగుణ్యకుఁడు), జ్ఞానానందామలాత్మకుఁడును, అచిం, త్య, న్యవ్యక్త, నిరవయవ, నిర్వికారస్వరూపుఁడును,

నీశ్వరునకు నియామ్యుఁడును, ధార్యుఁడును, శేషుఁడును. ఈయాత్మ "బద్ధుఁడు, ముక్తుఁడు, నిత్యుఁడు" నని మూఁడు విధము లగుచున్నాఁడు. సంసారసాగరనిమగ్ను లై, సంకుచితజ్ఞాను లై, దేవ, మనుష్య, తిర్యక్, స్థావరరూపంబు లగుచతుర్విధదేహములయందుఁ బ్రవేశించినవార లై, తద్దేహమునందును, దదనుబంధులయందును, మమకారము గలిగి క్లేశ, తాపాదుల ననుభవించువారలు "బద్ధులు". సర్వేశ్వరానుగ్రహమువలన సత్సంగము గలిగి సంసారమునందు నిస్సంగు లై సదాచార్యసమాశ్రయణాలబ్ధజ్ఞాతవ్యార్థపంచకతత్త్వవిజ్ఞాను లై సర్వేశ్వరు నారాధించుచు సంతతధ్యాననిమగ్ను లై ప్రారబ్ధకర్మశకలము ననుభవించి ప్రక్షీణకర్మాంతరు లై; "న్యాసవిద్య" (శరణాగతి, నవవిధభక్తి) చే నిరంకుశసర్వేశ్వరదయాపాత్రు లై; యనాదికర్మవాసనారూపమాయావిముక్తు లై; హార్దానుగ్రహాలబ్ధమధ్యధమనిద్వారా బహిర్నిర్గతు లై; అర్చిరాదిమార్గమునఁ దత్తద్దేశాధికృతసంభావితు లై; విరజానదీస్నానప్రాప్తభగవత్సారూప్య, సాలోక్య, సాయుజ్యు లై; శ్రీవైకుంఠలోకమున, మహామణిమంటపమున, శేషపర్యంకమున నప్రాకృతవివిధోపచారపరిచారికానిర్వాహ్యమాణపరిచర్యుఁడును, శ్రీ, భూ, నీళాప్రభృతిదేవీమృదుహస్తపల్లవసంవాహ్యమానచరణారవిందుఁడును, దివ్యమంగళవిగ్రహవిశిష్టుఁడును, అపారకృపామృతతరంగితాపాంగయుగళుండును, సాక్షాన్మన్మథమన్మథుండును, ప్రపన్నపారిజాతంబును నగుభగవంతుని సాక్షాత్కరించి తదనుభవజనితానందామృతసాగరాంతర్నిమగ్నసర్వావయవు లై యుండువాఁడు "ముక్తుఁడు". భగవన్నిత్యసంకల్పానురోధమున నస్పృష్టసంసారగంధు లై, సర్వదా భగవదనుభవపరిపూర్ణు లై యుండు అనంత, గరుడ, విష్వక్సేనాదులు "నిత్యులు."

'అచిత్తు' అనఁగాఁ 'బ్రకృతి'. అది జ్ఞానశూన్యము. వికారాస్ప

దము. సత్త్వ, రజ, స్తమోమయగుణత్రయాత్మకము. అది "శుద్ధసత్త్వము, మిశ్రసత్త్వము, సత్త్వశూన్యము" అని ముత్తెఱంగులు. అందుశుద్ధసత్త్వము అప్రాకృతమండలము. అదియే నిత్యవిభూతి, పరమపదము, శ్రీవైకుంఠము. అచ్యుతశ్రియఃపతి యగుభగవంతుఁడు శ్రీ, భూ, నీళాసమేతుఁడై నిత్యముక్తపరిషన్నిషేవ్యమాణుఁడై నిర్భరానందపరిపూర్ణుఁడుగా నుండును.

"క్షయంత మస్య రజసః పరాకే" "తమస స్తు పారే"
"తమసః పరస్తాత్"
"త ద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః"
"వైకుంఠే తు పరే లోకే శ్రియా సార్ధం జగత్పతిః,
ఆస్తే విష్ణు రచింత్యాత్మా భక్తై ర్భాగవతై స్సహ"

ఇత్యాదిప్రమాణములచేత నిది వర్ణింపఁ బడినది. రజ, స్తమస్సులు లేక కేవలము సత్త్వగుణప్రచురము లగుటచే 'శుద్ధసత్త్వ' మని దీనికి వ్యవహారము. శుద్ధసత్త్వమయ మగుటచేతనే కోటిసూర్యప్రతీకాశజ్యోతిర్మయము, భగవత్సంకల్పమును గుర్తెఱింగి స్వయముగనే తత్తత్కాలోచితముగ రథ, గోపుర, మంటపాదిభోగ్యజాతముగఁ బరిణమించునదియు, నిత్యము, నిరవద్యము నై యున్నది. అచ్చటికిఁ బోయినవారలకుఁ గర్మనిబంధన మగుపునరావృత్తి లేదని "న చ పున రావర్తతే న చ పున రావర్తతే" ఇత్యాదిశ్రుతివాక్యములు బోధించు చున్నవి.

ఈదేశముఁ జేరుటకు 'అర్చిరాది' మార్గము సాధనము. అది వేదాంతములయందు నుపవర్ణిత మై యున్నది.

దీని నభియుక్తాగ్రేసరులు శ్లోకరూపమునఁ దెలిపి యున్నారు.

"సత్సంగా ద్భవ నిస్పృహో గురుముఖా చ్ఛ్రీశం ప్రప ద్యాఽఽత్మవాన్
ప్రారబ్ధం పరిభుజ్య కర్మశకలం ప్రక్షీణకర్మాంతరః,
న్యాసా దేవ నిరంకుశేశ్వరదయానిర్లూనమాయాఽన్వయో
హార్దానుగ్రహలబ్ధమధ్యధమనిద్వారా బహి ర్నిర్గతః. ౧

ముక్తో ర్చిః ర్దినపూర్వపక్షషడుదఙ్మాసాబ్దవాతాంశుమత్
గ్లౌ, విద్యు, ద్వరు, ణేంద్ర, ధాతృ, మహితః సీమాంతసింధ్వాప్లుతః.
శ్రీ వైకుంఠ ముపేత్య నిత్య మజడం తస్మిన్ పరబ్రహ్మణః
సాయుజ్యం సమవాప్య నందతి సమం తే నైవ ధన్యః పుమాన్ ౨

పై శ్లోకములయందుఁ దత్త్వ, హిత, పురుషార్థముల నిరూపించుచు నర్చిరాదిమార్గము బాగుగ నుపదేశింపఁ బడినది.

మిశ్రసత్త్వము ప్రాకృతమండలము. ఇదియే జగత్సృష్టికి మూలము. సాంఖ్యదర్శనమునందుఁ జెప్పఁ బడినరీతిగా మహదాదిభూతపర్యంతము తత్త్వసృష్టి యంతయు దీనినుండియే కలుగు చున్నది.

సత్త్వశూన్యము కాలము. "ఇది పరమపదమున లే"దని కొందఱును, "ఉన్నను భగవత్సంకల్పానురోధముగ నిది యుండును గాని ప్రాకృతమండలమునందువలెఁ బరిణామసంపన్నముగ నుండదు" అని మఱి కొందఱును నంగీకరించు చున్నారు.

ఈశ్వరుఁడు అఖిలహేయప్రత్యనీకకల్యాణైకతానుఁడును, స్వేతరసమస్తవస్తువిలక్షణుఁడును, సత్యజ్ఞానానంతానందామలస్వరూపుఁడును, సకలజగదుదయవిభవలయలీలాస్వరూపుఁడును, నిత్యకాముఁడును, సత్యసంకల్పుఁడును, పరమకారుణికుఁడును, శ్రీభూనీళానాయకుఁడు నగు శ్రీమన్నారాయణుఁడు. ఆయాశాఖలయందుఁ బరతత్త్వవాచకము లగు శంభు, శివ, బ్రహ్మ, రు, ద్రేం, ద్రాగ్న్యాదిశబ్దము లన్నియు సర్వాంతరాత్మ

యగునారాయణునే ప్రతిపాదించు చున్నవి. శరీరవాచకము లగుశబ్దము లన్నియు శరీరపర్యంతబోధకము లగుటచే సర్వశబ్దములున్న సర్వశరీరి యగుశ్రీమన్నారాయణునే తెలుపు చున్నవి.

చేతన, పరమచేతన, పురుషకారరసికయుఁ, బురుషకారాంతర నిరపేక్షయు, నశరణ్యాశరణ్యయు, సర్వసమాశ్రయణీయయు, నిత్యానపాయినియు, సర్వలోకజననియు, దేవదేవదివ్యమహిషియు నగుమంగళదేవతయే పురుషకారిణి యై సకలసంపత్ప్రదాత్రిగా నున్నది.

ప్రత్యక్షానుమానాగములు ప్రమాణములు. అప్రమాణములకన్నింటికిని బ్రామాణ్యము యథావస్థితముగనే యంగీకరింపఁ బడు చున్నది.

జగజ్జన్మాదికారణభూతుఁ డగుపరబ్రహ్మను బోధించునది నిత్యానిర్దుష్ట మగునిగమరాశియే. దానికిని బ్రత్యక్షాదులకును విరోధ మెయ్యదియును లేదు. "చిత్తు, అచిత్తు, ఈశ్వరుఁడు" ను స్వరూపస్వభావములచే భిన్నలే. అయుతసిద్ధము లైనప్రకార, ప్రకారిరూపము లగుటచే శరీరిభావములచే నభిన్నములు. అన్నియు సత్యములు, నిత్యములేను. అచిత్తునకు నవస్థాఽంతరప్రాప్తిరూపపరిణామ మేర్పడు చుండును. చేతనుఁడు ధర్మిభూతజ్ఞానము. అతనికి స్వరూపపరిణామాదు లెవ్వియును లేవు. అతఁడు జ్ఞానగుణకుఁడు, జ్ఞానస్వరూపుఁడును. ఇట్లే పరమాత్మయు జ్ఞానగుణకుఁడు, జ్ఞానస్వరూపుఁడును. ఈశ్వరునిధర్మభూతజ్ఞానము సర్వదేశకాలావస్థలయందును విభువై యున్నది. దానికి సంకోచవికాసములు లేవు. చేతనుని ధర్మభూతజ్ఞానమునకు సంకోచవికాసము లున్నవి. స్వభావమున నసంకుచిత మైనమ గర్మరూప మగునవిద్యాసంబధమువలనఁ జేతనునిజ్ఞానప్రసరణమునకు నిరోధము గలుగు చున్నది. అందుచే బద్ధులకు ధర్మభూతజ్ఞానము సంకుచిత మై

యున్నది. ముక్తులకు సంసారదశయందు సంకుచితము (అవిభువు). మోక్షదశయందు విభువును (అసంకుచితము)నై యున్నది. చేతనునకు విలక్షణదేశవిశిష్ట, విశిష్టబ్రహ్మానందానుభవమే మోక్షము. అందులకు సాధనము శ్రీమన్నారాయణుఁడే. కర్మ, జ్ఞాన, భక్తి, ప్రపత్తులు భగవదనుగ్రహసంపాదకము లై పరంపరగా సాధనము లగుచున్నవి. "అమృత స్యైష సేతుః" "ఏష సేతు ర్విధరణః" ఇత్యాదిశ్రుతివాక్యములు మోక్షసాధనునిగ భగవంతునే పేర్కొను చున్నవి.

"నాయ మాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునాశ్రు తేన, య మే వైష వృణుతే తేన లభ్యః, త స్యైష ఆత్మా వివృణుతే తనూం స్వాం"

అనుశ్రుతి "శ్రవణ, మనన, నిదిధ్యాసనాదులున్ను భగవత్ప్రాప్తికి సాధనములు కావు. భగవంతునకు నెవనియందు నిరవధికప్రీతి కలుగునో, యతనికే భగవత్ప్రాప్తి కలుగులు. భగవంతునియం దెవరికి నిరతిశయప్రీతి యున్నదో, వారలయందే యతనికిఁ బ్రీతి కలుగును. ప్రియతముఁడే కదా లోకమున వరణీయుఁడు. కనుక భగవదనుగ్రహమే భగవత్ప్రాప్తిసాధక" మని యుపదేశించు చున్నది. దీనినే

"తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్
దదామి బుద్ధియోగం తం యేన మా ముపయాంతి తే"

అని గీతయందు భగవంతుఁ డుపదేశించి యున్నాఁడు.

"ఐతదాత్మ్య మిదం సర్వం" "సర్వం ఖ ల్విదం బ్రహ్మ" "త త్త్వ మసి శ్వేతకేతో"

ఇత్యాదిశ్రుతివాక్యములచే శరీరశరీరిభావప్రయుక్త మగు జగ

ద్బ్రహ్మభేదము ప్రతిపాదింపఁ బడుచున్నది. ఇచ్చట జగ, ద్బ్రహ్మాలకు స్వరూపభేద ముపపాదించుటకు శక్యము గాదు. అ ట్లంగీకరించినచోఁ దత్ప్రకరణోపక్రమమున

"ఉత త మాదేశ మప్రాక్ష్యః" "త దైక్షత బహు స్యాం ప్రజాయేయ"

ఇత్యాదివాక్యములచే నవగత మగుసర్వజ్ఞత్వసత్యసంకల్పత్వాది కల్యాణగుణగణమునకు బాధయు జగత్సత్యత్వ, బ్రహ్మమిథ్యాత్వాదిప్రసక్తియును గలుగును. కావున శరీర, శరీరికృతాభేదమే యచ్చట నుపదేశింపఁ బడునభేదము.

"స దేవ సౌ మ్యేద మగ్ర ఆసీ దేక మే వాద్వితీయంబ్రహ్మ"

అనుశ్రుతియందుఁ బ్రకరణోపయిక మగునభిన్ననిమిత్తోపాదానకత్వమేజగత్తున కుపదేశింపఁ బడు చున్నది. కాని సజాతీయ, విజాతీయ, స్వగతభేదనివృత్తి ప్రతిపాదింపఁ బడ నేరదు. "స దేవ, ఏక మేవ" అనుపదములచే నుపాదానకారణత్వము, 'అద్వితీయ' అనుపదముచే నిమిత్తాంతరనిషేధము న్ను బ్రతిపాదింపఁ బడు చున్నవి. ఉత్తరత్ర "బహు స్యాం" అనుబహుభవనసంకల్ప మున్నందునఁ, దత్ప్రతిభట మగుసూక్ష్మభావమే 'ఏక' శబ్దమునకర్థ మగుట యుక్తము. పరబ్రహ్మకుఁ గారణావస్థయందును, గార్యావస్థయందును, జి, దచిద్విశిష్టత్వ మవ్యాహతము. కావున సూక్ష్మచి, దచిద్విశిష్టబ్రహ్మము కారణము, స్థూలచి, దచిద్విశిష్టబ్రహ్మము కార్యము. అందుచేఁ గార్యకారణముల కభేదము సిద్ధించు చున్నది. ఇదియే విశిష్టాద్వైతము.

(విశిష్టం చ విశిష్టం చ విశిష్టే, విశిష్టయో రద్వైతం విశిష్టాద్వైతం)అని వ్యుత్పత్తి. చి, దచిద్విశిష్టమే కార్యముఁ గారణము నని నిర్గళితము.

కనుకనే.

"యే నాశ్రుతం శ్రుతం భవ త్యమతం మత మవిజ్ఞాతం విజ్ఞాతం"

అని యేకపదార్థవిజ్ఞానముచే సర్వపదార్థవిజ్ఞానము మృత్పిండఘటశరావాదిదృష్టాంతోపపాదనముఖమున నుపపాదింపఁ బడినది. బ్రహ్మాభిన్నమగుప్రపంచ మసత్య మైనచో నేకభిన్న మగునితరము జ్ఞాతవ్యమే లేనందున నెటు లేకవిజ్ఞానముచే సర్వవిజ్ఞాన ముపపాదితముగాఁ గలదు? స్వరూపస్వభావములచేఁ జిదచిద్బ్రహ్మములు భిన్నములే కనుక యాదవభాస్కరులవలె భేదాభేదవాద మంగీకరించుట లేదు. శరీరాత్మభావముచే నభేద మంగీకరింపఁ బడు చున్నది. బ్రహ్మాత్మక మగు నచిదంశమునకే పరిణామము. తద్ద్వారా బ్రహ్మ కుపాదానకారణత్వము నిర్వ్యూఢము గాన "నిర్వికార" శ్రుత్యాదివ్యాకోపము లేదు. అని విశిష్టాద్వైతసిద్ధాంతము.

మతపరమార్థము

సర్వజ్ఞుఁడును, సత్యసంకల్పుఁడును, స్వాభావికజ్ఞానబలక్రియాశక్తియుక్తుఁడును, నిఖిలజగదుదయవిభవలయలీలుఁడును నగుపురుషోత్తమునకు, దివ్యమంగళవిగ్రహావిభూతిగుణయోగములం బ్రతిపాదించుటయుఁ, బరబ్రహ్మకువలె జగత్తునకుఁ బారమార్థ్యమునునిరూపించుటయు, విలక్షణ మగు తత్త్వహితపురుషార్థముల నిరూపించుటయు, జగద్బ్రహ్మైక్య మనువేదాంతపరమరహస్యమును వివరించుటయు, సర్వమతములకును సర్వప్రమాణములకును సర్వన్యాయములకును సామరస్యయాథార్థ్యములం బ్రసాదించుటయును నీమతమున ముఖ్యోద్దేశములు. ప్రత్యక్షాదిప్రమాణములకు శ్రుతికివిరోధమే లేదు. ప్రత్యక్షాప్రజ్ఞాతము లగుకొన్ని విశేషముల శ్రుతి బో

ధించు చున్నది. శ్రుతివాక్యములును, ననేకవిధములుగ నున్నవి. అన్నిటికి ని ప్రాముఖ్యము ప్రామాణ్యము నెట్లు సంభవించునని [illegible]ము టయే యుక్తము.

ప్రమాణాంతరాపరిదృష్టాపరిమితపరిణామానేకతత్త్వనియతక మవిశేషవిశిష్టము లగుసృష్టిప్రళయములను

"స దేవ సౌమ్యేద మగ్ర ఆసీత్" "బ్రహ్మ వా ఇద మగ్ర ఆసీత్" "ఆత్మా వా ఇద మగ్ర ఆసీత్" "ఏకో హ వై నారాయణ ఆసీ న్న బ్రహ్మా నేశానః"

ఇత్యాదిశ్రుతు లుపపాదించు చున్నవి.

"నిరవద్యం, నిరంజనం" "విజ్ఞానం" "ఆనందం" "నిర్వికారం" "నిష్కలం నిష్క్రియం శాంతం నిర్గుణం"

ఇత్యాదికము లగుశ్రుతులు నిర్గుణము జ్ఞానస్వరూపమున్ను బ్రహ్మ మని యుపపాదించుచున్నవి.

"నేహ నానా ఽస్తి కించన" "మృత్యోః స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి" "యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ కేన కం పశ్యేత్, తత్ కేన కం విజానీయాత్"

ఇత్యాదిశ్రుతులు నానాత్వనిషేధము నుపపాదించు చున్నవి.

"యః సర్వజ్ఞః సర్వవిత్, యస్య జ్ఞానమయం తపః" సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వా ఽభివద న్యదాస్తే" "సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషా దధి" "అపహతపాప్మా విజరో విమృత్యు ర్విశోకో

విజిఘత్సో ఽపిపాస స్సత్య కామస్సత్యసంకల్పః"

ఇత్యాదులు హేయము లగుసర్వగుణముల నిషేధించి నిరతిశయకల్యాణ గుణానంత్యమును, సర్వజ్ఞత్వమును, సర్వశక్తియోగమును, సర్వనామరూపవ్యాకరణమును, సర్వాధారత్వమును నుపపాదించుచున్నవి.

"సర్వం ఖ ల్విదం బ్రహ్మ, తజ్జలా నితి శాంత ఉపాసీత"
"ఐతదాత్మ్య మిదం సర్వం" "ఏక స్సన్ బహుధా విచచార"

ఇత్యాదికములు బ్రహ్మసృష్ట మగుజగత్తు నానాఽఽకార మని ప్రతిపాదించి తదైక్య మునుబ్రతిపాదించు చున్నవి.

"పృథ గాత్మానం ప్రేరితారం చ మత్వా" "భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా" "ప్రజాపతి రకామయత ప్రజా స్సృజేయేతి" "పతిం విశ్వ స్యాత్మేశ్వరం శాశ్వతం శివ మచ్యుతం" "త మీశ్వరాణాం పరమం మహేశ్వరం, తం దేవతానాం పరమం చ దైవతం" "సర్వస్య వశీ సర్వస్యేశానః"

ఇత్యాదికములు బ్రహ్మమునకు సర్వజగదనన్యత్వము, సర్వమునకు నీశితవ్యత్వము, బ్రహ్మమున కీశ్వరత్వము, సర్వమునకు శేషత్వము, బ్రహ్మమునకు బతిత్వమును బ్రతిపాదించు చున్నవి.

"అంతః ప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా" "ఏష తే ఆత్మా ఽంతర్యా మ్యమృతః" "యస్య పృథివీ శరీరం, య స్యాప శ్శరీరం, యస్య తేజ శ్శరీరం, య స్యావ్యక్తం శరీరం, యస్యాక్షరం శరీరం, యస్య, మృత్యు శ్శరీరం, య స్యాఽఽత్మా శరీరం"

ఇత్యాదులు బ్రహ్మవ్యతిరిక్తసర్వవస్తుజాతమునకును బ్రహ్మమునకును శరీరాత్మభావమును బ్రతిపాదించు చున్నవి.

ఇట్టినానావిధము లగువాక్యముల కవిరోధము, ముఖ్యార్థాపరిత్యాగము నెట్లు సంభవించు నోయట్లు వర్ణించుట గదా పరమార్థము. అట్లే వీరు వర్ణించు చున్నారు. అవికారశ్రుతులు స్వరూపపరిణామమును బరిహరించుటచేతనే ముఖ్యార్థములు. నిర్గుణవాదములు ప్రాకృతహేయగుణనిషేధవిషయము లగుటచే వ్యవస్థితములు. నానాత్వనిషేధవాదములు చేతనాచేతనవస్తువు లన్నియుఁబ్రహ్మకు శరీరము లై ప్రకారములగుటచే సర్వాత్మయగు పరబ్రహ్మ సర్వప్రకారముగ నున్న దని సురక్షితములు. సర్వవిలక్షణత్వ, పతిత్వ, సర్వేశ్వరత్వ, కల్యాణగుణాకరత్వ, సత్యకామత్వ, సత్యసంకల్పత్వాదివాక్యములు ఆయాగుణముల నంగీకరించుటచే సురక్షితములు. జ్ఞానానందమాత్రవాచకములగువాక్యములు పరబ్రహ్మకు స్వరూపనిరూపకధర్మము మలప్రత్యనీకానందరూప జ్ఞానమే యనియు; స్వయంప్రకాశ మగుటచేధర్మిస్వరూపమున్ను జ్ఞానమే యనియుఁ బ్రతిపాదించుటచే ననుపాలితములు. ఐక్యవాదములు శరీరాత్మభావముచే సామానాధికరణ్యముఖ్యార్థోపపాదనముచే సుస్థితములు. ఇట్లు సర్వశ్రుతులును సమముగ నిర్వహింపఁ బడినవి.

"తత్త్వ మసి శ్వేతకేతో" "తస్య తావ దేవ చిరం."

ఇత్యాదివాక్యములచే నైక్యజ్ఞానము పరమపురుషార్థలక్షణమోక్షసాధన మని యెట్లు నిరూపింపఁ బడు చున్నదో; యట్లే:—

"పృథ గాత్మానం ప్రేరితారంచ మత్వా జుష్టస్తత స్తే నామృతత్వ మేతి"

అవి భేదజ్ఞానమునకునుసాక్షాదమృతత్వప్రాప్తిహేతుత్వ ముపపాదింపఁ బడు చున్నది.

ఇట్టిపరబ్రహ్మభూతుఁ డగుపురుషోత్తముఁడు, నిరతిశయ పుణ్యసంచయక్షీణాశేషజన్మోపచితపాపరాశియుఁ, బరమపురుషచరణారవిందశరణాగతిజనితతదాభిముఖ్యుఁడును, సదాచార్యోపదేశోపబృంహితశాస్త్రాధిగత తత్త్వయాథాత్మ్యావబోధపూర్వకాహరహరుపచీయమానశమ, దమ, తప, శ్శౌచ, క్షమా, ఽఽర్జవ, భ, యాభయ, స్థాన, వివేక. దయా, ఽహింసాఽఽద్యాత్మగుణోపేతుఁడును, వర్ణాశ్రమోచితపరమపురుషాఽఽరాధనవేష, నిత్య, నైమిత్తిక, కర్మోపసంహృతినిషిద్ధపరిహారనిష్ఠుఁడును, బరమపురుషచరణారవిందయుగళన్యస్తాఽఽత్మాఽఽత్మీయుఁడును, తద్భక్తికారితానవరతస్తుతి, స్మృతి, నమస్కృతి, వందన, యతన, కీర్తన, గుణశ్రవణ, వచన, ధ్యాన, నార్చన, ప్రణామాదిప్రీతపరమకారుణికపురుషోత్తమప్రసాదవిధ్వస్తస్వాంతధ్వాంతుఁడును, నగుచేతనునకు ననన్యప్రయోజనానవరతనిరతిశయప్రియవిశదతమప్రత్యక్షతాఽఽపన్నానుధ్యానరూపభక్త్యేకలభ్యుఁడు కనుకఁ ప్రమాణమూర్ధన్య మగువేదమును, ప్రమేయమూర్ధన్యుఁ డగుపరమాత్మను, దదుభయపారమార్థ్యమును నంగీకరించుటచేతను, జ్ఞాతవ్యార్థపంచకతత్త్వముల నిరూపించుటచేతను నిది దర్శన మనుటకుఁ సందియము లేదు. విశిష్టాద్వైతమతాచార్యులు సర్వవిషయములు సమరసదృష్టితో నుపదేశించి యున్నారు.

వేదవేద్యములను యథాఽవస్థితముగ నీమతము బోధించుచున్నదని వేదార్థసంగ్రహమున శ్రీభగవద్రామానుజమునిసార్వభౌము లుపపాదించి యున్నారు.

“స్వభావతోఽమలప్రత్యనీకానంతజ్ఞానానందైకస్వరూపం; స్వాభావికానవధికాతిశయాపరిమితోదారగుణసాగరం; నిమేషకాష్ఠాకలాముహూర్తాఽదిపరార్ధపర్యంతాపరిమితవ్యవచ్ఛేదస్వరూప, సర్వోత్పత్తిస్థితివి

నాశాఽదిసర్వపరిణామనిమిత్తభూత, కాలకృతపరిణామాస్పృష్టానంతమ
హావిభూతి, స్వలీలాపరికరస్వాంశభూతానంతబద్ధముక్తనానావిధచేతన త
ద్భోగ్యభూతానంతవిచిత్రపరిణామశక్తి, చేతనేతరవస్తుజాతాంతర్యామిత్వ
కృతసర్వశరీరత్వ సర్వప్రకారావస్థానావస్థితం; పరం బ్రహ్మ చ వేద్యమ్:
తత్సాక్షాత్కారక్షమభగవద్ద్వైపాయన, పరాశర, వాల్మీకి, మను, యాజ్ఞ
వల్క్య, గౌత, మాఽపస్తంబప్రభృతిమునిగణప్రణీతవిధ్యర్థవాద, మంత్ర
రూపవేదమూలేతిహాసపురాణ ధర్మశాస్త్రోపబృంహితపరమార్థభూతానాది
నిధనావచ్ఛిన్నసంప్రదాయ, ఋగ్యజుస్సామాథర్వరూపానంతశాఖం వేదం
చాభ్యుపగచ్ఛతా మస్మాకం కిం న సేత్స్యతి?" అని.

అతివిలక్షణ మగుతత్త్వనిరూపణవైఖరితో వేదబ్రహ్మ, పరబ్రహ్మము లనుప్రమాణప్రమేయములను నిరూపించి యున్నందున నిది దర్శన మనుటలో సందియము లేదు. ఇందును రాగద్వేషనిరసనము స్వతస్సిద్ధమే

ఇది విశిష్టాద్వైతదర్శనసంగ్రహము.

ఉపసంహారము.

ఇట్లుసర్వదర్శనములకును రాగద్వేషనిరసనమే ప్రధానోద్దేశ మైనందునను; దత్త్వజ్ఞానమువలన మోక్షసిద్ధి గలుగు నని ప్రతిపాదింపఁ బడుట వలనను సర్వదర్శనసామరస్యము సిద్ధమే యైనది. ఈవిషయమును ప్రాచీనులును నంగీకరించి యున్నారు. యాస్కులు స్వీయనిరుక్తమునందు "ఏవ ము చ్చావచై రభిప్రాయై ఋషీణాం దృష్టయో భవంతి" (౭-౧-౪)" అని ప్రతిపాదించి యున్నారు. మఱియును:—

"శమార్థం సర్వశాస్త్రాణి విహితాని మనీషిభిః
స ఏవ సర్వశాస్త్రజ్ఞః యస్య శాంతం మన స్సదా

యఁ ప్రచ్ఛతం న విరాగాయ న ధర్మాయ న శాంతయే
నశబ్ద మపి శబ్దేన కాకవాసిత మేవ తత్"

అని మహాభారతమునందుఁ జెప్పఁ బడి యున్నది.
తంత్రవార్తికమున శ్రీకుమారిలభట్టపాదులును:—

"విజ్ఞానమాత్రక్షణభంగనైరాత్మ్యవాదానా మపి, ఉపనిషత్ప్రభవత్వం, విషయే ష్వాత్యంతికం రాగం వినివర్తయితు మి త్యుపపన్నం సర్వేషాం ప్రామాణ్యం"

అని ముక్తకంఠముగ నన్నుగ్రహించి యున్నారు.

న్యాయకుసుమాంజలియందు శ్రీమదుదయనాచార్యులున్న, సర్వదర్శనములయందుఁ బరమేశ్వరాభ్యుపగమమును:—

"ఇహాయ ద్యపి యం క మపి పురుషార్థం కామయమానాః "శుద్ధబుద్ధస్వభావః" ఇ త్యౌపనిషదాః; "ఆదివిద్వాన్ సిద్ధ" ఇతి కాపిలాః; క్లేశకర్మవిపాకాశయై రపరామృష్టో నిర్మాణకాయ మధిష్ఠాయ సంప్రదాయప్రద్యోతకో ఽనుగ్రాహక శ్చేతి" పాతంజలాః; "లోకవేదవిరుద్ధై రపి నిర్లేప స్స్వతంత్ర శ్చే తి" పాశుపతాః; "శివ" ఇతి శైవాః; "పురుషోత్తమ" ఇతి వైష్ణవాః; "పితామహ" ఇతి పౌరాణికాః; "యజ్ఞపురుష" ఇతి యాజ్ఞికాః; "యావదుక్తోపపన్న" ఇతి నైయాయికాః; "లోకవ్యవహారసిద్ధ" ఇతి చార్వాకాః; "కారవో ఽపి యం "విశ్వక" ర్మే త్యుపాసతే, తస్మి న్నేవం జాతిగోత్రప్రవర చరణకులధర్మాఽదివ దాసంసారం ప్రసిద్ధానుభావే భగవతి సందేహ ఏవ కుతః? కిం నిరూపణీయం?"

అనివిపులగ్రంథసందర్భముచే నిరూపించియున్నారు.

కుసుమాంజలివ్యాఖ్యానమున శ్రీవర్ధమానోపాధ్యాయులును:—

"న చైవ మైకమత్యేన దర్శన భేదానుపపత్తిః, ఫలైకమత్యే ఽపి ప్రకారభేదాత్, సర్వథావిరోధాభావే విచారోపయోగిసంశయ స్యా ప్యభావప్రసంగాత్; ఉపాయోపదర్శనవైఖరీవైజాత్యే ఽపి ఫలైకమత్య మవ్యాహతం"

అని యీసర్వదర్శనసామరస్యవిషయమును కరతలామలక మొనరించి యున్నారు.

సర్వసిద్ధాంతసంగ్రహమున శ్రీమచ్ఛంకరభగవత్పాదులును:—

"వాదిభి ర్దర్శనైస్సర్వై ర్దృశ్యతే య త్త్వనేకధా"

అని యారంభమునందును:—

"ఏతే ఽ ధికారిణాం వీక్ష్య సర్వే శాస్త్రప్రవర్తకాః"

అని యుపోద్ఘాతాంతిమభాగమందును:—

"సర్వదర్శనసిద్ధాంతా వేదాంతా స్తా నిమా న్క్రమాత్
శ్రుత్వాఽర్థ విత్ సుసంక్షిప్తా న్తత్త్వతః పరిశోధయేత్".

అని గ్రంథపరిసమాప్తియందును వతివిశదముగ సర్వదర్శనసా మరస్యమును నిరూపించి యున్నారు. కనుక సర్వదర్శనసామరస్య మనాది సిద్ధమే. దర్శనము లన్నింటియందును రాగద్వేషనిరసనము ముఖ్యముగ నిరూపింపఁబడి యున్నది.

బుద్ధదర్శనమునందు బోధిచర్యావతారపంచికయందు:—

"ఆత్మని సతి పరసంజ్ఞా స్వపరవిభాగా త్పరిగ్రహద్వేషౌ
ఉభయో స్సంప్రతిబద్ధాః సర్వే భావాః ప్రజాయంతే" (౪౯౨ పుట)

"సర్వసంకల్పహానాయ శూన్యతామృత దేశనా,
యస్య తస్యా మపి గ్రాహ స్త్వయా సా వసాదితః" (3శ్లో-పుట)

(త్వయా=భగవతా బుద్ధేన) అని యర్థము. (అని చతుస్తవవచనము)

"శూన్యతా సర్వదృష్టీ నాం ప్రోక్తా నిర్వచనం జనైః
యేషాం తు శూన్యతా దృష్టి స్తా నసాధ్యాన్ బభాషి రే
ప్రపంచవినివృ త్త్యైకస్వభావాయ చ శూన్యతా
తస్యాం తు శూన్యతాదృష్టి రమలాయాం న శోభతే"

(మాధ్యమికవృత్తౌ)

"ఏవం శూన్యేషు ధర్మేషు కిం లబ్ధం కిం హృతం భవేత్
సంస్కృతిః పరిభూతో వా కేన కిం సంభవిష్యతి"

ఆర్హతదర్శనమున "స్యాద్వాదమంజరి" యందు:—

"అన్యోన్యపక్షప్రతిపక్షభావా ద్యథా పరే మత్సరిణః ప్రవాదాః
నయా న శేషా నవిశేష మిచ్ఛన్ న పక్షపాతీ సమయ స్తథాఽ
ర్హతః"అని యున్నది.

అద్వైతదర్శనమున మాండూక్యకారికయందు:—

"స్వసిద్ధాంతవ్యవస్థాసు ద్వైతినో నిశ్చితా దృఢం
పరస్పరం విరుధ్యంతే తై రయం న విరుధ్యతే"

అని చెప్పఁ బడినది. ఇచ్చట శ్రీశంకరభగవత్పాదులవారిభా
ష్యము:—

"ఏవం రాగద్వేషోపేతాః స్వసిద్ధాంతదర్శననిమిత్త మేవ పర
స్పరం విరుధ్యంతే, తై రనోన్యవిరోధిభి రస్మదీయో ఽ యం వైదికః

సర్వానన్యత్వా దాత్మైకత్వ పక్షో న విరుధ్యతే; యదా స్వహస్తపాదా దిభి రాఘాతే జాతే ఽపి పురుషో యదైక్యజ్ఞానేన న క్రుధ్యతి, ఏవ మస్మిన్ దర్శనే దర్శనాంతరనిమిత్త ద్వేషో నా స్తీ త్యభిప్రాయః" అని;

"అద్వైతవాదములయందును బరస్పర మాచార్యుల కనేకస్థల ములలో విరోధము కన్పట్టు చున్న" దనుభ్రమమును బోఁ గొట్టుటకై సిద్ధాంతలేశసంగ్రహమునందు. అప్పయ్యదీక్షితులవారు:—

"ఉపాయా స్సర్వ ఏ వై తే బాలానా ముపలాలనాః
అసత్యే వర్త్మని స్థిత్వా తత స్సత్యం సమీహతే"

అని సామరస్యమును నిరూపించి యున్నారు.

విశిష్టాద్వైతమతమునందును:—

"సర్వస్య బ్రహ్మాత్మైకత్వముచ్యతే, బ్రహ్మాత్మైకత్వం నామ సర్వస్య బ్రహ్మశరీరత్వం, తథా చాత్మ న్యైవ సర్వేషాం విశ్వరూపభగవద్రూపత్వా నుసంధానే కథం నైరావతారః? ఏకశరీరావయవన్యాయాత్"

అని తాత్పర్యచంద్రికయందు శ్రీమద్వేదాంతదేశికులవా రుపదేశించి యున్నారు.

ఇట్లే బోధిచర్యావతారమునందు:—

"హస్తాదిభేదేః బహుప్రకారః కాయో య దైకః పరిపాలనీయః
తథాజగ ద్భిన్న మభిన్నదుఃఖసుఖాత్మకం సర్వ మిదంతథైవ" అని;

చార్వాకదర్శనమునందును:—

"సర్వహేతు నిరాశంసం భావానాం జన్మ వర్ణ్యతే
స్వభావవాదిభి స్తే చ నాహు స్స్వ మపి కారణం
రాజీవకేసరాదీనాం వైచిత్ర్యం కః కరోతి హి

మయూరచంద్రికాది ర్వా విచిత్రః కేన నిర్మితః
య శ్చైవ కంట కాదీనాం తైక్ష్ణ్యాదిక మహేతుకం
కాదాచిత్కతయా తద్వ ద్దుః ఖాదీనా మహేతుతా"
(చోగిర_ఉపుట)

దుఃఖాదు లహేతుకము లగుటచే నితరములయందు ద్వేషము వహింపఁ గూడదు. స్వభావభావనచే శాంతుఁ డై యుండ వలయు నని భావము. కనుక సర్వదర్శనములు నేకకంఠములే యని సిద్ధము.

సహస్రగా ధాప్రబంధమునందున్ను:—

"నీర్ను మదెస్తివై వేర్ము తల్మాయత్తిర శేర్మిఱ"
అని యాత్మా ఉత్మీయాహంకరవాసనల విడనాడుటయే మోక్షో
పాయ మని నిరూపింపఁ బడినది.

"అనాత్మ న్యాత్మబుద్ధి ర్యా అస్వే స్వ మితి యా మతిః
అవిద్యాతరుసంభూతిబీజ మేత ద్ద్విధా స్థితం"

అని విష్ణుపురాణమున షష్ఠాంశమందును, ఖాండిక్య, కేశిధ్వజ వృత్తాంతమున నిరూపింపఁ బడినది.

"అచ్యు తాహం త వై వా స్మీ త్యేవ సంసారభేషజం" అనియు
"అత్తదు పత్తెనిల్ ఉత్తదు పీడుయిర్"

అనియు నహంకా రమమకారనిరసనపూర్వకముగ భగవచ్చర ణారవిందశరణవరణమే సర్వాంగీణని రవధికనిర్భరానందసంధాయక మని యుపదేశింపఁ బడియున్నది.

కనుక సర్వదర్శనములున్ను రాగద్వేషనిరసనమే మోక్షము

నకు హేతు వని బోధించు చున్న వని సిద్ధించినది. అందుచే సకలదర్శన సామరస్యము నిశ్చప్రచమే.

ఇంకను నితరదర్శనములు, మతములు ప్రసిద్ధములై యున్నవి. కాని మనము వివక్షించినమతములస్వరూపస్వభావములు మాత్రమే యిచట నిరూపింపఁ బడినవి. ఇతరములకుఁ గూడ నిది దిక్ప్రదర్శనము గాఁ గల దని నమ్ముచున్నాను.

“యం శైవా స్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాంతినో
బౌద్ధా బుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సో౽యం నో విదధాతు వాంఛితఫలం శ్రీవేంకటేశో హరిః” ౧

“త్రయీ సాంఖ్యం యోగః పశుపతిమతం వైష్ణవ మితి
ప్రభిన్నే ప్రస్థానే పద మిద మదః పథ్య మితి చ ।
రుచీనాం వైచిత్ర్యా దృజుకుటిలనానాపథజుషాం
నృణా మేకో గమ్యః త్వ మసి పయసా మర్ణవ ఇవ” ౨

“శ్రీమద్భవ్యకటాక్షసేకవిలసద్వేదారవిందా ద్భృశం
నిష్యందీ మకరందబిందునివహః సర్వజ్ఞమానీందుభిః
సర్వా నుగ్రహకాంక్షయా బహుముఖం శ్రీదర్శనై ర్దర్శితః
తద్దాసేన సుదర్శనేన కలితః పేపీయతాం సూరిభిః” ౩

“ప్రమ థ్యాఖిలసిద్ధాంతాన్ తత్త్వా, మృత మి హార్పితం,
శ్రీశాచార్యప్రసాదేన శ్రీసుదర్శనధీమతా” ౪
“ఓం నమ శ్శ్రీనివాసాయ జగన్మంగళభూమయే.
స్వశేషకర్మకైంకర్యతోషిణే శేషిణే స్వయమ్” ౫

శ్రీః శ్రీః శ్రీః

బ్ర॥ వే॥ పండిత వనం సీతారామశాస్త్రులు గారు

వీరు నైజాము దేశలోని శ్రీ. "జటప్రోలు" సంస్థానాంతర్గత "అయ్యవారిపల్లె" అగ్రహారనివాసులు. "మఱియు శ్రీ "జటప్రోలు" సాంస్థానాఽస్థానవిద్వాంసులు. "న్యాయ, వేదాంత" శాస్త్రములలో నసమానవైదుషీభూషితులు. అనేకవిద్యార్థులకు శాస్త్రాధ్యాపనము చేసి నిజామాంధ్రమునందే కాక నిఖిలాంధ్రదేశములోను ప్రఖ్యాతి గడించినవిద్వాంసులు. వీరి వయస్సు రమారమి ౬౦ సంవత్సరములున్నవి. శ్రీసీతారామశాస్త్రులు గారు శ్రీవనపర్తిప్రభువులయాహ్వానముపై విచ్చేసి పండితసభలోఁ దర్శపరీక్షకులుగ నుండిసభను జయప్రద మొనరిచింరి. వీరు పండితసభలో "న్యాయదర్శనము పై గంభీరముగ నుపన్యసించిరి. ఆయుపన్యాససారమే యీ వ్యాసము.

ఓం

న్యాయ దర్శనము.

"కాణాదం గౌతమీయం చ తంత్రం సర్వోపకారకం,
తత్త్వజిజ్ఞాసుకామానాం సాధనం పరమం విదుః"

లోకమున ధర్మార్థకామమోక్షరూపములఁ బురుషార్థములు నాల్గువిధములు. అందు ధర్మార్థకామము లనిత్యములు. 'త్రివర్గ' మనునామమున నవి వ్యవహరింపఁ బడును. మోక్ష మనునది "న పున రావర్తతే" అను శ్రుతిప్రామాణ్యమువలన నిత్య మగుచుఁ బరమపురుషార్థమని వ్యవరింపఁ బడు చున్నది. పై మూడింటిలో నర్థకామము లనిత్యము లనుటలో శాశ్వతములు గా నందునఁ బ్రత్యక్షమే ప్రమాణము. కావునఁ బ్రమాణాంతరాపేక్ష యనావశ్యకము. ఇఁక ధర్మ మనునది వేదవిహితకర్మానుష్ఠానమువలన జనించుపుణ్యవిశేషము. ఇయ్యది యింద్రియగోచరము గా నందున నిత్యమనియు ననిత్య మనియు వివాదవిషయ మగు చున్నది. అందునిత్యతావాదులు.

"అపామ సోమ మమృతా అభూమ"
"అక్షయ్యం హ వై చాతుర్మాస్యయాజిన స్సుకృతం భవతి"

ఇత్యాదిశ్రుతిసమూహమున "అక్షయ్య-అమృతాది" శబ్దములు సోమపానాదికర్మజన్యపుణ్యవిశేషమునకు నాశరాహిత్యమును బోధించుటచే ధర్మము నిత్య మని వాదింతురు. మఱికొందఱు.

"పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేద మాయాన్నాస్త్యకృతః కృతేన; త ద్య థేహ కర్మచితో లోకః క్షీయతే ఏవ మే వాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే"
"ఇత్యాదిశ్రుతులు=

"తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణేపుణ్యే మర్త్యలోకం విశంతి"

ఇత్యాదిస్మృతులు "క్షీణే-క్షీయతే" ఇత్యాదిశబ్దములచేత విహితకర్మానుష్ఠానజన్యపుణ్యమునకు క్షయమును బోధించుటఁ బట్టి ధర్మ మనిత్య మని నిర్ణయించు చున్నారు.

ఇట్టివాదోపవాదములవలన ఆస్తికులకు నందఱకు సందేహము గలుగు చున్నది. పిమ్మట సమర్థు లగుపండితులు పై శ్రుత్యర్థముల విమర్శించి "తద్య థేహ" త్యాదిపూర్వోక్తానిత్యతాప్రతిపాదకశ్రుతిస్మృతులు "యత్కృతకం త దనిత్య" మిత్యాదిన్యాయోపబృంహితము లగుటవలన స్వార్థసాధనమందుసమర్థము లగు చున్న వనియు "అక్షయ్యం హ వై" ఇత్యాది నిత్యతాబోధకశ్రుతులు న్యాయప్రమాణసహకారము లేని వగుటచే స్వఘటకాక్షయ్యామృతాదిపదములచే దీర్ఘకాలభావిత్వదుఃఖాసంభిన్న సుఖత్వాదిగౌణార్థప్రతిపాదకము లై చరితార్థము లగు చున్న వని సమర్థించి నిర్ణయించు చున్నారు.

ఇట్టిసందిగ్ధాంశములయందు న్యాయసహకార మావశ్యక మై యున్నది. కావునఁ బై ప్రకారమునఁ ద్రివర్గఫలము అనఁగా ధర్మార్థకామము లనిత్యము లని సిద్ధము. ఇఁక మోక్షము-ఇదియే పరమపుషార్థ మని నిశ్రేయస మనియు శాస్త్రములయందు వ్యవహరింపఁ బడు చున్నది. దేనికంటె నుత్తమమైనది మఱియొకటి లేదో యట్టిదియే పరమశ్రేయ స్సనఁబడును. అయ్యది నిరతిశయానందస్వరూప మని యాత్యంతికదుఃఖధ్వంసక మనియు ననేకరీతులుగ వచింపఁ బడు చున్నది. అం దాత్యంతికదుఃఖనివృత్తియే మోక్షపదార్థ మని తర్కన్యాయసిద్ధాంతము.

ఇట్టిమోక్షసాధనమార్గములే వివిధరీతులై వివిధమతములయందుఁ గాన వచ్చు చున్నవి. అన్నిమార్గములకు గమ్యస్థానము మోక్షమొకటియే కాని మార్గములే భిన్నములు. ఇట్టిమోక్షప్రాప్తిని గుఱించి ఋషులు విభిన్నరీతులుగ సాధనమార్గములఁ బ్రదర్శించి యున్నారు. తన్మార్గప్రాశస్త్యాప్రాశస్త్యములగుఱించి వివిధమతములవారు పూర్వపక్షసిద్ధాంతములతో వాదోపవాదములు జరుపు చుందురు. అందు:—

"త మేవ విదిత్వాఽ తిమృత్యు మేతి;
నాన్యఃపంథా విద్యతేఽ యనాయ"

ఇత్యాదిశ్రుతు లసంఖ్యాకములు ఆత్మతత్త్వజ్ఞానమే మోక్షసాధన మనియు మఱియొకమార్గము లే దనియు బోధించు చున్నవి. ఇట్టియాత్మతత్త్వదర్శనమువలన "స్థూలో ఽహం, కృశో ఽహం" ఇత్యాద్యనాదివాసనారూపదోషాధీన మైనయజ్ఞానము నివృత్త మగుచున్నది. ఇట్టియజ్ఞానమే సకలానర్థమూలము. ఈదృశానర్థరూపదుఃఖధ్వంసమే యాత్మతత్త్వదర్శనాయత్త మైనది. ఇట్టియాత్యంతికదుఃఖధ్వంసమే మోక్షపదార్థ మని న్యాయవైశేషికసిద్ధాంతముగఁ బూర్వము చెప్పఁ బడి యుండెను. ఈయర్థమునే

"ప్రమాణ, ప్రమేయ, సంశయ, ప్రయోజన, దృష్టాంత, సిద్ధాంత, అవయవ, తర్క, నిర్ణయ, వాద, జల్ప, వితండ, హేత్వాభాస, ఛల, జాతి, నిగ్రహస్థానానాం తత్త్వజ్ఞానా న్నిఃశ్రేయసాధిగమః"

అని న్యాయసూత్రములలో గౌతమమహర్షి వచించి యున్నారు. "ప్రమాణై రర్థపరీక్షణం=న్యాయః". (సమర్థము లగు హేతువులచేత సందిగ్ధార్థమును నిర్ణయించుట) యనిదీని కర్థము. (నీయంతే సందిగ్ధార్థా అనే

నేతి న్యాయః) అనువృత్పత్తిచేత న్యాయశబ్ద మిం దన్వర్థ మగుచున్నది.

"ప్రతిజ్ఞా, హే, తూదాహర, ణోపనయ, నిగమనాని పంచావ
యవాః; పంచావయవసముదాయం న్యాయః"

అని కొందఱు. అర్థాత్ ఇదియుఁ బరార్థానుమానస్థలమున నిట్టి యర్థమునే బోధించు చున్నది. ఇట్టిన్యాయశాస్త్రపరిజ్ఞానము పూర్వోక్త మోక్షసాధనతత్త్వజ్ఞానములకు ముఖ్యసాధన మై సఫల మగు చున్నది.

"ఆత్మా వాఽరే! ద్రష్టవ్య శ్శ్రోతవ్యో నిదిధ్యాసితవ్యః"

అనుశ్రుతివాక్యముచేత నాత్మసాక్షాత్కారమునకు శ్రవణ, మనన, నిది ధ్యాసనములు విధించఁ బడు చున్నవి. అందుఁ దద్భాష్యాదులయం దు మననశబ్దమునకు "యుక్తిభి రనుచింతనం మననం" అని వివరణము చేయుటచేత శ్రుతిప్రతిపాదితార్థమునకుఁ గూడ యుక్తులచేత నర్థనిర్ధారణమావశ్యక మని యేర్పడు చున్నది. మఱియు:—

"శ్రోతవ్యః శ్రుతివాక్యేభ్యో మంతవ్య శ్చోపపత్తిభిః"

అనుస్మృతివచనము గూడ నీయర్థమునే దృఢపఱచు చున్నది పై విధముగ శ్రుతిస్మృత్యాదులే కాక బ్రహ్మాద్వైతసిద్ధాంతస్థాపనాధురీణులగు శ్రీమచ్ఛంకరభగవత్పాదులు గూడ జిజ్ఞాసాసూత్రభాష్యసందర్భమున.

"బ్రహ్మమీమాంసాన్యాయోపకరణా ప్రస్తూయతే"

అనిబ్రహ్మమీమాంసకు న్యాయసహాకారమును బ్రశంసించి యున్నారు. మఱియు ధర్మమీమాంసకుఁ గూడ న్యాయసహాకారము ప్రమాణసిద్ధము. ధర్మప్రతిపాదనమందు మనువు శ్రుతిసమ్మతుఁడు. "యత్కించన మను రవదత్" అని శ్రుతి బోధించు చున్నది. అట్టిమనువు:—

"ప్రత్యక్షు మనుమానం చ శాస్త్రం చ వివిధాగమమ్.
త్రయం సువిదితం కార్యం ధర్మశుద్ధి మభీప్సతా;
ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా,
య స్తర్కే ణానుసంధత్తే స ధర్మం వేద నేతరః"

ఇత్యాదిమనువాక్యములవలన ధర్మతత్త్వపరిజ్ఞానమునందుఁ గాని ధర్మతత్త్వోపదేశమునందుఁ గాని న్యాయపరిజ్ఞాన మావశ్యక మనియు న్యాయవ్యుత్పత్తి లేనియెడల నట్టివారలు ధర్మజ్ఞు లని యెన్నఁదగ రనియు మనువె స్పష్టపఱచి యున్నాఁడు. కావునఁ బైవిధముగ బ్రహ్మ, ధర్మమీమాంసాశాస్త్రములకు రెంటికి న్యాయసహకార మత్యావశ్యక మనుట ప్రమాణసిద్ధము. మఱియుఁ దర్క, వ్యాకరణ, వేదాంత, మీమాంసాశాస్త్రపారీణు లగు పండితప్రకాండులు సర్వశాస్త్రగుణదోషవిమర్శమునందుఁ దర్కశాస్త్రమును గూర్చిన ప్రశంసగా' విశ్వగుణాదర్శ' మను చంపూగ్రంథమునందుఁ జెప్పిరి.

"ప్రాయః కావ్యై స్గలితవయసః పాణినీయాంబురాశేః,
పారఙ్గ స్యా ప్యపరకలితన్యాయశాస్త్రస్య పుంసః,
వాదారంభే వదితుమనసో వాక్య మేకం సభాయాం,
ప్రహ్వా జిహ్వా భవతి విపులాం పశ్య కష్టా మవస్థామ్."

"మోహం రుణద్ధి;విమలీకురుతే చ బుద్ధిం;
సూతే చ సంస్కృతపదవ్యవహారశక్తిం;
శాస్త్రాంతరాభ్యసనయోగ్యతమం వ్యనక్తి;
తర్కశ్రమో న తనుతే క మిహోపకారం".

కావున వ్యాకరణాది శాస్త్రములకుఁ గూడ న్యాయశాస్త్రము

కావున వ్యాకరణాదిశాస్త్రములకుఁ గూడ న్యాయశాస్త్రము మహోప కార మొనర్చు ననుట నిర్వివాదము, లోకవ్యవహారమునందుఁ గూడ న్యాయస్థానములలో న్యాయమూర్తులు న్యాయవాదు లుపన్యసించిన పరస్పరవిరుద్ధవాదిప్రతివాదివ్యవహారములయందు న్యాయసహాయముననే గదా తత్త్వనిర్ణయమును గావించుచున్నారు! మఱియు వే యేల! సార్వజనీనవ్యవహారముననే గూడ జరిగినట్టియు జరుగు చుండునట్టి కార్యములు గలుగుసుఖ దుఃఖముల గమనించి సుఖహేతుకార్యములయందుఁ బ్రవృత్తి, దుఃఖహేతుకార్యనివృత్తి బుద్ధికుశలులయందుఁ దర్కహేతువుననే గదా సమర్థింపఁ దగి యున్నది. కావున నివ్విధముగ వైదికలౌకికసర్వవ్యవహారములయందు న్యాయము ముఖ్యసాధన మని సర్వజనాదరణీయ మగు చున్నది. ఇట్లుండఁ గొందఱు:—

"తర్కాప్రతిష్ఠానాత్" ఇత్యాదిబ్రహ్మమీమాంసాసూత్రములలో వ్యాసమహర్షి తర్కము అప్రతిష్ఠితత్వదోషము గల దగుటచే ననాదరణీయ మని దూషించుటవలనఁ దర్కము గ్రాహ్యము గా దని దూషించుచున్నారు. ఇది వ్యాసతాత్పర్యాజ్ఞానమూలకము. అప్రతిష్ఠితత్వదోషదూషిత మైనది వేదవిరుద్ధ మైననాస్తికతర్క మనియే వేదవ్యాసతాత్పర్యము. తర్కసామాన్యము గాదు. తర్కసామాన్యమే దూష్య మని వ్యాసతాత్పర్య మగుచోఁ దాను రచించినసూత్రజాల మంతయుఁ బ్రాయికముగఁ దర్కస్వరూప మగుటవలన దుష్టము లని యేర్పడినయెడల సూత్రము లప్రమాణము లై స్వార్థసాధకములు గాక పోవుటచేత వ్యాసమహర్షికి సూత్రజాలనిర్మాణము నిరర్థక మగును. మఱియు నీయప్రతిష్ఠితత్వసూత్రమువలనఁ దర్కమునకు ప్రతిష్ఠితత్వసిద్ధి తర్కప్రామాణ్యమువలననే గదా యేర్పడును! తర్కసామాన్య మగుప్రయాణ మగుచో నీసూత్రము గూడ నప్రమాణ మై

స్వార్థసాధకము గాక తర్కప్రామాణ్యమే సిద్ధించును. కాన వ్యాసమహార్షికి నాస్తికతర్కమే వేదవిరుద్ధమై దుష్ట మగుటవలన నది యప్రమాణ మని యభిమతము. కణాదగౌతమమహర్షులకుఁ గూడ వేదప్రమాణవిరుద్ధనాస్తికతర్క మభిమతము కా దనుట ఘంటాఘోషము. ఇట్టియాస్తికతర్కము 'కాణాద' మని 'గౌతమీయ' మని రెండు విధములుగ వైశేషిక, న్యాయదర్శనము లను నామమునఁ బ్రసిద్ధము. ఈ రెండుఁ గొన్ని విషయములలోఁ బరస్పరభేదము గలవై యున్నవి. అందు న్యాయదర్శనమునందు:—

౧ శ్రీ "గౌతమమహర్షి" కృత "సూత్రములు"
౨ శ్రీ "వాత్స్యాయనముని" కృత "భాష్యము"
3 శ్రీ "ఉద్యోతకర" కృత "న్యాయవార్తికము"
౪ విఖ్యాతలోకాతిశాయి
విద్వన్మణిసర్వతంత్రస్వతంత్ర "న్యాయవార్తికటీక"
శ్రీ "వాచస్పతిమిశ్ర" కృత
౫ శ్రీ "ఉదయనాచార్య" కృత ... "టీకావ్యాఖ్య"

ఈరీతిగ వైశేషికసూత్రభాష్యాదికము ప్రాచీనతర్క మని వ్యవహరింపఁ బడు చున్నది. ఇట్టిప్రాచీనప్రస్థానము నధ్యయనభావనాఽదుల విమర్శించి యందలిసయుక్తికము లైనభాగములను గ్రహించి గంభీరార్థప్రతిపాదక, సంక్షిప్తోక్తి, ఘటనాచాతురీధురీణుఁ డగుమహామహోపాధ్యాయ గంగేశోపాధ్యాయు లనుపండితవర్యులు నిరతిశయవాఙ్మాధురీవైభవముతో యుక్తిజాలజటిలబహ్వర్థగర్భితం బగుటచే సర్వశాస్త్రకృదాదరణీయం బైనఖండచతుష్టయాత్మక మగు "తత్త్వచింతామణి" యనుగ్రంథమును నవీనపద్ధతి ననుసరించ రచియించిరి. ఆసమయమున రాజకీయపండితసభలకుఁ బండితాఽచార్యపరీక్షాపట్టభద్రతలను గోరి వచ్చినవిద్వాంసు లధ్యక్షు

లచే నీ 'తత్త్వచింతామణి' యనునవీనగ్రంథమునకు వ్యాఖ్య రచియించ వలసినట్లు నియమితు లై పలువురు పలువిధంబుల వ్యాఖ్యల రచియించిరి. అందు ముఖ్యముగ నీనాలుగే యాదరణీయకోటిలోఁ జేరినవి.

౧ శ్రీ "జయదేవమిశ్ర" విరచిత "ఆలోక" నామక వ్యాఖ్య.
౨ శ్రీ "రుచిదత్త" విరచిత "ప్రకాశ" నామక వ్యాఖ్య,
3 శ్రీ "మధురానాథతర్క వాగీశ" విరచిత "రహస్య" నామక వ్యాఖ్య.
౪ శ్రీ "రఘునాథశిరోమణి" విరచిత "దీధితి" నామక వ్యాఖ్య.

ఈనాలుగింటిలో 'దీధితి' వ్యాఖ్యయే యనన్యానాసతిప్రసక్తాతి సంక్షిప్తపదగుంఫితము, ననన్యసామాన్యప్రతిభావిజృంభితయుక్తిజాలజటిలము నగుటవలన సర్వజనాఽదరణీయమైన దనుటలో న్యాయశాస్త్రపారగంతులే ప్రమాణము. ఇట్టి 'దీధితి' వ్యాఖ్యకు "జగదీశతర్కాలంకార" వ్యాఖ్య, శ్రీ "గదాధరభట్టాచార్య" విరిచితవ్యాఖ్యయుఁ బ్రకృతము పఠనపాఠనాఽదులయందు సుప్రసిద్ధము లై యున్నవి. అందులో జగదీశీయానుమానఖంఢముత లుచుగ నుత్తర దేశములందుఁ బఠనపాఠనాదుల గ్రంహింపఁ బడుచున్నది. గాదాధరీయము బహువిధపరిష్కారభూయిష్ఠ మగుటవలన" మణిదీ ధితులకుఁ" బ్రతిపదార్థవర్ణనాప్రచుర మగుటచే సౌలభ్యగుణమున దాక్షిణాత్యులు దీనినే ముఖ్యముగ నాదరించు చున్నారు, ఇందులో గ్రంథ మతివిస్తార మగుట ననుమానఖండములోఁ బూర్వవాదములు (పంచలక్షణీ. చతుర్దశలక్షణి,సిద్ధాంతలక్షణము, అవయవము, పక్షత) అనునైదు గ్రహింపఁ బడు చున్నవి. వీనికే పూర్వపంచవాదము లని వ్యవహారము గలదు. ఇఁక నుత్తరవాదములు (సామాన్యనిరుక్తి, సవ్యభిచారము, సత్ప్రతిపక్షము బాధగ్రంథములు) ఇంతదాఁక "బాధాంతతర్క"మని వ్యవహారము గలదు.

పిమ్మటుగ "వ్యుత్పత్తివాదము-శక్తివాదము-ప్రామాణ్యవాదము" అను గ్రంథములు సర్వశాస్త్రోపకారకములై పఠనపాఠనాదులయందు సుప్రసిద్ధములై యున్నవి, "న్యాయాచార్య" పరీక్షకు నివి ప్రధానములు. 'గదాధరభట్టాచార్యులు' "వ్యుత్పత్తివాద, శక్తివాదము" లను గ్రంథములను శబ్దఖండములోని భాగములను బ్రథమాదిస ప్తవిభక్త్యర్థములను సవిమర్శముగ రచియించి యున్నారు. దీనికి "విభక్త్యర్థనిర్ణయ" మని నామాంతర మున్నది. తరువాతుగా పదజాలశక్తినిరూపణముఁ జేసి 'శక్తివాద' మను నామ మొనర్చి స్వతంత్రముగ నీరెండు గ్రంథములను సర్వశాస్త్రోపకారకములుగ రచియించి యున్నారు.

"ఇట్టిపరిష్కారవిచారభూయిష్ఠము లగుచున్న తగ్రంథముల యందుఁ గావ్యార్థపరిజ్ఞానము గలవిద్యార్థులకు సుబోధము దుర్ఘట" మని యూహించి "అన్నంభట్టు" అనుపండితుఁడు. "తర్క సంగ్రహ, దీపిక" లను గ్రంథములను; "విశ్వనాధపంచాననభట్టాచార్యులు" "సిద్ధాంతముక్తావళి" యనుతర్కప్రకరణగ్రంథమును; ఇందుకు వ్యాఖ్య "దినకరభట్టాచార్యులు" "దినకరీయ" మనుపేరుతో రచియించిరి. ఇవి తర్కవ్యుత్పిత్సు లగు విద్యార్థులకు మహోపకార మొనర్చును.

"దినకరశితికంఠా యస్య కంఠే లుఠేతాం న జయతి
శితికంఠం కంఠశోషం వి నైవ" అని ప్రసిద్ధి గలదు.

దినకర్యంతము ప్రకరణములు తర్కప్రథమభాగము. పూర్వపంచవాదాంతము ద్వితీయభాగము. బాధాంతము తృతీయభాగము. ఇవ్విధముగఁ బరీక్షాదులలో నవీనతర్కము విభజింపఁ బడి పఠనపాఠనాదులయందు నుపయోగింపఁ బడుచున్నది.

ఇట్టినవీనతర్కమే సర్వస్థలములయందుఁ బ్రాయికముగ నుపయోగింపఁ బడు చున్నది. ప్రాచీనతర్కము విరళప్రచారము గలది. ఇట్టిది తర్కన్యాయవిస్తృతి. పై విధముగ సర్వపురుషార్థసా ధకం బగు "న్యాయ, వైశేషిక" దర్శనములవ్యుత్పత్తి నభిలషించువిద్యార్థులకుఁ బ్రోత్సాహకులై నధర్మాత్ములగుమహాశయులకు జగదీశ్వరుఁడు శ్రేయోఽభివృద్ధి నొనగుఁ గాక యని ప్రార్థించు చున్నాను.

శ్రీమాన్ శిరోమణి కందాడై
శ్రీరంగాచార్యులు గారు.

వీరు నిజా మాంధ్రదేశములోనివారు. హైదరాబాదలోనినీ తారాంబాగుసంస్కృతకళాశాలలో నభ్యసించి విశిష్టాద్వైతశిరోమణిపరీక్షయం దుత్తీర్ణులైనారు. వీరివయస్సు 30 సంవత్సరములకు లోపుగ నున్నది. వీరిపుడు వేములవాడక్షేత్రములో నివసించుచున్నారు. శ్రీవనపర్తిపండితసభలో వీరు విశిష్టాద్వైతవేదాంతపరీక్ష నిచ్చి యుత్తమబహుమానము నందినారు.ఇది వీరు వ్రాసినవిశిష్టాద్వైతవ్యాసము.

ఓం

విశిష్టాద్వైతదర్శనము.

సంస్కృతవాఙ్మయము. (అనాది)

బ్రహ్మసృష్టికి విషయములు రెండు (౧) నామము (౨) రూపము రూపము లెట్లనంతములో నామములు నట్లే యనంతములు. నామములు కొన్ని వర్ణములచే నేర్పడును. అపరిమితవర్ణములకు వాఙ్మయ మని పేరు. అట్టివాఙ్మయములలో సంస్కృత మనాదివాఙ్మయము.

అనాది యనఁగా నిప్పటికంటెఁ జాలకాలము ముందు వాడఁబడినభాషకంటె ముందు వ్యవహరింపఁ బడినదై, దేనికాలము మనబుద్ధి కతీత మైనదో యది యనాది. దీనిమొదలు మనకుఁ దెలియ దని యర్థము. భాషాశాస్త్రవేత్తలు (Philologists) ప్రాచ్యపాశ్చాత్యభాషలలో నన్నిటికంటె మొదటిది వైదికభాష (Vedic language) అని నిర్ణయించిరి. దానిసమయము క్రీ॥ పూ॥ రెండువేలసంవత్సరములకుఁ బూర్వము. దీనికంటెఁ దొలుత నొకభాష గాని జాతివ్యవహారము గాని లేనందునఁ బాశ్చాత్యులు భాష లన్నింటికి సోదరత్వముఁ గల్పింపఁ బూని వేఱే భాషను మాతృకఁగా ననుమానించి సర్వభాషోత్పత్తిని వర్ణించిరి.

"(౧) ఆర్మేనియన్ (౨) ఆల్బేనియన్ (3) సంస్కృతము (౪) పర్షియన్ (౫) గ్రీకు (౬) లాటిన్ (౭) జర్మని (౮) సెల్టిక్"; అని ఈయెనిమిదిభాషలలో "(౧) శతంగ్రూపు (౨) కెంతుంగ్రూపు" అని రెండు తెగలుగా విభజింపఁ బడినవి. మొదటినాలుగు మొదటితెగలోనివి. తర్వాతివి రెండవతెగలోఁ జేరినవి. "మేక్సుమిల్లరు, రాత్, కీత్" మున్నగుపాశ్చాత్యపండితులు వేదకాలము క్రీ॥ పూ॥ రెండువేలసంవత్సరము లని నిర్ణయించిరి. ఇంతకన్న నెక్కువకాలము దాని కీయ మన్నారు. 'తిలకు' పండితుడు క్రీ॥

పూ॥ ఆఱువేలసంవత్సరము లని యన్నాఁడు. ఈసంస్కృతభాష కింతప్రాచీనత యొప్పుకొనఁ గూడ దని దీనినుండుయే యన్నిభాష లుదయించిన వనవీలు లేదు. అన్నిభాషలకు సంబంధించినవర్ణములీభాషలో లేవు గాన వేఱే మాతృకను గల్పింప వలె నని పాశ్చాత్యపండితు లన్నారు. మనభాష కనాదిత్వము సిద్ధించ వలె నన్న వారు సహించరు. ఇంతకుముం దొక భాష గాని యొకగ్రంథము గాని యొకజాతివ్యవహారము గాని లేనందున నిది యెప్పటినుండి వ్యవహరింఁ బడిన దని నిర్ణయించుటకు సరియైనకారణము లేనందున నవనాగరకబుద్ధ్యా చాలపూర్వమైనభాష యని సిద్ధించినది. దానినే మన ప్రాచీనాచార్యులు 'అనాది' యని యొప్పుకొని సృష్టికిఁ బూర్వమే భాష యున్నట్లు వర్ణించిరి. కనుక సంస్కృత మనాది.

సంస్కృతో మనఁగా వ్యాకరణముచే సంస్కరింపఁ బడినది యని కాదు. ఐనచో నన్యోన్యాశ్రయ మేర్పడును. వ్యాకరణము తర్వాత నేర్పడెను. సంస్కృతము స్వతః సంస్కరింపఁ బడినది గనుక 'పతంజలి' "ఏకశ్శబ్దః సుష్ఠు ప్రయుక్తః స్వర్గే లోకే కామధుక్ భవతి" అని యన్నాడు. మ్లేచ్ఛాదుల కీభాష నేర్పఁ గూడ దన్నారు. భాషకు సరియైనయుచ్చారణము లేక యపశబ్దత్వ మేర్పడును. ప్రాకృతభాష సంస్కృతమునకు వికృతి. దీనికి వేఱే వ్యాకరణము వ్రాసిరి. సంస్కృతమును గేవల ముపనీత బ్రాహ్మణాధీనముగా స్వయంపురుషార్థాన్వయసపరంపరగా నుంచినచో స్థిరముగా నుండు నని దానికి హద్దును గల్పించిరి. కాని యాగ్రహపక్షపాతములచేఁ గాదు.

వేదములు, వేదాంతములు.

వైదికము లౌకికము అని సంస్కృతము రెండు విధములు. వేదభాష వైదిక మనియు లోకభాష లౌకిక మనియు నర్థము. "ఋ, గ్వ

జు, సామము" లనుమూడు వేదములకుఁ 'త్రయీ' యని పేరు. నాల్గవవేద 'మథర్వణము'.

ఋగ్వేదమంత్రములు ఛందోబద్ధములు. వాక్యములు విశేషముగాఁ గలది 'యజుర్వేదము'. సామస్వరముతో గానము చేయఁ బడునది 'సామవేదము'. ఈమూడింటికిఁ గలయిక యేర్పడినపుడు వీనిని వేర్వేఱుగా విభాగించిరి. కనుకనే వీనిలో సమాన మంత్రములు గాన వచ్చు చున్నవి. అథర్వణవేదము వేఱుగా నున్నది. ఇది వేదములలో మొదటిభాగము. రెండవది బ్రాహ్మణము. అది వాక్యాత్మకము; విధిరూపము. కనుక నీరెంటికిని వేద మని పేరు. "మంత్రబ్రాహ్మణయో ర్వేదనామధేయం"; ఈ బ్రాహ్మణము విధిముఖమునఁ బ్రరోచన గల్గించును. వేదప్రతిపాద్యము కర్మ. ఆకర్మలో నారాధ్య యగు దేవతయు ద్రవ్యములును స్మరింపఁ బడు చున్నవి. ఈకర్మలో మంత్రములకు నుపయోగము గలదు. బ్రాహ్మణములకు విధాయకత్వేన ఉపయోగము గలదు. మంత్రములకు స్మారకత్వేన ఉపయోగము గలదు. ఈవిచారమునే కర్మవిచార మనియుఁ బూర్వమీమాంస యనియు నందురు. ఈవిచారము వేదముయొక్క పూర్వభాగమునకు మాత్రము వ్యాఖ్యానరూపముగ నుండును. వేదకాలము క్రీ॥ పూ॥ ౨౦౦౦ సంవత్సరములు. తర్వాత క్రీ॥ పూ॥ ౮౦౦ సంవత్సరములు బ్రాహ్మణకాలము. ఉపనిషత్తులకాలము క్రీ॥ పూ॥ ౬౦౦ ఏండ్లు. ఉపనిషత్తులు వేదముల కంత్యభాగములు. కనుక నివి వేదాంతము లనఁ బడును.

వేదాంతములు ఆత్మస్వరూప, తత్ప్రాప్తి, భగవద్విషయ మైన శాస్త్రార్థములను వర్ణించును. "బ్రహ్మ అస్యాం ఉప నిషీద తీ త్యుపనిషత్" అని వ్యుత్పత్తి. ఉపనిషత్తులు ౧౦౮ గలవు. భాష్యవ్యాఖ్యానక్రమమున వవి ౧౦

సూత్రములు.

వేదార్థము లగాధములు, నవ్యక్తములు. ఇవి బ్రహ్మకుఁ గూడ నుపదేశింపఁ బడినవి. "యో బ్రహ్మాణం" అని యున్నది. కనుక వేదార్థనిర్ణయము ప్రమాణానపేక్షము కాదు. దుస్సాధ్యము. అందుకొఱకు మాన గ్రాహకప్రమాణముచే నర్థనిర్ణయము చేయనిచో వేదము గూడ భయపడు నని వర్ణించిరి.

"బిభే త్యల్పశ్రుతా ద్వేదో మా మయం ప్రతరిష్యతి"

అని యున్నది.

కాఁబట్టి యర్థనిర్ణయముకొఱకు వేదార్థోపబృంహణము లగు నితిహాసపురాణాదుల నాశ్రయింప వలెను.

"ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్"

అని స్మరింపఁ బడినది.

ఇట్లు వేదార్థనిర్ణాయకము లుండినను నల్పమేధస్సులకు నర్థము దురవగాహ మగుటచే సూత్రముల కవసర మేర్పడెను.

సూత్రలక్షణము.

"అల్పాక్షర మసందిగ్ధం సారవ ద్విశ్వతోముఖం,
అస్తోభ మనవద్యం చ సూత్రం సూత్రవిదో విదుః"

"అస్తోభ" మనఁగా నొకరిని నిందించునభిప్రాయము లేని దని యర్థము. ఇట్టివి సూత్రములు. అనేక శాస్త్రములలో నీసూత్రములు వ్రాయఁ బడినవి. యోగమునందు "పాతంజలసూత్రములు"; సాంఖ్యమునందు "కపిల

సూత్రములు"; "గౌతమధర్మసూత్రములు"; "వైశేషికన్యాయసూత్రములు"; "పూర్వమీమాంసా సూత్రములు"; "బ్రహ్మసూత్రములు". ఇట్లనేకములు గలవు. వ్యాసశిష్యుఁ డగుజైమినిమహర్షి పూర్వమీమాంసాసూత్రములను వ్రాసెను. వ్యాసుఁడు బ్రహ్మవిచారముగాను వేదాంతవ్యాఖ్యానములుగాను "బ్రహ్మసూత్రములు" వ్రాసెను. పూర్వోత్తరమీమాంసలకు విషయకర్తృభేద మున్నను నవి వేదవేదాంతవ్యాఖ్యానరూపము లగుటచేతను, నియతపౌర్వాపర్య మున్నందుచేతను, ఐకశాస్త్ర్యము సమర్థింపఁబడినది. "అథాతో ధర్మజిజ్ఞాసా" అనిమొదలుకొని "అనావృత్తిశ్శబ్దాత్" అనువఱకు నొకేగ్రంథము.

వ్యాసమహర్షి

బ్రహ్మసూత్రకర్త 'బాదరాయణుఁడు'. ఇతఁడే 'వ్యాసమహర్షి'. ఈయన ౧౮ పురాణములను బ్రవర్తింపఁ జేసెను. మహాభారతభాగవతాది గ్రంథవిర్మాత యితఁడే. ఏమహానుభావునివిజ్ఞానలేఖినీవైభవంబునఁ బ్రపంచమున సంస్కృతవాఙ్మయమునకు విఖ్యాతి యేర్పడెనో, యేగరిష్ఠమేధశ్శాలి బుద్ధిబలంబుచే వేదములు వ్యాప్తి నంది నిర్ణయస్థానముల నలంకరించెనో, యేమహావ్యాఖ్యాతయొక్క విజ్ఞానప్రసారముచే మనము జ్ఞానజ్యోతిని బొందఁ గల్గితిమో, అన్నివిషయములు మనము తెలిసికొని యితరదేశస్థులకుఁ గూడఁ దెలుపఁ గలిగితిమో, యట్టిశేముషీవిశేషభూషితుఁడు మనవేదవ్యాసములే సూత్రకృద్వ్యాసులు. "ఇది వ్యాసప్రోక్తమా"! యనుసామెత గలదు. ఈయన యన్యసిద్ధాంతముల ఖండించి స్వసిద్ధాంతముల నెలకొల్పెను. విశిష్టాద్వైతప్రమాణతమ మగుపాంచరాత్రప్రామాణ్యమును మహాభారతమున విపులముగాఁ బ్రశంసించెను. వైశేషికాదిమతముల నిరసించెను. వైదికమీమాంసకులమతముల మార్చెను. మోక్షధర్మమున వైష్ణవపదప్రాప్తిని, సహస్రనామమున సర్వశబ్దసమన్వయమును సమర్థించెను.

భాష్యము.

నానాఁటికి వాఙ్మయ మెంతవిపులవ్యాప్తి నొంద సాఁగెనో బుద్ధులలోఁ గూడ వితర్కము లన్ని పొడసూపెను. తుదినిర్ణయమును జేయు సూత్రము లున్నను గొందఱు వాని కపార్థములఁ గల్పింప సాఁగిరి. వానిని నిరసించి సదర్థములఁ బ్రకాశింపఁ జేయుటకు భాష్యములు బయలు దేరినవి. శ్లోకవ్యాఖ్యానములకు వ్యాఖ్యానము లని, సూత్రసంగ్రహార్థమునకు వృత్తి యని, అట్టిసూత్రములవిస్తృతవ్యాఖ్యానమునకు భాష్య మని పేరు.

భాష్య లక్షణము.

"సూత్రార్థో వర్ణ్యతే యత్ర పదై స్సూత్రానుకారిభిః
స్వపదాని చ వర్ణ్యంతే భాష్యం భాష్యవిదో విదుః"

బ్రహ్మసూత్రవృత్తి "భగవద్బోధాయన" విరచితము. బ్రహ్మసూత్రములకు శ్రీ "శంకర, రామానుజ, మధ్వ, భాస్కర, యాద" వాచార్యాదులు స్వస్వమతరీత్యా భాష్యములు వ్రాసిరి. వీరు తత్తన్మతప్రవర్తకు లై వెలసిరి.

మతములు.

"౧ ద్వైతము ౨ అద్వైతము 3 విశిష్టాద్వైతము" అని మూఁడు విధములుగ నివి లోకమున వెలసినవి. ద్వైతమునకు శ్రీ 'పూర్ణప్రజ్ఞాచార్యులు' అద్వైతమునకు శ్రీ 'శంకరభగవత్పాదులు' విశిష్టాద్వైతమునకు శ్రీ 'రామానుజాచార్యులు' న్ప్రవర్తకులు. వీరు మువ్వురు భగవద్గీతకుఁ గూడ భాష్యములు వ్రాసిరి. శంకరమధ్వాచార్యు లిర్వురు నుపనిషత్తులకు భాష్యములు వ్రాసిరి. రామానుజులతర్వాత శ్రీ "రంగరామానుజ" లనువారు ఉ

పనిషత్తులకు విశిష్టాద్వైతపరముగ భాష్యమును వ్రాసిరి. ఈమూడు భాష్యములకుఁ 'ప్రస్థానత్రయ' మని పేరు. ఉపనిషత్తులకున్ను బ్రహ్మసూత్రములకున్ను నెంతవిషయైక్యసంబంధము గలదో యంతసంబంధమే భగవద్గీతకు సూత్రములకుఁ గలదు. అందువలననే సూత్రభాష్యము వ్రాసినవారు తప్ప నితరిగ గీతకుభాష్యము వ్రాయవలసి వచ్చినది. గీతను "స్మృతేః" అని సూత్రములో లక్ష్యముగా స్వీకరించినారు.

"బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః"

అని సూత్రములను గీతకు హేతువాక్యములుగా స్వీకరించిరి. కనుక నీరెంటికిఁ గలయవినాభావసంబంధమును జూచి యేది మొదటి దని శంకించినారు. కాని ప్రత్యక్షనిర్దేశమువలన బ్రహ్మసూత్రములే మొదటివి. భగవద్గీత తర్వాతిది యని యూహింప నగును.

రామానుజులు.

వీరు విశిష్టాద్వైతమతప్రవర్తకులు. వీరి నివాసస్థలము 'శ్రీపెరుంబూదూరు'. వీరికాలము క్రీ॥ శ॥ ౧౦౦ వంవత్సరములప్రాంతము. ఈగ్రామము చెన్నపురికిసమీపమున నున్నది. వీరు విద్యాభ్యాసము చేసి క్రమముగా దర్శనస్థాపకు లైరి. తండ్రి 'ఆసూరికేశవాచార్యులు'. తల్లి 'కాంతిమతీదేవి'. హారీతగోత్రము. వీరికి నాచార్యు లైదుగురు. వీరు శ్రీవైష్ణవులు. శ్రీభాష్యము మొదలు ౯గ్రంథములను వీరు సంస్కృతభాషలో వ్రాసిరి. వీరి శ్రీభాష్యము సరస్వతీదేవిసన్నిధిలో నుంచఁగా నాదేవి మెచ్చి వీరికి భాష్యకారు లని బిరుద మిచ్చిన ఖ్యాతిహ్యము గలదు.

"భాష్యే ద్వే శ్రీమహాచ్ఛబ్దభూషితే, శేషభూషితే;
సంతు వా రిక్తభాష్యాణి, కిం తై ర్వ్యాఖ్యార్థపూరకైః"

అన్నట్లు తక్కినభాష్యములకన్న నీభాష్యము శ్రేష్ఠ మని తన్మతీయులు గొనియాడుదురు. పెద్దలసన్నిధిలో నేర్చినవిషయములే యిందుఁ దెల్పఁ బడుచున్న వని భాష్యాదిలో వీరు ప్రతిజ్ఞ సలిపిరి. ఈవిషయమునే వేదార్థసంగ్రహములోఁ గూడ వీరు దెల్పిరి. వీరిగ్రంథము లన్నింటిలో 'శ్రీభాష్యము' పెద్దది. వేదాంతసార, వేదాంతదీపము లించుమించుగా నింతపెద్దవిగనే యున్నవి. ఇవి యన్నియు సూత్రవ్యాఖ్యానములే. గీతాభాష్యమునాల్గవది. ఐదవది 'వేదార్థసంగ్రహము'. దీనిలో మతాంతరముల ననువదించి ఖండించిరి. 'గద్యత్రయము' 'నిత్యారాధన' లతో వెరసి తొమ్మిది గ్రంథములు శ్రీరామానుజులవి. వీరిభాష్యము అగాధము లగుపదములతోఁ జదువువారికి మనోహర మగుసమోఘశైలిలో వ్రాయఁ బడినది.

విశిష్టాద్వైత తత్త్వము.

'ద్వైత' మనఁగా 'ద్విత'. 'ద్విత' యనఁగా రెండు. "ద్వైతం న భవ తీ త్యద్వైతం" (రెండు గానిది యొకటి). "రెండు గానిది మూ" డని శంకింప వచ్చును గాని రెండుతర్వాతి సంఖ్యలు రెండు కలియునివి కావు. 2+1=3, 2+2=4, 2+3=5, 2×3=6; 2+5=7; 2×4=8; 2+7=9; 2×5=10. కనుక అద్వైత మనఁగా నొకటి యనియే యర్థము. బ్రహ్మ యొకటియే యనుసిద్ధాంతము అద్వైతసిద్ధాంతము. ప్రపంచము బ్రహ్మ రెండున్న ద్వైతము. విమర్శకు విషయములు. వైదికావైదికమతములు వేదాంతశాస్త్రమునకుఁ బూర్వపక్షమతములు. ఆత్మపరమాత్మప్రకృతులవిషయమై భిన్నాభిప్రాయములు కలిగి తమస్వానుభవములచే శాస్త్రము నాధార

ముగఁ జేసికొనక నిర్ణయించిరి. వీరిలోఁ గొందఱు వేదమును బ్రమాణముగా నొప్పనందున వారిమతములు వేదబాహ్యము లనియు, వేదములను బ్రమాణముగా నొప్పుకొని కూడ విరుద్ధార్థములు చెప్పినందునఁ గొన్ని 'కుదృష్టమతము' లనియుఁ బేర్కొనఁ బడెను. కనుకవి శిష్టాద్వైతతత్త్వమును దెల్పఁ బూనితిని. శంకరాచార్యులు భాస్కరుఁడు యాదవుఁడు నద్వైతమతప్రవర్తకులు. శంకరుఁడు శుద్ధాద్వైతి. తక్కినయిరువురు మిశ్రాద్వైతులు.

శ్రీశంకర మతము.

బ్రహ్మ యొకటియే సత్యము. వేఱొండు లేదు.

“స దేవ సోమ్యేద మగ్ర ఆసీత్; ఏక మే వాద్వితీయం బ్రహ్మ” అని శ్రుతిప్రమాణము. దీనిని బట్టి తక్కినవాక్యములకు నపారమార్థిక్య మేర్పడినది. “ఇది ఘటము” “బ్రహ్మయే జగత్తు” అనుసామానాధికరణ్యముచే బాధ సంభవించి యేకవిభక్తికనిర్దేశము కుదురదు గనుక నా రెండింటికి నభేదము. ఒకదానికియథార్థత రెండవదానికి నసత్యత. త్రాడును జూచి “ఇది పాము” అనిభ్రమించినప్పుడు త్రాడు సత్యమై పా మెట్లసత్యమగునో యట్లే బ్రహ్మసత్యము జగత్తు మిథ్య. బ్రహ్మము తనపై వేఱొకధర్మము గలది గాదు. తనవంటిది మఱియొకటి గలది గాదు. తనకు విజాతీయము మఱియొకటి లేదు. కావున నిట్టిసర్వవిశేషశూన్యమై స్వయంప్రకాశ మగుజ్ఞానమే పరం బ్రహ్మ. నిర్గుణము అది మాయావరణముచే నజ్ఞము గాఁ గలదు. నివర్తకమగు “తత్త్వమ” స్యాదివేదాంతవాక్యజ్ఞానముచే ముక్తముగాఁ గలదు. ముక్తుఁడు బద్ధుఁ డను భేదము, ప్రభువు నియామ్యుఁడు ననుభేదములేముదు. ఇదివఱకు ముక్తు లను నది లేదు. ఒకటే శరీరము సజీవము. తక్కినశరీరములు ప్రతిబింబితజీవయుక్తములు. అహంకారము స్వచ్ఛద్రవ్యము గనుక నచటఁ బ్రతిబింబ మను నది లేదు. ఆచార్యుఁడు

మిథ్య, శిష్యుఁడు మిథ్య, తెలియువాఁడు, తెలియఁబడునది, తెలివి అను నవి లేవు. ఈసంగతి లేవి శాస్త్రముచే నెఱుఁగఁ బడినది. తెలియఁ జేయు శాస్త్రమును లేదు. అని తెల్పిరి.

భాస్కరాచార్యులు.

బ్రహ్మకు దయాశక్త్యాదులు లేనిచో నేమి ప్రయోజనము? అట్టి పరబ్రహ్మ యెందులకు? కావున ననంతకల్యాణగుణయుతము బ్రహ్మ. అట్లు గానిచో కుందేటికొమ్ము మొదలగువానివలె నగును. ఏమి లే దని చెప్పి యట్టివస్తువు గొప్ప దని వర్ణించినందున మాయావాదము. ఉపాధిసంబంధముచే బద్ధ, ముక్తభేదము సంగత మని యీతఁడు నిర్ణయించెను.

యాదవాచార్యులు

"అట్టిబ్రహ్మ సగుణ మైనను స్వర్గ, నరకాది భేదముచేత నభేదమును స్వాభావికముగా నొందుచు విలక్షణావిలక్షణస్వరూపి యై యనేకపరిణామములను దానే పొందును" అని శ్రీయాదవాచార్యులు వర్ణించిరి. ఇప్పటిప్రపంచవిమర్శకులతోఁ బాటు బ్రహ్మవిమర్శకులున్ను స్వబుద్ధిపై నాధారపడినందునఁ దప్పక పొరపాట్లు సంభవించును. ఒక్కవైదికమార్గమునే యనుసరించువాని కట్టిపొరపాట్లు రాఁ జాలవు. అందుకొఱకు "తర్కాప్రతిష్ఠానాత్" అను బ్రహ్మసూత్రములో నీవిషయమునే శ్రీవేదవ్యాసులు దెల్పిరి. తర్క మనఁగా నూహ. తర్కముచే వాదమునకు నప్రతిష్ఠ సంభవించును. ప్రతిష్ఠ యనఁగా మేర, అది లే కుండు ట యప్రతిష్ఠ. ఒకఁడు దనయూహాబలముచే నొకయర్థమును నిర్ణయించఁగా వేఱొకఁడుదాని కన్న నెక్కువయూహచే దానిని ఖండించెను. కనుక నూహకు మేర యుండదు. అట్టి యూహను శాస్త్రముచే ననుసరింపఁ జేసినచోఁ బ్రామాణ్యస్థానమును సరిగాఁ బొందును. దీనినే మనువు ఇట్లు వర్ణించెను.

"ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా,
యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః"

కావున శాస్త్రానుకూల మగునూహయే ప్రమాణము. కనుక వేదాంతములు దేనిని బ్రతిపాదించుచున్న వని విమర్శించి నిర్ణయించ వలెను: భగవద్రామానుజులు పురాణస్మృతీతిహాసభగవద్గీతాదిగ్రంథములను క్రోడీకరించి విశిష్టాద్వైతమును నిర్ణయించిరి.

"విశిష్టం చ విశిష్టం చ విశిష్టే, తయో రద్వైతం విశిష్టాద్వైతం" విశిష్ట మనఁగా నొకదానితోఁ గూడినది. అట్టివిశిష్టములకు రెంటికి నైక్యము విశిష్టాద్వైతము. సూక్ష్మావస్థలోను స్థూలావస్థలోను జిదచిద్విశిష్ట మగుబ్రహ్మ మొకటి యనియే తాత్పర్యము. ప్రపంచమునఁ గనఁబడు వస్తువులు రెండు. వీనికి నియంత యీశ్వరుఁడు. ఈమూఁడు పదార్థములే విశిష్టాద్వైత సిద్ధాంతమున నొప్పుకొనఁబడినవి. ఈమూఁడు పదార్థములు స్వభావభేదముచే వేఱుగ నున్నవి. వీనికి సాంకర్యము లేనట్లు శ్రుతులలోఁ వర్ణింపఁ బడినది. ఈభేదము మోక్షదశలోఁ గూడ నుండును గనుక నపారమార్థికము గాదు.

"య ఇహాత్మాన మనువిద్య వ్రజం త్యేతాంశ్చ సత్యాన్ కామాం స్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" "బ్రహ్మవి దాప్నోతి పరం"

"యథా నద్య స్స్యందమానా స్సముద్రే ఽస్తం గచ్ఛంతి,
తథా విద్వాన్ నామ రూపా ద్విముక్తః పారా త్పరం పురుష ముపైతి దివ్యం".

స్మృతిలోఁగూడ ముక్తావస్థలో భేదము గలదని వర్ణింపఁబడినది.

"మమ సాధర్మ్య మాగతాః"
"ఆత్మభావం నయ త్యేవ తద్బ్రహ్మ ధ్యాయసం మునే!
వికార మాత్మన శ్శక్త్యా లోహ మాకర్షకో యథా"

సూ॥ "జగద్వ్యాపారవర్జం". బోధాయనవృత్తి÷"సమానో జ్యోతిషా" ద్రావిడభాష్యము÷ దేవతాసాయుజ్యా దశరీర స్యాపి సర్వార్థసిద్ధిస్స్యా దిత్యాద్యాః"

ఇట్లు ముక్తావస్థలోఁ "బొందువాఁడు, పొందఁ బడునది" అనుభేదము ప్రతిపాదింపఁ బడెఁగాఁ గేవలైక్యము గల్పించుట యుక్తము గా దని విశిష్టాద్వైతసిద్ధాంతము. భగవంతునికిఁ జడచిత్తులు శరీరములు. వీనికి నంతర్యామి యై, శేషి యై తాను వీనిని ధరించి యున్నాఁడు. ఒకప్పుడు తాను సంకల్పించి జడముల కర్మ భోగార్థముగాఁ జతుర్వింశతి తత్త్వములుగాఁ బ్రకృతిని బరిణమింపఁజేసి త్రివృత్కృతము లగు పంచభూతములచే నండము సంపాదించి బ్రహ్మమున్న ద్వారకముగా సృజించి బ్రహ్మద్వారా, దేవతిర్యఙ్మనుష్యాదిశరీరములను సృజించెను. సృష్టి ప్రళయపూర్వకమై సృష్టి స్థితి ప్రళయములు లీలానియధీనము లై యుండును. భగవంతునికిని వీనికిని గల సంబంధము "అపృథక్సిద్ధి (వేఱుగాఁ గనఁ బడ కుండుట)" ప్రపంచమునకు నామ రూపములు లేక యుండుట సూక్ష్మము. అది ప్రళయ కాలములోఁ గల్గును. తర్వాతఁ బ్రపంచమును సృజించి నామరూపవ్యాకరణమును జేయును. కనుక నామ రూప విభాగము లేని సూక్ష్మ చిదచిద్విశిష్ట బ్రహ్మమే స్వ సంకల్పముచేఁ దనను నామరూపవిభాగములు గల సూక్ష్మ చిదచిద్విశిష్ట బ్రహ్మమునుగా (ప్రపంచమునుగా) సృజించెను. అందువలనఁ గార్య కారణము లగుబ్రహ్మమొకటియే. ఇదియే విశిష్టాద్వైతము. ఏక విజ్ఞాన, సర్వ విజ్ఞానప్రతిజ్ఞగూడ సంగత మగును. స్వరూప

ములకు నభేదము నొప్పుకొని సర్వ శ్రుతి విరోధము సంపాదించుటకంటె విశిష్టములకు నద్వైతము నొప్పి సర్వశ్రుతిసామంజస్యము నొనర్పుట యుక్తము. ప్రకృతి పరిణమించుస్వభావము గలది. ఆత్మ నిర్వికార మైనను జ్ఞానమునకు సంకోచ వికాసము లుండును. అందువలన విశేషణ ములపై వికారములు గల్గును. కనుక బ్రహ్మయే కారణము. చిదచిద్విశిష్ట ప్రపంచాత్మక బ్రహ్మమే కార్యము, సత్యమునని విశిష్టాద్వైతమున స్థాపింపఁ బడినది. సర్వనామములు సర్వాంతర్యామి యై యున్న పరబ్రహ్మపర్యంతము బోధించు చున్నవి. అని వేదాంతములు తెల్పుచున్నవి. ఇదియే యద్వైత శ్రుతి కర్థ మని వీరి సిద్ధాంతము.

శ్రుతులు సామాన్యముగా మూఁడు విధములు:—

౧. కేవల భేద శ్రుతులు "భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా" ఇత్యాదులు.

౨. కేవలా భేద శ్రుతులు-"యత్ర హి ద్వైత మివ భవతి, నేహ నానాఽస్తి కించన, యత్ర త్వస్య సర్వ మాత్మై వాభూత్" ఇత్యాదులు.

"ఇట్లు పరస్పర విరోధములగు శ్రుతు లుండఁగా శంకరాచార్యులు అభేద శ్రుతులకు మాత్రము ప్రాబల్య మిచ్చి తక్కిన భేద శ్రుతులకు నపారమార్థికత్వము కల్పించెను." అని వీరి మతము, ఘటక శ్రుతుల ప్రకారము వీని యర్థమును నిర్ణయించినచో నీ విరోధము తనంతటఁ దీఱిపోవును. సర్వము సమన్వయింపఁబడును.

సమన్వయము లెనిమిది

౧. శ్రుతు లనేకములుగ నున్నవి. అపూర్వార్థబోధకములుగ నున్నవి. "నిర్గుణం, నిరంజనం, నిర్వికారం, నిష్క్రియం, శాంతం,"

ఇత్యాదులు బ్రహ్మము కేవల క్రియాగుణశూన్య మని తెల్పుచున్నవి.

౨. "నేహ నానాఽస్తి కించన; మృత్యో స్స మృత్యు మాప్నోతి; ఇహ నానైవ పశ్యతి; యత్ర త్వస్య సర్వ మాత్మైవాభూత్ కేన కం విజానీయాత్" ఇత్యాదు లభేదమును భేద నిషేధమును దెల్పుచున్నవి.

౩. "య స్సర్వజ్ఞ స్సర్వవిత్; యస్య జ్ఞానమయం తపః; సర్వాణి రూపాణి విచిత్య ధీరః, నామాని కృత్వాఽభివదన్ య దాస్తే; సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషా దధి; అపహతపాప్మా విజరో విమృత్యు ర్వి జిఘత్సోఽపిపాస స్సత్యకామ స్సత్య సంకల్పః" ఇత్యాదులు ప్రపంచ ధర్మములను వికారములను బ్రహ్మలో నిషేధించి కల్యాణ గుణముల విధించు చున్నవి.

౪. "సర్వం ఖ ల్విదం బ్రహ్మ; ఐతదాత్మ్య మిదం సర్వం; ఏకస్మిన్ బహుధా విచారః" బ్రహ్మ సృష్ట మగు జగత్తు నానాఽఽకారము. ఆ జగత్తునకుఁ బరబ్రహ్మకు నైక్యమును బోధించుచున్నవి.

౫. పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా; ప్రజాపతి రకామయత ప్రజాయే యేతి; పతిం విశ్వ స్యాత్మేశ్వరం శాశ్వతం శివ మచ్యుతం; త మీశ్వరాణాం పరమం చ దైవతం; సర్వస్య వశీ సర్వ స్యేశానః."

ఇత్యాదులు ప్రపంచమునకంటె బ్రహ్మ విలక్షణ మనియుఁ బతి యనియు నంతటికి నియంత యనియుఁ బ్రపంచము భగవచ్ఛేష మనియు వర్ణించు చున్నవి.

౬. "యస్య పృథివీ శరీరం," అని మొదలు "య స్యాఽఽత్మా శరీరం," అనువఱకు నంతర్యామిబ్రాహ్మణము పృథివి,నీరు,గాలి, తేజస్సు మొద

లు మూలప్రకృతి ఆత్మయు నివి యన్నియు భగవంతునికి శరీరము లని తెల్పు చున్నవి. ఆత్మ శరీర మగుమన ప్రాకృతదేహ మెట్లు తదధీనప్రవృత్తి గలదియో, యాత్మ శరీరము నెట్లు నియమించు చున్నాఁడో, దేహవ్యాపార వాచకములు ఆత్మపర్యంతమును బోధించు చున్నవో యట్లే చేతనా చేతనశరీరి పరమాత్మ; శరీరగతవికారములు ఆత్మకు లేనట్లు చేతనాచేతనవికారములు పరమాత్మకు లే వని సమన్వయింప వలెను. ఇట్లన్నివిధము లగు శ్రుతులకు ముఖ్యార్థపరిత్యాగము లేక యవిరోధముగా నర్థమును వర్ణింప వలెను.

[1] "భగవంతునికి స్వరూపతః వికారములు లేవు." అన్నందువలన నిర్వికారశ్రుతులు సమర్థితము లైనవి.

[2] "నిర్గుణుఁ డను శ్రుతులు ప్రాకృతగుణపరము లని; "సగుణశ్రుతులు" కల్యాణగుణపరము లనిన విరోధము లేదు.

[3] "బ్రహ్మ యొకటియే, తక్కినది లే" దనినయభేదశ్రుతులు, ఎట్లు బ్రాహ్మణత్వాదిదేహవిశిష్ట మాత్మ యొకటి యనిన విశిష్టాకార మొకటి ప్రత్యేకభేద మున్న దని సిద్ధించునో యట్లే విశిష్టబ్రహ్మ యొకటి యని ప్రత్యేకముగా భేదము సిద్ధము. "రాజన్వతీయుఁ" డన "రా జొక్కఁడె కాని రాజునకు శరీరము లేదు రాజ్యము లేదు పరిజనము లేదు" అని యె ట్లర్థము గాదో, రాజ్యమున కధిపతి యగు నీరాజుతో సమానుఁడు లేఁ డని యర్థమో; యట్లే చిదచిచ్ఛరీరక స్వతంత్రపరబ్రహ్మతో మఱియొకసమానవస్తువు లేదని యర్థము గాదు. సభావిశిష్టాకారముతో నొకటి; రాజులు, బ్రాహ్మణులు, వైశ్యులు, శూద్రులు, పండితులు, పామరులు అనువిశేషాకారములతో నెట్లు భేదము గలదో యట్లే విశిష్టాకారమునఁ గార్యము కారణమున్న బ్రహ్మయే. చే

తనము అచేతనము అనువిశేషాఽకారముతో భిన్నము. అని భేదశ్రుతులు సమర్థితములు.

[౪] సర్వేశ్వరత్వ సర్వపతిత్వములను వర్ణించినందున సగుణశ్రుతులు సార్థకములు.

[౫] "జ్ఞానస్వరూపము బ్రహ్మ,జ్ఞాని,ఆనంది, ఆనందస్వరూపమును ఎట్లు ద్రవ్యములో యట్లే యివియు ద్రవ్యములు" అని తెల్పిన సర్వజ్ఞాది శ్రుతులు సమంజసములు.

[౬] ఐక్యశ్రుతులు సామానాధికరణ్యమున విమర్శించినందున స్పష్టప్రయోజనములు. సర్వము వేదవేద్య మయినందున సమర్థితము.

[౭] అన్నిటికిని దానే శరీరి యగుటచే సర్వశరీరి పరబ్రహ్మ మొకఁడని యభేదము.

[౮] పరబ్రహ్మ మొకటి యైనను ప్రత్యేకముగాఁ జేతనము, అచేతనము ఈశ్వరుఁడుఁ గలిసి యున్నాఁడని వివరించిన భేదము.

[౯] బ్రహ్మకుఁ జేతనాచేతనములు విశేషణములు. విశేష్య మగుబ్రహ్మ మొకటి, విశేషణములు భిన్నము లని భేదాభేదములున్ను సమర్థింపఁబడును. సర్వశాస్త్రసామంజస్యము సిద్ధించును.

ఈవిధముగ ననేకగ్రంథములలో విశిష్టాద్వైతము సిద్ధాంతీకరింపఁ బడినది.

శ్రీరామానుజులవారితుదియుపదేశము

"సారాసారవివేకజ్ఞాః గరీయాంసో విమత్సరాః,
ప్రమాణతంత్రాః సంతీతి కృతో వేదార్థసంగ్రహః."

మంగళం భవతు.

శ్రీమాన్ విద్యాప్రవీణ విద్వాన్.

కో॥ వెం॥ దేశికాచార్యులు గారు.

వీరు గుంటూరుమండలవాస్తవ్యులు. బాల్యమున తిరుపతి సంస్కృతకళాశాలలోఁ బ్రారంభవిద్య నభ్యసించి నెల్లూరు సంస్కృతకళాశాలలో శాస్త్రాధ్యయనముఁ జేసి "వ్యాకరణ విద్యాప్రవీణ" పరీక్షలో నుత్తీర్ణులైరి. పిదప మైసూరు విద్వత్పరీక్షకుఁ జదివి యందు "నవీనన్యాయ, వేదాంత" విద్వత్పరీక్షలలో నుత్తీర్ణులైరి. వీ రిపుడు హైదరాబాదలోని సీతారాంబాగు సంస్కృతకళాశాలలో వ్యాకరణన్యాయాచార్యులుగ నున్నారు. శ్రీ దేశికాచార్యులు గారు వనపర్తి పండితసభలో వ్యాకరణపరీక్ష నిచ్చి యుత్తమబహుమానము నందినారు. ఇది వీరు వ్రాసిన పాణినీయ దర్శన వ్యాసము.

ఓం

పాణినీయ దర్శనము.

ఓం నమః పాణిని కాత్యాయన పతంజలిభ్యశ్శబ్దవిద్యాసంప్రదాయ
కర్తృభ్యః పరమర్షిభ్యో మునిభ్యో గురుభ్యః

షడ్దర్శనములలోఁ బాణినీయదర్శన మొకటి

"దృశ్యతే ఆత్మా అనే నేతి దర్శనం" అనువ్యుత్పత్తిచే నాత్మసాక్షాత్కారదర్శనసాధనమే దర్శన మనఁ బడును. ఏశాస్త్రమువలనఁ గల్గినజ్ఞాన మాత్మను జూచుటకు నుపాయ మగుచున్నదో యది దర్శనము.

"ఆత్మావా అరే! ద్రష్టవ్యశ్శ్రోతవ్యో నిదిధ్యాసితవ్యః"

అనుశ్రుతివలన నాత్మదర్శనము విధింపఁ బడు చున్నది. కనఁ బడువస్తువు కాదే యాత్మయనఁగా! దర్శనమున కుపాయము శ్రవణము. అనఁగా శ్రుతి వలన వినవలెను. వినిన విషయము శాస్త్రీయ మైనయుక్తులతో నిది యిటులనే యని నిర్ధారణ చేసికొన వలెను. తర్వాత ననవరతభావనఁ జేసికొన వలెను. తర్వాత దర్శనసమానాకారజ్ఞానము గల్గును. దీనినే దర్శనము (చూచుట) యందురు.

వేదమునందు శబ్దబ్రహ్మస్వరూపము నిరూపింపఁ బడినది. "చత్వారి శృంగా త్రయో అస్య పాదా ద్వే శీర్షే సప్తహస్తాసో అస్య, త్రిధా బద్ధో వృషభో రోరవీతి మహో దేవో మర్త్యాగ్ం ఆవివేశ" అను ప్రమాణమువలన శబ్దబ్రహ్మ నిత్య మైనది. మర్త్యుని యుపాసనాసౌకర్యమునకై యావేశించెను. ఈశబ్దబ్రహ్మకు నాల్గుకొమ్ములు; ౧నామము ౨ఆఖ్యాతము ౩ఉపసర్గము ౪నిపాతము. మూడు పాదములు; ౧భూతము ౨భవిష్యత్తు

3వర్తమానము. అను కాలములు. ఏడు చేతులు; ఇవి సర్వవిభక్తులు.(౧)నామవాచకములు(౨) క్రియలు (3) ధాతువుచే నర్థవిశేషమును నిర్ణయించునవి (౪)ద్రవ్యవాచకములు గాన "చ, వా" మొదలగునవి మూడు స్థానములయందుఁ గట్టఁబడినవి (౧)ఉరస్సునందు, (౨)కంఠియందు, (3)శిరస్సునందు. "వర్షణాత్ వృషభః" కామములను వర్షించునది. అని పైశ్రుతియొక్క భావము. ఈశ్రుతియందు రూపకాతిశయోక్త్యలంకారము ఇచట శబ్దబ్రహ్మను వృషభముతోఁ బోల్చి బ్రహ్మస్వరూపమును గప్పి పుచ్చుట జరిగినది గనుకఁ బైయలంకారము పొసఁగును. ఇంతకన్న స్పష్టముగా స్వరూపమును బోధించు ఋక్కు.

శ్లో "చత్వారి వా క్పరిమితా పదాని తాని విదు ర్బ్రాహ్మణా యే
మనీషిణః, "గుహా త్రీణి నిహితా నేంగయంతే తురీయం వాచో"

మనుష్యా వదంతి" అనియున్నది. పూర్వోక్తచతుర్విధపదములను ధీరులైన బ్రహ్మజ్ఞానసంపన్నులే సంపూర్ణముగాఁ దెలిసికొను చున్నారు. 'పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ" రూపము లైననాల్గువాక్కులలో 'మొదటిమూ డంతర్గతము లై యున్నందున సామాన్యమానవు లెఱుంగరు. వినఁ బడునట్టి నాల్గవ దగువైఖరీవాక్కు నందఱు వ్యవహరింతురు, వైఖరీవాక్కునకంటెఁ గొంతవఱకు గ్రహించుటకు నాదర్శ మగుకంఠగత మైన వాక్కు 'మధ్యమా'యనునది యుపయోగపడును. అంతకంటె దూర మై హృద్గత మైనది 'పశ్యంతీ'యనువాక్కు. అంతకంటె దూర మై నాభిచక్రమం దున్నవాక్కే 'పరా'యనునది ఈమూడును. క్రమశిక్షిత మైన యోగాభ్యాసాదులవలననే గ్రహింప నగును. ఇట్టిశబ్దబ్రహ్మస్వరూపమును సంబోధించుఋక్కులు చాల గలవు. ఇంకను నొకటి రెండు మచ్చున కిచ్చెదము.

"సక్తు మివ తితఉనా పునంతో యత్ర ధీరా మనసా వాచ మక్రత;అ త్రాసఖాయ స్సఖ్యాని జానతే భ ద్రైషాం లక్ష్మీ ర్నిహితాఽ ధివాచి."

"సుదేవో ఽసి వరుణ యస్య తే సప్త సింధవః,అనుక్షరంతి కాకుదం సూర్మ్యం సుషిరా మివ."

"ఓవరుణుఁడా!నీవు సత్యదేవుఁడ వైతివి.సప్తవిభక్తులును నీతాల్వాదిస్థానము లను శుద్ధి చేయు చున్నవి."

ఇట్టినామాఽఖ్యాతస్వరూప మైనబ్రహ్మజ్ఞానము శబ్దవిద్యవలననే కలుగు చున్నది. కాన నిది దర్శన మైనది. ఈశబ్దవిద్యాసంప్రదాయప్రవర్తకు లనేకు లున్నట్లు పాణినియే చెప్పుచున్నాఁడు. (1)"అవజ్ స్ఫోటా యనస్య" (2)సర్వత్ర శాకల్యస్య(3)వా సు ప్యాపిశలేః" మున్నగు సూత్రములలో ననేకప్రవర్తకాఽచార్యులపేర్లు పేర్కొనఁ బడినవి ప్రత్యేక మసంపూర్ణము లగుప్రాచీనవ్యాకరణములను బూర్ణముగాఁ బరిశీలించి పాణిని తా నొక వ్యాకరణమును రచించెను. కనుకనే యిది వేదాంగ మైనది.

ఇకఁ బాణిని,కాత్యాయన,పతంజలు లెవరెవారు?ఏకాలమువారు? వీరిచరిత మెట్టిది? అని పరిశీలింతము. పతంజలిరచిత మగు మహాభాష్యము నందిటుల నున్నది.

"సర్వే సర్వపదాదేశా దాక్షీపుత్రస్య పాణినేః
ఏకదేశవికారే హి నిత్యత్వం నోపపద్యతే"

(దక్షస్యాపత్యం స్త్రీ దాక్షీ దాక్ష్యాః పుత్రో దాక్షీపుత్రః) అనువ్యుత్పత్తిచే నితఁడు దక్షునికుమార్తెపుత్రుఁడని తెలియు చున్నది.వీరిచరిత్ర బృహత్కథ యందు వర్ణింపఁ బడినది.భవిష్యత్పురాణమునఁ బ్రతిసర్గపర్వమునందును వర్ణిం

పఁ బడినది. వర్షాచార్యునియొద్ద విద్యాభ్యాసముఁ జేయువారలలోఁ బాణిని యొకఁడు. ఇతఁడు మందబుద్ధి. సహాధ్యాయులచేఁ బరిహాసింపఁ బడి హిమవత్పర్వతమునందు ఘోరతపం బొనరించి కైలాసవాసి యగుశంకరుని యనుగ్రహముచేఁ బదునాల్గు సూత్రములను బడసి నూతనవ్యాకరణమును రచించి గురు వగువర్షాచార్యునొద్దఁ జదువఁగాఁ బూర్వసహాధ్యాయులగు 'కాత్యాయనుఁడు' మున్నగువారు వాదమున నోడించిరి. అపుడు శంకరుఁడు పాణినియవ్యాకరణోద్ధారమునకై విష్ణువును గోరఁగా విష్ణువాదిశేషుని నియమించెను. ఆదిశేషుఁడే పతంజలియై భాష్యమును రచియించెను. సూత్రలక్షణలక్షితములైనసూత్రములను బాణిని రచియించెను.

"అల్పాక్షరమసందిగ్ధం సారవద్విశ్వతోముఖం,
అస్తోభమనవద్యం చ సూత్రం సూత్రవిదో విదుః"

అని సూత్రలక్షణము. ఈసూత్రములపైఁ గాత్యాయనుఁడు వార్తికములు రచియించెను. "అనుక్తదురుక్తచింతాకరత్వం వార్తికత్వం" అని వార్తికలక్షణము. వార్తికములపని సూత్రములపై నవ్యాప్త్యతివ్యాప్త్యాదిదోషముల విచారించుట. అనఁగా నీసూత్ర మన్నిలక్ష్యములయందు వర్తించునా? అని విచారించి విషయములను వార్తికములు విమర్శించును. ఈవార్తికములు పాణినిసూత్రములలోఁ దప్పులు వెదకుచుండును. ఈవార్తికములందు వెతకఁ బడినతప్పులను సవరించి సూత్రములను సమర్థించుట భాష్యకారునిపని.

"సూత్రస్థం పదమాదాయ వాక్యైస్సూత్రానుకారిభిః;
స్వపదానిచ వర్ణ్యంతే భాష్యం భాష్యవిదో విదుః."

అని భాష్యలక్షణము. సూత్రవార్తికస్వరూపములను బట్టియే వెనుకఁ జెప్పఁ బడినకథ కొంతవఱకు సత్యమని యూహించుట కవకాశమేర్పడి

నది. ఒకచోట శంకరుఁడే శబ్దవిద్యాప్రచారార్థము పాణినిగా నవతరించె నని చెప్పఁ బడినది. కనుకనే కాళిదాసుఁడు.

"వాగర్థా వివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే,
జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ"

అని శబ్దార్థజ్ఞానమునకై పార్వతీపరమేశ్వరులను బ్రార్థించెను.

పాణిని నందవంశీయుఁ డగుచంద్రగుప్తునియాస్థానమునం దున్న ట్లు చెప్పఁ బడుటచేఁ జంద్రగుప్తునికాలమువాఁ డని యూహింప వచ్చును. కాని రామాయణమునందు హనుమంతుఁడు సూర్యునియొద్ద నవవ్యాకరణ ము లభ్యసించినట్లు చెప్పఁ బడినది. తొమ్మిది వ్యాకరణములలోఁ బాణినీయము గూడఁ జేరినట్లు గన్పట్టు చున్నది.

"ఐంద్రం,చాంద్రం,కాశకృత్స్నం,కౌమారం,శాకటాయనం,
సారస్వతం,చాపిశలం,నవమం పాణినీయకం."

అని తొమ్మిది వ్యాకరణములు.దీనిచే వ్యాకరణము రామాయణమున కంటెఁ బ్రాచీన మని తేఁటపడు చున్నది.సూత్రములను బట్టి చూచినచో వ్యాసునికంటె నిది యర్వాచీన మని తెలియు చున్నది. సూ "పారాశర్యశి లాలిభ్యాం భిక్షునటసూత్రయోః," అనుసూత్రము దీనికిఁ బ్రమాణము. రామాయణకాలము రామునికాలమే యని రామాయణమునందలి "కో న్వస్మిన్ సాంప్రతం లోకే," ఇత్యాదిశ్లోకములచే వ్యక్త మగు చున్నది.వ్యాసునికాలము భారతకాల మని తెలిసియే యున్నది. రామా యణము భారతముకంటెఁ జాలప్రాచీన మని నిరూపించ వచ్చును. రామా యణమం దరణ్యముగా వర్ణింపఁ బడిన ప్రదేశములు భారతమునందుఁ బట్టణములుగా వర్ణింపఁ బడినవి.నాగరకతయందుఁ గూడఁ జాల వ్యత్యాస

మున్నది. రామాయణమునందు ధనస్సు నెక్కుపెట్టుటయే పందెముగా వర్ణింపఁ బడినది. భారతమునందు మత్స్యయంత్రమును గొట్టుట కూడ పందె మైనది. ఇటులనే యనేకవ్యత్యాసములు గన్పట్టుటచే రామాయణ ముకంటె భారత మర్వాచీన మని నిర్ధారణ చేయ వచ్చును. కనుకఁ బాణిని వాల్మీకికన్నఁ బూర్వుఁడా? లేక వ్యాసునితర్వాతివాఁడా? యని సందేహము గల్గుచునే యున్నది. మఱియొకచోటఁ బాణిని,కాత్యాయను లన్నదమ్ములుగా వర్ణింపఁ బడినారు. కాత్యాయన,వరరుచు లనువారు వేఱా? లేక యిర్వురు నొకఁడా?యని సంశయము. ధ్యానశ్లోకమునందు.

> "వాక్యకారం వరరుచిం భాష్యకారం పతంజలిం,
> పాణినిం సూత్ర కారం చ ప్రణతో ఒస్మి మునిత్రయం."

అని యున్నది. దీనిచే వార్తికకారుఁడు వరరుచి యని తేఁటపడు చున్నది. ఈముగ్వురే 'మునిత్రయ'మని పేర్కొనఁబడిరి. కనుక కాత్యాయన, వరరుచిశబ్దములు పర్యాయము లనఁ జెల్లును. వ్యాససూత్రములందు ఏతేన యోగః ప్రత్యుక్తః'అని యోగమును నిరాకరించుటచే యోగసూత్ర కర్త వ్యాసునికంటెఁ బ్రాచీనుఁ డని తెలియు చున్నది. మఱియు యోగ సూత్రములకు వ్యాసకృతభాష్యము గన్పించుటచే వ్యాసుఁడె యోగ సూత్రకర్తకంటె నర్వాచీనుఁ డని తెలియు చున్నది.

> "యోగేన చిత్తస్య,పదేన వాచాం,మలం శరీరస్య చ వైద్యకేన,
> యో ఒపాకరోత్తం ప్రవరం మునీనాం పతంజలిం ప్రాంజలి
> రానతో ఒస్మి"

అనుప్రమాణముచే యోగసూత్రకర్త మహాభాష్యకర్త యిరువురు నొకఁడే యని తేలు చున్నది. కాని యీశ్లోకమునకు సరి యగునాధారము కానింపదు. కాని యొకచోఁ బాణిని చరకశబ్దమును గూడా వాడినాఁడు.

దీనిచేఁ బాణిని చరకకర్త యగుపతంజలికంటె నర్వాచీనుఁ డని కూడఁ జెప్ప వచ్చును. ఈవిరోధపరిహారమునకై చరక, యోగసూత్ర, మహాభాష్యకర్త లగువ్యాసులు వేర్వే అని కొందఱివాదము. "గోనర్దీయ స్త్వాహ" యనుమహాభాష్యవాక్యముచే మహాభాష్యకర్త గోనర్దదేశీయుఁ డని తోఁచు చున్నది. "గోనర్దీయః పతంజలిః" అన్యత్రికాండశేషముచేతఁ బతంజలి గోనర్దీయశబ్దవాచ్యుఁ డని తెలియు చున్నది. "ఉభయథా గోణికాపుత్రః." అనుమహాభాష్యవాక్యముచే గోణికాపుత్రుఁడు పతంజలి యని తెలియుచున్నది. ఇట్లనుటకుఁ గూడఁ దగినయాధారము గన్పట్టదు. పరస్పరవిరుద్ధము లగుచరిత్రాంశముల నటుంచి మహాభాష్యమునే ప్రమాణముగా నంగీకరించి చూచినచోఁ బదునాల్గు సూత్రములకుఁ గైలాసవాసికి నేలాటిసంబంధమున్న గనిపింపదు. పదునాల్గు సూత్రములవిచారమై మహాభాష్యమునం దిటు లున్నది.

> "బ్రహ్మా బృహస్పతయే ప్రోవాచ, బృహస్పతి రింద్రాయ, ఇంద్రో భరద్వాజాయ, భరద్వాజ ఋషిభ్యః, ఋషయో బ్రాహ్మణేభ్యః"

ఇది చతుర్దశసూత్రికిఁ గ్రమము. వేదమునందు దీనికి సంబంధించినకథ యున్నది. భరద్వాజుఁ డనేకవత్సరములు తపస్సు చేయఁగా నింద్రుఁడు ప్రత్యక్షమై బ్రహ్మచర్యాదివ్రతములచేఁ గృశించి ముదుసలి యై పరుండిన భరద్వాజునిఁ బిలిచి నీ కేమి కావలయు నని యడుగ నతఁడు దీర్ఘాయువును గోరెను. ఎందు కనఁగా బ్రహ్మచర్యముచే వేదాభ్యాసమునకై యది కావలయు నని యతఁడు వేఁడుకొనెను. ఇంద్రుఁడు "వేదము లనంతములు, నీ వెంతకాల మభ్యసించినను బూర్తి గావు." అని పర్వతరూపములైన వేదములను జూపి నీకు శక్తి యున్నంతవఱకు గ్రహింపు మనెను. భరద్వాజుఁ డపుడు తనపిడికిలికిఁ జిక్కినంత వేదమును గ్రహించెను. అది

యె యిప్పు డుపలభ్యమాన మగువేదము. ఈచతుర్దశసూత్రములనే బ్రహ్మరాశి యని పతంజలి వ్యవహరించి యున్నందున నివి గూడ నపుడే గ్రహింపఁ బడి యుండును.

పాణిని, కాత్యాయనులు సమకాలికు లనుట గూడ విరుద్ధమే. పాణిని రచియించినపుడు సూత్రములకు సంహితాపాఠముండెను. కొంత కాలమునకు నేసూత్ర మెంతవఱకు విడఁదీయ వలెనో తెలియక పోఁగా వార్త్తికకారులు విడఁదీసి నను వార్త్తికములు చేర్చి నటులు సంప్రదాయవిదులు చెప్పు చుందురు. సంహితాపాఠము వ్యస్త పాఠము రెండు నున్నటుల "వృద్ధిరా దైచ్" అనుసూత్రభాష్యమువలనఁ దెలియు చున్నది. పతంజలి పాణినిసూత్రములకు వేదముతో సామ్య మును జెప్పెను. కావున వానికి వేదకాలసామీప్యము నంగీకరించుట యుక్తము. అటులైనఁ దనకంటె నర్వాచీను లగువ్యాసాదుల గ్రహించుట చే సందియము గల్గును. కాని దానికి భాష్యముననే సమాధానము గలదు. "ఊష, తేర, పేచ, చక్ర" అనునవి యప్రయుక్తశబ్దములు ఐనను నవి యప్రయుక్తములు గావు. అట్లైన నవి లేవనియే చెప్ప వలెను. ప్రయో గము చేతనే కదా శబ్దాస్తిత్వ మేర్పడు చున్నది. కనుక నప్రయుక్తము లున్న వనుట పరస్పరవిరోధము. ఒకఁడు ప్రయోగించినమాత్రమున నది లోకమున నున్నటులే యగును.

౪ వేదములు, ౩లోకములు, వేదాంగములు, ఉపనిషత్తులు. ఒక్కొకవేద మనేకశాఖలుగ నున్నది. యజుర్వేదమునకు ౧౦౧శాఖలు. సామమునకు వేయి శాఖలు. ఋక్కునకు ౨౧శాఖలు అథర్వణమునకుఁ దొమ్మిది. తర్కశాస్త్రము, ఇతిహాసము, పురాణము, ఆయుర్వేదము. మున్నగునవి. ఇట్లుండఁగాఁ గొన్నింటినిమాత్రము చూచి యప్రయుక్త

ము లున్న వనుట సాహసము. నీశబ్దములకుఁ గూడ వేదమునందే ప్రమాణముఁ జూపుదును. కనుకఁ బాణిని కున్న శబ్దానుభవ మెంత యని యూహించుటకు నసాధ్యము. ఇన్నింటిలోనిశబ్దముల గ్రహించినపాణిని రాఁబో వుశబ్దముల గ్రహించ లేఁడా? పారాశర్యశబ్దము వేదమునఁ గూడ నున్నది. కానఁ బాణిని చరకాదుల గ్రహించుటచేఁ జరకకర్తకంటె నతఁ డర్వాచీనుఁడను వాదము గూడ నిరస్తమైనది.

వైయాకరణమతమందు శబ్దమునిత్యము. అర్థమున్ను నిత్యమే. 'సంగ్రహ' మను వ్యాడికృతగ్రంథమందు శబ్దనిత్యత్వము చక్కఁగా సాధింపఁ బడినది. "ప్రత్యక్షముగా ఘటాదులునశించు చుండఁగా నవి నిత్యము లని సాధించుట యెటులు? కనుక నర్థమునిత్యము గాదని వాదము రాఁగా ద్రవ్య మగుమన్ను నశింపదు; అదియే యవస్థాంతరమున ఘటాద్యాకారము వహించును. కాన మృత్తు నిత్యమే. శబ్దార్థములు నిత్యము లయినపుడు వానిసంబధము గూడ నిత్యమే. నిత్యశబ్దమునే స్ఫోట మందురు. అదియే బ్రహ్మ..తత్సాక్షాత్కారమునకే యోగము నభ్యసింప వలెను. కనుకనే పతంజలి "ఉపలబ్ధౌ యత్నః క్రియతాం" అనెను. శబ్దమున కభివ్యక్త్యనభివ్యక్తులే కాని పుట్టుట నశించుట యనునవి లేవు. పాణిని వ్యవహరించినశబ్దములను బట్టి కాలమును నిర్ణయించుట దుస్సాధ్యము.

పాణిని శంకరునిఁ గూర్చి తప మాచరించినటులఁ గూడఁ బతంజలి యన లేదు. సూత్రరచన నీవిధముగా వర్ణించెను. "ప్రమాణభూతుఁ డగుపాణినిమహర్షి దర్భపవిత్రపాణి యై శుచి యగు ప్రదేశము నందుఁ దూర్పుముఖముగాఁ గూర్చుండి లక్ష్యముల నన్నిటిని దృష్టియందుంచుకొని సూత్రములను రచియించెను. వైయాకరణులు వాచ్యవాచక

ములు, అభేదసంబంధ మంగీకరించుటచే బ్రతిశబ్దమునకున్ను బ్రహ్మపర్యంత బోధకత్వశక్తి యుండుటచే సర్వశబ్దములు బ్రహ్మయే యగును.

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ.

శ్రీమాన్ పండిత
నంబాకం రంగనాథాచార్యులు గారు.

వీరు శ్రీ వనపర్తిసంస్థానాఽస్థానవిద్వాంసులు. వీరి వంశము పండిత వంశము. వీరు విఖ్యాత న్యాయవేదాంతవిద్వద్వరేణ్యు లగు శ్రీమాన్ నంబాకం రాఘవాచార్యులవారి పుత్రులు. శ్రీ రంగనాథాచార్యులు గారు బాల్యమునందుఁ పితృపాదులకడనే విద్య నభ్యసించి పిదప కాశీ నవద్వీపము మున్నగు ప్రదేశములలో న్యాయశాస్త్రాధ్యయనము చేసినారు. వీరి వయస్సు రమారమి ౫౦ సంవత్సరములు. వీరు శ్రీ వనపర్తి పండితసభలో నొనర్చిన తర్కశాస్త్రోపన్యాససార మే యీ వ్యాసము.

ఓమ్.

తర్కశాస్త్రము.

న్యాయ దర్శన మనఁగా న్యాయశాస్త్రము. దర్శనశబ్దమునకు "దృశ్యతే అనేన" అనువ్యుత్పత్తిచేఁ "దెలియఁ జేయునది"యని యర్థము. న్యాయలక్షణస్వరూపప్రామాణ్యాదులను దెలుపుగ్రంథ మని ముఖ్యతాత్పర్యము.

ప్రమాణములు నాల్గింటిలో రెండవ దైన యనుమానము రెండు విధములు. (౧)స్వార్థానుమానము (౨)పరార్థానుమానము. తనకుఁ దాను హేతువుచేత నొక యర్థము నూహించుకొనుట మొదటిది. తా నూహించిన పద్ధతి నితరులకు బోధించి యితరులకును నూహ(అనుమితి)ను గలిగించుట రెండవది. తనకుఁ దా నూహించుకొనుటకు నెట్టివాక్యములతో నవసరముండదు. ఇతరులకు బోధించుటకు వాక్యములతో నావశ్యకత యుండును. అట్టి వాక్యములకే "అవయవము"లని పేరు. తత్సముదాయమునకు "న్యాయ"మని పేరు. ఆ యవయవములయందు,

(౧) "పర్వతో వహ్నిమాన్" అనునది ప్రతిజ్ఞ;

(౨) "ధూమవత్త్వాత్"అని హేతువు;

(౩) "యో యో ధూమవాన్ స వహ్నిమాన్ యథా మహానసః" అనునది యుదాహరణము.

(౪) "తథా చాయం" (వహ్నివ్యాప్యధూమవానయం) అనునది ఉపనయవాక్యము.

(౫) "తస్మాత్తథా" అనుప్రతిజ్ఞావాక్యతుల్యవాక్యము నిగమనము.

ఇట్టి న్యాయస్వరూపలక్షణాదులను దెలుపుశాస్త్రమునకు 'న్యాయశాస్త్ర'మనినామము. దీనికిఁ 'దర్కశాస్త్రమని' నామాంతరము గలదు. కాని యీరెండును బర్యాయములు మాత్రము గావు. 'తర్క' మనునది స్వార్థానుమానపరార్థానుమానరూపోభయవిధానుమానములకు నంగముగా నుండును. అట్టి తర్కస్వరూపలక్షణాదులు గూడ నీశాస్త్రము నందు విచారింపఁ బడును. కనుక నీశాస్త్రమునకుఁ 'దర్క'మని యన్వర్థ నామ మేర్పడినది. 'తర్క' మనఁగా "వ్యాప్యారోపేణ వ్యాపకారోపము" అనులక్షణలక్షిత మైన అయథార్థజ్ఞానవిశేషము. కార్యకారణభావలాఘవాదిరూపము.

ఇఁకఁ బ్రమాణశబ్దమునకు "ప్రమితికరణము" అని యర్థము. 'ప్రమితి' యనఁగా యథార్థజ్ఞానము. అది ౧ ప్రత్యక్ష ప్రమితి ౨ అనుమతి ప్రమితి 3 ఉపమితి ౪ శాబ్దబోధ యని నాల్గు విధములు. ఇంద్రియములచే నున్నది యున్నట్టుగ దెలిసికొనుఁట మొదటిది, ఇది యింద్రియములందుఁ బిత్తాదిదోషములు గాని, విషయములందు దూరత్వాదిదోషములు గాని, ప్రమాతృదోషములు గాని, లేనియెడల గలుగును. అట్టిదోషము లున్నచో భ్రమరూప ప్రత్యక్షము గల్గును. అనుమతి యనఁగా వ్యాప్తిజ్ఞానకారణ మైనయథార్థజ్ఞానము. దీనికిఁ 'బరామర్శ' యనువ్యాపారము గలదు. ఉదాహరణము ఏమనగా-ఒకఁ డరణ్యమునకుఁ బోవుచుండి యొకానొకపర్వతమందుఁ బొగను జూచును. తర్వాత నిప్పులేని దీపొగయుండదు గనుక నిక్కడ నగ్ని గూడ నున్న దని నిశ్చయించు కొనును. ఈ నిశ్చయమునకే 'అనుమతి' యని పేరు. చూచు వానికిఁ బర్వతమందు ధూమమునందుఁ జక్షుస్సంయోగము గలదు గాని యగ్నియం దది లేదు గనుక "పర్వతో వహ్నిమాన్" అనుజ్ఞానము. ప్రత్యక్ష

మూలక మగుజ్ఞానమే కాని ప్రత్యక్షము మాత్రము గాదు.కనుక నిది 'యనుమతి' యనుజ్ఞానము. ఈజ్ఞానము ప్రత్యక్షముకంటె వేఱుగా నంగీకరింపఁ బడినది.

ఇఁక 'శబ్ద'మనుప్రమాణ మేమనఁగా నితరుఁ డుచ్చరించినశబ్దమును విని"పదపదార్థసంబంధ"మనుశక్తిజ్ఞానజన్య మైనశాబ్దబోధకుఁ గారణ మైనశబ్దము.ఈ శబ్దమునందు శక్తి భ్రమాదులు దోషములు. ఇట్టి దోషములచే భ్రమాత్మక శాబ్దబోధ గల్గును. అది'ప్రమ'గాదు.ఇట్టి భ్రమకుఁ గారణ మైనశబ్దము ప్రమాణశబ్దము గాదు. ఇట్టి ప్రమాణములలో దేనిచే నే యర్థము దెలిసికొనఁ బడునో యా యర్థము ప్రమేయ మనఁ బడును.ఈ "ప్రమేయత్వ"మనుధర్మము"కేవలాన్వయి"యని నియమము.అనఁగాఁ బ్రమాణసిద్ధము గానివస్తువు నంగీకరించుటకు వీలు లేదు గనుక సకలవస్తువులుఁ బ్రమేయములే కనుక నప్రమేయమైనవస్తు వప్రసిద్ధమని తాత్పర్యము.

ఈతర్కవిద్యకు

"ఆన్వీక్షకీ దండనీతి స్తర్కవిద్యాఽర్థశాస్త్రయోః"

అనునమరసింహోక్తిచే'అన్వీక్షకి'యనునామాంతరము గూడఁ గనఁ బడు చున్నది. అమరసింహుఁడు తర్కవిద్యాఽర్థశాస్త్రముల నొక చోటనే సంకలితముగ నుదహరించుటచేత నీశాస్త్రము.

"ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా"
య స్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః"

అనువచనముచే 'ధర్మ'మను ప్రథమపురుషార్థనిర్ణయమునకు హేతువే కాక'అర్థ'మనులోకసిద్ధద్వితీయపురుషార్థమునకున్ను సాధన మ

గును. ఆదేవిధముగ "కామమోక్ష"ము లనుతృతీయ చతుర్థ పురుషార్థము లకుఁ గూడ నిర్ణాయక మని ధీమంతులు దెలిసి కొందురు. కనుక నేదే నొక శాస్త్రమందు నొక యర్థమును జక్కఁగా నిర్ణయింపఁ గోరువిద్వాంసుఁడీయాన్వీక్షికిని దప్పక యధ్యయనము చేయ వలయును. ఇట్టి శాస్త్రమును బ్రకాశింపఁ జేయఁ దలఁచినగౌతమముని:—

"ప్రమాణ ప్రమేయ సంశయ ప్రయోజన దృష్టాంత సిద్ధాం
తావయవ తర్కనిర్ణయ వాద జల్ప వితండా హేత్వాభాస
చ్ఛల జాతి నిగ్రహస్థానానాం తత్త్వజ్ఞానా న్నిశ్శ్రేయసాధిగమః"

అని ప్రథమసూత్రముచే నీ న్యాయశాస్త్రమునందు నిరూపణీయపదార్థస్వరూపము నుద్దేశించెను. ఈసూత్రమునందు నుద్దేశింపఁ బడిన పదార్థములు ప్రత్యేకించి యితరశాస్త్రములలో నిరూపణీయ మైనప్రమేయములకు సంబంధించక కేవలము లోకములోని సకలశాస్త్రములయందు సామాన్యముగ వాడుకొనఁ బడుపదార్థములుగనే యుండుట గమనించఁ దగినది. కాని యొక్క ప్రమేయ మనుపదార్థము,

"ఆత్మ శరీ రేంద్రి యార్థ బుద్ధి మనః ప్రవృత్తి దోష
ప్రేత్యభావ ఫల దుఃఖాపవర్గా స్తు ప్రమేయం"

అనుసూత్రమందుఁ గేవలము మోక్షార్థి యైనవాఁడు దెలిసికొనఁ దగినపదార్థములను బన్నెండిటిని బ్రమాణములచే నవశ్యజ్ఞాతవ్యము లని ప్రమేయశబ్దముచేఁ జెప్పి విభజించినాఁడు. ఈ పదార్థజ్ఞానముచే నాస్తిక్యమును వదలి జితేంద్రియుఁ డై దేహాఽఽత్మభ్రమను విడిచి శరీర తదనుబంధులయందు వైరాగ్యము గలిగి ప్రకృతివియుక్తస్వాత్మానుసంధానాఽఽత్మకజ్ఞానయోగపూర్వకముగాఁ గైవల్యము సిద్ధించు నను నభిప్రాయముచే నీ

ద్వాదశవిధప్రమేయములు చెప్పి యాప్రమేయనిర్ణయము ప్రమాణములచేఁ గలుగు నని, సంశయము గలుగనిది విచారము చేయ రా దని సంశయనిరూపణమూ,

"ప్రయోజన మనుద్దిశ్య న మందోఽపి ప్రవర్తతే"

యనునట్లు ప్రమాణముచేఁ బ్రయోజననిరూపణము,ఒక హేతువొక యర్థమును సాధించునపుడు దృష్టాంతమును జూపుట యవశ్య మని దృష్టాంతనిరూపణము, ప్రమాణములచేఁ దన్మూలకవాదములచే సిద్ధ మైన యర్థమును సిద్ధాంతనిరూణముచేఁ జెప్పుచు వాదోపయోగి పరార్థానుమానాంగ పంచావయవములను, దదంగ మైనతర్కస్వరూపమును,బిదప నిర్ణయస్వరూపమును,దత్త్వబుభుత్సు కథారూపవాదము లేక తత్త్వజ్ఞానదార్ఢ్యము గలుగ దని వాదలక్షణము,దుస్సిద్ధాంతఖండనార్థము జల్ప వితండా స్వరూపమును. సద్ధేత్వసద్ధేతులక్షణజ్ఞానము లేక తత్త్వనిర్ణయము సాధ్యము గా దని హేత్వాభాసనిరూపణము,పరవాదిప్రయుక్తానేకభ్రమజనక వాక్యజ్ఞానము వినా పరవాదివిజయము దుస్సాధ్యము గనుక ఛల జాతి నిగ్రహస్థానములను,ఈన్యాయశాస్త్రమునందు నుద్దేశించి లక్షణాదులచేఁ దంత్రకర్త విపులముగా నిరూపించి యున్నాడు.

ఇందువలననేయీశాస్త్రమును సామాన్యశాస్త్ర మని ప్రాజ్ఞులు వ్యవహారింతురు. అటులనే ప్రకృతి ప్రత్యయవిభాగ తదర్థబోధక మైనవ్యాకరణమునున్ను జేర్చి

"కాణాదం పాణినీయం చ సర్వశాస్త్రోపకారకం"

అని సర్వులచే నంగీకరింపఁ బడినది. కాణాదశబ్దముచేఁ దర్కశాస్త్రమే వక్తృతాత్పర్యవిషయము. గౌతమతంత్రవ్యతిరిక్త మైనకాణాద

తంత్రము వేఱుగా నుండఁగాఁ గాణాదశబ్దమీ గౌతమన్యాయతంత్రమున కెటుల బోధక మని విచారించఁగాఁ బ్రాయశః గౌతమతంత్రాంగీకృత అవయవ అతిరిక్త అవయవివాద జీవవిభుత్వవాదాఽదులను గణాదుఁడు నంగీకరించుటచే గౌతమతంత్రవ్యాఖ్యాత లీయుభయతంత్రములకు సాంకర్య మును గలుగఁ జేసిరి. అందుమూలముగా నాధునికనైయాయికులకుఁ గాణాద న్యాయమతములు రెండు నొకటియే యని యీ యభేదవ్యవహారము గలిగిన దని చెప్పఁ దగియున్నది,

పూర్వోత్తరమీమాంసాశాస్త్రములయందుఁ గణాదతంత్రమునకు ఖండనము గనఁ బడునే కాని న్యాయతంత్రమునకు ఖండనము గానరాదు. పూర్వోత్తరమీమాంసాశాస్త్రములు ప్రత్యుత న్యాయరూపములని యే చెప్ప వలెను. "తర్కాప్రతిష్ఠానాదపి" అను వ్యాససూత్రము కేవల తర్కమూలకము లైన కాపిలాదితంత్రములకు నప్రామాణికత్వముఁ జెప్పును. అనఁగా నత్యంతాదృష్టార్థవిషయములో వ్యాప్తిగ్రహమే సంభవించదు గనుకఁ దర్క మత్యంతాదృష్టార్థమును సాధించ దనియుఁ దర్కమునకుఁ బతితర్కము బాధక మనియుఁ దర్కమునకు నవధి లే దనియు దాని తాత్పర్యము. అంతియ కాని సరియైనతర్కము గాని న్యాయము గాని లే దని యర్థము గాదు. అటులైన—

"ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా,
యస్తర్కే ణానుసంధత్తే స ధర్మం వేద నేతరః"
అనుప్రమాణమునకున్ను,

"అంగాని వేదా శ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః,
పురాణం ధర్మ శాస్త్రం చ విద్యా హ్యేతా శ్చతుర్దశ"
అను విద్యాస్థానమునందు న్యాయవిస్తరగణనకున్ను,

"స్మృతిః ప్రత్యక్ష మైతిహ్యా మనుమాన శ్చతుష్టయం,
ఏతై రాదిత్యమండలం సర్వై రేవ విధాస్యతే"

అను శ్రుతివాక్యమునకున్ను సప్రామాణికత్వము సిద్ధించును. అందు కొఱకుఁ బరస్పరము ప్రమాణవాక్యములకు విరోధము పోఁ గొట్టుటకు "సత్తర్కము, అసత్తర్కము," అని విభజించి యసత్తర్క మప్రమాణ మనియు,సత్తర్కము ప్రమాణమనియుఁ జెప్ప వలయును. దీనికి దృష్టాంత ము "కావ్యాలాపాం శ్చ వర్జయేత్" అనువచనమునకు:-

"కావ్యం యశసే ఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే,
సద్యఃపరనిర్వృతయే కాంతాసమ్మితత యోపదేశయుజే"

అను వచనమునకున్ను బరస్పరవిరోధము కనఁ బడినపుడు విధిని షేధములు సత్కా వ్యాసత్కావ్యవిషయము లనువిషయవ్యవస్థచే విరోధ ము పరిహరింపఁ బడినట్లుగానే యని తెలిసికొన వలయును.

బ్ర॥ వే॥ పల్లా రామకృష్ణావధానులు గారు.

వీరు శ్రీ వనపర్తి సంస్థానాస్థాన విద్వాంసులు. వీరు సాంగాధ్యయనము తమతండ్రి గారికడనే చేసినారు. పండితవంశములోని వారు. వీరి వయస్సు దాదాపు ౮౨ సంవత్సరములు. వీరు వనపర్తి పండితసభలోఁ గావించిన వేదోపన్యాససారమే యీ వ్యాసము.

ఓమ్.

వేదము.

"ఇష్టప్రాప్త్యనిష్టపరిహారయో రలౌకిక
ముపాయం యో వేదయతి స వేదః"

అని శ్రీవిద్యారణ్యులు వేదశబ్దార్థమును నిరూపించిరి.

"అనుపలభ్యమానమూలాంతరత్వే సతి,మహాజనపరిగృహీతవాక్యత్వం"

అని శాస్త్రజ్ఞులు వేదలక్షణమును జెప్పుదురు.ఇట్టి వేదములు "వాచా విరూపనిత్యయా" అనుశ్రుతిప్రమాణముచే "మార్పునొందనివి" యని తెలియు చున్నది. మఱియు నాశరహితము లనియు నేర్పడు చున్నది. వేదమునకు'శ్రుతి'యని నామాంతరము.'శ్రుతి'యనఁగా 'వినఁబడునది'యని యర్థము. అనఁగా దీని నెవరును నిర్మించ లే దని భావము.

ఈ వేదము"ఋచాం ప్రాచీ"యను ననువాకములో నాల్గువిధము లని చెప్పఁ బడినది. అమరసింహుఁడు,

"స్త్రియా మృక్సామ యజుషీ ఇతి వేదా స్త్రయ స్త్రయీ"

అని వేదములు మూఁ డనినాఁడు. కర్మబ్రహ్మప్రతిపాదకము లగుటవలన నీ మూఁడింటియొక్క యుపయోగాతిశయమును బట్టియే కాని యథర్వవేదము నాల్గవది కా దనుతాత్పర్యము గాదు. వేదాధికారము గలమూఁడు జాతులవారికిని నుపయోగాతిశయమునను,నందులోను ముఖ్యతమ మగుబ్రాహ్మణజాతి కుపకరింపక కేవలము క్షత్రియులకు మాత్రమే యెక్కువ యుపయోగము గలభాగము లథర్వవేదములో నుండుటఁ బట్టి యధికారిసామాన్యోపయోగయోగ్య మగుభాగమును 'త్రయీ' అన్నారు.

వేదములు, పూర్వభాగము కర్మకాండ యనియు, నుత్తరభాగము బ్రహ్మకాండ యనియు రెండు విధములుగ నున్నవి. జ్యోతిష్టోమాదియాగవిధులనుధర్మములను విశదముగఁ దెల్పుటచేఁ బూర్వభాగమునకుఁ గర్మకాండ యని పేరు. ఏతద్విమర్శక మగుశాస్త్రభాగమునకుఁ 'బూర్వమీమాంస' యని పేరు. బ్రహ్మస్వరూప తత్ప్రాప్త్యుపాయోపాసనాఽదివిధుల నిరూపించునుత్తరభాగమునకు "బ్రహ్మకాండ(ఉపనిషత్తులు)"యని పేరు. తద్విమర్శక మగుశాస్త్రమునకు "ఉత్తరమీమాంస(వేదాంతము)"అని పేరు.

పూర్వకాలమునం దసురులు వేదముల నపహరించి సముద్రమున మున్గినపుడు విష్ణువు జలప్రవేశయోగ్య మగుమత్స్యరూపమును ధరించి యసురులఁ దునిమి వేదముల నుద్ధరించి యున్న వున్నట్లుగనే శిష్యుల కుపదేశించెనే కాని తాను సర్వజ్ఞత్వ సర్వశక్తిమత్త్వాఽదిగుణోపేతుఁ డయ్యుఁ గొంచెమైనఁ గ్రొత్తఁగ రచింప లేదు. అట్టి మహావిష్ణువునకే వేదకర్తృత్వము లేక యుపదేష్టృత్వము మాత్రమే సిద్ధించెను. నిపుణముగ నాలోచించినచో భగవంతుని రచనలో "భగవద్గీత, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు" నివి బ్రహ్మవిద్య యనియు వేదసమానము లనియుఁ గోచరించును. పౌరుషేయ మగుభగవద్గీతను నింతప్రశస్తముగఁ గొనియాడినను వేదమునకును భగవద్గీతకును హస్తిమశకాంతరము గల్గియుండుట నందఱు భావించుచునే యున్నారు. ఈ కారణముచేఁ గూడ నపౌరుషేయ మగువేదము వర్ణనాఽతీత మనుటలో నతిశయోక్తి లేదు. ఇట్లు శాశ్వతములై యవికృతము లగువేదములలోఁ బ్రాపంచికకథ లుండుటవలనఁ గొందఱు వీనిని బౌరుషేయము లన సాహసింతురు. అనేక రోగనిదానచికిత్సాఽఽవేదక మగునాయుర్వేదము చాలప్రాచీన మై యున్నను నొక విచిత్రవ్యాధిపూర్ణుఁ డగుమనుజుఁడు తనరోగమును జక్కఁగా నిరూపించ

గలభాగము నాయుర్వేదమునఁ గని యిది తనయనంతరకాలికమే లేనిచోఁ దనవ్యాధి నెట్లు నిరూపించఁ గల్గు ననున ట్లుండును.

ఇఁక స్వరములు సప్రయోజనములా? కావా? యని నిరూపింతము.

"మంత్రో హీనః స్వరతో వర్ణతో వా మిథ్యాప్రయుక్తో న
తమర్థమాహ,
స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేంద్రశత్రుః స్వరతో
ఽపరాధాత్"

అను వచనముచే మంత్రము స్వరమువలనఁ గాని వర్ణమువలనఁ గాని విహీనమైనచో నర్థదోషము గల్గి యా వాక్కు వజ్రమై పఠించిన వానిని నశింపఁ జేయును. అది యెట్లనగాఁ బూర్వము రాక్షసులు తమ స్వామిని రక్షించుటకై యింద్రసంహారార్థ మొక హోమమును జేసిరి. అందు హావిర్భాగము నిచ్చుమంత్రమునందు "స్వాహేంద్రశత్రుర్వర్ధస్వ" అనువాక్యమును బఠించుచు హావిస్సు నీయ వలయును. అందులో 'ద్ర'కారమునకు ననుదాత్తస్వరము నిచ్చి యుచ్చరించుటకు బదులు విధిప్రేరితులై యసురులు 'ద్ర'కారమునకు నుదాత్తస్వర మిచ్చి పఠించిరి. అందుచే 'నింద్రుఁడు చచ్చును' అనునర్థమునకు బదులు తామే నశించిరి. ఇది స్వరభేదముచేఁ గల్గిన యర్థభేదము. కనుక వేదములో స్వరమునకుఁ బ్రాముఖ్యము గలదు. సామాన్యముగ మనము పలుకుమాటలలోనే స్వరభేదముచే నర్థభేద మగుచుండ వేదములోఁ జెప్ప నవసరము లేదు. "రమ్మ" అనుమాటను స్వరభేదముచే శత్రువును, మిత్రుని, కుమారుని, భార్యను, బిలుచునపుడు ప్రత్యేకార్థము లేర్పడు చున్నవి గదా! వేదములు స్వార్థావేదకములు గదా! అవి యెల్లపుడు వినఁబడుచునే యుండును గనుక శ్రుతు లనఁ బడుఁ

గినవి. ఈ రీతిగ వినఁ బడు వేదములను భగవంతుఁడు తనభక్తుల కుపదేశింపఁ దద్విరుద్ధస్వరయుక్తముగ నెవ్వ రుచ్చరించినను నాజ్ఞాతిలంఘన మగును గాన నట్టి వారిపై భగవంతుఁడు నిగ్రహించు ననుట వింత గాదు. లోకము లోఁ గూడ గురుతిరస్కారమును గురువు సహించఁడు గదా! కనుక స్వతంత్రము లగు వేదములు స్వరములచేతనే ప్రకాశితము లగును. ఇవి ప్రభుసమ్మితములు గావునఁ గాంతాసమ్మితము లగుకాళిదాసాదికావ్యముల వలె రస భావాలంకారాదులచే మనోరంజనము చేసి నీతిని బోధించవు. సుహృత్సమ్మితము లగునితిహాస పురాణాదులవలె దుష్కృతముల కనుభవనీయము లగునరకయాతనల నిరూపించుచుఁ, బుణ్యవంతులకు భోగ్యము లగుస్వర్గాదిలోకములసుఖముల నిరూపించుచు బోధించునవి గావు. ప్రభువులు సేవకులకు నాజ్ఞ నొసంగినట్లు వేదములు ప్రజలకు "సత్యముఁ బలుకుము, ధర్మ మాచరించుము, వేదపఠనము మానకుము, ఉదకములు సర్వదేవతాస్వరూపములు గనుక వానియందు మలమూత్రములను విడువకుము, దిగంబరుఁడ వై స్నాన మాడకుము, మాంసమును భక్షింపకుము, పరకాంతలచెలిమి చేయకుము," అను మొదలగుహితముల నాజ్ఞాపించును. ప్రపంచమున కంతయు • వేద మే యాధారము. ఏల యన నాలుగు దిక్కులును వేదమయములే. "తూర్పు ఋగ్వేదస్వరూపము; దక్షిణము యజుర్వేదరూపము; పడమర యథర్వవేదస్వరూపము; ఉత్తరము సామస్వరూప"మని వేదములోనే చెప్పఁబడినది. మనకుఁ బ్రత్యక్షదైవ మగుసూర్యుఁడు గూడ వేదమయుఁ డనియే చెప్పఁ బడినది. "ఆతడు ఋగ్వేదముచే నుదయించును. యజుర్వేదముచే మధ్యాహ్నకాలమున వెలుఁగు చున్నాఁడు, సామవేదముచే నస్తమించు చున్నాఁ"డని వేదములోనే చెప్పఁ బడినది. మఱియు వేదములను విడిచి యెప్పుడును సూర్యుఁ డుండఁ డని కూడ నచటనే చెప్పఁ బడినది. బ్రాహ్మక్షత్ర వైశ్యజాతులకుఁ

కూడ వేదమే యాధారము. "ఋగ్వేదమువలన వైశ్యజాతి యజుర్వేదమున క్షత్రియులు, సామవేదమునుండి బ్రాహ్మణులు నుద్భవించి" రని శ్రుతి ప్రమాణము గలదు. ఈ వేదములు మననిత్యనైమిత్తికాదికృత్యములకు ముఖ్యములై నవి.

శ్లో॥ "యజ్ఞానాం తపసాం చైవ శుభానాం చైవకర్మణాం,
వేద ఏవ ద్విజాతీనాం నిశ్శ్రేయసకరః పరః,
యో ఽనధీత్య ద్విజో వేదా నన్యత్ర కురుతే రతిం,
స జీవ న్నేవ శూద్రత్వ మాశు గచ్ఛతి సాన్వయః"
యాజ్ఞ॥ స్మృతి.

"సమస్తయజ్ఞతపస్సులకు దేవకార్యములకు నాధారము లై మోక్షదాయకము లగువేదములను జదువక యితరవిద్యలయందు శ్రద్ధ గలబ్రాహ్మణుఁడు జీవించియే శూద్రత్వమును దనవంశముతోఁ బాటు పొందును" అని పై శ్లోకములతాత్పర్యము.

"వేదవిద్యావిహీనస్య విద్యాజాలం నిరర్థకం,
మాంగల్యేన విహీనాయాః కామిన్యాః కనకం యథా"

"వేదవిద్యలేక యితరవిద్య లెన్ని యున్నను మాంగల్యములేక తక్కినకనకభూషణము లన్నియు నలంకరించుకొనినకాంతవలె ద్విజుఁడు ప్రకాశింపఁ"డని యీశ్లోకభావము.

మనము బ్రాహ్మముహూర్తమందు మేల్కొని విష్ణుస్మరణ చేసి యరుణోదయమునకుఁ బూర్వ మఘమర్షణసూక్తమును బఠించుచు స్నానము చేయ వలెను. అఘమర్షణసూక్తార్థ మేమనగా

"మనయొక్క అభక్ష్యాభక్షణదోషమును, పాపులవలనఁ బ్రతిగ్

హించినదోషమును,మనో వాక్కాయకర్మలచే నేదోషము నార్జించితినో దాని నింద్ర వరుణ బృహస్పతు లుపశమింపఁ జేసి నన్ను బవిత్రునిఁ జేతురు గాక;నా కోపము,నా యపవిత్రత,నా యసహనము పోవుఁ గాక; నేను పాపరహితుఁడ నై స్వర్గలోకము నెక్కి బ్రహ్మలోకమునకుఁ బోవుచున్నాను"

అని స్నానముచేయ వలెను. ప్రతిదినము బ్రాహ్మణుఁడు పంచ యజ్ఞములు చేయవలెను.

(౧) దేవయజ్ఞము÷దేవతల కందఱకు హవిర్భాగమును గ్రహించుటకు అగ్ని ముఖముగా నుండును గాన నట్టి యగ్నియం దాజ్య సమిదాదులు వేల్చుట దేవయజ్ఞ మనఁ బడును.

(౨) పితృయజ్ఞము÷అనఁగా బ్రాహ్మణునకు ఋణములు మూఁడు గలవు. ఆ మూఁటి నతఁడు తీర్చవలెను.

అందు÷

(1) ఋషిఋణము÷అది బ్రహ్మచర్యముచేఁ దీర్చ వలెను.

(2) దేవఋణము÷దానిని యజ్ఞములు చేసి దేవతలను దృప్తి పఱచి తీర్చవలెను.

(3) పితృఋణము÷అది సంతతిలాభముచేఁ దీఱును. కనుకఁ బుత్రవంతుఁ డగువాఁడు ఋణవిముక్తుఁ డగు నని శ్రుతిప్రమాణము గలదు. పితృదేవతలకుఁ దిలోదకదానాదులచేఁ బితృఋణము దీఱును.

(3) భూతయజ్ఞము÷ప్రతిదినము దేవతానివేదనానంతరము కాక శునకాదులకు బలి నీయవలెను.అట్లు చేయుట భూతయజ్ఞ మనఁ

బడును.

(౪) మనుష్యయజ్ఞము:- ఇంటికి కేతెంచినవారికి నాదరపూర్వకముగ నన్నమిడుట మనుష్యయజ్ఞ మనఁ బడును.

(౫) బ్రహ్మయజ్ఞము:- ప్రతిదినముఁ గొంత వేదమును బఠించుట బ్రహ్మయజ్ఞ మనఁ బడును.

వేదపఠనమును గూర్చి యిట్లు చెప్పఁ బడినది.

"మొదటఁ బాప మగ్ని నావేశించెను. దానిని మంత్రపూతము లగునాహుతులచే దేవత లగ్నినుండి తొలఁగించిరి. అప్పు డవి యాహుతుల నావేశింపఁగ యజ్ఞముచే నాహుతులనుండి తీసిరి. తోడనే యవి యజ్ఞముల నావేశించెను. అపుడు దక్షిణలచే వానిని యజ్ఞములనుండి తొలగింపఁగ నవి దక్షిణల నావేశించెను. బ్రాహ్మణులచే దక్షిణలనుండి తొలఁగఁ దీసిరి. అపుడు పాపములు బ్రాహ్మణులయం దావేశించెను. వేదములచే బ్రాహ్మణులనుండి పాపములను దీసిరి. అపుడు వేదములను బాపము లావేశించెను. పాఠప్రవచనములచే వేదములందు సంక్రమించినపాపములు తొలఁగి పోయెను'

అని వేదములో నితిహాసము గలదు. కావున వేదపాఠప్రవచనము దక్షిణలు దీసికొని చేసినను బ్రాహ్మణుని బాప మంటదని తాత్పర్యము. సర్వపాపములను నశింపఁ జేయునదియు, దేవతలను గూడఁ బవిత్రులఁ జేయునదియు నగు వేదము నెవఁడు త్యజించు చున్నాఁడో యట్టి బ్రాహ్మణుని వాక్కునఁ బారిశుద్ధ్య ముండదు. స్వర్గలోకము గూడ వానికి లభించదు. తనక్షేమమును దెల్పి హితమును బోధించుమిత్రుని వదలి యితరుల నాశ్రయించువానికిఁ బుణ్యమార్గముఁ దెలియదు గాన మనహితైషి యగు వేదమును విడువఁ గూడ దని శ్రుతిభావము. అగ్నిహోత్రాఽదిశతక్రతు మంత్రము లన్నియు నీ వేదమునందు నున్నవి గనుక నా యా మంత్రములు

పఠించినచో నా యా క్రతువులు చేసినఫలము గలుగును. మఱియు నగ్ని వాయు సూర్యులసాయుజ్యము లభించును. సమస్త దేవతలు వేదములు చదివిన బ్రాహ్మణునియందు వసింతురు. అట్టి బ్రాహ్మణులకుఁ బ్రతిదినము నమస్కరించినయెడల దేవత లందఱు సంతసింతురు. పాపము లన్నియుఁ బాయును. అట్టిబ్రాహ్మణు లెపుడు నమంగళవచనము లాడ రాదు. అలాటి సద్బ్రాహ్మణులశుభాశీషములచే శ్రీవనపర్తిసంస్థానప్రభువంశ మాచంద్ర తారార్కము వర్ధిల్లి సర్వశ్రేయస్సుల నందుఁ గాక.

శ్రీమాన్ పండిత బలుమూరు వేంకటనాథాచార్యులు గారు.

వీరి జన్మస్థానము మహబూబునగరమండలములోని బలుమూరు గ్రామము. వీరు మైసూరు మహారాజాగారి సంస్కృతకళాశాలలో న్యాయ విద్వత్పరీక్షకుఁ జదివిన వారు. ప్రాచీన నవీన న్యాయశాస్త్రముల నభ్యసించిన వారు. శ్రీ వనపర్తి సంస్థాన నివాసులు. వీరి వయస్సు ౮౭ సంవత్సరములు. శ్రీ వనపర్తి పండితసభలో వీ రొనర్చిన న్యాయశాస్త్రోపన్యాస సారమే యీ వ్యాసము.

ఓమ్.

న్యాయశాస్త్రవిమర్శము.

"ధర్మార్థకామమోక్షేషు యస్య సుఖాఽనంత్య మభీప్సుభిః,
అర్థపంచకనిష్కృష్టే న్యాయశాస్త్రం ప్రయుజ్యతే"

ప్రపంచమునఁ జేతనులెల్ల మేర లేనిసుఖమునే యభిలషింతురు. దుఃఖముల నొల్లరు. ఇది స్వాభావికము. కాని దుఃఖము లంతరించి నిశ్శ్రేయసము గలుగునా? అది యెట్టి వారలకుఁ గలుగును? దుఃఖనివృత్తిపూర్వకసుఖప్రాప్త్యుపాయము లెవ్వి? సుఖము నొందుస్వరూపయోగ్యత గలవాఁ డెవఁడు? అనువిచారము లేక కొందఱు దారి గానక విఫలమనోరథు లై యుందురు. కామచార వాద భక్షణములే సుఖ మని భావించువారు కొందఱు. ఆస్తికు లగువారు పై విషయములను గురూపదేశమువలనఁ దెలిసికొని చక్కఁగా నమ్మి—

"ఆత్మా వా ఽరే ద్రష్టవ్య శ్శ్రోతవ్యో నిదిధ్యాసితవ్యః"

అను శ్రుతిప్రకారము విచారపూర్వకముగా గురూపదిష్టవేదచోదితార్థములను నాస్తికులచేఁ బర్యాకులత నొంద కుండున ట్లనేకయుక్తులచే సుప్రతిష్ఠితముఁ జేసికొని (దీనినే మనన మందురు) తద్ద్వారా యనిష్టనివృత్తిపూర్వ కేష్టప్రాప్తిని సంపాదింతురు. గురువు చెప్పినంతమాత్రమున నొప్పఁ దగునా? అప్రత్యక్షవిషయము లగువస్తువులను గురు వూహించియే కదా చెప్పును! మనమే యూహింత మని హేతువాద మొనరింతురు మఱి కొందఱు. గురువు శాస్త్రచక్షు వై యూహించును. అట్టి చక్షుస్సు లేక యితఁ డూహించుఁ గాన నీ రెంటికిని జాల భేదము గలదు. వేదములు,

తదంగములు, శాస్త్రములు, దయ గలవై మనజ్ఞానచక్షుస్సును సంస్కరించును. ఎట్టి వారికిని నెన్నఁడైనను శాశ్వతసుఖ తత్ప్రాప్త్యుపాయములయందు విచారము గలుగక పోదు. జిజ్ఞాసు లందఱకును వేదములు శ్రేయఃప్రాప్త్యుపాయములఁ దదుపదేష్టలద్వారా తెలియఁ జేయుటకై వినిపించు చుండును. అందువలననే (శ్రూయతే ఇతి శ్రుతిః) "వినఁ బడుటం బట్టి శ్రుతు" లన్నారు. అయిన ననధికారుల కీ వేదము లుపకరింపవు గాన వేదముల కీపక్షపాతము తగునా యన్న నది పక్షపాతము గాదు. ఎటులన—ఒకఁడు నడువ లేని రోగము గలవాఁ డుండును. వానికిని నభిమత స్థలమునకుఁ బో వలయు ననువాంఛ యుండును. నడువఁ గలవాఁడు తాను గోరినచోటికిఁ బోవఁ గలఁడు. మొదటివాఁడు నడువ లేనందున నాయన సహాయముతో గమ్యస్థానముఁ జేరఁ గలఁడు. కన్నులు గలవాఁడు గ్రంథముఁ జదివి యానందించును. లేనివాఁడు విని సంతోషించును. అట్లే స్మృతుల నూఁతఁగాఁ గొని యావశ్యక వేదార్థమును దెలిసికొని పరమ లాభమును సంపాదించును. గానఁ బక్షపాతలేశము గూడ లేదు.

ఈ వేదము లెట్లు పుట్టెను? ఎవరు రచించిరి? ప్రపంచనిర్మాతయే వేదములను గూడ నిర్మించి యుండ వచ్చును. శాశ్వతసుఖోపాయముల బోధించు వేదనిర్మాతయే మనదుఃఖనివృత్తికిని నిష్టప్రాప్తికిని గారణభూతుఁడు. పరమాత్మ యున్నాఁ డనుటకు నట్టి వేదములు ప్రమాణము లన్నచో, వేదములకు స్వతఃప్రామాణ్యము నొప్పుకొను వేదాంతులమతములో నరిపడిననునాప్తవాక్యమే ప్రమాణము గాన వేదము లాప్తోక్తము లైనచోఁ బ్రమాణములే యనున్యాయమతమున నంతగాఁ బొసఁగదు. ఈశ్వరుఁడు సిద్ధించడే తదుక్తములు గాన వేదములు ప్రమాణము లన వీలు పడదు. అట్టితటి ములే యీశ్వరసిద్ధికిఁ బ్రమాణము లన్నచోఁ బరస్పరాశ్రయదో

షము గల్గును. ఏదైన నొక పురుషార్థమును గోరుమతము లన్నింటిలో నందఱు నీశ్వరు నొప్పుకొనియే యుండ నిస్సందిగ్ధవిషయములో నింత విచార మేల? ఏవిధముగ నొప్పుకొని యున్నా రనఁగా—

"శుద్ధ బుద్ధ స్వభావుఁ" డని వేదాంతులు (ఔపనిషదులు) "ఆదివిద్వాంసుఁడు సిద్ధుఁ"డని కాపిలులు; "క్లేశాదులచేఁ బరామృష్టము గాక నిర్మాణశరీరము నధిష్ఠించి సంప్రదాయప్రద్యోతకుఁడును ననుగ్రాహకుఁడు నైనవాఁ"డని పాతంజలులు; "లోకవిరుద్ధ నర్వాగ్నిధారణాదులచేత వేదవిరుద్ధ దారువనద్విజవధూవిధ్వంసనాదులచే నుపలక్షితుఁ డయ్యు నిర్లిప్తుఁ డై స్వతంత్రుఁ డైనవాఁ"డని మహాపాశుపతులు; "శివుఁ" డని శైవులు; "పురుషోత్తముఁ"డని వైష్ణవులు; పితామహుఁ"డని పౌరాణికులు; "యజ్ఞపురుషుఁ"డని యాజ్ఞికులు; "నిరావరణుఁ"డని దిగంబరులు; "ఉపాస్యత్వేన దేశితుఁ"డని మీమాంసకులు నొప్పుకొని యున్నారు. "యావదుక్తోపపన్నుఁడే యీశ్వరుఁ"డని నైయాయికు లన్నారు. "విశ్వకర్మయే యీశ్వరుఁ" డన్నారు కారువులు.

ఇట్లన్ని మతములవారు నీశ్వరు నొప్పుకొని యుండఁగా విచార మేల? అయినను నైయాయికులమాట 'యేమి?' 'యావదుక్తోపపన్న' మనఁగా నర్థ మేమనఁగా (యావదుక్తేషూపపన్నం యుక్తిమత్ సర్వజ్ఞత్వాదులు) వానిచే సంపన్నుఁడు. యావదుక్తము లనఁగా నందఱిచేఁ జెప్పఁబడినధర్మములు. వానియందుఁ "ప్రామాణిక మగుధర్మ మెవనికిఁ గలదో వాఁడు" అని యర్థము. ఇది నైయాయికసిద్ధాంతము.

"న్యాయశాస్త్ర"మనఁగా ఆన్వీక్షికి. న్యాయ మనఁగాఁ బ్రమాణోపన్యాసములద్వారా యర్థమును జక్కఁగాఁ బరీక్షించుట; ప్రత్యక్షా-

గమాశ్రిత మగు ననుమాన మన్వీక్ష; ఇట్టి యన్వీక్ష గలశాస్త్రము (న్యాయము) ఆన్వీక్షికి యనఁ బడును. ఈవిషయ మమరకారుఁడును జెప్పి యున్నాడు. అభియుక్తులును:-

"ప్రత్యక్షపరికలిత మప్యర్థ మనుమానేన బుభుత్సంతే తర్కరసికాః"

అన్నారు. అనఁగాఁ దార్కికులలో రసికు లైనవారు ప్రత్యక్ష దృష్ట మగు పదార్థమును గూడ ననుమానముచేఁ దెలియఁ గోరుదు రని భావము. శంఖము పచ్చ దని ప్రత్యక్షము గలుగ వచ్చును గాని శంఖము పచ్చని దగునా? కాదు. అయినఁ బచ్చఁగ నె ట్లగుపడినది? అది చక్షుర్గత పిత్తదోషము గాని శంఖము తెల్లనిదే. తద్దోషరహితునకు నది తెల్లఁగనే కనఁ బడు చున్నది. కనుకఁ బ్రత్యక్షిత మగుప్రతిపదార్థమునందును విచార మత్యవసరము. అని తార్కికులు దీని ననుమానప్రిమాణముచేత నిర్ణయింతురు. ఒకఁడు మెఱయుచుండుకప్పచిప్పను జూచి యిది వెండి యనుకొనును. పిదప దానిని దీసికొనఁ బోవును. దీసికొని విసు గొందును. పిదప నది భ్రమజ్ఞాన మని పంచావయవవాక్యములచేత నిర్ణయింపఁ బడినది. ఇట్టి దానినే న్యాయ మందురు. కనుక నీశ్వరవిషయమునందుఁ గూడ విచారము చేసి యనుమానముచే నిర్ధరించినచో నుపపన్న మగు నని తార్కికు లన్నారు. కనుక ననుమానప్రమాణముచే నీశ్వరుని సాధింప వలెను. ఎ ట్లనఁగా

"పృథివ్యాదికములు ఘటాదులవలెఁ
గార్యములు గనుకఁ గర్తృనిర్మితములు"

అని యనుమానాకారము. "కార్యమయిన దంతయుఁ గర్తృనిర్మిత"మని యన్వయవ్యాప్తి. మొదలు పదార్థములతత్త్వముఁ దెలియ వలయును. గానఁ బదార్థవివరణ మావశ్యకము. ప్రమాణాదు లగు

పదార్థములు ౧౬ అని గౌతమసూత్రమునఁ జెప్పఁ బడినది. ఈ పదార్థోపయోగము శాస్త్రమునందు విపులముగఁ జర్చింపఁ బడినది. ఇవి యంతటను వాదిజయమునం దుపయోగపడును.

ప్రాచీన నవీనులవిషయ మెప్పటి దన్నచోఁ గొంచెము విచారింతము–అక్షపాద కణాదులకాలనిర్ణయ మశక్య మన్నారు. న్యాయసూత్రములను గౌతముఁడు, వైశేషికసూత్రములను కణాదుఁడును రచించిరి. ఈ యిరువురును ఉలూకుఁ డనువాఁడును వ్యాసపుత్రు లని పౌరాణికులు చెప్పుదురు. న్యాయసూత్రవ్యాఖ్యాత యగువాత్స్యాయనుఁడు క్రీ॥ శ॥ ౪ వ శతాబ్దివాఁడు. క్రీ॥ శ॥ ౯౮౪ వ సంవత్సరమువాఁ డైన ఉదయనుఁడు "కిరణావళి"యను గ్రంథమును రచించినాడు. అందులో నవీనశైలిని సూచించి యున్నాఁడు. ఈయన "న్యాయకుసుమాంజలి"యను స్వతంత్ర గ్రంథమును రచించి యీశ్వరాస్తిత్వమును జక్కఁగా నిరూపించినాఁడు. క్రీ॥ శ॥ ౯౯౧ వ సంవత్సరములో శ్రీధరుఁడు ప్రశస్తపాదునివైశేషిక సూత్రభాష్యముపై 'న్యాయకందళి' యనువ్యాఖ్య వ్రాసినాఁడు. జయంతుఁ డనువాఁడు 'న్యాయమంజరి,న్యాయకళిక' యనుగ్రంథములను రచించెను. తత్త్వచింతామణికారుఁ డగుగంగేశుఁ డీజయంతునిఁ బ్రాచీననైయాయికుఁ డనినాఁడు భాసర్వజ్ఞునివలె నీతఁడును గాశ్మీరవాసి. క్రీ॥ శ॥ ౧౦౮౮ మొదలు ౧౧౬౯ లోపువాఁ డగు దేవసూరి యీతనిపేరు నుదహరించినాఁడు. ఉదయనశివాదిత్యులతర్వాత ౨ శతాబ్దులలో గంగేశోపాధ్యాయుఁడు ప్రసిద్ధి కెక్కినాఁడు. ఇతని "తత్త్వచింతామణి"యనుగ్రంథము న్యాయము యొక్క చివరిమాప మన వచ్చును. ఈశ్వరానుమానవిచారము ఉదయనుని పరిణామ మై యున్నది.జయదేవుని "ప్రత్యక్షాలోక"మనుగ్రంథము క్రీ॥శ॥ ౧౨౫౮ సంవత్సరములో వ్రాయఁ బడినది. అందులో 'లక్ష్మణసేనశకము'

౧౧౭౮ వ సంవత్సరము అని వ్రాయఁ బడినది. దానిని బట్టి క్రీస్తుశతాబ్దిని నిర్ణయింప వచ్చును. ఇతఁడు ప్రసన్నరాఘవకర్త. ఇతనికాలము క్రీ॥ శ॥ ౧౨౦౦. జయదేవుఁడు తనపినతండ్రి హరిమిశ్రునియొద్ద విద్య నేర్చినాఁడు. కనుక గంగేశుఁడు క్రీ॥ ౧౧౫౦ నుండి ౧౨౦౦ వఱకు నుండ వచ్చును. ఇతఁడు తనగ్రంథములో స్వతంత్రవాదశైలి నారంభించినాఁడు, భాసర్వ జ్ఞుఁడు దక్క మఱి యెవ్వరు నట్టి శైలి ననుసరింప లేదు. ఈ గంగేశుని గ్రంథము మిగుల నుత్తమోత్తమ మగుటచేతఁ దర్వాతివారు సూత్రస్థాన ములచేయి విడిచి తత్త్వచింతామణిలో విమర్శించినవిషయములనే చర్చింప సాగిరి. ఇతని కుమారుఁడు వర్ధమానుఁడు గొన్ని వ్యాఖ్యానగ్రంథములను గొన్ని స్వతంత్రగ్రంథములను రచించెను. జయదేవుఁడు "తత్త్వచింతా మణ్యాలోక"మను వ్యాఖ్య రచించెను. ఇతని శిష్యుఁడు రుచిదత్తుఁడు వర్ధ మానుని 'కుసుమాంజలిప్రకాశ'మను వ్యాఖ్యకు 'మకరంద'మను టీక వ్రాసినాఁడు, గంగేశోపాధ్యాయుని తత్త్వచింతామణికి 'రఘునాథశిరోమణి' యనునాతఁడు "దీధితి"యనుసంక్షిప్తవ్యాఖ్య వ్రాసెను. ఇది ౨ అధ్యా యములకు మాత్ర మున్నది. తక్కిన రెం డధ్యాయముల కీ దీధితి కాన రాదు. ఇతని శిష్యుఁడు మథురానాథుఁడు దీధితికిని తత్త్వచింతామణికిని వ్యాఖ్యలు రచించినాఁడు. ఇతఁడు రఘుదేవునకు గురు వనుప్రసిద్ధి కలదు. ఈ రఘుదేవుఁడు గదాధరభట్టాచార్యులగురు వగుహరిరామతర్కా లంకారుని సమకాలికుఁడు. దీధితివ్యాఖ్యాత జగదీశుఁడును, మథురా నాథుఁడును సమకాలికులు. వీరి కాలము క్రీ॥ శ॥ ౧౬ వ శతాబ్ది. వారి తర్వాతివాఁడు గదాధరుఁడు. ఇతఁడు దీధితికి వ్యాఖ్య వ్రాసినాఁడు. అది చాల శ్లాఘ్యముగ నున్నది. ఇతఁడు పూర్వవ్యాఖ్యాతలను ఖండించి స్వ యముగఁ బరిష్కరించినాఁడు. ఇతఁడు పరిష్కరించునపుడు కోడపత్రశైలి ననుసరించును. ఇది గాక "వ్యుత్పత్తివాదము, శక్తివాదము"ననెడుస్వతంత్ర

గ్రంథములను గూడ రచించినాఁడు. ఈతనివిచారములు నిరుపమానములు.

స్మృత్యనుభవాదిపదార్థములతత్త్వజ్ఞానము నిశ్శ్రేయసకారణము. తత్త్వజ్ఞానానంతరము మిథ్యాజ్ఞానము నశించును. దానిచే దోషము నశించును. దానిచేఁ బ్రయత్నము, నందువలన దుఃఖకారక మగుజన్మము నశించును. ఇదియే మోక్షము. అనుమానముచే నీశ్వరుని సాధించి యతని జ్ఞానాదులు నిత్యములు నని సాధింతురు. ఇట్టి యాప్తుఁ డగునీశ్వరుఁడు చెప్పినందున వేదము ప్రమాణము. కనుక నది పౌరుషేయ మని నైయాయికులు చెప్పుదురు. ఇట్టి యీశ్వరుఁడు ఆత్మస్వరూపుఁడు. ఈవిధముగా నర్థపంచకము నిష్పన్న మైనది. "ఆత్మా వా అరే ద్రష్టవ్యః" ఇత్యాది శ్రుత్యుక్తసాక్షాత్కారమును గుఱించి ధ్యాన ధ్యానాంగములను యుక్తులచే విమర్శించి మననశ్రవణములను విధించినది శ్రుతి. ఇట్లు చేసిన నాత్మ సాక్షాత్కరించును. తర్వాత—

"భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యంతే సర్వసంశయాః,
క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే"

అని శ్రుతిప్రమాణము. ఇట్లు దుఃఖాత్యంతికనివృత్తి యగును. ఇది న్యాయశాస్త్రమర్యాద. వీరులు యుద్ధములో బాణప్రయోగము చేసి గెలిచినట్లు తర్కశాస్త్రజ్ఞులు వాగ్యుద్ధములో యుక్తిప్రయోగము చేసి గెలుతురు. కనుకనే "వాణీ తర్కరసోజ్జ్వలా" యనునార్యోక్తి ప్రసిద్ధ మైనది. శబ్దమునకన్న నర్థమే ప్రధానము. పశబ్దప్రయోగము లేక యింగితాదులవలననే కార్యమును సాధించుట మన మెఱుంగుదుము. కనుక శబ్దశాస్త్రముకన్న నర్థశాస్త్రమే ప్రధాన మైనది.

పండిత శతావధాని ఆయుర్వేదాచార్య
శ్రీమాన్ వేదాల తిరువల
వేంకట రామానుజ స్వామి గారు.

వీరి స్వగ్రామము మహబూబునగర మండలములోని 'గూరు కుంట' అగ్రహారము. జన్మస్థలము గుల్బర్గా జిల్లాలోని 'నిడుగుందె' సంస్థానము. శోభకృతు సంవత్సర జ్యేష్ఠ పూర్ణిమకు సరి యగు (3-జూన్-1901) నాఁడు వీరి జన్మదినము. వీరు బాల్యమునందు గుంటూరు మండలములోని 'శ్రీరంగపురము' అగ్రహారములో సంస్కృతసాహిత్యము శ్రీమాన్ గుదిమిళ్ల తిరుమల లక్ష్మీ నరసింహాచార్యుల వారి యొద్ద నభ్యసించిరి. ఆతరువాత నెల్లూరులోను చెన్నపురిలోను నుండి బ్ర॥ వే॥ వేదం వెంకట రాయ శాస్త్రులు గారి యంతేవాసి యై రమారమి ౬ సంవత్సరములు ఉన్నతవిద్య, కవిత్వము నభ్యసించిరి. పిదప తెనాలిలో బ్ర॥ వే॥ కాశీనాథుని రామలింగశాస్త్రులు గారి యొద్ద నాయుర్వేదము చదివిరి. పిదప దర్భాంగా సంస్థానములో సుప్రసిద్ధాయుర్వేద పండితులును, "ఆయుర్వేద భట్టాచార్య" బిరుదాంచితులును నగు వామన (త్రివిక్రమ) భట్టు గారి కడ ౪ సంవత్సరములు నివసించి యాయుర్వేదమునందుఁ బరిపూర్ణ పాండిత్యమును సంపాదించిరి.

హైదరాబాద నగరములో "దక్కన్ ఆయుర్వేద వైద్య మండలి" యను నొక సంస్థను స్థాపించి తద్ద్వారా "ఆయుర్వేద సదరు దవాఖాన" యను నొక వైద్య శాలయు "ఆయుర్వేద మహావిద్యాలయము" అను నొక విద్యాశాలయు శ్రీ హకీం జనార్దనముగారు మున్నగు నేనుగురు వైద్యులతో నెలకొల్పి వాని యభివృద్ధులు సలుపుచు వైద్యశా

లలోఁ జికిత్సకులుగను, విద్యాశాలలో నుపాధ్యాయులుగను 1930 నుండి 1937 వఱకు నుండి యా సంస్థలను జయప్రదముగా నిర్వహించినారు. పై రెండు సంస్థలను బ్రిభుత్వపరము చేయ వలసి వచ్చినపుడు వానితోఁ బని చేయుట కిష్టపడక శ్రీ రామానుజస్వామి గారు వాని సంబంధమును వదలుకొని హైదరాబాద నగరములోనే "ఆంధ్ర ఆయుర్వేద కళాశాల"యను నొక విద్యాలయమును, "ఆంధ్ర ఆయుర్వేదాశ్రమము" అను నొక వైద్య శాలను స్థాపించిరి. "ఆయుర్వేద కళ" యను నొక మాస పత్రికకు సంపాదకులై 3 సంవత్సరము లాపత్రికను నడిపిరి.

బెజవాడలో ౧౦ వ ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు విద్యాపీఠములకు, మఱియు ౨౦ వ ఆంధ్ర వైద్య సమ్మేళనమునకు వక్ష్యతను వహించిరి. 1944 సంవత్సర ప్రాంతములో రాయల సీమలోఁ గలిగిన కలరా, కలరాలకు (విషూచీలు) వీరు చికిత్స నుచితముగాఁ జేసిరి. హైదరాబాదలోని, "వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ" నభివృద్ధికిఁ దెచ్చి, యందు వీరు రసాయనాచార్య, ప్రధానచికిత్సక" పదవుల నధిష్ఠించి యుండిరి. గుంతకల్లు, తిమ్మనచెర్లలో "ఆయుర్వేద నగరము" అను పేర రాయలసీమ ఆయుర్వేద విద్యాలయమును బ్రారంభించిరి.

ఇపుడు హైదరాబాద నగరములో శ్రీ బూర్గుల వెంకటేశ్వరరావు బి. ఎస్సి. గారు, శ్రీ దొంతి వెంకట గోపాల రెడ్డి దేశముఖుగారు మున్నగు వారితోఁ గలిసి "ఆయుర్వేద కళామందిరము" అను పేరితో నొక లిమిటెడ్ కంపెనీని స్థాపించిరి. "ప్రసవతంత్ర, కుమారతంత్రము" లను నాయుర్వేద గ్రంథములను వీరు రచించిరి. అవి ముద్రితములు. శ్రీ రామానుజస్వామి గారు, సర్వదా తమ జీవితము నాయుర్వేద కళాభివృద్ధికై వెచ్చించుచుఁ బాటుపడు చుందురు. ఆయుర్వేద కళోపాసనలో నారితేరిన యాంధ్రులు.

శ్రీమాన్ వేదాల తిరుమల రంగాచార్యులు శ్రీమతి ఆళ్వారమ్మ గార్లు వీరి తలి దండ్రులు. ఆ పుణ్యదంపతులకు వీరు ద్వితీయ పుత్రులు. వీరి కుటుంబము స్వయమాచార్య కుటుంబము. శ్రీ రామానుజస్వామి గారికి చెన్నపురి, నైజాం, బొంబాయి రాజ్యములలో 16000 గ్రామములలో శిష్యులు గలరు. ఈ గ్రామములలో వీరు "మంగళగిరి అధ్యయనం తిరుమల పీఠము" అను పేరుతో శిష్య సంచారము చేసినారు.

శ్రీ రామానుజస్వామి గారు సంస్కృతాంధ్రసాహిత్యములలో గొప్ప పాండిత్యముగలవారై 'పండితకవి'యను ప్రసిద్ధిఁ గాంచి "గద్వాల, విజయనగరము, పిఠాపురము, తుని" మున్నగు సంస్థానములలోను, చెన్నపట్టణము నెల్లూరు మున్నగు నగరములలోను శతావధానాష్టావధానములు జయప్రదముగా నిర్వహించి 'శతావధాని'యను బిరుదముఁ బడసినారు. ఆయుర్వేదమునం దాచార్యులై "ఆయుర్వేదాచార్య" అను బిరుదును సంపాదించినారు. మఱియు "భీష్మప్రతిజ్ఞ, స్యమంతకకథ" యను నైదాశ్వాసములపద్యకావ్యములు రెండు రచించినారు. అవి యిపు డముద్రితములు.

ఇట్టి పండితోత్తములు శ్రీ వనపర్తి ప్రభువుల యాహ్వానముపై విచ్చేసి పండితసభలో నాయుర్వేద పరీక్షకులుగ నుండుట కంగీకరించి సభను జయప్రదమొనరించిరి. శ్రీ రామానుజస్వామి గారు వనపర్తి పండిత సభలో నాయుర్వేదోపయోగముపై విపులముగ గంభీరోపన్యాసము గావించి సభ్యుల నలరించిరి. ఆ యుపన్యాససారమే యీ వ్యాసము.

ఓమ్

ఆయుర్వేద పరిశోధనలు

"భ్రాంతా వేదాంతినః! కిం పఠథ?

శరధియా ఉద్యాపి చాద్వైతవిద్యాం;

పృథ్వీతత్త్వే లుఠంతో విమృశథ?

సతతం కర్కశా స్తార్కికాః! కిం;

వేదై ర్నానాఽగమైః కిం గ్లపయథ?

హృదయం శ్రోత్రియా! శ్రౌతసూత్రైః;

వైద్యం సర్వానవద్యం విదధత

శరణం ప్రాణిసంజీవనాయ.

వే. తి. వేం. రా.

అవతరణిక

సై షాఽఽనన్దస్య మీమాగ్ంసా భవతి
యువా స్యాత్సాధు యువాఽధ్యాయకః
ఆశిష్ఠో ద్రఢిష్ఠో బలిష్ఠః
త స్యేయం పృథివీ సర్వా విత్తస్య పూర్ణా స్యాత్
స ఏకో మానుష ఆనన్దః————తై.ఉ.

ఆనందముయొక్క మీమాంస యిట్లు చేయఁబడుచున్నది. నవనవోన్మేషతయు, మంచియౌవనము, ఇతరులకనుసరణీయ మగు బుద్ధివైభవము, ఆరోగ్యము, దృఢమైనశరీరము, ఒడుదుడుకులు లేకబలమైన మనస్స్థైర్యము గలవానికి నీభూమి యంతయు ద్రవ్యసమృద్ధమై యున్నది. అది యొక సంపూర్ణ మగుమనుష్యానందము.

ఇది ప్రకృతితత్త్వ విమర్శకధురంధరు లగుభారతీయులవైజ్ఞానికధర్మసూత్రము. వేదప్రామాణిక మగుబుద్ధివైభవము,తపశ్శక్తియుక్త మగుమేధాసంపదయుఁ గలభారతీయులవిజ్ఞానము సమగ్రము,పుష్టివంతము నై యున్నది.ప్రతివిషయమునందును వారిప్రజ్ఞాబలము మూలతత్త్వమును సాధించునదిగను,యథార్థతత్త్వమును శోధించునదిగను,సర్వలోకసామరస్యముగ బోధించునదిగను నుండును.

జగత్కల్యాణమునకై తా మేకార్యకలాపముల నాచరణయందుఁ దెచ్చినను ప్రాచీను లగుభారతీయులు చక్కఁగఁ బరిశీలించి,చర్చించి, తిరిగి మార్పులు చేయ వలసినయావశ్యకతయే లేకుండునట్లు,మూలసూత్రములను సిద్ధాంతీకరించి బలపఱచి,విస్పష్టముగ నా యా భాగములయం

జనుసరణీయముగ నిర్ణయించి యున్నారు. సర్వలోకసామరస్యము గలభారతీయుల మూగణనయం దిదియే గొప్పదనము.

లోకకల్యాణమునకుఁగా భారతీయు లొనర్చినసమగ్రచర్చావిధానములయందుఁ బ్రకృతితత్త్వపరిశోధనతోఁ గూడినమానవత్వవిశిష్టతాసాధనము మొదటిప్రకరణము. పరమేశ్వరతత్త్వదర్శనముతోఁ గూడినదేవత్వవిశిష్టతాసాధనము రెండవప్రకరణము. వివిధరూపములు బహుసంఖ్యాకములు నగుశక్తిన వన్నియు నీ రెండిటికి నుపాంగములుగా నిరూపింపఁబడి నవిగా నున్నవి.

ప్రకృతితత్త్వపరిశీలనముతోఁ జరాచరాత్మక మగుజంతుసంతతియందు మానవునకుఁ గలస్థానము, యోగ్యత, ఉపయోగము, నిర్వాహము నున్న దున్నట్లుగఁ జర్చించి, మానవునిమహోత్కృష్టత స్థాపింపఁబడినది. కనుపడియుఁ గనుపడక నున్నయట్టిమానవభిన్న మగునితరసృష్టియంతయు మనుష్యోపయోగమునకుఁగాఁ జేయఁబడినట్లును, సర్వసృష్టివైచిత్ర్యమును దేశకాలములతో జతపఱచి, ప్రకృతిరామణీయకత నంతయు మానవుఁడు దన యిష్టానుసార ముపయోగించుకొని సుఖముగను, ఆనందముగను, ననుభవించుటకుఁగా నేర్పఱుపఁ బడినట్లును నిరూపింపఁబడినది.

పరతత్త్వదర్శనమునందుఁ గ్రమప్రాప్తముగ మానవుఁడు దేవత్వము నొంది మనుష్యానందమునుండి బ్రహ్మానందమువఱకుఁగల యానందపరంపరను నిర్వికారముగ ననుభవింపఁ గలమార్గమును, నిర్విఘ్నముగ నద్దానిని సాధింపఁ గలశక్తియు, నీశ్వరతాదాత్మ్య మగు నణిమాద్యష్టసిద్ధిసముదాయక మైనమహానందప్రాప్తియుఁ దెలియఁ జేయఁ బడినది. అవ్యక్త మగుపరమాత్మతత్త్వము మానవత్వమున వ్యక్తమై యున్న దనియు, దృశ్యముగనున్న మానవత్వము అదృశ్య మగు పరమాత్మతత్త్వమే యనియు దేల్చి చెప్పి వేయఁ బడినది.

మహోత్కృష్టకార్యసాధనమునకు మానవత్వము పూర్వపీఠిక మహైశ్వర్యసాధనమునకు దేవత్వ ముత్తరపీఠిక. జననమరణసంకలిత మగుమనుష్యత్వమునుండి జరామరణరహిత మగుదేవత్వప్రాప్తివఱకును మనుష్యుఁడు నిరంతరాయముగ దేహయాత్రను సాధించుటకుఁ గలయర్హతను జెప్పి,మనుష్యజీవితము నమృతప్లావితముగను, మహానందమయముగను దిద్ది, తీర్చి,తమభావిసంతతికి నామహాతత్త్వము ననుగ్రహముగాఁ బ్రసాదించినారు భారతమహర్షులు.

కొడుకుతండ్రియంతవాఁ డగునట్లు,పాలు త్రాగుశిశువు క్రమాభివృద్ధితోఁ బరిపూర్ణయౌవనత్వము నొందునట్లు, పరతత్త్వమునుండి విభాగింపఁబడినమానవుఁడు క్రమవికాసముతోఁ జరంజీవత్త్వముననామయత్త్వము నమృతత్త్వము జీవన్ముక్తుఁడుగ బ్రహ్మపరత్త్వముఁ జెందును. దేవత్వసంపద మనుష్యత్త్వమున ననుభవించుట జీవన్ముక్తత్త్వ మనఁబడును. మనుష్యత్వమున నణిమాద్యష్టసిద్ధులను సాధించి యనుభవించుట దేవత్వ మనఁబడును.

ఇట్లు మనుష్యత్వము దేవత్వసాధనమునకును, దేవత్వము మహానందప్రాప్తికిని,మహానందము బ్రహ్మపదావాసమునకును, బ్రహ్మపదము నిత్యైశ్వర్యయుక్త మగుసత్యజ్ఞానానంద స్వరూపపరమేశ్వరతాదాత్మ్యసిద్ధికిని గారణ మగును.దేవత్వమందలి యమృతత్వమును మనుష్యత్వమందలిసంపూర్ణానందమయత్వమును మేళవించి భూతలమును సకలసౌఖ్యావహ మగుస్వర్గతుల్యముగను, స్వర్గమును సులభగమ్య మగుభూతలముగను చేసికొని శాశ్వతముగ మహానందము ననుభవించుటయే మానవునిపరమపురుషార్థ మని భారతీయధర్మతత్త్వదర్శనసారము. ఈశ్వరసృష్టియందు భారతీయులవైజ్ఞానికదృష్టి యిది.

మానవకళేబర నిర్మాణమునందలి రహస్యమును, మనుష్యతత్త్వ రచనయందలిపరమార్థమును యథార్థముగఁ బరిశీలించి నిర్ణయించినది భారతీయులు తప్ప నితరఖండము లీరహస్యపరిశోధనమున కలవాటు పడి యుండ లేదు. ఈ పరమార్థమే భారతభూమియం దీనాఁ టికి సైతము ప్రత్యక్షరసమన్వయముగ నిరూపింపఁబడి యున్నవిషయము. ఇప్పుడు సైత మా యథార్థమునే సమర్థులు ఆచరణయందుఁ జూపించు చున్నారు. ఏనాఁటి కైనను నీభావములను నిరూపింపఁ గలశక్తులను, వ్యక్తు లను భరతఖండము భద్రపఱచి యుంచఁ గలదు. వంగదేశశాంతిరక్షణ మూలమున సర్వలోకమునకు శాంతిసందేశోపదేశ మొసంగుచున్న గాంధి మహాత్ముని యందుఁ గలపరమార్థము పుంజీభూత మగుభారతీయధర్మ తత్త్వార్థమే.

పవిత్రవంత మగునీదివ్యభావదర్శనముననే భారతజాతి యితర ఖండములకు ధర్మశిక్షణముఁ బరమార్థశిక్షణము నొసంగి, మహోన్నత స్థాన మలంకరించి యున్నది. ఇపు డాప్రయత్నముననే ముం దంజ వేయు చున్నది.

మొద లంట నఱుకఁ బడియు వృక్షములు చిగుర్చు చుండుట యు, క్షీణించియుఁ జంద్రుడు డభివృద్ధి నొందు చుండుటయు నిత్యానుభవము నఁ గనుపడు చున్నసత్యసారాంశములు. వృద్ధి క్షయములు కాలస్వభావములు గాని, జ్ఞానసంపూత మగుభారతీయుల విజ్ఞానవిభవము మాత్రము కాలా తీత మైననిత్యము, నిర్వికార మైనశాశ్వతము. ఆచరించవలసిన ధర్మముల యందు నొకానొకప్పుడు కాలగతి ననుసరించి ఒడుదుడుకులు సంభవించిన సంభవింప వచ్చును గాని, భారతీయులతాత్త్వికదిగ్జ్ఞానాన్యాయసిద్ధాంతదర్శన ములయందు మాత్రము మార్పులు రాఁ జాలవు.

సృష్టియందు మానవునిమహోత్కృష్టత్వ మిట్లు తెలిసికొని నిశ్చయింపఁ బడి సహస్రముఖముల నిరూపింపఁబడినపిమ్మటఁ బ్రకృతిసాధర్మ్య మగుమృత్యువునుండియు, మృత్యుముఖము లగురోగములనుండియు మానవునిఁ గాపాడుటకును,నిత్యవిధులయందు మనుష్యుని రోగరహితునిగా-మృత్యుంజయునిగా – నిత్యానందమయునిగాఁ జేయుటకును నందుబాటగుసాధనసంపదను, ఉపాయోపదేశ మగుపారస్పర్యమును వేదవిహితవైజ్ఞానికముగఁ బరిశీలించి,పరిశోధించి,తత్త్వవిదు లగుమహర్షులచే నేకముఖముగ నాయుస్తత్త్వ ముపదేశింపఁ బడినది.

ఇట్లు భారతీయులవిజ్ఞానరత్న భాండాగార మగువేదవాఙ్మయము నుండి సమకూర్పఁ బడినయీద్వివిధమైశిష్ట్యజ్ఞానసంపుటీకరణమునకే యాయుర్వేద మని వ్యవహారమున నామకరణము చేయఁ బడినది. ప్రకృతివిజ్ఞానప్రభాభాసిత మై, వేదమయ మై యాయుస్సారభూత మగునీ యాయుర్వేదము ప్రధానముగ ఋగ్వేదమునకు నుపవేద మని వ్యాసుఁడు చరణవ్యూహగ్రంథమునఁ దెలియఁ జేసినాఁడు.

"ఋగ్వేదస్య ఆయుర్వేద ఉపవేదః"

—వ్యాసరచితచరణవ్యూహము.

ఆయుర్వేదప్రవక్త లగుమహర్షులు సూత్రము తంత్రసామరస్యముగ స్వస్త్యయన బలి మంగళహోమ నియమ ప్రాయశ్చిత్త ఉపవాస మంత్రశస్త్రక్షారాగ్నిదాహ కర్మాదికము లగుచికిత్సావిశేషములు విశేషముగ నథర్వణవేదమునుండి గ్రహింప వలసి యుండుటచేత వైద్యుఁ డథర్వణవేదమునందు భక్తి గలవాఁ డై యుండ వలయు నని యాదేశించిరి.

చతుర్ణాం ఋ,క్సామ,యజు,రథర్వవేదానాం
ఆత్మనో ఽథర్వవేదే భక్తి రాదేశ్యా—
వేదో హ్యాథర్వణః స్వస్త్యయన,బలి,మంగళ,హోమ,
నియమ,ప్రాయశ్చిత్తోపవాస,మంత్రాదిచికిత్సాం ప్రాహ.
—చ.సూ.అ.౩౦సూ.౨౧.

అవి అథర్వణవేదమునందుఁ గలవివిధవిషయనిర్వచనము చేసి చూపినారు. చికిత్స యనునది యాయుష్యమునకు నుపయుక్తమైనది యగుటచేతను, శరీరరక్షణమునకు నవసరమైనదియగుటచేతను ననంతకాలముగ జీవించి యుండుటయం దభిరుచియు, నందు కనుకూలము లగుద్రవ్యములను సంపాదించుటయందుఁ గావలసినయుపాయోపదేశమున్ను నాయుర్వేదముయొక్క పరమపురుషార్థ మని నిశ్చయింపఁ బడినది. ఈ యర్థము నింత బలముగా నాయుర్వేదావష్టంభ మగు 'నగ్నివేశతంత్ర' మనుచరకసంహిత యందును, నాయుర్వేదసూత్రములందుఁ బ్రారంభసూత్రముగాఁ బ్రతిజ్ఞా వాక్యముగాఁ జెప్పఁ బడినది.

అథాతో దీర్ఘంజీవితీయ మధ్యాయం వ్యాఖ్యాస్యామః
—చ. సూ. అ. ౧. సూ. ౧.

ధర్మ,బ్రహ్మోపదేశానంతరము తదంగభూత మగుశరీరరక్షణమునకై దీర్ఘకాలజీవితచర్యావిధానమును గూర్చి విస్తరించి చెప్పుచున్నాము.

చిరాయురిచ్ఛాప్రవృత్తి రాయుర్వేదార్థపురుషార్థోప
పాదికా——ఆ.సూ.ప్రథమప్రశ్న—సూ ౨.

ఆయుర్వేదముయొక్క పురుషార్థప్రతిపాదనము దీర్ఘకాలజీవితేచ్ఛయందు నుపయోగింపఁబడుచున్నది. అని యీప్రకార మగునిర్ణయముతో నాయుర్వేదమునకు నుపోద్ఘాతము ప్రారంభింపఁ బడినది. ఆయుర్వర్ధనమునకు నుపయుక్తములగు నాచరణక్రియలను ద్రవ్యములను, పునఃపునఃపరిశీలనముతో బోధించుట-తెలియఁ జేయుట - ఈపురుషార్థమునకుఁ బ్రధానార్థ మని యభిప్రాయము.

హితోపచారమూలం జీవితం అతోవిపర్యాసా న్మృత్యుః

——————చ. వి. అ. ౩-సూ. ౪౧.

జీవితముయొక్క యభివృద్ధి యనునది హితోపచారములయందు నాధారపడి యున్నది. అందుకు వ్యతిరేకముగ నడిచినచో మృత్యువు గలుగును.

ఇట్లు [illegible]నంతము లగుప్రమాణవాక్యములతో బండిచక్రము, చిత్రఘటము, రక్తపటము మున్నగుసంఖ్యాకోదాహరణములతో నాయుర్వేదోపదేశమునకుఁ గలయావశ్యకతయుఁదత్పురుషార్థశబ్దమునకుఁ గల ప్రయోజనమున్ను నిరూపింపఁబడినది. ఈ విషయ మింకను బలముగాఁ జూడఁ దలఁచినచోఁ జరకసంహితయందలి విమానస్థానమున మూడవ యధ్యాయము నంతయుఁ జూడ వలయును.

ఆయుర్వేదోద్ధరణమునందు ఋగ్వేదమునుండి యాపన్నివారకములు, ఆయుర్వర్ధకములు నగుచికిత్సాభాగములును, యజుర్వేదమునుండి యరిష్టహారములు ఆరోగ్యవసరములు నగుశాంతిభాగములును, సామవేదమునుండి మనోహరములు అహ్లాదకరములు నగుగానభాగములును, అథర్వణవేదమునుండి యారోగ్యరక్షకములు సౌభాగ్యజనకములు సౌజన్య

తాప్రతిపాదకములు నగువివిధోపయోగక్రియాభాగములున్న ముఖ్యముగ గ్రహింపఁ బడినవి. ఎట్లయినను మనుష్యుని సర్వశక్తివంతునిగను, చిరజీవితునిగను జేసి, శాశ్వతముగ నతనిమహాత్వమును, మహానందమును గాపాడుటయే పరమార్థముగాఁ బెట్టుకొని యాయుర్వేదము పరిశీలింపఁ జేయఁ బడినది.

ఆయుర్వేదముయొక్క గొప్పతన మేదోయొకరీతిగ నతిశయముగ నాశ కల్పించినట్లు వర్ణింపఁ బడి, వస్తోపదేశమువలెఁ జెప్పి విడిచివేయఁ బడ లేదు. ఆయుర్వేదోదితము లగునోషధిప్రభావము లనేకవిధముల విమర్శింపఁ బడి బహుముఖముల విస్తరింపఁ జేయఁ బడినది. విశ్వతోముఖముగ వ్యాప్తి నందింపఁ జేయఁ బడినది. ఇందు జరిగిన విమర్శనాఫలితములే చచ్చినవారు బ్రతుకునట్లు చేయుట, శరీరమునఁ గ్రుచ్చుకొనినట్టియు, విరిగినట్టియు, మహాస్థిధాతుమయము లగుశరశలాకాదులు—బాణములు ఏనుఁగుదంతములతో, ఏదుముండ్లతో, దుప్పి, ఎనుబోతు, కాఱెనుముకొమ్ములతో, నస్థులతో, ఎదురుచేవతోఁ జేయఁ బడుశలాకలు, నిర్బాధితములుగా రాలిపోవునట్లు చేయుట, వికృతి చెందినరూపము—కాలినమచ్చలు, వ్యంగము, సిబిక మొదలగుచర్మవ్యాధులవలన నేర్పడినమచ్చలున్న పోఁగొట్టి సవర్ణముగా సుందరముగాఁ జేయుట. అనుప్రాచీనచారిత్రికవిశేషములు.

దేవాసురయుద్ధములు, వాల్మీకిరామాయణయుద్ధవిశేషములతో రామలక్ష్మణులప్రబోధము, లక్ష్మణమూర్ఛాపస్మృతి, విచ్ఛిన్నావయవము లగుఋక్ష, వానరమృతకళేబరములు పునఃప్రాణములుగా బలయుతములుగా లేచి యుద్ధమునకు సిద్ధ మగుట, అమృతోత్పాదనమునకు నోషధులతో సముద్రమథనము, ఇందుకు బల మగుప్రమాణములు.

ఇందుకు సంబంధించిన వాల్మీకి రామాయణమునందలి కథా విధానము, ప్రామాణికము లగు శ్లోకములున్న దిగ్దర్శనముగా దిగువ నుదహరింపఁ బడు చున్నవి. అందు నోషధులమహాత్మ్యమును బ్రభావమును రామలక్ష్మణులు నాగపాశబద్ధు లైనప్పటినుండియుఁ బ్రారంభ మై లక్ష్మణునిమూర్ఛాప్రబోధముతోఁ బూర్తి యైనది. మాయాయుద్ధమున నింద్రజిత్తుచే నాగపాశబద్ధు లై నిశ్చేష్టితు లై పడి యున్న రామలక్ష్మణులను జూచి వ్యథితహృదయుఁ డగుసుగ్రీవునితో సుషేణుఁ డిట్లు చెప్పెను.

పూర్వము దేవాసురులయందు గొప్పయుద్ధము సంభవించినది. శస్త్రకౌశలము, శరపాటవము గలరాక్షసులు మాటిమాటికి విజృంభించి, దేవతల నాక్రమించి చంపిరి. ఆయుద్ధమునందు నష్టచేష్టితులు, గతప్రాణులు, దుఃఖితులు నై యున్న దేవతలను మృతసంజీవకము లగుమంత్రముల చేతను, ఓషధులచేతను బృహస్పతి చికిత్సఁ జేసి బ్రతికించెను. ఆ యోషధులు ద్రోణపర్వతమునందలి చంద్రనగమునఁ గలవు. వేగరు లగుసంపాతి పనసాదివానరులను బంపి యాయోషధులను శీఘ్రముగాఁ దెప్పింపుము. వానరులను బార్వతియుఁ గూడ నాయోషధుల నెఱుంగుదురు. ప్రభావవంతములు దేవనిర్మితములు నగునా యోషధులు సంజీవకరణి, విశల్యకరణి యనఁ బడును. ఈపరమౌషధు లాయమృతమథనము జరిగినప్రదేశమందున్నవి. ఈ దివ్యౌషధుల నపు డా దేవత లచటఁ బడ వేసిరి. వాయుపుత్రుఁ డగుమన యీ హనుమంతుఁ డచటికిఁ బోఁ గలఁడు.

సుషేణుఁ డీ విషయ మింతవఱకుఁ జెప్పునప్పటికి నాకస్మికముగ గరుత్మంతుఁడు వచ్చుటయు, నాగపాశమోక్షణముతోఁ బాటు రామసోదరులకు మంచి జవసత్త్వములు గలుగుటయు సంభవించినది. తిరిగి యింద్రజిత్తుచే రామలక్ష్మణులు బ్రహ్మాస్త్రనిర్బంధితు లైనపుడు అతు

పదికోట్ల మృగ వానర సైన్యము హత మైనది. పేరు గలసుగ్రీవాది నాయకు లందఱు మూర్ఛితు లై పడి యుండిరి. జాగృతు లగు విభీషణ జాంబవత్ హనూమంతులు మాత్రమే యొకరి నొకరు కలిసి కొనిరి. మహా వృద్ధుఁడు శరార్దితేంద్రియుఁడు నగుజాంబవంతుఁడు హనుమంతుని జూచి, రమ్ము వానర శ్రేష్ఠా! వానరసైన్యమును గాపాడుటకు నీవు తగిన వాఁడవు. నీ పరాక్రమము చూపింప వలసిన సమయ మిది. ఋక్ష, వానరసైన్యమును సంతోషింపఁ జేయుము. విషణ్ణులగు రామలక్ష్మణులను బాధారహితులనుగాఁ జేయుము. మీఁదుమీఁదుగా సముద్రమార్గమున హిమవన్నగమునకు వెళ్లుము. హిమవంతముమీఁదఁ గాంచనచ్ఛవి గలిగి ఋషభ మహోన్నతైనపర్వతము గలదు. అచటికిఁ గైలాసశిఖరము కనఁ బడు చుండును. ఆ రెండుశిఖరములకును గలమధ్యప్రదేశమున సర్వౌషధీయుత మగు నోషధీపర్వతము గలదు. ఆపర్వతశిఖరమునందుఁ దేజోవంతము లై దశదిశలకుఁ దమవెలుఁగును జిమ్ముచున్నట్టి మృతసంజీవని, విశల్యకరణి, సావర్ణ్యకరణి, సంధానకరణి యను నాలుగు నోషధులు గలవు. ఆవాల్గింటిని దెమ్ము. వానిచేత వానరసైన్యము నంతటిని సేదదీర్చుము. అని చెప్పెను. వెంటనే హనుమంతుఁ డచటికి వెళ్లి యాయోషధీపర్వతమునే తెచ్చెను. దానిని వానరసైన్యమధ్యమున దించెను. ఆపరమౌషధులపరిమళ మాఘ్రాణించుట తోడనే రామలక్ష్మణులు నిర్వ్యథులుగా లేచిరి. అట్లే యా యుత్తమౌషధులగంధాఘ్రాణము సోఁకినంతనే వానరసైన్యాధినేతలును, హతు లైన తక్కినవానరవీరు లందఱును క్షణములో నిర్వ్యథు లై నిశాంతమున సుఖసుప్త ప్రబోధితులవలె లేచిరి.

ఇంకొకసారి రావణశక్తిపాతమున లక్ష్మణుఁడు మూర్ఛ నొందెను. దుఃఖితుఁ డగు రాఘవు నాశ్వాసించి సుషేణుఁడు హనుమంతునిఁ దొంద

రపెట్టుచు, నోసౌమ్యా పూర్వము నీకు జాంబవంతుఁడు చెప్పిన యోషధీ పర్వతమునకుఁ బొమ్ము. దానిదక్షిణశృంగమునందుఁ గలవిశల్యకరణి,సవర్ణ కరణి, సంజీవని,సంధానకరణులను, మహాఉత్కృఁ డగులక్ష్మణు నుజ్జీవింపఁ జేయుటకై త్వరగా నిచటికిఁ దెమ్ము. అని చెప్పెను. వెంటనే హనుమంతుం డచటికి వెళ్లెను.ఆయోషధులను గుర్తింప లేకపోయెను. తిరిగి రాకపోకలకు వాలస్య మగు ననుభయముతో నాపర్వతశిఖరమునే తెచ్చి దించెను.కొంచె ముట్లా మార్గాఽయాసమును దీర్చుకొని సుషేణుకడకుఁ బోయి,మహాత్మా! నే నాయోషధులను దెలిసికొన లేక యోషధీపర్వతమునుండి యా శిఖర మునే పెల్లగించి తెచ్చితి ననెను.సుషేణుఁ డతనిని బ్రశంసించి తా నాయో షధిని బెకల్చి తీసికొని చక్కఁగా దంచి, లక్ష్మణునకు నస్యముగ నుప యోగించెను. దానిచే బాధారహితు డై వెంటనే లక్ష్మణుఁడు భూమి నుండి లేచెను.

ఈ విధముగా యుద్ధకాండమునందు మూడు పర్యాయము లీ యోషధు లభివర్ణితములైనవి. అయోధ్యాకాండమునఁ జిత్రకూటాద్రి యందు సైత మోషధులు రాత్రులందుఁ గాంతిమంతము లై వెలుఁగుల వెదఁజిమ్ముచున్నట్లు వర్ణింపఁ బడినది. చిత్రకూటమునందు వసించుచు రాముఁడు సీతతో నిట్లు చెప్పెను.

"నిశి భా న్త్యచలేంద్రస్య హుతాశనశిఖా ఇవ,
ఓషధ్యః స్వప్రభాలక్ష్మ్యా భ్రాజమానా స్సహస్రశః."
——వా. రా. అయోధ్య. స. ౯౪-శ్లో. ౨౧.

వేలకొలఁదియోషధులు తమతమప్రభావసంపదచే నగ్నిజ్వాలల వలెఁ దేజోవంతము లై చిత్రకూటాద్రియందు రాత్రివేళఁ బ్రకాశించు చున్నవి.

"తా నార్తా న్నష్టసంజ్ఞాం శ్చ పరాసూం శ్చ బృహస్పతిః
విద్యాభి ర్మంత్రయుక్తాభి రోషధీభి శ్చికిత్సతి."
——వా.రా.యు.౫౦.౨౯.

"ఋక్ష,వానర వీరాణా మనీకాని ప్రహర్షయ,
విశల్యౌ కురు చాప్యేతౌ సాదితౌ రామలక్ష్మణౌ."
——వా.రా.యు.౭౪.౨౯.

"గత్వా పరమ మధ్వాన ముపర్యుపరి సాగరం,
హిమవన్తం నగశ్రేష్ఠం హనూమన్! గన్తు మర్హసి."-౨౯.
"తతః కాంచన మత్యుచ్చ మృషభం పర్వతోత్తమం,
కైలాసశిఖరం చాపి ద్రక్ష్య స్యరినిషూదన!" — 30.
"తయో శ్శిఖరయో ర్మధ్యే ప్రదీప్త మతులప్రభం,
సర్వౌషధియుతం వీర! ద్రక్ష్య స్యోషధిపర్వతం." —3౧.
"తస్య వానరశార్దూల!చత్రస్రో మూర్ధ్ని సంభవాః,
ద్రక్ష్య స్యోషధయో దీప్తా దీపయన్తో దిశో దశ."—3౨.
"మృతసంజీవనీం చైవ విశల్యకరణీ మపి,
సావర్ణ్యకరణీం చైవ సంధానకరణీం తథా." — 33.

ఈ తాత్పర్య మంతయుఁ బైననే తెలియఁ జేయఁ బడినది. ఇంకను నీ విశేషములు సాకల్యముగ వాల్మీకి రామాయణ యుద్ధకాండమున నలువది నాల్గవ యధ్యాయమున ముప్పది యాఱవ శ్లోకమునుండి నూట రెండవ యధ్యాయమున ముప్పది యెనిమిదవ శ్లోకమువఱకుఁ జూడ వలయును. కేవల మీకథాసరిణిని మాత్రమే చూడ వలయు నన్న సర్గములును, శ్లోకములును నిట్లు గలవు:—

విషయము	—	సర్గాదికము.
౧. దేవాసురయుద్ధవిషయము. ఓషధుల ప్రస్తావము		వా. రా. యు. స. ౫౦. శ్లో ౨౬ నుండి ౩౨ వఱకు.
౨. ఓషధుల వర్ణనము - రామసో దర వానరసైన్యోజ్జీవనము.		వా. రా. యు. స. ౭౪. శ్లో ౨౬—౭౭ వఱకు.
౩. ఓషధుల పునరానయనము. లక్ష్మణ సంజీవనము.		వా. రా. యు. స. ౧౦౨. శ్లో ౨౦—౩౮ వఱకు.

ఇఁక సముద్రమథన కథావిధాన మంతయు శ్రీను ద్భాగవత మందలి యష్టమస్కంధమున నైదవ యధ్యాయమున ... మునుండి పదకొండవ యధ్యాయాంతము వఱకును గల గ్రంథమును ... యును అసలు కథాసరణి యిట్లు గలదు:—

బాహుబలము సునిశిత శస్త్రా స్త్ర సాధనముఁ గలయసురులు తఱుచు దేవతలను బరిభవించి, ప్రాణమానధనముల నపహరించి భీభత్స ము చేయు చుండుటచేత దేవతలు బ్రహ్మాదిగా శ్రీవిష్ణువుశరణు చొచ్చిరి. సర్వదా జవసత్వసంపదలను గోల్పోవుచున్న దేవతలకుఁజావు లేకుండుటకు ముదిమి రాకుండుటకును దృఢబలసత్వసంపన్నముగ శరీరము తఱు గొరుగులు లేకుండ సర్వదా రక్షింపఁబడుటకును నమృత మనునొకసిద్ధౌ షధము చేసి యివ్వ వలయు నని విష్ణువు సంకల్పించెను.

అమృతసాధనకుఁ గావలసినయుపాయమును, ... ని నమృత సేవనమునఁ గలుగు గుణములను దేవతలకు నుపదేశించి విష్ణువు తా నందు కు సహాయముగా నుందు నని యంగీకరించెను.

భగవంతుని యాజ్ఞానుసారము దేవత లసురులను గలుపుకొని తృణ లతా గుల్మాదికముగ సర్వౌషధులను సముద్రమున వైచి ద్రోణ పర్వతము కవ్వముగను, వాసుకి త్రాడుగను నుపయోగించి సముద్రము ను తఱచిరి. అతిభార మగుటచే నద్రి సముద్రతల మంటెను. శ్రీహరి కూర్మరూపమున దాని నుద్ధరించెను. తఱచుటయందు ముందు సముద్ర మున లోకభయంకరముగ విష ముద్భవించెను. దేవతలప్రార్థనమునఁ గైలాసాధిపతి యగు శివుఁడు దానిని ద్రాగి వైచెను.

పిదప నమృతము లభించినది. శ్రీహరి దేవతలకు మాత్రమే యాయమృతమును దినిపించెను. దేవత లమృతము సేవించి యమరులు, నజరులు నైరి. అజరామరత్వములతోఁ బాటు అమృతపానమున దేవతల కు శక్తియుఁ దఱుగు లేనట్లు గలిగెను. అమృతసేవనముతోఁ గలిగిన ధైర్య స్థైర్యములతో, శక్తి సామర్థ్యములతో నసురులతోఁ బోరాడి యోడించిరి. పీడించిరి. వారిని గసిమసంగి చంపి వైచిరి. మొత్తముమీఁద ముందటివగ నంతయు సాధించి వారిని వేధించిరి. నారదుని దౌత్యమువలన యుద్ధము నాఁపి వైచిరి.

ఇట్లమరులచేఁ బరాభూతులై హతులైన దైత్యులను సంజీ వని యనుమంత్రవిద్యవలన శుక్రాచార్యులు తిరిగి బ్రతికించెను. అమృత మథన కథా సంవిధానమునకు సంక్షిప్త మగుపూర్వాపరసంబంధ మిది. ప్రకృత మగుటచేతను, ప్రమాణమున కవసర మగుటచేతను బ్రధానఘట్ట ములనుండి కొన్ని శ్లోకము లిచట శ్రీమద్భాగవతమునుండి యుదహరింపఁ బడుచున్నవి.

"అమృతోత్పాదనే యత్నః క్రియతా మవిలంబితం,
యస్య పీతస్య వై జన్తు ర్మృత్యుగ్రస్తోఽమరో భవేత్."
—శ్రీ. స్కం. ౮ అ-౬-౨౧.

"క్షిప్త్వా క్షీరోదధౌ సర్వా వీరుత్తృణలతౌషధీః,
మన్థానం మందరం కృత్వా నేత్రం కృత్వాతు వాసుకిం."
—శ్రీ. స్కం. ౮ అ. ౬-౨౨.

"సహా యేన మయా దేవా! నిర్మథధ్వ మతంద్రితాః,
క్లేశభాజో భవిష్యంతి దైత్యా యూయం ఫలగ్రహాః."
—శ్రీ———౨౩.

దేనిని త్రాగుటచేత మృత్యుగ్రస్తుఁడగుశరీరి యమరత్వము నందునో యట్టి యమృతము నుత్పత్తి చేయుటకై త్వరగాఁ బ్రయత్నింతము. తృణ లతా గుల్మమూలము లగు నన్నిరకము లైన యోషధులను క్షీరసముద్రమునందు వైచి, మందరనగము కవ్వముగను, వాసుకి తత్రాడుగను జేసి యోర్పు గలిగి నా సహాయముతో దేవతలందఱు సముద్రము మథింపుఁడు. దైత్యులు శ్రమపడెదరు. మీరు ఫల మనుభవించెదరు. శరణార్థులుగా వచ్చిన బ్రహ్మాదిదేవతలతోఁ బరాత్పరుఁడు చెప్పిన మాట లివి. భగవ దాదేశానుసారము సముద్రమథనము సాఁగింపఁబడినది.

"నిర్మథ్యమానా దుదధే రభూ ద్విషం,
మహోల్బణం హాలహాలాఽహ్వ మగ్రతి,
సంభ్రాన్తమీనోన్మకరాదికచ్ఛపా,
త్తిమి ద్విప గ్రాహ తిమింగిలాఽకులాత్,"
—శ్రీ. స్కం. ౮. అ. ౭. శ్లో ౧౮.

"త దుగ్రవేగం దిశిదిశ్యవ సర్పత్
విసర్ప దుత్సర్ప దసహ్యవీర్యం,
భీతాః ప్రజా దుద్రువు రంగ! సేశ్వరా।
అరక్ష్యమాణా శ్శరణం సదాశివం."

— ,, — ,, ౧౯.

"త దీక్ష్య వ్యసనం తాసాం కృపయా భృశపీడితః,
సర్వభూతసుహృ ద్దేవ ఇద మాహ సతీం ప్రియాం.-౩౭.
ఆసాం ప్రాణపరీప్సూనాం విధేయ మభయం హి మే
ఏతావాన్ హి ప్రభో రర్థో యద్దీన పరిపాలనం. — ౩౮.
ఏవ మామంత్ర్య భగవాన్ భవానీం విశ్వభావనః,
త ద్విషం జగ్ధు మారేభే ప్రభావజ్ఞా ఉన్వమోదత. -౪౧.
తతః కరతలీకృత్య వ్యాపి హాలాహలం విషం,
అభక్షయన్ మహాదేవః కృపయా భూతభావనః." -౪౨.

తఱచఁబడుచున్న సముద్రమునందు మఱల్ప శక్యము కాని పెద్దపొంగుతో హాలాహల మనువిష ముద్భవించినది. సహింప రాని యీ విషతీవ్రతకు మత్స్య మకర కమఠ తిమి తిమింగిలాఽదిజలచరసంతతి యంతయుఁ దత్తరపోయి చెల్లాచెద రై నలువైపుల నెగిరి పడినవి. లోకపాలురతోఁ గూడినయచటి ప్రజ యంతయు భయపడి రక్షించువారిని గానక కైలాసవాసి యగు సదాశివుని శరణు చెందిరి. శరణు చేరినవీరి వ్యసనము చూచి సర్వభూతహితుఁ డగుమహాదేవుఁడు మిక్కిలి దయ గలవాఁ డై ప్రియురా లగు భార్యతో నిట్లనెను. జీవితేచ్ఛాపరు లగు వీరికి నే నభయ మీయ వలయును. దీనపరిపాలన మన నిట్టిదియే కదా! ప్రభుధర్మము. నీవునురమ్ము. అని పార్వతిని వెంటఁదీసికొని విశ్వభావనుఁ

డగుశివుఁడు విషము తినుటకుఁ బూనుకొనెను. భర్త యొక్క సామర్థ్యము ప్రభావము నెఱిఁగి యున్నదగుటవలన, శంకరుఁడు విషము తినుటకు నెపుడు భవాని యామోదించెను. పిమ్మట నలువైపుల వ్యాపించి యున్న యావిషము నఱచేతియందు నిముడ్చుకొని సర్వభూతసౌఖ్యదాత యగుమహాదేవుఁడు దయతో మ్రింగివైచెను.

"అథోదధే ర్మథ్యమానా త్కాశ్యపై రమృతార్థిభిః,
ఉదతిష్ఠన్ మహారాజ! పురుషః పరమాద్భుతః."
శ్రీ. స్కం. ౮. అ ౮. శ్లో. ౩౧.

"దీర్ఘపీవరదోర్దండః కంబుగ్రీవోఽరుణేక్షణః,
శ్యామల స్తరుణస్రగ్వీ సర్వాఽభరణభూషితః." — ౩౨.

"పీతవాసా మహోరస్కః సుమృష్టమణికుండలః,
స్నిగ్ధకుంచితకేశాంతః సుభగ స్సింహవిక్రమః, — ౩౩.

"అమృతాఽపూర్ణకలశో బిభ్రద్వలయభూషితః,
స వై భగవత స్సాక్షా ద్విష్ణో రంశాంశసంభవః. — ౩౪.

"ధన్వంతరి రితి ఖ్యాత ఆయుర్వేదదృ గిజ్యభాక్,
త మాలోక్యాసురా స్సర్వే కలశం చామృతాఽభృతం,
లిప్సంత స్సర్వవస్తూని కలశం తరసాఽఽహరన్. —౩౫.

ఓపరీక్షిన్మహారాజా!, కశ్యపసంతాన మగు దేవ దానవు లమృతము పొంద వలయు నను నాశతో నట్లే సముద్రమును దఱచు చుండఁగాఁ బరమాద్భుతముగ నొక మహాపురుషుఁడు సముద్రమునుండి వచ్చి నిలువఁబడెను. ఆజానులంబితములై కండలు తేలి యున్న బాహువులు త్రివళీకృతమైనకంఠము, రక్తిమ గలనేత్రములు, చామనచాయ, తరు

వయసు నెడయందుఁ బూలదండలు, అలంకారముగ సర్వాభరణ ములు, పీతాంబరము, పీట తేలినవక్షఃప్రదేశము,కాంతిమంతము లైన మణికుండలములు, నిగనిగ లాడుచు నొక్కులు దేలి విరియఁ బడిన తల వెంట్రుకలు దర్శనీయ మగునంగసౌష్ఠవము, ఊర్జిత మైనవిక్రమము గలిగి యాదివ్యమూర్తి కంకణాలంకృతము లైనముంజేతులయందు నమృత పూర్ణకలశమును ధరించి యుండెను. యజ్ఞభోక్తయు, నాయుర్వేద ద్రష్టయు, ధన్వంతరి యని కీర్తింపఁ బడుసాక్షాద్భగవంతుడే యామహాపురుషుఁడు విష్ణ్వాంశముతో సంభవించెను. ఆదేవపురుషహస్తాచిత మగు నమృతపూర్ణభాండమును జూచి యసురు లందఱు నైరావతాదివస్తువులపై నాశగొన్నట్లే యతితొందరపాటుతో నమృతకలశమును గుంజుకొనిరి.

"అసురాణాం సుధాదానం సర్పాణా మివ దుర్నయం,
మత్వా జాతినృశంసానాం నతావ్యభవదచ్యుతః."
శ్రీ. స్కం. ౮. అ ౯. శ్లో ౧౯

"కల్పయిత్వా పృథక్పంక్తీ రుభయేషాం జగత్పతిః,
తాం శ్చోపదేశయామాస స్వేషు స్వేషు చ పంక్తిషు.-౩౦
దైత్యాన్ గృహీతకలశో వంచయ న్నుపసంచరైః,
దూరస్థా న్పాయయామాస జరామృత్యుహరాం సుధాం,
సాధయిత్వాఽమృతం రాజన్ పాయయిత్వా స్వకాన్ సురాన్
పశ్యతాం సర్వభూతానాం యయౌ గరుడవాహనః."
శ్రీస్కం. ౮. అ ౧౦. శ్లో ౨.

పాములకుఁ బాలు త్రాపినట్లు అసురులకు నమృత మిచ్చుట న్యాయ మగుపనికా దని తలంచి పుట్టుకతోడనే హింసాపరతంత్రు లగు వారసురులకు నమృతము పంచి యివ్వలే దచ్యుతుఁడు. దేవదానవులలో

వేఱువేఱుగాఁ బంక్తులనేర్పఱచి వారివారి పంక్తులయందు వారిని గూర్చొనఁబెట్టెను. జగత్పతి స్త్రీరూపధారి యగుటచేఁ గులుకునడకలతో, హావభావములతోఁ, బరిహాసవాక్యములతో మీఁద మీఁద దానవులను వంచించి దూరదూరముగాఁ గూర్చుండఁ బెట్టి, వారినుండి యమృతకలశమును దీసికొని జరామృత్యుహార మగునమృతమును దేవతలకుఁ ద్రాగించెను. ఇట్లు అమృతమును సాధించి, తనవార లగుదేవతలకుఁ ద్రాగించెను. ఓపరీక్షిన్మహారాజా! అందఱు చూచుచుండఁగాఁ దనపూర్వరూపముతో గరుడవాహనుఁ డటనుండి వెడలి పోయెను.

"సపత్నానాం పరాం సిద్ధిం దృష్ట్వా తేదితినన్దనాః.
అమృష్యమాణా ఉత్పేతు ర్దేవాన్ప్ర త్యుద్యతాఽయుధాః"
—శ్రీ. స్కం. ౮. అ ౧౦. శ్లో 3.

"తత స్సురగణా స్సర్వే సుధయా పీత స్త్వైధితాః,
ప్రతిసంయుయుధు శ్శస్త్రై ర్నారాయణపదాఽశ్రయాః.౪.

తత్ర దైవాసురో నామ రణః పరమదారుణః,
రోధ స్యుదన్వతో రాజన్ తుములో రోమహర్షణః. - ౫.

త త్రాన్యోన్యం సపత్నా స్తే సంరబ్ధమనసో రణే,
సమాసా ద్యాసిభి ర్బాణైః నిజఘ్ను ర్వివిధాఽయుధైః ౬

బ్రహ్మణా ప్రేషితో దేవో భగవా న్నారదో నృప!
వారయామాస విబుధాన్ దృష్ట్వా దానవ సంక్షయం."
—శ్రీ. స్కం. ౮. అ ౧౧. ౪3.

భవద్భి రమృతం ప్రాప్తం,నారాయణభుజాఽశ్రయైః,
శ్రియా సమేధితా స్సర్వ ఉపారమత విగ్రహాత్. —౪౪.

యే ఽవశిష్టా రణే తస్మిన్ నారదానుమతేన తే,
బలిం విపన్న మాదాయ హ్యస్తం గిరి ముపాఽగమన్. -౪౬.

తదా వినష్టావయవాన్ విద్యమానశిరోధరాన్,
ఉశనా జీవయామాన సంజీవన్యా స్వవిద్యయా. — ౪౭.

బలి శ్చోశనసా స్పృష్టః ప్రత్యాపన్నేంద్రియస్మృతిః,
పరాజితో ఽపి నో ఖిద్య ల్లోకతత్త్వవిచక్షణః". — ౪౮.
—శ్రీ. భాగ. స్కం. ౮. అ ౧౧.

శత్రువులకుఁ గలిగినయీమహత్తరకార్యసిద్ధిని జూచి దానవులు సహింపఁ జాలక యాయుధముల నెత్తుకొని దేవతలతోఁ దలపడిరి. నారాయణపదాఽశ్రయముచే, నమృతపానముచే సమకూడినబలము గల దేవగణము లన్నియుఁ దిరుగఁ బడి యాయుధములతో దానవులను యుద్ధమున నెదుర్కొనెను. ఓరాజా! 'వినువారలకును జూచువారలకును నోడలు జలదరించున ట్లపుడు సముద్రతీరమునందు 'దేవాసుర'మను పేరఁ బ్రసిద్ధి వడసిన మహాభయంకర మగుసంకులసమరము దేవాసురులలో జరిగినది. జన్మతః పరస్పరవైరు లగునా దేవదానవులు క్రోధఘూర్ణితు లై కత్తులతోను, బాణములతోను, ననేకము లగువితరాఽయుధములతోను నొకరి నొకరు చచ్చునట్లు కొట్టుకొనిరి. ఓప్రభూ! ఈసందర్భమున జరుగు చున్నదానవసంక్షయమును జూచి యుద్ధమును వారించుటకుఁగా బ్రహ్మ నారదుని బంపెను. నారదుఁడు వచ్చి నారాయణభుజాఽశ్రయు లగుటచే మీకు జరామరణరహిత మగునమృతము లభించినది. మీ పోయినసంపద యంతయుఁ దిరిగి మీకు దొరకినది. మీ రీయుద్ధము నింక విరమింపుఁ డని దేవతలకుఁ జెప్పి యుద్ధము నాఁపి వేయించెను. నారదునియందుఁ గలగౌరవముతో యుద్ధము విరమించి పరస్పరసంస్తుతులతోఁ గోలాహలములతో దేవతలు స్వర్గమునకుఁ

బోయిరి. యుద్ధమునందు మిగిలి యున్న దానవులు నారదునియూరడింపుతో రణభారమున నొచ్చి యున్న బలిని దీసికొని యస్తాద్రికిఁ బోయిరి. తలలు మిగిలి యున్న యవయవములు కలిగి విగతజీవము లై పడి యున్న దానవమృతకళేబరములను 'సంజీవని' యను తనమంత్రవిద్యచేత శుక్రుఁడు తిరిగి సజీవములుగ బ్రతికించెను.

ఇది యమృతమథన కథావిధానము. అమృతోత్పాదనమునకై సముద్రము త్రచ్చఁ బడినది. 'అమృత' మనునది ప్రభావవంతము లగుననే కౌషధులయొక్క కేంద్రీకృత సత్వసార మని యిందువలన నిజము బయటఁ బడినది. దీనిని సిద్ధము చేయుటకు నోషధులను నీటియందు నానవేసి మెదిపి తఱచి మిక్కిలి శ్రమ చేయ వలసి వచ్చినది.

వాల్మీకి రామాయణమందలి యోషధీ ప్రస్థానమున కీ సంవిధానమే మూలస్థానము. రామాయణమందలి యోషధులు పరిమితములు, ప్రత్యేకార్థప్రతిపాదకములు. అమృతోత్పాదనమందలి యోషధులు అపరిమితములు, ననేకార్థప్రయోజితములు. ఇది యంతయు మనుష్య శరీరమును నిరామయముగ సత్వసంపన్నముగ శాశ్వతముగఁ గాపాడ వలయు నను నాయుర్వేద తత్త్వదర్శనమునకుఁ బ్రబల మగునిదర్శనము.

ఇచట నిది గమనింపఁ దగినవిషయము. అమృతపానమునకుఁ బూర్వము దేవతలు సుర లనియు విబుధు లనియు, సుమనసు లనియు మాత్రమే పిలువఁ బడు చుండిరి. జరామృత్యువిబర్హణ మగునమృత పానానంతరమే దేవతలకు 'నమరు' లనియు, 'నజరు' లనియు వాచక గలిగినది. అనఁగా నమృతపానమునకు ముందు దేవతలు గుణవంతు లగు మర్త్యులు, జరామరణములు కలిగి యున్న మనుష్యులే యనియు నమృత పానానంతర మమర్త్యులు, జరామరణరహితు లై వ్యవహరింపఁ బడు చున్న

యామనుష్యులే యనియు నొక గొప్ప యథార్థాంశము బయటఁ బడినది. ఇదియే కాక స్థిర మైనయౌవనము సమ మైనశరీరసౌష్ఠవము గూడాఁ గలిగిన దీయమృతసేవనమున వీరికి. దీనితోఁ ద్రిదశు లనియు వ్యవహరింపఁ బడుచు వచ్చినారు దేవతలు. త్రిదశు లనగా మూఁడు పదులవయఃస్థితి గలవా రని యర్థము. తరుణవయస్కులు గానే సర్వదా కనుపించు చుందు రని భావము. దేవత లెప్పుడును నిరువది యైదు సంవత్సరముల వయః పరిపాకమే కలిగి యుందు రని యిందుకు లోకమున వాడుక గలదు.

ఆయుర్వేదవిదు లాయుష్యమున కొక నియత మగుపరిమాణ మే లే దనియు, నాయుష్యముయొక్క వృద్ధిక్షయములు యుక్తి ననుసరించి యున్న వనియు, నాయుక్తి దైవపురుషకారములయొక్క బలాబలముల ననుసరించి సంభవించు ననియు నుపదేశించిరి. దైవ మనునది వెనుకఁ జేయఁ బడినకర్మఫల మిపుడు చేయుప్రయత్నమునకుఁ బురుషకార మని వ్యవహారము.

"ఇ హాగ్ని వేశభూతానా మాయు ర్యుక్తి మపేక్ష తే,
దై వే పురుషకారే చ స్థితం హ్యస్య బలాబలం."

చ. పి. 3. 3౬.

"దైవ మాత్మకృతం విద్యా త్కర్మ య త్పౌర్వదైహికం,
స్మృతః పురుషకార స్తు క్రియ తే య ది హాపరం."

చ. పి. 3. 3౭.

పురుషప్రయత్నము ననుసరించియె సర్వదా సర్వకార్యములు సాధింపఁ బడఁ గల వని ప్రాచీనభారతీయసంప్రదాయసిద్ధాంతము. అమృ తొడహరణము దీనికి మంచి సాక్ష్యము.ఏపని యైనను జేయుటకు నను వైనది

భూతల మనియు, మనుష్యుఁ డందుకుఁ దగినవాఁ డనియు, వారిమతము. ఒక నియతకర్మాఽచరణము, ఆయుర్వృద్ధికిఁ గారణము. ఒక యుత్తమగతికిఁ గర్మానుచరణము కారణము. ఒక ఘనతరకార్యసాధనమునకుఁ గారణము కర్మానుసరణము. కర్మకర్మ యన దక్షతయు దీక్షయుఁ గలిగి మంచి పట్టుదలతోఁ గూడినకార్యసాధన మని వ్యాఖ్యానము. కార్యాఽచరణదక్షతయు దీక్షయుఁ గలయోగ్యుఁ డగు మానవునిగుఱించి వాల్మీకిరామాయణమున విమర్శింపఁ బడినరామునివాక్యము లిచట స్మరణీయములు.

ఏది శుభ మైనదియో యట్టి కర్మయే యీయాచరణయోగ్య మగుభూమియందుఁ జేయ వలసి యున్నది. అగ్నియు వాయువును జంద్రుడును నాకర్మలకుఁ దగినఫలమును విభజించి యిచ్చెదరు. నూఱు యజ్ఞములు చేసి దేవతాఽధిపతి బ్రహ్మ విష్ణు మహేశ్వరులకుఁ గ్రీడాస్థాన మగు స్వర్గమును బొందెను. కష్టతరము లగుతపస్సులయందు నిలిచి మహర్షులు నిత్యాఽనందమయ మగుస్వర్గమునకుఁ బోవు చున్నారు.

కర్మభూమి మిమం ప్రాప్య కర్తవ్యం కర్మ య చ్ఛుభం,
అగ్ని ర్వాయు శ్చ సోమ శ్చ కర్మణాం ఫలభాగినః.
వా. రా. అయో. ౧౦౯-౨౭.

శతం క్రతూనా మాహృత్య దేవరా ట్త్రిదివం గతః,
తపాంస్యుగ్రాణి చాస్థాయ దివం యాతా మహర్షయః ౨౮.

దశరథమరణానంతరము రాముని దిరిగి యయోధ్యకుఁ దీసికొని వెళ్లవలయు నని వచ్చినపెద్దలతో రాముఁడు చెప్పిన వీ పై వాక్యములు. ఈవిమర్శముపై వారు నిరుత్తరు లై యయోధ్యకు మఱలి పోయిరి. ఒక నియత మగుసత్కర్మాఽచరణయందు భారతీయుల సమానశక్తి యిది.

ఏదియో యొక కర్మ యనునది చేయకయే యయాచితముగ ఫల మనునది యనుభవమునకు రాదు. ఆ చేయుకర్మ యెంతవఱకును శుభ మైనది గానే యుండ వలయును. అట్టి శుభకర్మలయొక్క ఫలమే సకల సంపదల ననుభవించుటకుఁ గారణము. ఆరోగ్యము, ఐశ్వర్య మని సంపదలు రెండు విధములు. అందు ఆరోగ్య మనునది దేహసంపద. ఐశ్వర్య మనునది దేశసంపద. ఈ దేహసంపద యగు నారోగ్యము లేనిదే యే పనియుఁ బూర్తిగా నిర్వర్తింపఁ ఒడఁ జాలదు. చేయుట కుపక్రమించిన ప్రతిపనియుఁ బరిసమాప్తి నొందించుటకుఁ గాలవ్యవధి కావలసి వచ్చును. దానికై జీవితముమ వృద్ధిచేయ వలసి యున్నది. జీవితకాలము సంకుచితముగా నున్నప్పుడు బలిష్ఠ మగుసత్కర్మాచరణమునకుఁ గాలవ్యవధి చాలదు. ప్రారంభింపఁ బడిన యొక శుభకర్మము పూర్తి నందింపకయే యీ కళేబరమును విడువ వలసి వచ్చినయెడల నాకర్మయొక్క పూర్తియు నాకర్మఫలముయొక్క ప్రాప్తియు నింకొక జన్మమునందుఁ జేయ వలసి వచ్చుటయు, ననుభవింప వలసి వచ్చుటయు సంభవించును. అప్పుడల్పాయుష్కుఁ డగుమనుష్యుఁ డొక పరమార్థసిద్ధి నొంద వలయు నన్న ననేక జన్మసంసిద్ధత కావలయును. కనుకనే యే కర్మ యైనను, ఫల మైనను నీ శరీరముతోడనే పూర్తి చేయఁ బడుటయుఁ ననుభవింపఁ బడుటయుఁ గా వలయు నని భారతీయు లీయాయుస్తత్త్వపరిశీలనమున గొప్పపరిశ్రమ చేసి సిద్ధి నొందుట కలిగినది. శుభాశుభములయం దేది గాని యెంత పట్టుదలతోఁ జేసిన నంత శీఘ్రముగ నాఫల మనుభవమునకు వచ్చును.

"అత్యుత్కటైః పుణ్యపాపై రిహైవ ఫల మశ్నుతే."

ఏ కర్మ యేశరీరముతో నేభూమియందుఁ జేయఁ బడునో యాశరీరముతోనే యాకర్మఫల మాభూమియం దనుభవింప వలసి యుండు

ను. ఇట్లీ పుణ్యాపాపముల యాచరణమునకును ననుభవమునకును ననేకో దాహరణములు నిత్యానుభవమునఁ గనుపడు చుండును. ఎంతవఱకును మానవుఁడు శుభకర్మారంభముననే యుండ వలయు నని భారతీయ ధర్మనిర్ణయము.

కాల మనంత మైనది. ఆయు వనియత మైనది. కృతకర్మ ఫలానుభవమునకును నియతకర్మసమారంభమునకును నంతరాయము సంభ వించుచో నేమి గతి యనుప్రశ్నమునకు శుభరూప మైనకర్మ యేమాత్రము చేసినను దానికిఁ దగినంత ఫలము క్రమముగాఁ బైలోకములయం దనుభ వింపఁ బడు ననియు నారబ్ధకర్మపరిసమాప్తికొఱకుఁ దిరిగి భూలోకమునకు రా వలసివచ్చుననియు భగవద్గీతాఽఽదేశము. కర్మఫలప్రాప్తికిఁ బైలో కములకుఁ బో వలయును. కర్మఫలసాధనమునకు భూలోకమునకు రా వల యును.ఇట్లు పోను పోను రాను రాను బరమపదప్రాప్తియుఁ బరమఫలప్రా ప్తియుఁ గలుగును. ఈయర్థమునే పార్థ పార్థసారథులప్రశ్నోత్తరరూపమున గీత యందు బోధింపఁ బడినది.

ఒకపని చేయుటకుఁ బ్రారంభించి యాచరణయందు మనసు నిలువక నియమపాలనయందుఁ బట్టుదల చాలక యాపని పూర్తి నందింప కయే కాలగతి చెందినయెడల నట్టి మనుజుఁ డెట్టి ఫల మనుభవించును? కృష్ణా! యిహాపరలోకములు రెంటియందును ఫలప్రాప్తి యనునదియే లేక చెదరిన చిఱుతమబ్బువలె నాజీవి నిత్యపథమునుండి భ్రష్ట మై నశించి పోవుట సంభవింపదు గదా!యని యర్జునుని ప్రశ్న. అర్జునా! నీసంశయమువలె నట్టి ప్రాణి యుభయభ్రష్టత చెంది నశించుట సంభవింపదు.శుభోదర్క మగుపని నారభించినయెవనికిని నష్ట మనునది కలుగనే కలుగదు. కల్యాణాఽఽత్మక మగుపని చేసినవాఁడు దారి తప్పియైనను దుర్గతికిఁ బోఁడు. అట్టివాఁడు

పుణ్యవంతులు గలలోకములకుఁ బోవును. అచటఁ దనయాచరణకుఁ దగి నంతకాలము పుణ్యఫల మనుభవించును. యోగభ్రష్టుఁ డగుటచే నతఁడు తిరిగి పుణ్యవంతు లగు శ్రీమంతులయిండ్లయందుఁ గాని కేవలకర్మాచరణ యోగ్యనిష్ఠాపటిష్ఠు లగు యోగులయిండ్లయందుఁ గాని జన్మించును. ఈ పుట్టుకయందుఁ బూర్వానుబంధ మగు నాకర్మయందే బుద్ధినిలకడ కలవాఁడై యోపిక లేక యున్నను బూర్వాభ్యాసవశమునఁ బట్టుదలతో నాతఁడా కర్మసిద్ధికై యే యత్నము చేయు చుండును. క్రియాసాధనమున శక్తి చాలకున్నను నాజిజ్ఞాసచేతనే యతఁడు తత్కర్మానువర్తనుఁ డై ప్రయత్నించు చుండుటచే నంతరాయము లన్నియుఁ దొలంగి యతనికిఁ గర్మసిద్ధి కలుగును. ప్రయత్నసాధనమున నిట్లొక జన్మమునఁ గాకుండినను ననేకజన్మ సంసిద్ధతచే విఘ్నములఁ గడచి తత్కర్మాంతమును దత్ఫల మగునుత్తమ గతినిఁ జెందును. అని కృష్ణుఁడు సమాధానముఁ జెప్పెను. ఈ సంగృహీతార్థమునకు మూలము దిగువరీతిగాఁ గలదు.

"అయతి శ్శ్రద్ధ యోపేతో యోగా చ్చలితమానసః
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ!గచ్ఛతి॥

భ. గీ. ౬-౩౭.

కచ్చి న్నోభయవిభ్రష్ట శ్ఛిన్నాభ్ర మివ నశ్యతి
అప్రతిష్ఠో మహాబాహో!విమూఢో బ్రహ్మణః పథి॥

భ. గీ. ౬-౩౮.

పార్థ! నై నేహ నాముత్ర వినాశ స్తస్య విద్యతే
నహి కల్యాణకృ త్కశ్చి ద్దుర్గతిం తాత! గచ్ఛతి॥

భ. గీ. ౬-౪౦.

ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీ స్సమాః
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో ఽభిజాయతే॥
భ. గీ. ౬-౪౧.

అథవా యోగినా మేవ కులే భవతి ధీమతాం।
తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికం
భ. గీ. ౬-౪౧.

యతతే చ తతో భూయ స్సంసిద్ధౌ కురునన్దన!॥
పూర్వాభ్యాసేన తేనైవహ్రియతే హ్యవశో ఽపిసః॥
భ. గీ. ౬-౪౩.

జిజ్ఞాసు రపి యోగస్య శబ్ద బ్రహ్మాతివర్తతే
ప్రయత్నా ద్యతమాన స్తు యోగీ సంశుద్ధకిల్బిషః॥
భ. ౬-౪౩.

అనేకజన్మసంసిద్ధ స్తతో యాన్తి పరాం గతిం॥" భ. ౬-౪౪.

ఇది యంతయు మంచికర్మలయొక్క పరంపరమైనచోఁ గలుగు లక్షణములు. ఇట్లే దుష్టకర్మాఽచరణమున కుపక్రమించినయెడల నూర్ధ్వ గతికి బదు లధోగతియు సత్ఫలానుభవమునకు బదులు దుష్ఫలానుభూయుఁ బొంద వలసి వచ్చును. ఇదియుఁ బైవిధముగనే కొన్ని జన్మపరంపరలవఱకు నీడ్చుకొని పోవును. చివరకుఁ బూర్తిగా నిరయానమునకు లాగి వేయును.

భవిష్యజ్జన్మ కలదా? పూర్వజన్మకృతకర్మఫల మిపు డనుభవింప వలసి వచ్చునా? యనుప్రశ్నలకు శాస్త్రము ఆస్తికానుభవము న ట్లుంచి యొక నాఁడు దొంగతనముచేసినవాఁ డిం కొకనాఁడు శిక్షింపఁ బడుటయు నొకనాఁడు జరిగిన యాహార విహారములయందలి హెచ్చుతగ్గులు మఱొక

నాఁడు వ్యాధిజనకములుగనో యారోగ్యకరములుగనో కనుపడుచుండుటయు నొక కాలమున విత్తినవిత్తనము మఱియొక కాలమున నంకురించుటయు ఫలము నిచ్చుటయుఁ గాన వచ్చు చున్న విషయము కొంచె మాలోచన చేయఁ గలప్రతిసాధారణవ్యక్తికి ని ప్రత్యక్షదర్శనముగఁ దోఁచెడినిస్సంశయ మగుసారాంశము.

సుకృత దుష్కృతములకును బుణ్యపాపఫలానుభవములకును నిత్యకర్మాఽఽచరణమునందే యొడుదుడుకులు సంభవించును. అట్లు గాకుండుటకై యాయుస్సంవర్ధకములు నారోగ్యరక్షకములు స్వానందవర్ధకములు నైశ్వర్యప్రతిపాదకములు నగువివిధకర్మకలాపము లాచరణయోగ్యము లగుధర్మములుగను ననుకరణీయసంభావితము లగు కథలుగను నాకర్షణీయము లగుమాహాత్మ్యములుగను నపేక్షణీయము లగువ్రతములుగను నాశాజనకములుగ నవశ్యంభావనీయములుగ వేద శాస్త్ర పురాణకథా ఽఽచార వ్యవహార రాజశాసనములరూపమున నాయుర్వేదవిదులు మానవజీవితమునకు నియమనిబంధనములను నిశ్చయించి మానవుని నిత్యానుభవవర్తనమునకు సీమలను నిర్ణయించినారు. నిర్దుష్టముగ నొక గొప్ప రాజమార్గమును నిర్మించ వలయు నన్న నసాధారణ మగుపరిశ్రమ చేయ వలసి వచ్చును. భారవాహకులకు మార్గశ్రాంతులకు విశ్రాంతిస్థానము లుండ వలయును. చలివెందరలు కా వలయును. మార్గము నిరుపద్రవముగ నుంచి కాపాడఁ బడు చుండ వలయును. ఇది కేవలము లౌకికమార్గరచనము మాత్రమే. మానవు నారోగ్యమార్గమున నడిపించ వలయు నన్న నది యొక గొప్ప యలౌకికమార్గరచనము. అందుకై యా యాత్రికునినడవడికయే దిద్దుటకు ధర్మశాస్త్రములు నియమవర్తను లగుపూర్వమానవుల చరిత్రను దెలుపుటకుఁ బురాణేతిహాసములు, ఆపదుద్ధరణమునకు మాహాత్మ్యములు, అరిష్టనివారణమునకు వ్రతములు చెప్పఁ బడినవి. సత్కృ-

ర్మాఽచరణు లగుసత్పురుషు లొందిన యుత్తమగతియు దుష్కర్మాఽచరణు లగుదురాత్ములు పోయిన యధోగతియు సవిమర్శముగఁ దెలియఁ జెప్పి జీవయాత్రయందు మానవుని నిత్యప్రవృత్తి సద్ధేయముగ నుండు నట్లును మానవునికర్మాఽరంభము నిత్య మగుభవిష్యజ్జీవనమున మహాఽనందముగ నుండు నట్లును నారోగ్యరక్షణమున కుపాలంబముగ ధర్మశాస్త్రాఽదిగా ననేకశాస్త్రములను రచించిరి. అనేకకళలను దెలియఁ జేసిరి. వాస్తుప్రయుక్త మగుజ్యోతిషము, తంత్రనియుక్త మగుమంత్రము, మనోఽభియుక్త మగు యోగము మున్నగునవి శాస్త్రభాగములలోనివి. నృత్య గీత వాద్య చిత్రలేఖన ఖేలన కామోపభోగరతినియతములు కళలలోనివి. ఈసముదాయక్రమమునం దాయుర్భాగము వేదముగను శాస్త్రముగను గళగను నిర్వచింపఁ బడినది.

భూత భవిష్య ద్వర్తమాన త్రికాలజ్ఞాన వైదగ్ధ్య వైదుష్య ప్రపూతము వేదము. యుక్తియుక్తచర్చావిధానము, సప్రత్యక్షోపాదేయ మగువర్తమానవిషయసిద్ధాన్తప్రసాధితప్రజ్ఞాప్రసాదితము శాస్త్రము. నవనవోన్మేషమున నిత్యాఽనందసంవర్ధితకర్మానుభవఫలక్రియాపాటవమనీషావిశేషప్రబోధనము కళ. వెనుక జరిగినకారణములవలనఁ బ్రస్తుత మగు ననారోగ్యస్వరూపమును దెలియఁ జెప్పి ముందు రాఁ గలయుపద్రవారిష్టములను మరణమును సూచించుట యనెడి భూత భవిష్య ద్వర్తమానజ్ఞానమును, "ఇట్లు చేయుము, ఇట్లుచేయకుము, ఇట్లు చేసిన నీఫలము కలుగును" అనువిధి నిషేధబోధాఽచరణములను శాసనముగఁ జెప్పుటచేతను, వేదములనుండియే యుద్ధరింపఁ బడిన దగుటవలనను వేద మనుసంజ్ఞ కలిగినది. "ఇందువలననే యీ వ్యాధి కలిగిన" దని ప్రస్తుత మగువర్తమానకాలమును నిర్దేశించుటచే శాస్త్రస్థానమున నెన్నఁ బడినది. "ఈద్రవ్యసంయోగ

మున నీకర్మాఽచరణమున నీఫలము నీసుఖముఁ గలుగు"నని యాచరణ యోగ్య మగుక్రియాకుశలత్వము నుపదేశించుటచేఁ గళలయం దెన్నిక నైె నది. ఆయుస్సౌభాగ్యసంజనక మగునీవిద్య కిట్లు "ఆయుర్వేదము, ఆయుర్వేదశాస్త్రము, ఆయుర్వేదకళ" యనివాడుక యేర్పడి యాయుఃపాలనమున కనుకూల ప్రతికూలము లగువిధి నిషేధాఽచరణములను బలవత్తరముగ విశద మగునట్లు ప్రతిపాదింపఁ బడి యుండుటచే 'నాయుర్వేద' మన్నియే ప్రధానముగ లోకసామాన్యమునఁ బ్రరూఢ మగువాడుక యైనది.

ప్రమాణాభివ్యక్త్యై వేదశాస్త్రకళాఽభిజ్ఞులకు దిగువ దిగ్దర్శనముగ నుదాహరణము లీయఁ బడినవి.

వేదము:—

సూ- దేవగోబ్రాహ్మణగురువృద్ధసిద్ధాఽచార్యా నర్చయేత్.
అగ్ని ముపచరేత్. ఓషధీః ప్రశస్తా ధారయేత్. ద్వౌ కాలా వుపస్పృశేత్. మలాయనే ష్వభీక్ష్ణం పాదయో శ్చ వైమల్య మాదధ్యాత్. త్రిః పక్షస్య కేశ శ్మశ్రు లోమ నఖా౯ సంహారయేత్. నిత్య మనుపహతవాసా స్సుమనా స్సుగన్ధి స్స్యాత్.

చ-సూ-౮-౧౮.

దేవతలను గోవులను బ్రహ్మవిదులను విద్యాదాతలను వయోవృద్ధులను దపస్సిద్ధులను సదుపదేశకులను బూజించ వలెను. అగ్ని నారాధించ వలెను. మహత్త్వము గలయోషధులను ధరించ వలయును. ఉదయము సాయంకాలము స్నానము చేయ వలయును. నోరు గుహ్యావయవములు పాదములు మురికి లేకుండ మిక్కిలి శుభ్రముగా నుండున ట్లుంచ వలయును. ఐదుదినముల కొక సారి క్షౌరము చేసికొన వలయును. ఎల్లప్పుడును శుభ్ర మగుబట్టలను ధరించి సుగంధిద్రవ్యముల నలంది ప్రసన్న మగుమనను

గలిగి యుండ వలయును. ఇట్లు చేయు మని(విధి)యాదేశించుట కుదా
హరణ మిది.

సూ- న విగుణ మక్షే శ్చేక్షేత. జ్యోతిం ష్యనిష్ట మమేధ్య మశస్తం
చ నాభివీక్షేత. న హుంకుర్యా చ్ఛవం. న చైత్యధ్వజ గురు
పూ జ్యాశస్తచ్ఛాయా మాక్రమేత్. న క్షపా .స్వమరసదన
చైత్య చత్వర చతుష్ప థోపవన శ్మశానాఽఘాతనా న్యాసే
వేత. నైక శ్శూన్యగృహం న చాటవీ మనుప్రవి శేత్. న పాప
వృత్తాన్ స్త్రీ మిత్ర భృత్యాన్ భజేత.న సాహసాతిస్వప్న
ప్రజాగర స్నాన పానాశనా న్యాసేవేత. పురోవా తాత పావ
శ్యా యాతిప్రవాతాన్ జహ్యాత్. న స్నానశాట్యా స్పృశే
దుత్తమాఙ్గం. న కేశాగ్రా ణ్యభిహన్యాత్.

చ. సూ. ౮. ౨౨.

న స్త్రియ మవజానీత. నాతివిస్రంభయేత్. న గుహ్య మను
శ్రావయేత్. నాధికుర్యాత్. న రజస్వలాం నాఽతురాం
నామేధ్యాం నాశస్తాం నానిష్టరూపాఽచారోపచారాం నాదక్షాం
నాదక్షిణాం నాకామాం నాన్యకామాం నాన్యస్త్రియం
నాన్యయోనిం నాయోనౌ న చైత్యచత్వరచతుష్పథోపవన
శ్మశానాఘాతసలిలౌషధిద్విజగురుసురాలయేషు న సన్ధ్యయోః
నాతిథిషు నాశుచిః నాజగ్ధభేషజో నాప్రణీతసఙ్కల్పో నాను
పస్థితప్రహర్షో నాభుక్తవాన్ నాత్యశితో న విషమస్థో న
మూత్రోచ్చారపీడితో న శ్రమవ్యాయామోపవాసక్లమాభిహ
తో నారహసి వ్యవాయం గచ్ఛేత్.

చ. సూ. ౮. ౨౯.

కాలు సేతులతోఁ గాని కనులు మొదలగునితరావయవములతోఁ గాని వంకర టింకరలుగాఁ దిరిగి త్రిప్పు లాడించువికృతచేష్టలను జేయ రాదు. మధ్యందినసూర్యుఁడు ప్రదీప్తాగ్ని మున్నగు మిక్కిలి తేజోవంతములైనవస్తువులను, నిష్టము కానట్టియు, నసహ్యమైనట్టియు, నప్రశస్తములైనట్టియుఁ బదార్థములను జూడ రాదు. శవమును జూచి హుంకరించ రాదు. రచ్చచెట్టు దేవాలయధ్వజము గురువు తల్లి తండ్రి మొదలగు పూజ్యులయొక్కయు,ననారోగ్యులు నపరిశుభ్రులు నగువారియొక్కయు నీడయందు నిలువ రాదు. దేవాలయము, రచ్చయరుగు, బలిస్థానము, నాల్గు త్రోవలు కలియుప్రదేశము, పురోపవనము, శ్మశానము, వధ్యస్థానము, వీనియందు రాత్రివేళలలోఁ దిరుగ రాదు. పాడు పడినయిండ్లయందును, నరణ్యమందును నొంటరిగాఁ బ్రవేశింప రాదు.దుష్ప్రవర్తనము గలస్త్రీలను, మిత్రులను, భృత్యులను, దగ్గరఁ జేర్చ రాదు. బరువు నెత్తుట, దూరము నడుచుట, మున్నగునతిసాహసములు, మిక్కిలినిద్ర, యెక్కువ మేల్కొని యుండుట, యెక్కువకాలము మితి మించి స్నానము చేయుట, అమితముగ నీళ్లు త్రాగుట, అధికముగాఁ దినుట, పనికి రాదు. ఎదురుగాలి యెదురెండ, మంచు, పెనుగాలి, వీనియందుఁ బో రాదు. కట్టుకొని స్నానము చేసిన బట్టతోఁ దల తుడుచుకొన రాదు. తల విరియఁ బోసి వెండ్రుకలను జాడించ రాదు.

స్త్రీ నవమానింప రాదు. అధికముగఁ జనవుఁ జూప రాదు. దాచఁ దగినరహస్యమును స్త్రీకిఁ జెప్ప రాదు. అధికముగ నధికార మీయ రాదు. రజస్వల, రోగపీడిత,అపరిశుద్ధ, కుష్ఠాదికసాంక్రమికవ్యాధులుగలది, కురూపి,యిష్టము కానియుపచారములు చేయునది,ప్రతికూలాచారములు కలది, శక్తిచాలనిది, తనయం దిష్టము లేనిది, యితరులను ప్రేమించినది, యితరునిస్త్రీ వీరలసంగతి పనికి రాదు. తనకంటె భిన్న

మైనజాతిస్త్రీని బొంద రాదు. అపత్యపథముకంటె వేఱైన యవయవములలో రమింప రాదు. రచ్చపట్టు, ముంగిలి (తలవాకిలి), నాలుగు త్రోవలు కలియుచోటు, ఉద్యానము, శ్మశానము, జంతువధ చేయుప్రదేశము, జలప్రాంతము, ఔషధాలయము, అగ్నిగృహము, పూజ్యస్థానము, దేవాలయము, ఈ ప్రదేశములందు సంధ్యవేళలయందును, నిషిద్ధదివసములందును స్త్రీసంగమము పనికి రాదు. తా నపరిశుభ్రముగ నుండియు, బలకరౌషధీసేవనము లేకయు, సంకల్పము లేకయు, సంతోషము లేకయు, నాఁకలిగొనియు, నతిగాఁ దినియు, నెగుడుదిగుడులుగ నున్న ప్రదేశమునందును, మలమూత్రముల నిరోధించియు సంభోగము చేయ రాదు. నడచుటవలనఁ గాని వ్యాయామము చేయుటవలనఁ గాని, యుపవాసమువలనఁ గాని, డస్సియున్నపుడును, రహస్యము గానిప్రదేశమునందును, స్త్రీసంబంధము పనికి రాదు. "ఇట్లు చేయకు" మను(నిషేధ)నుపదేశమున కుదాహరణ మిది.

> సూ॥ ఇహ ఖలు సంవత్సరం షడఙ్గం ఋతువిభాగేన విద్యాత్. తత్ర ఆదిత్యస్య ఉదగయన మాదానం చ త్రీ నృతూన్ శిశిరాదీన్ గ్రీష్మాన్తా న్వ్యవస్యేత్. వర్షాదీన్ పున ర్హేమన్తాన్తాన్ దక్షిణాయనం విసర్గం చ. చ-సూ-౬-౪.

ఇవ్వ డాఱు ఋతువులవిభాగముచే సంవత్సరకాల మాఱు తునుకలుగా నేర్పఱుపఁ బడి యున్న దని తెలిసికొన వలయును. ఈ యాఱు ఋతువులకాలమున్ను నుత్తరాయణము దక్షిణాయనము నని రెండు భాగములుగాఁ జెప్పఁ బడును. "శిశిరము, వసంతము, గ్రీష్మము" ఇవి యుత్తరాయణభాగములోనివి. "వర్షము, శరత్తు, హేమంతము" ఇవి దక్షిణాయనభాగములోనివి. ఉత్తరాయణమునకు "ఆదానకాల" మనియు దక్షిణాయనమునకు "విసర్గకాల" మనియుఁ గూడాఁ బేర్లు చెప్పుదురు. ఆదానమునకు

గ్రహించుట (తీసికొనుట), యనియు విసర్గమునకు విడిచి పెట్టుట(ఇచ్చుట) యనియు నర్థము. ఆదానకాలమునందు సూర్యుఁడు తనకిరణములచే లోక మందలి రసపదార్థములను గ్రహించును (పీల్చుకొనును). ఇతర మగుదక్షి ణాయనమునందుఁ జంద్రుఁడు తనచల్లనికిరణములచే లోకమునకు రసప దార్థము నొసంగును (వర్షించును).

సూ-విసర్గే చ పున ర్వాయవో నాతిరూక్షాః ప్రవాంతి. ఇతరే పున రాదానే. సోమ శ్చావ్యాహతబలః శిశిరాభి ర్భాభి రాపూరయ౯ జగ దాప్యాయయతి.శశ్వ దతో విసర్గ స్సౌమ్యః. ఆదానం పున రాగ్నేయం. తా వేతా వర్క-వాయూ సోమ శ్చ కాలస్వభావమార్గపరిగృహీతాః. కాలర్తురసదోష దేహ బలనిర్వృత్తిప్రత్యయభూతా స్సముపదిశ్యం తే

చ-సూ-౬-౫.

విసర్గకాల మగుదక్షిణాయనమునందు గాలికఠినుఁదనము లేనిది గా సుఖస్పర్శముగా వీచుచుండును.ఆదాన మగునుత్తరాయణకాలమునందు వీచుగాలి వేడిగా నెండ గొట్టుస్వభావము గలదిగా నుండును. విసర్గకాల మునందుఁ జంద్రుఁడు మంచిబలము గలవాఁడై లోకమును జల్లనికాంతు లతో నింపి తృప్తి బలముఁ గలదానినిగాఁ జేయుచుండును.అందువలన విసర్గ కాలమునకు సౌమ్యకాలము, చంద్రసంబంధ మగుచల్లనికాలము నని వ్యవ హరింపఁ బడును.

ఆదానకాలము ఉత్తరాయణమునకు సూర్యసంబంధ మెక్కు వగుటవలన "నాగ్నేయకాల" మని వ్యవహరింపఁ బడును. వాయువు మిక్కిలి కఠినుఁదనము గలదిగా వీచును. సూర్యుఁడు కఠినకాంతులచే లోకమును దపింపఁ జేయును.నీరసముగాఁ జేయును. ఈ రెండుకాలముల

యందును సూర్యచంద్రులు గాలియు దక్షిణోత్తరగమనముల ననుసరించి సంవత్సరాఽత్మక మగుకాలమునకు శిశిర, వసంత, గ్రీష్మ, వర్షా, శర, ద్ధేమంతము లగుఋతువులకు మధు, రాఽమ్ల, లవణ, కటు,తిక్త,కషాయ రసములకుఁ గఫ, వాత, పిత్త, దోషములకు దేహరక్షణమునకు బలక్షణమునకుఁ గారణ భూతు లై వృద్ధి క్షయములను గలిగించు చుందురు. అని యిట్లు పూర్వము చెప్పఁ బడినది.

సూ॥ తత్ర రవి ర్భాభి రాదదానో జగత స్స్నేహం వాయవ స్తీవ్ర రూక్షా శ్చోపశోషయన్తః శిశిర, వసన్త, గ్రీష్మేషు యథా క్రమం రౌక్ష్య ముత్పాదయన్తో రూక్షా రసా తిక్త, కషాయ, కటుకాం శ్చాభివర్ధయన్తో నృణాం దౌర్బల్య మావ హన్తి. చ. సూ. ౬-౬.

ఆదానకాల మగునుత్తరాయణమునందు సూర్యుఁడు తనతీవ్ర కిరణములవలన జగత్తునందలి రససత్త్వ మంతయు గుంజుకొనును. వాయువు వేడిస్వభావము కలిగుండనముఁ గలిగి జగత్తునందలి రసద్రవ్యమునంతటిని నెండింపఁ జేయును. ఇట్లు సూర్య, మారుతములు రెండును శిశిర, వసంత, గ్రీష్మములయందుఁ గ్రమముగా రౌక్ష్యగుణమును (ఎండగొట్టుస్వభావము), దానినిఁ గలిగించు చేఁదు, వగరు,కారము లను రసములను వృద్ధి చేయుచు మనుష్యులకు దౌర్బల్యమును గలుగఁ జేయుచుండును.

సూ॥ వర్షా, శర, ద్ధేమంతేషు ఋతుషు దక్షిణాభిముఖే ఽర్కే కాలమార్గ మేఘవాతవర్షాఽభిహతప్రతాపే శశిని చావ్యాహత బలే, మాహేంద్రసలిలప్రశాంతసంతాపే జగ త్యరూక్షా రసాః ప్రవర్ధంతే ఆమ్ల లవణ మధురాః.యథాక్రమం తత్ర బల ముప చీయతే నృణా మితి. చ. సూ. ౬-౭.

విసర్గ మగుదక్షిణాయనమునందు వర్షా, శరద్, హేమంత ఋతువులలోఁ గాలము ననుసరించియు, దక్షిణగమన మగుమార్గాయాసముచేతను, మేఘవాతవర్షముల చేతను, సూర్యుఁడు తనసహజ మగుప్రతాపముఁగోల్పోవును. చంద్రుఁ డెదురు లేనిబలము గలవాఁ డై యుండును. వర్షధారలచేఁ బ్రశాంతి చెందినసూర్యసంతాపము గలజగత్తునందు సౌమ్యావహము లగుమధు, రామ్ల, లవణ రసములు వృద్ధి చెందును. మనుష్యులకుఁ గ్రమముగా నొక ఋతువుకన్న నొకఋతువునందు బల మభివృద్ధ మగును.

"ఆదావన్తే చ దౌర్బల్యం విసర్గాదానయో ర్నృణామ్
మధ్యే మధ్యబలం త్వంతే శ్రేష్ఠ మగ్రే వినిర్దిశేత్.
చ. సూ. ౬–౮.

పై కారణములవలన విసర్గాది యగువర్షాకాలమునందును నాదానాంత మగు గ్రీష్మఋతువునందును మనుష్యులకుఁ జాలా దౌర్బల్యము కలిగి యుండును. ఆదానవిసర్గకాలములయొక్క మధ్యఋతువు లగు వసంత, శరత్తులయందు మనుష్యులకు సమబలము (మధ్యమబలము) కలిగి యుండును. విసర్గాంత మగు హేమంతమునందును నాదానాది యగు శిశిరమునందును మనుష్యులకు మంచి బలము కలిగి యుండును.

"శీతే శీతానిలస్పర్శసంరుద్ధో బలినాం బలీ,
పక్తా భవతి హేమంతే మాత్రాద్రవ్యగురుక్షమః.
చ–సూ–౬–౯

స యదా నేన్ధనం యుక్తం లభతే దేహజం తదా,
రసం హినస్త్యతో వాయుః శీతః శీతే ప్రకుప్యతి.
చ–సూ–౬–౧౦

తస్మాత్తుషారసమయే స్నిగ్ధామ్లలవణాన్ రసాన్,
ఔదకానూపమాంసానాం మేధ్యానా ముపయోజయేత్.

చ-సూ-౬-౧౧

బిలేశయానాం మాంసాని ప్రసహానాం భృతాని చ,
భక్షయే న్మదిరాం శీధుం మధు చానుపిబే న్నరః.

చ-సూ-౬-౧౨

గోరసా నిక్షువికృతీః వసాం తైలం నవౌదనం
హేమంతే ఽభ్యస్యత స్తోయ ముష్ణం చాఽ యుర్న హీయతే."

చ-సూ-౬-౧౩

అతిశీతకాల మగు హేమంతఋతువునందుఁ జల్లనిగాలితాకుడు వలన బలవంతు లగుమనుష్యులజఠరాగ్ని కాయాగ్నితో నేకీభవించి మంచి బలము గలదిగా నుండును. కొంచె మధికముగ భుజించినను, గురుతరపదార్థములను దిన్నను జీర్ణింపఁ జేయును.

అట్టిబల మగుజఠరాగ్నికిఁ దగినయాహారము లభింపనియెడల శరీరమందలి రసధాతువు నింకింపఁ జేయును. ఆకారణముచేత ఋతుధర్మముచే నతిచల్లనైయున్న వాయువు జఠరాగ్నిచే నిస్స్నేహముగఁ జేయఁబడినశరీరమునందుఁ బ్రకోపము చెందును.

అందుకని హేమంతమునందుఁ జమురు గలట్టియు, ఆమ్లలవణ రసప్రధానము లగునట్టియు నాహారముల నుపయోగింప వలయును. చేపలను,బురదనేలలో సంచరించు బలమైనజంతువులమాంసములను ఉపయోగించ వలయును. ఏదు, ఉడుము మొదలగు బొఱియలలో నుండుజంతువుల మాంసములను బాగుగాఁ గాల్చి తిన వలయును. ద్రాక్షారసము, విప్పసా

రాయుము, తేనె వీని నుపయోగింప వలయును. ఆవుపాలను, చెఱుకురస మును, మాంసరసమును, తైలమును, వేడిగా నుండు నన్నమును, క్రొత్త ధాన్యములను, త్రాగుటకుఁ గవోష్ణోదకమును నుపయోగించ వలయును హేమంతఋతువునం దీ ట్లభ్యసించినచో నానాఁట నాయుఃపటిమను దగ్గ నీయదు.

"అభ్యఙ్గోత్సాదనం మూర్ధ్ని తైలం జేన్తాక మాతపం,
భజే ద్భూమిగృహం చోష్ణ ముష్ణం గర్భగృహం తథా."

చ-సూ-౬-౧౪

ఇంకను హేమంతమునందు శరీరమునందు నూనె రాచుకొని నలుగు బెట్టుకొనుట, తలకు నూనె యంటుకొనుట, జేన్తాకస్వేదము చేసి కొనుటచేతను, ఎండకుఁ గాఁచుకొనుటచేతను, చెమటను దీయుట, వెచ్చనైనభూగృహమునన్నైనను, వెచ్చనగు గర్భగృహము (నడిమియిల్లు)నన్నైనను, నివసించుట అను నుపచారములను జేసికొన వలయును.

"శీతేషు సంవృతం సేవ్యం యానం శయన మాసనం
ప్రావారాజినకౌశేయ ప్రవేణీ కుథకా స్తృతం.

చ-సూ-౬-౧౫

గురూష్ణవాసా దిగ్ధాఙ్గో గురుణా ఒగురుణా సదా
శయనే ప్రమదాం పీనాం విశాలోపచితస్తనీం.

చ-సూ-౬-౧౬

ఆలి ఙ్గ్యాగురుదిగ్ధాఙ్గీం సుప్యా త్సమదమన్మథః
ప్రకామం చ నిషేవేత మైథునం శిశిరాగమే."

చ-సూ-౬-౧౭

ఇంకను హేమంతఋతువునందు నడవడిక యిట్లుండ వలయును. ఆచ్ఛాదన కలిగి చల్లగాలి తగులకుండునట్లు ప్రయాణము చేయ వలయును. పడక, కూర్చొనుకుర్చీ మున్నగుపీఠములు, గవుసెనలు వేసి యుంచ వలయును. వానియందు గొంగళ్లు జింక మొదలగు జంతువులచర్మములు పట్టుబట్టలు చిత్రాఽసనములు రత్నకంబళ్లు కప్పి యుంచి యుపయోగించ వలయును. దళసరిగాను, వేడిని గలిగించునవిగాను, నుండు సేలువలు ఎప్పుడును గప్పుకొన వలయును. కొంచెము దళసరిగా నగురు రాచుకొన వలయును. ఉన్నతవిశాలోపచితస్తని యగుప్రమదయాలిఙ్గనమున సుఖముగ నిద్రించ వలయును. మదము మదనోన్మాదనము గలపురుషుఁడు యథేచ్ఛకామోపభోగ మనుభవింప వలయును.

"వర్జయే దన్నపానాని లఘూని వాతలాని చ,
ప్రవాతం ప్రమితాఽహార ముదమన్థం హిమాఽగమే."

చ-సూ-౬-౧౮

ఈ హేమంతమునందుఁ దేలిక యైనట్టియు, వాతమును గలుగఁ జేయునట్టియు నాహారములను దీసికొన రాదు. అతిగాలి తగుల నీయ రాదు. ఆహారము స్వల్పముగాఁ దీసికొన రాదు. నీళ్లతోఁ దడిపిన సత్తు పిండిని దినరాదు.

"హేమంతశిశిరే తుల్యే శిశిరే ఽల్పం విశేషణం,
రౌక్ష్య మాదానజం శీతం మేఘమారుతవర్షజం.

చ-సూ-౬-౧౯

తస్మా ద్ధైమంతికః స్సర్వః శిశిరే విధి రిష్యతే,
నివాత ముష్ణం త్వధికం శిశిరే గృహ మాశ్రయేత్.

చ-సూ-౬-౨౦

కటుతిక్తకషాయాణి వాతలాని లఘూని చ,
వర్జయే దన్నపానాని శిశిరే శీతలాని చ"

చ-సూ-౬-౨౧

పైనఁ జెప్పినదంతయు హేమంతఋతుచర్య. శిశిరఋతువు నందునసైతము హేమంతఋతుచర్యావిధానముననే నడువ వలయును. కాని స్వల్ప విశేష మేమన నెక్కువ వెచ్చఁదనము గలట్టియు గాలి లే నట్టియు గృహమున నివసించ వలయును. ఇ దొక్కటి మాత్రమే శిశి రాఽగమమునఁ జేయ వలసినవిశేషకృత్యము. ఇది బోధనమున కుదా హరణము.

ఇట్లే తక్కినఋతువు లన్నింటియందును ననుసరించ వలసిన వి ధానములు సులభముగ విశదముగ నవశ్యాఽచరణయోగ్యముగ బోధింపఁ బడి యున్నవి. అదియంతయుఁ జరకసంహితసూత్రస్థానమున నాఱవయ ధ్యాయమునంతమువఱకుఁ జూచిన బోధ యగును. హేమంతచర్యయందు "జెంతాకస్వేద" యని చెప్పఁ బడినది. పైయుదాహరణమునందుఁ బదు నాల్గవ శ్లోకమునఁ గలదు. ఈస్వేదవిధాన మిచట కాలాతీత మని వదలితిని. చరకసంహిత సూత్రస్థానమునఁ బదునాల్గవ యధ్యాయమునఁ జూడ నగును.

"నరం నిఃశ్రేయసే యుక్తం సాత్మ్యజ్ఞం పానభోజనే,
భజన్తే ఽనామయాః కేచిత్ భావినో ఽప్యన్తరా దృతే.

చ-సూ-౨౭-౩౪౮

షట్త్రింశతం సహస్రాణి రాత్రీణాం హితభోజనః,
జీవ త్యనాతురో జన్తు ర్జితాఽత్మా సమ్మత స్సతాం"

చ-సూ-౨౭-౩౪౯

జీవితముయొక్క మేలును గోరి తనప్రకృతికి ననుకూల మగు ద్రవ్యములను మాత్రమే యన్నపానములయం దుపయోగించు మనుష్యుని రోగము లొకానొకప్పుడుగూడ ముట్టఁ జాలవు. దేశ, కాల, ప్రకృతుల ననుసరించి కలుగు సాధారణ వ్యాధులు (దగ్గు, పడిశము, ఒళ్లుబడలిక, చత్వారబాధిర్యములు,నక్తాంధ్యము మున్నగునవి) సైతము ముందుకాలమునఁ గలుగవు. ప్రస్తుతమున బాధింపవు. అని వివరము.

హితాన్నపానాదుల వర్తించు నింద్రియనిగ్రహము గలమానవుఁడు, గౌరవనీయుఁడుగ నిరామయుఁడుగా (౩౬౦౦౦దినములు రాత్రింబవళులు) నూటయెనిమిదిసంవత్సరములసుదీర్ఘకాలము జీవించును.ఆచరణమున కుదాహరణ మిది.

శాస్త్రము

సూ- "వాతకలాకలాజ్ఞాన మధికృత్య పరస్పరమతాని
జిజ్ఞాసమానా స్సముపవిశ్య మహర్షయః ప ప్రచ్ఛు రన్యోన్యం."

చ-సూ-౧౨-౩.

వాయువుయొక్కగుణదోషములను గూర్చి పరస్పరాభిప్రాయములను దెలిసికొనుటకై కొందఱుమహర్షు లొకచోఁ గూర్చొని యొకరి నొక రిట్లు ప్రశ్నించికొనిరి.

సూ కింగుణో వాయుః?కి మస్య ప్రకోపనం? ఉపశమనాని వాऽస్య కాని?కథం చైన మసంఘాతవన్త మనవస్థిత మనాసాద్య ప్రకోపప్రశమనాని ప్రకోపయన్తి? ప్రశమయన్తి వా?కాని చాస్య కుపితాకుపితస్య శరీరాశరీరచరస్య? శరీరేషు చరతః కర్మాణి బహిశ్శరీరేభ్యో వా?ఇతి.

చ-సూ-౧౨-౪

వాయువుయొక్క గుణ మేమి? దానిని బ్రకోపింపఁ జేయుద్రవ్య మేది? ప్రకోపించినవాయువు నుపశమింపఁ జేయునవి యేవి? కఫ పిత్తముల వలె నొకచో గమనరహితముగ నిలకడ లేనివాతమును బ్రకోపింపఁ జేయుటకుఁ బ్రశాంతి నొందించుటకుఁ గలయాహారపదార్థము లేవి? శరీరము నందుఁ గాని ప్రపంచమునందుఁగాని, వాయువు సమానగతితో నున్నప్పుడను,బ్రకోపించినపుడు నేమిపనులను జేయును?అని ప్రశ్నము ప్రారంభింపఁ బడెను.

సూ॥ "అతో౽వాచ కుశ స్సాంకృత్యాయనః రూక్ష, లఘు, శీత, దారుణ, ఖర, విశదా షడిమే వాతగుణా భవన్తి."

చ-సూ-౧౨-౪

ఈ ప్రశ్నమునందు సాంకృతిపుత్రుఁ డగు'కుశుఁ' డనుమహర్షి యిట్లు చెప్పెను. స్నిగ్ధత లేకుండుట, తేలికఁదనము, చల్లఁదనము,ఎండించుట, కఠినత, వ్యాపించుట, యను నీ యాఱును వాయువునకు గుణములు.

సూ॥ "తచ్ఛ్రుత్వా వాక్యం కుమారశిరా భరద్వాజ ఉవాచ. ఏవ మేత ద్యథా భగవా నాహ. ఏత ఏవ వాతగుణా భవన్తి. స త్వేవంగుణై రేవంద్రవ్యై రేవంప్రభావై శ్చ కర్మభి రభ్యస్యమానై ర్వాయుః ప్రకోప మాపద్యతే. సమానగుణాభ్యాసో హి ధాతూనాం వృద్ధికారణ మితి."

చ-సూ-౧౨-౫

కుశమహర్షి సమాధానమును విని 'కుమారశిర' యనుపేరు గల భరద్వాజుఁ డిట్లనెను, మహానుభావుఁ డగుకుశుఁడు చెప్పిన ట్లివియే వాతగుణములు. ఆ వాయువు తనగుణములకు ననుకూలించు గుణములను ద్రవ్యములను బనులను జేయుటచేతఁ బ్రకోపము నొందును. సమానగుణ ద్రవ్యాభ్యాసము ధాతువులకు వృద్ధికారణ మగును.

సూ॥ "త చ్ఛ్రుత్వా వాక్యం 'కాఙ్కాయనో' బాహ్లీకభిష గువాచ. ఏవ మేత ద్యథా భగవా నాహ; ఏతా న్యేవ వాతప్రకోప నాని భవన్తి. అతో విపరీతాని వాతస్య ప్రశమనాని భవన్తి. ప్రకోపనవిపర్యయో హి ధాతూనాం ప్రశమనకారణ మితి."

చ-సూ-౧౨-౭

కుమారశిరుని మాటలను విని బాహ్లీకరాజవైద్యుఁడు 'కాఙ్కాయనుఁ' డిట్లు చెప్పెను, కుమారశిరుఁడు చెప్పిన దంతయు నిజము. ఆయన చెప్పినట్లే యాకారణములు వాతప్రకోపనము చేయును. అందుకు వ్యతిరేక మైన యాచారోపచారములు వాతప్రశమనమును జేయును. దోషములను బ్రకోపింపఁ జేయునాహారవిహారములకు వ్యతిరేకగుణములు గలద్రవ్య సంయోగము, విహారోపయోగమున్ను ధాతువులకుఁ బ్రశమనకారణము లగును.

సూ॥ "త చ్ఛ్రుత్వా వాక్యం బడిశో "ధామార్గవ" ఉవాచ. ఏవ మేత ద్యథా భగవా నాహ; ఏతా న్యేవ వాతప్రకోపప్రశమనాని భవన్తి. యథా హ్యేన మసఞ్జాత మనవస్థిత మాసాద్య ప్రకో పనప్రశమనాని ప్రకోపయన్తి ప్రశమయన్తి వా; తథాను వ్యాఖ్యాస్యామః. వాతప్రకోపనాని ఖలు రూక్ష, లఘు, శీత, దారుణ, ఖర. విశద, సుషిరకరాణి శరీరాణాం. తథావిధేషు శరీరేషు వాయు రాశ్రయం గత్వా ఆప్యాయ్యమానః ప్రకోప న మాపద్యతే. వాతప్రశమనానిపునః స్నిగ్ధ, గు, రూష్ణ శ్లక్ష్ణ, మృదు, పిచ్ఛిల, ఘనకరాణి శరీరాణాం. తథావిధేషు శరీరేషు వాయు రాసజ్యమాన శ్చరన్ ప్రశాన్తి మాపద్యతే.

చ-సూ-౧౨

కాంకాయనుని మాటలు విని 'ధామార్గవుఁ' డను బడిశుఁ డిట్లు వ్యాఖ్యానించెను. అయ్యా! మీరు చెప్పినట్లే వాయుపరికోపప్రశమనములకు నిజమైనకారణములు. రూపరహితము, తేలికఁదనము, చలనస్వభావము గలవాతముతో మనము సంబంధము గలిగి యున్నాము. ప్రకోపప్రశమనములకుఁ గారణములను వివరించెదను.

ఎట్లన:—మనుష్యులకు వాతప్రకోపనమున కివి కారణములు. శుష్కింపఁ జేయునట్టియుఁ, దేలికఁదనము, చల్లఁదనము, వేడిమి, పెళుసుఁదనము, వ్యాప్తిపూరణస్వభావములు గలట్టియు, వస్తువు లుపయోగించిన నీ గుణములే తనయందుఁ గలవాతముఁ బ్రకోపింపఁజేయును. చమురుపసను గలిగించునట్టియు, బలువు, వేడి, పలచందనము, మెత్తఁదనము, నునుపు (జిడ్డుఁదనము) గట్టితనముగలట్టియు ద్రవ్యోపయోగము వాతప్రకోపమును శమింపఁజేయును. పై లక్షణములు గలప్రకృతుల (మనుష్యుల) యందును వాతము ప్రకోపము నంది యుండును. తద్భిన్నము లగు ప్రకృతుల (మనుష్యుల) యందు సహజముగ శమనము చెంది యుండును.

సూ॥ "తచ్ఛ్రుత్వా బడిశవచన మవితథ మృషిగణైరనుమత మువాచ వార్యోవిదో రాజర్షిః. ఏవ మేత త్సర్వ మనపవాదం. యథా భగవా నాహ యాని ఖలు వాయోః కుపితాకుపితస్య శరీరాశరీరచరస్య చ శరీరేషు చరతః కర్మాణి బహిశ్శరీరేభ్యో వా భవన్తి. తేషా మవయవాన్ ప్రత్యక్షానుమానోపమానైః సాధయిత్వా నమస్కృత్య వాయవే యథాశక్తి ప్రవక్ష్యామః."

"వాయు స్తన్త్రయన్త్రధరః, ప్రాణోదాన, సమాన, వ్యానాపానాత్మా. ప్రవర్తక శ్చేష్టా ముచ్చావచానాం. నియన్తా

ప్రణేతా చ మనసః. సర్వేన్ద్రియాణా ముద్యోజకః, సర్వే న్ద్రియార్థానా మభివోఢా. సర్వశరీరధాతువ్యూహకరః. సంధానకర శ్శరీరస్య. ప్రవర్తకో వాచః. ప్రకృతి స్స్పర్శశబ్దయోః. శ్రోత్రస్పర్శనయో ర్మూలం. హర్షోత్సాహయో ర్యోనిః. సమీరణో ఽగ్నేః. దోషసంశోషణః. క్షేప్తా బహిర్మలానాం. స్థూలాణుస్రోతసాం భేత్తా. కర్తా గర్భాఽకృతీనాం. ఆయుషో ఽనువృత్తిప్రత్యయభూతో భవ త్యకుపితః."

చ-సూ-౧౨-౮

బడిశునివాక్యార్థము బాగుగ నున్న దని మహర్షు లందఱు సమ్మతించిరి. దానిపైన వాక్యవిదుఁ డనురాజర్షి యి ట్లనెను. బడిశులు చెప్పిన దంతయు నిర్వివాదాంశము. షడ్ధాతుమయ మగుశరీరమును సంరక్షించుచు శరీరమున సంచరించుచున్న కఫ, పిత్త, వాతములలో వాయువు శరీరమునందు సమముగా సంచరించుచున్నపుడును, ప్రకోపము నందినపుడును జేయుపనులను బాహ్యాప్రపంచమునఁ బ్రకోపము నందినపుడును, సమముగా నుండునపుడును జేయుపనులను నాపనులయొక్క ప్రత్యేకతలను, బ్రత్యక్ష, శ్యానుమా, నోపమానములతో సాధించి వాయువునకు నమస్కరించి చాలినంతవఱకుఁ దెలియఁ జెప్పెదను.

శరీర మనుయంత్రమును నడిపించుటకుఁ దంత్రభూత మగు వాయువు ప్రకోపము నందక సమభావమున నున్నపుడు, "ప్రాణము, ఉదానము, సమానము, వ్యానము, అపానము" నను నామభేదములు గలిగి యవస్థాభేదములచే నైదురూపములతో నీశరీరమున సంచరించుచుండును. కాళ్లు కదల్చుట, చేతు లాడించుట, కనుఱెప్పలు తెఱచుట, మూయుట, బిగ్గరగ మాట లాడుట మున్నగు శారీరకము లైనయన్ని చే

ష్టలను జేయించును. మనసు చలింపకుండునటు లా యా పనులయందు నియోగించును. జ్ఞానేంద్రియ, కర్మేంద్రియము లన్నింటిని వాని వాని పనులు చేయుటయందుఁ బురి కొల్పును. ఇంద్రియములకు నింద్రియార్థములకును సంబధము కలుగఁ జేసి మనసున కొప్పఁ జెప్పును, రస, రక్త, మాంస, మే, దోస్థి, మజ్జా, శుక్రాఽదిక మగుసప్తధాతువులను నొక దానియం దొకటిని జేర్చును. శరీరావయవముల కొండొంటికి సంబంధము కలుగునట్లు చేయును. మాట లాడించును. స్వర్శజ్ఞానమునకును శబ్దజ్ఞానమునకును మూలము. శ్రవణేంద్రియ, స్పర్శనేంద్రియములకు నాధారము. సంతోషోత్సాహములకు నుత్పత్తిస్థానము. శరీరాగ్ని నుద్దీపింపఁ జేయును. ధాతువులయందలిదోషద్రవము నింకింపఁ జేయును. స్వేద, మూత్ర, పురీషాఽదిక మలములను వెడలించును. స్థూలములు సూక్ష్మములు నగు సమస్త నాడులను వికసించి యుండునట్లు చేయును. గర్భకోశమునందలి పిండములను సమములుగఁ బుష్టివంతములుగ నుండునట్లు రూపములను దిద్దుబాటు చేయును. శరీరమున నాయుఃపదార్థము కల దనుజ్ఞానమును గలుగఁ జేయును.

సూ॥ "కుపిత స్తు ఖలు శరీరే, శరీరం నానావిధై ర్వికారై రుపతపతి
బల, వర్ణ, సు, ఖాఽయుషా ముపఘాతాయ. మనో వ్యాహర్ష
యతి. సర్వేన్ద్రియాణ్యుపహన్తి. వినిహన్తి గర్భాన్.వికృతిమా
పాదయత్యతికాలం ధారయతి. భయ, శోక, మోహ, దై,
న్యాతిప్రలాపాన్ జనయతి. ప్రాణాం శ్చోపరుణద్ధి."

చ-సూ-౧౨-౧౦

వాయువు శరీరమునందుఁ బ్రకోపము చెందినయెడల, శరీరము ననేకవిధము లై నరోగములచేఁ దపింపఁ జేయును. బలమును, శరీరచ్ఛాయను, సౌఖ్యమును, ఆయువును జెడఁ గొట్టును (నశింపఁ జేయును). "పక్షా

ఘాతము, అర్దితము (మూతి వంకరగాఁ దిరిగి పోవుట), కుంటితనము, చెవుడు, సర్వాంగకంపము మున్నగు ననేకవికారములతోఁ గర, చరణాదిసర్వేంద్రియములను బాధించును. మనసును గలఁత నొందించును. గరములను బోఁ గొట్టును. చాలాకాలము ధరించునట్లు చేయును. గర్భస్థపిండములను వికృతాకారములుగ సృష్టించును.(గూనిపీపు దొడ్డుకాళ్లు సొట్టనోరు లొట్టకండ్లు అడ్డతలన.డ్డిముక్కు-ఇటువంటివికారములను పిండములకుఁ గలుగఁ జేయును.) భయము,దుఃఖము,భ్రమ,దీనత,అతిగా వాగుటలను బుట్టించును. ప్రాణములను బిగఁ బట్టి యాఁపి వేయును (జీవమును వెడలించి చంపును).

సూ॥ "ప్రకృతిభూతస్య ఖ ల్వస్య లోకే చరతః కర్మాణీమాని భవన్తి.త ద్యథా:—ధరణీధారణం,జ్వలనోజ్జ్వాలనం,ఆదిత్య,చన్ద్ర నక్షత్ర,గ్రహగణానాం సన్తానగతివిధానం,సృష్టిశ్చ మేఘానాం, అపాం విసర్గః, ప్రవర్తనం స్రోతసాం, పుష్పఫలానాం చాభినిర్వర్తనం, ఉద్భేదనం చౌద్భిదానాం, ఋతూనాం ప్రవిభాగః, ప్రవిభాగో ధాతూనాం, ధాతుమాన సంస్థానవ్యక్తిః, బీజాభిసంస్కారః, సస్యాభివర్ధనం, అవిక్లేదోపశోషణే, అవైకారికవికారా శ్చేతి."

చ-సూ-౧౨-౧౧

వికారము చెందక సమముగ నడుచుచున్న వాయువు బాహ్యప్రపంచమునం దీ పనులను జేయును. ఎట్లన:—భూమిని ధరించును (నీట మునుఁగకుండునట్లును గంపాదులు లేకుండునట్లును గాపాడు నని భావము) అగ్నిని జ్వలించునట్లు చేయును. సూర్య, చంద్ర, నక్షత్ర, గ్రహ, సముదాయము నొకటితో నొకటి కలియుగట్లు సంచరించునట్లు చేయును. మేఘ

ములను సృష్టించును. వర్షింపఁ జేయును. నదులు ప్రవహించునట్లు చేయును. పువ్వులను గాయలను బండ్లను గలుగఁ జేయును. గింజలనుండి మొలకలను వెడలింపఁ జేయును. వసంతాద్యృతువులను ధర్మములతో విభజనము చేయును. సువర్ణాదిధాతువులను విడఁ దీయును. ఈధాతువులయందుఁ దూకము, వర్ణము, తేలికఁదనము, నిర్మాలిన్యము గలుగున ట్లుంచును. గింజలను మొలుచుటకుఁ దగినట్లుగా సంస్కరించును. పైరును బెరుగునట్లుగా వృద్ధి సేయును. వాడుట, యెండి పోవుట, చీడ పట్టుటలేక పైరును వృద్ధి యగునట్లు చేయును.

సూ॥ "ప్రకుపితస్య ఖ ల్వస్య లోకేషు చరతః కర్మాణీమాని భవన్తి. తద్యథా:—శిఖరి శిఖరావమథనం. ఉన్మథన మనోకహానాం. ఉత్పీడనం సాగరాణాం. ఉద్వర్తనం సరసాం. ప్రతిసరణ మాపగానాం. ఆకంపనం చ భూమేః. అధమన మంబుదానాం. నీహార నిర్హ్రాద పాంసు సికతా మత్స్య భేకోరగ క్షార రుధి రాశ్మాశనివిసర్గః. వ్యాపాదనం చ షణ్ణా మృతూనాం. సస్యానా మసంఘాతః, భూతానాం చోపసర్గః. భావానాం చాభావకరణం. చతుర్యుగాంతకరాణాం మేఘ సూర్యానలానిలానాం విసర్గః"

చ—సూ—౧౨—౧౨

బాహ్యప్రపంచమునఁ బ్రకోపించి సంచరించు వాయువు చర్యలి ట్లుండును. ఎట్లనఁ బర్వతశిఖరముల నూగులాడించి కూలఁ ద్రోయును. మహావృక్షములను గూఁకటి వేళ్లతో సహా పెకలించి వైచును. సముద్రముల నల్లకల్లోలము చేయును. ఘూకంపముఁ గలిగించును. సరస్సులను బొంగి పొరలునట్లు చేయును. నదులయందు నీటి నెదురు ప్రవహించునట్లు చే

యును. మేఘములను చెదరఁ గొట్టును. మంచు గర్జనము(ఉఱుము)దుమ్ము ఇసుక చేపలు కప్పలు పాములు ఉప్పు రక్తము రాళ్లు పిడుగులు వర్షించు నట్లు చేయును. షడృతువులయొక్క ధర్మములను వ్యతిరేకముగాఁ జేయును (గ్రీష్మమున వర్షించునట్లు వర్షర్తువున నెండలు కాయునట్లు వ్యత్యస్తధర్మము కలుగఁ జేయును). పైరును జిందర వందరగాఁ జేయును. జంతువులను నశింపఁ జేయును. ఉన్నవి లేనట్లుగాఁ జేయును (స్వరూపనాశనము చేయును). యుగాంతకరము లగు మేఘములను సూర్యులను అగ్నిని గాలిని నుత్పత్తి చేయును.

సూ॥ "స హి భగవాన్, ప్రభవశ్చ, అవ్యయశ్చ, భూతానాం భావాభావకరః, సుఖాసుఖయో ర్విధాతా. మృత్యు ర్యమో, నియంతా, ప్రజాపతి రదితి ర్విశ్వకర్మా విశ్వరూపః, సర్వగః సర్వతన్త్రాణాంవిధాతా, భావానా మణు ర్విభు ర్విష్ణుః, క్రాన్తా లోకానాం వాయు రేవ భగవానితి."

చ-సూ-౧౨-౧౩

ఆ వాయువు షడ్గుణైశ్వర్యయుక్తము. ఉత్పత్తిఁ జేయును. స్థిరముగా నుండునట్లు చేయును. జీవసంతతియొక్క యునికికిని నాశమునకును నధికారి. సుఖదుఃఖములను సృష్టించును. నాశము చేయును. భయంకర మైనది. శాసించునది. ప్రజలకు నధిపతి. దేవత్వమును గలిగించునది. విశ్వమును సృష్టించునది. విశ్వరూపము కలది. అంతట సంచరించునది. సమస్తకర్మలను జేయును. మూర్తిమంతము లగు వన్నిటియందును స్థూలముగ సూక్ష్మముగ వ్యాప్తమై యుండును. లోకముల నాక్రమించునది. వాయువే ప్రత్యక్ష మగు భగవానుఁడు.

"నమ స్తే వాయో! త్వ మేవ ప్రత్యక్షం బ్రహ్మాసి. త్వా
మేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి" అని శ్రుతి.

ఇది శాస్త్రమున సామ్యవాదచర్చ యనఁ బడును. జల్పము, వితండము నని యింకను రెండు విధములుగా శాస్త్రచర్చ చేయఁ బడును. అద్దానిని జరకసూత్రస్థానమున నిరువదియాఱవ యధ్యాయ మంతయుఁ జూడ వలయును. రసవిభజనము నుగూర్చిన చర్చాసిద్ధాంతములు చాల యాకర్షణీయములుగ నుండును. శాస్త్రమున కుదాహరణ మిది.

కళ

"నిత్యం స్నేహార్ద్రశిరస శ్శిరశ్శూలం న జాయతే,
న ఖాలిత్యం న పాలిత్యం న కేశాః ప్రపతన్తి చ.

చ-సూ-౫-౮౮

బలం శిరఃకపాలానాం విశేషే ణాభివర్ధతే,
ధృఢమూలా శ్చ దీర్ఘా శ్చ కృష్ణాః కేశా భవన్తి చ.

చ-సూ-౫-౮౯

ఇన్ద్రియాణి ప్రసీదన్తి సుత్వ గ్భవతి చామలం,
నిద్రాలాభ స్సుఖం చ స్యాత్ మూర్ధ్ని తైల నిషేవణాత్"

చ-సూ-౫-౯౦

ప్రతిదినమును దలకు నూనె రాచి తల స్నిగ్ధముగా నుండున ట్లుంచ వలయును. ఇందువలన నెప్పటికిఁ గాని తలనొప్పి రాదు. వెంట్రుకలు రాలి పోవు. బట్టతల కాదు. వెంట్రుకలు తెల్లఁబడవు (నెఱయవు). శిరఃకపాలాస్థులలో మంచి బలము కలిగి యుండును. వెంట్రుకల కుదుళ్లు గట్టిపడి పొడవుగాఁ బెరుగును. నల్లగా నుండును. ముఖము, కన్ను

లు, చర్మము, ప్రసన్నము లై మంచికాంతి గలిగి యుండును. రాత్రుల యందు సుఖముగా నిద్ర వచ్చును. ప్రతి నిత్య మిట్లు తలకు నూనె రాచుకొనుటవలన మంచి సుఖము గలుగును. ఇందుకు తైలము.

మహానీలము

శ్లో "ఆదిత్యవల్ల్యా మూలాని కృష్ణసై రేయకస్య చ,
సురసస్య చ పత్త్రాణి ఫలం కృష్ణశణస్య చ.
చ-చి-౨౬-౨౬౮

మార్కవః కాకమాచీచ మధుకం దేవదారు చ,
పృథ గ్దశపలాంశాని పిప్పల్యః త్రిఫలాఞ్జనం.
చ-చి-౨౬-౨౬౯

ప్రపౌణ్డరీకం మంజిష్ఠా లోధ్రం కృష్ణాగురూత్పలం,
ఆమ్రాస్థికర్దమః కృష్ణో మృణాళం రక్తచన్దనం. ౨౭౦
నీలీ భల్లాతకాస్థీని కాసీసం మదయన్తికా,
సోమరాజ్యసన శ్శస్త్రం కృష్ణా పిణ్డీతచిత్రకా. ౨౭౧
పుష్కరార్జునకాశ్మర్యా శ్శామ్రజంబూఫలాని చ,
పృథ క్పంచపలాంశాని తైః పిష్టై రాఢకం పచేత్. ౨౭౨

వైభీతకస్య తైలస్య ధాత్రీరసచతుర్గుణం,
కుర్యా దాదిత్యపాకం వా యావచ్ఛుష్కో భవే ద్రసః. ౨౭౩

లోహపాత్రే తతః పూతం సంశుద్ధ ముపయోజయేత్,
పానే నస్యక్రియాయాం చ శిరోఽభ్యఙ్గే తథైవచ. ౨౭౪

ఏత చ్చక్షుష్య మాయుష్యం శిరస స్సర్వరోగనుత్,
మహానీల మితి ఖ్యాతం పలితఘ్న మనుత్తమం." ౨౭౫

ద్రవ్యకల్పనము

౧ పొద్దుతిరుగు వేళ్లు	తు-	౪౦
౨ నల్లగోరంట(మైదాకు)	,,	,,
౩ తులసి యాకు	,,	,,
౪ నల్ల జనుమాకు	,,	,,
౫ గుంట గలగర	,,	,,
౬ కామంచి(కాచాకు)	,,	,,
౭ యష్టి మధుకము	,,	,,
౮ దేవదారు	,,	,,
౯ పిప్పళ్లు	తు-	౨౦
౧౦ కరక పొట్టు	,,	,,
౧౧ తాని పొట్టు	,,	,,
౧౨ ఉసిరిక పొట్టు	,,	,,
౧౩ నీలాంజనము(సుర్మారాయి)	,,	,,
౧౪ ప్రపౌండరీకము	,,	,,
౧౫ మంజిష్ఠ	,,	,,
౧౬ లొద్దుగ	,,	,,
౧౭ కృష్ణాగరు	,,	,,
౧౮ నల్లకలువలు	,,	,,
౧౯ మామిడిజీడి	,,	,,
౨౦ నల్లని బురదమన్ను	,,	,,
౨౧ తామరతూండ్లు (మట్టిలోనుండునవి)	,,	,,
౨౨ రక్తచందనము	,,	,,
౨౩ నీలిగింజలు	,,	,,
౨౪ జీడి గింజలు	,,	,,
౨౫ అన్నభేది	,,	,,
౨౬ జాజిపూలు	,,	,,
౨౭ బావంచాలు	,,	,,
౨౮ వేగిస చేవ	,,	,,
౨౯ ఖడ్గలోహ చూర్ణము	,,	,,
౩౦ నల్లని మంగవేళ్లు	,,	,,
౩౧ నల్ల చిత్రమూలము	,,	,,
౩౨ పుష్కరమూలము	,,	,,
౩౩ మద్దిపట్ట	,,	,,
౩౪ పెగ్గుమ్మడి పండ్లు	,,	,,
౩౫ మామిడి పండ్లు	,,	,,
౩౬ నేరేడు పండ్లు	,,	,,
౩౭ తానిగింజల నూనె	సేర్లు	౪
౩౮ ఉసిరిక రసము	సేర్లు	౧౬

పాక కల్పనము

పై ప్రమాణములతో వస్తువు లన్నియు సమకూర్చి వేఱువేఱుగా దంచి రసముగఁ గాని కల్కముగఁ గాని తీసి యొకచోఁ గలుప వలయును. ఈరససముదాయములో తానిగింజలనూనె యుసిరికరసమున్ను బోయ వలయును. ఈరస మంతయు సరిగా సమగుఁ బట్టక యుండునట్లును మాడి పోక యుండునట్లును నిప్పులపైఁ గాని, మండు వేసవి యెండయందుఁ గాని నూనెమాత్రము మిగులునట్లు పాకము చేయ వలయును. ఇట్లు సిద్ధమైనదానిని వడియఁ బోసి యినుపగిన్నెయందుఁ గాని యినుపకుండలోఁ గాని జాగ్రత్తగా నుంచ వలయును.

ప్రయోగము

ఈ తైలమును వయస్సు, జఠరాగ్ని, కాలము, వీని బలాబలముల ననుసరించి మాత్రాప్రమాణముగఁ ద్రాగ వచ్చును. నస్యము చేసికొన వచ్చును. తల కంటుకొన వచ్చును (అభ్యఙ్గము). ప్రతి నిత్యము తలకు రాచుకొన వచ్చును.

ఉపయోగము

నేత్రరోగములను రానీయదు. కనులకుఁ జలువ చేయును. దంతాదికముల పటిమ సడల నీయక యాయుష్యమును స్థిరముగా నుంచును. నెఱసిన వెండ్రుకలను నల్లఁగాఁ జేయును. సకలశిరోరోగములను బోఁగొట్టును. శిరోవ్యాధులను గలుగ నీయదు. ఒకవేళ నజాగ్రత్తవలనఁ గాలకర్మగతుల ననుసరించి తల నెఱయుట వెండ్రుకలు రాలి పోవుట, ముఖముపై ముడుతలు వచ్చుట, వెండ్రుకలు పొగచూరిన ట్లగుట సంభవించిన

చో నస్యములతో శోధించ వలయును. తలకు, ముఖమునకు, తైలములు నితరలేపములు నుపయోగించ వలయును.

“ఖాలిత్యే పలితే వల్యాం హారిలోమ్ని చ శోధితం,
నస్యై స్తైలై శ్శిరోవక్త్ర ప్రలేపై శ్చాప్యుపాచరేత్.”

చ-చి-౨౬-౨౬౩

పలితహర నస్యతైలము

“క్షీరాత్ సహచరాద్ భృంగరాజాచ్చ సురసా ద్రసాత్,
ప్రస్థై స్తైలకుడవ స్సిద్ధో యష్ట్యాహ్వాపలకల్కితః.”

చ-చి-౨౬-౨౬౪

“సిద్ధ శ్శిలాసనే భాణ్డే మేష శృంగ్యఞ్జనేషు స్థితః,
నస్యం స్యాద్ ద్విషజా సమ్యగ్ యోజితం పలితాపహం.”

చ-చి-౨౬-౨౬౫

ద్రవ్య కల్పనము

౧ పాలు (ఆవుపాలు (శ్రేష్ఠము)	సేరు	౫ నువ్వులనూనె (నల్లనువ్వులు (శ్రేష్ఠము)	సే ౧/౪
౨ గోరింటాకు రసము	,, ,,		
౩ గుంటగలగర సమూలరసము	,, ,,	౬ యష్టిమధుకము	తు. ౪
౪ తులసి యాకు రసము	,, ,,		

పాక కల్పనము

యష్టిమధుకమును గల్కము చేసి కలుప వలయును. నాలుగైదు దినములు మొదట ఈ రసకల్కములతో నూనెను గలిపి యూర నిచ్చుట

మంచిది. పాలు తరువాత వేయ వలయును. పాలు చేర్చుటతోడనే పాక శుద్ధికిని నూనె తరళము నుండుటకును మంచినీళ్లు నాలుగు సేర్లు కలిపి సన్నని మంటపై నూనెమాత్రము మిగులునట్లును గంటకుండునట్లు కాఁచ వలయును. ఇట్లు సిద్ధమైననూనె నొక నల్లని గాజుకుండలోఁ గాని వేగిస చేవతోఁ జేయఁ బడినకుండయందుఁ గాని, మేక, దున్నపోతు మున్నగు జంతువులకొమ్ములలోఁ గాని పోసి భద్రము చేయ వలయును.

ప్రయోగము

మర్శన నస్యము చేయ వలయును. నస్యవిధానము ననుసరించి యాహారవిహారము లుండ వలయును.

ఉపయోగము

వెంట్రుకలు నెరయుటను బోఁ గొట్టును. నిగనిగలాడు దీర్ఘకేశములను బ్రసాదించును. ముఖము ముడుతలు తీరి గంభీరముగాఁ గాంతి మంతముగా నుండునట్లు చేయును.

ముఖ లేపనము

"క్షీరం ప్రియాలయష్ట్యాహ్వా జీవకాద్యోగణ స్తిలాః,
కృష్ణా వక్త్రే ప్రలేప నస్స్యాత్ హారిలోమనివారణః."

చ-చి-౨౬-౨౬౮

చారపప్పు (మొక్కిగింజలు), అతిమధురము, తిప్పసత్తు, నేలగుమ్మడిగడ్డ, నూనె గుంత (నాగలి) గింజలు, పిల్లిపీచర, పెన్నేరు (డొమ్మడోలు) గింజలు, తెల్ల సుగంధిపాల, యష్టిమధుకము, మనుబాల (అడవి

పాలకూర), నువ్వులు (నల్లనివి యైన మంచివి. లేకున్న తెలుపు) తెలుపులు మధ్యమము), ఇవి యొక్కొక్క తులము చొప్పున నన్నిటిని సమకూర్చుకొని యావుపాలతో (పచ్చివి) బాగుగా నూరి ముఖమునకు లేపము చేయవలయును. (పట్టు వేయవలయును). పోగ నూరినట్లు పచ్చగా నెట్టగాఁ గనుపడు వెంట్రుకలు నిగనిగ లాడుచు నల్లగా మారి పోవును. ముఖమునకుఁ గాంతి కలుగును.

శిరోలేపము

"తిలా స్సామలకా శ్శైవ కింజల్కం మధుకం మధు.
బృంహయే ద్రంజయే చ్చైత త్కేశా న్మూర్ధ్ని ప్రలేపనాత్."
చ-చి-౨౬-౨౬౯

నువ్వులు, ఉసిరిక పప్పు, తామరపువ్వులలోని కేసరములు, యష్టిమధుకము, మానవస్తపు తేనె యొక్కొక్క తులము సమకూర్చుకొని నూరించవలయును. మిక్కిలి పాలిపోయిన వస్త్రమున మొదట్ట వలయును. తేనె కలిపి బాగుగాఁ దాని నూరవలయును. దీనిని బొబ్బలు లాగు నట్లు తలకు రాచినమొదలు దెబ్బతిన్న వెంట్రుకలు నల్లబడును. కుదుళ్లు గట్టిపడి వెంట్రుకలు నూరిచి పండుగాఁ బెరుగును

కల్ప యనుట కుదాహరణ మిది

మహాసిద్ధతైలము సిద్ధము చేయుట యందుఁ గలసమ్యక్పాక విధానమునను, శాస్త్ర సమ్మతమైన యోగములను చికిత్సావిధానమున నస్య తైల ముఖలేప శిరోలేపనములను గల్పి సౌందర్యపోషణమునను, స్పష్టముగఁ దెలియఁ జేయుట యీ విశిష్టగ్రంథకర్త నైపుణ్య మంతయు లోకాశ్చర్యకరమగు కల్పనారూపమే యని గుర్తించ వలయును. అతిక్లిష్ట తత్త్వ

ప్రసంచయము మహోత్కృష్టార్థద్యోతకము దుస్తరతర సాధనోపాదేయము నగు మహాత్మ్యమవిషయమును, చాలా సరసముగ మిగుల సరళముగ బహు సంగ్రహముగ నతివిశాలముగ నిత్యానుష్ఠానయోగ్యముగ సమగ్రచర్యాబద్ధిష్ఠ్యాతముగ లోకసామాన్యమున వ్యాపింపఁ జేయుటకై వేదమువలె శాస్త్రమువలెఁ గళవలెఁ దీర్చి దిద్ది వెలువరింపఁబడిన యాయుర్వేదము.

౧. ఆయుర్వేదము:—ఆయుష్యమును గాలప్రమాణాదులతోఁ దెలియఁ జేయునది.

౨. ఆయుర్వేద శాస్త్రము:— ఆయుష్యమును సంరక్షణమును వివిధోపాయములతోఁ దెలియఁ జెప్పి కాపాడుకొనునట్లు శాసించును.

3. ఆయుర్వేద కళ:— ఆయుస్సౌఖ్యసాధనాభ్యసనము లగు క్రియావిశేషకౌశల్యమును బోధించునది.

త్రివిధపదప్రమాణపరిపూర్ణతము, ప్రత్యక్షఫలప్రదమ్మి యగు నీ శాస్త్రావతరణమునకు రెండు కథలు గలవు.

మొదటి కథ

తపము వేదాధ్యయనము బ్రహ్మచర్యము ఉపవాస వ్రతాదికము లగు వ్రతనియమానుష్ఠానతత్పరులై యున్న మనుష్యులకు నియమభంగకరములు ప్రాణాపాయకరములుగా ననేకవ్యాధు లుత్పన్నము లయ్యెను. పరోపకారనిరతు లగుమహర్షు లిద్దానిని బురస్కరించుకొని వీరియందుఁ గనికరము గలవారై యీ రోగపరిహారమున కుపాయ మాలోచించుటకు హిమవత్పార్శ్వభాగమున నొక మహాసభను సమావేశపఱచిరి. జమదగ్ని వసిష్ఠ, భృగు, భరద్వా, జాంగిరః ప్రభృతులు నలువదినలుగు రెన్నిక గల బ్రహ్మర్షులును, మఱికొందఱును నీసమావేశమునందుఁ బాల్గొనిరి.

ధ,ర్మార్థ, కామ, మోక్షసాధనమునకు మూల ముత్తమ మైనయారోగ్యము. రోగము లిట్టి యారోగ్యమును జీవిత శ్రేయమును హరించు చున్నవి. ఈవ్యాధులవలన మనుష్యులకుఁ దమవ్రతనియమానుష్ఠానములందు గొప్ప యంతరాయము కలుగు చున్నది. ఈవ్యాధులయొక్క ప్రశమనమున కేమి యుపాయము? అని చర్చ ప్రారంభ మయ్యెను. ఉపాయాన్వేషణమునకు ధ్యానయోగమగ్ను లగుమహర్షుల కీ యర్థము గోచరించెను. "అమరాధిపతి యగునింద్రుఁ డీసమస్య నున్న దున్నట్లు పరిష్కరింపఁ గలఁడు. అతని యొద్దకు వెళ్లుట మంచిది." యని యీప్రశ్నమును విచారించుట కింద్రభవనమున కెవరువెళ్ల వలయు నను మీమాంస ప్రారంభ మయ్యెను. "ఈపరమార్థమున నన్ను నియోగింపుఁ"డని వెంటనే భరద్వాజుఁ డనెను. పరిషత్తనుమతించెను. పరిషదభ్యనుజ్ఞచే భరద్వాజుఁ డింద్రభవనమునకు వెళ్లెను. సురర్షిగణపరివృతుఁ డై తేజోవిరాజితుఁ డై యున్న యింద్రుని జూచెను. జయాశీస్సుల నభినందించెను. ఇచట జరిగినసమావేశోదంత మంతయుఁ జెప్పెను. సమస్తప్రాణి సముదాయమునకును భయంకరము లగు నేకవ్యాధులు సంభవించిమర్త్యలోక మాకులముల వాలైనది. వాని నివారణోపాయ మున్న దున్నట్లు నా కనుగ్రహింపు మమరప్రభూ! యని నేర్పరి యగు భరద్వాజుఁ డింద్రు నభ్యర్థించెను. పరమర్షి యగుభరద్వాజుఁడు మంచి ప్రజ్ఞాశాలి యని యింద్రుఁడు గ్రహించి యారోగ్యరక్షణమును వ్యాధిప్రశమనమును బ్రధానోద్దేశముగాఁ గలిగి పవిత్రము శాశ్వతము బ్రహ్మోపదేష్టము నగునాయుర్వేదమును తుచ తప్పకుండ నున్న దున్నట్లు హేతులింగౌషధజ్ఞానపూర్వకముగ స్కంధత్రయాత్మకమును కొద్ది కొద్ది సూత్రములుగ భరద్వాజున కుపదేశించెను.

అనంత మగు నాయుర్వేద మంతయుఁ దదేకనిష్ఠతో నా

మహర్షికోద్దిష్టకాలముననే యింద్రుఁడు చెప్పినట్లంతయు గ్రహించెను. తా
నాయనుష్ఠానమున జరా వ్యాధి మృత్యునిరసనము, నాయుర్వేదపురుషార్థ
ప్రతిపాదితము నగు దీర్ఘాయుష్యము నొందెను. ఆమహర్షులందఱకు నా
యుర్వేదము తెలియఁ జెప్పెను. "అగ్నివేశ, భేల, జతూకర్ణ, పరాశర,
హారీత, క్షారపాణు"లను నలుగురు శిష్యుల కీ విజ్ఞాన మంతయు నుపదే
శించెను. అధీతి బోధాచరణములుగఁ దా మభ్యసించిన యాయుర్వేద
మును దమ తమ పేర్లతో గ్రంథములను రచించియు, మహారాజవైద్యులుగఁ
జికిత్సల నొనరించియు వారు లోకమునందు మించినమంచిప్రచారము
చేసిరి.

రెండవ కథ

యదృచ్ఛాలబ్ధభిక్షాచరణము, అహింసాత్మక ధ్యాన సేకరణము,
వృత్తిగాఁ గలిగి బ్రహ్మధ్యానానందరతు లగుహిమవద్వాసులు "భృ;
గ్వఙ్గి, రోఽత్రి, వసిష్ఠ, కశ్య, పాగస్త్య, పులస్త్య, వామదే, వాసిత, గౌత
మ" ప్రభృతులు పదుగురు బ్రహ్మర్షులు లోకానుగ్రహార్థము గ్రామీణు
లను యోగ్యులనుగా జేయ వలయు నను నుద్దేశముతో గ్రామములందు
నివసింప మొదలిడిరి. గ్రామ్యము లగు నోషధులను దజ్జనితఫలధాన్యము
లను నాహారముగ నుపయోగింపఁ బ్రారంభించిరి. గ్రామ్యమగు నీయాహార
సంపదచే సోమరితనము ననారోగ్యము వీరిని బట్టుకొనుటచే వీరు ప్రాయి
కముగఁ గర్మానుష్ఠానమునందుసైతము మోపిక లేనివా రైరి. ఇందుకుఁ బ్ర
తీకార మేమి చేయవలయు నని యోచించుటకుఁ గూడ శక్తి చాలనివా
రైరి. తుద కందఱు నిది గ్రామవాసమువలని దోషముగా భావించిరి. దే
వావాసము, దివ్యౌషధీప్రభవస్థానము, సహస్రాక్ష రక్షితము,నగు తమ
పూర్వదేశమునకు హిమవంతమునకుఁ దిరిగి వెళ్లిరి. స్వస్థానమునకుఁ

జనుదెంచిన యీమహర్షులను జూచి యింద్రుఁడు జ్ఞానతపోధను లగుబ్రహ్మ
ర్షులకు స్వాగత మొసంగెను. అనునయమున నిట్లనెను. ధ్వని మాఱినది.
రూపము మాసినది. గ్రామవాసమువలని బడలిక మీయందుఁ గనుపడు
చున్నది. సుఖరహితము దుఃఖానుబంధము నైన గ్రామవాస మెంతయైనను
రోగములకు మూలము. పుణ్యవంతు లగుమీరు ప్రజాఽనుశిక్షణమునకు
లోకానుగ్రహార్థము గ్రామవాసము చేసితిరి. కాని తమ శరీరరక్షణమున
కిది మంచికాలము. బ్రహ్మర్షు లగుతమకు నాయుర్వేద ముపదేశించుటకుఁ
గూడ నిది తగినకాల మై యున్నది. నాయొక్కయు నాప్రజలయొక్కయు
హితమును గోరి యమరవైద్యు లగు నశ్వినీదేవతలు నాకీ యాయుర్వేద
ము ననుగ్రహించి యిచ్చిరి. అశ్వినులకు దక్షప్రజాపతియుఁ బ్రజాపతి యగు
దక్షునకు బ్రహ్మయుఁ బూర్వ మీ యాయుర్వేద ముపదేశించిరి. జరా
వ్యాధిబహుళము, దుఃఖానుబంధము నగు నల్పాఽయువుతోఁ బ్రజలు
బాధ పడుచున్నారు. దీనివలనఁ బ్రజలలో నింద్రియనిగ్రహము, నియమ
వర్తనము, వేదపరిధానాధ్యయనతపఃపాలనములు తగ్గిపోయినట్లు తెలియ
నైనది. జరావ్యాధిప్రశమనము, నాయుర్వర్ధకము, ఉత్సాహజనకము, క
ల్యాణప్రదము, సర్వభూతాఽశ్రయము నగు నాయుర్వేదము నేను మీ
కొసంగుచున్నాను. భూతదయావాత్సల్యములు కలిగి లోకానుగ్రహార్థము
బ్రహ్మచేఁ బ్రకాశిత మై మహర్షులచే ననుష్ఠింపఁ దగినది యై యున్నయా
యుర్వేదము నావలన గ్రహించి, గృహీతార్థముఁ సమ్యగ్ధారణమునఁ బ్రజా
హితార్థము వెల్లడిఁ జేయుటకు మీరు సిద్ధము గండు. అనంతపుణ్యప్రద మై
న యీకర్మానుష్ఠానము మీకుఁ జాలా ముఖ్య మైనది. ఇంద్రుఁ డిట్లు చెప్ప
఼గనే మహర్షు లానందమున నతని నభినందించిరి. పిమ్మట దేవపతి యా బ్రహ్మ
ర్షులకు నాయుర్వేద మొప్పునట్లు చెప్పెను. ఇచట నాయుర్వేదప్రధానము
లగు రసాయనములు నోషధులయాకృతులు రసాయనసేవనమునఁ గావల

సిన విధానములు చెప్పఁబడి యున్నవి. చరక చికిత్సాస్థానమునఁ బ్రథమాధ్యాయమునందు "ఆయుర్వేదసముత్థానీయము" అను నాల్గవ పాదమున నీవిశేషములు చూడ నగును. తదుపరి యింద్రానుగృహీత మగు నాయుర్వేదమును మహర్షులు గ్రహించి యనుష్ఠించి లోకమున వ్యాప్తి నొందించిరి. కథలయొక్క మూలము దిగువరీతిగాఁ గలదు.

ప్రథమ కథాఽనుసరణి

శ్లో॥ "విఘ్నభూతా యదా రోగాః ప్రాదుర్భూతా శ్శరీరిణాం,
తపోపవాసాధ్యయన బ్రహ్మచర్యవ్రతాఽయుషాం.

చ-సూ-౧-౬

తదా భూతే ష్వనుక్రోశం పురస్కృత్య మహర్షయః,
సమేతాః పుణ్యకర్మాణః పార్శ్వే హిమవత శ్శుభే.

చ-సూ-౧-౭

అఙ్గిరా జమదగ్నిశ్చ వసిష్ఠః కశ్యపో భృగుః,
ఆత్రేయో గౌతమ స్సాఙ్ఖ్యః పులస్త్యో నారదో ఽసితః ౮

అగస్త్యో వామదేవశ్చ మార్కణ్డేయాశ్వలాయనౌ,
పారిక్షి ర్భిక్షు రాత్రేయో భరద్వాజః కపిఞ్జలః. ౯

విశ్వామిత్రాశ్మరథ్యౌచ భార్గవ శ్చ్యవనో ఽభిజిత్,
గార్గ్య శ్శాణ్డిల్యకౌణ్డిన్యౌ వార్క్షి ర్దేవల గాలవౌ. ౧౦

సాఙ్కృత్యో బైజవాపిశ్చ కుశికో బాదరాయణః,
బడిశ శ్శరలోమాచ కాప్యకాత్యాయనా వుభౌ. ౧౧

కాఙ్కాయనః కైకశేయో ధౌమ్యో మారీచ కాశ్యపౌ,
శర్కరాక్షో హిరణ్యాక్షో లోకాక్షః పైఙ్గి రేవచ. ౧౨

శౌనక శ్శాకునేయశ్చ మైత్రేయో మైమతాయనిః,
వైఖానసా వాలఖిల్యా స్తథా చాన్యే మహర్షయః. ౧౩

బ్రహ్మజ్ఞానస్య నిధయో దమస్య నియమస్య చ,
తపస స్తేజసా దీప్తా హూయమానా ఇ వాగ్నయః. ౧౪

సుఖోపవిష్టా స్తే తత్ర పుణ్యాం చక్రుః కథా మిమాం,
ధర్మార్థకామమోక్షాణా మారోగ్యం మూల ముత్తమం. ౧౫

రోగా స్త స్యాపహర్తారః శ్రేయసో జీవితస్య చ,
ప్రాదుర్భూతో మనుష్యాణా మన్తరాయో మహా నయం. ౧౬

క స్స్యా త్తేషాం శమోపాయ ఇ త్యుక్త్వా ధ్యాన మాస్థితాః,
అథ తే శరణం శక్రం దదృశు ర్ధ్యానచక్షుషా. ౧౭

స వక్ష్యతి శమోపాయం యథావ దమరప్రభుః,
క స్సహస్రాక్షభవనం గచ్ఛే త్ప్రష్టుం శచీపతిం. ౧౮

అహ మర్థే నియుజ్యేయ మ త్రేతి ప్రథమం వచః,
భరద్వాజో ఽబ్రవీ త్తస్మా దృషిభి స్స నియోజితః. ౧౯

స శక్రభవనం గత్వా సురర్షిగణమధ్యగం,
దదర్శ బలహన్తారం దీప్యమాన మి వానలం. ౨౦

సో ఽభిగమ్య జయాశీర్భి రభినన్ద్య సురేశ్వరం,
ప్రోవాచ భగవా ధీమా నృషీణాం వాక్య ముత్తమం. ౧౨

వ్యాధయో హి సముత్పన్నా స్సర్వ ప్రాణిభయఙ్కరాః,
త ద్బ్రూహి మే శమోపాయం యథావ దమరప్రభో! ౨౨

తస్మై ప్రోవాచ భగవా నాయుర్వేదం శతక్రతుః,
పదై రల్పై ర్మతిం బుద్ధ్వా విపులాం పరమర్షయే. ౨౩

హేతులిఙ్గౌషధజ్ఞానం స్వస్థాఽతురపరాయణం,
త్రిసూత్రం శాశ్వతం పుణ్యం బుబుధే యం పితామహః. ౨౪

సో ఽనన్తపారం త్రిస్కన్ధ మాయుర్వేదం మహామతిః;
యథావ దచిరా త్సర్వం బుబుధే తన్మనా మునిః. ౨౫

తే నాఽయు రమితం లేభే భరద్వాజ స్సుఖాన్వితః,
ఋషిభ్యో ఽనధికం తచ్చ శశం సానవశేషితం. ౨౬

ఋషయశ్చ భరద్వాజా జ్జగృహు స్తం ప్రజాహితం,
దీర్ఘ మాయు శ్చికీర్షన్తో వేదం వర్ధన మాయుషః. ౨౭

మహర్షయ స్తే దదృశు ర్యథావత్ జ్ఞాన చక్షుషా,
సామాన్యంచ విశేషంచ గుణాన్ ద్రవ్యాణి కర్మచ. ౨౮

సమవాయంచ తత్ జ్ఞాత్వా తన్త్రోక్తం విధి మాస్థితాః,
లేభిరే పరమం శర్మ జీవితం చా ప్యనశ్వరం. ౨౯

అథ మైత్రీపరః పుణ్య మాయుర్వేదం పునర్వసుః,
శిష్యేభ్యో దత్తవాన్ షడ్భ్యః సర్వభూతానుకమ్పయా. ౩౦

అగ్నివేశశ్చ భేలశ్చ జతూకర్ణః పరాశరః,
హారీతః క్షారపాణిశ్చ జగృహు స్తం మునే ర్వచః. ౩౧

బుద్ధి ర్విశేష స్త్వ త్రాஉసీ దుపదేశాన్తరం మునేః.
తన్త్రస్య కర్తా ప్రథమ మగ్నివేశో యతోஉభవత్. 3౨

అథ భేలా ఉదయ శ్చక్రుః స్వం స్వం తన్త్రం కృతానిచ."
3౨౪

ద్వితీయ కథాஉనుసరణి

సూ॥ "ఋషయః ఖలు కదాచి చ్ఛాలీనాః; యాయావరాశ్చ, గ్రామ్యౌషధ్యాహారా స్సన్తః, సాంపన్నికాః, మన్దచేష్టాః, నాతికల్యాశ్చ బభూవుః. తే సర్వాసా మితికర్తవ్యతానా మసమర్థా స్సన్తః, గ్రామ్యవాసకృత మాత్మదోషం మత్వా పూర్వనివాన మపగతగ్రామ్యదోషం, శివం, పుణ్య, ముదారం, మేధ్య, మగమ్య మసుకృతిభిః, గఙ్గాప్రభవ మమరగంధర్వకిన్నరానుచరిత, మనేకరత్ననిచయ మచిన్త్యాద్భుతప్రభావం, బ్రహ్మర్షిసిద్ధచారణానుచరితం, దివ్యతీర్థౌషధీప్రభవ, మతిశరణ్యం, హిమవంత, మమరాధిపతిగుప్తం జగ్ముః. భృ, గ్వంగిరో ఉత్రి, వసిష్ఠ, కశ్య, పాగస్త్య, పులస్త్య,వామదే, వాసిత, గౌతమప్రభృతయో మహర్షయః."

చ-చి-అ-౧-పా-౪-సూ-3

సూ॥ "తా నిన్ద్రి స్సహస్రదృ గమరగురు రబ్రవీత్. స్వాగతం బ్రహ్మవిదాం జ్ఞానతపోధనానాం బ్రహ్మర్షీణాం. అస్తి నను వో గ్లానిరప్రభావత్వం,వై స్వర్యం,వై వర్ణ్యంచ గ్రామ్యవాసకృత మసుఖమసు ఖానుబంధంచ.గ్రామ్యో హి వాసో మూల మశస్తానాం. తతకృతః పుణ్యకృద్భి రనుగ్రహః ప్రజానాం. స్వశరీర మవేక్షి

తుం కాలః. కాల శ్చాయు మాయుర్వేదోపదేశస్య బ్రహ్మర్షీణాం. ఆత్మనః ప్రజానాం చానుగ్రహార్థ మాయుర్వేద మశ్వినౌ మహ్యం ప్రాయచ్ఛతాం. ప్రజాపతి రశ్విభ్యాం. ప్రజాపతయే బ్రహ్మ.”

“ప్రజానా మల్ప మాయు ర్జరావ్యాధిబహుళ మసుఖ మసుఖానుబద్ధ మల్పత్వా దల్పతపో, దమ, నియమ, దానాధ్యయన సఞ్చయం మత్వా. పుణ్యతమ, మాయుఃప్రకర్షకరం, జరావ్యాధిప్రశమన, మూర్జస్కర, మమృతం, శివం, శరణ్య, ముదారం భవన్తో మత్త శ్శ్రోతు మర్హత. అథోపధారయితుం ప్రకాశయితుంచ ప్రజానుగ్రహార్థ మార్షం బ్రహ్మ చ ప్రతి మైత్రీం కారుణ్య మాత్మన శ్చానుత్తమం పుణ్య ముదారం బ్రాహ్మ మక్షయం కర్మేతి.”

చ-చి-అ-౧-పా-౪-సూ-౪

సూ॥ “త చ్ఛ్రుత్వా విబుధపతివచన మృషయ స్సర్వ ఏ వామరవర మృగ్భి స్తుష్టువుః. ప్రహృష్టాశ్చ తద్వచన మభినన్దు శ్చేతి.”

చ-చి-అ-౧-పా-౪-సూ-౫

సూ॥ “అథ ఇన్ద్రః త దాయుర్వేదామృత మృషిభ్య స్సంక్రామ్యోవాచ. ఏత త్సర్వ మనుష్ఠేయం. అయంచ శివః కాలః రసాయనానాం దివ్యా శ్చౌషధయో హిమవత్ప్రభవాః ప్రాప్తవీర్యాః.”

చ-చి-అ-౧-పా-౪-సూ-౬

శ్లో॥ “దివ్యానా మోషధీనాం యః ప్రభావ స్స భవద్విధైః,
శక్య స్సోఢు మశక్యస్తు సాక్ష త్సోఢు మకృతాత్మభిః.

చ-చి-౧-౪-౯

ఓషధీనాం ప్రభావేణ తిష్ఠతాం స్వేచ కర్మణి,
భవతాం నిఖిలం శ్రేయః సర్వ మే వోపపత్స్యతే."

చ-చి-౧-౪-౧౦

ఈ రెండు కథలున్ను నగ్నివేశతంత్రి మగు "చరకసంహిత" యందే కలవు. మొదటికథ యాయుర్వేదశాస్త్రారంభమునకుఁ జరిత్రాత్మక మైన యుపోద్ఘాతముగను, రెండవకథ యాయుర్వేదచికిత్సారంభమునకు రసాయనసేవానుష్ఠానరూప మైన తొలిపలుకుగను, జెప్పఁబడినవి. ఉపక్రమోపాదానము లిట్లు గలయాయుర్వేదశాస్త్ర మిందుని యొద్దనుండి గ్రహింపఁబడిన పిమ్మట మహర్షులీ విధానము ననంతముఖముల విమర్శించిరి. ఉద్భిజ్జము లగు నోషధులయందును, ఖనిజము లగురస, రత్న, లోహ, పాషాణములయందును గల రస గుణ వీర్య విపాకప్రభావములు పంచభూతాత్మకములుగఁ దెలిసికొనఁ బడినవి. ఈసముదాయమునంతయు ద్రవ్యభాగముగ వేఱుపఱచిరి. ఇందలి విశేష మేమన ద్రవ్యసంచయమునందుఁ గల రసగుణవీర్యవిపాకములను వెనవేసికొని ప్రభావమనునొక దివ్యశక్తి యున్నట్లు గ్రహింపఁ బడినది. ఆశక్తి ననుసరించి యాద్రవ్యము విశేషగుణకారిగాఁ బరిణామము చెందును. ఈచర్యావిధానము ద్రవ్యవిమర్శనలయందుఁ జూపింపఁ బడును. దృష్టార్థముగఁ ద్రిదోషప్రధాన మైనరోగసంఘాతమును విడఁదీసిరి. కాలవయఃప్రభావప్రమాణములను బరిశీలించి చికిత్సాసూత్రమును వేఱు చేసిరి. పరోపయోగమున సుగమాభిగమ్యముగ నుండుటకై యథాయోగ్యముగ నాయుర్వేదశాస్త్రమంతయుఁ దంత్రసంజ్ఞతో నెనిమిది భాగములు (అఙ్గములు)గ విభజించిరి. అందీ విభాగము గమనింపఁ దగినది.

సూ॥ "తస్యాఽయుర్వేదస్యాష్టా వఙ్గాని;తద్యథా:—కాయచికిత్సా,
శాలాక్యం, శల్యాపహర్తృకం, విషగరవైరోధికప్రశమనం,
భూతవిద్యా, కౌమారభృత్యం,రసాయనాని,వాజీకరణ మితి."
చ-సూ-౩౦-౨౮

పూర్వోద్దిష్టయశఃప్రభాపూత మగు నా యాయుర్వేదమునకు నెనిమిది యఙ్గములు కలవు. అవి యీరీతిగా నున్నవి.

౧. కాయచికిత్స:— వాత, పిత్త, కఫముల హెచ్చుతగ్గులవలన శరీరమునఁ గలుగు వ్యాధులకుఁ జేయుచికిత్స.

౨. శాలాక్యం. (ఊర్ధ్వాంగచికిత్స):— మెడకొలఁకులకుఁ బైభాగమునఁ గల కనులు ముక్కులు చెవులు దంతములు మున్నగు నవయవములయందుఁ గలుగు పటలము, వ్రణములు, నితరవ్యాధులలో శలాకలతోను (కడ్డీలు, శస్త్రములు నేత్రపటలములను దొలగించుట, నేత్రవ్రణములను గీకి వేయుటకు నుపయోగించునవి)నస్య, అంజన, లేఖన క్షాళన, క్రియావిశేషములతోను జేయు చికిత్స. "శలాకాపటలవేధినీ,, తస్యాః కర్మ శాలాక్యం."

౩. శల్యచికిత్స. (శల్యతన్త్రము):— ఎముకలు, కొయ్యలు, ఇనుప ములుకులు, బాణములు, జంతువుల కోఱలు శరీరమునం దేభాగమునఁ గ్రుచ్చుకొనినను విఱిగినను ఛేదించి భేదించి తీసివేసి తిరిగి కుట్టి బాగుచేయు చికిత్స.

౪. విష చికిత్స. (అగదతన్త్రము):— పాముకాటు, తేలు పోటు, ఇతరవిషజంతువులకాట్లు, (పిచ్చికుక్క, ఎలుక, చుంచెలుక, విషపు

పురుగులు), కృత్రిమవిషప్రయోగము(వశ్యార్థ ముపయోగించు మందులు), వీనియందును విషజంతువులు రాకుండునట్లును, జనపదోద్ధ్వంసకము లగు వ్యాధులు లేకుండునట్లును, జేయు చికిత్స.

౫. భూత చికిత్స. (భూత తంత్రము):—దిన,మాస, సంవత్సర క్రమముగఁ బసిపిల్లలకును, బెద్దలకును నావహించు బాలగ్రహ, యక్ష, రక్షః, పిశాచాదిక బాధానివారణార్థము బలి, మఙ్గళ, జప, దాన, హోమములచేఁ జేయు చికిత్స.

౬. కౌమారభృత్యము. (బాల తన్త్రము):— శిశుపోషణ, రక్షణములయందుఁ జేయు చికిత్స.

౭. రసాయన చికిత్స.(రసాయన తన్త్రము)·— ముసలితనము రాకుండ, మృత్యువు ముట్టకుండ, వ్యాధులు సోఁకకుండ,స్థిరతరపటుత్వము నిలిచి యుండునట్లు చేయు చికిత్స.

౮. వాజీకరణ చికిత్స. (వృష్య తన్త్రము):— యౌవనపు పొంకము,పొంగు,బింకము,సడలి పోకుండునట్లును, సర్వదా స్త్రీసేవాదుల యందు సడలి పోకుండునట్లు చేయు చికిత్స.

ఇది తంత్రవిభాగము. సర్వతంత్రసామరస్యముగ నొక్కరే యీచికిత్సావిధాన మంతయు నడిపింప వచ్చును. లేదా యీవిభాగముల యందలిప్రత్యేకగుణవిశిష్టత ననుసరించి వేఱువేఱుగా నైనను జికిత్స జరిగింప వచ్చును. ఎన్ని మెలికలు త్రిప్పినను మానవశరీరము సర్వాఙ్గసుందరముగ, సౌష్ఠవముగ, నున్ననాఁడే దానిమనుగడకు నిరుపద్రవశాంతి, నిర్భరానందము, శాశ్వతసౌఖ్యము నలవడును. లేకున్న సర్వము సంపూర్ణానుస్వారము.

ఆరోగ్యరక్షణము, చిరంజీవిగ మానవశరీరమును గాపాడుటయుఁ బ్రధానోద్దేశములుగాఁ గల యాయుర్వేదచికిత్సావిధానమునందుఁ బ్రవర్తకుల సంప్రదాయ సంప్రధానముల ననుసరించి యనుసంధానమున రాను రాను వేఱువేఱుగా రెండు మార్గము లేర్పడినవి. వ్యాధినిదాన, పూర్వరూప, ఉపశయ, సంప్రాప్తులతోఁ గూడిన రోగనిదాన మంతయు నభిన్నముగ నొకే సంప్రదాయమునఁ బర్యాప్తమై యున్నది. ద్రవ్యసంస్థిత మగు రసగుణవీర్యవిపాకప్రభావాదులయందుఁ గాని దేశ, కాల, వయః, ప్రమాణముల ననుసరించి నడుప వలసిన యాహార విహారములయందుఁ గాని, యీ రెండు మార్గములయం దేమాత్రమును భేదము లేదు. అం దొక మార్గమునకు "బ్రాహ్మసంప్రదాయము, బ్రాహ్మసిద్ధాంతము, బ్రాహ్మచికిత్సావిధానము" అని వ్యవహారము. మఱియొక దానికి, "శైవసంప్రదాయము, శైవసిద్ధాంతము, శైవచికిత్సావిధానము" అని వ్యవహారము.

బ్రాహ్మచికిత్సా విధానము.

ఓషధులు ప్రధానముగను, రస, రత్న, లోహ, పాషాణములానుషంగికముగను జెప్పఁ బడినవి. ఈచికిత్సావిధానమునకుఁ జతుర్ముఖుఁ డగు బ్రహ్మనుండి ప్రవర్తృత్వము చెప్పఁ బడి, బ్రహ్మానుసంధానముగఁ బ్రశ్నోత్తరరూపమునఁ బ్రచారమునకు వచ్చిన దగుటవలనను, పార్వతి ప్రశ్నించుటచే భవ భవానీప్రశ్నోత్తర రూపమునఁ బ్రచారమునకు వచ్చిన దగుటవలనను, శివసంబంధ మగు పాదరసము ప్రధానసాధనముగఁ గలది యగుటచేతను నీ సంప్రదాయమున కీ వాడుక కలిగినది.

శైవీచికిత్సావిధానము

రసములు ప్రధానముగను రత్న లోహపాషాణములతో, నోషధు లానుషంగికములు గను, జెప్పఁ బడినవి. ఈచికిత్సావిధానమునకుఁ గైలాసవాసి యగు శివుఁడు ప్రవర్త. శివాను సంధానముగ వచ్చిన దగుట వలనను నీచర్యాసంబంధమునం దంతయు రసమునఁ బాదరసమని తెలియ వలయును.

చికిత్సాసంప్రదాయములు వేఱువేఱుగఁ గనఁబడుచున్నను బ్రకృతిపరిశీలనాదికపరిణామఫలములు సమానముగ నొకటియే యగుటవలన రెండువిధము లగు చికిత్సాసంప్రదాయములును పరస్పరానుషంగములుగ బహుళవ్యాప్తములై యుభయసంప్రదాయప్రవర్తలకును నామోదితములై యనుసరణీయములై వ్యవహారమునకుఁ దేఁబడినవి. నిజమునకిది యొకపెద్ద విభేదము కాదు. బ్రాహ్మసంప్రదాయమునందుఁ జేయఁబడిన ద్రవ్యపరిశోధనల విశేషఫలరూపమే శైవీసంప్రదాయసిద్ధాంతసరణి యని నిష్పన్నముగఁ జెప్ప నొప్పును. బ్రాహ్మసిద్ధాంతమునం దాయుఃపాలనమున సోమలత గొప్ప ప్రభావము కలది. పదివేలసంవత్సరముల వఱకు స్థిరతరానందముల నొసంగును. సర్వౌషధీసాముదాయికశక్తియే దేవతల నజరామరులనుగాఁ జేసిన యమృతరసము శైవీసిద్ధాంతమునందు నాయుఃపాలనమున రసము(పాదరసము)గొప్పప్రభావము కలది. కాలనియమము లేవిస్థిరతరానందముల నొసంగును. సర్వప్రాణిభయంకర మగు మహోగ్రవిషపానమునసైతము చెక్కుచెదరని కాయసిద్ధి నొనఁ గూర్చిన దీశ్వరునకు సిద్ధసాధిత(పాద)రసము, విషముసైత మమృతముగాఁ జేసి

భుజింపఁగల విధానము శైవీసంప్రదాయమందలి ధర్మకథనము.

బ్రాహ్మచికిత్సాసంప్రదాయమునందు నెదురు లేనిగొప్ప నిపుణత గల విద్వచ్చికిత్సకుఁడు వైకుంఠవాసుఁ డగు శ్రీనివాసుఁడు. అమృతమథనకథాకథనమున నీచిద్విలాసుని ప్రభావము గోచరము. శైవీచికిత్సాసంప్రదాయమునందు న ప్రతిహతప్రజ్ఞావిశేషముగల చికిత్సకుఁడు కైలాసవాసుఁ డగు హైమవతీవిలాసుఁడు. సముద్రమథనోద్భవవిషాఽహారమున నీ కృత్తివాసుని ధైర్యసాహసములు ప్రత్యక్షచక్షుర్గతములు. రససిద్ధి గలమహాపురుషుఁడు శంకరుఁడు. అమృతరససిద్ధి గలమహాపురుషుఁడు విష్ణువు.

ఇంతవఱకుఁ జెప్పఁ బడిన యాయుర్వేదచరిత్ర మంతయుఁ గేవలబ్రాహ్మసంప్రదాయమునకు మాత్రమే చెంది యున్నది. శస్త్రచికిత్స బ్రాహ్మసంప్రదాయగర్భితము. చికిత్సాఽఙ్గముగ వ్యాప్త మయిన శైవిసంప్రదాయమునందలి సిద్ధాంతోదంతము సప్రమాణముగ దిగువఁ జూపింపఁబడు చున్నది.

శ్లో "కైలాసశిఖరే రమ్యే నానారత్నవిభూషితే,
నానాద్రుమలతాఽకీర్ణే గుప్తసమ్బన్ధవర్జితే.

రసార్ణవము ౧-౨

దేవదేవం సుఖాఽసీనం నీలకణ్ఠం త్రిలోచనం,
ప్రణమ్య శిరసా దేవీ పార్వతీ పరిపృచ్ఛతి." 3

శ్రీ దేవ్యువాచ:—

“దేవదేవ!మహాదేవ! కాలకామాఙ్గదాహక!
కులకౌల మహాకౌలిసిద్ధకౌలాఽదిఘోషణ! ౪

త్వత్ప్రసాదా చ్ఛ్రుతం సర్వ మశేష మవధారితం,
యది తే ఽహ మనుగ్రాహ్యా య ద్యహం తవ వల్లభా. ౫

సూచితా సర్వతన్త్రేషు యా పున ర్న ప్రకాశితా,
జీవన్ముక్తి రియం నాథ! కీదృశీ నక్తు మర్హసి”. ౬

శ్రీ భైరవ ఉవాచ:—

సాధు సాధు మహాభాగే! సాధు పర్వతనన్దిని!
సాధు పృష్టం త్వయా దేవి! భక్తానాం హితకామ్యయా. ౭

అజరామరదేహస్య శివతాదాత్మ్యవేదనం,
జీవన్ముక్తి ర్మహాదేవి! దేవానా మపి దుర్లభా. ౮

పిణ్డపాతే చ యో మోక్షః స చ మోక్షో నిరర్థకః,
పిణ్డే తు పతితే దేవి! గర్దభో ఽపి విముచ్యతే. ౯

యది ముక్తి ర్భగక్షోభే కిం న ముఞ్చన్తి గర్దభాః,
అజాశ్చ వృషభా శ్చైవ కి న్న ముక్తా గణామ్బికే! ౧౦

తస్మా త్సంరక్షయే త్పిణ్డం రసై శ్చైవ రసాయనైః,
శుక్ర,మూత్ర,పురీషాణాం యది ముక్తి ర్నిషేవణాత్. ౧౧

కిన్న ముక్తా మహాదేవి? శ్వాన, సూకరజాతయః,
షడ్దర్శనే ఽపి ముక్తిస్తు దర్శితా పిణ్డపాతనే. ౧౨

కరామలకవ త్సా ఽపి ప్రత్యక్షం నోపలభ్యతే,
అకథ్య మపి దేవేశి! సద్భావం కథయామి తే. ౧౩

శూన్యపాపో మన్త్రయాజీ న పిణ్డం ధారయేత్ క్వచిత్,
దేవానా మపి దేవేశి! దుర్లభం పిణ్డధారణం. ౧౪

కిం పున ర్మానుషాణాన్తు ధరణీతలవాసినాం,
ధర్మే నష్టే కుతో ధర్మః ధర్మే నష్టే కుతః క్రియా. ౧౫

క్రియానష్టే కుతో యోగః యోగే నష్టే కుతో గతిః,
గతినష్టే కుతో మోక్షో మోక్షే నష్టే న కిఞ్చన. ౧౬

తేన పిణ్డో మహాభాగే! రక్షణీయః ప్రయత్నతః.

శ్రీ దేవ్యువాచ:—

జీవన్ముక్తిస్వరూపం తు దేవదేవ! శ్రుతం మయా,
తత్ప్రత్యుపాయం మే బ్రూహి యద్యస్తి కరుణామయి! ౧౭

శ్రీ భైరవ ఉవాచ:—

కర్మయోగేన దేవేశి! ప్రాప్యతే పిణ్డధారణం,
రసశ్చ పవన శ్చేతి కర్మయోగో ద్విధా మతః. ౧౮

మూర్ఛితో హరతే వ్యాధిం మృతో జీవయతి స్వయం,
బద్ధః ఖేచరతాం కుర్యాత్ రసో వాయుశ్చ భైరవి! ౧౯

జ్ఞానా న్మోక్ష మ్సురేశాని! జ్ఞానం పవనధారణాత్,
తత్ర దేవి! స్థిరం పిణ్డం యత్ర స్థైర్యే రసః ప్రభుః. ౨౦

అచిరా జ్జాయతే దేవి! శరీర మజరామరం,
మనసశ్చ యథా ధ్యానం రసయోగా దవాప్యతే. ౨౧

సత్యం న లభతే దేవి! జ్ఞానం విజ్ఞానపూర్వకం. ౨౨

తస్య మన్త్రాశ్చ సిధ్యన్తి యో ఽశ్నాతి మృతసూతకం. ౨౨౪

పై ప్రమాణమూలమునకుఁ బిణ్డితార్థము:— అనర్ఘరత్నప్రభా భాసిత మై నానాద్రుమలతాఽకీర్ణమై రమ్య మగు కైలాసశిఖరమున సుఖాఽసీనుఁ డగు దేవదేవునకు శివునకు నమస్కరించి పార్వతి యిట్లు ప్రశ్నించెను. మహాప్రభూ! సర్వతంత్రములయందును జీవన్ముక్తి యని వర్ణింపఁ బడినది. కాని దాని యనుకరణవిధానము చెప్పఁ బడి యుండ లేదు. అనుగ్రహించి నా కా జీవన్ముక్తిసాధనోపాయము చెప్ప వలయును. ఈప్రశ్నము పైఁ బరమేశ్వరుఁ డిట్లు సమాధానము చెప్పెను. దేహికి (జీవునకు) వర్తమానకాలమునఁ దా నున్న శరీరమునసే యీశ్వరతాదాత్మ్యజ్ఞానము కలుగుట జీవన్ముక్తి యని చెప్పఁ బడును. ఇందుకు శరీర మజరామరముగ నుండ వలయును. శరీరమున కజరామరత్వసిద్ధి కలుగుటకుఁ గర్మయోగము చెప్పఁ బడినది. 'రసవిద్య' యనియుఁ 'బవనవిద్య' యనియు నీకర్మయోగము రెండువిధములు. రసమును గాని, వాయువును గాని, మూర్ఛ నందునట్లు సాధించిన శారీరకము లగు సర్వవ్యాధులను హరింపఁ జేయును. రసపవనములను జీర్ణించునట్లు వేధించిన శరీరము మృత్యురహితముగ రక్షింపఁ బడును. అట్లే రసపవనములను శరీరమున బంధించి యుంచఁ గలిగిన నాకసమున సంచరించఁ గల(గాలిలోఁ దిరుగులాడఁ గల)శక్తిని గలుగఁ జేయును.

మద్దర్శనములయందును శరీరపతనానంతరమే ముక్తి (మోక్షము) కలుగునని తెలియఁ జేయఁ బడినది. అటుచేతియందలి యుసిరికకాయవలె స్వ స్వరూపదర్శనముగఁ బ్రత్యక్షదృశ్యముగఁ దెలియఁ జేయఁ బడి యుండ లేదు ముక్తి. ముక్తియనునది శరీరపతనానంతరమే సిద్ధించునెడలఁ గుక్కలు మొదలగు చతుష్పాదజంతువులు సైతము మోక్షము నంద వలయును గదా! శరీరపతనానంతరము కలుగు మోక్షము నిరర్థకము. ఇది సాధారణముగఁ జెప్పఁ గూడని రహస్యము. ఐనను నీయందుఁ గలసద్భావమునఁ జెప్పుచున్నాను వినుము. స్వర్గవాసు లగుదేవతలకు సైత మీశరీరధారణము బహుదుర్లభము. ఇఁక భూతలవాసు లగుమనుష్యులకుఁ జెప్ప నేల? మోక్షార్థి యగువానిచే శరీర మతిప్రయత్నముగ రక్షింపఁ బడ వలయును మొదలు. మోక్షము జ్ఞానమువలనఁ గలుగును. జ్ఞానసిద్ధి పవనధారణమునఁ (ప్రాణాయామమున) గలుగును గాని ప్రాణాయామసిద్ధి స్థిరతరంశరీరమునందుఁ గాని కలుగదు. రసాధికారమునఁ గళేబరము (శరీరము) అజరామరత్వము కలిగి స్థిరతర మైనది యగును. విజ్ఞానపూర్వక మైన జ్ఞానము, ధ్యాననిష్ఠ మగు మనస్థైర్యము, రసయోగముననే పొందఁ బడును. రసభస్మ (మృతరస) సేవనమున జ్ఞానసిద్ధి ధ్యానసిద్ధి మన్త్రసిద్ధియుఁ గలుగును. అందువలన రస రసాయనములచే శరీర మజరామరముగ సర్వదా రక్షింప వలయును.

ఇది శివ శివానీప్రశ్నోత్తరరూపమున కుదాహరణము. ఇందుకు సంబంధము గల విషయము లింకను రసార్ణవమునఁ జూడ నగును. మన్మత స్థాపనాచార్యు లగు శ్రీ శంకరాచార్యులవారి యాచార్యులు శ్రీగోవిన్దభగవత్పాదు లీసిద్ధాన్తవిమర్శన మిట్లు చేసిరి.

"జయతి స దైన్యగదాఽకుల
మఖిల మిదం పశ్యతో జగ ద్యస్య,
హృదయస్యైవ గవిత్వా
జాతా రసరూపిణీ కరుణా. రసహృదయతన్త్రము
అవబోధ-౧-౧

పీతామ్బరో ఽథ బలిజి
న్నాగక్షయబహులరాగగరుడచరః,
జయతి స హరి రివ హరజో
విదలితభవదైన్యదుఃఖభరః. ౧-౨

మూర్ఛిత్వా హరతి రుజం
బన్ధన మనుభూయ ముక్తిదో భవతి,
అమరీకరోతి సుమృతః
కో ఽన్యః కరుణాపర స్తస్మాత్. ౧-3

సుర, గురు, గో, ద్విజ హింసా
పాపకలాపోద్భవం కిలాసాధ్యం,
త దపిచ శయమతి యస్మా
తో ఽన్య స్తస్మాత్పవిత్రతరః. ౧-౪

తస్య వ్యయం హి స్ఫురతి
ప్రాదుర్భావః స శాఙ్కరః కో ఽపి,
కథ మన్యథా హి శమయతి
విలసన్మాత్రా చ్చ పాపరుజం. ౧-౫

రసబన్ధశ్చ స ధన్యః
ప్రారమ్భే యస్య సతత మివ కరుణా,
సిద్ధే రసే కరిష్యే
మహీ మహం ని ర్జరామరణం. ౧-౬

యే చాత్యక్త శరీరా
హరగౌరీసృష్టిజాం తనుం ప్రాప్తాః,
వన్ద్యా స్తే రససిద్ధా
మన్త్రగణాః కింకరా యేషాం. ౧-౭

సుకృతఫలం తావ దిదం
సుకులే య జ్జన్మ ధీః వ్రతన్త్రా ఽపి,
నా ఽపిచ సకలమహీతల
తులనఫలా భూతలం చ సువిధేయం. ౧-౮

భూతలవిధేయతాయాః
ఫల మర్థా స్తే చ వివిధభోగఫలాః,
భోగా స్సన్తి శరీరే
త దనిత్యం మహో వృథా సకలం. ౧-౯

ఇతి ధనశరీరభోగాన్
మత్వా ఽనిత్యా న్సదైవ యతనీయం,
ముక్తౌ స్సాచ్య జ్ఞానా
త్స్యాభ్యాసా త్స చ స్థిరే దేహే. ౧-౧౦

తత్ స్థైర్యేణ సమర్థం
రసాయనం కిమపి సూతలోహః ఽది,
స్వయ మస్థిరస్వభావం
దాహ్యం క్లేద్యం చ శోష్యం చ. ౧-౧౧

కాష్ఠౌషధ్యో నాగే
నాగం వఙ్గే ఽథ వఙ్గ మపి శుల్బే,
శుల్బం తారే తారం
కనకే కనకం చ లీయతే సూతే. ౧-౧౨

పరమాత్మనీవ నియతం
భవతి లయో యత్ర సర్వసత్త్వానాం,
ఏకో ఽసౌ రసరాజః
శరీర మజరామరం కురుతే. ౧-౧౩

అమృతత్వం హి భజన్తే
హరమూర్తౌ యోగినో యథా లీనాః,
తద్వ త్కబలితగగనే
రసరాజే హేమలోహాఽద్యాః. ౧-౧౪

స్థిరదేహో ఽభ్యాసవశాత్
ప్రాప్య జ్ఞానం గుణాష్టకోపేతం,
ప్రాప్నోతి బ్రహ్మపదం
న పున ర్భవవాసదుఃఖాని. ౧-౧౫

ఏకాంశేన జగన్తి చ
విష్ట భ్యావస్థితం పరం జ్యోతిః,
పాదై స్త్రిభి స్త దమృతం
సులభం న విరక్తిమాత్రేణ. ౧-౧౬

నహి దేహేన కథఞ్చి
ద్వ్యాధి,జరా,మరణ,దుఃఖవిధురేణ,
క్షణభఙ్గురేణ సూక్ష్మం
త ద్బ్రహ్మోపాసితుం శక్యం. ౧-౧౭

నామాపి దేహసిద్ధేః
కో గృహ్ణీయా ద్వినా శరీరేణ,
య ద్యోగగమ్య మమలం
మనసో ఽపి న గోచరం తత్త్వం. ౧-౧౮

యజ్ఞా ద్దానా త్తపసో
వేదాధ్యనా ద్దమా త్సదాచారాత్,
అత్యన్తం శ్రేయః కిల
యోగవశా దాత్మసంవిత్తిః ౧-౧౯

గలితానల్పవికల్పః
సర్వార్థవివర్జిత శ్చిదానన్దః,
స్ఫురితో ఽప్యస్ఫురితతనోః
కరోతి కిం జన్తువర్గస్య. ౧-౨౦

భ్రూయుగమధ్యగతం య
చ్ఛిఖివిద్యున్నిర్మలం జగద్భాసి,
కేషాంచి త్పుణ్యకృతా
మున్మీలతి చిన్మయం జ్యోతిః. ౧-౨౧

పరమానన్దైకమయం
పరమం జ్యోతి స్స్వభావ మవికల్పం,
విగలితసర్వక్లేశం
జ్ఞేయం శాన్తం స్వయం వేద్యం. ౧-౨౨

తస్మి న్నాధాయ మనః
స్ఫుర దఖిలం చిన్మయం జగ త్పశ్యేత్,
ఉత్పన్నకర్మబన్ధో
బ్రహ్మత్వ మిహైవ చాఽప్నోతి. ౧-౨౩

అస్తం హి యాన్తి విషయాః
ప్రాణాస్తః, కరణసంయోగాత్,
స్ఫురణం నేన్ద్రియతమసాం
పాతః స్ఫురతశ్చ దుఃఖ, సుఖే. ౧-౨౪

రాగద్వేషవిముక్తాః
సత్యాచారా నరా మృషారహితాః,
సర్వత్ర నిర్విశేషా
భవన్తి చిద్బ్రహ్మసమ్పర్కాత్. ౧-౨౫

శిష్య స్త్వచ్ఛిష్యాఽదియుతా
విలసద్దేహా ముదా సదాఽఽనన్దాః,
యే బ్రహ్మభావ మమృతం
సంప్రాప్తా స్తైశ్చైవ కృతకృత్యాః. ౧-౨౬

ఆయతనం విద్యానాం
మూలం ధర్మార్థ,కామ,మోక్షాణాం,
శ్రేయః పరం కి మన్యత్
శరీర మజరామరం విహా యైకం. ౧-౨౭

ప్రమాణతో ఽపి ప్రత్యక్షా ద్యో న జానాతి సూతకం,
అనాదివిగ్రహం దేవం కథం జ్ఞాస్యతి చిన్మయం. ౧-౨౮

య జ్జరయా జర్జరితం
కాసశ్వాసాఽదిదుఃఖవశ మాప్తం,
యోగ్యం త న్న సమాధౌ
ప్రతిహతబుద్ధీన్ద్రియప్రసరం. ౧-౨౯

బాల ష్షోడశవర్షో
విషయరసాఽస్వాదలమ్పటః పరతః,
జాతవివేకో వృద్ధో
మర్త్యైః కథ మాప్నుయా న్ముక్తిం. ౧-౩౦

అస్మి న్నేవ శరీరే
యేషాం పరమాత్మనో న సంవేదః,
దేహత్యాగా దూర్ధ్వం
తేషాం త ద్బ్రహ్మ దూరతరం. ౧-౩౧

బ్రహ్మాఽదయో యజన్తే
యస్మి న్దివ్యాం తనుం సమాశ్రిత్య,
జీవన్ముక్తా శ్చాన్యే
కల్పాన్తస్థాయినో మునయః. ౧-౩౨

తస్మా జ్జీవన్ముక్తిం
సమీహమానేన యోగినా ప్రథమం,
దివ్యా తను ర్విధేయా
హరగౌరీసృష్టిసంయోగాత్. ౧-౩౩

తస్యాపి సాధనవిధౌ
సుధియా ప్రతికర్మనిర్మలాః ప్రథమం,
అష్టాదశసంస్కారా
విజ్ఞాతవ్యాః ప్రయత్నేన." ౧-౩౪

ఇతి శ్రీ పరమహంస పరివ్రాజకాఽచార్య శ్రీమ ద్గోవిన్ద భగవత్పాద విరచితే రసహృదయతన్త్రే రసప్రశంసాఽత్మకః ప్రథమోఽధ్యాయః.

కర్మభూమి యగు భూతలమున గణనీయ మగు పవిత్రవంశము నందు జన్మించుటయు, నందు మంచిచెడుగుల నాలోచింపఁ గల బుద్ధివైభవము కలిగి యుండుటయు, సుకృతవిశేషమునఁ గలుగును. భూలోకము నందలి వివిధభోగఫలావాప్తియు, సమస్తైశ్వర్యప్రతిపత్తియు నీశరీరముతోడనే యనుభవించ వలసి యున్నది. సుఖదుఃఖములకు, శుభాశుభములకు ధర్మార్థకామమోక్షములకు నీశరీర మాశ్రయపీఠము. అట్టి యీశరీరము సహజముగ నాధి, వ్యాధులకు గుడి యగుటయు, నశించుటయు, సమ

భావసామగ్రి గలదియై యున్నది. సమస్తైశ్వర్యములు,భోగములు శరీరము లేనినాఁడు నిష్ప్రయోజనములు. స్వయ మస్థిరస్వభావము, శోకభూయిష్ఠము నగు దేహమును మొదలు స్థిరస్వభావము నొందునట్లు నాధి, వ్యాధి రహితముగ దివ్యత్వము నొందునట్లు చేయ వలయును. ఇందుకుఁ గాను సువర్ణాది ధాతువుల నభ్రకాది రసరత్నములను గ్రహించి జీర్ణించుకొను శక్తిసామర్థ్యములు గల రససేవనము చేయ వలయును. ఈప్రభావ సంపన్న మగు రససేవనమువలన శరీర మాధి, వ్యాధిరహితము, మృత్యువర్జితము, దివ్యభోగానుభవశక్తిసామర్థ్యములు కలది యగును.దీనిచేఁ దపస్సిద్ధి, మంత్రసిద్ధి, యోగసిద్ధి, అష్టైశ్వర్యభోగసిద్ధి కలిగి యీశ్వరతాదాత్మ్య మేర్పడును. ఇది జీవన్ముక్తి.

దేహత్యాగానంతరము మోక్షము, బ్రహ్మత్వసిద్ధి, కలుగు ననుకొనుట బూటకము,హాస్యాస్పదము.'తాను' అనుకొనుశరీరము లేని నాఁడు సర్వము శూన్యము. ముక్తజీవము, జీవన్ముక్తిరహితము నగు దేహము పశు, పక్ష్యాది తిర్యగ్యోనిసంభవము. దేహత్యాగమునఁ గలుగు నని చెప్పెడి బ్రహ్మజ్ఞానము బ్రహ్మపదము చాలా దూరము. బ్రహ్మ, విష్ణు, రుద్రేంద్రాదులు, మార్కండేయాదిమహర్షులు కల్పాంతస్థాయిగా నుండునట్లు సాధించిన జీవన్ముక్తిని మానవశరీరము సాధించి యనుభవించి తీర వలయును. జీవన్ముక్తిని సాధింప వలయు నను నిశ్చయము గలవానికి మొద లీ శరీరమును రససేవనమున దివ్యశరీరముగాఁ జేసికొన వలయును.

శుద్ధసిద్ధరససేవనముచే దివ్యశరీరు లై కాలదణ్డమును గాలఁదన్ని మన్త్రిగణములను గింకరులఁగాఁ జేసికొని జీవన్ముక్తు లై యున్న "మన్థావభైరవ, సిద్ధబుద్ధ, కన్దడి, కోరణ్టక, (గోరఖనాథ) సురానన్ద, సి

ద్ధపాద, ఖర్పటి, కణేరి, పూజ్యపాద, నిత్యనాథ, నిరఞ్జన, కపాలి, బిన్దునాథ, కాకచణ్డీశ్వర, గజానన, అల్లమదేవ, అశ్వకంచుక, తిణ్ఠిని, భాలుకి, నాగార్జున, ఖణ్డి, కాపాలి" కాదిమహాసిద్ధులు పూజ్యులై ముల్లోకముల యందును సంచరించుచున్నారు. పైమూలమున కిది భావార్థము. రసార్థకములకు హరగౌరీసృష్టిసంజాతమని యీసంప్రదాయమునఁ బేరు. శివశివా సంబంధము కలది యగుట నిది శైవమనియు, నన్నిటి యందును శివసంబంధమగు రసము ప్రధానద్రవ్యమగుటవలన శైవీ సంప్రదాయమనియు నిశ్చయమేర్పడినది. శ్రీగోవిన్దభగవత్పాదులకుఁ బూర్వకాలమునను, దరువాతికాలమునను నీసంప్రదాయము బహుముఖముల వ్యాప్తము చేయఁబడి యున్నది.

ఈ రససంప్రదాయ మొక దేహసిద్ధికి మాత్రమే కాక యిందలి రససిద్ధి స్వర్ణసిద్ధిని గలుగఁజేసి బాహ్యాంభ్యంతరముల దారిద్ర్యమును బోఁగొట్టునని బహుప్రతీతము. రసశాస్త్రమునకు ధాతువాదమనియు వాడుక. ఈ పదము ధాతువేధ(లోహవేధ) దేహవేధలకు నుపయోగముగఁ గలిపి ప్రయోగింపఁబడినది.

బాహ్య దారిద్ర్యము—ద్రవ్యసంపదలేమి.

ఆభ్యన్తర దారిద్ర్యము—జరావ్యాధిసంకులమున శరీరమునకు సుఖసంపదలేమి.

ఈయుభయదారిద్ర్యములకును "బాహ్యాభ్యన్తరదారిద్ర్యము" లని పేరు. బ్రాహ్మీసంప్రదాయమున నోషధులచే సైతము బాహ్యాభ్యన్తరదారిద్ర్యములు తొలఁగునని కలదు. శైవీసంప్రదాయానుసరణమున నేఁడు కాన వచ్చుచున్న దీ విధానము: రాజులు మునిరాజులు సైతమి

ద్ధానదే యొక్కడు కృషి చేసినట్లు కనుపడు చున్నది.

> "ఆదిత్యవర్ణే తపసో ఒధిజాతో
> వనస్పతి స్తవ వృక్షో ఒథబిల్వాః,
> తస్య ఫలాని తపసా నుదన్తు
> మాయాన్తరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః॥ శ్రీసూక్తము." ౬

ఇది బ్రాహ్మిసంప్రదాయమునకుఁ జెందినది. ఇందు బిల్వవృక్షము (మారేడుచెట్టు) ఈశక్తులు కలదిగా వర్ణింపఁ బడినది. మారేడు లేఁతచిగుళ్లను గాల్చి బూడిద చేసి కడిగిన బంగారము వచ్చును గాని శ్రమకుఁ దగినంత ఫలము లభింపదు. ఓషధులు భూగర్భధాతువులను (లోహములను) బీల్చుకొనుట లోకప్రసిద్ధము. "కాకిదొండ" యాకుపైఁ గలయిసుకవంటి పదార్థమును విడఁదీసి కొలిమిలో నూదిన రాగి వచ్చును. ప్రత్యక్షముగ నిది చూడఁ బడినవిషయము. బిల్వము రసబన్ధనాదుల యందు వాడఁ బడు చున్నది. శైవసంప్రదాయమున బిల్వపూజనము. వైష్ణవసంప్రదాయమునఁ దులసీపూజనము నిటువంటి మహాకార్యసాధనము లకుఁ గానే యేర్పఱుపఁ బడి యున్నవి. మఠాధిపతులు, మఠకర్తలు, దేహ లోహసిద్ధులకుఁ బ్రయత్నములు సాగించి సాధించినవారుగా ననేకో దాహ రణములు కనుపడు చున్నవి. స్థలాంతరమునఁ బ్రమాణాంతరములతో నీ విషయము సిద్ధాన్తము చేయఁ బడును.

ఇఁక శైవీసంప్రదాయముయొక్క సిద్ధాంతానుసరణ మిట్లు నిశ్చయింపఁ బడినది ధాతువాదమున. సేవనార్థముగ ముందు రసము నష్టాదశసంస్కారములచే సిద్ధము చేయ వలయును. రసము సేవనోపయోగముగ శుద్ధమై సిద్ధమైనట్లు బరీక్షించుట కొఱకు నినుము రాగి సీసము

వజ్రము వెండి మొదలగు సామాన్యలోహములపై నుపయోగించవలయును. ఈప్రయోగమున వెంటనే యాలోహము లుత్తమలోహ మగు బంగారముగా మారిపోవును. అపుడు రసము సిద్ధమైనదని గ్రహింపవలయును. సాధారణలోహముల నుత్తమలోహములుగా మార్చఁగలశక్తి కలిగినచో నా సిద్ధరసము సాధారణశరీరము నుత్తమశరీరముగా (దివ్యదేహముగా) మార్చివేయును. జరామరణవర్జిత మగు దివ్యదేహము చేయుము. ఈసిద్ధరసమునకు శతవేధి సహస్రవేధి అనంతవేధి యను సిద్ధిభేదములు కలవు. వేధశక్తి యెక్కువ యైనకొలఁదియుఁ బ్రయోగమున నౌషధప్రమాణము తగ్గుటయు నుపయోగగుణ మధిక మగుటయు సంభవించు చుండును. ఇట్లు ధాతువాదము దేహవాదమునకుఁగాఁ బరీక్షార్థ మేర్పడినది. ప్రభువులీధాతువాదమును భాండాగారాభివృద్ధికై యుపయోగించినట్లు తెలియుచున్నది. అది ముందుదాహృతముగాఁ గలదు. రససిద్ధాన్తమునకు సంబంధించిన కార్యకలాప మంతయు "నిత్యనాథ, మన్థానభైరవ, సిద్ధనాగార్జున, గోవిన్దభగవత్పాదాచార్యాదిరససిద్ధులు సవిమర్శముగఁ జూచి వ్రాసియున్నారు. "రసార్ణవ, రసేశ్వరసిద్ధాన్త, ఆనన్దకన్ద, రసహృదయతన్త్ర, రసేశ్వరదర్శనము" లిందుకుఁ బ్రమాణములు. చూడవలయు నన్న నీ రహస్యము లందారయవలయును.

చతుర్వేదభాష్యకర్తయు నాంధ్రకర్నాట రాజ్యలక్ష్మీ సింహాసనప్రతిష్ఠాపనాచార్యులును విద్యారణ్యపంచాననులు నగు శ్రీ మాధవవిద్యారణ్యులీ సంప్రదాయసిద్ధిని సూచించుచుఁ దమ దర్శనములలో "రసేశ్వరదర్శనము" అను పేరనొక దర్శనము వ్రాసియున్నారు. ప్రమాణములనందొక శ్లోకమునిట నుదహరింపఁ బడుచున్నది.

"అపరే మాహేశ్వరాః పరమేశ్వరతాదాత్మ్యవాదినో ఽపి పిణ్డ స్థైర్యం సర్వాభిమతా జీవన్ముక్తి స్సేత్స్య తీ త్యాస్థాయ పిణ్డస్థైర్యోపాయం పారదాఽఽది పదవేదనీయం రస మేవ సఙ్గిరన్తే రసస్య పారదత్వం సంసారపరపారప్రాపణహేతుత్వేన. త దుక్తం

"సంసారస్య పరం పారం దత్తే ఽసౌ పారద స్స్మృతః."

ఇతి రసేశ్వరదర్శనము ౧

నను వినశ్వరతయా దృశ్యమానస్య దేహస్య కథం నిత్యత్వ మనుమీయత ఇతిచే న్నైవం మంస్థాః. షాట్కౌశికస్య శరీర స్యానిత్యత్వే రసాభ్రకపదాభిలప్య హరగౌరీసృష్టి జాతస్య నిత్య త్వోపపత్తేః.

తథాచ రసహృదయే:—

యేచాత్యక్తశరీరా హరగౌరీసృష్టిజాం తనుం ప్రాప్తాః,
వన్ద్యా స్తేరససిద్ధా మన్త్రగణాః కిఙ్కరో యేషాం॥ ఇతి

తస్మా జ్జీవన్ముక్తిం సమీహమానేన యోగినా ప్రథమం దివ్యా తను ర్విధేయా. హరగౌరీసృష్టిసంయోగజనితత్వఞ్చ రస స్య హరజత్వేన అభ్రకస్య గౌరీసమ్భవత్వేన తత్తదాత్మకత్వ ముక్తం.

"అభ్రక స్తవ బీజం తు మమ బీజం తు పారదః,
అనయో ర్మేలనం దేవి! మృత్యుదారిద్ర్యనాశనం."

రసేశ్వరదర్శనము ౮

అత్యనల్ప మిద ముచ్యతే. దేవ, దైత్య, ముని, మానవాదిషు బహవో రససామర్థ్యా ద్దివ్యం దేహ మాశ్రిత్య జీవన్ముక్తి మాశ్రితా శ్శ్రూయన్తే.

రసేశ్వరసిద్ధాన్తే:—

"దేవాః కేచి న్మహేశాద్యా దైత్యాః కావ్యపురస్సరాః,
మునయో వాలఖిల్యాద్యా నృపా స్సోమేశ్వరాదయః,

గోవిన్దభగవత్పాదాచార్యో గోవిన్దనాయకః,
చర్పటిః కపిలో వ్యాలిః కాపాలిః కన్దలాయనః,

ఏతే ఽన్యే బహవ స్సిద్ధా జీవన్ముక్తా శ్చరన్తిహి,
తనుం రసమయీ మాప్య తదాత్మకకథా చణాః. ఇతి।

రసేశ్వరదర్శనము ౫

౫। నచ రసశాస్త్రం కేవలధాతువాదార్థమేవేతి మన్తవ్యం. దేహబన్ధనద్వారా ముక్తే రేవ పరమ ప్రయోజనత్వాత్.

తదుక్తం రసార్ణవే:—

లోహవేధ స్త్వయా దేవ! య ద్దత్తం పరమాశితః॥
తం దేహ వేధమాచక్ష్వ యేన స్యా త్ఖేచరీ గతిః॥
యథా లోహే తథా దేహే కర్తవ్య స్సూతక స్సదా॥
సమానం కురు తే దేవి! ప్రత్యయం దేహలోహయోః॥
పూర్వం లోహే పరీక్షేత పశ్చా ద్దేహే ప్రయోజయేత్.। ఇతి

రసేశ్వరదర్శనము ౭

"పరమూఽనన్దైకరసం
పరమం జ్యోతి స్స్వభావ మవికల్పం,
విగలితసకలక్లేశ
జ్ఞేయం శాన్తం స్వసంవేద్యం.

తస్మి న్నాధాయ మనః
స్ఫుర దఖిలం చిన్మయం జగ త్పశ్యన్,
ఉత్పన్నకర్మబన్ధో
బ్రహ్మత్వ మిహైవ చాఽఽప్నోతి." ఇతి

శ్రుతిశ్చ:—

రసో వై సః; రసగ్ం హ్యే వాయం లబ్ధ్వాఽఽనన్దీ భవతి.
రసేశ్వరదర్శనము ౧౬

ఇందలి సంగతార్థ మంతయు నిదివఱకే స్పష్టపఱచఁ బడినది. ఇఁక నీప్రమాణ మసందిగ్ధార్థముగ రససిద్ధులను గూర్చియు రససాధనమున హేమసిద్ధిని దివ్యతనుసిద్ధిని బొందఁ గలుగుటను గూర్చియుఁ జతుర్వేద విమర్శనము తెలియఁ జేయుటకుఁ జూపింప నైనది. ఇందు శ్రీ మాధవ విద్యారణ్యులు శుక్రాచార్యాది దానవులు సోమేశ్వరాది, వలివులు జీవన్ముక్తులుగాఁ జరించు చున్నట్లు వినఁ బడుచున్న దని వ్రాసిరి. వారి కాలమున కా వార్త వినఁ బడునంత దగ్గరగా నుండె ననుట నిర్వివాదము. వీరు సైత మందుఁ గృతార్థు లను నానుడి యొకటి కలదు. ఇది శైవసిద్ధాన్తా వతరణము.

సోమేశ్వరనృపతి రససిద్ధుఁ డని విద్యారణ్యులు సూచించిరి. సోమేశ్వరనృపాలుని కాలాఽదిక కథన మిట విడిచి వేయ నగు చున్నది. మొత్తముమీఁద నితఁడు విద్యారణ్యులకుఁ బూర్వుఁ డనియు నాంధ్రుఁడు కావచ్చు ననియుఁ జెప్పవలసి యున్నది. ఇందు కుదాహరణముఁ జర్చయు స్థలాంతరమునఁ జేయఁ బడును. సోమేశ్వరభూపాలుఁడు "అభిలషితార్థ చింతామణి" యనుపేర రాజ్యతన్త్రకౌశల్యమును సంగ్రహవిజ్ఞానసర్వస్వమును బ్రకటించునట్లొక గ్రంథము సంస్కృతభాషయందు వ్రాసినాఁడు. అందు ధాతువాదసిద్ధిని రసాయనసేవాసంసిద్ధిని దెలియఁ జేసెను. విద్యారణ్యులు చెప్పినట్లు సోమేశ్వరదేవుఁడు శరీరమునకు దివ్యత్వము కల్పించుకొనినట్లే, భాండాగారమునకు ననంత మగుపరిపూర్ణత్వము కల్పించినట్లు తోఁచు చున్నది. కేవలమహర్షు లీ విధానమును శరీరరక్షణమున కుపయోగించుటయే కాక ప్రభువులు తమ శరీరభాండాగారముల రక్షణముకై యీవిద్యావిధానము నవలంబించి వ్యాపింపఁ జేసి రనుట కుపాదేయముగఁ గొన్ని ధాతువాద,రసాయనవాద విధుల నిచట సోమేశ్వరుని గ్రంథములనుండి తెలియ నగు చున్నది.

"ధనానా మీశ్వరో రాజా బ్రహ్మణా పరికల్పితః,
భూగతానాం విశేషేణ యతో ఽసౌ వసుధాఽధిపః.

అ-చిం-౧-౨-౩౬౫

ధాతువాదప్రయోగైశ్చ వివిధై ర్వర్ధయే ద్ధనం,
తారేణ సాధయే (తామ్రేణ సాధయే) త్స్వర్ణం రూప్యం వఙ్గేన
సాధయేత్. ౧-౨-౩౮

శుష్క పుష్పపలాశస్య పుష్పం సంశోష్య చూర్ణయేత్,
భాగమాత్రేణ తచ్చూర్ణం స్త్రీ స్వారా స్పరిభావయేత్. ౩౮౦

వజ్రమష్టాంశచూర్ణేన పిష్టే సైత త్ప్రయోజయేత్,
పుటపాకేన త ద్దగ్ధం తారం భవతి శోభనం. ౩౮౧

శ్వేతబ్రహ్మతరోః పుష్పం స్వరసేన విభావయేత్,
తారం ద్వాత్రింశతం వారం తేన వజ్రం ప్రలేపయేత్. ౩౮౨

పుటపాకేన త ద్దగ్ధం వజ్రం వ్రజతి తారతాం,
మార్దవం కాలిమానం చ వజ్రం త్యజతి నిశ్చితం. ౩౮౩-౩౮౪

శ్వేతబ్రహ్మతరో ర్బీజ తైలేన పరిభావయేత్,
గన్ధకం సప్తకృత్వో ఽథ తేన తామ్రదలాని చ. ౩౮౫

ప్రలిప్తం త త్పుటే దగ్ధం శుల్బం కాఞ్చనతాం వ్రజేత్,
దాహచ్ఛేదనిఘర్షాఽది కర్మయోగ్యం భవే త్తతః. ౩౮౬

తస్య తైలేన దరదం గన్ధకం పారదం తథా,
మర్దయే త్ఖల్వపాషాణే యావత్త త్కల్కతాం వ్రజేత్. ౩౮౭

లేపయే త్తేన కల్కేన వజ్రపత్రాణి సర్వతః,
దగ్ధ్వా దగ్ధ్వా పున ర్లింపేత్ వారం ద్వాత్రింశతం బుధః. ౩౮౮

తతో వజ్రం భవే త్స్వర్ణం రజతం దరదాఽదిభిః,
వ్యవహారక్షమం శుద్ధం కర్మయోగ్యం భవే చ్చ తత్. ౩౮౯

ధనమునకుఁ బ్రభువు రాజు. ఇది బ్రహ్మనిర్మితము. విశేషముగా భూమియందుఁ గల నిధులకు నధికారి రాజే. ఈ నిధులవలనను, ధాతువాద ప్రయోగములవలనను రాజు ధనమును వృద్ధి చేయ వలయును. వెండి, రాగి వీనిచే సువర్ణమును జేయ వలయును. వఙ్గము (తగరము) చే వెండినిఁ జేయ వలయును.

౧ చెట్టున నెండిన మోదుగ పువ్వులను మంచి రంగుగలవాని నేరి చూర్ణించ వలయును. మేకమూత్రమునం దాచూర్ణమును మూడు పర్యాయములు భావనము చేయ వలయును. భావన మనఁగాఁ జూర్ణము బాగుగఁ దడిసి పైన రెం డంగుళములవఱకు మూత్ర ముండునట్లు పోయ వలయును. ఈద్రవ మంతయు నింకువఱకు నెండయం దుంచు చుండ వల యును. ఇట్లీ ద్రవ మింకిన పిమ్మటఁ దిరిగి మూత్రము పోయవలయును. ఇట్లే మూడుపర్యాయములు చేయ వలయును. ఈ భావితచూర్ణము నొక భాగము, వఙ్గము(తగరము)నాలు భాగములున్ను దీసికొని యీ చూర్ణము ను మేకమూత్రములో ముద్దచేసి వఙ్గమునకుఁ బూఁత యివ్వ వలయును. ఈముద్దను కుమ్ములోఁ బెట్ట వలయును. (ఈముద్దకుఁ బైనఁ జీరమున్ను నిచ్చి కవచము చేసి కుమ్ములోఁ బెట్టవలయును.) ఈవిధానము ననుసరించి చేసిన వఙ్గము దివ్యమైనవెండి యగును.

౨ తెల్లమోదుగ పువ్వులను స్వరసముచే భావన చేయ వల యును. ఈస్వరసభావితపుష్పరసమున వెండిని ముప్పదిరెండు పర్యాయము లు కాల్చి ముంచ వలయును. ఈవెండి రజ మై మైనమువలె నగును. ఈ మైన మైనవెండిని వఙ్గమునకు లేపము చేసి పుటపాకముచేఁ గాల్చిన వఙ్గము వెండి యగును. వఙ్గమున నదివఱకుఁ గలమెత్తఁదనము నలుపు పోయి పరి శుభ్రమైనవెండి యగును. ఇది వెండిని జేయుయోగవిధాము.

౧ తెల్లమోదుగగింజలతైలముచేత గంధకము నేడు పర్యాయములు బాగుగ నూర వలయును. ఈగంధకకల్కమును రాగిరేకులకుఁ బూయ వలయును. ఈరేకులను బుటము వేయ వలయును. ఆ రాగి బంగార మగును. కాల్చినను నఱికినను నోటఁ వేసినను కరఁగి నగలు చేయించినను దివ్యమైనబంగార మగును.

౨ తెల్లమోదుగగింజలతైలముచే .ఇంగిలీకము గాని, గంధకము గాని,పాదరసము గాని కల్వమునఁ గల్క మగునట్లు నూర వలయును. ఈ కల్కమును వజ్రపత్రము (రేకు) లకుఁ బట్టించ వలయును. పుటమునఁ గాల్చ వలయును. ఇట్లు ముప్పదిరెండు పర్యాయములు చేసిన సీవజ్రము వ్యవహారయోగ్యమైనబంగార మగును.

పైఁ జెప్పిన యింగిలీకాఽదికల్కములతో వెండి యైనను బంగార మగును. ఇది బంగారమును జేయు యోగవిధానము. మచ్చునకై రెండు వెండియోగములను, రెండు బంగారుయోగములనుమాత్ర ముదాహరించితిని. ఇంకను గల యీయోగములను "అభిలషితార్థచింతామణి" ప్రథమపటలమున రెండవ యధ్యాయములో ౩౬౫ నుంచి ౪౦౪ వఱకుఁ గల శ్లోకములను జూడ నగును.

ప్రభువు లెందుకీయోగవిధానముల ననుసరించ వలయునో శ్రీ సోమనృపాలుఁ డి ట్లభివర్ణించినాఁడు.

"ఏవమాదిభి రన్యైశ్చ వాదగ్రన్థక్రియాక్రమైః,
కారయే త్కనకం తారం ధనవృద్ధ్యై ధనాధిపః.

అ-చిం-౧-౨-౪౦౫

సువర్ణై రజతై రత్నై ర్వస్త్రై రాభరణై స్తథా,
పూర్ణో వ్యయసహః కార్యః కోశో నిత్యం మహీభుజా.

౧-౨-౩౯౬

పుటీకృ త్యానలే తప్తం య త్స్వర్ణం నిరుపక్షయం,
య త్స్యాత్ షోడశవర్ణాఽఖ్యం కోశే స్థాప్యం త దేవహి.

౧-౨-౩౯౭

బాలార్కద్యుతిసంకాశం విద్యుద్దీప్తిసమప్రభం,
శుద్ధం భూషణయోగ్యం స్యా త్త్రిదశానాం మహీభుజాం.

౧-౨-౩౯౮

కృతం వా నిష్కరూపేణ ఘనం వా పణ్యరూపకం,
భూషణత్వేన వా సిద్ధం కోశే తత్తు విధారయేత్.

౧-౨-౩౯౯

ధర్మ స్యార్థస్య కామస్య సాధనం జనరఞ్జనం,
రమ్యం సువర్ణం కోశస్థ మాయుర్లక్ష్మీప్రదం భవేత్.

౧-౨-౪౦౦

ధాత్వన్తరసమాయుక్త మశుద్ధం నైవ ధారయేత్,
అశక్తం స్వర్ణకార్యేషు గృహలక్ష్మీవినాశనం.

౧-౨-౪౦౧

నాగేన మిశ్రితం రౌప్యం వహ్నినా పరిశోధితం,
చన్ద్రమణ్డలసఙ్కాశం కోశే స్థాప్యం మహీభుజా.

౧-౨-౪౦౨

యశస్సౌభాగ్యజనకం శ్రేష్ఠం పుత్రప్రదాయకం,

౧-౨-౮౦౩

గృహే విధారితం రౌప్యం మలినం చాసుఖప్రదం.

౧-౨-౮౦౩౪

పూర్వము చెప్పఁ బడినయోగములచేత నింకు ధాతువాదములను జెప్పు నితరయోగములవలనను వెండి బంగారములను సిద్ధము చేసి కోశాగారాధ్యక్షుఁడు రాజద్రవ్యభాండాగారమును వృద్ధి చేయవలయును. ధనాగార మెప్పుడును బంగారము వెండి రత్నములు విలువఁ గల వస్త్రములు నాభరణములుఁ గలిగి సంపూర్ణద్రవ్యపరిభృతముగా నిండి యుండునట్లును నిత్యవ్యయమునఁ దఱుగొఱుగులు లేక సర్వదా కోశ మభివృద్ధికరముగా నుండునట్లు రాజు కోశమును గాపాడ వలయును.

ధర్మమునకు నర్థకమునకుఁ గామమునకు సాధన మైనట్టియు జనసమ్మోహన మైనట్టియుఁ జిత్తాహ్లాదకర మైనట్టియు సువర్ణమును గోశము నింపి యుంచినయెడల నాయు ర్లక్ష్మీప్రదము నై యుండును. కోశాగారమున నుంచఁ దగిన బంగార మి ట్లుండ వలయును. ఇతరధాతుమిశ్రితముగా నుండ రాదు. ఉండినదారిద్ర్యకరము. నిప్పులలోఁ గాల్చిన విపర్ణత గలుగఁ గూడదు. పదియాఱు వన్నెలు గలిగి యుండ వలయును. కుంకుమారుణము బాలసూర్యచ్ఛవి నతిశీన మెఱుపువలెఁ గాంతి గలిగి యుఁడ వలయును. అట్టి బంగారము రాజులకును దేవతలకును ధారణయోగ్యము. నగలు చేయించుటకు యోగ్యముగా నుండునట్టి బంగారమును నాణెములుగాఁ జేసి కాని, క్రయ విక్రయవ్యవహారయోగ్యముగ బిళ్లలుగాఁ గడ్డలుగాఁ గరఁగి పోసి కాని, యాభరణములుగాఁ జేసి కాని భాండాగారమున జాగ్రత్త చేసి

యుంచ వలయును. బంగారము చేయు విద్యయందు శక్తి లేనిచో రాజ కోశము దారిద్ర్యభూమి యగును. వెండియందు సీసదోష మున్నచోఁ గరఁగి శుద్ధము చేసి కోశమునందుఁ జేర్చ వలయును. వెండిని గోశమునందు వృద్ధి చేయుట యశము, సౌభాగ్యము, సంతానము వృద్ధిచేసికొనుట యగును. మలినముగా నున్నయట్టి వెండిని గోశమున నుంచ రాదు. ఇది సుఖప్రదము గాదు.

ఇది రాజకోశరక్షణమునకై సోమేశ్వరనృపతి చేసిన కృషి. రాజకోశాధ్యక్షుఁడు స్వర్ణాదిధాతువాదక్రియానిపుణుఁ డై యుండ వలయు నని యితని యాదేశము. భారతీయవిజ్ఞానవైశద్య మెంత గంభీర ముగ నున్నదియు విజ్ఞు లిద్దాన గ్రహింపఁ గలరు.

ఈసందర్భమున సోమేశ్వరకృతరసాయనసేవాచర్యయుఁ గొంత చూపించుట యనుచితము కాదు. రాజ్యశాసనకర్త యగు రాజు ప్రజా నురంజకుఁడుగ నుండ వలయు నన్న నిరువది యెనిమిది గుణములుఁ గలవాఁడుగా నుండ వలయును. ఈ యిరువదింటియందును నైదవదియు నాలవదియు నగు గుణములు తారుణ్య (యౌవనము) సురూప(సౌందర్యము)రక్షణములు. యౌవనము సౌందర్యము (నవనవోన్మేషము గల శరీరము) సుస్థిరముగా నుండునట్లు బహుజాగరూకతతో రాజు కాపాడుకొన వలయు నని యా దేశించినాఁడు. ముఖము ముడుతలు దేలి వెంట్రుకలు తెల్లనై రూపము శరీరము ముసలితనముచే వాడి సడలిపోయినరాజు ఆధిపత్యమున నున్నను స్త్రీలచే భృత్యులచేఁ బ్రజలచే నిర్లక్ష్యముగ నవమానదృక్కులచేఁ జూడఁ బడును. అందుకై రసాయనయోగముల నెఱింగి రాజు సేవించ వలయును. రసాయనసేవనమున వలీపలితవర్జితము జరారోగనిబర్హణము నై దృఢశరీర

మున స్వేచ్ఛాఽధీన మగు కాలమువఱకుఁ జిక్కనై రాజ్యాఽధిపత్యమున రాజు జనమనోరంజనముగ జీవించి యుండఁ గలఁడు.

ఇందుకు మూల మిట్లు గలదు:—

“రాజ్యప్రాప్తినిమిత్తాని కథితా నీహ వింశతిః,
తత్థిరీభావ ముద్దిశ్య కారణాని వదా మ్యహం.

అ-చిం-౨-౧-౧

ధర్మం, సత్యం, కులం, శీలం, తారుణ్యంచ, సురూపతా,
దాక్షిణ్యా, మవిసంవాదో, వృద్ధసేవా, కృతజ్ఞతా. ౨-౧-౨

అక్షుద్రపరిషత్కత్వం, బుద్ధిదేవసహాయతా,
వశ్యసామన్తతాశక్తి, ర్దక్షత్వం, క్షిప్రకారితా. ౨-౧-౩

శౌర్యం, ధైర్యం, క్ష, మౌదార్యం, శుచిత్వం, ప్రియవాదితా,
ఉద్యోగిత్వ, మనిర్వేదః, సర్వదా ధర్మకారితా. ౨-౧-౪

జనానురాగ, స్సౌభాగ్యం, శస్త్రశాస్త్రార్థనైపుణం,
వివేకో, దృఢచిత్తత్వం, కలాకుశలతా, ధనం. ౨-౧-౫

దోషానురూపదణ్డత్వం, సర్వసత్త్వహితైషితా,
దయాలుత్వం, ప్రసన్నత్వం, భృత్యానాం సుఖదర్శితా. ౨-౧-౬

ఆర్జవం, తత్త్వదర్శిత్వం, సదోత్సాహో, నయజ్ఞతా,
మఙ్గలాఽచార, ఇ త్యేతై ర్గుణై ర్యుక్తో నృపో వరః. ౨-౧-౭

సత్యం, శౌర్యం, క్షమా, దానం, పఞ్చమీ స్యా ద్గుణజ్ఞతా,
అవశ్యంభావినః పఞ్చ గుణా స్త్వేతే మహీభుజాం. ౨-౧-౮

విభూతిం చ తథా కీర్తిం ధర్మం చ విజయం సుఖం,
యదిచ్ఛేత్సమయం రాజా గుణానేతా న్విధారయేత్." ౨-౧-౯

ఇందు నలువది గుణములు సూచింపఁ బడినవి. తక్కిన వన్నియుఁ బ్రధానభూతము లగు విరువది గుణములలో లీనము లై పోవును. అందు కని 'వింశతిః' అని మాత్రమే యుదహరించుట యసంగతముగా భావింప రాదు.

"భావ్యం పథ్యాశినా నిత్యం నీరుజో జాయతే తతః,
వ్యాధిభి ర్వర్జితో రాజా రాజకార్యక్షమో భవేత్. ౨-౧-౧౦

వలిభిః పలితై ర్ముక్తో రూపేణ రహితో భవేత్,
స్త్రీజనై ర్భృత్యవర్గైశ్చ భూపతి శ్చావమన్యతే. ౨-౧-౧౧

తస్మా ద్రసాయనా న్యోగా న్జ్ఞాత్వా సేవేత పార్థివః,
దృఢగాత్రో భవే త్తేన వలీపలితవర్జితః. ౨-౧-౧౨

జీవే చ్చ సుచిరం కాలం జరారోగవివర్జితః,
తస్మా ద్రసాయనం వక్ష్యే నృపాణాం హితకామ్యయా."
౨-౧-౧౩

రసాయనక్రియాద్వైవిధ్యము:—

"రసాయనక్రియా ద్వేధా కథితా పూర్వసూరిభిః,
కుటీప్రవేశనా దేకా వాతాతపసహా ఽపరా. ౨-౧-౧౪

కుటీప్రవేశికా వర్జ్యా లోకరక్షాపరై ర్నృపైః,
వాతాతపసహా సేవ్యా రాజకార్యావినాశినీ." ౨-౧-౧౫

రసాయనసేవనవిధి కుటీప్రావేశిక మనియు వాతాఽతపసహ మనియు రెండు విధములుగఁ గలదు. అందు లోకరక్షావిచక్షణు లగు రాజులకు వాతాఽతపసహ సాయనసేవావిధానము మంచిది. రాజకార్యములకు విఘ్నము రానీయ దిది.

శాల్మలీనిర్యాస రసాయనము:—

"కృష్ణపక్షే చతుర్దశ్యాం సన్ధ్యాయాం శాల్మలీతరుం,
బలిపూజాఽదికం కృత్వా రక్తసూత్రేణ వేష్టయేత్. ౨-౧-౧౬

"ఓం హ్రీం అమృతస్యన్దిని! అమృతం స్రవ స్వాహా,"
సప్తకృత్వః ప్రయుక్తేన మన్త్రిణానేన శాల్మలీం. ౨-౧-౧౭

అభిమన్త్ర్య కుఠారేణ హన్యా ద్వారా న్స్పృహా స్సుధీః,
తస్య నిర్యాస మాదాయ ప్రభాతే భాస్కరోదయే. ౨-౧-౧౮

ధాత్ర్యా భృఙ్గళతావర్యా గులూచ్యా సరసైః పృథక్,
సప్తవారాన్ ప్రతిరసం తేన భావన మాచరేత్. ౨-౧-౧౯

సఞ్చూర్ణ్యో లూఖలే కుర్యా ద్గులికా బదరై స్సమాః,
ప్రతివాసర మేకైకాం ధారయే ద్గులికాం ముఖే. ౨-౧-౨౦

అహ్నాం ద్విసప్తకే యాతే తనా రదనా నఖాః,
సమ్భవన్తి తతః కేశా భృఙ్గపక్షసమత్విషః. ౨-౧-౨౧

ద్వ్యష్టవర్షాఽకృతి ర్దృశ్యో బలవీర్యసమన్వితః,
సమా స్సహస్రజీవీ స్యా న్నాత్ర కార్యా విచారణా. ౨-౧-౨౨

కృష్ణపక్షచతుర్దశీసాయంకాలమునందు బూరుగుచెట్టును బలి పూజనముల నారాధించి యెఱ్ఱని దారము చుట్ట వలయును.

"ఓం హ్రాం అమృతస్యన్దిని! అమృతం స్రవ స్వాహా"

అను మంత్రముతో నేడు పర్యాయములు గొడ్డలిని మంత్రించి యాగొడ్డలిచే నా బూరుగుచెట్టునకుఁ జాలగాట్లు పెట్ట వలయును. ఈగాట్లు నేర్పుగాఁ బెట్టవలయును. అనఁగా మ్రానువఱకుఁ దెగ రాదు. పైచర్మము మాత్రము తెగునట్లు నఱుకి వలయు నని భావము. ఆ గాట్లనుండి జిగురు స్రవించును. మఱునాఁడు సూర్యోదయమున నాగాట్లనుండి స్రవించియున్న జిగురును దే వలయును. ఆ బూరుగుజిగురు నుసిరికరసము గుంటకలగర శతావరి (పిల్లిపీచర వేర్లు) తిప్పతీగెరసములలో నొక్కొక్క రసముతో నేడేడు పర్యాయములు భావన చేయ వలయును. పిమ్మట నీజగురు బాగుగా నెండించి కత్తెతోఁ జేయఁ బడిన రోలునందు జూర్ణించి చిట్టిరేఁగుకాయ లంత మాత్రలు చేయ వలయును. ప్రతిదిన మొక్కొక్క మాత్రను నోటిలో వేసికొని చప్పరించుచు మ్రింగ వలెను. ఇట్లు రెండు వారములు జరుగునప్పటికి దంతములు గోళ్లున్ను క్రొత్తవిగా నుద్భవించును. తుమ్మెద ఱెక్కలవలెఁ గాంతిమంతము లైనవెండ్రుకలు కలుగును. బలవీర్యసమన్వితమై పదియాఱు సంవత్సరముల యీడుగల ప్రాయము కలుగును. అహోరాత్రములతో నిండిన వేయి సంవత్సరములకాలము జీవించును. ఇందు సందియము లేదు.

ఇది యొక రసాయనయోగము. ఇం దింకను నశ్రీమముగ దినమునకు నూఱామడలు నడువఁ గలవేగము మంచిసత్త్వము అదృశ్యము స్వర్గాదిగమనము చిరజీవిత్వముఁ గలుగఁ జేయఁ గలరసాయనకల్ప

యోగము లైదు గలవు. అవి యన్నియు "నభిలషితార్థచింతామణి" రెండవ ప్రకరణము ప్రథమాధ్యాయమునందు నొకటినుండి యేఁబది యొక్క శ్లోకములవఱకుఁ జూడ వలయును.

రసాయనములను ముగించుచు:—

"ఏవం రసాయనం ప్రోక్త మవ్యాపత్తికరం నృణాం,
నృపాణాం హితకామేన సోమేశ్వరమహీభుజా." అ-౨-౧-౫౨

ఏవిధ మగు నాటంకములును గలుగక రాజులును బ్రజలును సేవించుట కుపయోగముగ నీరసాయనములు లోకహితకాముఁ డగు రాజైనసోమేశ్వరునిచేఁ జెప్పఁ బడినవి. అని వ్రాసినాడు.

ఇట్లే వీరసింహుఁడు మొదలగు నృపాలురు రసాయనసేవనముల నొనర్చినట్లు విశ్వసనీయముగఁ దెలియుచున్నది. విద్యారణ్యాదర్శితు లగు యోగులలో సోమేశ్వరనృపాలుఁ డుండుటయు నతనిగ్రంథము ప్రమాణముగా దొఱకుటయుఁ గారణముగఁ బ్రాచీనసంప్రదాయదర్శనముగ నిది యిచట నీయ నైనది. భారతీయులవిజ్ఞాన మెంత సర్వతోముఖముగ నిగూఢముగ వ్యాప్తి నంది యున్నదియు నొక యాయుర్వేదశాస్త్రాభ్యాసకునకెంత విజ్ఞానము కలిగి యుండ వలసినదియు నాయుర్వేదశాస్త్రమున కెంత యితరశాస్త్రప్రపత్తి గావలసి యున్నదియు నొక యాయుర్వేదవిద్యాచికిత్సకున కెంత కళావైదగ్ధ్య మలవడి యుండవలసినదియు భారతదేశమున సామాన్యపౌరునకు సైత మెట్టి విజ్ఞాన ముండ వలయు నని నిర్దేశింపఁ బడి యున్నదియు విజ్ఞలోక మీపరిమాణముల ననుగమించి సమాలోకించుఁ గాత.

ఈ గాథ లన్నియుఁ గేవల మొక యాయుర్వేదశాస్త్రావతరణవిధానమునకే కాక, యం దెంతవఱకు యోజనీయము ననుసరణీయము నాచరణీయము మహాత్మ్యప్రపూర్ణము నగు కళ నిండి యున్నదియుఁ దెలియుటకును దగినంత విశ్వాస మేర్పడుటకును దెలియఁ జేయు నైనది.

ఆయుర్వేదశాస్త్రమునందుఁ బరీక్షించినకొలఁదియు నద్భుతముగను నాశ్చర్యముగను బ్రత్యక్షముగఁ గనుపడు ననేకు విధానమును, నాశిష్ఠత ద్రఢిష్ఠత బలిష్ఠత కలిగి యష్టైశ్వర్యములతో నోలలాడుచుఁ దనతోపాటు తనవారి నందఱిని సుఖాబ్ధిసంతోషతరంగముల నోలలాడించు భాగ్య మీ భారతీయారోగ్యశాస్త్రానుసంధానమునఁ గల దని నిరూపింపఁ బడి యున్న ప్రాచీనసిద్ధాంతమును దిరిగి తెలియఁ జేయు నైనది.

అలభ్యమును నసహజమును నసాధ్యమును బొందఁ జూచుట, ప్రయత్నించుచు, సాధించి యనుభవించుటయే మానవప్రకృతియందలి ధర్మవైశిష్ట్యము. సహింప రానిదురాగతములను దొలఁగించినచో హిరణ్యకశిపు, దశగ్రీవ, కార్తవీర్య, జరాసంధాదులయందలి యఘటనఘటనాసామర్థ్యము లిందు కుదాహరణములు. సాత్విక తేజోమూర్తు లగుసిద్ధులు మహర్షులు ననేకు లిందుకుఁ దార్కాణము.

ఈవిజ్ఞాన మిన్నెన్ని మెలికలు త్రిప్పినను దుదకు మానవుని యం దీశ్వరశక్తియే యున్న దనియుఁ దగినంత యోపికతోఁ దెలివితేఁటలు కలిగి హితవర్తనమున మెలంగినచో నా యీశ్వరశక్తు లన్నియు మానవునకు లభ్యము లై మహానంద మనుభవింపఁ గలఁ డనియు నిశ్చయింపఁ బడు చున్నది.

రసాయనౌషధసేవనముచేత జరామృత్యునిబర్హణ మగును. ప్రశస్తము లగు(మహనీయము లగు)నోషధులను ధరించుటచేతఁ దఱుగొఱుగులు లేని యోజస్తేజములు సర్వదా నిలిచి యుండును. సనిదాన మగు నితరచికిత్సావిధాన మంతయు నిత్యకృత్యములలో సంభవించు నాహార విహారవ్యత్యాసములవలనఁ దాత్కాలికము లగు వ్యాధులను బాధలను శమింపఁ జేయును.

సర్వశరీరోత్కృష్టతమ మగు మానవకళేబరము రోగరహితముగ జరామరణవర్జితముగ స్థిరతర మగు యౌవనము బలము గల శరీరము దర్శనీయ మగురూపము ననుభవనీయ మగు నైశ్వర్యముఁ గలిగి నిర్విచారముగఁ బూర్తి యగు మనుష్యానందమునుండి బ్రహ్మానందమువఱకును ననుభవించునట్లు చేయుట యాయుర్వేదసిద్ధాంతము. ఈమహానందమును శాశ్వతముగఁ గాపాడుట యాయుర్వేదపరమపురుషార్థము.

చతుర్విధపురుషార్థసిద్ధిసాధనము ధర్మాదికము లగుశాస్త్రములయందు బోధింపఁ బడినది. సామగ్రి యాయుర్వేదమునం దుపదేశింపఁ బడినది.

ఇది యంతయు నాయుర్వేదశాస్త్రావతరణమునకుఁ గారణము. మృత్యునివృత్తి నిరుపద్రవ మగు నైశ్వర్యప్రాప్తి శాశ్వతసుఖానుబంధ మగు నిత్యయౌవనపు జీవయాత్ర దివ్యసాధన మగు తపస్సిద్ధి యష్టైశ్వర్యప్రాప్తిచే దివ్యత్వదర్శనమున ధ్రువపదఫలావాప్తి యాయుర్వేదావతరణమునకు ఫలములు. మానవమహోత్కృష్టతాదర్శనమునకును, దివ్యామృతప్లావిత మగు నౌషధీచికిత్సా,రసచికిత్సా,మన్త్రచికిత్సా, శస్త్రచికిత్సాగర్భితమై దురత్యయము దైవీమహత్త్వసాధనోద్దిష్టము నైన సమగ్ర మగు నాయుర్వేదశాస్త్రాభ్యుదయమునకును నవతరణ మిది.

ఋ॥ మధు వాతా ఋతాయ తే, మధు క్షరన్తి సిన్ధవః,
మాధ్వీ ర్న స్స న్త్వోషధీః, మధు నక్త ము తోషసో,
మధుమ త్పార్థివం రజః, మధు ద్యౌ రస్తు నః పితా,
మధుమా న్నో వనస్పతిః, మధుమా నస్తు సూర్యః,
మాధ్వీ ర్గావో భవన్తు నః.
శం నో మిత్ర, శ్శం వరుణః, శం నో భవ త్వర్యమా,
శం న ఇన్ద్రో, బృహస్పతిః, శం నో విష్ణు రురుక్రమః.

ఋ-౧-౬-౧౮.

ఓం

ఆయుర్వేద పరిశోధనలు.

ద్రవ్య పరిశోధన

బ్రహ్మవి దాప్నోతి పరం. త దేషా ఽభ్యుక్తా. సత్యం జ్ఞానమన
న్తం బ్రహ్మ. యో వేద నిహితం గుహాయాం పరమే వ్యోమన్.
సో ఽశ్నుతే సర్వా న్కామా న్త్సహ. బ్రహ్మణా విపశ్చి తేతి.
తస్మా ద్వా ఏతస్మా దాత్మన ఆకాశ స్సంభూతః. ఆకాశా ద్వా
యుః. వాయో రగ్నిః. అగ్నే రాపః. అద్భ్యః పృథివీ. పృథివ్యా
ఓషధయః. ఓషధీభ్యో ఽన్నం. అన్నా త్పురుషః. స వా ఏష
పురుషో ఽన్నరసమయః. తై-ఆ-అ-ప్ర-అ-౧.

ఆయుర్వేదచికిత్సాప్రపంచమునందు ద్రవ్యము ప్రధానమైనది. చికిత్సయందుఁ బ్రధానతరము ప్రధానతమము ద్రవ్యమే యని భావము. ద్రవ్యమనని శాస్త్రపరిభాషయందు సామాన్యములు నసామాన్యములు నగునోషధులు, సువర్ణాఽదిధాతువులు, రత్నములు కలిసిన వ్యక్తావ్యక్తమగు స్థావరజంగమాఽత్మక మాసృష్టియందలివివిధవస్తుసంఘాతమున కంతకును వర్తించును. ఇందు శరీరము "కరణ కళేబరము," మనసు ఆత్మ ఇన్ద్రియములు పోష్యపోషక ధాతువులు కూడ ద్రవ్యవాచకములుగానే యిమిడి వ్యవహరింపఁ బడుచుండును. శాస్త్రీయమందంతటను శరీరరచనయు శరీర రచనాఽయతన మగుసామగ్రియు నిన్ద్రియసత్త్వాఽత్మ ఆయుస్సంయోజిత

మగుశరీరసంస్థితిస్థాపనము లైనద్రవ్యసంయోగసంపదయు విరివిగా జెప్పఁ బడి యున్నవి. అందువలన నవ్యక్తమునుండి తద్వికృత మగుపంచమహాభూతతత్త్వసముదాయమున్ను, దదాత్మకము తద్ధర్మాఽయతనము నగు సమస్తవస్తుసముదాయమున్ను, ద్రవ్య మనియే వాడుకచేయఁ బడు చున్నది. "ద్రవణీయం ద్రవ్యం"; పొందఁ దగినది ద్రవ్య మని నిర్వచనము చేయఁ బడినది. గుణములకు నాశ్రయింపఁ దగిన దనియు, నారోగ్యానారోగ్యములయందు యథాఽవసరముగా యథాయోగ్యముగా నుపయోగము పొందఁ దగిన దనియు దీనిభావము.

సూ॥ ఖాఽదీ న్యాత్మా మనః కాలో దిశ శ్చ ద్రవ్యసంగ్రహః,
సేన్ద్రియం చేతనం ద్రవ్యం నిరిన్ద్రియ మచేతనం.

చ-సూ-౧-౪౮.

ఆకాశాఽదిపంచమహాభూతములు, ఆత్మ, మనస్సు, కాలము, దిక్కులు, నివి యన్నియుఁ గలిపి సంగ్రహముగ ద్రవ్యములుగనే చెప్పఁ బడును. చేతన ద్రవ్యములు, నచేతనద్రవ్యములు నని ద్రవ్యములు రెండు తెగలుగా గ్రహింప వలయును.

ఇది యాయుర్వేద చికిత్సా సంప్రదాయప్రవక్త లగుభరద్వాజాఽదులమతము. ద్రవ్య మనునది యంతయుఁ బంచభూతాఽత్మక మగుట వలన నౌషధముగ నుపయోగింప వలసి వచ్చునదియే యని సిద్ధాంతము. ఈకారణముచేత నౌషధము కానిద్రవ్యమున్ను ద్రవ్యముగా వ్యవహరింపఁ బడనివస్తువున్ను బ్రపంచకృత మగుజగత్తునందు నుండనే యుండ దని దివ్య ప్రమాణముగ నిశ్చయింపఁ బడినది.

సూ॥ అనే నోపదేశేన నానౌషధిభూతం జగతి కిఞ్చి ద్ద్రవ్యం. తాం తాం యుక్తి మర్థం చ తం త మభిప్రేత్య. నచ గుణ ప్రభావా దేవ కార్ముకాణి భవన్తి. ద్రవ్యాణి హి ద్రవ్యప్రభావాత్, గుణప్రభావాత్, ద్రవ్యగుణప్రభావా చ్చ.

చ-సూ-అ-౨౬-సూ-౨౯.

ఈచెప్పఁ బడినకారణములచేత లోకమునఁ గలద్రవ్యములలో నొకటియైనను నౌషధము కాని ద్రవ్యము లేదు. యుక్తి ననుసరించి పని ననుసరించి యా యా ద్రవ్య ముపయోగింపఁ బడు చుండ వలయును. కే వల మాశ్రితగుణములవలననే ద్రవ్యము పని చేయు నని భావింపఁ రాదు. ద్రవ్యము తనయందలిప్రభావముచేతఁ బని చేయును. ఒక్కొకప్పుడు ద్రవ్య ము తనప్రభావమును ద న్నాశ్రయించినగుణప్రభావమును జతపఱచుకొని పని చేయును. అందువలన ద్రవ్యము మొదలు ప్రధాన మైనది.

ఈ యభిప్రాయమునే సుశ్రుతుఁడు సైత మి ట్లభివర్ణించెను.

సూ॥ అనేన నిదర్శనేన నానౌషధీభూతం జగతి కించి ద్ద్రవ్య మ స్తీతి కృత్వా. తం తం యుక్తివిశేష మర్థం చాభిసమీక్ష్య స్వవీర్య గుణయుక్తాని ద్రవ్యాణి కార్ముకాణి భవన్తి.

సు-సూ-అ-౪౧-సూ-౫.

ఈ ప్రత్యక్షప్రమాణములచేఁ బంచభూతాత్మక మగుద్రవ్య ములలో నౌషధము కానట్టి దొకటి యైనను జగత్తునందు లేదు. ద్రవ్య విశేషమును బ్రయోజనవిశేషమును జక్కఁగ విమర్శించి యుపయోగింపఁ బడినచో ద్రవ్యములు తమప్రభావమునకును, గుణములకును దగినట్లు చికిత్సాకార్యములలోఁ జేయు చుండును.

దేశ, కాల, వయః, ప్రకృ, త్యవస్థా, వికారములయందు రోగమును శమింపఁ జేయుట కుపయోగింపఁ బడునట్టియు, నారోగ్యమును యథాతథముగఁ గాపాడుటకుఁ గాని, లేక వృద్ధి నందించుటకుఁ గాని, ప్రయోగింపఁ బడినట్టియుఁ బ్రతివస్తువునకు ద్రవ్యమనియే సంజ్ఞ యివ్వఁ బడినది. ఎంతవఱకును బ్రకృతిపరిశీలనము, వస్తువునందలి రూప, గుణ, ధర్మ, యాథార్థ్యవిభజనము, శాస్త్రమందుఁ బ్రధానాఽశయములు. ఆయుర్వేదాఽధ్యాత్మికతత్త్వసిద్ధాంత మంతయుఁ గేవలసాంఖ్యదర్శనపరికల్పనము.

ఈ యీ వస్తుసంయోగమున నీ యీ యౌషధయోగము సిద్ధ మగును. ఈ యీ భూతసంఘాతసంయోజితమున నీ యీ బహురూపప్రదర్శిత మగుమనుష్యాఽదికసృష్టి జరుగు చున్నది. అదృశ్యము లగు నీ యీ పంచభూతములయొక్క సమన్యత్యస్తసంయోగమున వ్యక్తము లగు నీ యీ మధురాఽదిషడ్రసములు కలుగు చున్నవి. షడ్ధాతుమయ మగుశరీరమున నీ యీ భూతగుణభూయిష్ఠము లగుధాతువులయొక్క హెచ్చుతగ్గులవలన నీ యీ రోగములు కలుగును. ఈ యీ రోగములయందు నీ యీ వస్తుసముదాయము నైకైకముగను వ్యత్యస్తముగను సాముదాయికముగను నుపయోగింప వలయును. అను యోచనాఽతిశయముచే నణుశః విభజించి యాచరింపఁ బడుబుద్ధిబలవిశేషసమవాయము (సంబంధము) నకు సాంఖ్యదర్శన మని పేరు. ఇదియే యాయుర్వేదమతదర్శనము.

అవ్యక్త మగుపరతత్త్వమునుండి వ్యక్త మగుస్థూల, సూక్ష్మరూపము లగుద్రవ్యముల నంశాంశవికల్పనమున వేఱువేఱు విభజించి యున్న దున్నట్లు సాకల్యముగఁ దెలియఁ జెప్పుట యాయుర్వేదధర్మము, ఈవిషయమే తైత్తిరీయాఽరణ్యకములయందు వైదికసాహిత్యోపబృంహితముగఁ బైవాక్యరూపమునఁ బ్రపంచింపఁ బడినది. దృశ్య మగుమనుష్యాఽ

దిశవిభిన్నప్రకృతినుండి యదృశ్య మగుపరతత్త్వమువఱకుఁ జూడఁ గలుగుట, అదృశ్య మగుపరతత్త్వసీమనుండి దృశ్య మగుప్రకృతిసౌందర్యసౌష్ఠవమును దెలియఁ గలుగుట, వేదమతసంప్రదాయము. క్లిష్టార్థోపప్లుతవిషమవిషయ సమస్యాపరికల్పనము, నుపాదేయ మగు వివిధోపాయోపమేయోపమానములతో సుగమముగఁ దెలియఁ జేయుట వేదసాహిత్యసౌజన్యము.

తైత్తిరీయారణ్యకవాక్యవివరణయం దిట్లు కలదు.

సృష్టి, స్థితి, గతులకు మూల మగుపరతత్త్వ మైనబ్రహ్మమును దెలిసినవాఁ డుత్తమస్థానము చెందును. ఆ పరమ మగుబ్రహ్మస్వరూప మిట్లు నిర్దేశింపఁ బడు చున్నది. వికారరహితమై నిత్యమై యాత్మవైలక్షణ్యముతోఁ గూడినప్రకాశము గలదై విశాల మైనవ్యాప్తి కలది (సకల భూతాంతర్యామిత్వ కలది) బ్రహ్మము. అంతఃకరణచతుష్టయవిశిష్ట మగుదహరాకాశమునం దింతటిగొప్పవిషయమును నిలిపి యెవఁడు చక్కఁగాఁ దెలిసికొనునో యాతఁడు సమస్తైశ్వర్యముల నంది బ్రహ్మవాచ్య మగునా పరతత్త్వముచే ననుగ్రహింపఁ బడును. మహామహిత మగునట్టిపరతత్త్వాంతరమునుండి యాకాశము కలిగినది. ఆకాశమువలన వాయువు, వాయువునుండి యగ్ని, అగ్నినుండి జలము, జలమునుండి భూమి, భూమివలన నోషధులు, ఓషధులవలన నన్నము, అన్నమువలన మనుష్యుఁడు క్రమవికాసమునఁ గలిగెను. అట్లుత్పన్న మైనయీమనుష్యుఁ డన్నరసమయుఁడు.

ద్రవ్యోత్పత్తియు మానవశరీరరచనయు నెట్లు జరిగినదో యీ యజుర్వేదారణ్యకమున సుస్పష్టముగఁ దెలియఁ జేయఁ బడినది. ఏదేని నొకగొప్పవిషయము తెలియఁ జెప్ప వలసి వచ్చినపుడు తత్పూర్వాపరకార్యకారణసంవిధాన మనేకవిధములఁ జర్చించి వివరింప వలసి వచ్చును.

ఇది వైదికసాహిత్యధర్మవైశిష్ట్యము. వస్తుతత్త్వవిమర్శనమందు సందేహమేమాత్రము నుండ రాదు. బహుళచర్చావిధానమునఁ గాని సూక్ష్మాతిసూక్ష్మము లగులోఁతు గలరహస్యములు సులభముగఁ దెలియఁ బడఁ జాలవు.

ఇచటఁ జేయునది ద్రవ్యవిమర్శనము. ద్రవ్య మన నేమియో సంగ్రహముగఁ జర్చింపఁ బడినది. ద్రవ్యవిమర్శనమువలని ప్రయోజన మేమియో ముందు తెలియఁ గలదు. ఇప్పుడు పరతత్త్వాదిగాఁ గలపంచభూతసముదాయమునుండి యోషధులు, నోషధులనుండి యాహారము, నాహారద్రవ్యరసమునుండి మానవప్రకృతియు నుత్పత్తి యయినట్లు ద్రవ్యసముదాయము,మానవస్వరూపము నిరూపింపఁ బడినవి.మానవుఁడన్నరసమయుఁడని నిర్దేశింపఁ బడినది.సప్రమాణముగ ధ్రువపఱుపఁ బడినది.దీని ననులోమసర్గీకరణవివరణ మందురు. అదృష్ట మగునొకపదార్థమునుండి తదాత్మకములు, తద్ధర్మమూర్తములు నగుననేకపదార్థము లొక టొకటిగఁ గ్రమవికాసముతో నుద్భవించుట (స్పష్టముగ రూపవృద్ధిఁ జెందుట) యని యర్థము. ఆరోహణక్రమ మిది రూపవృద్ధియందు. ఇట్లే మనుష్యోత్పత్తికి నాధార మగుద్రవ్య మన్నము. అన్నమున కాధారభూతము లోషధులు. ఓషధులకు భూమి యధిష్ఠానము. భూమి పరతత్త్వాదిగాఁ గలమహాభూతపంచకతత్త్వసాముదాయకధర్మమూర్తము.దీనిని విలోమసర్గీకరణవివరణ యందురు.ఉత్పత్తియందుఁ బ్రధానద్రవ్యమునుండి యొక టొకటిగ వేఱువేఱు రూపాంతరము లేర్పడినట్లు వేఱువేఱుగా నున్నయీరూపము లన్నియు నొకదానియం దొకటిగాఁ బ్రధానద్రవ్యమునందు నిమిడి పోవుట (అంతరించుట, లీన మగుట) యని యర్థము. పితృపుత్రన్యాయమునఁ బుత్రునియందుఁ దండ్రిసాధర్మ్య సారూప్యములు మూర్తీభవించి యుండు

వట్లు సూక్ష్మాతిసూక్ష్మము, స్థూలాతిస్థూలము నగుపరతత్త్వాఽదికమహా భూతపంచకతత్త్వసాముదాయకధర్మశక్తి దృశ్యము లగునోషధులమూలమున నన్నరసమయ మగు మానవశరీరమునందు సంపూర్ణముగ వ్యాప్తమై యున్నది. ఈకారణములచేత స్థూలసూక్ష్మరూపము లగుపరతత్త్వాఽదిమహాభూతపంచకతత్త్వప్రధానద్రవ్యసంపుటీకరణమే మనుష్యప్రకృతిరచన మని ఫలితార్థము.

అస్పష్ట మగుపరాఽదిభూతగ్రామ మంతయు నోషధులమూలముగ లోకవ్యవహారమున మనుష్యాఽకృతితో విస్పష్ట మై కనుపడు చున్నది. ఇ ట్లగుటచే మనుష్యుఁ డవ్యక్తాఽకృతు లగుపరతత్త్వాఽదిపంచభూతములస్థూలరూపము. పంచభూతము లోషధులరూపముగ మనుష్యాఽకారమున లోకవ్యవహారమును సాగించు చున్నవి. పంచభూతములే యేకరూప మగుపరతత్త్వాంతరమునుండి పరంపరాఽభివృద్ధములుగ నోషధులమూలమున మనుష్యాఽకారము కలవి. అందువలన జగద్వ్యాపారమున మనుష్యుఁ డన్న రసమయుఁడు.

అన్న మంతయుఁ బరతత్త్వాఽదిగాఁ గలపంచమహాభూతముల సాముదాయకధర్మమూర్తము లగునోషధులమయము. ఓషధులయందుఁ గలగుణసామ్య మంతయుఁ బంచభూతాఽయతన మగుపరతత్త్వమహత్త్వశక్తి. ఈపరతత్త్వాఽత్మక మగుపంచభూతతత్త్వోద్ధతసాముదాయకశక్తియే ప్రతినిత్య మోషధులమూలమున నాహారరూపముగ నన్న రసమయుఁ డగుమానవు నభివృద్ధి నందించుట కుపయోగింపఁ బడుచు మానవుని శక్తిమయునిగా సర్వదా కాపాడు చున్నది. అన్నరసము సరిగా నుపయోగింపఁ బడనపుడు మనుష్యుఁడు భూతాఽత్మ యగు చున్నాఁడు (చచ్చి పోవు చున్నాఁడు). ఇట్లాహారమునకును నోషధులకును మానవునకును బరతత్త్వాఽ

దిగాఁ గలమహాభూతపంచకతత్త్వసంఘాతమునకును నెడతెఱపి లేనిసంబంధ
మేర్పడి యున్నది.

మనుష్యుఁడు క్రమప్రకాశమునఁ బరతత్త్వమునుండి యుద్భవించి
పరీసారమున విసిగి చివరకుఁ బరతత్త్వమందు లీన మగుచున్నాఁడు. పరత
త్త్వము విభిన్నాకృతులతో లోకయాత్రను సాగించుచుఁ గ్రమవికాసమునఁ
జివరకు మనుష్యాకారమున జగద్వ్యాపారమును నెఱవేర్చు చున్నది.
పరతత్త్వాంతరాత్మ సర్వద్రవ్యాంతరాత్మయనియు, సర్వద్రవ్యాంత
రాత్మ పరతత్త్వాంతరాత్మ యనియుఁ బ్రపంచితము. పరతత్త్వవిశిష్టత్వ
ము లేనిది యేద్రవ్యమునకును నావిష్కృతియే యుండ దని సిద్ధాంతము.

మానవు నుద్దేశించి సకలజంతుసంతతియొక్క యారోగ్యరక్ష
ణము నాయుఃపరిపాలనము దృష్టియం దుంచికొని చికిత్స నిర్ణయింపఁ
బడిన దాయుర్వేదశాస్త్రమునందు. ఇందుకై యింతవిస్తృతముగ మిక్కిలి
సులలితముగ నీవిషయనిష్పత్తి చేయ వలసి వచ్చినది. పశుపక్ష్యాదిసమస్త
జంతూత్పత్తియు నిట్టిక్రమమే కలది యగును. అందు విజ్ఞానవిశేషవైదగ్ధ్య
ము గలది మానవప్రకృతి.

ఒకవస్తువుయొక్క యుత్పత్తివిధానము సమగ్రముగఁ జర్చింపఁ
బడిన దాని నిజస్వరూపము, దానియందలిగౌరవము, తత్సంపాదనమునం
దాసక్తి, తద్రక్షణయందు శ్రద్ధ, తన్మహత్త్వమందు మమత్త్వము, సమన్వ
యముగ లక్ష్యమునకు వచ్చును. అంతమాత్రమె కాక యుత్పత్తివిధాన
మున వస్తునిర్మాణమునం దుపయోగింపఁ బడినపదార్థసమీకరణ మున్న
దున్నట్లుగఁ దెలియఁ బడినపిమ్మట నవసర మగునపు డావస్తువును బాగు
చేయుట కుపయోగింపవలసిన సమానగుణగరిష్ఠ మగుద్రవ్యమును గూడ

పమకూర్చుకొనుట సులభసాధ్య మై యుండును. బంగారమునకు బంగారము, లోహమునకు లోహము పుష్టినందించుట చూడఁ బడు చున్నది. వస్తువుయొక్క యుత్తమోత్తమతను బట్టి విలువ గౌరవము ఆసక్తి శ్రద్ధ మహత్వము నధికము లగును. అందు కనియే యీమానవప్రకృతిరచనావివేచనయందుఁ గలభారతీయార్షవిజ్ఞాన మింత విపులముగఁ బరిచయము చేయఁ బడినది.

ద్రవ్యసమామ్నాయము, ఉత్పత్తిస్వరూపము నిరూపింపఁ బడుటచేఁ జరాచరాత్మకమగుసృష్టియంతయుఁ బరిశీలింపఁ బడినది. సృష్టియందలి యేవస్తువున కైనను హానివృద్ధులు విపద్విభవములు సహజములు. హానియందు నుపచయము, వృద్ధియందు రక్షణము, విపత్తియందు నిరసనము, విభవమందు సమప్రతిష్ఠ చేయుటకుఁ బ్రయత్నించుట ప్రకృతికి నైసర్గికము. ఇది ద్రవ్యసంపుటీకరణ, విపులీకరణసారాంశము తెలియఁ గలుటకుఁ జేయఁ బడినసమీక్ష. మనుష్యున కుపయోగపడుద్రవ్యగణగుణ ప్రయోగప్రయోజనములకు నాంది (ప్రస్తావనము).

భూతాంతర్గతుఁ డగు నన్నరసమయుఁ డైనమనుష్యుని సంభవమున కెట్లన్నము కారణమో, యట్లే యతనికిఁ గలుగ వలసిన యారోగ్యసౌఖ్యములకును, గలిగెడియనారోగ్యదుఃఖములకును నోషధీభూతమగునన్నమే ప్రధానము. ఆరోగ్యరక్షణమునకును సౌఖ్యాభివర్ధనమునకును నుపాదేయ మన్నము. అనారోగ్యమున కౌషధముగను దుఃఖమునకు నిర్మూలనముగను నాశ్రయ మైనది యన్నము. వేదసమామ్నాయముగ నిది యాయుర్వేదసిద్ధాన్తము.

"అన్నా ద్వై ప్రజాః ప్రజాయన్తే. యాః కాశ్చ పృథివీగ్ం శ్రితాః. అథో అన్నే నైవ జీవన్తి. అథైన దపి య న్త్యన్తతః. అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠం. తస్మా త్సర్వౌషధ ముచ్యతే. సర్వం వై తే ఽన్న మాప్నువన్తి. యే ఽన్నం బ్రహ్మోపాసతే. అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠం. తస్మా త్సర్వౌషధ ముచ్యతే."
తై-ఆ-అ-ఆ.

అన్నమువలనఁ బ్రజలు కలుగు చున్నారు. భూమియందుఁ గలజీవసంతతి యంతయు నన్నమువలననే జీవించు చున్నది. అంత్యమం దిది యంతయు నన్నమునందే యిమిడిపోవు చున్నది. అన్నమే భూతములకు మొదటిది. అందువలన నన్నము సర్వౌషధ మని చెప్పఁ బడు చున్నది. సృష్టి, స్థితి,లయములకు మూల మగుపరతత్త్వ మైనబ్రహ్మముగాఁ దెలిసికొని యన్నము నెవ రుపాసించెదరో వా రందఱు బ్రహ్మమగు నన్నమును బొందు చున్నారు. అన్నము భూతములకు నగ్ర్య మైనకారణమున నన్నమే భూతములకు సర్వౌషధముగఁ జెప్ప నైనది.

ఇచట భూతము లన సర్వప్రాణిసమూహ మని యర్థము. ప్రాణిమాత్రమున కన్న మాహారముగను నౌషధముగను సర్వదా యుపాసనీయముగను నిశ్చయింపఁ బడినది. వేదసమయప్రమాణ మిది.

ఇఁక నాయుర్వేదమునందు మనుష్యోత్పత్తికిఁ గలసిద్ధాన్త మి ట్లున్నది.

"ఇష్టవర్ణగన్ధరసస్పర్శం, విధివిహిత మన్నపానం ప్రాణినాం ప్రాణసంజ్ఞకానాం ప్రాణ మాచక్షతే కుశలాః. ప్రత్యక్షఫలదర్శనాత్. త దిన్ధనా హ్యన్తరాగ్నేః స్థితిః. త త్సత్త్వ మూర్జయతి. త చ్ఛరీరధాతువ్యూహబలవర్ణేన్ద్రియప్రసాదకరం యథోక్త ముపసేవ్యమానం విపరీత మహితాయ సమ్పద్యతే." చ-సూ-అ-౨౭-3.

చూపులకు నచ్చినవర్ణము, ఘ్రాణమున కాహ్లాదకర మైన సువాసన, నాలుకకు రుచ్య మైనరసము,చేతికి మృదు వై నస్పర్శము కలిగి యుచిత మగునట్లు సిద్ధము చేయఁ బడిన యన్న పానములు ప్రాణు లని వ్యవహరింపఁ బడు మనుష్యాఽది సర్వప్రాణులకును ప్రాణాఽధార మని విజ్ఞానశీలు రగు నాయుర్వేదవిదులు చెప్పు చున్నారు. అన్నము జఠరాగ్నికి సమిధలవంటిది. ఉచితపద్ధతులతో హితముగ సేవింపఁ బడిన యాహారము జఠరాగ్నిద్వారా శరీరసత్త్వము నభివృద్ధి చేయును.శరీరమందలి రస, రక్త, మాంస, మే, దోఽస్థి, మజ్జా, శుక్రము లనుసప్తధాతువులను, బలమును, ఛాయను(రూపమును)సర్వేన్ద్రియనిర్మలత్వమును బోషించును. పైఁ జెప్పఁ బడినలక్షణములకు వ్యతిరేకము, ననుచితము నగునాహారము నుపయోగించిన శరీరబల, వర్ణ, ధా, త్విన్ద్రియప్రసన్నతలు సన్నగిలును. వ్యాధి సంభ వించు నని యభిప్రాయము.

"తస్మా ద్ధితాహితావబోధనార్థ మన్నపానవిధి మఖిలే నోపదేక్ష్యామో ఽగ్నివేశ! త త్స్వభావా దుదకం క్లేదయతి. లవణం విష్యన్దయతి. క్షారః పాచయతి. మధు సన్దధాతి. సర్పిః స్నేహయతి. క్షీరం జీవయతి. మాంసం బృంహయతి. .రసః ప్రీణయతి సురా జర్జరీకరోతి. శీధు రవధమతి. ద్రాక్షాఽఽసవో దీపయతి. ఫాణిత మాచినోతి. దధి శోఫం జనయతి. పిణ్యాకశాకం గ్లపయతి. ప్రభూతాన్తర్మలో మాషసూపః. దృష్టి శుక్రఘ్నః క్షారః. ప్రాయః పిత్తల మమ్ల మన్యత్ర దాడిమాఽమలకాత్. ప్రాయః శ్లేష్మలం మధుర మన్యత్ర మధునః పురాణాచ్చ శాలి, షష్టిక, యవ, గోధూమాత్. ప్రాయః కటుకం వాతల మవృష్యం చాన్యత్ర పిప్పలీవిశ్వభేషజాత్."

చ-సూ-అ-౨౭-౪.

విధివిహితాహారము శరీరరక్షణమునకును, విధివిపరీతాహారము శరీరక్షీణమునకును గారణ మగుటచేఁ, నో యగ్నివేశా! హితాహితము లగునన్నపానద్రవ్యములను దెలిసికొనఁ దగినట్టి విజ్ఞానమును సమగ్రముగఁ దెలియఁ జేయుచున్నాము. అది యెట్లనః—స్వభావముగ జలము శరీరము తడియునట్లు ద్రవమును గలిగించును. ఉప్పు ద్రవపదార్థములను స్రవింపఁ జేయును. క్షారము జఠరాగ్నికిఁ దీవ్రత గలిగించి యాహారపదార్థములను జీర్ణింపఁ జేయును. తేనె శరీరధాతువులను నవయవములను సన్ధానము (సమీకరణము) చేయును. నెయ్యి శరీరమునఁ జమురుపసను (నునుపును మెఱుఁపును) గలిగించును. పాలు శరీరమునకు జీవశక్తి నభివృద్ధి చేయును. మాంసము బలియునట్లు చేయును. మాంసరసము క్షీణించినరక్తాదిధాతువులను దృప్తి నందించును. కల్లు (తాటి యీతలది) అవయవములను సడలింపఁ జేయును. శీధువు శరీరమును గృశింపఁ జేయును. (ఇది పక్వము చేయఁ బడినచెఱకురసముచేఁ జేయఁ బడునాసవము మద్యవిశేషము). ద్రాక్షాసవ మాఁకలిని గలిగించును. మధ్యమపాకమునఁ దీయఁ బడిన చక్కెరపానకమును "ఫాణిత" మందురు. ఈఫాణితము కఫాదులను వృద్ధి నందించును. పెరుగు శరీరము నూరునట్లు చేయును. నువ్వులు మొదలగునూనె గలద్రవ్యములనుండి నూనె తీయఁ బడినగానుగపిండికూర శరీరమున బడలికను (నిస్సత్తువను) కలుగఁ జేయును. మినుపపప్పు మలవృద్ధి చేయును. క్షార మాహారపదార్థములను జీర్ణింపఁ జేయుటయ కాక దృష్టిని శుక్రమును జీర్ణింపఁ జేయును.

పుల్లదానిమ్మయు, నుసిరికపండ్లును దప్పఁ దక్కినపులుపుపదార్థము లన్నియుఁ బిత్తమును వృద్ధి చేయును. మధురరసము గలద్రవ్యములలోఁ దేనెయుఁ బ్రాతరాజనపువడ్లు యవలు గోధుమలును దప్పఁ దక్కినద్రవ్యము

లు కఫము నభివృద్ధి పఱచును. కారము గలద్రవ్యములలోఁ బిప్పళ్లు శుంఠి యుఁ దక్కఁ దక్కినపదార్థములు వాతము నభివృద్ధి నందించును. పుంస్త్వ మునకు బలమును దగ్గించును. సహజముగ నీద్రవ్యము లీగుణములను గలిగి యున్న వని యభిప్రాయయము.

"పరమతో వర్గసంగ్రహేణ ఆహారద్రవ్యా ణ్యనువ్యాఖ్యాస్యామః"

చ-సూ-అ-౨౭-౫.

దీనికిఁ బైన నిత్యోపయోగము లగునాహారద్రవ్యములను సం గ్రహముగను వర్గములుగను విభజించి గుణములను దెలియఁ జేయుదుము.

"శూకధాన్య, శమీధాన్య, మాంస, శాక, ఫలాఽశ్రయాః,
వర్గా స్హరిత, మద్యామ్బు, గోర, సేక్షు, వికారికాః,
దశ ద్వౌ చాపరౌ వర్గౌ కృతాన్నాఽహారయోగినాం,
రసవీర్య విపాకైశ్చ ప్రభావైశ్చ ప్రచక్ష్మహే"॥

చ-సూ-అ-౨౭-౬-౭.

ప్రతిదిన ముపయుక్త మగునాహారద్రవ్యసముదాయమును బ న్నెండువర్గములుగ విభజించి యొక్కొక్క వర్గమునందుఁ గలప్రతిద్రవ్యము యొక్కయు రసవీర్యవిపాకప్రభావములను గూడఁ జక్కఁగఁ జెప్పఁ బడును. ఆ వర్గము లిట్లు విభజింపఁ బడినవి.

ఇచ్చట గమనింపఁ దగిన విషయ మొకటి గలదు. ఏమన:— ప్రతిద్రవ్యమునందును "రసము,గుణము,వీర్యము,విపాకము,ప్రభావము" అని సహజముగ నైదు విధము లగుకళ లుండును. ఈకళలను బురస్కరించుకొని యా యా ద్రవ్యము లేకైకకళావ్యాపకములుగను సముదాయకళావిశిష్టము

లుగను దమ తమ ఫలముల నొసంగు చుండును. ఇవు డీవర్గవిభక్తము లగు ద్రవ్యములకు రస, వీర్య, విపాక, ప్రభావములను నాలుగింటినిమాత్రమే విశేషముగఁ దెలియఁ జేయఁ బడు నని చెప్పఁ బడినది. ఈద్రవ్యములలోఁ గొన్ని రససిద్ధియుఁ గొన్ని వీర్యసిద్ధియుఁ గొన్ని విపాకసిద్ధియుఁ గొన్ని ప్రభావసిద్ధియుఁ గలిగి యున్నవి. అందు కని యా యా ప్రధానభాగము లనుమాత్రమే యిచట విమర్శించి చెప్పఁ బడు చున్న దని యిందుకుఁ గారణము సమన్వయింపఁ బడ వలయును.

ద్రవ్య వర్గములు.

౧ శూక ధాన్య వర్గము:—వడ్లు గోధుమలు యవలు చామలు కొఱ్ఱలు మొద లగుముల్లు గలధాన్యము లొకవర్గము. (శూక మన ముల్లు) ముల్లు గలధాన్యము లన్నియు నొక వర్గముగ విభజింపఁ బడినవి.

౨ శమీ ధాన్య వర్గము:—పెసలు మినుములు కందులు సెనగలు మున్నగుకాయధాన్యము లొకవర్గము. (శమీ యనఁ బొట్టు) మీఁదఁ బొట్టు గలధాన్యము (పప్పుపదార్థ) మంతయు నొకవర్గముగ విభజింపఁ బడినది.

3 మాంస వర్గము:——— లేడి మేఁక కుందేలు ఉడుము పెద్దపులి చిఱుతపులి ఏనుఁగు చిలుక పిచ్చుక కోడి పెంపుడుపావురము అడవిపావురము నెమలి జల

శయము లగుచేపలు మున్నగు మృగ, పశు పక్షి, జలచరములయొక్క మాంసములు గ్రుడ్లు నొకవర్గముగ విభజింపఁ బడినవి.

౪ శాక వర్గము:——— బచ్చలి మొద లగునాకుకూరలు, దోస గుమ్మడి పొట్ల బీర కాకర మొద లగు కాయకూరలు, ఆలు చేమ కంద మొద లగు దుంపకూరలు కలిపి శాకము లొకవర్గముగ విభజింపఁ బడినవి. ఈశాకము పది విధములఁ గలదు. ఆభేదము లన్నియు సమన్వయముగ నీవర్గమునందును నాఱవవర్గ మగు హారితవర్గమునందును నిముడ్చఁ బడినవి.

“మూల పత్ర, కరీ, రాగ్ర, ఫల, కాం, డాధిరూఢకం,
త్వ, క్పుష్పం, కవచం, చేతి శాకం దశవిధం స్మృతం”

భోజుని చారుచర్య.

౫ ఫల వర్గము:——— జామ మామిడి పనస ద్రాక్ష నారింజ దానిమ్మ తాటి ఈత కొబ్బరి నేరేడు మారేడు జీడి చింత తుమికి మొర్లి మొద లగు ఫలము లొకవర్గముగ విభజింపఁ బడినవి.

౬ హారిత వర్గము:——— అల్లము జీలకఱ్ఱ కొత్తిమీర నిమ్మ ఉల్లి వెల్లుల్లి మున్నగు పచ్చిపరక కందాదు లొకవర్గముగ విభజింపఁ బడినవి.

౭ మద్య వర్గము:——— సుర మదిర జలగము శర్కరాఽసవము పక్వాపక్వరసమద్యములు మధ్వాసవ (విప్ప సారాయము) మాధ్వీకాఽసవ (తేనెతోఁ జేయఁ బడినయాసవము) ములు మున్నగు నాసవము లన్నియు నొకవర్గవముగ విభజింపఁబడినవి.(సుర యనఁ దాటి యీఁతల కల్లునకును మదిర యనఁ గొబ్బరి ఖర్జూర ములకల్లుకును వాడుక. వీనిని సువాసితము లుగఁ జేసినపు డీభేదములతో వాడుట కొంత దురాచారము).

౮ జల వర్గము:——— భూభేదములను బట్టియు వర్షాఽఽదిషడృతువుల ననుసరించియు మలయ హిమాలయ పారియాత్ర సహ్యాఽదిపర్వతభవనదుల యందును ప్రాక్పశ్చిమాఽదిదిక్ప్రవహాము లగునదులయందును గలజల భేదములు గుణములు మున్నగునవి యొకవర్గముగ విభజింపఁ బడినవి.

౯ గోరస వర్గము:——— ఆవు బఱ్ఱె గొఱ్ఱె మేఁక ఏనుఁగు ఒంటె మానిసి గుఱ్ఱము మొద లగుజంతులయొక్క పాలు పెరుగు వెన్న చల్ల మీఁగడ జున్ను చల్లయందలియనేకభేదములు గుణములు నుపయోగవిధానములు మున్నగునవి యొకవర్గముగ విభజింపఁ బడినవి.

౧౦ ఇక్షు వర్గము:——— చెఱుకుభేదములు, పక్వాపక్వము లగు చెఱుకురసములు శర్కరయందలిభేదములు బెల్లము తేనె మున్నగువానియొక్క గుణోపయోగము లొకవర్గముగ విభజింపఁ బడినవి.

౧౧ కృతాన్న వర్గము:———అన్నము గంజి భక్ష్యములు సిద్ధము చేయు విధానము; జొన్న వరి పేలాలు, పేలపిండి వేఁపుడుబియ్యము, అటుకులు నుపయోగించు విధానము, మాంసము మాంసరసము గ్రుడ్లు ఫలములు వీనిచే సిద్ధము చేయఁ బడు నాహారవిశేషములు; తిరుగఁబోఁత (పోపు) చేయఁ బడినయూషలు (గంజులు కట్టులు) బెల్లము పెరుగు ద్రాక్ష ఖర్జూరాదిపానకములు మామిడిపండ్లు ఉసిరికపండ్లు నేరేడుపండ్లు మున్నగుపండ్లయొక్క లేహ్యములు; పైనఁ జెప్పఁ బడినశూకధాన్యాదులయొక్కయుఁ దదితరవర్గములయొక్కయు ద్రవ్యమేళనమునఁ బక్వాపక్వములుగ నాహారోపయోగములుగ సిద్ధము చేయఁ బడినయన్నవిశేషము లొకవర్గముగ విభజింపఁ బడినవి.

౧౨ ఆహారయోగి వర్గము:——పక్వాహారములను సంస్కరింప వలసిన నువ్వులు, కుసుములు, అవిసెలు; ఆవాలు మున్నగువానినూనెలు ఉప్పు సైంధవా

దిలవణములు యవక్షారము శుంఠి పిప్పలి
మిరియములు జీలకఱ్ఱ యింగువ మున్నగు
వస్తువు లొకవర్గముగ విభజింపఁ బడినవి.

ఈవర్గానుక్రమణికయందు నాహారధాన్యములలో మొట్టమొద లుపయోగపడునవి యగుట శూకధాన్యములు ప్రథమ వర్గముగను;సంస్కారాంతమునఁ గాని యాహారద్రవ్యములు రుచ్యముగను మనఃప్రసాదకరములుగను నుండఁ జాలవు కనుక నాహారయోగివర్గము తుదివర్గముగను జెప్పఁ బడినది.

"అన్నపానైకదేశో ఽయ ముక్తః ప్రాయోపయోగికః,
ద్రవ్యాణి నహి నిర్దేష్టుం శక్యం కార్త్స్న్యేన నామభిః.
యథా నానౌషధం కిఞ్చి ద్దేశజానాం వచో యథా,
ద్రవ్యం త త్త త్తథా వాచ్య మనుక్త మిహ యద్భవేత్."
చ-సూ-అ-౨౭-౩౨౯-౩౩౦.

ద్రవ్యసంచయ మనంతముగ నుండుటచేఁ బ్రతి ద్రవ్యమునకును నామనిర్దేశము క్రియారూపకథనము, తెలియఁ జెప్పుట దుశ్శకము. సాధారణముగ నిత్యకృత్యములందు వాడుక చేయఁ బడుచున్న కొంతద్రవ్యభాగమునకుమాత్రమే రస, వీర్య, విపాక ప్రభావములు వివరముగఁ జెప్పఁ బడినవి. ఇచటఁ జెప్పక విడిచినద్రవ్యములు నా యా ప్రాంతీయుల వాడుక ననుసరించి నామ, రూప, క్రియాయోగములను దెలిసికొని దేశ, కాల, ప్రకృతి, సాత్మ్యములు గమనించి ఔషధము కానిద్రవ్యమే లేదని యింతకుఁ బూర్వము చెప్పఁ బడినసిద్ధాన్తము ననుసరించి యుపయోగింప వలయును.

"చర శ్శరీరావయవాః స్వభావో ధాతవః క్రియా,
లిఙ్గం ప్రమాణం సంస్కారో మాత్రా చాస్మి న్పరీక్ష్యతే"॥
చ-సూ-అ-౨౭-౩౩౧.

అనుక్తద్రవ్యపరిచయమునందు నాహారోపయోగము లగునన్న పానద్రవ్యములయొక్క గుణసంపద నిట్లు గుర్తించ వలయును. జంతువులు నోషధులు గలుగునట్టిప్రదేశము; జంతువులయొక్క కాళ్లు, పిక్కలు, తొడలు, గుండెకాయ మొద లగునంగ, ప్రత్యంగములును; నోషధుల యొక్క వేళ్లు, కొమ్మలు, ప్రకాండము(మాను), పువ్వులు, కాయలు మొద లగునవయవవిశేషములున్ను; స్త్రీ, పురుష భేదములు, జంతువుల రక్తాదిధాతువులు, వయఃప్రమాణము, సంస్కారవిశేషములు, వస్తుపరి మాణములను బరీక్షించి గుణనిర్దేశము చేయ వలయును.

"ప్రాణాః ప్రాణభృతా మన్న మన్నం లోకో ఽభిధావతి;
వర్ణః ప్రసాదః సౌస్వర్యం జీవితం ప్రతిభాసుఖం. ౩౪౯.
తుష్టిః పుష్టి ర్బలం మేధా సర్వ మన్నే ప్రతిష్ఠితం;
లౌకికం కర్మ య ద్వృత్తౌ స్వర్గతౌ యచ్చ వైదికం. ౩౫౦.
కర్మాపవర్గే య చ్చోక్తం త చ్చా ప్యన్నే ప్రతిష్ఠితం."
చ-సూ-అ-౨౭-౩౫౦.

ప్రాణిసముదాయమునకు నన్నము ప్రాణములు.జవతతి యంత యు నన్నమును గోరి ప్రార్థించును. శరీరమునకు రూపము, కాన్తి, సుస్వ రము, ప్రాణధారణము, ప్రజ్ఞావిశేషము, సౌఖ్యము, సంతోషము,బలము, ధారణశక్తి యివియన్నియు నన్నమునందుఁ బ్రతిష్ఠింపఁ బడి యున్నవి జీవనమునకు సంబధించినకృషి, వాణిజ్య, రాజసేవాదిలౌకికకర్మలు; స్వ

గ్గాదిసుఖసాధనము లగు యాగాదివైదికకర్మలు; మోక్షప్రాప్తికి నీ శ్వరప్రణిధానాదివిశిష్టక్రియాయోగములు నన్నమునందే యాధార పడుపఁ బడి యున్నవి.

"వివిధ మశిత, పీత, లీఢ, ఖాదితం జన్తో ర్హితి మన్తరగ్ని సన్ధుక్షితబలేన యథా స్వే నోష్మణా సమ్య గ్విపచ్యమానం కాలవద నవస్థితసర్వధాతుపాక మనుపహతసర్వధాతూష్మమారుతస్రోతః కేవలం శరీర ముపచయబలవర్ణసుఖాయుషా యోజయతి, శరీర ధాతూ నూర్జయతిచ. ధాతవో హి ధాత్వాహారాః ప్రకృతి మనువర్తన్తే."

చ-సూ-అ-౨౮-3.

ప్రకృతి కనుకూలముగఁ బలువిధము లగు నశిత, పీత, లీఢ, ఖాదిత భేదములతో భుజింపఁ బడినచతుర్విధాహారద్రవ్యములు ప్రజ్వలిత మగుజఠ రాగ్ని బలముచేతను, నాహారద్రవ్యములందలి పంచభూతాత్మక మగు తేజస్సుచేతను దిరిగి లెస్సఁగాఁ బక్వమై కాలపరివర్తనమువలె వ్యవధి లేక పరిణతిఁ జెందురసాదిసప్తధాతువులను బుష్టి నందించును. పుష్టిమంత ము లై స్వచ్ఛము లగుసప్తధాతువులపరస్పరసంభవ మగు వేడిమిచే వాయు వోజోవహము లగు స్రోతోముఖములనుండి యాహారసత్త్వమును బ్రత్యే కముగ శరీరమును బుష్టి నొందించుటకును; బలమును, రూపమును, సుఖ మును, నాయుష్యమును బలము నొందించుటకును సమకూర్పఁ బడు చున్నది. శరీరమందలిధాతువులను బలపఱుచు చున్నది. సప్తధాతువులును నొకధాతువునకు మఱియొకధాతు వాహారముగఁ గలవి యై, శరీర మా రోగ్యముగ నుండునట్లు ప్రకృతి ననుసరించి నడుచు చున్నవి.

చతుర్విధాహారములు.

౧ అశితము:—సాధారణముగ నమలి తినఁ దగినది. అన్నము, కూరలు మున్నగు పదార్థములు.

౨ పీతము:— త్రాగుటకు యోగ్య మైనది. పాయసము, పాలు మున్నగుకల్పనావిశేషములు.

3 లీఢము:— చప్పరించి మ్రింగఁ దగినది. పచ్చళ్లు, మామిడి మొద లగుపండ్లలేహ్యములు.

౪ ఖాదితము:—పగల నమలి తినఁ దగినది. చక్కిలములు నితర భక్ష్యములు కలవిశేషములు.

"తత్ర ఆహారప్రసాదాఽఖ్యో రసః కిట్టం చ మలాఖ్య మభి నిర్వర్తతే. కిట్టాత్స్వేద, మూత్ర, పురీష, వాత, పిత్త, శ్లేష్మాణః క, ర్ణాక్షి, నాసి, కాఽస్య, రోమకూప, ప్రజననమలాః కేశ, శ్మశ్రు, లోమ, నఖాఽదయ శ్చావయవాః పుష్యన్తి."

చ-సూ-అ-౨౮-౪.

మొదలు భుజింపఁ బడిన యాహారద్రవ్యము లన్నియు జఠ రాగ్ని సంబన్ధమునఁ బునః పక్వము లై ద్రవరూప మగుసారము రస మనియు ద్రవరహిత మగు పిష్టము (పిప్పి) కిట్టము (మలము) అనియు రెండు విధ ములుగ విభజనము చెందును. అందుఁ గిట్టమువలనఁ జెమ్మట, మల మూత్ర ములువాత పిత్త శ్లేష్మములు, చెవులయందలి గుబిలి కనుల యందలి పుసు లు, ముక్కులోని పక్కులు, నోటియందలి పాచి, రోమకూపములు, గజ్జలు చంకలు మొద లగుసంధిభాగములయందు గుహ్యావయవముల యం

దుఁ గూడుకొను మలములు, తలవెంట్రుకలు మీసములు శరీరమునందలి సమస్తరోమములు, గోళ్లు మొద లగునవయవము లన్నియుఁ బుష్టి నొంది వృద్ధిఁ జెందు చుండును.

" పుష్యన్తి త్వాహారరసా ద్రస, రుధిర, మాంస, మే, దోఽస్థి, మజ్జా, శు, క్రౌజాంసి పఞ్చే న్ద్రియ ద్రవ్యాణి ధాతుప్రసాదసంజ్ఞకాని శరీరసన్ధిబన్ధ పిచ్ఛాదయ శ్చావయవాః"

చ-సూ-౨౮-౫.

ఆహారముయొక్క రెండవభాగ మైనప్రసాదరూప మగు రసము వలన రసము, రక్తము, మాంసము, మేదస్సు, అస్థులు,మజ్జ, శుక్రము నను నేడు ధాతువులును శరీరమును గాన్తిమన్తముగ నుంచునట్టియోజ స్సను పదార్థమున్ను శ్రోత్ర త్వ,క్చక్షు,ర్జిహ్వా,ఘ్రాణేంద్రియములకు నుత్పాదకము లగు ధాతుప్రసాదరూపము లైన పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము నను పఞ్చేన్ద్రియ ద్రవ్యములున్ను, శరీరమునందలి సంధులను గీళ్లను బంధించి యున్న స్నాయువులు సిరలు నను స్థూలసూక్ష్మధమనులును, అవయవములు సాచుటయందును ముడుచుకొనుటయందును సహాయ పడు మీఁగడవంటి నునుపు గలతెరకలు, స్త్రీలకుఁ జాలు, ఋతుధార్మిక మగు రక్తప్రసారము మున్నగు నవయములు పుష్టినొంది వృద్ధి చెందుచుండును.

"తే సర్వ ఏవ ధాతవో మలాఽఖ్యాః ప్రసాదాఽఖ్యాశ్చ రస మలాభ్యాం పుష్యన్తః స్వం మాన మనువర్తన్తే యథాఽవయవ శ్శరీరం.ఏవం రసమలౌ స్వప్రమాణావస్థితా వాశ్రయస్య సమధాతోర్ధాతు సామ్య మనువర్తయతః నిమిత్తతస్తు క్షీణవృద్ధానాం ప్రసాదాఽఖ్యానాం ధాతూనాం వృద్ధిక్షయాభ్యా మాహారమూలాభ్యాం రసః సామ్య

ముత్పాదయ త్యారోగ్యాయ; కిట్టం చ మలానా మేవ మేవ స్వమా
నాతిరిక్తాఃపున రుత్సర్గిణః శీతోష్ణపర్యాయగుణై శ్చోపచర్య మాణా
మలాః శరీరధాతుసామ్యకరాః సముపలభ్యన్తే."

చ-సూ-అ-౨౮-౬.

ఈ సరణిని శరీరస్థము లగు నాయా ధాతువులును మల
ములును బరస్పర ప్రసాద రూపము లగురసకిట్టములచేఁ బుష్టి నొందుచు
నుండవలసిన తమతమ పరిమాణముల ననుసరించి యథాయోగ్యముగ నా
యా యవయవములను బుష్టి నొందించుచు శరీరము ననుసరించి యుండును.
ఈ ప్రకారముగ రసమలములు స్వప్రమాణములతోఁ దమ కాశ్రయ మగు
శరీరమునకు సమధాతుత్వమును, ధాతు సామ్యమును (ఆరోగ్యమును) గలి
గించు చుండును.

దేశ, కాల, వయః, ప్రకృత్యవస్థావిశేషములలో నేదే నొక
కారణమునఁ బరస్పర ప్రసాదరూపము లగుధాతువులకు వృద్ధిక్షయములు
సంభవించునపు డాహారప్రసాద మగురస మాహారమూలమునఁ దనకుఁ
గలుగు వృద్ధిక్షయములచే క్షీణించిన యాయాధాతువులను దిరిగి వృద్ధిచెందు
నట్లును వృద్ధిచెందిన యాయాధాతువులను దిరిగి సమస్థితికి వచ్చునట్లును
జేయును. కిట్టముసైతమిట్లే వృద్ధిక్షయములందు మలములకు సమాన
స్థితిని గలిగించును. ఆరోగ్యమును గాపాడుటకై రసమలములు రెండునూ
శరీరమున ధాతుసామ్యమును, మలసామ్యమును గలిగించుచు సర్వదా శరీర
రక్షణోద్యోగమున నుండు నని పరియైన యభిప్రాయము.

శరీరమునుండి బయటకు వెడలునట్టి స్వభావము గల స్వేద
మూత్ర పురీషాదిక మలములు శీతోష్ణాదివిపర్యాసములచేఁ దమతమ

ప్రమాణములకన్న హెచ్చుతగ్గులగుట సంభవించినయెడల దత్తదనుగుణ మగు శీతోష్ణాది క్రియావిశేషములచే నుపచరింపc బడి తిరిగి సమత్వము చెంది శరీరారోగ్యమున కుపయోగించునవి యగును.

"తేషాం తు మలప్రసాదాఖ్యానాం ధాతూనాం స్రోతాం స్యయన ముఖాని. తాని యథావిభాగేన యథాస్వం ధాతూనాం పూరయన్తి"

చ-సూ-అ. ౨౮-౭

ఇట్లీ శరీరపోషణరక్షణము లగు నా మలప్రసాదాఖ్యము లైన ధాతువులకును మలములకును స్రోతోముఖముల ద్వారా స్థూల సూక్ష్మము లగు నాడీముఖములద్వారా శరీరమం దంతటను వ్యాప్తి కలిగి యుండును. స్రోతస్సు లా ధాతుమలములను యథాయోగ్య మగువిభజనము తో వాని వాని ప్రమాణములకుc దక్కువ కాకుండునట్లు పూరించు చుండును.

"ఏవ మిదం శరీర మశిత, పీత, లీఢ, ఖాదిత ప్రభవం"

చ-సూ-అ. ౨౮-౬

ఇట్లీ శరీర మశిత, పీత, లీఢ, ఖాదితరూప మైనచతుర్విధాహారోపయోగముచే సంభవ మందినది. (కలిగినది, పుట్టినది. అనిభావము).

"అశిత పీత, లీఢ, ఖాదిత, ప్రభావా శ్చాస్మి న్శరీరే వ్యాధయో భవన్తి హితాహితోపయోగవిశేషా స్త్వత్ర శుభాశుభవిశేషకరా భవ న్తీతి"

చ-సూ-అ. ౨౮-౯

అశిత, పీత, లీఢ, ఖాదిత మగు నాహారోపయోగముననే యీ శరీరమునందు వ్యాధులు కలుగు చున్నవి. విశేషముగ హితాహితము లగు నాహారోపయోగము లీశరీరమందు శుభాశుభవిశేషరూపము లగు నారోగ్యారోగ్యకరము లగు చున్నవి.

శ్లో॥ "న రాగా న్నా ప్యవిజ్ఞానా దాహారా నుపయోజయేత్,
పరీక్ష్య హిత మశ్నీయా ద్దేహో హ్యాహారసమ్భవః".

ఈ శరీర మాహారమువలనఁ బుట్టి యందువలన దేహమున కనుకూలించునట్టి యాహార ద్రవ్యమును జక్కఁగఁ బరీక్షించి భుజించ వలయును. ఆశ గొని కాని ప్రకృతిద్రవ్యములయొక్క మంచిచెడుగులు తెలిసికొనక కాని యాహార పదార్థముల నుపయోగింప రాదు.

శ్లో॥ "ఆహారస్య విధా వష్టౌ విశేషా హేతుసంజ్ఞకాః;
శుభాశుభసముత్పత్తౌ తా న్సమీక్ష్య ప్రయోజయేత్."
చ-సూ-అ-౨౫-౪౧.

ఆహార సేవనమునకు సంబంధించిన నియమము లెనిమిది విధము లుగఁ గలవు. కార్యకారణసంయోగ విశేషములతో శుభాశుభ సముత్పన్నములగు నా యాహారద్రవ్యోపయోగములను లెస్సఁగాఁ బరిశీలించి యుపయోగించ వలయును.

మనుష్యోత్పత్తికిఁ గలయాయుర్వేదసిద్ధాన్తనిష్పత్తి యిట్లున్నది. మనుష్యరచనయందుఁ గలవేదనమయపరిష్కారమునం దేకీభవించి ప్రకృతిని పహాస్రముఖములఁ బరిశోధించినది విశేషముగ నాయుర్వేదము. మొత్తముమీఁద మనుష్యప్రకృతి యన్నమయము. మనుష్యప్రకృతి

యొక్క యాశోగ్యానారోగ్యము లన్నవయములు. ఇది యింతవఱకుఁ దెలిసిన ఫలితార్థము.

౧. మనుష్యప్రకృతి షడ్ధాతుమయము:—

" షడ్ధాతవ స్సముదితాః "పురుష" ఇతి శబ్దం లభన్తే. త ద్యథా పృథి, వ్యాప, స్తేజో,వాయు,రాకాశం, బ్రహ్మ చావ్యక్త మితి. ఏత ఏవ చ షడ్ధాతవ స్సముదితాః పురుష ఇతి శబ్దం లభన్తే" చ-శా-అ-౫-౫.

ఆఱు ధాతువులయొక్క కూడిక పురుషుఁ డని చెప్పఁ బడును. పృథి, వ్య, స్తేజో, వా, య్వాకాశములు స్థూలదృష్టి కగోచర మగు బ్రహ్మము నివియే షడ్ధాతువు లనఁ బడును. ఈ షడ్ధాతువులయొక్క కూడికయే పురుషుఁ డని వ్యవహారము.

౨. మనుష్యప్రకృతి కలుగుటకు నన్నము కారణము:—

"అన్నా త్పురుషః." తై. ఆ.

"ఇదం శరీర మశిత, పీత; లీఢ, ఖాదితప్రభవం."

చ-సూ-అ-౨౮-౮.

3. ద్రవ్య మంతయుఁ బఞ్చభూతాఽత్మకము. ఆత్మమనః కాలాఽదిక మంతయు ద్రవ్యము:—

" ఆకాశ ద్వాయుః; వాయో రగ్నిః, అగ్నే రాపః, అద్భ్యః పృథివీ, పృథివ్యా ఓషధయః." తై. ఆ.
సర్వం ద్రవ్యం పాఞ్చ భౌతిక మస్మిన్నే వార్థే."

చ-సూ-అ-౨౬-౧౩.

"ఖాఽదీ న్యాత్మా మనః కాలో దిశశ్చ ద్రవ్యసంగ్రహః."
చ-సూ-అ-౧-౪౮.

౪. ద్రవ్య మంతయుఁ జికిత్సోపయోగ మగునౌషధమే:—

"నానౌషధీభూతం జగతి కించి ద్ద్రవ్య ముపలభ్యతే"
చ-సూ-అ-౨౬-౨౯.

౫. ఆరోగ్యమునకును, వ్యాధులు కలుగుటకును నాహారము కారణము.

"విధివిహిత మన్నపానం ప్రాణినాం ప్రాణిసంజ్ఞకానాం ప్రాణ మాచక్షతే. విపరీతం మహితాయ సమ్పద్యతే."
చ-సూ-౨౭-3.

౬. అనారోగ్యమునకు నహితాఽహారము కారణ మైనను, మఱికొన్ని కారణములు గూడఁ గలవు.

"ప్రజ్ఞాఽపరాధో విషమా స్తథా ఽర్థాః,
హేతుస్తృతీయః పరిణామకాలః." చ-సూ-౨-౪౦.

"కాలవిపర్యయః ప్రజ్ఞాఽపరాధః, పరిణామశ్చ శబ్ద, స్పర్శ, రూప, రస, గన్ధాః అసాత్మ్యాశ్చ; తస్మాద్ధితాఽహారోపయోగినో ఽపి దృశ్యన్తే వ్యాధిమన్తః."
చ-సూ-౨౮-౧౨-౧౩.

౭. వ్యాధులనుండి తప్పించుకొనుటకు నారోగ్యమును రక్షించుకొనుటకు నుపాయము.

"నరం నిశ్శ్రేయసే యుక్తం సాత్మ్యజ్ఞం పానభోజనే,
భజన్తే నామయాః కేచిత్ భావినో ఽప్యన్తరా దృతే.
షట్త్రింశతం సహస్రాణి రాత్రీణాం హితభోజనః,
జీవ త్యనాతురో జన్తుః జితాఽఽత్మా సమ్మత స్సతాం."

చ-సూ-౨౭-౩౪౫-౩౪౬.

౮. జీవన్మృత్యువులు చిరంజీవిత్వము:—

"భూతానా మాయుర్యుక్తి మపేక్షతే, హితోపచార
మూలం జీవిత మతో విపర్యాసా న్మృత్యుః."

చ-వి-అ-౩-౩౫-౪౨.

"దీర్ఘం జీవిత మన్విచ్ఛన్ భరద్వాజ ఉపాగమత్."

చ-సూ-అ-౧-౩.

"చిరాయురిచ్ఛాపరివృత్తి రాయుర్వేదార్థపురుషార్థోప
పాదితా."

అ-సూ-౧-౧.

ఇది యాయుర్వేదసిద్ధాన్తసారసంగ్రహము. ద్రవ్యశబ్ద మిది వఱకు సవిమర్శనముగఁ బరిచయము చేయఁ బడినది.

మనుష్యుఁ డన్నమయుఁడు, ద్రవ్యమయుఁడు, భూతమయుఁడు. అట్లే మనుష్యున కుండ వలసినయారోగ్యము గూడనన్నమయము, ద్రవ్య మయము, భూతమయము.మనుష్యునకుఁ గలిగెడియనారోగ్యము (వ్యాధి) గూడ నన్నమయము, ద్రవ్యమయము, భూతమయము. మనుష్యునకుఁ గలుగ వలసినయారోగ్యముసైత మన్నమయము, ద్రవ్యమయము, భూత మయము. ఇట్లు మనుష్యునకు సంబధించిన యవసర మగువిషయసంగ్రహ మంతయు నన్నమయము, ద్రవ్యమయము, భూతమయము నయి యున్నది.

ఈ పీఠికపై ద్రవ్యపరిచయము గణవిభజనము గుణపరిశోధనము ప్రారంభించి విశ్వ మంతటిని దనపర్యవేక్షణక్రింద నంకించినది యాయుర్వేదము. దానిసమగ్రపరిశీలన మంతయుఁ బ్రకృతినిత్యత్వసాధనము ద్రవ్యపరిశోధనము.

ప్రకృతినిత్యత్వసాధనము శరీరమును స్థిరముగా నుంచుట. అ తరణికయం దీ విషయము సమగ్రముగఁ జర్చింపఁ బడినది. ఇఁక ద్రవ్యపరిశోధనము సముదాయముగ నీపూర్వపీఠికయం దింతవఱకుఁ గొంత వివరింపఁ బడినది.ద్రవ్యపరిశోధనయందుఁ గలప్రత్యేకవిశిష్టత కేవలము మనుష్యశరీరరక్షణోద్యోగము. శరీరము సుఖదుఃఖములకు భూమిక. సుఖములనుభవించుటకును,దుఃఖము లాశ్రయించుటకును సాధనము(ఉపకరణము శరీరమే. సుఖ మారోగ్యమనియు,దుఃఖము వ్యాధి యనియు నాయుర్వే పరిభాషాకోశము,

"సుఖసంజ్ఞక మారోగ్యం వికారో దుఃఖ మేవచ"

చ-సూ-అ-౯-౪

భోగముల కాస్థానపీఠము, రోగముల కునికిపట్టు నగుశరీ మందలిద్రవ్యసంచయము ముందుఁ గొంత తెలిసికొనినఁ గాని ద్రవ్య వివేచనయందుఁ జొల్లోనఁ జాలదు బుద్ధి.

శరీరము, మనస్సు, ఆత్మ యీమూడును గూడి మూడు స్తంభములవలె నున్నవి. ఈ మూడు స్తంభములయొక్క కూటమి నాధారముగ జేసికొని భూతగ్రామము దీనియందు నిలిచి యున్నది. ఈత్రిదండమగు మగుశరీరమునందు స్థూల సూక్ష్మ శరీరములు, ఇన్ద్రియేన్ద్రియార్థము మున్నగులోకయంత్రసంగ్రహ మంతయుఁ బ్రతిష్ఠింపఁ బడి యున్న

అన లీ త్రిదండాత్మక మగుశరీరమే యాయుర్వేదభూమికకు నధికరణము (ఆధారము). దీనినిమిత్తముగనే యాయుర్వేదమును లెస్సఁగా వ్యాపింపఁ జేయ వలసి వచ్చినది. పఞ్చభూతములు, ఆత్మ, మనస్సు, కాలము, దిక్కులు నీ తొమ్మిదియు ద్రవ్యములుగఁ గూడిక చేయఁ బడినవి. ఇందు సేన్ద్రియ ములు చేతనద్రవ్యము లనియు, నిరిన్ద్రియము లచేతనద్రవ్యయము లనియు వ్యవహారము.

సేన్ద్రియ ద్రవ్యములు:——— జ్ఞానేన్ద్రియము లనియుఁ గర్మేన్ద్రియము లనియు నిన్ద్రియములు రెండు విధములు. ఈ యిన్ద్రియములు వానివానిపనులయందు విధిప్రకారము నియుక్తము లగుట యిన్ద్రియేన్ద్రియార్థసంయోగ మనఁ బడును.

ఉదాహరణము:——— కన్ను ఇన్ద్రియము, చూచుట యిన్ద్రియార్థము; చెవి యిన్ద్రియము, శబ్దము (వినుట) ఇన్ద్రియార్థము; ముక్కు ఇన్ద్రియము, వాసనను గ్రహించుట యిన్ద్రియార్థము. ఇట్లే తక్కినవియు గ్రహింప వలయును. ఇది యిన్ద్రియేన్ద్రియార్థసంయోగము.

ఈ జ్ఞానము మనస్సును బురస్కరించుకొని యిన్ద్రియములకుఁ గలుగును. అందు కని యిన్ద్రియార్థజ్ఞానసహితము లగునిన్ద్రియములు సేన్ద్రియము లని వ్యవహారము. ఇట్టి సేన్ద్రియము లగుద్రవ్యములు, చేతన ద్రవ్యము లని నిశ్చయింపఁ బడినది. ఈ తెగయందు మనుష్యాదిప్రకృతులు నోషధులుఁ గలిసి యున్నవి.

ఖనిన్ద్రియములు:———— ఇన్ద్రియేన్ద్రియార్థజ్ఞానరహితములు. ఈ తెగ యందు ఖనిజములు గ్రహింపఁ బడి యున్నవి.

శరీరము షడ్ధాతుమయ మని యిదివఱకుఁ జెప్పఁ బడినది. షడ్ధాతువులును ద్రివ్యము లని యిచటఁ దేలినది. ద్రవ్యములయొక్క యధికసంబంధము శరీరము. అనఁగా దొమ్మిది ద్రవ్యములలో నైదింటికి మించినద్రవ్యముల కేంద్రీకరణసంస్థ శరీర మని భావము. భూతములయొక్కయుఁ బురుషునియొక్కయు సంయోజన మగుటవలన శరీర ముభయాఽఽత్మక మనఁ బడును. అందువలన భూతమయము లగుశారీరకములును జీవమయము లగుమానసికములను గలిసి యుభయాఽఽత్మకము లగువ్యాధులును, సుఖములును, శరీరమునకు ఖేద మోదములను గలిగించుచుండును, శరీర మానందమున నోలలాడుటకును వ్యాధిపీడిత మగుటకును మనశ్శరీరములు రెండును గారణములు.

షడ్ధాతుమయ మగు, నీ శరీరమునందు వ్యాధి పుట్టుటకు సుఖసంభవమునకు మూడు శారీరకదోషములు రెండు మానసికదోషములుఁ గలవు. శారీరకదోషములు వాతము, పిత్తము, కఫము ననునవి. మానసికదోషములు రజస్సు, తమస్సు ననునవి. శారీరకదోషము లగువాత, పిత్త, శ్లేష్మములయొక్క హెగుతుదిగుడులచే సంభవించు జ్వ, రాతిసా, రార్శో భగందరాఽదివ్యాధులు దైవవ్యపాశ్రయము లగుమణిమంత్రౌషధీప్రయోగములచేతను యుక్తివ్యపాశ్రయము లగునౌషధులయొక్కయు నౌషధములయొక్కయు వ్యస్తసమస్తప్రయోగములచేతను జికిత్స చేయఁ బడి శాంతిని జెందును. మానసికదోషము లగురజస్తమస్సులచేఁ గలుగు నున్మాద మూర్ఛా, భ్రమ, ప్రలాపాఽదివ్యాధు లధ్యాఽఽత్మజ్ఞానజోధనము, శాస్త్ర

జ్ఞానచింతనము, ధైర్యోపదేశము, పూర్వాపరసందర్భముల విచారింపఁ జేయుట మున్నగు క్రియావిశేషములచేఁ జికిత్సింపఁ బడి శాంతినిఁ జెందును. శారీరకదోషము లగువాత, పిత్త, శ్లేష్మములయొక్క వ్యత్యస్తగమనమును గుర్తించుటకు వానిపరస్పరలక్షణము లిట్లుండును.

౧. వాతము:— రూక్షత (కఱుకుఁదనము), శీతత్వము (చలువఁదనము), లఘుత్వము (తేలికఁదనము), సూక్ష్మత్వము (తనుత్వము), చలత్వము (కదలిక), విశదత్వము (వ్యాప్తి నందుస్వభావము), ఖరత్వము (కఠినత), అనునీలక్షణములు కలిగి యుండును. ఇందుకు విపరీతగుణములు గలద్రవ్యములయుపయోగమున శాంతి నొందును.

౨. పిత్తము:— స్నిగ్ధత్వము (కొంచెము చమురుపస), ఉష్ణత్వము (వేడి), తీక్ష్ణత్వము (ఎండఁ గొట్టుస్వభావము), ద్రవత్వము (కొంచెము పలుచఁదనము), సరత్వము (శీఘ్రముగ వ్యాపించుస్వభావము), కటురసము, ననునీ లక్షణములు కలిగి యుండును. ఇందుకు విపరీతగుణములు గలద్రవ్యములయుపయోగమున శీఘ్రముగ నిది శమించును.

3. కఫము:— గురుత్వము (బలువుఁదనము), శీతత్వము(చలువఁదనము), మృదుత్వము (మెత్తఁదనము), స్నిగ్ధత్వము (జిడ్డుఁదనము), స్థిరత్వము (నిలకడఁదనము) పిచ్ఛిలత్వము (నునుపుఁదనము), మధురరసము ననునీ లక్షణములు కలిగి యుండును. ఇందుకు విపరీతగుణములు గలద్రవ్యములయుపయోగమువలన నిది శాంతిఁ జెందును. కఫమునకు శ్లేష్మ మనియు వాడుక కలదు. అచ టచట సార్థకముగ కఫ మనియు శ్లేష్మ మనియు వాడఁ బడు చుండును.

ఈ చెప్పఁ బడినలక్షణములచే వాతపిత్తకఫసంభవము లగు వ్యాధులను గుర్తించుకొని దేశము, కాలము, మాత్రాప్రమాణము, రోగసాధ్యాసాధ్యకష్టసాధ్యములను గమనించి దోషగుణములకు విపరీతగుణములు గలద్రవ్యములచేఁ జికిత్స చేసినయెడల సాధ్యము లగువ్యాధులన్నియు శాంతిఁ జెంది శరీరమున కారోగ్యము కలుగఁ జేయును.

మానసికము లగురజస్తమోభవము లైనచిత్తవిభ్రమాదివ్యాధులకు నభిలషితపదార్థములు లభింపకపోవుట, లభించినయిష్టపదార్థములవియోగము కలుగుట, అనిష్టము లగుద్రవ్యములతో నుపభోగము సంభవించుట, బలవద్విరోధప్రాప్తికారణములు, ఇష్టార్థలబ్ధి, అనిష్టార్థవిమోకము, ఈశ్వరారాధనము, అధ్యాత్మజ్ఞానసిద్ధి యిందులకుఁ జికిత్స. ఈచికిత్సలచే మనఃప్రసన్నత కలిగి శరీరారోగ్యము రక్షింపఁ బడును. సుఖదుఃఖము లనుభవించుటకు మనశ్శరీరములు రెండును సమానబాధ్యతఁ జెర్చింపఁ గలవి యై యుండును.

వ్యాధులు కలుగుటకుఁ గారణములు వ్యాధులలో భేదములు, వ్యాధు లసాధ్యము లగుటకు హేతువులు, అసాధ్యవ్యాధులకుఁ జికిత్స చేయ వద్దనుటకుఁ గలయోచన వ్యవధినిఁ బట్టి రోగపరిశోధనలయందుఁ బడును. ఇంతవఱకుఁ గలయీయర్థమునకుఁ బ్రమాణ మిట్లు కలదు.

"సత్వ మాత్మా శరీరం చ త్రయ మేత త్త్రిదండవత్,
లోకస్తిష్ఠతి సంయోగాత్ తత్ర సర్వం ప్రతిష్ఠతం.

చ-సూ-అ-౧-౪౬.

ఖాదీ న్యాత్మా మనః కాలో దిశ శ్చ ద్రవ్యసంగ్రహః,
సేన్ద్రియం చేతనం ద్రవ్యం నిరిన్ద్రియ మచేతనం. ౪౮.

శరీరం సత్వసంజ్ఞం చ వ్యాధీనా మాశ్రయో మతః,
తథా సుఖానాం యోగ స్తు సుఖానాం కారణం సమః. ౫౫.

వాయుః పిత్తం కఫ శ్చోక్త శ్శారీరో దోషసఙ్గ్రహః,
మానసః పున రుద్దిష్టో రజ శ్చ తమ ఏవచ. ౫౭.

ప్రశామ్య త్యౌషధైః పూర్వః దైవయుక్తివ్యపాశ్రయైః,
మానసో జ్ఞానవిజ్ఞానధైర్యస్మృతిసమాధిభిః. ౫౮.

రూక్ష శ్శీతో లఘు స్సూక్ష్మః చలో ఽథ విశదః ఖరః,
విపరీతగుణద్రవ్యై ర్మారుత స్సంప్రశామ్యతి. ౫౯.

సస్నేహ ముష్ణం తీక్ష్ణం చ ద్రవ మల్పం సరం కటు,
విపరీతగుణైః పిత్తం ద్రవ్యై రాశు ప్రశామ్యతి. ౬౦.

గురు, శీత, మృదు, స్నిగ్ధ, మధుర, స్థిర, పిచ్ఛిలాః,
శ్లేష్మణః ప్రశమం యాన్తి విపరీతగుణై ర్గుణాః. ౬౧

విపరీతగుణై ర్దేశమాత్రాకాలోపపాదితైః,
భేషజై ర్వినివర్తన్తే వికారా స్సాధ్యసమ్మతాః." ౬౨.

మానసరోగము ప్రతీకారము.

'ష్టస్య అలాభాత్ లాభా చ్చానిష్టస్య ఉః
జాయతే. త స్యాద్య వృద్ధానాం చోపసేవనే ప్రయతితవ్యం.
ఆత్మదేశకాలబలశక్తిజ్ఞానేయథావ చ్చేతి."

"మానసంప్రతి భైషజ్యం త్రివర్గ స్యాన్వవేక్షణం,
త ద్విద్య సేవా విజ్ఞానా మాత్మాఽదీనాం చ సర్వశః."

చ-సూ-అ-౧౧-౫౧-౫౨-౫౩.

దోషాధిష్ఠాన మగుశరీరము, దోషములలక్షణములు, శరీర మందుఁ గలద్రవ్యవివరణము, నింతవఱ కీ పూర్వపీఠికయందుఁ బరచిత మైనవి. ఇక్కడినుండి యేద్రవ్యమునం దేవిధ మైనగుణకర్మ లె ట్లెట్లు సమీకరింపఁ బడినదియు ద్రవ్యవిభాగ మెట్లు చేయఁ బడినదియుఁ బ్రయోగవిధాన మెట్లు శాసింపఁ బడినదియు వివరింపఁ బడును.

ద్రవ్యము:— మధు, రామ్ల, లవణ, కటు, తిక్త, కషాయము లనురసములకు నాశ్రయ మగువస్తువు ద్రవ్య మని వ్యవహరింపఁ బడును. ఈద్రవ్యమునందుఁ బంచభూతములలోఁ గలయుదకము భూమి యను రెండుభూతములు, ప్రధానశక్తిమంతములుగా నుండును. మిగిలినవాయ్వగ్న్యాకాశము లనుమూడు భూతములున్ను సహకారములుగా నుండును.

మనుష్యశరీరమునకును దద్భిన్న మగునితరద్రవ్యములకును ని చటఁ గలతత్త్వభేదము కొంచెము హెచ్చుతగ్గులుగఁ గనుపడుచుండును. మనుష్యప్రకృతియందుఁ గలపంచభూతగణము ప్రత్యేకశక్తులు గలవిగను బరస్పరసహకారము గలవిగను దత్తద్ధర్మవ్యాపకమున సర్వశక్తులను గేంద్రీకరింపఁ గలవిగను నుండును. ఇతరద్రవ్యములయందుఁ బ్రత్యేకశక్తిమంతములుగ నొకటిరెండు భూతములును దత్తద్ధర్మవ్యాప్తములుగ సహకారములుగఁ దక్కినభూతములును నుండును. ఇది యీహెచ్చుతగ్గులకు గారణము. ఈవిషయము ముం దంతటను దృష్టియం దుంచుకొన వలయును.

రసము లాఱు:— ఇంతకు మించి రసభేదము లుండవు.

౧ మధురరసము.		తీపి.	౪ కటు	,,	కారము.
౨ ఆమ్ల	,,	పులుపు.	౫ తిక్త	,,	చేఁదు.
౩ లవణ	,,	ఉప్పు.	౬ కషాయ	,,	వగరు.

ఈ రసములు ద్రవ్యము నాశ్రయించి యుండును. ద్రవ్యము నాశ్రయించి యుండునీషడ్రసములలో మధు, రామ్ల, లవణ రసములు వాతమును వాయుప్రకోపమును శమింపఁ జేయును. కషాయ, మధుర, తిక్త రసములు పిత్తమును బిత్తప్రకోపమును శమింపఁ జేయును. కషాయ, కటు, తిక్త రసములు శ్లేష్మమును శ్లేష్మప్రకోపమును శమింపఁ జేయును.

ద్రవ్యములు మూఁడు విధములు. అనేకరూపములుగ నున్న ద్రవ్యములలో నొకశ్రేణికిఁ జెందినకొన్ని ద్రవ్యములు శారీరకము లగు దోషముల నొక్కొకటి నైనను నన్నింటి నైనను శమింపఁ జేయును. అట్లే మఱియొక శ్రేణికిఁ జెందినద్రవ్యములు శారీరకము లగుదోషముల నేకైకముగను సన్నిపాతముగను దూషింపఁ జేయును. మిగతశ్రేణికిఁ జెందినద్రవ్యములు శారీరకదోషములను సమత్వమున నుంచి సమస్థితి నున్న దోషముల హెచ్చుదిగుడులు గానీయక స్వాస్థ్యమును (శరీరారోగ్యమును, దృఢత్వమును) గాపాడు చుండును. ఈ త్రివిధభేదము లగుద్రవ్యము లిట్లు వాడుక చేయఁ బడు చుండును.

౧ ప్రశమన ద్రవ్యములు:— దోషములను శమింపఁ జేయునవి.

౨ దూషణ ద్రవ్యములు:— దోషములను దోషింపఁ జేయునవి.

3 స్వస్థహిత ద్రవ్యములు:— దోషములను సమత్వమున నుంచి యారోగ్యమును గాపాడునవి.

ద్రవ్యము లిపుడు గుణభేదములతో మూఁడు విధములుగ భాగించి చెప్పఁ బడినవి. రూపభేదములతో మఱిమూఁడు విధములుగ విభజించి ముందు చెప్పఁ బడు చున్నవి. అవి జఙ్గమములు, ఉద్భిజ్జములు, పార్థివములు ననువాడుక చేయఁ బడును.

౧ జఙ్గమ ద్రవ్యములు:— తేనె పాలు పెరుగు వెన్న నెయ్యి మజ్జిగ కస్తూరి గోరోచనము; మొసలి, చేప మున్నగు జలచర స్థలచరజంతువులయొక్క చేదుకట్లు (పిత్తకోశములు) వస మజ్జ (క్రొవ్వు) రక్తము మాంసము మలము మూత్రము చర్మము శుక్రము అస్థులు (ఎముకలు) స్నాయువులు (సన్ననినరములు) కొమ్ములు గోళ్లు గిట్టలు వెంట్రుకలు సన్ననిరోమములు నివియన్నియు జఙ్గమద్రవ్యము లనఁ బడును. జఙ్గమము లనఁ దిరుగులాడెడివని యర్థము.

౨ ఔద్భిద ద్రవ్యములు:— ఓషధులు, ఇవి యనంతభేదములు గలవి. ఐనను నాలుగు తెగలక్రింద విభజింపఁ బడినవి. వనస్పతులు వీరుధములు వానస్పత్యములు ఓషధులు నని యీనాలుగు తెగలను వాడుట గలదు. అందు:—

౧ వనస్పతులు:— పూఁత పూయక యే కాఁత గాయువృక్షములు మఱ్ఱి మేడి రావి మొద లగునవి యీ తెగకుఁ జెందినవి.

౨ వీరుధములు:— వేర్లు గలట్టియు గడ్డలు గలట్టియుఁ దీఁగెలు పొదలు ద్రాక్ష తమలపాకులు మల్లె మొద లగునవి యీ తెగకుఁ జెందినవి.

3 వానస్పత్యములు:— పుష్పించి ఫలించువృక్షములు, మామిడి మారేడు నేరేడు మొదలైనవి యీ తెగకుఁ జెందినవి.

౪ ఓషధులు:— ఫలించినవెంటనే నశించుస్వభావముగలవి, అరఁటి గోదుమ వరి మొదలైనవి యీ తెగకుఁ జెందినవి.

ఈ నాలుగువిధము లగునోషధులగణములనుండియు నీదిగువ నంగము లుపయోగింప వలసి వచ్చును. వేళ్లు చర్మము (పట్టలు) చేవ జిగురు (బంక) కాడలు రసము చిగురు క్షారము పాలు పండ్లు పువ్వులు భస్మము తైలము ముండ్లు ఆకులు ఊడలు గడ్డలు మొలకలు (అంకురములు) నివి యౌద్భిదద్రవ్యములు. ఔద్భిదము లన భూమిని భేదించుకొని (పెకలించుకొని) పైకి వచ్చునవి యని యర్థము.

3 పార్థివ ద్రవ్యములు:—— బంగారము, వెండి, రాగి, సత్తు, సీసము, ఉక్కు, హేమతార మాక్షికములు, మైలతుత్థము, చిట్టెము, మృదారుశృంగి, శిలాజిత్తు, ఇసుకసున్నము, మణిశిల, తాళకము, మణులు ఉప్పు, కావిరాయి, సుర్మారాయి (సౌవీరాంజనము) యివి పార్థివద్రవ్యము లనఁ బడును. ఇందులో మణిశిలాఽదుల ననుసరించి రసగంధకపాషాణములును, కావిరాయి(సౌవీరాంజనము) ననుసరించి కర్పూరశిలాజితు రాతిపండు రాతినార మొద లగునవియుఁ బార్థివద్రవ్యగణనములోనివి. వీనిని గుఱించి చికిత్సయందు ఫలితములు చెప్పఁ బడి యున్నవి. పార్థివము లన భూగర్భమున నుండునవి యని యర్థము(ఖనిజములు).

ఈ ప్రత్యేకింపఁ బడినద్రవ్యవర్గములనుండి నిత్యోపయోగము లగునుత్తమద్రవ్యములను నిర్ణయించి చికిత్సోపయోగముగ నుపదేశింపఁ బడినవి. ఔద్భిదవర్గమునుండి పదియాఱు మూలినులును, బందొమ్మిది ఫలినులును, సంకీర్ణముగ మఱియొక యా ఱితరౌషధులును, బార్థివవర్గము నుండి పంచలవణములును జఙ్గమవర్గమునుండి యెనిమిది మూత్రములు నెనిమిది క్షీరములును, సంకీర్ణములుగ నాలుగు స్నేహములును, నామ, గుణ, క్రియాఽవబోధనములుగ సమీకరింపఁ బడినవి.

ఔద్భిదములనుండి మూలికలు పదియావు. వీనినామ, గుణ, క్రియావిశేషము లిట్లు నిరూపింపఁ బడినవి.

౧ ఎలుకచెవి-సం-ద్రవన్తీ(అ-కో-వ)విరేచనం-వేర్లరసము.

౨ కొండాముదము-సం-హస్తిదన్తీ(కై-ని)విరేచనం-వేర్లరసము.

3 గిలకచెట్టు-సం-శణపుష్పి(అ-కో-వ)మ-పా-అ వమనం-వేర్లరసము.

౪ చేఁదుపుచ్చ-సం-గవాక్షీ(అ-కో-వ)ధ-గు కై-ని విరేచనం వేర్లరసము.

౫ తెల్లతెగడ-సం-త్రివృత్(అ-కో-వ)కై-ని ధ-గు మ-పా-అ విరేచనం-వేర్లరసము.

సంకేతములు:— సం-సంస్కృతము. అ-కో-వ-అమరకోశము, వనౌషధివర్గము. కై-ని-కైయదేవ నిఘంటువు. ధ-గు-ధన్వంతరి నిఘంటువు, గుడూచ్యాది వర్గము. మ-పా-అ-శుం-శా-మదనపాల నిఘంటువు, అభయాది, శుంఠ్యాది, శాకాదివర్గములు.

౨ కొండాముదము:— తురకాముదములు. అడవి నేపాళము లని వాడుక. సాధారణముగ నన్ని ప్రాంతములలో లభించును. దీనిపాలు గింజలు విరేచనము చేయునుగాని వేర్లు ఎక్కువగుణవంతములు.

3 గిలక చెట్టు:— పెద్ద జనుము, పిచ్చిజనుము, పాముచెట్టు నని తెలుంగాణములోను మఱికొన్ని యాంధ్రప్రాంతములోను వాడుక కలదు. తోటలలోను దొడ్లలోను బెంచుదురు. దీనివేర్లరసము తీసి పాము కఱచినవారికిఁ ద్రాగించుట యాచారము.

౬ తెల్లదింటెన(గంటెన)సం-శ్వేతా(ధ-క)శిరోవిరేచనం-వేర్లరసము.

౭ తెల్లవజసం-హైమవతీ(అ-కో-వ)కై-ని మ-పా-శుం వమనము

౮ దన్తి-సం-ప్రత్యక్శ్రేణీ(మ-పా-అ)విరేచనం-వేర్లరసము.

౯ దుష్టుపు-సం-విషాణికా(అ-కో-వ)మ-పా-అ విరేచనం-వేర్లరసము.

౧౦ దొండ(కాకిదొండ)సం-బింబీ(అ-కో-వ)ధ-గు మ-పా-శా వమనము.

౧౧ నల్లతెగడ-సం-శ్యామా(అ-కో-వ)ధ-గు కై-ని మ-పా-అ విరేచనం-వేర్లరసము.

అనుభవము:— రోగి త్రాగఁ గలగినస్థితిలో నున్నపుడు రెండు మూడుతులముల రసము త్రాగించుటయు; లేనపుడు కొన్నిచుక్కలు ముక్కులలో నస్యము చేయుటయు ననుభవము.

౧౩ మాల్కంగిణి:— "జ్యోతిష్మతి" యని సంస్కృతమున దీనిపేరు. వెలుతురుచెట్టని కొందఱివాడుక. మాల్కంగిణి యని యాంధ్రప్రాంతమునను దెలుఁగుతాత్పర్యములను వాడుక గలదు. పెద్దయహోబల క్షేత్రమున నోషధిప్రస్థానమం దిది గుర్తింపఁ బడినది గాని క్రియాపాటవము చాలదు.

౧౪ వృద్ధ దారు—: సంస్కృతమున "అధోగుడ" యని ప్రమాణగ్రంథమూలమునఁ గలదు. నిఘంటువులఁ గాన రా దేదు. వ్యాఖ్యాతయాధారముపై నీయర్థము వ్రాయఁ బడినది. అనుభవము చాలదు.

౧౨ పాలచెట్టు-సం-క్షీరిణీ(అ-కో-వ)కై-ని విరేచనం-వేర్లరసము.

౧౩ మాల్కంగినీ-సం-జ్యోతిష్మతీ(అ-కో-వ)కై-ని శిరోవిరేచనము

౧౪ వావింట-సం-అజగన్ధా కై-ని మ-పా-అ, అ-కో-వ విరేచనం వేర్లరసము.

౧౫ వృద్ధదారు-సం-అధోగుడ(విరేచనం)ప్రసిద్ధముగా గుర్తింపఁబడినట్లు లేదు.

౧౬ సంబరేణు-సం-సప్తలా(అ-కో-అ)ధ-గు కై-ని విరేచనం-వేర్లరసము.

ఔద్భిదములనుండి ఫలినులు పందొమ్మిది.

౧ ఉత్తరేణి:— సం-ప్రత్యక్పుష్పి. నస్యమున కుపయోగించును వమనకారి. నస్యకర్మలో గింజ లుపయోగించును. శిరోవిరేచనమునందుఁ జాలా తీవ్రమైనది.

౨ కంపిల్లకము:— సం-కంపిల్లక. విరేచనము. పండ్లపైనఁ గుంకుమమువలె నెఱ్ఱగా నుండుపొడి యుపయోగింపఁ బడును. చెట్టుక్రిందఁ బండ్లనుండి విశేషముగాఁ బొడి

---

౧౬ సంబరేణు:— అనుభవమున గుణములు చూడ వలసియున్నది.

ఈ వివరణమునఁ బాఠకులకును విమర్శకులకును 'దేలికయు నిస్సంశయమున్ను గలుగు ననుభావముచే ద్రవ్యముల నకారాదిగను నిఘంటుప్రమాణములుగను స్వానుభవములుగను వ్రాయ నైనది. అవసరముఁ బట్టి ముందు నిట్లే గ్రహింప వలయును.

యంతయు రాలి యుండును. ఆహారోబలక్షేత్రమున నీచెట్లు గలవు. పండ్లు ఉస్తికాయలవలె గుండ్రముగను నంతియే లావుగను నుండును. 'సౌరాష్ట్రదేశపుమన్ను' అనుపేరుతో నెట్టిగా నున్నద్రవ్యమొకటి బజారులలో నమ్ముచున్నారు. అది విరేచనకారి కాదని విమర్శకులు గ్రహింప వలయును.

౩ కరక:—— సం-అభయ. విరేచనము.

౪ కానుగ:— సం-ఉదకీర్యా(కై-ని)విరేచనము.

౫ కీరదోస:— సం-త్రపుష (ధ-గు) కై-ని. వమనము. నిరూహము, లేత పిందెలరసము.

౬ కొడిశ పాల:—సం-కుటజ-వమనము. నిరూహము, గింజలు. చేదు కొడిశ, తియ్య కొడిశ యని యిందులో రెండు తెగలు. వమనము చేదు గింజలు చేయును. నిరూహణకుఁ దియ్య గింజలు చెక్కయు నుపయోగ పడును.

౭ చేదు పుచ్చ:--సం-ధామార్గవం-వమనము. నిరూహము. ఫలిమజ్జ

౮ చేదు బీర:— సం-కృతవేధనం-వమనము. నిరూహము. ఫలిమజ్జ. గింజలు.

౯ చేదు సార:—సం-ఇక్ష్వాకు(అ-శో-వ)ధ-గు వమనము. నిరూహణము. గింజలు. వేర్లు.

౧౦ తెల్ల దింటెన (గంటెన):--సం-శంఖినీ విరేచనము. వేర్లు.

౧౧ దేవదాళి:— సం-జీమూతం (అ-కో-వ)ఫ-గు వమనము. నిరూహము.

౧౨ నల్ల దింటెన:-- సం-అన్తఃకోటరపుష్పీ. విరేచనము. వేరు, గింజలు.

౧3 నీటి అతిమధురము:- సం-యష్టిమధుకం. క్లీతకం. విరేచనము.

౧౪ నెమలగుడు:— సం-ప్రకీర్యా. (ధ-ఆమాఽదివర్గము.) కై-ని. మ-పా-వతాఽదివర్గము విరేచనము.

౧౫ మఙ్గ:————సం-మదనం. వమనము. నిరూహణము. ఫలములు.

౧౬ మెట్టఅతిమధురము:-సం-క్లీతకం. విరేచనము.

౧౭ మోరట:-సం-హస్తిపర్ణీ. వమనము. నిరూహణము.

౧౮ రేల:————సం-ఆరగ్వధం. విరేచనము. పండ్ల గుజ్జు. చిగురు.

౧౯ విడఙ్గాలు:— సం-విడఙ్గం. విరేచనము. బియ్యము

సంకీర్ణములు ౩:—

౧ అశ్మన్తకము:—సం-అశ్మన్తకం.వమనము. ౨ జిల్లేడు:—సం-అర్క.వమనము. రేచనము. 3 జెముడు:—సం-స్నుహీ.విరేచనము.పాలు,తీవ్రకారి	ఈ మూడు ను నాశగణము గలవి.

౪ నెమలడుగు:—సం-ప్రకీర్యా(ధ-ఆమాఽదివర్గము)
కై-ని మ-పా-వటాఽదివర్గము.
విరేచనము.

౫ మునగ:—సం-కృష్ణగన్ధా.విసర్పము.నంజు,అర్శస్సు,
దద్రుకుష్ఠము,విద్రధి, అలజి,గండమాల,
కుష్ఠములలోఁ బని చేయును. బహిఃపరి
మార్జనము.

౬ లొద్దుగ:—సం-తిల్వకం.విరేచనము.

(ఈ మూడును నొకగణము గలవి.)

మూలినీఫలినులలోఁ దెల్లదింటెన చేఁదుపుచ్చ సంకీర్ణములు. సంకీర్ణములలో నెమలడుగు ఫలినీవర్గములోఁ జెప్పఁ బడినది. ఇది యుభయ వర్గములందును నేకక్రియాసాధనము. స్నుహ్యారాగ్వ-శ్మన్తకములును, కృష్ణగన్ధాతిల్వకములును నస్యములు. ఇట్లు మూలినీ ఫలినీ సంకీర్ణములు కలిసి నలువదియొకటిగను, నుభయాఽత్మకము లగు తెల్లదింటెన చేఁదుపుచ్చలును నుభయవర్గాఽత్మక మగునెమలడుగును నిందునుండి తగ్గించినయెడల ముప్పదియెనిమిదిగను,నోషధు లీ భాగమున నామ, గుణ, క్రియాఽత్మకములుగ విశదీకరింపఁ బడినవి. ఇవి యన్నియుఁ గలిసి మొత్తమీమీఁదఁ జికిత్సా భాగోక్త మగుపఞ్చకర్మక్రియాసాధనములు.

ఓషధులయం దింకొక సహజధర్మము తెలిసికొన వలసి యున్నది. అది క్రియాభాగాఽత్మకము. ఏకార్థకృతులు, ఉభయార్థకృతులు, నానాఽర్థకృతులు, సంయోగార్థకృతులు సముదాయార్థకృతులు నని యోషధుల నైదు శ్రేణులు (సమూహములు, కుటుంబములు) గా విడఁదీసికొన వలయును.

౧ ఏకార్థ కృతులు:——కేవల మొక దోషహారములుగను, లేక యొక పనిని మాత్రమే చేయునవిగను శక్తి కలవి. దన్తి స్నుహీక్షీరములు, కేవలవిరేచనకరములు. ఏకక్రియాసాధనములు నేకార్థకృతులు.

౨ ఉభయార్థ కృతులు:——రెండువిధములుగఁ బని చేయుశక్తి కలవి. తెల్లదింటెన, అర్కక్షీరము. తెల్లదింటెన శిరోవిరేచనకరము నస్యార్హము. కేవలపిత్తశోధనమున మలవిరేచనకరము. అర్కక్షీరము వమనకరము. విరేచనకరము. ద్విగుణాత్మకము లి ట్లుభయార్థకృతులు.

3 నానార్థ కృతులు:—— అనేకవ్యాధులపైన నానాముఖములఁ బని చేయుశక్తి కలవి. కరక, ఉసిరికలవంటిరసాయనవాజీకరద్రవ్యములు. వీనివివరణము ముందు తెలియఁ గలదు. అనేకార్థోపభోగములు నానార్థకృతులు.

౪ సంయోగార్థ కృతులు:—— రెండుకుఁ దక్కువ గానిద్రవ్యములు కలుపునపు డొకవిశిష్టగుణమును లేక ధర్మమును జూపించునవి.మధుపర్కము(తేనె నీళ్లు)గుణవిశిష్టతలోను, పసుపు సున్నము ధర్మవిశిష్టతలోను నూహ్యములు.

౫ సముదాయార్థ కృతులు:—అనేకద్రవ్యములు కలిసి యొక విశిష్టకార్యము చేయునవి యగుట. చవ్యాఽదిఘృతము, మహానారాయణతైలము, చ్యవనప్రాశ్యావలేహ్యము, పుష్యానుగచూర్ణము, ఏరణ్డాఽది నిరూహ వస్తి, జీవన్త్యాది అనువాసనము. ద్రాక్షాఽఽసవము, ఖర్జూరాఽఽసవము, మహారాస్నాఽదిక్వాథము మున్నగునవి సంభావితములు.

పార్థివములనుండి లవణములు మాత్రము ఐదు.

౧ సౌవర్చల లవణము:—నల్ల యుప్పు.

౨ సైంధవ లవణము:—(ప్రసిద్ధము) 'ఇందుప్పు' అని వాడుక.

౩ బిడా లవణము:—(ప్రసిద్ధము) ఎఱ్ఱ యుప్పు.

౪ ఔద్భిద లవణము:—చవిటి యుప్పు.

౫ సాముద్ర లవణము:—నిత్యకృత్యములయందు వాడెడి యుప్పు.

ఈ లవణపఞ్చకము, ఉష్ణవీర్యము తీక్ష్ణవిపాకమున్ను గలది. మంచియాఁకలిని గలిగించును. పట్టు వేయుటకు, జిడ్డుఁదనము గలిగించుటకుఁ, జెమట వెడలించుటకు, నూర్ధ్వాధోభాగదోషహరణములలో, నిరూహానువాసనవస్తులయందు, నభ్యఙ్గమునకు, భోజనపదార్థములయందు, శిరోవిరేచనమున నస్యముగను, వ్రణశోధనము, గుల్మ అర్శో భగంధర మూఢ గర్భ విద్రధి శల్యాహరణాఽదిశస్త్రకర్మలలో, వర్తికర్మ (పిచుధారణము వత్తు వేయుట) యందు, నఞ్జనములు (కండ్ల కుపయోగించు కాటుకలు) చే

యుటయందు, నలుగఁ బెట్టుటకు, అజీర్ణము కడుపుబ్బరము వాతము గు ల్మము ఉదరశూల ఉదరము అనువ్యాధులయందును, విశేషముగ నుప యోగింపఁ దగును. ఇట్లు పార్థివములనుండి పఞ్చలవణములును వానిగుణ ములును జెప్పఁ బడినవి.

జఙ్గమములనుండి మూత్రములు—గుణవిశేషములతో నుత్తమములుగ నిర్ణయింపఁ బడిన వెనిమిది.

౧ గొఱ్ఱె మూత్రము.	౫ ఒంటె మూత్రము.
౨ బఱ్ఱె మూత్రము.	౬ ఏనుఁగు మూత్రము.
౩ గో మూత్రము.	౭ గుఱ్ఱము మూత్రము.
౪ మేఁక మూత్రము.	౮ గాడిద మూత్రము.

ఇవి యుష్ణవీర్యము, తీక్ష్ణవిపాకము, రూక్షగుణము, కటు లవణ రసములు గలిగి యుండును. శరీరమున మర్దనఁ జేయుటకు, విరేచనము చేయించుటకు, స్వేదకర్మకు యోగ్యము లైనవి. కడుపుబ్బరము, విషప్రి యోగము, ఉదరము, అర్శస్సు, గుల్మము, కుష్ఠము, సిబ్బెము నీవ్యాధు లందును; గట్టు గట్టుటకు వ్రణములు కడుగుటకు మిక్కిలి యుపయోగించు ను. అగ్నిదీప్తికరము (ఆఁకలిని గలిగించును) విషహరము. క్రిమిసూదనము. ఇవి త్రాగినయెడలఁ బాండురోగులకు మంచిది. ఆరోగ్యమును గలుగఁ జే యును. శ్లేష్మమును శమింపఁ జేయును. వాతానులోమనము. పిత్తమును క్రిందికి లాగి బయల్పుచ్చును. అని యి ట్లెనిమిది మూత్రములయొక్కయు గుణసంగ్రహము సముదాయముగఁ జెప్పఁ బడినది. వ ని ప్రత్యేకలక్షణ ములు, కర్మవిశేషములు వివరముగ నీరీతిగా నున్నవి.

౧ గొఱ్ఱె మూత్రము:—తిక్తరసము, స్నిగ్ధగుణము గలది. పిత్తమును వృద్ధి కానీయదు.

౨ మేఁక మూత్రము:—కషాయ (వగరు) మధుర రసములు కలది. పథ్యకర మైనది. త్రిదోష హరము.

౩ గో మూత్రము:—కొద్దిపాటి మధుర రసము గలది. త్రిదోష శమనము. క్రిమి హరము. కుష్ఠ సూదనము. దురదను బోఁ గొట్టును. పిత్త శామకము. వాతాఽది త్రిదోషములచే సంభవ మగు నుదర రోగములందు ననుకూల మైనది.

౪ బఱ్ఱె మూత్రము:— కటు (కారము) లవణరసములు గలది. అర్శోహరము. నంజు (శోఫ)ను, నుదరమును బోఁ గొట్టును.

౫ ఏనుఁగు మూత్రము:— ఉప్పగనుండును. క్రిమి, కుష్ఠవ్యాధుల యందుపయోగించును. మలమూత్రబంధమునందు వాడుటకు మంచిది. విషహారము. శ్లేష్మవ్యాధులలోను, అర్శస్సునందును గుణకర మైనది.

౬ ఒంటె మూత్రము:— చేఁదుగ నుండును. శ్వాసకాసములను అర్శస్సును బోఁగొట్టును.

౭ గుఱ్ఱము మూత్రము:— చేఁదు కారము రుచులు గలది. కుష్ఠమును వ్రణములను విషమును హరింపఁ జేయును.

౮ గాడిదె మూత్రము:—అపస్మారము ఉన్మాదము గ్రహబాధలను బోఁ గొట్టును.

ఈ మూత్రము లన్నియు నాఁడుజంతులవిమూత్రమే యుప యోగార్హములు. ఇఁకమీఁదట గుణకర్మవిశేషములతో క్షీరములు చెప్పఁ బడును.

జఙ్గమములనుండి క్షీరములు—వర్గభేదములచే నెనిమిది విధములు.

౧ గొఱ్ఱె పాలు.	౫ ఒంటె పాలు.
౨ మేఁక పాలు.	౬ ఏనుఁగు పాలు.
౩ ఆవు పాలు.	౭ గుఱ్ఱము పాలు.
౪ బఱ్ఱె పాలు.	౮ మనుష్యస్త్రీ పాలు.

ఈ పాలన్నియు సాధారణముగ మధుర రసము, స్నిగ్ధ (జిడ్డు) గుణము, శీతవీర్యముఁ గలవిగా నుండును. తృప్తినిఁ గలిగించును. బలమును, సంభోగశక్తిని, మేధాశక్తిని, మనోబలమును గలిగించును. ప్రాణములకు బలము నిచ్చును. శ్రమవ్యాయామాదులవలనిడస్సింపును బోఁ గొట్టును శ్వాసకాసముల నణఁచును. రక్తపిత్తహరము. విఱిగినయెముకలను సంధు లను నతుకుకొనునట్లు చేయును. జీవకోటి కంతటికిని హితముగ నుండును. దోషశమనము. దోషములను సమముగ నుంచును. శోధనము. దాహశ మనము. అగ్నిదీప్తినిఁ గలిగించును. ధాతుక్షీణత గలవారికి, ఉరఃక్ష తార్తులకు, దెబ్బలుతగినవారికి మంచిది. పాండు, అమ్లపిత్తము, క్షయ, గుల్మము, ఉదరము, అతిసారము, జ్వరము, తాపము, నంజు (వాపులు) వీనియందు మంచియుపయోగము గలవి. యోనివ్యాపత్తులయందు, శుక్ర దోషములయందు, మూత్రబాధలయందు, ప్రదరములలో, మలబద్ధమున మంచిపథ్యకరము. వాతపిత్తవికారములకు నస్యకర్మకు, పైపూఁతలకు, స్నానమునకు, వమన ఆస్థాపన విరేచనములయందు, శరీరమునకుఁ జవు రుపసను గలిగించుటయందున్ను పాలు సర్వత్రి యుపయోజ్యము లైనవి.

ఇవి యన్నియు సాముదాయికముగఁ జెప్పఁ బడినక్షీరముల గుణకర్మవిశేషములు. ఈక్షీరగుణములు వేఱువేఱుగ నన్నపానాధ్యాయమునఁ బ్రత్యేకించి చెప్పఁ బడును. అన్నపానవిధులు—చ-సూ-అ-౨౭లోఁ జెప్పఁ బడినవి. ఆ యధ్యాయము నంతయుఁ జూడ నగును.

సంకీర్ణములనుండి స్నేహములు——నాలుగువిధములు

౧ ఘృతము (నెయ్యి.)

౨ తైలము (నువ్వులనూనె.)

3 వస (మాంసమునుండి వెడలుచమురు.)

౪ మజ్జ (క్రొవ్వు.)

ఈనాలుగుతైలములును స్నేహముల తెగలోఁ జాల శ్రేష్ఠమైనవి. ఇవి త్రాగుటకు నభ్యఙ్గము చేసికొనుటకు వస్తికర్మకు నస్యములకు నను కూలముగా నుండును. శరీరమునకు మంచిచమురుపసను గలిగించును. ఆయుష్కరములు. మేలైనశరీరచ్ఛాయను గలుగఁ జేయును. బలమును బుష్టిని వృద్ధి చేయును. వాతపిత్తశామకములు.

ఈతైలములయొక్క ప్రత్యేకత శ్రేష్ఠత గుణబాహుళ్యము నిట్లు కలవు. "నెయ్యి నువ్వులనూనె వస క్రొవ్వు" ఇవి స్నేహము లన్నిటిలోను మిక్కిలి యుత్తమము లైనవి.ఘృతము తనను సంస్కరించుట కుపయోగింపఁ బడినయితరద్రవ్యములగుణములను దా నాకర్షించి తనగుణములతో మేళవించి తనగుణములను, సంస్కారద్రవ్యగుణములను గలిపి ప్రయోగమునఁ బ్రసరింపఁ జేయును. అందువలన నీ నాలుగింటిలోను ఘృత ముత్తమమైనది.

౧ ప్రత్యేకముగ ఘృతగుణములు:-- పిత్తానిలహరము రస, శు, క్రోజో, ధాతువులకు మేలుఁ జేయును. కాలినవ్రణములను దాప శాంతి చేసి మాన్పును. పక్వాఽశయాఽదికోష్ఠములను మృదువుగఁ జేయును. కంఠధ్వనిని శరీరచ్ఛాయను శుభ్రపఱచి వృద్ధి చేయును. మధుర రసము, మధుర విపాకము, శీత వీర్యముఁ గలది. జ్ఞాపకశక్తి, బుద్ధి, మేదస్సు, వీనిని వృద్ధి పఱుచు. విషము, ఉన్మాదము, ధాతుశోష, శరీరమాలిన్యము, జ్వరము, వీనినిఁ బోఁ గొట్టును. ఘృతము సర్వస్నేహోత్తమ మైనది. సహస్రవీర్య మని చెప్పఁ బడును. విధిపూర్వముగ సంస్కరింపఁ బడినఘృత మనేక కార్యములఁ జేయును.

౨ ప్రత్యేకముగఁ దైలగుణములు:—వాతహరము. శరీరమున శ్లేష్మమును బెరుగ నీయదు. బలమును వృద్ధి చేయును. శరీరమును మృదువు పఱచి మెఱుపుఁ గలుగఁ జేయును. అవయవములను దృఢముగాఁ జేయును. యోనిదోషములను బోఁ గొట్టును. ఉష్ణవీర్యము.

3 ప్రత్యేకముగ వసాగుణములు:—నఱుకుడు గాయములకు, విఱిగిన యవయవములకు, దెబ్బలు తగిలినప్పుడు, యోని భ్రంశమునకుఁ, గర్ణ శిరో రోగములయందు నుపయోగింపఁ దగినది. పుంస్త్వమును వృద్ధి నందించును. ఆ మాగ్ని పక్వాఽశయాఽదికోష్ఠములను మృదువుపఱచి చమురుపసను గలిగించును. శరీరపరిశ్రమముచే డస్సినపుడు ముఖ్యముగ గుణము గలిగించును.

౪ ప్రత్యేకముగ మజ్జగుణములు:— బలమును, శుక్రమును, రసమును బాగుగఁ బెంచును. శ్లేష్మమును వృద్ధి చేయును. మేదస్సును, మజ్జను బెం పొందించును. విశేషముగ నెముకలకు బలముఁ గలుగఁ జేయును. చమురుపసను గలిగించుటలో యోగ్య మైనది.

చతుర్విధస్నేహములకును బ్రత్యేకముగఁ జెప్పఁబడినగుణము లొకచోఁ బ్రమాణ మిట్లు గలదు. సందర్భానుసారమున నీగుణము లిచట విపులముగఁ దెలిసికొన వలసినయావశ్యకత గలవి యాగుటచే నుల్లేఖింపఁ బడినవి.

"సర్పి, స్తైల, వసా, మజ్జా, స్సర్వస్నేహోత్తమా మతాః,
ఏభ్యశ్చైవోత్తమం సర్పి స్సంస్కారస్యానువర్తనాత్.
చ-సూ-అ-౧౩-౧౩.

ఘృతం పిత్తానిలహరం రసశుక్రౌజసాం హితం,
నిర్వాపణం మృదుకరం స్వరవర్ణప్రసాదనం. ౧౪.

స్మృతి, బు, ద్ధ్యగ్ని, శు, క్రౌజః, క ఫ, మేదోవివర్ధనం,
వాత, పిత్త, వి, షోన్మాద, శో, షాలక్ష్మీ, జ్వరాపహం.
సర్వస్నేహోత్తమం శీతం మధురం రసపాకయోః,
సహస్రవీర్యం విధిభి ర్ఘృతం కర్మసహస్రకృత్.
చ-సూ-౨౭-౨౨౯-౨౩౦.

మారుతఘ్నం నచ శ్లేష్మవర్ధనం బలవర్ధనం,
త్వచ్య ముష్ణం స్థిరకరం తైలం యోనివిశోధనం.
చ-సూ-అ-౧౩-౧౫.

విద్ధభగ్నాహతభ్రష్ట యోనికర్ణశిరోరుజి,
పౌరుషోపచయే స్నేహే వ్యాయామే చేష్యతే వసా. ౧౬.

బల, శుక్ర, రస, శ్లేష్మ, మేదో, మజ్జావివర్ధనీ,
మజ్జా విశేషతో ఽస్థ్నాంచ బలకృ త్స్నేహనే హితా" ౧౭.

జఙ్గమౌద్భిదా ఽదిగాఁ గలపై యానుపూర్వీక వర్గవ్యాఖ్యానము నకుఁ బ్రమాణ మగుమూలము.

ద్రవ్య త్రైవిధ్యము:—

"భూయ శ్చాతో యథా ద్రవ్యం గుణకర్మాణి వక్ష్యతే,
కిఞ్చి ద్దోషప్రశమనం కిఞ్చిద్ధాతుప్రదూషణం.
చ-సూ-అ-౧-౬౩.

స్వస్థవృత్తౌ మతం కిఞ్చి త్త్రివిధం ద్రవ్య ముచ్యతే,
త త్పున స్త్రివిధం ప్రోక్తం జాఙ్గ, మౌద్భిద, పార్థివం." ౬౪

జఙ్గమములు:—

"మధూని గోరసాపిత్తం వసా మజ్జా ఽసృ గామిషం,
వి,ణ్మూత్ర,చర్మ, రేతో, ఽస్థి,స్నాయు,శృఙ్గ,నఖాః ఖురాః. ౬౮
జఙ్గమేభ్యః ప్రయుజ్యన్తే కేశలోమాని రోచనాః" ౬౯.

పార్థివములు:—

"సువర్ణం సమలాః పఞ్చ లోహాః ససికతాః సుధాః,
మనశ్శిలా లేమణయో లవణం గైరికాఞ్జనే." ౭౦.

ఔద్భిదములు:—

"భౌమ మౌషధ ముద్దిష్ట మౌద్భిదం తు చతుర్విధం,
వనస్పతి స్తథా వీరు ద్వానస్పత్య స్త థౌషధిః. ౭౧.

ఫలై ర్వనస్పతిః పుష్పై ర్వానస్పత్యః ఫలై రపి,
ఓషధ్యః ఫలపాకాన్తాః ప్రతానై ర్వీరుధ స్స్మృతాః." ౭౨.

మూల, త్వ, క్సార, నిర్యాస, నాల, స్వరస, పల్లవాః,
క్షారాః క్షీరం ఫలం పుష్పం భస్మ తైలాని కణ్టకాః. ౨౩.

పత్రాణి శృఙ్గాః కన్దాశ్చ ప్రరోహా శ్చౌద్భిదో గణః,
మూలిన్యః షోడ శైకోనాః ఫలిన్యో వింశతి స్స్మృతాః. ౨౪.

మహాస్నేహాశ్చ చత్వారః పఞ్చైవ లవణాని చ,
అష్టౌ మూత్రాణి సంఖ్యాతా న్యష్టా వేవ పయాంసి చ. ౨౫.

శోధనార్థాశ్చ షడ్వృక్షాః పునర్వసువినిర్మితాః,
య ఏతాన్ వేత్తి సంయోక్తుం వికారేషు స వేదవిత్." ౨౬.

షోడశ మూలినులు:—

"హస్తిదన్తి హైమవతీ శ్యామా త్రివృ దధోగుడా,
సప్తలా శ్వేతనామా చ ప్రత్యక్శ్రేణీ గవాక్ష్యపి. ౨౭.

జ్యోతిష్మతీ చ బిమ్బీ చ శణపుష్పీ విషాణికా,
అజగన్ధా ద్రవన్తీ చ క్షీరిణీ చాత్ర షోడశీ. ౨౮.

శణపుష్పీ చ బిమ్బీ చ ఛర్దనే హైమవ త్యపి,
శ్వేతా జ్యోతిష్మతీ చైవ యోజ్యా శీర్షవిరేచనే. ౨౯.

ఏకాద శావశిష్టా యాః ప్రయోజ్యా స్తా విరేచనే,
ఇత్యుక్తా నామకర్మభ్యాం మూలిన్యః ఫలినీ శ్శృణు." ౩౦.

ఏకోనవింశతి ఫలినులు:—

"శంఖి న్యథ విడఙ్గాని త్రపుషం మదనాని చ.
ఆనూపం స్థలజం చైవ క్లీతకం ద్వివిధం స్మృతం., ౩౧

ప్రకీర్యా చోదకీర్యా చ ప్రత్యక్పుష్పీ తథాఽభయా,
అన్తఃకోటరపుష్పీ చ హస్తిపర్ణ్యా శ్చ శారదం. ౧౨.

కమ్పిల్లకాఽరగ్వధయోః ఫలం య త్కుటజస్య చ.
ధామార్గవ మ థేక్ష్వాకు జీమూతం కృతవేధనం. ౧౩.

మదనం కుటజం చైవ త్రపుషం హస్తివపర్ణినీ,
ఏతాని వమనే చైవ యోజ్యా న్యాస్థాపనేషు చ. ౧౪.

నస్తః ప్రచ్ఛర్దనే చైవ ప్రత్యక్పుష్పీ విధీయతే,
దశ యా న్యవశిష్టాని తా న్యుక్తాని విరేచనే. ౧౫.
నామకర్మభి రుక్తాని ఫలా న్యేకోనవింశతిః,"

స్నేహ చతుష్టయము:—

"సర్పి, స్తైలం, వసా మజ్జా, స్నేహో, దృష్ట శ్చతుర్విధః. ౧౬.

పానాభ్యఞ్జనవస్త్యర్థం నస్యార్థం చైవ యోగతః,
స్నేహనాజీవనావర్ణ్యాః బలోపచయవర్ధనాః. ౧౭.

స్నేహా హ్యేతే చ విహితాః వాతపిత్తకఫాపహాః,"

పఞ్చ లవణములు:—

"సౌవర్చలం, సైన్ధవ ఞ్చ, బిడ, మౌద్భిద, మేవచ. ౧౮.

సాముద్రేణ స హైతాని పఞ్చ స్యు ర్లవణాని చ,
స్నిగ్ధా న్యుష్ణాని తీక్ష్ణాని దీపనీయతమాని చ. ౧౯.

ఆలేపనార్థే యుజ్యన్తే స్నేహస్వేదవిధౌ తథా,
అధోభాగోర్ధ్వభాగేషు నిరూహే ష్వనువాసనే. ౨౦.

ఆస్థాపనే భోజనార్థే శిరసశ్చ విరేచనే,
శస్త్రకర్మణి వర్త్యర్థ మంజనోత్సాదనేషు చ. ౯౧.

అజీర్ణానాహయో ర్వాతే గుల్మే శూలే తథోదరే,
ఉక్తాని లవణా న్యూర్ధ్వం మూత్రా ణ్యష్టౌ నిబోధ మే." ౯౨.

మూత్రాష్టకము:—

"ముఖ్యాని యాని చేష్టాని సర్వా ణ్యాత్రేయశాసనే,
అవిమూత్ర,మజామూత్రం,గోమూత్రం,మాహిషం చ యత్ .౯౩.

హాస్తిమూత్ర, మ థోష్ట్రస్య, హాయస్య చ, ఖరస్య చ,
ఉష్ణం తీక్ష్ణ మథో రూక్షం కటుకం లవణాన్వితం. ౯౪.

మూత్ర ముత్సాదనే యుక్తం యుక్త మాలేపనేషు చ,
యుక్త మాస్థాపనే మూత్రం యుక్తం చాపి విరేచనే. ౯౫.

స్వేదే ష్వపిచ త ద్యుక్త మానాహే ష్వగదేషు చ,
ఉదరే ష్వపి చార్శస్సు గుల్మి, కుష్ఠి, కిలాసిషు. ౯౬.

త ద్యుక్త ముపనాహేషు పరిషేకే తథైవ చ,
దీపనీయం విషఘ్నం చ క్రిమిఘ్నం చోపదిశ్యతే. ౯౭.

పాణ్డురోగోపసృష్టానా ముత్తమం శర్మ చోచ్యతే,
శ్లేష్మాణం శమయే త్పీతం మారుతం చానులోమయేత్. ౯౮.

కర్షే త్పిత్త మధోభాగ మి త్యస్మి న్గుణసఙ్గ్రహః,
సామాన్యేన మ యోక్త స్తు పృథక్త్వేన ప్రచక్ష్యతే. ౯౯.

అవిమూత్రం సతిక్తం స్యా త్స్నిగ్ధం పిత్తావిరోధి చ,
ఆజం కషాయమధురం పథ్యం దోషా న్నిహన్తి చ. ౧౦౦.

గవ్యం సమధురం కిఞ్చి ద్దోషఘ్నం క్రిమికుష్ఠనుత్,
కణ్డూలం శమయే త్పీత్తం సమ్యగ్దోషోదరే హితం. ౧౦౧.

అర్శశ్శోఫోదరఘ్నం తు సక్షారం మాహిషం సరం,
హాస్తికం లవణం మూత్రం హితం తు క్రిమికుష్ఠినాం. ౧౦౨.

ప్రశస్తం బద్ధవిణ్మూత్రవిషశ్లేష్మామయార్శసాం,
సతిక్తం శ్వాసకాసఘ్న మర్శోఘ్నం చౌష్ట్ర ముచ్యతే. ౧౦౩.

వాజినాం తిక్తకటుకం కుష్ఠవ్రణవిషాపహం,
ఖరమూత్ర మపస్మారోన్మాదగ్రహవినాశనం. ౧౦౪.

ఇతీహోక్తాని మూత్రాణి యథాసామర్థ్యయోగతః."

క్షీరాష్టకము:—

"అతః క్షీరాణి వక్ష్యన్తే కర్మ చైషాం గుణా శ్చ యే. ౧౦౫.

అవిక్షీర మజాక్షీరం గోక్షీరం మాహిష ఞ్చ యత్,
ఉష్ట్రీణా మథ నాగీనాం బడబాయా స్త్రియా స్తథా. ౧౦౬.

ప్రాయశో మధురం స్నిగ్ధం శీతం స్తన్యం పయో మతం,
ప్రీణనం బృంహణం వృష్యం మేధ్యం బల్యం మనస్కరం. ౧౦౭.

జీవనీయం శ్రమహరం శ్వాసకాసనిబర్హణం,
హన్తి శోణితపిత్త ఞ్చ సన్ధానం విహతస్య చ. ౧౦౮.

సర్వప్రాణభృతాం సాత్మ్యం శమనం శోధనం తథా,
తృష్ణాఘ్నం దీపనీయం చ శ్రేష్ఠం క్షీణక్షతేషు చ. ౧౦౯.

పాణ్డురోగే ఉష్ణపిత్తే చ శోషే గుల్మే తథోదరే,
అతీసారే జ్వరే దాహే శ్వయథౌ చ విధీయతే. ౧౧౦.

యోనిశుక్రప్రదోషేషు మూత్రేషు ప్రదరేషు చ,
పురీషే గ్రథితే పథ్యం వాతపిత్తవికారిణాం. ౧౧౧.

నస్యాఽలేపావగాహేషు వమనాఽస్థాపనేషు చ,
విరేచనే స్నేహనే చ పయ స్సర్వత్ర యుజ్యతే. ౧౧౨.

యథాక్రమం క్షీరగుణా నేకైకస్య పృథ క్పృథక్,
అన్నపానాఽదికే ఽధ్యాయే భూయో వక్ష్యా మ్యశేషతః.” ౧౧౩.

శోధన వృక్షత్రయము.

'అథాపరే త్రయో వృక్షాః పృథ గ్యే ఫలమూలిభిః,
స్నుహ్యర్కాఽశ్మన్తకా స్తేషా మిదం కర్మ పృథ క్పృథక్. ౧౧౪.

వమనేఽశ్మన్తకం విద్యాత్ స్నుహీక్షీరం విరేచనే,
క్షీర మర్కస్య విజ్ఞేయం వమనే సవిరేచనే.” ౧౧౫.

ద్వితీయ శోధనత్రయము.

“ఇమాం స్త్రీ నపరా న్వృక్షా నాహు ర్యేషాం హితా స్త్వచః,
పూతీకః కృష్ణగన్ధా చ తిల్వకశ్చ తథా తరుః. ౧౧౬.

విరేచనే ప్రయోక్తవ్యం పూతీక స్తిల్వక స్తథా,
కృష్ణగన్ధా పరీసర్పే శోథే ష్వర్శస్సు చోచ్యతే. ౧౧౭.

దద్రువిద్రధిగణ్డేషు కుష్ఠేష్వ ప్యలజీషు చ,
ష౦డ్వ్రత్తా న్యోధనా నేతా నపి విద్యా ద్విచక్షణః. ౧౭.

ఇత్యుక్తాః ఫలమూలిన్యః స్నేహా శ్చ లవణాని చ,
మూత్రం క్షీరాణి వృక్షా శ్చ ష డ్యే దృష్టాః పయ స్త్వతః.
౧౮.

నామ, గుణ, క్రియావిశిష్టములుగ నింతవఱకుఁ జెప్పఁ బడిన ద్రవ్యము లఱువదిలోమ్మిది.

౧ జఙ్గమములనుండి—౧౬

౨ ఉద్భిదములనుండి—౩౯

౩ పార్థివములనుండి—౫

౪ సంకీర్ణములుగ వృక్షములు—౬

౫ సంకీర్ణములుగ స్నేహములు ౪
వెరసి ౬౮

ఈ ద్రవ్యము లేకార్థయోజితములు, ననేకార్థసాధనములు, సముదాయార్థకృతులు, వివిక్తార్థకరణములు, స్వార్థపరిణతములు, పరార్థపోషణములు, స్వతంత్రస్థాపనములు, సర్వతంత్రసంయోజితములు. ఇవి యుత్తమకోటిగఁ బరిగణించి చెప్పఁ బడినవి. ఏకక్రియాప్రయోజితములుగ మఱికొన్ని ద్రవ్యములు పఞ్చకర్మచికిత్సోపయోగమునకై సంకీర్ణముగ సర్వవర్గసముదాయమునుండి వేఱువేఱుసమూహములుగ నిశ్చయించి ఏబదిరెండుద్రవ్యములు చెప్పఁ బడినవి.

౧ నస్య ద్రవ్యములు — ౨౫

౨ వమన ద్రవ్యములు — ౧౦

3 విరేచన ద్రవ్యములు — ౧౫

౪ ఆస్థాపన }
౫ అనువాసన } ద్రవ్యములు — ౨౨

మొత్తము ౭౨

ఈడెబ్బదిరెండుద్రవ్యములయందును లోఁగడఁ జెప్పఁబడిన ద్రవ్యములలోఁ గలసంకలితములు ముప్పదియొక్కసంఖ్య గలవి తీసి వేసినచో మిగిలిననలువదియొకటి నూతనద్రవ్యములు గలవు. ఇందుకు మూలము చరకసూత్రమున రెండవయధ్యాయమునందు మూడునుండి పదునాలుగువఱకుఁ గలశ్లోకములను జూడ నగును.

పార్థివములనుండి మణిశిలాదిరసోపరసములకుఁ జెందినద్రవ్యము లేదును, పదునొకండు రత్నాదిగా ధాతువులును వివిధోపయోగములుగఁ జికిత్సయందుఁ జెప్పఁబడినవి.

సర్వద్రవ్యసముదాయమునుండి రెండువందలయాఱు ద్రవ్యములు వివిధోపయోగములుగను, పదునాలుగుద్రవ్యములు కేవలద్వివ్యరసాయనములుగను చికిత్సాభాగమున కంతటికిని మూలద్రవ్యములుగఁ జెప్పఁబడినవి.

౧ జఙ్గమాద్భిదాది సర్వద్రవ్యములు ౬౯

౨ పఞ్చకర్మాధికృతములు	—	౪౧
(ఇవి ౭౨టిలో ౩౧ పోఁగా మిగిలినవి.)		
౩ పార్థివములు	— —	౧౫
౪ సర్వద్రవ్య సముదాయమునుండి		౨౦౮
౫ కేవల దివ్యరసాయనద్రవ్యములు		౧౪
ద్రవ్యముల మొత్తము		౩౪౫

ఈ ద్రవ్యములచే నిరువదియెనిమిది యవాగుపరికల్పనములును (ఆహారముగను, ఔషధముగను, గంజిని(జావను)సిద్ధము చేయువిధానములు), ముప్పదిరెండువిధములచూర్ణయోగములు, పట్లు వేయుటకును, నానారోగ శమనములు నాయుర్వర్ధకములు సుఖకరములు నగునైదువందలకషాయ యోగములును, నాఱువందలయోగములు వమనవిరేచనకరములుగను, వివిధసంభారసంభృతములుగ నాఱువేలయోగములు, కషాయ, చూర్ణ, ఘుటికా, వలేహ్య, ఘృత, తైల, లాఁజన, వారి, ష్టోపనా (పట్టు వేయుట), హోద్వర్తన (నలుఁగు బెట్టుట), స్నా, నానులేపన (పూఁత పూయుట), ధూపకల్పనలుగను చెప్పఁబడినవి. నూటయేఁబదిరెండుద్రవ్యములు హితాహితపరిజ్ఞానముతో, నిత్యోపయోగమున వాడుక చేయువిధమును, మన శ్శరీరాగ్నిబలప్రదములు, సంతోషజనకములు నగునేనుఁబదినా ల్గాసవసంవిధానములును జెప్పఁబడినవి (చ-సూ-అ-౨౫). రసభేదములు సామాన్య విరుద్ధములు, సంస్కారవిరుద్ధములు,సంయోగవిరుద్ధములు, భక్ష్యఫలధాన్య విశేషములు, హితాహితాఽహారోపయోగజ్ఞానార్థ మనేకము లుపదేశింపఁబడినవి (చ-సూ-అ-౨౬-౨౭లు). * నిత్యప్రవృత్తిని జక్క దిద్దుటకు వివి

ధాఽచారాఽహారవిహారనియమములు సుప్రతీతములుగ నుభయలోకార్థ సాధనములుగ రెండువందలయెనుబది ధర్మమార్గములు బోధింపఁ బడినవి.

౧	యవాగులు — —	(చ-సూ-అ-౨)	౨౮
౨	ఉపనాహములు(పట్లు) —	(చ-సూ-అ-3)	3౨
3	కషాయములు — —	(చ-సూ-అ-౪)	౫౦౦
౪	వమన విరేచన యోగములు	(చ-క౧నుండి౧౨)	౬౦౦
౫	ఆస్థాపనవస్తికి షడ్రసద్రవ్యములు	(చ-వి-అ-౮)	౬
౬	సర్వవ్యాధులయందును ననేక యోగములు.		౬౦౦౦
౭	కేవలాఽసవ యోగములు		౮౪
		యోగముల మొత్తము	౭౨౫౦

ఐదువందలకషాయములుగాఁ జెప్పఁ బడిన రెండువందలయోషధులను, బది పది యోషధు లొకవర్గముగా నేఁబదివర్గములు విభజన చేయఁ బడినవి. ప్రతివర్గమునందును గుణసామ్యము గలయోషధులు పది పది యుండు నని భావము. ఈ యేఁబదివర్గములకును మహాకషాయము లని పేరు. ఈవర్గములలో నొక్కొక్క ద్రవ్యము తనగుణాఽధిక్యమును బట్టి యనేకవర్గములయందుఁ జేర్పఁ బడుచున్నది. ఈ యేఁబదివర్గములును బది స్కంధములుగ విభాగితములు. ఒక్కొక్కస్కంధమునందు మూఁడు నాలుగు ఐదు ఆఱు ఏడు వఱకు సమకూర్పఁ బడినవర్గము లుండును.

వర్గ విభజనము:—

I జీవనీయ స్కంధము ౬-వ

౧ జీవనీయ వర్గము
౨ బృంహణీయ వర్గము
౩ లేఖనీయ వర్గము
౪ భేదనీయ వర్గము
౫ సన్ధానీయ వర్గము
౬ దీపనీయ వర్గము

II బల్యాది స్కంధము ౪-వ

౭ బల్య వర్గము
౮ వర్ణ్య వర్గము
౯ కంఠ్య వర్గము
౧౦ హృద్య వర్గము

III తృప్తిఘ్న స్కంధము ౬-వ

౧౧ తృప్తిఘ్న వర్గము
౧౨ అర్శోఘ్న వర్గము
౧౩ కుష్ఠఘ్న వర్గము
౧౪ కణ్డూఘ్న వర్గము
౧౫ క్రిమిఘ్న వర్గము
౧౬ విషఘ్న వర్గము

IV స్తన్యజనన స్కంధము ౪-వ

౧౭ స్తన్యజనన వర్గము
౧౮ స్తన్యశోధన వర్గము
౧౯ శుక్రజనన వర్గము
౨౦ శుక్ర శోధన వర్గము

V స్నేహోపగ స్కంధము ౭-వ

౨౧ స్నేహోపగ వర్గము
౨౨ స్వేదోపగ వర్గము
౨౩ వమనోపగ వర్గము
౨౪ విరేచనోపగ వర్గము
౨౫ ఆస్థాపనోపగ వర్గము
౨౬ అనువాసనోప వర్గము
౨౭ శిరోవిరేచనోపగ వర్గము

VI ఛర్దినిగ్రహ స్కంధము ౩-వ

౨౮ ఛర్దినిగ్రహ వర్గము

౨౯ తృష్ణానిగ్రహ వర్గము

౩౦ హిక్కానిగ్రహ వర్గము

VII పురీషనిగ్రహణ స్కంధము ౫-వ

౩౧ పురీషసంగ్రహణీయ వర్గము

౩౨ పురీషవిరజనీయ వర్గము

౩౩ మూత్రసంగ్రహణీయవర్గము

౩౪ మూత్రవిరజనీయ వర్గము

౩౫ మూత్రవిరేచనీయ వర్గము

VIII కాసహర స్కంధము ౫-వ

౩౬ కాసహర వర్గము

౩౭ శ్వాసహర వర్గము

౩౮ శోధహర వర్గము

౩౯ జ్వరహర వర్గము

౪౦ శ్రమహర వర్గము

IX శూలప్రశమన స్కంధము౫-వ

౪౧ దాహప్రశమన వర్గము

౪౨ శీతప్రశమన వర్గము

౪౩ ఉదర్దప్రశమన వర్గము

౪౪ అఙ్గమర్దప్రశమన వర్గము

౪౫ శూలప్రశమన వర్గము

X శోణితస్థాపన స్కంధము౫-వ

౪౬ శోణితస్థాపన వర్గము

౪౭ వేదనాస్థాపన వర్గము

౪౮ సంజ్ఞాస్థాపన వర్గము

౪౯ ప్రజాస్థాపన వర్గము

౫౦ వయస్థాపన వర్గము

ఈ వర్గముల కొసంగఁ బడినసంజ్ఞలు (పేర్లు) సార్థకములు. స్కంధములును నట్టివే. ఉదాహరణమునకు వయస్థాపనవర్గము చూచినఁ జాలును.

సూ॥ అమృతా, ఉభయా, ధాత్రీ, ముక్తా, శ్వేతా, జీవ, న్త్యతిరసా, మణ్డూకపర్ణీ, స్థిరా, పునర్నవా. ఇతి దశేమాని వయస్థాపనాని భవన్తి. చ-సూ-అ-౪-౨౩.

"తిప్పతీఁగె, కరక, ఉసిరిక, సన్న రాష్ట్రము, దుంపరాష్ట్రము మనుబాల (అడవి పాలకూర), పిల్లిపీచర, సరస్వతి, ముయ్యాకు పొన్న, తెల్లగలిజేరు" ఈ పదిద్రవ్యములును వయసు స్తంభింపఁ జేయును.

ఈ వర్గద్రవ్యములు వయస్సును స్తంభింపఁ జేయును. మనుష్యుఁ డేవయస్సున నుపయోగించినను శరీరపటుత్వమును సడలనీయక ముసలితనపు లక్షణములను గలుగనీయక కాపాడు నని యర్థము. వీని ప్రయోగ విధులు చరకచికిత్స లోఁ బ్రథమాధ్యాయమునఁ దెలియ నగును. ఇవి యన్నియు నైకైకప్రయోగములును సర్వయోజితములును.

సాధారణముగ నీవర్గద్రవ్యములను స్వరసము, కల్కము, శృతము(వస్తువులు నీళ్లలో వేసి సగ మిగురునట్లు కాచి రాత్రియంతయు నట్లే యుంచి యుదయము వడియఁ గట్టినకషాయము. కొందఱిమతమునఁ బచ్చి ద్రవ్యమును గుమ్ములోఁ బెట్టి యుడికించి పిండుకొనినరసమునకు 'శృత' మని నిర్ణయము) శీతము (రాత్రి సిద్ధము చేసి ద్రవ్యసహిత మట్లే యుంచి యుదయమున వడియఁ గట్టి యుపయోగించుటయు నట్లే యుదయమున సిద్ధము చేసి సాయంతనమున నుపయోగించుటయు దీనిభావము). ఫాణ్టము

(నీళ్లు పోంగఁ గాఁచి ద్రవ్యమును వేసి దంచి మూఁతఁ బెట్టి కవోష్ణముగ నుపయోగించుట. కాఫీ టీ కషాయములవలె). అను భేదములతోఁ బానార్థములుగఁజేసి యథాయోగ్యముగ నుపయోగించ వలయును. ఈ యైదు విధము లగుస్వరసాదిప్రయోగములందును యథాక్రమముగ నొకదాని కంటె నొకటి బలము తగ్గినదిగా నుండును. స్వరస మీమొత్తమునం దుత్తమగుణదాయి. ఈ స్వరరసాదులు వ్యాధియొక్కయు వ్యాధితునియొక్కయు బలాబలముల ననుసరించి యుపయోగించ వలయును. ఈవర్గముల యం దుపయోగింపఁ బడినద్రవ్యము లన్నియు సులభసాధ్యములుగను నన్ని దేశములయందు లభ్య మగునట్లును నేర్చి కూర్చఁ బడినవి.

ద్రవ్యములు—అకారాదులు—వర్గములు—సంఖ్యాసూచకములు.

౧ ఆదుగు-౩౨
౨ అంబాళము(కొండమామిడి) ౧౦-౩౩
౩ అగరు-౩౭-౪౨
౪ అగసి-(సం-వసుక)-౩౫
౫ అడవిపత్తి-౨
౬ అతిమధురము- ౧-౫-౮-౯-౧౪-౨౧ ౨౩-౨౫-౨౮-౩౨ ౩౪-౪౧-౪౪-౪౬
౭ అతివస-౩-౧౨
౮ అవురుగడ్డి-౧౭
౯ అశోకము-౪౭
౧౦ అశోకరోహిణి-౪౮
౧౧ ఆముదము-౪-౨౨-౪౪
౧౨ ఆరెపువ్వు-౫-౩౧-౩౩-౩౪
౧౩ ఆవాలు-౧౪-౨౫-౨౭
౧౪ ఇంగువ-౬-౩౭-౪౮
౧౫ ఉత్తటగడ్డి-౧౭
౧౬ ఉత్తరేణి-౧౫-౨౨-౨౭
౧౭ ఉలువలు-౨౨
౧౮ ఉసిరిక-౧౩-౨౪-౩౬-౩౯-౫౦
౧౯ ఋషభకము-౧-౧౯
౨౦ ఎఱ్ఱకలువ-౩౨-౪౭
౨౧ ఎలుకచెవి-౧౫
౨౨ ఏడాకులపొన్న-౧౩-౪౩
౨౩ ఏపె-౪౩-౪౭

౨౪ ఏలకులు (చిన్నవి) ౧౬-౩౭-౪౪
౨౫ ఓమము-౬-౪౨-౪౫
౨౬ కుంకుమపువ్వు-౪౬
౨౭ కుండపెంకులు-౪౬
౨౮ కొండపిండి-౩౫
౨౯ కచోరములు-౨౦-౩౭
౩౦ కటుకరోహిణి-౩-౪-౧౮
౩౧ కల్లిచెట్టు-౩౭
౩౨ కడిమిచెట్టు-(జిగురు) ౨౦-౨౩-౪౭
౩౩ కరక-౧౨-౧౩-౨౪-౩౦-౩౬-౩౯-౪౯-౫౦
౩౪ కర్కాటకశృంగి-౧౯-౩౦-౩౬
౩౫ కలిగొట్టు-౧౧-౩౮
౩౬ కాకివెదురు-౧౭-౩౫
౩౭ కాకోళి-౧-౨-౧౯-౨౦-౪౪
౩౮ కానుగు-౩-౪-౧౪
౩౯ కామంచిగడ్డ-౧౭
౪౦ కాయఫలము-(కట్టలము) ౫-౯-౨౦-౪౭-౪౮
౪౧ కారుమినుము-౧-౭-౧౯ (అడవిమినుము)
౪౨ కావిరాయి-౪౬
౪౩ కిక్కిసగడ్డి-౩౫
౪౪ కురువేరు-౨౯-౪౧
౪౫ కుశదర్భ-౧౭-౩౫
౪౬ కూతురుబుడమ-౨౦-౪౭
౪౭ కేబుకము-౧౫
౪౮ కొడిశపాల-(తియ్యది) ౧౨-౧౪-౧౮-౨౫
౪౯ కోలపొన్న-౫-౩౮-౪౪
౫౦ క్షవకము-ముక్కుతుమ్మిడి-౨౭
౫౧ క్షీరకాకోళి-౧-౨-౮-౧౯-౨౧
౫౨ ఖర్జూరము-౪౦
౫౩ గంటుభారంగి-౧౫-౩౧
౫౪ గంటెన దింటెన-చప్పిడి-౨-౪౭
౫౫ గడ్డిదవనము-౪౮
౫౬ గన్నేరు-౧౩
౫౭ గరిక-౮-౪౮-౪౯

౫౮ గలిజేరు(ఎఱ్ఱనిది)-౨౨-౨౬-౩౬

౫౯ గుగ్గిలము-౪౮

౬౦ గుమ్మడుతేకు(పెగ్గుమ్మడి)-౨౪-౩౮-౪౧

౬౧ గొబ్బి(ములుగొలిమిడి)-౨౦

౬౨ గోఁగు-౨౪-౩౯

౬౩ గ్రంథితగరము-౪౨

౬౪ చంద్ర-౧౩-౩౩

౬౫ చందనము-౮-౧౪-౧౬-౨౯-౪౧-౪౪

౬౬ చింతపండు-౧౦

౬౭ చెంగల్వకోష్టు-౩-౨౦-౨౫

౬౮ చవ్యము-౬-౧౧-౧౨-౪౫

౬౯ చాగవేర్లు-౧౧-౧౮

౭౦ చారపప్పు-౪౦-౪౩

౭౧ చిట్టీక-౨౪-౩౯-౪౦

౭౨ చిట్టాముట్టి-౨-౭

౭౩ చిత్రమూలము-౩-౪-౬-౧౧-౧౨-౪౫

౭౪ చిరుబొద్ది-౫-౧౮-౩౯

౭౫ చిల్లగింజలు-౧౬

౭౬ చె[illegible]కు వేర్లు-౬-౧౭-౨౦-౪౦

౭౭ చేదుకండ(సం)గండీరం-౧౫ (శమఠకశాకము అని వాడుక)

౭౮ చేఁదుపుచ్చ-౭-౪౯

౭౯ చేఁదుపొట్ల-౨౯

౮౦ జటామాంసి-౧౯-౪౮

౮౧ జనుము-౨౩

౮౨ జాజిచిగుళ్లు-౧౩

౮౩ డిల్లేదు-౪-౨౨-౨౩

౮౪ జీడిగింజలు-౬-౧౩-౩౩

౮౫ జీలకఱ్ఱ-౪౬

౮౬ జీవకము-౧-౧౯-౨౧

౮౭ జువ్వి-౩౩

౮౮ తక్కలి-౨౬-౩౮-౪౨

౮౯ తాణి-౨౪-౩౯

౯౦ తామరపూవులు-౩౪-౪౭

౯౧ తిప్పతీఁగె-౫-౧౧-౧౮-౨౧-౨౯-౪౧-౪౯-౫౦

౯౨ తుంగగడ్డలు-౩-౧౧-౧౪-౧౮-౨౯

౯౩ తుమికి-౪౩

౯౪ తుమికి(నల్లది)౪౩-౪౮

౯౫ తులసి-౩-౭

౯౬ తెల్లకలువ-౩౪

౯౭ తెల్లగలిజేరు-౫౦
౯౮ తెల్లతెగడర-౨౫
౯౯ తెల్లపువ్వులచిట్టాముట్టి-౨
౧౦౦ తేనె-౨౩-౪౬
౧౦౧ దర్భ-౧౭-౩౫
౧౦౨ దానిమ్మ(తియ్యనిది)-౪౦
౧౦౩ దిరిసెనము-౧౬-౪౭
౧౦౪ దుందిలము-౩౧-౩౮-౪౨
౧౦౫ దుంపరాస్న-౫౦
౧౦౬ దురదగొండి-౭-౧౨-౨౯-౩౦-౩౨-౩౬
౧౦౭ దేవకాంచనము(ఎఱ్ఱది)-౨౩
౧౦౮ దేవకాంచనము(తెల్లది)-౨౩
౧౦౯ దేవదారు-౧౮-౨౬
౧౧౦ ద్రాక్ష-౯-౨౧-౨౪-౩౬-౩౯-౪౦
౧౧౧ ధనియాలు-౨౯-౪౦-౪౨
౧౧౨ నక్కతోకపొన్న-౨౬
౧౧౩ నల్లకలువ-౪౧
౧౧౪ నల్లతెగడ-౧౬
౧౧౫ నల్లవస-౧౧-౧౨
౧౧౬ నల్లవావిలి-౧౫
౧౧౭ నిమ్మ-౧౦
౧౧౮ నీరుగొలిమిడి-౨౦
౧౧౯ నీరుపబ్బలి-౨౩-౪౭
౧౨౦ నువ్వులు-౨౨-౩౨
౧౨౧ నేపాలపువేర్లు(సం-చిత్రా దన్తీమూలం)-౪
౧౨౨ నేరేడు-౨౮-౩౨-౩౩
౧౨౩ నేలఉసిరిక-౩౬-౩౭
౧౨౪ నేలగుమ్మడి(తెల్లది)-౨-౭-౨౧-౩౨
౧౨౫ నేలగుమ్మడి(నల్లది)-౯
౧౨౬ నేలవేము-౧౮-౨౯
౧౨౭ పచ్చపువ్వులచిట్టాముట్టి-౨
౧౨౮ పద్మకము-౮
౧౨౯ పద్మకేసరములు-౩౧
౧౩౦ పర్పాటకము-౨౯
౧౩౧ పల్లేరు-౧౫-౨౬-౩౫-౩౮
౧౩౨ పసపు-౩-౧౩-౧౬
౧౩౩ పిన్నపాల(చిట్టిపాల)-౨
౧౩౪ పిన్నరేగు(చిట్టరేగు)-౧౦-౨౪
౧౩౫ పిప్పలి-౬-౯-౧౧-౨౫-౨౭-౩౦-౩౬-౪౨
౧౩౬ పిల్లిపీచర-౨-౧౯-౨౦

౧౩౭ పిల్లిపెసర-౧-౧౯

౧౩౮ పుల్ల దానిమ్మ-౧౦

▲ ౧౩౯ పుల్ల పబ్బలి(చుక్కకూర) ౬-౧౦-౩౭

౧౪౦ పుల్ల రేగు-౨౮

౧౪౧ పుష్కర మూలము-౩౦-౩౭

౧౪౨ పెదపాల(కాయలు కాచు నది)-౨

౧౪౩ పెద్ద రేగు-౧౦-౨౪

౧౪౪ పెద్ద సదాప-౨౬

౧౪౫ పెన్నేరు-౭

౧౪౬ పేరాముట్టి-౨-౭

౧౪౭ పొత్తిదుంప(నాగటిదుంప, చెన్నచెర్లగడ్డ)-౪

▲ ౧౪౮ పొద్దుతిరుగుడు-సం-వశిర-౩౫

౧౪౯ ప్రేంకణము-౫-౩౧-౩౪-౪౬-౪౯

౧౫౦ బదనిక-౩౦-౩౫

౧౫౧ బూరుగు జిగురు-౫-౩౧-౩౨-౪౬-౪౭

౧౫౨ బ్రహ్మమేడి-౪౧

౧౫౩ మంగ-౨౫-౨౬

౧౫౪ మంజిష్ఠ-౮-౧౬-౩౯

౧౫౫ మద్ది-౪౩

౧౫౬ మనుబాల(అడవిపాలతీగ) ౧-౨౧-౩౭-౫౦

౧౫౭ మన్ను-౨౮-౩౨

౧౫౮ మట్ట్ర-౩౩

౧౫౯ మహామేద-౧

౧౬౦ మాంసరోహిణి-౭

౧౬౧ మాదీఫలము-౨౯

౧౬౨ మానుపసపు-౩-౧౨-౧౪

౧౬౩ మామిడి-౧౦-౨౮-౩౧-౩౩

౧౬౪ మారేడు-౧౨-౨౫-౨౬-౩౮

● ౧౬౫ మాల్కంగిణి-౨౭

౧౬౬ మినుము-౨౨

౧౬౭ మిరియాలు-౬-౧౫-౨౭-౪౫

౧౬౮ మునుగుదామర(కృతాంజలి)-౫-౩౧ (మొదికి ముడుచుకొను అత్తపత్తి)

౧౬౯ ముయ్యాకుపొన్న-౭-౨౧-౩౮-౪౪-౫౦

౧౭౦ ములక(పెద్దది)-౯-౩౦-౩౬-౩౮-౪౨-౪౪
౧౭౧ ములక(చిన్నది)-౯-౩౦-౩౬-౩౮-౪౨-౪౪
౧౭౨ మేడి-౩౩
౧౭౩ మేద-౧-౨౩
౧౭౪ మోడి-౬-౪౫
౧౭౫ మోదెన-౨౦
౧౭౬ యవలు-౨౨-౨౮-౪౦
౧౭౭ రావి-౩౩
౧౭౮ రెల్లు-౧౭-౩౫
౧౭౯ రేగు-౨౨-౩౦-౪౦-౪౩
౧౮౦ రేల-౧౩-౧౪
౧౮౧ లక్ష్మణపంజి-౪౯
౧౮౨ లొద్దుగ-౫-౩౧-౪౬
౧౮౩ వట్టివేర్లు-౮-౧౪-౨౦-౨౮-౪౧-౪౪
౧౮౪ వరిపేలాలు-౨౮-౪౧
౧౮౫ వరివేర్లు-౧౭
౧౮౬ వస(తెల్లది)-౩-౨౫-౪౨-౪౮
౧౮౭ వాక్కాయలు(పెద్దకలింకాయలు)-౧౦
౧౮౮ వాయువిడంగములు-౧౧-౧౩-౧౫-౨౭
౧౮౯ వావిలి(తెల్లది)-౧౬
౧౯౦ వావింట-౪౫
౧౯౧ విరిగి-౧౬
౧౯౨ వెలిచండ్రి-౪౩
౧౯౩ వేప-౧౪-౪౯
౧౯౪ వేగిస-౪౩
౧౯౫ శర్కర-౮-౩౯-౪౦-౪౬
౧౯౬ శుంఠి-౬-౧౧-౧౨-౧౮-౨౮-౪౨-౪౫
౧౯౭ శ్రీవేష్టకము(జిగురు)-౩౨
౧౯౮ సంబావరి బియ్యము-౪౦
౧౯౯ సంబావరి వేర్లు-౧౭
౨౦౦ సన్నరాస్న-౧౬-౨౬-౫౦
౨౦౧ సముద్రపు నురుగు-౨౦-౪౫
౨౦౨ సరస్వతియాకు-౪౮-౪౯-౫౦
౨౦౩ సుగంధిపాల-౮-౯-౧౮
౨౦౪ సురపొన్న-౮
౨౦౫ సౌగంధికము(పరిమళము గలసలుపురంగుకలువ)-౩౪
౨౦౬ హంసపాది-౯

§ ¶ † ✣ ✹ ▲ ◘ ● ఈ చిహ్నములు, ౧-౨౧ నెంబరున్న సందేహాస్పదములు.

‡ ✿ ♅ ఈ చిహ్నములు, సాధారణముగ గుర్తింపఁ బడినవి.

ఈ ద్రవ్యములన్నియుఁ జాలా ప్రసిద్ధములు. ఇందుఁ దెలియనివి యనుభవమున లేనివి రమారమి పది వస్తువులవఱ కుండ వచ్చును. పశువుల కాపరులు మేఁకల మేపరులు నితరాటవీ నివాసులు నామరూపసహితములుగ నోషధులను సరిగా గుర్తించుట కలవాటు పడియుందురు గనుక వారివలన నీ ప్రసిద్ధము లగు నోషధులను వాని వాని పేరులను బట్టి వాని నిజస్వరూపములను నిస్సంశయముగ గుర్తించి ద్రవ్యపరిచయము సంపాదించుకొన వలయు నని శాసింపఁ బడినది. ఇవి యన్నియు సామాన్యముగ నిత్యోపయోగమున వాడుకయం దుండునవి యగుటచే రస,గుణ,వీర్య,విపాక, ప్రభావములను మాత్రము బహుముఖములఁ దెలియఁ జెప్పి స్వరూపవర్ణనము చేయక విడిచి పెట్టఁ బడినది. నిత్యోపయోగము లగు నాహారద్రవ్యములు రూపగుణపరిచయముతో జనసామాన్యమున దృష్టియం దుండుటచేతను, రత్నాదిధాతువులు పృథక్కరణమునఁ దన్త్రాస్త్రములందు నానాముఖముల నాభరణోపయోగములుగ సుప్రసిద్ధము లగుటచేతను, జికిత్సోపయోగముగ రసాదిగుణసంపదలు మాత్రమే వర్ణింపఁ బడినవి. ఓషధులయొక్క రూపపరిజ్ఞానము గుణసంపన్నత సరిగాఁ దెలిసికొనకయే చికిత్సయం దుపయోగింప రా దనియు నట్టియవిజ్ఞాతౌషధీప్రయోగము పామువిషము కన్నఁ బ్రమాదకర మైన దనియు ద్రవ్య,నామ,రూప, గుణజ్ఞాన విహీనుఁ డగునవిద్వాంసుఁ డైనచికిత్సకుఁడు త్రాచుపామువలె నశనిపాతమువలె భయమును గొల్పువాఁ డనియు నిందానుగర్భితముగ నిర్దేశింపఁ బడినది.

ఓషధు లనంతము లగుటను, ద్రవ్యములు నానాఽత్మకములుగ నసంఖ్యము లగుటను ప్రత్యేకముగ వానిగుణరూపసంపద్వర్ణన మసాధ్య మగుటచే శాస్త్రమునందుఁ జెప్పక విడిచినద్రవ్యముల నన్నింటిని రస,గుణ,వీర్య, విపాక, ప్రభావ పరిజ్ఞానముచే యథామతి సమ్యక్పరిశోధనమున యథాఽవసరముగ యథాయోగ్యముగ నుపయోగించ వలయు నని యనుక్తద్రవ్య వినియోగ మాదేశింపఁ బడినది. చ-సూ- ౮-౧-౧౧౯నుండి ౧౩౪వఱకు ౮-౨౫-౨౬-౨౭లును గలగ్రంథము.

అతిసమర్థములు మహాత్మ్యశక్తి సంపన్నములు నగు కొన్ని దివ్య రసాయనద్రవ్యములు (జరావ్యాధిమృత్యు నిబర్హణములు) స్వరూపాభివర్ణనముగ నిట్లు పరిచయము చేయఁ బడినవి.

దివ్యరసాయన ద్రవ్యములు:--

౧ బ్రహ్మసువర్చలా:- ఇది బంగారురంగువంటిపాలు, తామరతేకులవంటి యాకులుఁ గలిగి యుండును.

౨ ఆదిత్యపర్ణీ:- దీనిని 'సూర్యకాన్త'మనియు వ్యవహరింతురు. బంగారురంగువంటిపాలు, సూర్యమండలము (బింబము) వలె వెడల్పు గల పుష్పము లుండును.

3 నారీ:- 'అశ్వబల' యనియు వాడుదురు దీనిని దీనియాకులు బోదకసువు నాకులవలె నుండును.

౪ కాష్ఠగోధా:- ఈ యోషధి యుడుమువంటి యాకారము గలదిగా నుండును.

౫ సర్పా:- ఈ యోషధి సర్పమువంటి యాకారము గలదిగా నుండును

౬ సామ:- ఈ యోషధి పదిహైదు గణుపులు నాకులుఁ గలదిగా నుండును. ఇది చంద్రుని వృద్ధిదినములలో నాకులు వేయుచు చంద్రుని క్షీణదివసములయందు నాకులను రాల్చుచు నుండును.

౭ పద్మా:- ఇది తామరపూవువంటి యాకారము గలది. ఎఱ్ఱ తామరవంటి రంగున్ను వాసనయుఁ గలిగి యుండును.

౮ అజా:- 'అజశృఙ్గి' యనియు దీనిని వాడుక చేయుదురు. ఇది దుష్టుపు(జిటిపిటి) కావచ్చు నని కొందఱనుచున్నారు గాని కాదు.

౯ నీలా:- ఇది నల్లనిపాలు నల్లని పువ్వులుఁ గలిగి గుబురులు గుబురు లగు తీఁగెలు గలిగి యుండును.

౧౦ శిలాజతు:-ఇది ఎండవేడిమిచే రాళ్లనుండి బయల్వెడలు సువర్ణాదిధాతువుల సారము. బంగారము, వెండి, రాగి, లోహమున్ను దీని యుత్పత్తికిఁ గారణము లైనధాతువులు. ఈనాలుగు ధాతువులలోను లోహసంభవము శ్రేష్ఠ మైనది. బంగారమువలనఁ గలుగు శిలాజిత్తువు, దాసానిపువ్వులవంటి రంగు, మధుర కటు రసములు, శీతవీర్యముఁ గలదిగా నుండును. రజతమువలనఁ గలిగినది తెల్లనిరంగు, కటురసము, శీతవీర్యము, మధురవిపాకముఁ గలదిగా నుండును. తామ్రమువలనఁ గలిగినది నెమిలికంఠమువంటి రంగు, తిక్తరసము ఉష్ణవీర్యము, కటువిపాకముఁ గలదిగా నుండును. ఇనుముచేఁ గలిగినది గుగ్గిలము వంటి రంగు, కొంచె ముప్పందనముతోఁ గూడిన చేఁదురసము, కటువిపాకము, శీతవీర్యముఁ గలిగి యుండును.

ఇట్లు ముఖ్యాతిముఖ్యము లగు కొన్ని ద్రవ్యములను మాత్రము స్వరూప దర్శనములుగఁ దెలియపఱచి విడువ నైనది. ఇపు డీ చెప్పఁ బడిన ద్రవ్యము లన్నియు ననామయముగ మనుష్యశరీరమును బదివేలసంవత్సరములవఱకు మృత్యుభయము లేకుండఁగఁ గాపాడఁ గలశక్తి గలవి.
చ-చి-అ-౧-పా-౪-సూ-౭.

ఇంతకుఁ బూర్వము చెప్పఁ బడిన ద్రవ్యములచే సమకూర్పఁ బడిన యేనువేల రెండువందల యేఁబదియోగములును, బహుయోగ్యములుగను, బహుళప్రయోజన కరములుగను, జిత్రాతిచిత్ర ఫలప్రదములుగను నున్నవిం విరేచనయోగములందుఁ బుష్పముల నాఘ్రాణించినంతమాత్రమున విరేచనము లగునట్లును, భేరీమృదంగాద్యవాద్యవిశేషములకుఁ గొన్నియౌషధములను లేపము చేసి ప్రయోగించిన దేశోపద్రవకరములు నరిష్టదాయకములు నగు "మహామారి,విషూచి(కలరా") మొద లగు భయంకర వ్యాధులు వ్యాప్తములు గాకుండునట్లును నిలిచిపోవునట్లును సులభము లగు యోగములు గలవు. మాలనుండి మహారాజువఱకును, గ,జాశ్వ,గో, మహిషాది కళేబర విశిష్ట మగు సకలజంతుసంతానమునకును సరిపడు చికిత్సాయోగములును ననేకములు గలవు.

అసంఖ్యాకము లగు ద్రవ్యములనుండి మూఁడునాలుగు వందలు మాత్రమే ప్రత్యేకించి చికిత్సోపయోగముగ సర్వవ్యాధులయందును జెప్పుట నటిపోవునా? యని ప్రశ్నించుటకు నీభారతీయ విజ్ఞానమునందుఁ దావు లేదు. పదునెనిమిది యోషధులతోడను ముప్పదియౌషధులచేతను ననేకము లగు మార్పులతో సర్వరోగహరములు నమరత్వకరములు నగు వివిధయోగములు నగ్నిపురాణమునఁ జెప్పఁ బడినవి. అగ్నిపురాణమునందు నూటనలువదిరెండు యధ్యాయములు, "పశ్వాది యోగాధ్యాయము, షట్త్రింశత్పద

కాధ్యాయము" యనునవి చూడ వలయును. "సిద్ధనాధనాగార్జు" నాద్యర్వాచీన ద్రవ్యపరిశోధకులు పదునా ఱోషధులచేతనే బహువిధము లగు చికిత్సలఁ జెప్పిరి. ముందుముం దీవిషయమే కొంత స్పృశింపఁ బడును.

ఇవి యన్నియుఁ బ్రాచీనపరిశోధిత ద్రవ్యములు. నాఁటిపరిశోధకుఁడు "భరద్వాజుఁ" డని ప్రసిద్ధుఁ డగు మహర్షి. "పునర్వసువు, ఆత్రేయుఁడు" నను మోదకులు తపస్సంపన్నులు విజ్ఞానఘనులు విద్వచ్చికిత్సకాగ్రగణ్యులు నగు నసంఖ్యాక రాజర్షులు బ్రహ్మర్షులు ననుయాయులు నగ్నివేశాదులు. నాఁటినుండి నేఁటివఱ కీసిద్ధాంతములు పరంపరాగతముగ ననుభవసిద్ధముగ వాడుకయం దున్నవి. లెక్క కందని యేపురాతనకాలముననో జరిగిన పరిశోధనఫలము లివి. వీని నిట్లే వాడుచుండ వలయునా? నూతన ద్రవ్యములకై నూతన పరిశోధనమార్గముల నన్వేషింప వలయునా? ఈ ప్రాచీనద్రవ్యముల నే తిరిగి పరిశోధించుట యవసరమా? హెచ్చుపెరిగి యున్న నేఁటి నాగరిక జీవనమున కీ ప్రాచీన ద్రవ్య పరిశోధన మెంతవఱకు సరిపడును? అనునది యొక బల మైన ప్రశ్నము లోకమున నలజడి గలుగఁ జేయు చున్నది. ఈ ప్రాచీన సిద్ధాంతములు గాని, సంప్రదాయములు గాని, యాచరణ యోగ్యములు కా వనువాద మొకటి ప్రబలి యున్నది. ఈ యలజడినుండి లోకమును మఱల్చుట యెట్లు? ఈ వాదమున కేమి సమాధానము? అను నది యోచించ వలసిన విషయము.

ఈ వాదమునందు రెండుమతములు గలవు. మనయొద్ద విజ్ఞాన మనునది యేమియు లేదు. అంతయుఁ బరాశ్రయమున సంపాదించు కొన వలయు ననునది యొకటి. మన విజ్ఞానము సమగ్రముగ లేదు గనుకఁ బరులనాశ్రయించియే తీర వలయు ననునది యింకొకటి. ఈ రెండు మతములును బరా

స్తములే. అసలీవాదము సత్యసన్నిహితముగ లేదని విజ్ఞులెఱుంగనిది కాదు. మనయొద్దఁ గల దనునది గాని, లేదనుకొనునది గాని, యేమియో యీ వాదులకుఁ దెలియదు. అవిజ్ఞులగు వీరి వాదమునకుఁ బ్రాచ్యసంస్కృతియందు వారికిఁ బరిచయము కలిగింపని వారి పూర్వులదోషము కారణము. పశ్చాత్కర్తవ్యమున వీరి కలవడిన యప్రాచ్యదేశభాషాఽర్థకలుషీకృత చిత్తవ్యామోహ మాయతనము. వీరిపిడివాదమును సర్వస్వాతంత్ర్యాఽర్థ్యమగుపవిత్ర భారతవిజ్ఞాన మహానిర్ఝరిణియందనతి కాలమునఁ దమకుఁ దామై తిలాంజలులు వదలుకొనెదరు. మనకుఁ గల దనునది మహాఽర్ఘమణిగణ భరిత భవ్య భాండాగారము. మనకు లేదనుకొనునది యథాఽవసరముగ దాని నుపయోగించుకొనుటకుఁ గలస్వాతంత్ర్యము. ఇదియే వాదమునకు సమాధానమిపుడు.

ఇఁక మిగిలినది ప్రశ్నభాగము. దీనియందుఁ గొంత సత్యము లేక పోలేదు. ప్రాచీన సిద్ధాన్తము లాచరణయందవిచ్ఛిన్నముగ ననుసరింపఁబడుచుండియు బహుజనోపయోగముననను, నానుడిభేదముననను, నానాజనోచ్చారణమున వికృతిం జెందియుఁ బ్రతిసిద్ధాన్తమున్ను గాలాన్తరమునఁ గొంత మలిన మగుట నిజము. ఇట్లు మలినము గానీయకయే మధ్యమధ్య నాయాభాగములయందు సజీవము లగు సిద్ధాన్తములు తిరిగి పరిశోధనము చేయఁబడి లోకమున వెల్లడింపఁ బడుచుండుట సహజము. మతములు, ధర్మములు, నిందు ముఖ్యములు. ఆయుర్వేదము మతములందును, ధర్మములందును భాగస్వామి. ఇట్లనుటచే నాయుర్వేదీయ ద్రవ్యములు మార్పుఁ జెందు నని కాని చెందిన వని కాని యభిప్రాయము గాదు. ఆయుర్వేద సిద్ధాన్తితము లగుద్రవ్యములయొక్క పరిచయమునందు గలవిశేషజ్ఞానము నానాఁట సన్నగిలుచున్న దని చెప్ప వచ్చును. శాస్త్రనిష్ణాతు లగు విద్వచ్చికిత్సకులు తిరిగి తిరిగి వీని

విమర్శనలను నవనవోన్మేషముగ లోకమున కందించుట యందుపేక్ష వహించుటయు భారతదేశ దురదృష్టముచేఁ బరపాలనమునను దురాక్రమణమునను స్వతంత్ర విజ్ఞాన మణఁచఁ బడి యుండుటయు, స్వదేశాధిపతులుదాసీనత వహించుటయుఁ బరదేశాధిపతులు తమతమ మతసంపద్వివృద్ధులను గోరి యతి రుచిరముగను బలాత్కారముగను వారివారి మతాచారోగ్య సంప్రదాయములను భారతీయులపై రుద్దుటయు నిందుకుఁ గారణములు. గతాంధతమసమును విస్మరించి యుదయించుచున్న భారత భాగ్యారుణదీధితి మర్దించి కోల్పోయినట్టియు, విచ్ఛిన్నములైనట్టియు విస్మృతియందున్నట్టియు, నవ్యక్తముగ ననభిజ్ఞముగ నలభ్యముగ నున్నట్టియు నాయుర్వేద కళాంశములను జక్క దిద్దుకొన వలసి యున్నది. అందుఁ బ్రథమాంశము ద్రవ్యపరిశోధనము.

'పరిశోధన':—యన నామ, రూప, గుణ, గణ, క్రియా, ప్రభావోపదిష్టములగు ప్రాచీనద్రవ్యసంపదలను బునఃపునః పర్యవేక్షణమున సప్రమాణ మగుస్వానుభవసిద్ధముగ యథార్థత నున్నదున్నట్లు వర్తమానమున కనుగుణముగ నాధునికపరిభాషా కోశమునఁ జేర్చుట యని యథార్థపదార్థము.

ప్రసిద్ధము లగునోషధులయందు నామసహితముగ రూపజ్ఞానమును సప్రయోగపరిజ్ఞానమును బ్రశస్తము లగునోషధులయందు లబ్ధద్రవ్యములప్రయోగవిజ్ఞానమును నలబ్ధద్రవ్యములఁ బరిశోధించియు సమకూర్ప వలసి యున్నది.

౧ ఉదాహరణము:- పూర్వ మీయఁ బడినద్రవ్యగణనయందు నాల్గవసంఖ్యలో "అగసి" యనునోషధి గలదు. దీని నవిశ యనియుఁ బిసి

ద్ధముగ లోకమున వాడుట గలదు. ఈ పేరు గలయోషధి ప్రస్తుతము రెండు తెగలుగఁ గనుపడు చున్నది. శాఖోపశాఖలతో గొప్పగఁ బొడవుగాఁ బెరిగి తెలుపు, నలుపు, ఎఱుపురంగులలోఁ గొడవలివంటి పూవులు, పలక చేలినపొడ వగుకాయలుఁ గలిగి ఫలపుష్పభరితవృక్షజాతియం దెన్నిక కలది యొకటి. పచ్చపూవులగుంటగలగర మొక్కవలె నూన్నై వ్యవసాయమునఁ బైరుచేయఁబడు చున్న ఫలపాకాన్త మగునోషధీజాతియం దెన్నిక గలది యొకటి. ఈ యోషధి సంస్కృతమూలమున (చ-సూ-అ-౪-సూ ౫౮) "వసుక" యని వ్రాయఁ బడి యున్నది. సంస్కృతవ్యాఖ్యాత యీ పదమునే స్పృశించ లేదు. తెనుగు వ్యాఖ్యాతలు 'అగసి' యని వ్రాసినారు. వాడుకయందుఁ గలధన్వంతరినిఘంటువునందుఁ దెల్లజిల్లేడు పర్యాయనామములలోఁ జేర్కొనఁ బడి యున్నది. (ధన్వంతరి-కరవీరాదివర్గము.) శబ్దార్థచంద్రిక 'జిల్లే'డనియు, వనౌషధిశబ్దార్థనిఘంటువు "అగసి" పెద్దచిలుక కూర యనియు వ్రాసెను. ఓషధి రెండుజాతులయందును బ్రసిద్ధమగునదియే కాని వాడుకయందు లేనిది. ఈ యోషధి నుపయోగించినగుణము మాత్ర విరేచనగుణము గలది. వృక్షజాతియందలి "అగసి" యీగుణములు గలదా? తృణజాతియందలి "అగసి" యీగుణములు గలదా? యని విచారించిన ననుభవముగఁ జెప్పఁ గలవారిని వెతుకుకొన వలసి యున్నది. చేయవలసినవి స్మృతాంశపరిశోధన మిది. ఈ విషయమునఁ దక్కనవియు నిట్లే యూహింప వలయును.

నలువదియేడవ సంఖ్యగా "కేబుకము" అనునోషధి గలదు. దీనికి సంస్కృతమూలమున "కేబుకః" అని కలదు. "చ-సూ-అ-౪-సూ-౩౮" సంస్కృతవ్యాఖ్యాత యీపదము తలపెట్టనే లేదు. తెనుఁగువారు కేబుకమని వ్రాసినారు. నిర్దుష్టముగ ననుభవమునఁ జెప్పువారు కనుపడ లేదు. విచ్ఛి

న్నాంశ (ఎడ వాసిన-లేక-విడి పోయిన-) పరిశోధన మిది చేయవలసినది. ఇక్షే యీ విషయమందు దక్కిన వ్రాహించ దగినవి. ఈ ద్రవ్యోల్లేఖిత గణము క్రిమిఘ్న గుణము కలది.

• "శ్రీవేష్టకము" అని నూటతొంబదియేడవ సంఖ్యలోఁ గలదు. దీనికిగురు వాడుకొన వలయు నని వ్రాయఁ బడి యున్నది. సంస్కృత మూలమున "శ్రీవేష్టకః" అని కలదు. సంస్కృతవ్యాఖ్యాత "శ్రీవేష్టకో నవనీతఖోటీ" అని వ్రాసినాఁడు. తెనుఁగువారు "శ్రీవేష్టకము ధూపద్రవ్య విశేషము" అని వ్రాసిరి. కైయదేవనిఘంటు కారుఁడు "శ్రీవేష్టకం సరల స్రావః" అని, "గంధబిరోజా" అని హిందీలో వ్రాసినాఁడు. ధన్వంతరిలోఁ జందనాదివర్గమున "సరళదేవదారు" కలదు గాని దానిలో శ్రీవేష్టక మను పర్యాయపదము లేదు. కొందఱు శ్రీవేష్టక మనునవు డేమియు వేయకయే తోసి వేయుచున్నారు. కొందఱు "గంధఫెరోజా" యని వాడుచున్నారు. ఈ ద్రవ్యము పురీషవిరజనీయగణములోనిది. గుణము పురీషమాలిన్యనివారణము. "చ-సూ-అ-ర-సూ-౫౨". ఇది యనభిజ్ఞాంశమునఁ బరిశోధన చేయ వలసినది. ధన్వంతరి చందనాదివర్గములో మఱియొకయెడ శ్రీవేష్టకము, ధూపవృక్షము, అని కలదు గాని గంధఫిరోజా కాదు.

3 "లక్ష్మణపంజి" ఇది నూటయెనుబదియొకటవ సంఖ్య గలది. సంస్కృతమూలమున "అమోఘా" అని యున్నది. సంస్కృత వ్యాఖ్యాత

"అమోఘా పాటలాఽమలకీ వా లక్ష్మణా వా"

అని వ్రాసినాఁడు తెనుఁగువారు "లక్ష్మణపంజి" అని తెగ నఱికి వ్రాసినారు. గుణము వర్ణ్యావృత్రప్రదము, గణము ప్రజాస్థాపనము, "చ-

సూ-అ-౪-సూ-౨౩", నామతః బహుప్రసిద్ధము. ప్రాచీనార్వాచీనవిద్వచ్చికిత్సకులు వాడుక చేయుచున్నట్లు వినికిడి. దీనిభాగమున నిపుడు "గొల్లజొడ్డసులత యొకటియుఁ దెల్లములక యొకటియు నాంధ్రప్రాంతమున వాడఁ బడు చున్నది. గుణము కనుపించినట్లు నిర్దుష్టానుభవము లేదు. భావప్రకాశ, బసవరాజాఽదులు కొందఱు తమచికిత్సాగ్రంథములందు గుణములోఁ బాటు రూపవర్ణనము చేసినారు. యోగతంత్రములకు సంబంధించిన "దత్తాత్రేయసంహిత" యందు గుణ, రూప, ప్రభావములు వర్ణింపఁ బడినవి. (దత్తాత్రేయసంహిత-౧౧పటలము౧౧౬-౧౧౭) సర్వాఽత్మకములుగ గుర్తింపఁ బడి వాడఁ బడుట లేదు. అవ్యక్తాంశపరిశోధన మిధి, ఇట్లే తక్కినవియుఁ దెలియ నగును.

౪ "మాల్కాంగిణి" ఇది నూటయిఱువదియైదవ సంఖ్య గలది. మూలమున "జ్యోతిష్మతి" యని కలదు. ఈ పదము సంస్కృతవ్యాఖ్యాతదృష్టినుండి జారి పోయినది. తెనుఁగువారు మాల్కాంగిణి యని వ్రాసినారు. గుణము శీర్ష విరేచనము. వర్గము శిరోవిరేచనీయము (చ-సూ-అ-౪-సూ-౧౦) అనుభవమునఁ జూచినవారు సరిగాఁ గనుపడుట లేదు. విపణియం దీపేరున ననేకద్రవ్యము లమ్మఁ బడు చున్నవి. విస్మృతాంశమున నిది పరిశోధన చేయ వలయును. ఇట్లే యీభాగమున నూహింపఁ దగును.

౫ అతిమధురము:- ఆఱవ సంఖ్య గలది యిది. నిత్యవ్యవహారమున దీని నెఱుఁగనివారు లేరు. ఇందులో నీటిలోఁ బుట్టిన దొకటి, మెట్టనఁ బుట్టిన దొకటి యున్నట్లు,

శ్లో॥ "అనూపం స్థలజా చైవ క్లీతకం ద్వివిధం స్మృతం"

"చ-సూ-అ-౧-సూ-౮౧"

అని ఫలినీవివరణమునఁ జెప్పఁ బడినది. క్లీతక పదమునకు సంస్కృతవ్యాఖ్యాత,

"క్లీతకం యష్టీ మధుః, అస్య తు యద్యపి సుశ్రుతే మూలం, ప్రశస్తం, మూలే నైవ వ్యవహారః, తథాఽపి విరేచనం ప్రతి యష్టీ మధుద్వయస్యాపి ఫలమేవ ప్రశస్తం జ్ఞేయం."

అని వ్రాసెను. తెనుఁగువ్యాఖ్యాతలదృష్టిని ని దంతగా నాకర్షించ లేదు. వాడుకయందు మూలము మాత్రమే వాడఁ బడు చున్నది. దీనిఫలము లెట్లుండునో చూచినవారికే తెలియును. ఇది పదునాల్గు వర్గములలోఁ జెప్పఁ బడినది. "జీవనీయ, సన్ధానీయ, వర్ణ్య, కంఠ్య, కండూఘ్న, స్నేహోపగ, వమనోపగ, ఆస్థాపనోపగ, ఛర్దినిగ్రహ, పురీషవిరజన, మూత్రవిరజన, దాహప్రశమన, శీతప్రశమన, శోణితాఽస్థాపన" గుణములు గలది. దీనిని శుక్రజననముగ, వీర్యవర్ధనముగ, వాత్స్యాయనుఁడు మిక్కిలి ప్రశంసించి వ్రాసెను. ఇది నిజముగా నట్టిదియే. వమనము చేయించుటకును, వమనము నిరోధించుటకును, దీనివాడుక చెప్పఁ బడినది. బహుశః అప్పుడు వమన మగుటకు ఫలమును, వమనము నాఁపుటకు మూలమును, నుపయోగింప వలసి యుండును. వ్యాఖ్యాతయభిప్రాయమున విరేచనమందు ఫల ముపయోగింప వలయు ననుట వమనమునకును విరేచనపదాన్వయము సిద్ధమై యున్నది. ఇట వాడుకయందు ఫల ముపయోగించుట కానఁబడుట లేదు. అనుభవమున మూలచూర్ణము కొంచె మధికముగ నిచ్చినచో వమన మగు చున్నది. వమననిరోధమునఁ దక్కువప్రమాణ మిచ్చిన గుణ మగు నేమో చూడ వలసి యున్నది. జీవనీయశక్తి దీనియం దుండుటచేతను, వర్ణద్రవ్యములయందు నెక్కువగణములతో దీనికి సంబంధ ముండుటచేతను, గొప్పప్రభావము గలదిగా నీయోషధి కనుపడు చున్నది.

ద్రవ్యమందు రస, గుణ, వీర్య, విపాకముల కతిరిక్తముగ నచిన్త్య మగుప్రభావ మనునది యొకటి కల దనియు, మణి, మన్త్ర, క్రియాయోగ ములవలె నవ్యక్తోదనమున(మంచినికర మగునరిశీలనమున) దానిని దెలిసి కొన వలసిన దనియు శాస్త్రకారులు, భాష్యకారులు నాదేశించిరి.

("చ-సూ-అ-౨౬-సూ-౬౭-నుండి౭౦వఱకు")

సమాన రస,గుణ, వీర్య, విపాకములు గలరెండుద్రవ్యములు నొక ద్రవ్యముకంటె మఱియొక ద్రవ్య మెక్కువగఁ బని చేయఁ గలిగి యున్నచో నాద్రవ్యమందలిశక్తి ప్రభావ మనఁ బడును. ఒకేద్రవ్య మనేకద్రవ్యముల యం దుపయోగింపఁ బడునెడల నదియుఁ బ్రభావ మని చెప్పఁ బడును. అట్లగా నొకగణమందలి కొన్ని వస్తువులలో నొక ద్రవ్య మనేక గణముల యందుఁ బని చేయునదిగఁ గల్పింపఁ బడి యున్నచో నాద్రవ్యమందలియధిక శక్తి ప్రభావ మని నిర్ణయము. అందుకనియే ప్రభావ మచిన్త్య మని చెప్పఁ బడినది.

"చిత్రమూలము,దన్తి" యీరెండును సమాన రస, విపాక, వీర్యములు గలవి. కటురసము, కటువిపాకము, ఉష్ణవీర్యము, వీనియందుఁ గలవు.ఐనను దన్తి విరేచనముఁ జేయును.చిత్రమూలము విరేచనకారి గాదు; దన్తియందలి యీవిరేచనశక్తి ప్రభావ మనఁ బడును.

సమానగుణములు గలరెండు ద్రవ్యములు నొకద్రవ్యమున కొక ద్రవ్యము వ్యతిరేకముగఁ బని చేయునెడల నదియుఁ బ్రభావ మని యనఁ బడును. పాము కఱచినవానికి వత్సనాభ (నాభి-వసనాభి) ముపయో గించినఁ బాముविషము హరించి జీవించును. వత్సనాభము తిన్నవానికిఁ బామువిష (గరళము) ముపయోగించిన వత్సనాభవిషము హరించి

జీవించును. పాము విషము జఙ్గమవిషము, జఙ్గమవిషమునకు 'దంష్ట్రివిష' మనియుఁ బేరు. వత్సనాభవిషము స్థావరవిషము. స్థావరవిషమునకు 'మూలీవిష'మనియుఁ బేరు. ఈ విషములు వేఱు వేఱుగా సమానగుణములు గలవి యైనను నొకదాని కొకటి విఱుగుడు గలవి.

శ్లో॥ "జఙ్గమం స్యాదధోభాగ　మూర్ధ్వభాగం తు మూలజం,
తస్మా ద్దంష్ట్రివిషం మౌలం　హన్తి మౌలం చ దంష్ట్రిజం"
చ-చి-అ-౨౩-౫-౧౮

ఇది యంతయు ద్రవ్యప్రభావనిర్ణయమునకుఁ జెందినపరిశీలనము. ఈ ప్రభావజ్ఞానశక్తిని గోల్పోయిన దాయుర్వేదకళ. ఇది కోల్పోయిన కళాంశము. దీనిని దిరిగి పరిశోధన చేయ వలసి యున్నది. తక్కిన వన్నియు నిట్లే భావింప వలయును.

౬ కేబుకము:- ఇది నలువదియాఱవ సంఖ్య గలది. మూలమున "కేబుక" అని కలదు. సంస్కృతవ్యాఖ్యాత యీపదమునై పేషో లేదు. తెనుఁగువారు "కేబుకము" అని వ్రాసినారు. పణ్యవీథిలో నీపేరున నిది చిక్కదు. వృద్ధవైద్యులకు వాడుకలో లేదు. ద్రవ్యము క్రిమిఘ్నగణములోనిది. (చ-సూ-అ-౪-సూ-౩౮). ఇది యలబ్ధాంశము. పరిశోధనావశ్యకత గలది. ఇట్లే తక్కినవియుఁ దెలియ నగును.

ఇంతవఱకు నిత్యాభ్యాసములలోఁ గలప్రసిద్ధ మగుద్రవ్యవిషయమైనపరిశోధనావశ్యకతను జర్చించుచుఁ దెలియఁ జేయ నైనది. బ్రహ్మసువర్చలాద్యష్టాదశసహస్రజీవితాధానము లగురసాయనద్రవ్యము లలభ్యములు. కరక, ఉసిరిక, నేలగుమ్మడి, భల్లాతక, శంఖపుష్ప ద్రవ్యములు రసా

యనభాగములుగ విస్మృతములు. వందలకొలఁదిసంవత్సరము లారోగ్య జీవితభాగ్యము నొసంగఁ గలవి యివి.

వివిధరసాయనాఽఽత్మకము లగు "ఖడ్గలోహ, సువర్ణశిలాజిత్తు" ప్రభృతిద్రవ్యములయోగకల్పనము ప్రయోగకుశలత నామమాత్ర మైనది. వృషరసముల ప్రయోగము లభ్యాసమునఁ గోల్పోయినవి. "కంపిల్ల, కామ్లవేత (పుల్లప్రబ్బలి) పాఽదు" లవ్యక్తములు. "ఉత్కటగడ్డి, కల్లి చెట్టు, చేఁదుకంద" మొద లగునవి యనభిజ్ఞములు.ఇటువంటి వెన్నియో కలవు.

ఇవి యన్నియు సక్రమముగఁ బరిశోధించి సేకరించుకొన వలసి యున్నది. ఇవి గాక "జీవక, ఋషభ కాఽది" అష్టవర్గము మనయొద్దఁ గనుపడుట లేదు. పుష్కరమూల మవ్యక్తముగ వాడుకలో నున్నది. దశ మూలములలో దుందిల మనిర్ణయము. బలాచతుష్టయమున భేదములు గల వు. నిర్దుష్ట మగునిర్ణయము లేదు. పార్థివము లగుమణిశిలాఽదులలో నన భిజ్ఞద్రవ్యములు గలవు. యోగప్రయోగములలో ననభిజ్ఞత యెక్కువ గలదు. ఇవి యన్నియు సప్రమాణముగ సంపాదించుట, పరిశీలనమునఁ బరి శోధించుట చాలా యవసరము.

ఇట్లొకదానివెంబడి యొకటి నిర్దిష్టగుణప్రమాణములుగఁ దిరిగి ద్రవ్యముల నన్నింటి నున్న వున్నట్లు చక్క దిద్దుకొని యనుభవమున నిర్దు ష్టముగఁ జేసికొన వలసి యున్నది.ఇది మిక్కిలి లాభదాయకము.

ఇఁక ద్రవ్యయోగము లనేకములు.ననేకద్రవ్యసంయోగములు నగు యోగముల నాలోకించినచో వానిని జాలినంత యుపయోగమునకుఁ దెచ్చు కొనుటయే లేదు.ఏదియో దొఱకినదానిచేఁ బని నడుపుటయు విక్రయమునకు

ద్ధ మొనర్చుకొనుటయుఁ గేవలవృత్తివిద్యగ నుదరపోషణమువ కను వగు
గానిని సేకరించుకొనుటయుఁ బరిపాటిగ నలవాటునఁ బడిపోయినది. లోక
మన నీ యోగములప్రయోగములు చికిత్సకులదృక్పథమును దాఁటి
పోయిన వని చెప్ప వచ్చును. రసాయనకరములు, వాజీకరములు, మేధాకర
ములు, నిత్యసన్నిహితములు, సర్వదా లభ్యములు నగునేకద్రవ్యములు
వ్యష్టిగను, సమష్టిగను ననుభవమున వాడుక లేకయే మఱుగుపడి యున్నవి.
దేశభాగ్యము దేశీయసత్త్వము నగునాయుర్వేదమునం దింత గొప్పసంపద
గలిగియు దేశీయులయారోగ్య మీ యనుభోగమునకు దూరముగ నున్నది.

దేశభాషలయందుఁ బాండిత్యము, దేశకళలయం దభిరుచి, దేశ
గౌరవమునందు లక్ష్యము లేనియజ్ఞు లన్యవైద్యభాగములకుఁ బరుగు లిడి,
పరకుక్షింభరణమునకుఁ బాటుపడు చున్నారు. పరనిర్మాల్యము నలంకరిం
చుకొను చున్నారు. అది మహానందముగ భావించి పరదేశములను భాగ్య
వంతములుగఁ జేయు చున్నారు. జాతీయవిజ్ఞానరహితు లగువీరిబుద్ధిజాడ్య
మును వీరి ననుగమించుసోదరులబుద్ధిజాడ్యమును భగవంతుఁ డతిత్వరితకాల
మునఁ జక్క దిద్దుఁ గాత.

ఈ యోగములు నిత్యాభ్యాసమునఁ బరీక్షింప వలసి యున్నది.

౧ కేవలామలక రసాయనము:- చ-చి-అ-౧-పా-౩-౧౨ నుండి
౧౭. ఇది ప్రత్యేక మొకయుసిరికకాయలను మాత్రమే యుపయోగించు
విధానము గలరసాయనయోగము. దీనిసేవనమువలన వెయ్యిసంవత్సరము
లు నిరామయముగ యౌవనపటుత్వమున జీవించ నగును.

౨ చ్యవనప్రాశ రసాయనము:- చ-చి-అ-౧-పా-౧-౬౨-నుండి
౭౨. ఇది భవ్యప్రసిద్ధముగఁ బహుమార్గమున సులభవ్యయమున దొఱకు.

చున్నయామలకకల్పిత (ఉసిరికకాయలతోఁ జేయఁబడిన) యోగము. దీని గుణములు చికిత్సకులచే సరిగఁ బరీక్షింపఁబడుట లేదు. ఏల నన యోగమునందుఁ జెప్పఁబడినఫలశ్రుతి కనుగుణముగ నీయోగ మెక్కువ గుణకారిగా లేదు. కారణ మిందుఁ జేర్చఁబడు "జీవంతి, ఋద్ధి, జీవకము, ఋషభకము, మేద, కాకోళి, పుష్కరమూలము" లనువస్తువులు సవ్య మైనవి గావు. దశమూలములలోఁ "పాటలి (కలిగొట్టు), బలా" ద్రవ్యములు నిర్దుష్టములు గావు. స్వేచ్ఛాధీనము పాకము. పాకమ్మునుబట్టి రుచి. సేవించువిధము ప్రమాణరహితముగ నున్నది. చికిత్సకు లొకదృష్టితో సిద్ధము చేయుచున్నారు. ప్రాచీనగౌరవమున లోకము వాడు చున్నది. ఇందలిద్రవ్యముల నన్నిటిని బరిశోధించి సంగ్రహించుకొనిన శాస్త్రమర్యాదయు జాతీయ గౌరవమున్ను గాపాడుకొనిన ట్లగును.

3 భల్లాతక రసాయనము:- చ-చి-అ-౧-పా-౨-౧౩ నుండి-౧౬ ఇది జీడిగింజల యోగము. దీనిచేతఁ బ్రత్యేకముగఁ బదివిధములప్రయోగ విశేషములు చెప్పఁబడినవి. నూఱుసంవత్సరములు చలనము లేనియారోగ్యజీవితము యౌవనపటిమయు జరానిబర్హణముఁ గలుగును. దీనిసేవనమున సంకరముగఁ గల్పింపఁబడినభల్లాతకరసాయనము మాత్రము పణ్యమునఁ గలదు.

౪ నాగబలా రసాయనము:- చ-చి-అ-౧-పా-౨-౧౧ నూఱుసంవత్సరములగట్టివయస్సు.

౫ అభయామలకి రసాయనము:-చ-చి-అ-౧-పా-౨౨-నూఱు వత్సరములు.

౬ విడఙ్గరసాయనము:- చ-చి-అ-౧-పా-౨౯-శతసంవత్సరముల దీర్ఘాయువు.

౮ పిప్పలీ రసాయనము:- చ-చి-అ-౧-పా-3- 3౫నుండి౪3 క్షయ హారము, ఆయుర్బలము.

౯ శిలాజతు రసాయనము:- చ-చి-అ-౧-పా-3-౫౧ నుండి ౬౯ జరావ్యాధిప్రశమనము. మేధాస్మృతికరము.

౯ మణ్డూకపర్ణీ రసాయనము:- సరస్వతియాకు

౧౦ యష్టిమధుక రసాయనము:- అతిమధురము.

౧౧ గుడూచీ రసాయనము:- తిప్పతీగె

౧౨ శఙ్ఖపుష్పీ రసాయనము:- దింటెన-(గంటెన-చప్పిడి) తెల్లది.

(మేధ్యరసాయన చతుష్టయము.)

ఈ నాలుగును నాయుఃప్రదములు. వ్యాధిహరములు. బలము అగ్నిదీప్తి స్వరగంభీరత లను వృద్ధి చేయును. మేధాశక్తి నెక్కువ వృద్ధి చేయును. ఈ నాలుగింటిలోను శంఖపుష్పి యెక్కువ మేధాసంపన్నతను వృద్ధి చేయును.

శ్లో॥ "మణ్డూకపర్ణ్యాః సరసప్రయోజ్యః,
క్షీరేణ యష్టీమధుకస్య చూర్ణం
రసో గుడూచ్యాస్తు సమూలపుష్ప్యాః,
కల్కః ప్రయోజ్యః ఖలు శఙ్ఖపుష్ప్యాః చ-చి-అ-౧-3-33

ఆయుఃప్రదా న్యామయనాశనాని,
బ, లాగ్ని, వర్ణ, స్వర, వర్ధనాని,
మేధ్యాని చైతాని రసాయనాని,
మేధ్యా విశేషేణ చ శఙ్ఖపుష్ప్యాః" చ-చి-౧-3-3౮

వీని నన్నింటిని విమర్శించ వలసి యున్నది. ఇట్టి వెన్ని ద్రవ్యములు గల వనునది పరిశీలించ వలసి యున్నది. ఈ ద్రవ్యముల నెట్లు ప్రయోగోపభోగములుగ నాచరణయందుఁ దేవలయు ననుపరిశోధనలు చేయ వలసి యున్నది. ఇది యంతయు నాయుర్వేదవిద్వచ్చికిత్సకులయందును గశాఽభిమానము, దేశగౌరవము, జాతీయసంపదాశయముఁ గలవిద్వత్ప్రభువులయందును గలభారము.

వ్రాయఁ బూనిన నిట్లనేకములు గలవు. నిత్యవ్యవహారములయందుఁ గలయనేకద్రవ్యములు, విషయములు పరిశోధించ వలసియున్నది. మిగిలిన వింకను మిగిలినట్లే యున్నవి. సోమలతాపానము, బ్రహ్మసువర్చలా, ఆదిత్యపర్ణీ, మొదలగుదివ్యరసాయనములభాగము లెంతేనిఁ బరిశోధనాఽవశ్యకత గలవి.

ఇంతవఱకీ రెమునర్చఁ బడినచర్చ యంతయు భారతీయాఽరోగ్యకల్పక మగు 'చరక' మనునగ్నివేశసంహిత ప్రమాణముగఁ జేయఁ బడినది. ఆయుర్వేదశాస్త్రిభాగమునందును, జకిత్సాప్రపంచమునందును, ద్రవ్యములను సిద్ధాన్తములను, బ్రకృతిపరిశీలనముతో సమగ్రముగఁ జర్చింపఁ బడిన యాదిమగ్రంథ మిది స్వతంత్రము. సుశ్రుతసంహితయు దీనియంతస్వతంత్రగ్రంథమే యైనను, సిద్ధాన్తములును, ద్రవ్యసజ్గ్రహాఽదిపరికరములును హెచ్చుతగ్గులు లేక సమము లగుటచేతను నొకే యర్థమునకు నేకసిద్ధాన్తప్రతిపాదితము లగు రెండుగ్రంథములునుండియుఁ బ్రమాణముల నొసంగుట గ్రంథవిస్తరమగుటను విట్లు చేయఁ బడినది. ఈ రెండుగ్రంథములును గ్రంథపరిశోధనలయందు సమగ్రముగఁ జర్చింపఁ బడును.

ద్రవ్యపరిశోధనల గుఱించి యింకొకటిరెండువిషయములు తెలిసికొన వలసినవి గలవు. త్రికాలజ్ఞానసంపన్న మగు ప్రజ్ఞాబలవిశేష

మునఁ బ్రాచీన భారతవిమర్శకాగ్రణులు ప్రయోజనముల నుద్దేశించి ప్రయోగోపసంవిధానములుగఁ బరిశీలించి యా యా ద్రవ్యగుణములనుఁ బ్రభావములను ననేక శాఖలయందు వెదఁ జల్లినారు. వారిభావిసంతతిసౌభాగ్యమునకు యోగశాస్త్రము, మంత్రశాస్త్రము. శైవసంప్రదాయప్రబోధితతంత్రములు, దేవీతంత్రములు, దేవశాబర, శల్యశాబరతంత్రములు నీవిషయమున గొప్పపరిశ్రమ లొనర్చినట్లు కనుపడు చున్నది. విమర్శకులు పర్యాలోకింపఁ గలరు. నిరాహారౌషధులు, శీఘ్రయానాఽకాశయానాదృశ్యయానాఽద్యధికప్రభావము లగునోషధులు, బహువిధముల దృశ్యప్రమాణములుగ విమర్శింపఁ బడి వర్ణింపఁ బడినవి గలవు. రాజ్యతంత్రధురంధరు లగురాజులు, మంత్రులు సైతమీయోషధులప్రభావములను గమనించి యుపయోగించినట్లు విశద మగు చున్నది.

భోజుని “సమరసారమునుండి” యీద్రవ్యములు ప్రభావములు గమనార్హములు.

భక్షణ - ధారణాఽదినా జయసాధనాన్యోషధాన్యాహ:—

శ్లో॥ “ఆస్యే తాలజటాఽథ కేతకిదలం శీర్షే చ ఖార్జూరకే,
మూలేఽంకస్థ ఇషు ర్లగే న్నసఘృతై ర్భక్తై రజీర్ణై శ్చ తైః,
కంసారుర్యస్త్ర మూలికాని రశనైః పుష్యార్కే ఆత్తా ధృతా
జగ్ధా వా సహ తండులాంబుభి రథో పాతా జటాఽపీదృశీ.

భోజునిసమరసారము ౫౧ పేజీ-శ్లో-౫౧

వ్యాఖ్యా—ఆస్యే తాలజటా-తాలస్య వృక్షమూలం స్థాప్య, కేతకీదలం-కేతకీపత్రం, శీర్షే- మస్తకే, ధార్యం ఖార్జూరకే మూలే- ఖార్జూరస్య వృక్షస్య మూలే, అంకస్థే సతి, ఇషుః-బాణః,న లగేత్, అథ

వా-సఘృతాని- ఇమాని- తాలమూలం, కేతకీపత్రం, ఖార్జూరస్య మూలం ఇమాని భుక్తాని యావత్ ఉదరే జీర్ణాని న భవన్తి, తావత్ న చ బాణో నలగేత్ కంసారీ-సింహేతి ప్రసిద్ధా లతా, తస్యా ఉత్తరస్థామూలికా మూలం నిరశనైః-శనౌ పుష్యే పుష్యార్కే-యోగే-ఆత్తా గృహీతా-ధృతా శరీరే సహ తండులాంబుభిర్జగ్ధా ఖాదితా వా. శరీరే శరీరవారణాయ స్యాత్ అథ-పాతాలతాఽపి-పాతా ప్రసిద్ధా తన్మూలమపీదృక్ శనివారే నిరశనైః పురుషేణ పుష్యార్కే గ్రాహ్యం-సఘృతతండులజలేన వా సహ భుక్తం శ్చేత్తదాఽపి బాణో నలగేత్

"అంకోలాలక్ష్మణా పుంఖా సర్పాక్షీ శిఖిచూలికా
విష్ణుక్రాన్తా కాకజంఘా నీలీ దేవీ చ పాటలా భో-స-౫౨

భుజాఽస్యమూర్ధగా భుక్తా తజ్జటైకాఽపి వారయేత్
రణే దారుణశస్త్రౌఘం యావజ్జీర్యతి నోదరే భో-స-౫౩

వ్యాఖ్యా- అంకోలః- ప్రసిద్ధః, లక్ష్మణా-పురుషాఽఽకారమూలా నధివిశేషః, పుంఖా -శరపుంఖా, సర్పాక్షీ – సర్పనేత్రాఽకృతిపుష్పా, శిఖిచూలికా-మయూరశిఖా, విష్ణుక్రాన్తా నీలపుష్పా ప్రసిద్ధా, కాకజంఘా తదాకారా, నీలీ-ప్రసిద్ధా దేవీ-సహదేవీ, పాటలా-ప్రసిద్ధైవ తజ్జటా-ఏతాసామోషధీనాం మూలాని తన్మధ్యే ఏకాఽపి జటా, భుజే- బాహౌ ధృతా, ఆస్యే-ముఖే వా ధృతా, శిరసిస్థితా వా, ఖాదితా వా, రణే సంగ్రామే, దారుణశస్త్రౌఘం తీక్ష్ణశస్త్రసమూహం వారయేత్. కియత్కాలమిత్యపేక్షితే-యావదితి-యావత్పర్యన్తముదరే న జీర్యతి భుక్తపక్షే చైతత్. ధారణపక్షే తు యావద్ధారణం తావచ్ఛస్త్రవారణం.

I తాటివేర్లు నోటఁ బుక్కిట నుంచుకొనినను, మొగలి ఱేకులు తలయందు ధరించినను, ఖర్జూరపువేళ్లు గోడిలోఁ గట్టుకొనినను, యుద్ధమునందు బాణములు తగులవు. ఈ వస్తువులను నేతితో లోపలికి భుజించినపక్షమున నెంతవఱకీయోషధులు జీర్ణముగాకుండునో యంతవఱకును బాణములు తాకు ననుభయ ముండదు. అడ్డసరపువేర్లు, చిఱుబొద్దివేర్లు, శనివారము పవేసించి పుష్యమీనక్షత్రయుక్తాదివారమున నుదయమీమూలికల వేర్లు గ్రహించి నేతితోఁ గాని బియ్యపుకడుగుతోఁ గాని భుజించిన జీర్ణముగాకుండువఱకును బాణములు తగులవు. బాణములు తగుల వనుటలో నేవిధమైనదెబ్బలును నితనికి బాధ కలుగునట్లు తగుల వని యభిప్రాయము.

II ౧"ఊటుగవేర్లు" ౨-లక్ష్మణ. ౩-తెల్లవెంపలి ౪-సర్పాక్షి ౫-మయూరశిఖ ౬-విష్ణుక్రాన్త ౭-వెలమసంధి ౮-నీలి ౯-సహదేవి ౧౦-కల్లి గొట్టు వీనిలో నేయోషధియొక్క వేరైనను భుజములకుఁ గట్టుకొనినను నోటఁ బుక్కిటఁ బెట్టుకొనను దలకుఁ గట్టుకొనినను నిది ధరియించి యున్నంతవఱకు యుద్ధమునందు బాణములు తగులవు. వీనియం దేయొకదాని నైనను పైవిధముగ నెయ్యిబియ్యపుకడుగులతో భుజించిన జీర్ణమగువఱకును బాణభయ ముండదు.

కౌటిల్యునియర్థశాస్త్రమునుండి యీయోషధులును వానిప్రభావములును చూడఁ దగినవి.

—ప్రిలమ్భనే అద్భుతోత్పాదనం—

౧ శిరీ, షోదుమ్బర, శమీ, చూర్ణం సర్పిషా సంహృత్యార్ధమాసికః క్షుద్యోగః.

౨ కశేరు, కోత్పలక, న్దేక్షుమూల, బిస, దూర్వా, క్షీరఘృత మణ్డసిద్ధో మాసికః.

౩ మాష, యవ, కుళుత్థ,దర్భమూల,చూర్ణం వా క్షీరఘృతాభ్యాం వల్లీక్షీరఘృతం వా సమసిద్ధం.

౪ సాలి, పృశ్నిపర్ణీ, మూలకల్కం. పయసా పీత్వా పయో వా తత్సిద్ధం మధుఘృతాభ్యా మశిత్వా మాస ముపవసతి.

కా-౭-అధికరణం-౧౪అధ్యాయం-౨

అన్వయము

౧ ౧దిరిసెనము
౨మేడి
౩జమ్మి
} వీనిచెక్కలను జూర్ణించి నెయ్యితోఁ దినినఁబది యేను దినములవఱకు నాఁకలి కాదు.

౨ ౧ నమ్మ దుంపలు
౨ కలువ గడ్డలు
౩ చెఱుకు వేర్లు
౪ తామర తూండ్లు
౫ గరక వేర్లు
} వీనిని బాలు, నేతిమీఁదఁ బేరుకొనుతఱగ యుఁ గలిపి భుజించినచో నెలదినములవఱకును నాఁకలి కాదు.

౩ ౧ మినుములు
౨ యవలు
౩ ఉలువలు
౪ దర్భవేర్లు
} వీనిచూర్ణమును నెయ్యి పాలు కలిపి కాని, వీని తీఁగెలను బాలలోఁ గాఁచి యాపాలనునేతితోఁ గాని సేవించిన నెలదినములనఱకు నిరాహారముగ నుండ వచ్చును.

౪ ౧వేపె
౨కోలపొన్న
} వీనిచూర్ణమును బాలతోఁ దాగినను దేన నెయ్యి కలిపి భుజించినను నెలదినములు నిరాహారముగ నుపవసింప వచ్చును.

ఇవి గాక నల్లనివెంట్రుకలను దెలుపు చేయుట, తెల్లనైనవెం(
కలను నలు పొనర్చుట,సుందర మగుతనుచ్ఛాయను వికృతముగాఁ జేయు
వికృతి నొందిన శరీరమును సుందరముగ దిద్దుట,పువ్వులపైఁ దిరిగినట్లు నిప్పు
లోఁ దిరుగుట, యొకవందనుండి మైదువందలయామడ ల(శాస్త్రముగ నడి
వెళ్లుట, యినుప గొలుసులు తెగి పోవుట, తాళము లూడి పోవుట మొ
లగు ననేకవిషయము లీ ప్రకరణమునఁ గలవు. విమర్శకు లీ యధ్యాయః
నంతయుఁ జూడ నగును.

ఆరోగ్యకరములు, వాదాఽవహ జయాఽవహములు, వశంక
ములు నగుననేకసిద్ధౌషధులు సిద్ధ(గ్రంథము)లందుఁ గలవు. అవి యన్నిం
నాయుర్వేదమునం దవసర మగుపరిశోధనార్హములు. ఆ యా (గ్రంథము
(గ్రంథపరిశోధనలయం దుదహరింపఁ బడును. (ద్రవ్యప్రభావ మచిన్త్య మ
పూర్వము చెప్పఁ బడినట్లే సాధారణవిజ్ఞానమున కగమ్యముగఁ గూడఁ గ
ట్టును. ఇందు సంశయించువారికి నావిమర్శనలయం దున్నంతవఱకుఁ (ప్రత
క్షదర్శనముగ నిరూపింపఁ గల నని యాయుర్వేదవిజ్ఞానసహాయమునఁ (ప్ర
జ్ఞాపూర్వకముగ సవినయముగ మనవిఁ జేయు చున్నాను.

శ్లో॥ "పాకో నాస్తి వినా వీర్యా ద్వీర్యం నాస్తి వినా రసాత్"
రసో నాస్తి వినా ద్రవ్యా ద్ద్రవ్యం శ్రేష్ఠతమం స్మృతం.

సు-సూ-౪౦-౧

ఓషధ్యో ఽమృతకల్పా స్తు శస్త్రాశనివిషోపమాః,
భవ న్త్యజ్ఞై రుపన్యాతా స్తస్మా దేతా న్వివర్జయేత్"

సు-సూ-3-౫

శ్రుతి॥ "యాః ఫలినీ ర్యా అఫలా అపుష్పా యా శ్చ పుష్పిణీః
బృహస్పతిప్రసూతా స్తా నోముంచ త్వంహసః"

ఋ-అ-౮-అ-౫-౧౦

వివిధములు.

గ్రంథ పరిశోధన

"దేశాటనం పణ్డితమిత్రతా చ,
వారాఙ్గనా రాజసభా ప్రవేశః,
అనేకశాస్త్రార్థవిలోకనం చ,
చాతుర్యమూలాని భవన్తి పఞ్చ."

జ్ఞానవిజ్ఞానసహిత మగుచతురిమ గలుగ వలయు నన్న ననేక శాస్త్రములను సమన్వయముగఁ దెలిసికొన వలసి యుండును. ఇది సర్వ సాధారణ మగుహితోపదేశము. ప్రాణాచార్యపదమున రాజార్హ మగు చికిత్సానిపుణత కలిగి విద్వచ్చికిత్సకుఁడు కా వలయు నన్న నాయుర్వేద శాస్త్రాధికృతునకు స్వతంత్రశాస్త్రపరిశీలనము పరతంత్రశాస్త్రపరిశోధనము నెంత యావశ్యకత కలదియో వేఱుగఁ జెప్ప వలసినయవసర ముండదు. శాస్త్రవివేచనమందు స్వతంత్రములయం దనేకమతములును స్వతంత్రమును గూర్చినవిమర్శనలు, పొగడ్తలు, పరతంత్రములయం దనేకములును, దెలియును. స్వతంత్రము సాంగోపాంగముగఁ దెలియుటయుఁ బరతంత్రజ్ఞానము నం దవసరసంగ్రహణమును గలుగును. విదగ్ధవైద్యమునకు స్వతంత్రక్షాళనము, పరతంత్రపర్యాలోడనము ముఖ్యలక్షణములు.

ఆయుర్వేదశాస్త్రప్రసక్తియుఁ బ్రసిద్ధియు ననేకశాస్త్రములు ప్రసంగవశమునఁ బ్రకటించినవి. ఆయుర్వేదము సర్వశాస్త్రములకును నభిమానశాస్త్రము. మానవునిమహోత్కృష్టతను స్థాపించుటయుఁ బా[illegible]

ఆయుర్వేద పరిశోధనలు.

ంకతత్త్వపరిశీలనమున జీవుఁడు దేవుఁడు నని సప్రమాణముగ నిరూపించు
ఘ నిందుకుఁ గారణము.

జ్యోతిషము, గ్రహవైకృతులలో నీవ్యాధులు కలుగు ననియుఁ
స్సకు నీ యోషధు లుపయోగింప వలయు ననియు నీనక్షత్రములయం
ాషధుల నుద్ధరించ వలయు ననియు నరిష్టనివారణము లగునోషధీస్నా
లు ధాన్యదానములు నారోగ్యమునకు సంబంధించిన శాంతులుఁ జెప్పి
. 'దైవజ్ఞవిలాసము' నాలుగ్గై దుల్లాసములును, బృహత్సంహిత-౫౦
౫-౮౦ వ ప్రకరణములుఁ జూడ నగును.

మంత్రశాస్త్రము, కాలకర్మసంయోగములవలన సంభవించు
్ధులు తచ్ఛాంతికి మంత్ర, యంత్ర, జప, హోమ, క్రియాసాధనములు
షధులప్రయోగధారణములు నాయుర్వర్ధకము లగు మంత్రపూతసిద్ధమూ
ు నారోగ్యవర్ధనము లగుపుష్పాఽనప, ఫలాఽనవపానీయములుఁ జెప్పి
మానవాఽరోగ్య మైశ్వర్యవంతముగ నుంచుకొనుటను బోధించినది.
పురాసిద్ధాన్తశేఖరము' ౫-౬-౨-౯- ప్రకరణములును, 'మేరుతంత్రమున
ాకల్పాదులును జూడ నగును. (సరస్వతీపుస్తకభాండాగారము, తంజా
రు.)

యోగశాస్త్రము, యోగసాధనమునకు శరీరము మూలము
' మనారోగ్యమునకు గుఱి కాఁగూడదు. ఇందుకుఁ గావలసినసాధనములు
త్సశాస్త్ర ప్రేరణములు. ఈ ప్రమాణమును బతంజలియోగసూత్రములఁ
క నగును.

దత్తాత్రేయాఽదిసిద్ధతంత్రములు, స్థలయాన, జలయాన, ఆకాశ
నముల నోషధులప్రభావాభివర్ణనముగఁ జెప్పు చున్నవి. ఇట్లే వాల్మీక

ు, దుశ్చికిత్సితము లగువ్యాధులను నిర్దేశించెను. పురాణములు, వ్యాధు
ికిత్సలను నౌషధులప్రయోగములను జెప్పెను. శైవవైష్ణవాద్యాగ
లు, సంస్కృతాంధ్రకావ్యములు, ఓషధులను నౌషధయోగము
వ్యాధులచికిత్సలను బ్రస్తుతించెను. వాత్స్యాయనాది "మీనకేతనని
తంత్రములు" తార్తీయపురుషార్థప్రతిపాదనమున ననేకౌషధీప్రయోగ
, నౌషధయోగములు చెప్పినవి. "వాత్స్యాయనకామసూత్రములు"
నగును. అవకాశమును బట్టి వాని వాని ప్రమాణములు నాతివిస్త
ఁ బ్రసంగింపఁ బడును.

"ఏకం శాస్త్ర మధీయానో న విద్యా చ్ఛాస్త్రనిర్ణయం,
తస్మా ద్బహుశ్రుత శ్శాస్త్రం విజానీయా చ్చికిత్సకః॥సు-సూ-౪-౭

స్వతన్త్రకుశలో ఽన్యేషు శాస్త్రార్థే ష్వబహిష్కృతః,
భిష గ్ద్విజ ఇవాభాతి నృపాణాం స్వైష్వ పూజితః" సు-సూ-౩౪-౧౭

ఆయుర్వేదమహాశాస్త్రీయ మిది. ఈ శాస్త్రమునకు సం
బంధించిన ముఖ్యగ్రంథములు 'చరక' మన నగ్నివేశసంహిత, ధన్వంతరితంత్ర
సుశ్రుతసంహిత. ఇవి రెండును బ్రాహ్మచికిత్సాసంప్రదాయమునకుఁ
తంత్రములే. సిద్ధాంతములు మూలసూత్రములు దోషనిర్ణయము ద్రవ్య
గుణము వ్యాధినిదానము చికిత్సావిధానము రెంటియందును సమాన
. సౌమ్యకర్మాధికృతము చరకము-ఆసురకర్మాధికృతము సుశ్రుతము.
కర్తృత్వము కేవలబ్రహ్మర్షికులమునకుఁ జెందినది సుశ్రుతకర్తృత్వము
రాజర్షికులమునకుఁ జెందినది.

చరకము.

'అగ్నివేశసంహిత' అగ్నివేశకృత మగు నీతంత్రమును బలంజలి యగుచరకుఁడు సంస్కరించెను. అందు కని దీనికి 'చరకము' అని ప్రసిద్ధి యేర్పడెను.

"విస్తారయతి లేశోక్తం సంక్షిప త్యతివిస్తరం,
సంస్కర్తా కురుతే తన్త్రం పురాణం చ పునర్నవం,
తత స్తన్త్రోత్తమ మిదం చరకే ణాతిబుద్ధినా,
సంస్కృతం తత్త్వసంపూర్ణం త్రిభాగే నోపలక్ష్యతే"
చ-సి-౧౨-౬౩-౬౪

సుశ్రుతము—ధన్వంతరి తంత్రము.

'దివోదాసు' అను పేరుతో ధన్వంతరి యవతార మని ప్రసిద్ధి కలిగినకాశీరాజర్షిచే బోధింపఁబడిన దగుట దీనికి 'ధన్వంతరి తంత్ర' మని వాడుక యేర్పడెను. గురువగు కాశీరాజర్షియే యిట్లు చెప్పుకొనెను.

"అహం హి ధన్వంతరి రాదిదేవో,
జరా,రుజా,మృత్యుహరోఽ మరాణాం
శల్యాఙ్గ మఙ్గై రపరై రుపేతం,
ప్రాప్తో ఽస్మి గాం భూయ ఇ హోపదేష్టుం" సు-సూ-౧-౨౧

సుశ్రుతాదిసహాధ్యాయు లేడుగురు. వీ రందఱుఁ దమతమ పేర్లతోఁ దంత్రములు రచించిరి గాని యవి యన్నియు నేఁ డగోచరములు. సుశ్రుతము మాత్ర మాకోటియందు లభ్య మైనది.

అగ్నివేశాదిసతీర్థ్యు లార్గురు. వీరందఱుఁ దమతమ పేర్లతోఁ దంత్రములు రచించిరి. అందు 'భేలసంహిత' ఖిలశేష మచ్చైనది. 'జతూకసంహిత' అచ్చటచ్చటఁ బ్రమాణ మగుపడును గాని గ్రంథము లేదు. తక్కినవి యంతర్ధానములు. ఈ శ్రేణికిఁ జెందిన, హారీతుని పేర నొకగ్రంథము విపణియందు దొఱకు చున్నది. ఆర్షముగ లే దందలిధోరణి.

ఆయుర్వేదసంప్రదాయప్రతిపాదకము లగునిన్ని ప్రాచీనగ్రంథములలో నేఁడు ప్రసిద్ధములుగఁ గనుపడు చున్నమూలాధారములు చరకసుశ్రుతములు, ఖిలశేష భేలసంహితయు. సుశ్రుతమున శస్త్రచికిత్స విశేషముగఁ బ్రతిపాదింపఁ బడినది. శారీరపరిచయమునఁ జరకమతమునకును దీనికిని గొంచెము వ్యత్యాసము గలదు. చరకశారీరము దివ్యచక్షుర్గోచరము. సుశ్రుతశారీరము మానుషచక్షుర్గోచరము. ఈ తేడాలు సులభముగఁ జర్చింపవీలైనవి గావు. ప్రత్యేకత యవసరము. ద్రవ్యవిషయమున సుశ్రుతమున 'విషముష్టి'వంటికొన్ని స్థావరము లగునోషధులు, 'శ్రీఘృతము'వంటి కొన్ని జఙ్గమద్రవ్యములు వర్ణితములు. చరకమున నీయోషధులు గుణసమూహాగర్భితములు. శ్రీఘృతాదులు మాత్రిక ననుసరించి విభజింపఁ బడ వలసిన గుణకర్మప్రభావము లగుటచే సమస్తద్రవ్యగణమునందు యోజితములు. ఇట్లు సాధారణము లగు హెచ్చుతగ్గులు సరిపోఁగ రెండుగ్రంథములును సరిసమాన మగుతూకము గలవి. స్వతంత్రరచన గలవి. ఒకే శాఖకు సంబంధించిన రెండుకళాశాలలలో నుత్తీర్ణు లగుగట్టివిద్యాధికులచే రచింపఁ బడిన వీగ్రంథములు.

కాశీరాజకుటుంబము పరంపరాగత మగువైద్యపరిచయము గలది. కాశీరాజులు రాజర్షులు. మహర్షులసమావేశములయందు వీరికిఁ బ్రత్యేకత గలదు. చరక వాదోపవాదములలో "నిమిశ్చ రాజా వైదేహం

(చ-సూ-౨౬-౫)" కాశ్యధిపతి 'నిమి' యనురాజర్షి పాల్గొనినట్లు. ప్రమాణము గలదు. రాజర్షి కళాశాలయందు శస్త్రచికిత్స ప్రత్యేకకళ. బ్రిహ్మ చికిత్సాశాలయందు రసాయన చికిత్స ప్రత్యేకకళ, పరిశోధకు లీవిషయ్ములను గమినించిన, వాస్తవ మవగత మగును. ఇవి యతిప్రాచీనతంత్రము వ్యవహారము.

మిగితగ్రంథసంచయము నాతిప్రాచీనము. బ్రాహ్మసంప్రదాయమున "అష్టాఙ్గసఙ్గ్రహము, వృద్ధజీవక తంత్రము, సిద్ధజీవనతంత్రము (అచ్చకా లేదు మదరాసు ప్రాచ్యలిఖితగ్రంథభాండాగారము), నావనీతకము ఓపకల్పలతా, ద్రవ్యగుణకల్పవల్లి, (యీ రెంటును మద్రాసు), వీరసింహావలోకము" మొద లగునవియు, నర్వాచీనముగ "శార్ఙ్గధర సంహిత, యోగరత్నాకరము, పూజ్యపాదీయము, భావప్రకాశము, చింతామణి, బసవరాజీయము, కల్యాణకారకము, యోగితరంగిణి" మున్నగునవియుఁ బ్రసిద్ధముల చికిత్సాసంకలితములు కలవు. ఇవి గాక రాజులు వ్రాసినకొన్ని విమర్శ గ్రంథములు గలవు. భోజుని "చారుచర్య" సోమదేవనృపతి "అభిలషితార్థ చింతామణి" "లోలంబరాజీయము" మున్నగునవి. మఱికొన్ని గ్రంథవిలలబ్ధములు, నామమాత్రావశిష్టములు. "లక్ష్మీవిలాసము, ఆంధ్రవాగ్భటము "విద్యారణ్యమాధవాచార్యకృత" "చికిత్సాశాస్త్రము" మొదలగునవి నక్కలపాటి (ఎలకూచి) బాలసరస్వతీకృత. "ఆంధ్రవాగ్భటము" ఖిలశేషమ (తిరుపతి హస్తలిఖితగ్రంథభాండాగారమునఁ గలదు). లెక్కకు మిక్కిలి నిందలిపద్యము లచ్చటచ్చట వినఁబడు చుండును.

శైవసంప్రదాయమున "రసహృదయతంత్రము, రసేశ్వరదర్శనము రసార్ణవము, ఆనన్దకన్దము" మున్నగునవి ప్రాచీనములు. అతిప్రాచీనములుగ

జెవికిఁ దాడిత మగు "రససంహిత, ఈశ్వరసంహిత, నాగానందము, మదానకారికావలి" అనునవి యదృశ్యములు. దృష్టాంతములు సైతము కనుపడుట లేదు. మొత్తముమీఁద రసశాస్త్రమునఁ బ్రాచీనము లనఁదగినవి పైవి తప్పఁ దక్కిన వన్నియు నర్వాచీనములే. ఈ గ్రంథము లన్నియు నాయుర్వేదసంప్రదాయకునకుఁ బఠనార్హములు, పరిశీలనార్హములు, క్రమక్రమముగఁ బరిశోధనార్హములును.

పరిశోధనలకుఁ బూర్వ మీగ్రంథముల నిట్లు విడఁదీసికొనవలయును.

౧ ప్రవచనగ్రంథములు సంహితలు కేవలశ్లోకబద్ధములు కావు. సూత్రవాక్య నిచితములు. యథాఽవసర మగు ప్రశ్నోత్తరరూపములు. సముచితబోధనాఽవసథములు సర్వశాస్త్రనిష్ణాతు లగుమహామహుల చర్చాఽభిష్టూయితములు. అసందిగ్ధసిద్ధాన్తసమగ్రములు బహువిధార్థసమాకులములు. బహుశ్రుతసంపన్నములు. వీనియందు నీ విషయ మైనపిమ్మట నీవిషయ మనునియమ ముండదు. ప్రశ్నానుసరణముగ గ్రంథ ముండును. ఋగాదివేదములు, ఆరణ్యకములు నిటువంటివి. ఆయుర్వేదమునఁ జరకసుశ్రుతము లీ శాఖలోనివి.

౨ నిబన్ధనగ్రంథములు ఛందోబద్ధములు.సంహితలయందలివిషయముల ననేకముఖముగఁ గూర్చి యా యా భాగములయందు దీనివెంబడి యీవిషయ మని యొకనిబన్ధనముగ నడిపింపఁ బడినగ్రంథములు. ధర్మశాస్త్రములు, పురాణములు, కావ్యములు నిటువంటివి. ఆయుర్వేదాష్టాఙ్గసఙ్గ్రహఽదు లీ శాఖలోనివి.

ఈ గమనిక ననుసరించి గ్రంథములను జూడ వలసి యున్నది. గ్రంథపరిశోధన మన నీగ్రంథముల నేమి పరిశోధించ వలయును. పరిశోధించి కదా ముద్రణ మైనది యని ప్రశ్నింప వచ్చును. అందుకుఁ గా దీ విమర్శన ము ప్రారంభ మైనది. చరకమువంటి గ్రంథమునందుఁ బలుచోట్లఁ బాఠములు వ్యత్యస్తముగ నున్నవి. సుశ్రుత మట్లే. తక్కినయర్వాచీనసంకలితములయందు మూలములలో ననువాదములలో భాషాలోపము, అర్థలోపము చాలా గలదు. బహులేఖకహస్తనైపుణియు ఖిలపూరణమున మహామహులబుద్ధి వైభవమున్ను గొంతకొంత దీనికిఁ గారణము. మచ్చున కొకటిరెం డిచట నుదాహృతములు.

"క్షీరాత్సహచరాద్భృంగరజస స్స్వరసా ద్రసాత్,
పరిస్థ ప్త కుడవ సైలా ద్యష్టాఽహ్వాపలకల్కితః.

చ-చి-౧౬-౧౬౮౫

సిద్ధ శ్శిలాసమే భాండే మేష శ్శృంగ్యాదిషు స్థితః,
నస్యం స్యా ద్భిషజా సమ్య గ్యోజితం పలితాపహం"

చ-చి-౧౬-౧౬౭౫

దీనికిఁ జక్రపాణిదత్తునియాయుర్వేదదీపికాఽఖ్యవ్యాఖ్య-"శిలాసమే భాండే ఇతి అశ్మమయే పాత్రే వా మేషశృంగే సంస్థితః" అని కలదు.

ఇదియే యోగ మున్న దున్నట్లుగ నష్టాఙ్గహృదయోత్తరతంత్ర మునందు శిరోరోగప్రతిషేధాధ్యాయమునందుఁ గలదు.

"క్షీరాత్సహచరాద్భృంగ రజస స్స్వరసా ద్రసాత్,
పరిస్థైస్తైలస్య కుడవః సిద్ధో యష్టీ పలాన్వితః"॥

అ-హృ-ఉ-అ-౧౮-౩౭

నస్యం శైలాసనే భాండే శృఙ్గే మేషస్య వా స్థితః" 324

దీనికి అరుణదత్తుని యాయుర్వేదరసాయనాఽఖ్య వ్యాఖ్య-"శైలే భాండే బీజసారస్య వా భాండే మేషశృంగే వా స్థితో నస్యం (బీజసారము వేగిస చేవ). చరకపాఠముకన్న వాగ్భటపాఠము ప్రశస్తము. సంస్కరింపఁబడిన బహుప్రశస్తముగ మహర్షులచేఁ గీర్తింపఁ బడిన చరకమందలి యింత వక్రముగ 'శిలాసమే భాండే' అని మూలమునందు రాదు. ఇంకొక విశేషము "శైలాసనే భాండే" అనుటలో (శైల అసనభాండము) అనుట ప్రశస్తము. అసన మన వేగిస. దీనిచేవ నల్లఁగా నుండుటయు మంచిరంగు నిచ్చుటయు స్వభావముగాఁ గలది. సమశీతోష్ణముగ రసాయనముగఁ బని చేయునదియు నై యున్నది. ఇది యనుభవమునకును శాస్త్రమునకును సరిపోవు చున్నది. చక్రపాణిదత్త వ్యాఖ్యానము నాఁటికే యీలేఖకప్రమాదము సంభవించినది. అతఁ డంత గమనించ లేదు. అష్టాఙ్గహృదయకర్త అష్టాఙ్గసఙ్గ్రహమునుండి దీనిని సంగ్రహించుటచే మూలము శుద్ధముగ దొరికినది. వ్యాఖ్యాత కూడా విద్వచ్చికిత్సకుఁడు కావటముచేత వన్నె వచ్చినది.

వ్యాఖ్యాతలకాలనిర్ణయము, సఙ్గ్రహ హృదయకర్తలకాలనిర్ణయము సులువుగాఁ దేలునది గాదు. ఇంకను గాలావసరము గలదు. చరకకుష్ఠ ప్రకరణమున నిట్లే వ్యాఖ్యాత విడిచినభాగము నష్టాఙ్గహృదయవ్యాఖ్యాత స్పష్టపఱచెను. యోగము రెంటియందును నొకటియే (చ-చి-అ-౭-౧౨౦ ౧౨౧-అ-హృ-చి-అ-౧౯-౭౭)"కంపిల్లకం పయ స్తూష్ణం" ఈ వాక్యమున కర్థము వ్యాఖ్యలో నెత్త లేదు చక్రపాణి. అరుణదత్తుఁడు (క్షీరం అత్ర అర్కం గ్రాహ్యం,యౌగికత్వా ద్వ్యాధ్యవైద్యవ్యవహారా చ్చ)అని వ్రాసెను. వ్యాఖ్యాతలయొక్క సామర్థ్యములును న్యూనత్యములే కాని వేఱుగాఁ జర్చింపుట యవసరము. ఇది మచ్చునకుఁ జూపఁ బడినది. ఇట్లే మఱికొన్ని గలవు.

సుశ్రుతమున నుత్తరతంత్రమున నిట్లున్నది. సంస్కరణభాగములు చికిత్సా గ్రంథములలో యోగములు పొరపాట్లున్నది.ఏదేని నొక యోగము మూలగ్రంథమునుండి మఱికొన్ని గ్రంథములలో నా యా ప్రకరణములయందుల్లేఖింపఁ బడి యున్న యెడల నా యోగములయొక్క యుపయోగము బహుముఖములఁ బ్రసిద్ధమై వ్యాపింపఁ బడి యున్నట్లు గ్రహింప వలయును. చంద్రప్రభావటి "అనేకగ్రంథములయందుఁ గలదు. ప్రమేహప్రకరణమున నిది ప్రసిద్ధము. రసయోగసాగరము, యోగరత్నాకరము, శార్ఙ్గధరాదులు తీసికొన్నచో "చంద్రప్రభా" అంటె 'కచూరాలు' అని తాత్పర్యము. ఇది సమంజసము గాదు. 'చంద్రప్రభా' అంటే బావంచాలు. 'సోమరాజీ'అని సంస్కృతమున వీని వ్యవహారము. మఱికొన్ని స్థలములయందు "సోమప్రభా,చంద్రప్రభా" ఇత్యాదిగా దీనిని వాడినారు.ఇట్లా ముద్రితగ్రంథములను శోధించుకొన వలసి యున్నది. అముద్రితగ్రంథములు చాలా గలవు. వానిని సంస్కరించుకొని ముద్రించుకొనుటయుఁ దెనుఁగున ననువాదము కాని గ్రంథముల ననువదించుకొనుటయు నవసరము.

ఇతరగ్రంథములలో ననేకము లాయుర్వేదవిషయములు గలవు. వాని నన్నిటి నొకచోఁ జేర్చుకొనుట యవసరము. అగ్నిపురాణమున నిరువదిమూడధ్యాయము లాయుర్వేదమును జర్చించినవిగలవు. వివిధవిషయగర్భితము లీయధ్యాయములు. గజగవాశ్వమానవశారీర చికిత్సాదికము లీ యధ్యాయములు. అగ్నిపురాణమునుండి నలువదియవయధ్యాయము,వశ్యాకృతియోగాధ్యాయము చూచిన,సంశయము దీఱును.గరుడపురాణమున నూటదెబ్బదితొమ్మిదినుండి పదియే నధ్యాయములు చికిత్సాప్రబోధితములు. ప్రమాణమునకు నీ యోగములు చూడవచ్చును.

"సప్తరాత్రాత్ ప్రజాయన్తే ఖల్వాటస్య కచా శ్శుభాః,
దగ్ధహస్తిదన్తలేపా త్సాజాక్షీరరసాఞ్జనాత్. పు-౧౫౦-౧౮
భృఙ్గరాజరసే నైవ చతుర్భాగేణ సాధితం,
కేశవృద్ధికరం తైలం గుంజాచూర్ణాన్వితేన చ. ౧౬
ఆమ్రాస్థిచూర్ణలేపా ద్ధి కేశా స్స్యుస్తూర్ణ భవన్తి వై,
బద్ధమూలా ఘనా దీర్ఘాః స్నిగ్ధా స్సుస్య రోహన్త్యపి చ" ౧౯

ఇట్లే స్కాందమున శ్రీశైలఖండము లిఙ్గపురాణమున తొమ్మిది నుండి పదియాఱవ యధ్యాయము వఱకుఁ గల్పచికిత్సలు వివిధచికిత్సలుఁ గలవు.

"సైంధవం చ మహాదేవ! పారావత మలా మధు,
ఏభి ర్లిప్తంతు వై లిఙ్గం కామసీవశకృ ద్భవేత్. స్కాం-శ్రీ-౬౧౯
కరవీరజటాలేపో యః కరోతి నరో మణౌ,
వీర్యస్తంభం స లభతే నార్యాటీసురతే ష్వపి" ౬-౧౦

ఇట్లనేకములు పరిశోధకుల నెదురుచూచు చున్నవి. నాగార్జునాదితంత్రములు ప్రకటింపఁబడిన, నలుగురికిఁ దెలియఁబడ వలయునని భాండాగారాంతఃపురములలోనే కాలము గడుపుచున్నవి. విద్వత్ప్రభువులు, విజ్ఞానశీలురు, నీసంస్కరణములకుఁ బరిశోధనములకుఁ బూనుకొందు రనియు నీయుద్యమ ముభయార్థసాధనముగ దేశదేహభాగ్యముల కుపయోగించు ననియు నా యాశయము.

రోగ పరిశోధన

"రోగ మాదౌ పరీక్షేత తతో ఒనన్తర మౌషధం,
తతః కర్మ భిష క్పశ్చాత్ జ్ఞానపూర్వం సమాచరేత్,
చ-సూ-౨౦-౨౬

యస్తు రోగ మవిజ్ఞాయ కర్మ ణ్యారభతే భిషక్,
అ ప్యౌషధ విధానజ్ఞ స్తస్య సిద్ధి ర్యదృచ్ఛయా. ౧౭

య స్తు రోగవిశేషజ్ఞ స్సర్వభైషజ్యకోవిదః,
దేశకాలప్రమాణజ్ఞ స్తస్య సిద్ధి రసంశయః."

ఇది చికిత్సకునకుఁ జేసినహితోపదేశము. మొదలు రోగ మేమి యో, కారణ మేమియో సరిగా గ్రహించి చికిత్స చేయవలయును. ఆయుర్వేదమునం దీ రోగము లేదు, ఆ రోగము కాన రాదు, దీనికిఁ జికిత్స దొరకును, దానికిఁ జికిత్స కాన రాదు అని సాధారణవైద్యులలోను నజ్ఞులగు నాయుర్వేదవైద్యుల మనుకొనువారిలోను నొకభావము కుదురుకొనినది.

రోగములు గలుగుటకుఁ గారణములు రోగములసంఖ్య సంగ్రహాబద్ధములు గాని రోగములను గుర్తించి చికిత్సించుటకు నుపాయము చెప్పఁబడి యున్నది. శాస్త్రమునందు సమగ్రముగ నీవిషయమును బరిశీలించి యిది లేదది లేదన్నచోఁ దృప్తిగా నుండును గాని లేనిచో నింటిలో నున్న పదార్థమును వెతుకుకొనలేక పొరుగింటికి బదులుకు బయలుదేరుసంసారి వలె నవహాస్యభాజన మగును.

నామనిర్దేశములతోఁ జెప్పఁబడిన జ్వరకుష్ఠప్రమేహాదివ్యాధులు గాక కేవలవాతపిత్తకఫముల యెగుడుదిగుడులవలనఁ గలుగువ్యాధులు నూటనలువది యని చరకుఁడు చెప్పెను "(చ-సూ-౨౦-వ అధ్యాయము) దీనియందుఁ బదియేనవయధ్యాయమునుండి యిరువదిరెండవయధ్యాయము వఱకుఁ జూచిన సంశయము తీఱును. సుశ్రుతుఁడు దోషములతోఁ గూడఁ గలుపుకొని,

"రోగాణాం తు సహస్రం య చ్ఛతం వింశతి రేవ చ"

రోగము లన్నియుఁ బదకొండువందల యిరువది గల వని లెక్క తెచ్చెను. (సు-ఉ-అ-3౯). సంగ్రహనిబంధనములు గాని వ్యాధులను దోష భేదముల గుర్తించ వలయు నని యుభయులు చెప్పిరి.

"వికారనామా కుశలో న జిహ్రీయా త్కదాచన,
న హి సర్వవికారాణాం నామతో ఽస్తి ధ్రువా స్థితిః"
చ-సూ-౧౮-౪౧

స ఏవ కుపితో దోషః సముత్థానవిశేషతః,
స్థానాన్తరగత శ్చైవ జనయ త్యామయాన్ బహూన్, ౪౨
తస్మా ద్వికారప్రకృతీ రధిష్ఠానాన్తరాణిచ,
సముత్థానవిశేషాంశ్చ బుద్ధ్వా కర్మ సమాచరేత్. ౪౩
యో హ్యేత త్త్రివిధం జ్ఞాత్వా కర్మా ణ్యారభ తే భిషక్,
జ్ఞానపూర్వం యథాన్యాయం స కర్మసు న ముహ్యతి" ౪౪
"దోషాఽదీనా మసమతా మనుమానేన లక్షయేత్,
అప్రసన్నేన్ద్రియం వీక్ష్య పురుషం కుశలో భిషక్"
సు-సూ-౧౫-౪౨

నేర్పరి యగుచికిత్సకుఁ డనుక్తవ్యాధివివరణయం దెట్లు వ్యవహ రించ వలయునో యిట్లు నిర్దేశింపఁ బడినది. దోషములను, గుణముల ననుస రించి తెలిసికొని చికిత్సింప వలయు నని భావము. ఇది చికిత్సకుని స్వతంత్రు నిలునిగాఁ జేయునుపదేశము, ఆదేశము గూడ నై యున్నది. ఈ భాగము న్నియు విద్వచ్చికిత్సకులు జాగ్రత్తగఁ బరిశోధించి చూడ వలసి యున్నది.

యోగ పరిశోధన

గ్రంథపరిశోధనలయందు యోగముల యవకతవకలు దిగ్దర్శనముగఁ జూపింపఁబడెను. యోగములను రెండువిధములఁ బరిశోధన చేసికొనవలసి యున్నది. ఒకే యోగము, కొన్నిగ్రంథములలో నా యా ప్రకరణములందుఁ జెప్పఁబడియున్నది. వానినన్నిటిని బరిశీలించి పాఠాంతరములను సమన్వయముగ దిద్దుకొనుట యొకటి. ఆంధ్రానువాదము లగుకొన్ని గ్రంథములలో మూలమునకును, వ్యాఖ్యానమునకును, వ్యత్యాసము కలదు. ద్రవ్యనిర్ణయము సరిగ లేదు. వీనిని సముచితముగ దిద్దుఁబాటు చేసికొనుట రెండవది. చంద్రప్రభావటి, యోగమునందుఁ జంద్రప్రభ యనఁగ చూరము లనియుఁ బచ్చకర్పూర మనియుఁ గొన్నింట శార్ఙ్గధరాదిగ్రంథముల యందు నర్థము కలదు. ఈ యోగమునందు "చంద్రప్రభ" యన "బావంచి గింజలు" వాడ వలయును. ఇట్లే తదితరముల నెఱుంగ వలయును.

నిర్దేశింపఁ బడినయోగద్రవ్యము లెచట దొరకునదియు నాకృతులతో సంపాదించి యోగనాథకులకుఁ (చికిత్సకులకుఁ) గంధాగారముల (ఫార్మశీలకు) నందించుట మఱియొకటి చేయ వలసినపని. పాటల"కలిగొట్టు ఇది మనయడవులలో లే దని దశమూలము లన్నియు దేశాంతరములనుండి తెప్పించు చున్నారు. ఈకలిగొట్టుతోఁ గూడినదశమూలము లన్నియు మన శ్రీశైలప్రాంతారణ్యములయందున్నవి. కలిగొట్టు కర్నూలుమండలారణ్యములయందును, మైసూరురాష్ట్రమునఁ బ్రితియింటిపెఱటియందును విరివిగాఁ గలదు. "నాగకర్ణి" ఇది "హస్తికర్ణి పసుగుకంద" యని శ్రీశైలాటవులయందుఁ జెంచులు వాడు చున్నారు. వాజీకరము లగునోషధులలో నిది చాలా ముఖ్యమైనది. చెంచు లిందుకైయే దీని నుపయోగించుచున్నారు

ఇటువంటిప్రత్యేకత గలయోగములను గుణతః పరిశీలించి స్వస్వరూపముల తో లోకమునకుఁ దెలియఁ జేయ వలసియున్నది. ఈ యోషధి శ్రీశైల మున దొఱకు నని గ్రంథస్థము చేయఁ బడి యున్నది.

"నాగవల్లీదలాకారపత్రయుక్తా ఉల్వకందినీ,
శ్రీశైలోత్థా చ వజ్రఘ్నీ నాగక ర్ణీతి సా స్మృతా"
రసేన్ద్రచూడామణి. అ-౮-౨౨

శ్రీశైలారణ్యమున నోషధు లనేకములు ప్రతిభా వంతములు ప్రభావ వంతములుఁ గలవు. "వారాహీకన్ద,లతాబిల్వము, శునక శాల్మలీ" మొదలైనయేకైకరసాయనోపయోగము లగుమూలికలున్నవి. ఇంకను "మహానంది, అహోబలారణ్యములు, తిరుపతి, ఉదయగిరి, రాయలసీమలోని యితరారణ్యములు, హంపీ విజయనగరప్రాంతారణ్యములు" రసాయనార్హము లగునోషధులకుఁ బరిశోధనార్హప్రదేశములు.

సంకలిత యోగములు

"పక్వౌషధములు, అపక్వౌషధము"లని రెండుభేదములు గలవు. పక్వౌషధములకు 'వంటౌషధము' లనియు, నపక్వౌషధములకుఁ 'గజ్జలీ యోగము'లనియు వాడుక. పూర్ణచంద్రోదయాదులు వంటౌషధములు. వసంతకుసుమాకరాదులు కజ్జలీయోగములు. ఈ యోగములందు, నేక యోగములు, సర్వయోగములు నని మఱియొక విభజనము గలదు. "వాత విధ్వంసి, కఫాంతకము, కాసచంద్రిక, శ్వాసకుఠారము, కామిలాంతము" అనునవి యేకయోగము లని వ్యవహారము. ఇవి యొక వ్యాధియందే పని చేయు శక్తి గలవి. "వసంతకుసుమాకరము,పూర్ణచంద్రోదయము, మహాలక్ష్మీవిలాసరసము, మహామృత్యుంజయరసము" అనునవి సర్వయోగ ములు. ఇవి యనేకవ్యాధులయందుఁ బని చేయుశక్తి గలవి.

యోగము లన్నియు శుద్ధము లగుద్రవ్యములచే సిద్ధము చేయఁ బడ వలయును. అట్లైనఁ గాని యివి పలుకరించవు. రస, రత్న, ధాతు, మిశ్రితము లగుయోగములలో రసములు సరి యగుసంస్కారముల నందక యివ్వవలసినంత గుణము నిచ్చుట లేదు. సగానికి సగముగను నాలుగవ భాగముగను ఫల మిచ్చుచున్నవి. రత్నములును ధాతువులును యథార్థా ములుగ నుపయోగింపఁ బడుట లేదు. అపక్వయోగములం దీ రత్నాదిధాతువు లపుటితములుగానే యుపయోగించ వలయును. పక్వౌషధముల యందు రత్నాదిధాతువులు రసమిశ్రితముగఁ బక్వము లగుటచే గుణవత్తరములుగ నుండును. కేవలభస్మములుగనే వీనిని వాడ వలసి వచ్చిన పుడును, ఒల్యములుగ నుపయోగింపఁ బడ వలసి వచ్చినపుడును, నపుటితములుగనే యుపయోగించుట శ్రేష్ఠము. కఫవాతానుగతవ్యాధులయందుఁ ("శ్వాస, కాస, క్షయాదులయందు) బ్రత్యేకముగ నుపయోగింప వలసి వచ్చినపుడు పుటితభస్మములను వాడుట హితము.

ఉదాహరణము:— ముత్యములు, పగడములు, వైక్రాన్తత పుష్యరాగాదులు వాని వానికి నియోగింపఁ బడినశుద్ధిద్రవ్యరసములచేఁ గాని, పుల్లదానిమ్మరసమునఁ గాని బాగుగ నూరి, పిమ్మట పన్నీరుచేఁ గులాబి అర్కముచే) సువాసన నిలుచునంతవఱకు మర్దించి జాగ్రత్త చేయ వలయును. అట్టి సుచూర్ణితములనే సంకలితయోగములందును, ప్రత్యేకములుగను వాడుకొన వలయును. వీనిని దేనె, నెయ్యి, వెన్న, మీఁగడ, (పాలు, పెరుగు మీఁదడ) మొద లగుననుపానములతో యథేచ్ఛగా వాడ వచ్చును.

ఈ ద్రవ్యములనే కేవలకఫాధిక్యమునందుఁ గాని, కఫానుసరణమునందుఁ గాని వాడ వలసి వచ్చునపుడు, పుటితములుగా వాడుట

మంచిది. పుటపక్వమున రత్నాదులు సున్నము లగును. పుటితభస్మములకుఁ దేని యనుపానముగ వాడ రాదు. తేనె యుపయోగించ వలయు ననవసరము తోఁచునెడలఁ గొద్దిపాటి నేతిని గూడఁ జేర్చి యుపయోగించ వలయును. అపుటితభస్మములు దోషసమత్వమున నెముకలను బలపఱచుటకును, బుటితభస్మములు దోషనిర్హరణమున ధాతువులకుఁ దేలికఁదన మిచ్చుటకును నుపయోగించును. ధాతువులును నిర్గుణ మిచ్చును సువర్ణాదులు వానివానిశుద్ధిద్రవ్యరసములయందుఁ గాల్చి చల్లార్చిన బెళుసు తేలును. వీనిని నున్న నికల్వములయందుఁ నూరించి తియ్యదానిమ్మ రసమునను, బన్నీటను, దరళత (సుసూక్ష్మతో) వచ్చువఱకును నూరి యుపయోగించుట శ్రేష్ఠము. కఫప్రధానానుసరణములయందుఁ బుటితములు వాడ వలయును. అభ్రకతాళకాదిమహారసోపరసములు లోపలికొసంగునపుడు గాని యోగములయం దుపయోగించునపుడు గాని, శుద్ధములుగను, సమ్యక్పుటసిద్ధములుగను వాడ వలయును. పాషాణము లిం దంతర్లీనములు. వీనికి వ్రణానులేపనములయం దీ నియమ మక్కఱలేదు.

యోగములయందు నిర్ణయింపఁబడిన భాగముల ప్రకారము సుచూర్ణితము లగు ద్రవ్యములను మాత్రమే యుపయోగింప వలయును. ఈ యోగములయందు ముడిద్రవ్యము లట్లే పడ వేయ రాదు. సంకలిత యోగములు సరిగఁ బని చేయుటయుఁ జేయక పోవుటయు ననునది యీ యంశముపైననే మిక్కిలి యాధారపడి యుండును. యోగములను భావన చేయుటయం దా యా రసముల నొకే పర్యాయము నింపి విడువరాదు. సపంకిలముగ (బురద బురదగా) నుండ వలయును. స్థావరవిషము లౌషధములయం దుపయోగించునపుడు శుద్ధములుగాఁ జేసి వాడ వలయును. ఇవి యన్నియు నేఁడు ముఖ్యముగఁ బరిశోధనాంశములే. లేహ్యముల పాకభేద

ములు, ఆసవారిష్టపానకపరికల్పనములును, వ్యాపారలాభములకై కొంత కృత్రిమములుగనే సిద్ధము చేయఁబడు చున్నవి. అట్లు చేయుటచే వీని యందు గుణ మల్ప మగుటయు, సేవించువారికి దురభ్యాసములుగఁ బట్టు బడుటయు జరుగు చున్నది. ఇట్టిరహస్యములు కొన్ని దాచుటకును, బయ ల్పుచ్చుటకును వీలుగాన ట్లున్నవి. ఒకే యోగ మొక రొనర్చినది గుణాధిక్యము గలదిగను, మఱియొకరు చేసినది గుణహీనముగను గను పడు చున్నది. ఇందుకుఁ బై యంశము లన్నియుఁ గారణములే.

ఈ గోడంతయు లేకుండునట్లు వాడుకయం దున్న యోగముల నొకేరీతి నందఱు చేయునట్లు, సరి దిద్దుకొనుటయును, వాడుటకు యోగ్య మగు నితరఘనయోగములను బొరపాటు లేకుండునట్లు పరిశోధించి యాచరణయందుఁ దెచ్చుటయు నవసరముగఁ జేయ వలసినపని. ఇదియంతయు యోగములను గుణవత్తరములుగఁ జేయుసంస్కరణవిశేషపరిశోధన.

యోగములను గుణతః పరిశోధన చేసి లోకమున, సత్యము నకు సత్యప్రదర్శన చేయ వలసి యున్నది. తేలుపోటుకుఁ బాముకాటుకుఁ గలనిర్దుష్టఫలప్రదయోగములు పైకి రా లేదు. గుణతః యోగ్యములైన యీ యోగములను సర్వసామాన్యముగ నందుబాటులోని కివ్వఁవలయును. వాజీకరణ, రసాయనచికిత్సాయోగము లాశ్రమపద్ధతులలో జనసామాన్యమున కనుభవముగఁ దే వలయును. భల్లాతకాద్యాది రసాయనప్రయోగము లాశ్రమపద్ధతులపై నాహారవిహారనియమములతో సేవింపఁ జేసినయెడల మంచివిలువ గలఫలము నిచ్చునవిగా నున్నవి. వాజీకరము లగునోషధుల నావులకు మేపి ("చ-చి-అ-౨-పా-౩" మాషపర్ణభృతీయము) ఆ పాలచే వాజీకరార్థులను జికిత్సించిన నెక్కువప్రయోజనము గలుగునట్లు ప్రమాణము అనుభవమున్ను గనుపడు చున్నది. సామాన్య రసాయన

యోగములు సైత మాశ్రమపద్ధతులతోఁ జికిత్సాసంప్రదాయమున నడిపినఁ గాని లోకమునకు విలువ తెలియం జాలదు. ఇవి యన్నియు నత్వరతః పరిశోధన చేయ వలసి యున్నది.

శారీరక పరిశోధన

శరీరమునందుఁ గలమర్మాస్థిసంధులు, సిరా స్నాయు కండరములు, పేశ్యాశయములు, మలధాతుపరిణతులు సరిగాఁ దెలిసిననాఁడు శాఖాగత, కోష్ఠగత, మర్మాఽశ్రిత, దోషములను జాగ్రత్తగ గ్రహించి శీఘ్రముగ ఫలించునట్లు చికిత్స చేయుట కను వగును. ఇందుకుఁ జరక సుశ్రుత, శారీరభాగములను సమన్వయముగఁ బరిశోధించి యొకే రూపమునఁ బ్రబోధమునకుఁ దే వలసి యున్నది. శాస్త్రపరిశోధనయం దిది యొక ప్రధానత గలది.

చికిత్సక పరిశోధన

గంభీరవిషయగుంభిత మగునీవిశిష్టభావార్థపరిశీలనకు సరి యగు విద్వచ్చికిత్సకులను సిద్ధము చేసికొన వలసిన బాధ్యత కూడ నీపరిశోధనల యం దిమిడి యున్నది. విద్వచ్చికిత్సకులు సన్నగిలిన కారణముననే భారత స్వత్వ మగునీయారోగ్యకళకుఁ గృశత్వ మేర్పడినది. గురుకులార్హ మగు విద్యాశిక్షణమునఁ దీఁగి యీవిద్వచ్చికిత్సకులను బోఁత పోసికొన వలసి యున్నది. గహనాతిగహనము, నిగూఢసర్వశాస్త్రసమాకలనము నగునా యుర్వేదశాస్త్రగౌరవము కాపాడుకొనుటకును, దేశగౌరవము పునఃప్రతిష్ఠించుకొనుటకును నాత్మగౌరవనిష్పన్న మగువిద్వచ్చికిత్సకకోటి యిట్లు సముద్భవము కా వలసి యున్నది.

ఇప్పటికిఁ గాలము, గ్రంథము నధిక మైనది. పరిశోధనార్హము లగు ననేకవిషయము లింకను జర్చించి తెలియఁ జేయ వలసినవి గలవు. ఇంతవఱకు జరిగినచర్యాంశముల ఫలితాంశమును సమీక్షించిన నీసమగ్ర విషయచర్యాఫలసాధనమునకుఁ గొన్ని యుపకరణములు కా వలయును.

దేశసంపదకు మనుష్యసంపదను జోడించ వలయును. మానవ జీవితము స్థిరముగఁ గాపాడఁ బడినఁ గాని యీయుభయసంపదలు పరస్పరాభివర్ధకములు గాఁ జాలవు. ఇందు కారోగ్యరక్షణచర్య, ఆయుర్వర్ధక క్రియాకలాపములు నవశ్యంభావనీయములు. ద్రవ్యపరిశోధన మిందుకు సహకారి. ఈనష్టద్రవ్యవిజ్ఞానలబ్ధికి రమారమి పది పదునైదువేలరూపాయీలవ్యయమును, నైదుసంవత్సరములకాలవ్యవధియుఁ బట్టును. దీనికిఁ దోడ్పాటు గ్రంథపరిశోధనము, ప్రభ్రష్టగ్రంథసంచయసమీకరణమునకును, సమీకృతగ్రంథప్రచురణమునకును, గనీస మొక పదివేలరూపాయీల వ్యయము, నాలుగైదుసంవత్సరములకుఁ దక్కువ గానికాలము నవసరము. చికిత్సాగర్భిత మగురోగ, యోగ, శారీరకపరిశోధనలు పరస్పరాధారములు. ఈ యుభయాత్మకములును నన్యోన్యసహకారములుగ నొకదాని కొకటి యాధారాధేయములుగఁ బుష్టి నొందుచు, విశ్వవ్యాప్తముగ సాగి పోవును. అందుకుఁగా నీ చికిత్సాఙ్గ మగుశాఖ సర్వాఙ్గశోభితముగా నుండ వలయును. ఇందుకై తక్కువలోఁ దక్కువ యిరువదియైదు వేలరూపాయీలవ్యయమును, విద్వచ్చికిత్సకులసేకరణమును జేయుట ముఖ్యము. సర్వసమర్థు లగువిద్వచ్చికిత్సకులను సిద్ధము చేయుటకుసైత మొక పదివేల రూపాయీలు కా వలయును. ఐదుసంవత్సరములకుఁ దక్కువ గాని కాలవ్యవధిలో నీ పని చక్కఁ జేయ నగును. ఇట్లఱువది డెబ్బదివేల రూపాయీలపెట్టుబడియు, నైదుసంవత్సరములకాలమును, నుపయోగించిన

యెడల నీశాఖ లన్నియుఁ బరిశోధింపఁ బడి దేశకల్యాణమునకుఁ జలువ పందిళుల నమర్చినట్లగును. సుసజ్జిత మగుమానవారోగ్యభాగ్యపీఠము ననే సముజ్జ్వల మగు దేశకల్యాణ లావణ్య లక్ష్మీప్రతిష్ఠాపనమహోత్సవము చేయఁ బడును. విజ్ఞానఘను లగు విద్వద్రాజన్యు లీ మహోత్సవమున కండదండ లై యిట్లు చేయూఁత నవష్టంభముగ నిలచి స్వతంత్రభారతాభ్యుదయభాగ్యరేఖామయూఖములు, దశదిశ లావహించి ప్రకాశింపఁ జేయుదురు గాత.

"కల్యాణ మస్తు జగతాం సతతం త్రయాణాం,
సంవర్ధితో భవతు వైదిక ఏవ మార్గః.
సారస్వతాని సరసాని కవీశ్వరాణాం,
మాత్సర్యదిగ్ధహృదయా న కలఙ్కయంతు"
"భిషజాం సాధువృత్తానాం భద్ర మాగమశాలినాం,
అభ్యస్తకర్మణాం భద్రం భద్రం భద్రాభిలాషిణాం"
"యే తు శాస్త్రవిదో దక్షా శ్శుచయః కర్మకోవిదాః,
జితహస్తా జితాత్మాన స్తేభ్యో నిత్యం కృతం నమః"

సంపూర్ణము.

ఇంతవఱకు శ్రీరాజనగర సభాకార్యక్రమము, పండితులవ్యాస రాజములున్న శాస్త్రవిజ్ఞాన జిజ్ఞాసువుల యుపయోగార్థమై ప్రకటింపఁ బడినవి.

ఇఁకపైన శ్రీరంగపురమున శ్రీరంగనాయకస్వామి యుత్సవ సందర్భమున జరిగిన కవి గాయక సభాకార్యక్రమములు ప్రకటింపఁ బడును.

సంపాదకుఁడు.

ఓం

శ్రీరంగాపుర సభాకార్యక్రమము.

శ్రీ వనపర్తి సంస్థానప్రభువులలో మేటియుఁ బండితకవీంద్రుఁడు నైన శ్రీ అష్టభాషా బహిరీ గోపాలరాయ రాజేంద్రుఁడు తనకు నప్పటికి రాజధాని యైన సూగూరు పట్టణమునకు సమీపమున నొక చిన్న పర్వతముపై శ్రీ రంగనాయకస్వామినిఁ బ్రతిష్ఠించి చక్కని కోవెలఁ గట్టించి స్వామికి నిత్యపూజానైవేద్యాదికైంకర్యములను సలుపుచుఁ దనయిలువేల్పుఁగఁ గొలుచుచు నుండెను. ఈ రాజేంద్రుఁడు క్రీ॥ శ॥ ౧౬౮౫ నుండి ౧౭౦౦ సంవత్సరములలోపున సూగూరు (వనపర్తి) రాజ్య మేలెను. ఆ దేవాలయసమీపముననే యొక బ్రాహ్మణాగ్రహారము నెలకొల్పి యందువిప్రకుటుంబములకు శాశ్వతజీవనాధారములఁ గల్పించెను. స్వామికి దక్షిణ దేశపద్ధతి ననుసరించి వారిచే పూజాదులును జరిపించుచు వచ్చెను. ఆ గ్రామమునకు శ్రీ రంగపుర మని పేరిడెను.

ఏఁటేఁట ఫాల్గునపూర్ణిమకు శ్రీవారికి బ్రహ్మోత్సవము జరుపుచుఁ దదంగముగఁ గవి గాయక సభలు నేఁటివఱకును నిరంతరాయముగ జరుపుట యీ సంస్థానప్రభువుల కళాపోషకత్వమును వెల్లడించు చున్నది. మహాకవులనుగాయకులను సక్రమపద్ధతిలో సత్కరించుచు శ్రీవారి యుత్సవము దీనితోమిగుల వైభవోపేతముగఁ జేయుచుండిరి. కొన్ని కారణాంతరములచే నిటీవలఁ గ్రమపద్ధతికిఁ గొంత భంగ మేర్పడెను. విద్యావంతుఁడును ప్రాచ్యకళాపోషణమునందు శ్రద్ధ గలవాఁడు నైన శ్రీ రామేశ్వర రాజేంద్రుఁడు క్రమమునుండి తొలఁగుచున్న సభలను గమనించి తిరిగి సక్రమపద్ధతికిఁ దేఁ

దలఁచి యీ యేఁడు పండితకవీంద్రులచేఁ గవులను జక్కఁగఁ బరీక్షింపఁ జేసి యుత్తీర్ణులైన కవులను మూఁడు తరగతులలో సత్కరించెను.

పూర్వమువలెనే యీ యేఁడుగూడఁ గవిగాయకసభలు మూఁడు దినములు జరిగెను. ప్రభువుల యాధ్వర్యమునందు 7-3-1947 తేదీనాఁడు మధ్యాహ్నము నాల్గుగంటలకుఁ గవిసమ్మేళనము జరిగెను. కవులు నుద్యోగులు మున్నగు ప్రముఖులు రాజసభ నలంకరించి యుండిరి. ఆస్థానకవి యైన కప్పగంతుల లక్ష్మణశాస్త్రి యీ దిగువపద్యములతో శ్రీ రాజావారి నాశీర్వదించి సభాప్రారంభముఁ గావించెను.

ఓం

శా॥ శ్రీరామాహృదయాబ్జభాస్కరుఁడు రాశీభూతలావణ్యసం
భారుం డాశ్రితవత్సలుండు గరుడత్క్ష్మాభృన్నికేతుండు వి
శ్వారాధ్యుండు జనంపలీకులగురుం డోరంగధాముం డిలన్
మారామేశ్వరరాజు విశ్వనుతసన్మానంబులన్ బ్రోచుతన్. 1

సీ॥ నీ కీర్తివల్లరి నెగడుత సుకవిసం
స్తుతివాహినుల విశ్వతోముఖముగ;
నీ వంశవల్లరి నెగడుత సత్పుత్ర
సంతానకముల సశ్రాంతముగను;
నీ కళావల్లరి నెగడుత శారదా
నుపమాగమమున వినూత్నముగను;
నీ కృపావల్లరి నెగడుత దీనాభి
నందనాంజలుల నమందముగను;

తే॥గీ॥ జనుపలీవంశదుగ్ధాబ్ధిసాంద్రచంద్ర!
సుకవిజనతోష!సంతతసుజనపోష!
న్రమసరళాంబికాంబకానందకంద!
రాజ! పెరుఘాలగోత్రవిభ్రాజదోజ! 2

చ॥ వినుతభవద్గుణౌఘములు విశ్రుతి కెక్కె స్వతంత్రభారతా
వని;నృపశేఖరా!సకలపార్థివచంద్రులలోన మేటివై
జనగణదాస్యశృంఖలలు సత్వరవృత్తిని ద్రెంపఁ.జూచు నీ
ఘనయశ మెల్లకాలము వికాసిలుఁ గాక స్వతంత్రధారుణిన్. 3

ఉ॥ నీకు శరీర మాప్రజ ననిందితవృత్తిని నేలుచున్,ప్రజా
నీకమునంతరాత్మ యగునీకుఁ బ్రశాంతినిఁ గూర్పశక్తులన్
బ్రాకటరీతి నిచ్చి,జనరంజకుఁ డన్న యశంబు నిచ్చి ని
న్నేకలుషంబు లేక జగదీశ్వరుఁ డేలుత రాజచంద్రమా! 4

క॥ ఇల జనుపలి వంశము ని
స్తులవైభవ వృద్ధిచేతఁ దులఁదూగుత రా
ట్తిలక!భవత్కీర్తి విరా
జిలుఁ గాత యఖండదేశసీమల నెల్లన్ 5

పిదపఁ బరీక్షకులుగ నాహ్వానింపఁ బడిన శ్రీ శిరోమణి చలమచర్ల రంగాచార్యులుగారు ఆశీర్వాదపద్యములు చదివి శ్రీవారికి సమర్పించి పరీక్షా నియమాఽవళి చదివిరి. తర్వాత కప్పగంతుల లక్ష్మణశాస్త్రి పరీక్షకాధ్యక్షులుగ నాహూతులై విచ్చేసిన బ్రి॥ వే॥ అనుముల వెంకటసుబ్రహ్మణ్య

శాస్త్రిలుగారిని సభకుఁ బరిచయము గావించెను. శ్రీ శాస్త్రిలవారి జన్మస్థానము నెల్లూరుమండలము. వారు రమారమి ముప్పది సంవత్సరములనుండి నిజామాంధ్రమునను కర్నూలుమండలమునను వాసముఁ జేయుచున్నారు. వారు వనపర్తి సంస్థానములోని నాయకునింగారి జాగీరుగ్రామ మగు వేపర్లలో నుపాధ్యాయులుగఁ జాలకాలము పని చేసి యచటఁ జాలమందిని సంస్కృతాంధ్రములలో నిపుణులుగ నొనర్చిరి. అటుపిమ్మట వారు కర్నూలు పురపాలకోన్నతపాఠశాలలో ననేకసంవత్సరములు ప్రధానాంధ్రోపాధ్యాయులుగఁ నుండి యిప్పుడుపకారవేతనముఁ గొని కర్నూలులో స్వగృహముననే శిష్యులకుఁ బాఠము చెప్పుచు నున్నారు. వీ రాంధ్రములోఁ బెక్కుపద్యకావ్యములు గద్యకావ్యములు రచియించినారు. ఇపుడు 'భార్గవచరిత్ర' మనునొక గొప్పనైతిహాసిక కావ్యమును రచియించు చున్నారు. ఆంధ్రదేశములో మిగులఁ బ్రసిద్ధులు. శ్రీ చలమచర్ల రంగాచార్యులుగారు తిరుపతి సంస్కృత కలాశాలలో వ్యాకరణశాస్త్రాధ్యయనముఁ జేసి శిరోమణి పరీక్షయందుత్తీర్ణులై యిపుడు హైదరాబాదలోని రాజకీయనగరకళాశాలలో నాంధ్రాధ్యాపకులుగ నున్నారు. వీరు విద్యానాథునిప్రతాపరుద్రీయమును, ఔచిత్యవిచారచర్చను (క్షేమేంద్రునిది) అలంకారవసంతమును దెనిఁగించిరి. మఱియు నితరస్వతంత్రగ్రంథములను గూడ రచియించినారు. ఇరువురుఁ బండితకవులు.

పిదప శ్రీ వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిలుగా రుపన్యాసముఁ గావించుచు నీ సంవత్సర మిచ్చటఁ బ్రభువులచే జరుపఁబడినమార్పులను బ్రశంసించి యిందులోఁ గవు లందఱుఁ బాల్గొన వలయు ననియు వారు దీనిని విజయవంతముగ నొనర్ప వలయు ననియు నుడివిరి. వీరి యుపన్యాసానంతరము పరీక్ష లారంభ మయ్యెను. పరీక్ష్యులలో నొక రగు శ్రీమాన్ గోపాలపేట

పండిత రామచంద్రాచార్యులుగారు తొలుత శ్రీ రాజాగారిని పద్యములతో నాశీర్వదించిరి. తర్వాత వారు పద్యరూపముగ వ్రాసిన పరీక్ష్యవిషయముల లో నొక కథానికను జదివిరి. దానిపైఁ బరీక్షకులు చర్చ సాగించిరి. వీరు వ్రాసినకథానిక '(శ్రీ) కాకతిగణపతిదేవ' చరితము. పిదప శ్రీమాన్ గోపాలపేట రంగాచార్యులుగారు ఉత్సవవర్ణనమును జదివిరి. శ్రీమాన్ రాజనగరము విక్రాల వెంకటాచార్యులుగారు తాము వ్రాసిన భగవద్గీతాభక్తియోగపద్యములను జదివిరి. వీరు రాట్నముపైఁ గూడఁ బద్యములు చదివిరి. తర్వాత వేపర్ల శ్రీ నందూరి వెంకట శేషశర్మగారు ఉత్సవవర్ణన పద్యములను జదివిరి. గద్వాలాస్థానవిద్వాంసు లగుశతావధాని శ్రీ పోకూరి కాశీపతికవిగారు "రామేశ్వరవిజయము" అనువిషయముపై తాము వ్రాసినపద్యములను జదివిరి. తర్వాత వారు ఆశుకవితతో శ్రీవారిని దీవించిరి. పరీక్ష్యవిషయము లన్నియుఁ దొలుతనే పరీక్షకులు నిర్ణయించి మొదటిదినమునకు మున్నే సభాభవనమునఁ బ్రకటించిరి.

పరీక్షకు విచ్చేసిన యైదుగురు పరీక్షాస్థులపద్యములు సభలో సమగ్రముగా విమర్శింపఁ బడెను. తర్వాత వికటకవిరత్న సుబ్బయ్యగారి వినోదము కొంత జరిగెను. ఆపిదప పర్లాకిమిడి సంస్థానములో గాయకవిద్వాంసు లగు శ్రీ రామశర్మగారు తమ వీణానాదముతో సభ్యుల నలరించిరి. వారివీణకచ్చేరి దాదాపు ౨ గంటలకాలము జరిగెను. కప్పగంతుల లక్ష్మణశాస్త్రి వారివీణాప్రవీణత నగ్గించుచుఁ దాత్కాలికముగఁ గల్గిన భావమును బద్యరూపముగఁ జదివి వారికి సమర్పించెను. అంతటితో నానాఁటి సభ ముగిసెను. ఆరాత్రి శ్రీ రంగనాయకస్వామివారిరథోత్సవసమయమునందు గానములు శ్రీ కేశవరావుగారి భరతనాట్యప్రదర్శనమున్ను జరిగెను.

మఱునాఁడు (8-3-47) ఉదయము ౯ గంటలకు మఱలఁ గవి సమ్మేళనము జరిగెను. పరీక్షకు లగుశ్రీమాన్ శిరోమణి చలమచర్ల రంగాచార్యులుగారు పరీక్ష్యులపద్యములలోని విశేషముల నుగ్గడించి శ్రీ రామచంద్రాచార్యులు, శ్రీ విక్రాల వెంకటాచార్యులు, శ్రీ కాశీపతికవి, ఈ ముగ్గురు మొదటితరగతిలో నుత్తీర్ణు లైనట్లును, శ్రీమాన్ రంగాచార్యులు శ్రీవెంకటశేషశాస్త్రి, వీ రిరువురు రెండవతరగతిలో నుత్తీర్ణు లైనట్లును బరీక్షకసంఘనిర్ణయమును సభలోఁ బ్రకటించిరి. తర్వాత సంస్థానప్రభుత్వము వారు బహుమానపుస్తకములుగా వ్రాయించిన సైన్సుపుస్తకములు మూఁడున్ను ఉస్మానియావిశ్వవిద్యాలయములో భౌతికశాస్త్రాచార్యు లగు శ్రీరావాడ సత్యనారాయణగారు, శ్రీ ఇల్లిందలసీతారామరావుగారును విమర్శించి మొదటిరెండుతరగతులలో రెండు పుస్తకములను నిర్ణయించి పంపిరి. అందు మొదటి దగు "ఆధునికవిజ్ఞానవికాసము" అనుపుస్తకమును వ్రాసిన శ్రీ బేతనభొట్ల విశ్వనాథముగారిని శ్రీమాన్ చలమచర్ల రంగాచార్యులుగారుసభకు పరిచయము గావించిరి. శ్రీవిశ్వనాథముగారు ఉస్మానియావిశ్వవిద్యాలయ కళాశాలలో గణితాచార్యులుగ నున్నారు. వారుసభలోఁ దమభౌతికశాస్త్రానుభవము నుపన్యసించి తమపుస్తకమును శ్రీరాజావారికి సమర్పించిరి. వారికి మొదటిబహుమానము ౫౧౬ రూపాయి లివ్వఁ బడెను. రెండవతరగతిలో నిర్ణయింపఁ బడినపుస్తకమును వ్రాసిన శ్రీ జి. నరసింహశర్మగారికి ౨౫ రూపాయాలబహుమానము పంపఁ బడెను.

శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు పరీక్షానియమములలో జరిగిన మార్పులను గూర్చి యుపన్యసించుచు నార్యవిద్యలకు నిట్టి విశేషములను గల్పించి చక్కని ప్రణాళికను నిర్ణయించిన యీ ప్రభువర్యుల కళాపోషకత్వాభిమానములను దృష్టాంతములతో నిరూపించి వీణావిద్వాంసు లగు

రామశర్మగారినేర్పును బ్రశంసించిరి. వైణికవిద్వాంసులకు "వీణాచార్య" యను బిరుదము నిచ్చి వారికిఁ బ్రతిసంవత్సరము ౨౫౦ రూపాయిలు బహుమాన మిచ్చున ట్లేర్పఱచి యీ శ్రీరంగనాయకోత్సవసందర్భమునందు ౧౨౫ రూపాయిలున్ను దసరా ఉత్సవములలో రూ॥ ౧౨౫న్ను బహూకరించునట్లున్ను, 'వీణాచార్య' యనుబిరుదమును స్వర్ణపతకములోఁ బొందుపఱచి రాఁ బోవుదసరా సందర్భమునందు వారికి బహూకరించునట్లున్ను ప్రభుత్వముయొక్క యనుమతిపై శ్రీ రెడ్డిగారు ప్రకటించిరి. దానిప్రకారము రామశర్మగారికిఁ బ్రభువుగారు ౧౨౫ రూపాయిలు బహుమానమునిచ్చిరి తర్వాత పరీక్షకులనిర్ణయము ప్రకారము పరీక్షార్థులలో నెగ్గిన మైదుగురికి బహుమానములు జరుపఁబడెను. (మొదటితరగతికి 40 రెండవతరగతికి25 మూడవతరగతికి 15 రూపాయిలబహుమతి యేర్పఱుపఁబడి యుండెను). పిదప వికటకవి సుబ్బయ్యగారి వినోదము జరిగెను.

బ్ర॥ శ్రీ॥ అనుముల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిలుగారు తాము రచించిన "విదుల బ్రబోధము" అనుపద్యకావ్యమును జదివి శ్రోతల నానందపఱచిరి. ఆతర్వాత వికటకవిగారికి బహుమానము జరిగెను. కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ప్రభుత్వపక్షమునఁ బరీక్షకులకుఁ గృతజ్ఞతఁ దెల్పి వారికి నొకరొకరికిన్ని రు॥ ౬౫ బహుమాన మొసంగునట్లు ప్రకటించెను. తోడనే పరీక్షకులకు బహుమానము జరిగెను. తర్వాత వచ్చినసభ్యుల కందఱకు లక్ష్మణశాస్త్రి ప్రభుత్వపక్షమునఁ గృతజ్ఞతాంజలు లర్పించెను. అంతటితో నప్పటిసభ ముగిసెను.

ఆరాత్రి శ్రీస్వామివారి వసంతోత్సవసందర్భమునందు గానము హరికథ జరిగెను. మఱునాఁడు (9-3-47) ఉదయము ప్రాచీనగాయకులకుఁ

బూర్వపుజాబితాపట్టీప్రకారము సంభావన లీయఁబడెను. ఆసాయంకాలము నాల్గుగంటలకుఁ బశుప్రదర్శనము జరిగెను. వానిలో నుత్తమము లగునెద్దుల కుఁ బ్రభువులు వెండికడియములు బహుమానములుగ నిచ్చిరి. ఈయెద్దుల బహుమానము పూర్వమునుండియు నీప్రభుత్వము పరిపాటిగ నిచ్చుచున్నది.

ఈరీతిగఁ బ్రతిసంవత్సరము శ్రీవారియుత్సవమును దదంగముగఁ గవిగాయకసభలు జరుపుచు నీసంస్థానప్రభువు లాంధ్రదేశమునందు మిగుల ఖ్యాతిని గాంచిరి. ఈసందర్భమునందు రమారమి యొకమాసమువఱకున్ను గొప్ప జాతర సాగును. ఇందులోఁ బలుసరుకులు, ప్రసిద్ధము లగుపశువులు అమ్మకమునకు వచ్చును. ఈ దేశమున నీజాతర గొప్పప్రఖ్యాతి వహించినది. నిజాం దేశములోనివ్యాపారులు మాత్రమే కాక కర్నూలుకడపప్రాంతముల నుండియు ననేకవ్యాపారులు వచ్చి యీ జాతరలోఁ గ్రయవిక్రయాదులు జరుపు చుందురు. ౨౦ సంవత్సరములుగ దీని కపుడపుడు కొన్ని విఘ్నము లేర్పడినకారణముచే నిప్పటిప్రభువర్యులు కడు శ్రద్ధ వహించి దీనిని నిర్విఘ్న ముగఁ గొన సాగింపఁ బూనుట యాంధ్రదేశభాగ్య మనఁ దగును.

ఇట్లు

శిరోమణి కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

సంపాదకుఁడు.

పరీక్షాఽభ్యర్థులకుఁ దెలియుటకై రాజనగరములో జరుగుసభయొక్కయు, శ్రీరంగాపురసభయొక్కయు నియమావళు లిందు వెంటఁ బ్రకటింపఁ బడుచున్నవి.

రాజనగరసభానియమావళి

వనపర్తిసంస్థానము(నైజాం)

ప్రతిసంవత్సరము రాజనగరములో జరుగు శ్రీ రామకృష్ణస్వామివారి బ్రహ్మోత్సవ సందర్భమునందు వనపర్తిసంస్థానప్రభుత్వముచే వేదశాస్త్ర పండితసభలు జరిపి పరీక్షలలో నుత్తీర్ణు లగువారికి బహుమానములొసంగుదురు. ఆపరీక్షలకు నీక్రిందినియమములు పాటింపఁ బడును.

శాస్త్రములు:— ౧ యజుర్వేదము. ౨- పూర్వమీమాంస. ౩ అద్వైతము. ౪ విశిష్టాద్వైతము. ౫ ద్వైతము. ౬ వ్యాకరణము. ౭ న్యాయము. ౮ సాహిత్యము. ౯ ఆయుర్వేదము. ఈ శాస్త్రములలోఁ బ్రతిసంవత్సరము కార్తిక శుక్ల ౧౩, ౧౪ దినములలోఁ బరీక్షలు జరిపి పూర్ణిమనాఁడు బహుమానము లివ్వఁ బడును. ప్రతిశాస్త్రపరీక్షయందున్ను బూర్వభాగము ఉత్తరభాగము అని రెండు భాగము లుండును. ఉత్తరభాగ పరీక్షలో నుత్తమకక్ష్యలో నుత్తీర్ణులైన పరీక్ష్యులకు రు. ౫౦ బహుమాన మివ్వబడును. ఇదేవిధముగా మధ్యములకు రు. ౪౦ సాధారణులకు రు. ౨౦ బహూకరింపఁ బడును. ౫౦ రూపాయిలు బహుమానము పొందినవారు ప్రతిసంవత్సరమున్ను సభాకాలమునకు ౧ నెలముందు చేరునట్లు తమతమ యభిమానశాస్త్రములలో విమర్శకవ్యాసములను వ్రాసి సంస్థాన ప్రభుత్వమునకుఁ బంపుచు, సభాకాలమునకు విచ్చేసి రు. ౧౫ వార్షికము పుచ్చుకొనుచుండవచ్చును. వ్యాసములుతిరిగి యివ్వఁబడవు వ్యాసమునకుఁ గనీసము ౫౦ మార్కులు రావలెను.

మొదటి తరగతిలో నుత్తీర్ణు లగుటకు నూటికి ౭౫ మార్కులు రావలెను.

రెండవ	,,	,,	౫౫	,,
మూడవ	,,	,,	౪౫	,,

రెండు మూడు తరగతులలో నుత్తీర్ణులు వార్షికములు పొందఁ గోరువో మఱల నదేపరీక్ష యిచ్చి యుత్తమముగ నుత్తీర్ణ లగుటకుఁ బ్రయత్నింప నచ్చును. ఈబహుమానములు శాస్త్రములలో సంపూర్ణ ముగఁ బరీక్ష యిచ్చినవారికే యొసంగఁ బడును.

పూర్వభాగము పరీక్ష యిచ్చి యం దుత్తమముగ నుత్తీర్ణులైన పరీక్షార్థులకు రూ. ౨౫ మధ్యములకు రూ. ౨౦ సాధారణులకు రూ. ౧౦ బహుమానము లివ్వఁ బడును. పూర్వభాగపరీక్షలో రూ. ౨౫ బహుమానముగఁ బుచ్చుకొనినవారు మఱుసంవత్సరమున నుత్తరభాగము పరీక్ష యిచ్చి యం దుత్తములుగ నుత్తీర్ణులైనచో నాసంవత్సరము వారికి మిగత రూ. ౨౫ బహూకరింతురు. పూర్వభాగ పరీక్షలో ౨-3 తరగతులలో నుత్తీర్ణులు తర్వాతిసంవతర ముత్తరభాగపరీక్షలో నుత్తమకక్ష్యలో నుత్తీర్ణులైనచో వారికి పూర్వభాగపరీక్షకు నిచ్చిన బహుమానము కలుపుకొని ౫౦ రూపాయిలు పూర్తియగునట్లు బహూకరింతురు. ఈ ప్రకారము శాస్త్రములలో సంపూర్ణముగఁ బరీక్ష నిచ్చి యుత్తమముగ నుత్తీర్ణులైనవారికి సంపూర్ణబహుమానము రూ. ౫౦ లభించును. వీరుగూడఁ బైనగనుపరచిన ప్రకారము వ్యాసములు వ్రాసిపంపుచో నేఁటేఁట నిచ్చేసి వార్షికములు రూ. ౧౫ పొందుచుండవచ్చును. పూర్వభాగపరీక్షలో నుత్తమమధ్యమసాధారణకక్ష్యలలో నుత్తీర్ణులగుటకును, నుత్తరభాగపరీక్షకు నిర్ణయించిన ప్రకారమే నూటికి ౬౫.౫౫.౪౫ క్రమముగ మార్కులు రావలయును. ప్రతిభాగములోను రెండుప్రశ్నపత్రము లివ్వఁ బడును. పరీక్షార్థి తనయభిమాన శాస్త్రములో నేదేనొకభాగమును విమర్శించి ౧౦ పుటలకుఁ దక్కువ కానివ్యాసమును వ్రాసి పరీక్షా కాలమునకు నొకనెల ముందే ప్రభుత్వ

మువారికిఁ బంప వలయును. ఈ నియమ ముత్తరభాగములలోఁ బరీక్ష నిచ్చు వారికే యుండును, వా రా యా శాస్త్రచరిత్రాంశములను బాగుగా నెఱింగి యుండ వలెను.

లేఖనపరీక్ష, మౌఖికపరీక్ష యని పరీక్షలు రెండువిధములుగ నుం డును. పరీక్షార్థు లీ రెండుపరీక్షలలో నుత్తీర్ణులు కావలయును. అట్టి వారికే బహుమానములు లభించును. పూర్వభాగపరీక్షలో వ్యాసపరీక్ష యుండదు.

అవసరమును బట్టి పరీక్షాగ్రంథములు ప్రతిసంవత్సరము మాఱు చుండును. పరీక్షార్థులు పరీక్షాకాలమునకు రెండునెలలకుఁ బూర్వమే సం స్థాన ప్రభుత్వమునకుఁ బంప వలయును.

ఉత్తరభాగములో నుత్తమముగ నుత్తీర్ణులైన వారికి 'విద్వన్మణి' యనుబిరుదముతో యోగ్యతా పత్రము గూడ నివ్వఁ బడును. ఇందులో నుత్త మోత్తముఁ డగునభ్యర్థికి రజతపతకము గూడ బహూకరింపఁ బడును.

ఒకశాస్త్రములో నుత్తరభాగమున నుత్తమముగ నుత్తీర్ణులై బహుమానము పొందినవారు మఱుసంవత్సరము వేఱైనశాస్త్రములోఁ బరీక్ష నివ్వ వచ్చునే కాని యదేశాస్త్రములో మఱలఁ బరీక్ష నిచ్చుట కంగీకరింపఁ బడరు.

యజుర్వేదములో మాత్రము పరీక్ష జరుగు. అందును సలక్షణ ఘనపాఠులే పరీక్షార్థులుగ రావచ్చును. వేదపరీక్షలోఁ బూర్వభాగము నిర్ణ యింపఁ బడలేదు. సలక్షణఘనపరీక్ష యిచ్చిన యజుర్వేద ఘనపాఠులకుఁ బైన నియమముల ననుసరించి యుత్తమ మధ్యమ సాధారణశ్రేణు లేర్పఱచి పై విధముననే బహుమానాదులు జరుపఁ బడును. వీరుగూడ వార్షికములు

గోరుచో వ్యాసములు పంపుచు సభాకాలమునకు విచ్చేయుచు వార్షికములు రూ. ౧౫ పొందుచుండ వచ్చును. పండితసభకు వచ్చి సభలోఁ బాల్గొన్నవారికే వార్షికము లివ్వఁ బడు చుండును.

విమర్శకవ్యాసములలోఁ బ్రకటనార్హము లని పరీక్షక పరిషత్తుచే నిర్ణీతము లైనవానిని ముద్రించి ప్రకటించుకొనుటకు సంస్థానప్రభుత్వమున కధికార ముండును. వ్యాసములు ప్రధానముగఁ దెలుఁగుభాషలో వ్రాయవలయును. తెలుఁగు మాతృభాషగా లేనివారు సంస్కృతములో వ్రాయ వచ్చును. తదితర భాషలలో వ్రాయఁ బడిన వ్యాసము లంగీకరింపఁ బడవు.

తరగతులనిర్ణయములోఁ బరీక్షకపరిషన్నిర్ణయమే తుదినిర్ణయముగ నుండును. పై నియమములఁ బట్టి పరీక్ష్యులకు భిన్నాభిప్రాయ ములున్నను బరీక్షకపరిషత్తునందు గౌరవదృష్టినుంచి తదనుసారముగ నడచుకో వలయును. పరీక్ష్యులను బహూకరించుటలోఁ గాని వారిబహుమానముల నాఁపుటలోఁ గాని ప్రభుత్వమునకు సధికారము స్వాతంత్ర్యము నుండును. పరీక్ష్యు లేమైన సభలో నడుగఁ దలఁచినచో వ్రాతమూలకముగా సభాసంచాలకులకుఁ దెలుపుకొనవచ్చును. పై నియమములను బ్రతిసంవత్సరము మార్చుకొనుటకు సంస్థాన ప్రభుత్వమువారి కధికార ముండును.

పరీక్ష్యగ్రంథముల పట్టిక.

యజుర్వేదము ౧–౨ ప్రశ్నములు.

వర్ణక్రమ ప్రాతిశాఖ్యాది లక్షణ సహితఘనాంతము.

పూర్వమీమాంసాశాస్త్రము.

పూర్వభాగము
౧ మిమాంసాన్యాయప్రకాశము(ఆపదేవకృతము)
౨ భాట్టదీపిక(ఖండదేవకృతము)పూర్వాష్టకమాత్రము
3 యాజ్ఞవల్క్యస్మృతి(మితాక్షరీసహితము ప్రాయశ్చిత్తాధ్యాయమును వదలి)
౪ గౌతమధర్మసూత్రములు(మొదటిప్రశ్నముమాత్రము)

ఉత్తరభాగము
౧ భాట్టదీపిక(ఉత్తరాష్టకము మాత్రము)
౨ శాబరభాష్యము (కుమారిలవార్త్తికసహితము) (ప్రథమాధ్యాయము మాత్రము)
3 శాస్త్రదీపిక (ప్రథమాధ్యాయ ప్రథమపాదము మాత్రము)
౪ భాట్టరహస్యము

అద్వైతవేదాంతము.

పూర్వభాగము
౧ అద్వైతవేదాంతపరిభాష.
౨ బ్రహ్మసూత్రశాంకరభాష్యము సమగ్రము. (చతుస్సూత్రీపర్యంతభామతీసహితము)
3 భగవద్గీతాశాంకరభాష్యము.
౪ ఛాందోగ్యోపనిషచ్ఛాంకరభాష్యము.
౫ మాండూక్యోపనిషత్తు (గౌడపాదకారికాశంకరభాష్యసహితము)

ఉత్తరభాగము
౧ సిద్ధాంతబిందువు (సమగ్రము)
౨ పంచపాదికావివరణము (మొదటివర్ణకముమాత్రము)
3 అద్వైతసిద్ధి(ప్రథమపరిచ్ఛేదము,ద్వితీయపరిచ్ఛేదమందు

అఖండార్థ వాదమున్ను)

౪ లఘుచంద్రిక (బ్రహ్మానందీయము) మొదటినుండి సాధి వాదాంతము, అఖండార్థ వాదమున్ను.

విశిష్టాద్వైత వేదాంతము.

పూర్వభాగము

౧ సిద్ధాంత సిద్ధాంజనము

౨ శ్రీభాష్యము సమగ్రము (జిజ్ఞాసాదికరణశ్రుతప్రకాశికతో సహా)

౩ గీతాభాష్యము (గీతార్థసంగ్రహముతో సహా)

౪ వేదార్థసంగ్రహము.

ఉత్తరభాగము

౧ న్యాయసిద్ధాంజనము.

౨ శతదూషణి (మొదటి ౧౫ వాదములు)

౩ చండమారుతము (మొదటి ౧౫ వాదములు)

౪ ఆనందాళ్వార్ వేదాంత వాదావళి.

౫ బ్రహ్మశబ్దవ్యుత్పత్తి వాదము.

౬ సామానాధికరణ్య వాదము.

ద్వైతవేదాంతము

పూర్వభాగము

౧ అనువ్యాఖ్యానము (మధ్వాచార్యకృతము, జయతీర్థుల న్యాయసుధా సహితము, చతుస్సూత్రీభాగము)

౨ దశప్రకరణములు.

౩ గీతాతాత్పర్యనిర్ణయము (జయతీర్థులటీకతోసహా)

౪ బృహదారణ్యకోపనిషద్భాష్యము.

ఉత్తరభాగము
౧ న్యాయామృతము (మొదటిపరిచ్ఛేదము)
౨ న్యాయామృతతరంగిణి (మొదటిపరిచ్ఛేదము)
3 భేదోజ్జీవనము (వ్యాసరాయకృతము)
౪ తత్త్వప్రకాశిక (జయతీర్థకృతము)

న్యాయశాస్త్రము

పూర్వభాగము
౧ ముక్తావళి (దినకరీయసహితము)
౨ న్యాయదర్శనము (వాత్స్యాయనభాష్యము తో, ౧,౨ అధ్యాయములు)
3 చతుర్దశలక్షణి (గదాధరగ్రంథములు)
౪ సిద్ధాంతలక్షణము.

ఉత్తరభాగము
౧ కుసుమాంజలి (ఉదయనాచార్యకృతము)
౨ వ్యుత్పత్తివాదము
3 సామాన్యనిరుక్తి (హేత్వాభాస)
౪ అవయవము గదాధరగ్రంథములు

వ్యాకరణశాస్త్రము

పూర్వభాగము
౧ సిద్ధాంతకౌముది (ఉణాదిస్వర వైదికవర్జము)
౨ శబ్దరత్నసహిత ప్రౌఢమనోరమ. (కారకప్రకరణాంతము)
3 పరిభాషేందుశేఖరము.

ఉత్తరభాగము ౧ లఘుశబ్దేందు శేఖరము.
(కారక ప్రకరణాంతము)
౨ మహాభాష్యము (నవాహ్నికము)
3 వైయాకరణభూషణసారము.

సాహిత్యము

పూర్వభాగము ౧ ప్రతాపరుద్రీయము (అలంకారప్రకరణవర్జము)
౨ కాదంబరి (పూర్వభాగము.)
3 శాకుంతలనాటకము.
౪ కువలయానందము.
౫ ఉత్తరరామచరిత నాటకము.
౬ నైషధకావ్యము (౧ నుండి ౫ సర్గములు)

ఉత్తరభాగము ౧ రసగంగాధరము (ఉపమాంతము)
౨ ధ్వన్యాలోకము (లోచన సహితము.)
3 కావ్యప్రకాశము (దోషాలంకార ప్రకరణవర్జము)
౪ చిత్రమీమాంస.
౫ వృత్తరత్నాకరము (౧ నుండి ౪ అధ్యాయములు.)

ఆయుర్వేదము

౧ పూర్వభాగము

౧ శార్ఙ్గధరసంహిత (పూర్తి)
౨ సుశ్రుత శారీరము.
3 అష్టాంగ హృదయము.
(సూత్రస్థానము, ఉత్తరస్థానము)

౪ మాధవనిదానము (పూర్తి)

౫ ధన్వంతరి నిఘంటువు.

౬ ఆయుర్వేద పరిభాష

౭ రసప్రదీపిక (పూర్వభాగము)

౮ రసరత్న సముచ్చయము

౯ బసవరాజీయము

చింతామణి

యోగరత్నాకరము

ఉత్తరభాగము ౧ చరకసంహిత

౨ సుశ్రుత సంహిత

3 అష్టాంగ హృదయసంహిత

౪ అష్టాంగ సంగ్రహ సంహిత

౫ ఖేలన సంహిత

౬ హారిత సంహిత

౭ రసహృదయ తంత్రము.

౮ రసార్ణవము.

౯ ఆనంద కందము.

౧౦ రసరత్నాకరము.

శ్రీ రంగాపుర కవి సన్మానము

వనపర్తి సంస్థానము

ప్రతిసంవత్సరము శ్రీరంగాపురములో జరుగు శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవ సందర్భమునందు వనపర్తి సంస్థాన ప్రభుత్వమువారు కవి సమ్మేళనము జరిపి కవీశ్వరులకు బహుమానము లిచ్చుచున్నారు. ఇఁక ముం దీక్రింద నియమములు పాటింపఁ బడును.

౧ ఏఁటేఁట ఫాల్గున శుక్లచతుర్దశినాఁడు మధ్యాహ్నము 3 గంటలకు శ్రీరంగాపుర సభాభవనములోఁ గవితకై కొన్ని వర్ణనలున్న కొన్ని కథానికలున్న వ్రాసి ప్రకటింపఁ బడును. కవిత్వపరీక్షలోఁ బాల్గొను కవీశ్వరులు ప్రకటింపఁ బడు వర్ణనములలో నేదే నొకదానిపైఁ కనీసము ౧౦ పద్యములు గాని లేక కథానికాఽదులలో నొకదానిని గ్రహించి కనీసము 3౦ పద్యములు గాని తెలుఁగుభాషలో వ్రాసి పూర్ణిమనాఁడు మధ్యాహ్నము 3 గంటల లోపుగఁ బ్రభుత్వమువారికీయవలయును. పైఁ గనుపఱచినపద్యసంఖ్యకన్నఁ దక్కువ యున్నను గొన్ని పద్యము లెక్కువ యున్నను విషయగౌరవమును బట్టి యవి పరీక్షాఽర్హమములగును. ఒక యధ్యక్షుఁడును నొక పరీక్షకుఁడును బరీక్షకులుగ నుందురు. తుది నిర్ణయము పరీక్షకులది యై యుండును. సలక్షణ కవిత వ్రాయువా రందఱును బరీక్షలోఁ బాల్గొన వచ్చును.

౨ పూర్ణిమనాఁడు మధ్యాహ్నము 3 గంటలనుండియుఁ గృష్ణపక్ష పాడ్యమినాఁ డుదయము ౯ గంటలనుండియు సభ జరిపి కవీశ్వరుల పద్యములను వారిచే సభలోఁ జదివించి పరీక్షకుల విమర్శన మైన పిదప తరగతుల నిర్ణయము ప్రకారము పాడ్యమినాఁడు మధ్యాహ్నము కవీశ్వరులకు బహుమానము లీయఁ బడును.

3 కవిత 3 శ్రేణులుగఁ బరిగణింపఁ బడి 3తరగతుల నీక్రిందివిధమునఁ బరీక్షకులచేఁ దీర్మానింపఁ బడును.

౧వ తరగతికి నూటికి ౭౫ మార్కులు లేక అంతకుఁ బైగా రావలయును.
౨వ ,, ,, ౬౦ ,, ,,
3వ ,, ,, ౪౫ ,, ,,

మొదటి తరగతిలో నుత్తీర్ణులైన వారికి రూ|| ౪౦ బహుమానము.
రెండవ ,, ,, రూ|| ౨౫ ,,
మూడవ ,, ,, రూ|| ౧౫ ,,

౭౫ మార్కులకు మించి యందఱిలో మొదటి మార్కులు తెచ్చుకొన్న కవీశ్వరునకు రూ|| ౫౦ బహుమాన మీయఁ బడును.

బహుమతు లందినకవీశ్వరులపద్యములను ప్రభుత్వమువారు స్వీకరించి వానిలో నర్హములని పండితులచే నిర్ణయింపఁ బడిన పద్యములను ఖండకావ్యముగఁ బ్రకటించుకొనుటకు సంస్థాన ప్రభుత్వమువారి కధికార ముండును. పై నియమములలో నవసరమును బట్టి మార్పు చేయుటకు సంస్థాన ప్రభుత్వమున కధికార ముండును. ఈ నియమావళి మూలమున నిదివరలో నుండిన జాబితా పద్ధతి రద్దయిన దని యెఱుఁగవలెను.

(వనపర్తి రోడుస్టేషనులో దిగి యచ్చటినుండి బాడుగ బస్సులలో శ్రీరంగాపురమునకు వెళ్లవలెను. పై స్టేషను నుండి శ్రీరంగాపుర మించు మించు ౧౦ మైళ్ల దూరమున నున్నది. అచ్చట చాలా ప్రసిద్ధ మగు జాతర అదేకాలములో జరుగును)

తప్పొప్పులపట్టి.

పు.	పంక్తి.	తప్పు	ఒప్పు
1	9	త్రాధి	త్రాధి
,,	,,	పృత	పత్య
3	17	భర్ధ	భర్థ
5	8	హ్వాంగ్ల	హ్యాంగ్ల
7	18	వధా	వధా
8	12	పా్రిస	పాశ
11	5	గిన	గిన
,,	8	వన్మా	సన్మా
13	2	ఆను	అను
25	11	దృశం	దృశ్యం
29	15	స్మర్వ	స్మర్య
37	10	సస్మూ	సమ్మూ
,,	,,	,,	,,
41	12	రష్టి	రపె
43	3	నచా	సచా
47	3	బంచ	పంచ
49	15	చిఁచి	చించి
59	14	దాశ్యనన	దాశ్యసన
60	,,	మూర్థాం	మూర్ధాం
66	17	జయమిం	జయిం
67	9	స్త్వరతం	స్త్వాతం

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
68	18	దర్మ్మస	దర్శన
,,	19	నశి(	నశిం
70	1	గభ్యా	గర్భా
76	12	(ఆ)	(అ)
,,	14	(అ)	(ఆ)
79	21	ఋింప	‘యింప
80	24	పచ్చ్చును	వచ్చును
84	,,	వవి	వని
86	19	త్వవ్వా	త్వవ్యా
89	2	గాఁతె	గాఁదె
90	11	వర్థ	వర్ధ
91	15	ససం	నసం
92	11	సహైం	సహై
93	17	మైస	మైన
95	2	దస	దన
96	11	ఐయి	అయి
97	16	గాపున	గావున
98	8	సర్ధ	సర్థ
102	7	వచస	వచన
103	15	సట	వట
105	9	ణాంక	ణాంత
107	13	పము	నము

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
111	13	సూవక్ష	సూ।వ్య
113	20	సగం	సంగ
116	8	రక్షిం	పీక్షిం
118	2	శ్లోము	శ్లోకము
,,	4	ముగ	ము
,,	6	గ్రంగథ	గ్రంథ
119	13	సాద	పాద
120	7	కలి	కవి
127	13	ణుతె	ణుతై
128	18	పార్ధ	పార్థ
135	10	యని	యది
138	18	చున్నవి	చున్నది
141	15	మునున	మున
142	21	ములగు	మగు
145	17	Juc	Jec
146	11	ధాజ్ఞ	థాజ్ఞ
147	1	న్నందు	న్నందు
,,	17	చార్య	చారు
160	21	ఇత్వా	ఇత్యా
161	6	వ్యాఖా	వ్యాఖ్యా
163	2	ముమలు	ములు
169	,,	సత్య	సత్వ

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
172	15	గులు	గును
174	19	ముకును	కును
175	4	తక	త్రక
186	1	శలో	శములో
,,	2	సాంస్థా	సంస్థా
187	11	నునియు	మనియు
192	1	కావునవ్యాకరణాది శాస్త్రములకుఁగూ డన్యాయశాస్త్రము	Omit
,,	2	వ్యహా	వ్యవహా
,,	21	తిష్టి	తిష్ఠి
,,	22	కుప్ర	కునప్ర
,,	23	మగుప్రయాణ	మప్రమాణ
205	20	వేదా	వేదాం
,,	21	ంత	త
206	17	శూస్య	శూస్వ
,,	21	ర్యఁడు	ముర్యఁడు
,,	,,	లేముదు	లేదు.
207	13	చిరి	చిర
,,	8	పస్తువు	వస్తువు
208	13	లలోఁ	లలో
,,	16	జం త్యే	జ త్యే

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
208	17	చాఠో	చార్గో
,,	20	పారా	పరా
209	21	ప్రవం	ప్రపం
216	1	వష్ట	వర్త
,,	,,	సర్త	సప్త
220	1	ధసస్సు	ధనుస్సు
228	16	అన్వీ	ఆన్వీ
229	14	లోవి	లోని
230	7	చేఁత	చేఁ డ
231	11	తిష్టా	తిష్ఠా
,,	14	గ్రనుక	గనుక
,,	,,	తాతృ	తాదృ
,,	15	బతి	బ్రతి
244	6	శుతు	శ్రుతు
246	15	దీసికొని	తీసికొని
,,	20	పృధి	పృథి
250	1	దాచాఽర్య	దాఽచార్య
251	17	టేర్వర	టేశ్వర
,,	18	రాఫు	రావు
252	6	ఆధశ్రీ	అధ్య
254	1	హిమాం	మీమాం
256	4	విరం	నిరం

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
260	21	అష్లా	ఆష్లో
261	14	ఎదురు	వెదురు
,,	15	పౌవు	పోవు
,,	17	త్రిక	త్రిక
262	2	దిగ్ధ	దిగ్ద
,,	14	రులును	రులను
,,	15	రులను	రులును
263	1	పది	వది
,,	15	దీర్చు	దేర్చు
271	16	ప్సథ	పృథ
272	11	శ్లా	శ్లో
273	1	దాసుమ	దానుమ
277	9	ముమ	మును
,,	17	టయుః	టయు
278	11	భూలా	భూలో
279	20	పార!	పార్థ!
283	18	వృద్ధులసు	వృద్ధులను
287	18	కాలమునకు	కాలము
,,	20	మునకు	మునందు
293	16	యుని	మని
,,	23	జన్తు	జన్తు
294	13	నాన్స	నాన్స

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
199	5	ద్రోష్ఠి	ద్రోఁష్ఠి
300	3	గర	గర్భ
313	14	ప్రధానా	ప్రదానా
,,	24	మథు	మధు
314	5	ందించిరి	నందించిరి.
315	5	నిమస్య	నియమస్య
,,	20	వాధీ	వార్ధీ
317	11	కిస్న	కిస్న
320	14	కాప	కాఁప
326	7	ర్మ్యాను	ర్మ్యాను
327	13	వ_మా	వర్తమా
330	17	భోగాఁ	భోఁగాఁ
332	14	ధ్యనా	ధ్యాయనా
333	,,	స్త్రీ,కర	స్త్రీకర
335	8	నంయో	సంయో
337	13	బోఁగొట్టు	బోఁగొట్టు
,,	21	యానను	యాను
341	1	త్యస	త్యాన
,,	3	యనే	యస్తే
344	16	3ు_ి	3ుఽ
353	11	జగురు	జిగురు
355	3	యున్నదియుఁ	యున్నది

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
355	19	శ్వశక్తు	శ్వరశక్తు
359	1	గాజె	గాఁ జె
,,	20	వని	దని
370	5	స్వామః	స్యామః
378	19	లువా	లు,వా
379	11	త్రత్వ	త్రి,త్వ
381	21	చ—ంసూ	చ-సూ
383	19	శద్వా	శాద్వా
,,	20	ధివీ	ధీ
386	22	యంత్రా	యాత్రా
388	6	గా దో	గాఁ దో
,,	14	గు,నీ	గుఁనీ
389	8	లప	లక్ష
390	10	ములు	ములు.
,,	14	జెర్బ్రింపఁ	Omit
,,	19	యేత	మేత
392	2	యంరుఁబర	యందుఁ బర
402	3	వి.ద	విద
403	5	ము.దా	ము,ద్రా
,,	21	నంజ	అంజ
404	15	గట్టు	కట్టు
407	12	గును	చును

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
408	6	పలును	పచూలును
412	5	స్త్రీవప	స్త్రీప
430	10	సము	సము
,,	17	కినిని	కినిని.
431	4	సుంకు	సుంకు
432	23	స్పస	స్పా
433	1	గార	గాఢ
,,	4	ప	పరి
436	21	అని కలదు	అని ... కలదు
437	21	నాసినాగు	నాసినాగు
440	22	స్పె	స్పె
441	1	గమస్తిమము	గమస్తిమము.
,,	21	బుష్పఃద్రవ్య	బుష్పద్రవ్య
442	20	సనే	అనే
,,	,,	లుసగు	లసగు
445	14	మగ్రా	మగ్రా
447	20	కృకు	కృక
449	5	వేస్తు	వేస్తు
,,	20	మ్యార	మ్యార
451	6	సనే	సనే
453	18	స్థాపిం	స్థాపిం
458	3	కళ,	కళ.

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు
460	11	సైలా	స్త్రైలా
461	12	అస్టో	అష్టా
462	2	న్నది	న్నవి
463	10	కామ	కామి
464	9	మసు	మను
,,	15	హాస్య	హాస
465	5	జిహ్రి	జాగ్రి
,,	6	ధితిః	స్థితిః
466	8	భావనటి	భావటి
468	11	యువ	యుప
469	6	చ్చును	చ్చును.
472	11	నము,	నము.
478	8	లుగ(	లుగ
483	15	గిం	గిర
485	20	బైన	బై.
486	13	తంత్ర	తంత్ర్య
488	2	పాధి	ఉపాధి
,,	5	దిక	ధిక
492	8	పైక	పైక

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
T HYDERABAD (A. P.)

Cl. No. 85 Acc. No. 29444

L455 DATE DUE

DURATION OF LOAN—Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

Acc. No. 29444

T

Call No. 85 L455

Author [illegible]

Title [illegible]

Due on	Returned on	Due on	Returned on

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.
2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

Help to keep the book fresh and clean